1031

C

CI.

ఉపోద్ఘాతము.

ఈవరాహపురాణము నంది మల్లయ్య ఘంట సింగయ్య యనుకవిద్వయముచే రచియింపఁబడినది. వీ రిరువురిలో నేభాగ మెవ్వరు రచియించిరో తెలిసికొనుట యసాధ్యము. అక్కడక్కడ కవిత్రయమువారిప్రయోగములకు విరుద్ధము లైనప్రయోగ కానఁబడుచున్నను, మొత్తముమీఁద నీకవులకవిత్వము మిక్కిలి రమ్యమయి తమయి రసికజనహృదయాహ్లాదకరముగా నున్నది. హరిభట్టకృత మైనవరాహపురాణమునకంటె నిది సర్వవిధముల శ్లాఘ్యతరమయినదిగా నున్నదనుటకు సందేహము లేదు. కవు లీగ్రంథమును కృష్ణదేవరాయలతండ్రి యగునరసింహదేవరాయని కంకితము చేసిరి. అందుచేత వీరు పదునేనవశతాబ్దముయొక్క కడపటిభాగమునం దుండిన వారయినట్లు స్పష్టముగాఁ దెలియవచ్చుచున్నది.

ఈపుస్తకము నొకప్రతి నిచ్చటి ప్రాచ్యలిఖితపుస్తకభండాగారమునుండి యిప్పించి తెప్పించి రెండుసంవత్సరములక్రిందట నేను రాజమహేంద్రవరము వెళ్ళి నప్పుడు నామిత్రులైన బ్రహ్మశ్రీ మ- రా- శ్రీ సత్యవోలు లక్ష్మీపతిగారు సరిచేసి ముద్రించుటకయి నాచేతికిచ్చిరి. ఆప్రతి సమగ్రమైనదే యైనను బహుస్థలములయందు పద్యములు విడువఁబడి ముద్రణయోగ్యము కాకుండెను. ఇట్లుండఁగా నామిత్రులైన బ్రహ్మశ్రీ మ- రా- శ్రీ మానవల్లి రామకృష్ణయ్యగారు సెలవుదినములలో నైజామురాజ్యమునకుఁ బోయియుండినప్పుడచ్చటి గద్వాలసంస్థానమునుండి మఱియొకప్రతినిదెచ్చి నాకిచ్చిరి. ఈప్రతియు శుద్ధమైనది కాకపోయినను మొదటిదానికంటె మేలైనదయి గ్రంథపాఠములు లేనిదిగా నుండెను. ఈసాయమునకయి వారికి నాకృతజ్ఞత నిందు మూలమునఁ దెలియఁజేయుచున్నాను. ఈరెండుప్రతులను సాయపఱుచుకొని నాచేతనైన ట్లొకవిధముగా సవరించి శ్రీలక్ష్మీపతిగారినిమిత్తమయి యీపుస్తకమును ముద్రించుటకు మెయినెలలోఁ బ్రారంభించితిని. నేనీనెలలో రాజమహేంద్రవరమునకుఁ బోవ నిశ్చయించుకొన్నందున, నేను బుస్తకమును ముగించి మఱి పోవఁదలఁచి యత్యంతశీఘ్రముగా నీపుస్తకమును ముద్రాంకిత మొనర్చినాఁడను. ఇందు నాయజ్ఞానమువలనను ప్రమాదమువలనను తప్పులు పెక్కులు పడియుండవచ్చును. అట్టివి కనఁబడినచో సుధీజనులు మన్నించి నాకవి తెలుపుదురు గాక! నాయొద్ద నున్నప్రతితోనే యనంతకవికృత మైనభోజరాజీయమును నేను ముద్రింపఁ దలఁచి యుండఁగా బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణయ్యగారు పూర్వోక్తసంస్థానమునుండియే తెచ్చి మఱియొకప్రతిని నాకిచ్చియున్నారు. ఈపుస్తకమునుగూడ శీఘ్రకాలములోనే ముద్రింపించెదను.

చెన్నపురి,
23- 7- 1904.

కందుకూరి- వీరేశలింగము.

.!!

శ్రీ

వరాహపురాణము.

ప్రథమాశ్వాసము.

క. శ్రీలీలాస్పద మైనకొమ్మున ధరిత్రీకాంత గారుణ్యాల
శ్మీలోలోత్తత నెత్తి లీల జలదాశ్లేషైకశృంగోన్నమ
త్కాలాసంభును బోలె నున్నజగదేకస్వామి వారాహదే
హాలంకారుఁడు ప్రోచు నీశ్వరనృసింహక్ష్మావధూవల్లభుఁ. ౧.

క. తా నానందముతోడఁ గుంకుమవసంతం బాడె నో నాఁగసం
ధ్యానాట్యావసరభ్రమిగళితమస్తన్యస్తనాకస్రవం
తీనీరేరుహరేణువుల్ తనుఛ్ఛాపై నిండంగ దీపించుగా
రీనాథుం డొసఁగుఁ గృప న్నరసధాత్రీభర్త కైశ్వర్యముల్ ౨.

ఉ. కూలము డిగ్గి స్నానమునకుఁ సురవాహిని సాచ్చి నిల్వఁగా
నాలుగునీరజంబు లొకనాళమునం బ్రభవించె నెట్టిదో
ద్యా లని ముగ్ధనాకవనితల్ తనమోములు చూడ నవ్వుభా
షాలలనేశ్వరుండు నరసక్షితిజానికి నాయు వీవుతఁ. ౩.

చ. స్మరసమరంబునం బరవశత్వము నొంది మహేంద్రనీలభా
స్వర మగుదానపాంతకునివక్షముపై నొరగంటఁ జక్కఁగా
నొరసిన హేమరేఖవలె నున్నరమారమణీలలామ యీ
శ్వరునరసింహభూపతినివాసమునఁ బసియించుఁ గావుతఁ. ౪.

సీ. కొలనికెందమ్మిపూవులు వినోదార్థంబు పయ్యెదకొంగులోపల వహించి
మందిరాంతరచంద్రమణిశిలాకట్టిమావనిమీఁదఁ దావచ్చి వచ్చి మెలఁగి
తనసయూవకపాదతలములఁ ద్రొక్కినచోటులు దప్పక చూచి నిలిచి
యోహో సరోజంబు లొడివిడి పడియె నేరుకొనంగవలె నని సకులఁ బిలుచు
ముద్దరాలు తుషారాద్రిముద్దఁబట్టి శ్రీసదాశివదేవాభద్రాసనస్థ
సమరవిజయంబు లొసఁగు నీశ్వరనృపాలు నారసింహావసుంధరానాయకునకు. ౫.

శా. లావణ్యాంబులు నాభికూపమున వెల్ల్ం దోడి ముద్భిజవ
ద్భావక్షేత్రమనందు వంచుఘటయంత్రభ్రిబో యనంగా జప
వ్యాపృత్తస్ఫటికాక్షదామకము హస్తాబ్జంబునం దాల్చువా
ణీవామేక్షణ నారసింహునికి సంధించుఁ వచోవైఖర్యుల్.

చ. పెనిమిటితోడ శీతమహీభృత్పతికన్యక జూడ పూడి గొ
ల్చిన హిమరశ్మిరేఖఁ దనచేతికి నిచ్చిన బాల్యచాపలం
బునఁ గబళింపఁగా వితీగిపోయినకొమ్మును వచ్చినట్లు మిం
చినకవిపక్తిఁ డీశ్వరున్నసింహునకుఁ వరదుండు గావుతఁ.

వ. అని యాశీర్వదించి వచనరచనాచాతుర్యంబున నల్పాక్షరంబుల నధికార్థంబు గుది
యించి పద్యపూరణంబులకు నాదికారణంబు లైనసంస్కృతాంధ్రభాషలం గలజ్ఞులు
విసర్జించి రసపోషణప్రధానశబ్దంబు లుపార్జించి భక్తజనపునోరథనిర్వాహకమహా
వరాహదేవచరణస్మరణోయత్తచిత్తులమై.

నీ. అతిపవిత్రం బైనయమునాతరంగిణీసైకతం బెవ్వనిజన్మభూమి
ప్రాపినుకులు సూత్ర పఱచి లోకహితంబుగా నిర్వహించె నెవ్వానిబుద్ధి
కలుషంబు విదళింపఁ గలధర్మశాస్త్రప్రపంచంబు లెవ్వానిపలుకుబళ్ళ
కాదవడ్డకారవక్షోణిపాలవతంసవంశంబు నిలిచె నెవ్వానివలన
సట్టిసాత్యవతేయమహామునీంద్రుఁ డనుసుధాబ్ధికిఁ గల్పకం బనఁగ వెలయు
శ్రీవరాహపురాణంబు చెప్పఁ గడఁగితిమి తెనుంగునఁ గవికులోత్తములు పొగడ.

వ. ఈకృతిప్రారంభంబు కర్ణాకర్ణికావశంబున విని సంతతసత్యభాషాహరిశ్చంద్రుండు
ను తుంబురకులదుగ్ధాబ్ధిచంద్రుండును నిరాఘాటధాటీచటుల ఘోట్టాణారట్టకంఠీర
పుంఖానుపుంఖరింఖాఘురట్టనట్టిత్తుమాధూళిరించోళిసంచాదితాదిత్యుండును నుబ్బ
రాదిత్యుండును చతురకూపారపరీతధరణిపాలసభాభవనకవివిధహస్తాయమానదాన
విద్యాపరాయణుండును చాళుక్యనారాయణుండును. విశ్వవిశ్వంభరాభరణభుజా
స్తంభసంభావితకుంభీభుంభీసనకుహనావరాహుండును బర్బరభాహుండును సము
ద్భటప్రతిభట్టభయంకరవిక్రమక్రమూధరీకృతేశ్వరకుమారుండును నీశ్వరకుమారుం
డును నగునరసవసుధాధీశ్వరుండొక్కనాఁడు

నీ. అష్టభాషాశశితాబ్జసంభవు లైనసుకవిపుంగవులు సంస్తుతులు సేయ
పుంస్కోకిలాంగరంజకు లైనగాఁబాలగములు గీతప్రబంధములు పాడ
కలకంకణక్వాణకరసరోరుహ లైనరమణులు పింజామరములు వీవ
భరబలాధిప లైనశేషణాగరాతిసామంతు లాశ్రయపార్శ్వములఁ గొలువ

ప్రథమాశ్వాసము.

కూర్తిపసయ్యుఁడు నరసయ్య గుణనిధాన మంతికంబున నేపింప నలఁదికొన్న
సురభీకాశీరగంధంబు సోడుముట్ట నుండెఁ బేగోలగము సయునోత్సవముగ. ౧౧.

సీ. అపుడు సభావేదికాగ్రస్థితుల మైనమమ్ము వాగీశ్వరీమంత్రరాజ
సిద్ధిపారగులఁ గౌశికభరద్వాజగోత్రుల మహాదేవాంఘ్రిజలజభక్తి
పరతంత్రమతుల వాపస్తంబసూత్రుల గుయవకీనామూర్యశుభశీలవుల
శిష్యుల నతిశాంత-చిత్తులఁ దనకు వాక్రీతుల భాషావ్యయక్షతినిరోషు
శేముషీభూషణుల నందిసింగనార్యు తేసయు మల్లయకవికులోత్తమునిఁ బంటి
నాగధీమణికూర్శనందనుని మలయమారుతాంకితు సింగయమంత్రిఁ జూచి. ౧౨.

క. మీ రిరువురు నెప్పుడును శరీరప్రాణములక్రియఁ జరింతురు మిగులం
గూర్మిఁ గృతిఁ బ్రతిపద్యముఁ జారుఘటితిఁ జెప్పఁగలరు చాటువు గాఁగన్. ౧౩.

క. కావుష్మీమీరు దలంచిన, శ్రీవారాహంబు మంచికృతిమావేదం
గావింపుఁ డనుచు సుముఖుఁడై విద్యముఁ గప్పురమ్ము నర్పించుటయున్. ౧౪.

ఈ. దేవరవంటిపుణ్యునిఁ గృతిప్రభుఁ గా నిలుపంగఁ గల్గుఁ బం
భావమై ప్రసిద్ధి గను మాకవితాపితృభవంబు దిక్కులన్
శ్రీవరపాదపంకజముఁ జెందినజాహ్నవి ముజ్జగంబులం
భావసతం బ్రసిద్ధి గనుభాగున శ్రీకరసింహభూపతా. ౧౫.

ఈ. తప్పును నొప్పు లేనికృతి. భాగకులంబుగ వింటిఁ గొంతఁ ద
మ్మొప్పులు రెండు గల్గుకృతి. యొప్పనిజాతిలతాంగి తప్పు లే
కొప్పులె గల్గుసత్కృతి గుణోన్నతివంటిపలాసరేఖలం
జెప్పఁగ సాటి లేనిసరసీరుహలోచన గాదె చూడఁగన్. ౧౬.

వ. అని నాయకప్రశంసయు మధ్యమాధ్యమోత్తమకవిత్వంబులతారతమ్యంబులు గథీ
కర్తించి యుత్తమమార్గంబున నేతత్ప్రబంధంబు గచియింపఁ బనిచిన వ్యక్తులమీఁ. ౧౭.

క. నిజవద్యారఘురామనృపకథాతామకేలిమత్తకేకి వాల్మీకిఁ దలంచి
ధర్మనిర్మితకర్మతన్వంతరాపినారాయణు బాదరాయణు భజించి
వాసంతికామంజరీసమంజసకవిత్వనివాసుఁ గవి కాళిదాసుఁ గొలిచి
గంభీరపదహృద్యగద్యప్రబంధవిభ్రమభరహాపారిణు బాణుఁ దడవి
నన్నపాచార్యునకు వందనంబు చేసి తిక్కయజ్వకు ప్రొక్కి కోర్తితము ద్దీప్త
శంభుదాసునివాగ్విలాసములు నెన్నునంబులోపలు నిలిపి శ్రీనాథుఁ బొగడి. ౧౮.

క. నెలకొన్నభక్తి సద్గురు, కుల్లచూడారత్న మెగుననేకారిభాచా
ర్యులదివ్యపాదపద్మంబులకు నమస్కృతి ఘటించి ప్రీతాత్ములమై

వ. తదనంతరంబ కృతిపతికిం బతి యైనసాళువనరసింగరాజరాజమౌళిసావధానన్య
యంబు మొదల వర్ణింతము చింతారత్నకామగవికల్పవృక్షలక్ష్మీపత్నీలాక్షులతోడం
బుట్టి మిన్నుముట్టినపాలమున్నీటిపట్టి సాయంతనసమయసంఫుల్లమల్లీమతల్లికాగుబు
చ్చస్వచ్ఛకాంతిని స్తంద్రుండు చంద్రుండు వంశకర్తగా సకలకలికలుషాపహార్త
వంకిదేవమహీభర్త కీర్తికార్తికచంద్రికాప్రభావంబులు విస్తరించి దశదిగ్వాంచలం
బులు మించే దత్తరూజుండు చతుష్షష్టివిద్యావినూతనభోజుండు గుంద్రాజు దం
డగపురాచలండంబులఁ జెండాడి మండలగ్రావంబుకెలంకుల గెలుపుఁగంబంబులు
నిలిపే దత్నానుండు గాండివధన్వసమానుండు సాళువరాజు ఘోరాహవహట్టంబు
నం బారసికతురగభట్టంబులం గనుపుగొట్టి ధరావరారోహ బాహుపీఠంబునం
గుదురుదఱచే దత్పుత్త్రుండు నిరాతంకప్రతాపకమలమిత్రుండు గౌతరాజు రాజ
సంబున గుణలతావితానంబులు సేతుశీతాచలమధ్యపృథ్వీమండలంబున మెండు
గొలిపే దత్నతుండు వీరలక్ష్మీసమన్వితుండు గుండరాజు వీరోధిరథినీవిఖండన
ప్రచండదోర్దండమండలాగ్రుండును సముద్దండసాహసక్రియాసమగ్రుండును సై
నికవధికప్రభావదుందుమారులం దిమ్మనాథనరసింగపార్థివులం గాంచె వారిలోన.

సీ. తుహినాంశువంశపాథోరాశిమాణిక్య మష్టదిగ్రాజభయంకరుండు
కర్ణాటరాజ్యరక్షణదక్షబాహాసి వరవసంతత్యాగవైభవుండు
శివరాత్రిసమయసంశీలతాగుణశాలి ధరణీసుపర్వనిస్తారకుండు
విరచితాతులతులాపురుషదానవిభూతి సమదరాయకటారిసాళువంబు
గుండవిభునారసింహభూమండలేశ్వరుండు గణుతింప రాజమాత్రుండు గాఁడు.
కిన్నరస్త్రీసమూహగేయమానవర్తనంబులు గలచక్రవర్తిగాని. ౨౧.

మహాస్రగ్ధర. నరసింగస్వామి రంగన్నగనిభగజగంధర్వపాదాతసైన్య
స్ఫురణాసంపత్తి విద్యుత్ఫురములు బలిమిం బూని కాల్పంగ ధూమో
త్కరముల్ కాదంబినీమార్గము నిబిడముగాఁ గప్పి మందాకినీపు
ష్కరముల్ భానూద్భవాపుష్కరములకరణిం గానిపింపంగఁ జేయుఁ. ౨౨.

శా. గోలున్ భార్గవరాముతోడ ననుచుఁ భూషింప వేలాపరీ
తేలామండల మాధరాధరముగా నేకాతపత్రంబుగా
నేలుఁ సాళువనారసింహుఁడు భుజంగేంద్రాద్రిపై నున్నల
క్ష్మీలావణ్యసరోమరాళము చిరశ్రీవృద్ధి గావింపఁగఁ. ౨౩.

వ. అట్టినరసింగరాజరత్నంబుచేత మన్ననవడసి సైన్యనాయకపట్టభద్రత్వంబున
నిర్విఘ్నవిజయలక్ష్మీమహత్త్వంబున మదపదభియాతిభయదపత్వంబున దీర్ఘాయు

శ్రీవ్యాధుర్యం శ్రీనయీశ్వరనాయకునకుం బ్రియతనూభవుండు - సరసవసుధాధ్యక్షుండు నిర్వంచితానుగ్రహంబునం బరిగ్రహించి యిమ్మహాప్రబంధంబునకు శృంగార విభూషణంబుగాఁ దదీయవంశావతారంబు రచియింతు మది దొట్టిదనిన. ౪౪.

ఊ. మిన్నుల మించి భాగ్యముల మీతినకోటుల రమ్యహర్మ్యసం
పన్నత సస్యవాటిగరిమంబులఁ దోఁటల వాహవారణా
భ్యున్నతిఁ గేలిదీర్చికల నుగ్రభటావలి వన్నె కెక్కి వా
రాన్నిధికాంచిపైఁ దుళువరాజ్యము సంతతవీరభోజ్యమై. ౪౫.

క. ఆతుళుపరాజ్యమున వి/ఖ్యాతి వహించిరి దిగంతకరికటతటసం
భూతమదక్షాళనవి/విద్యాతత్పరకీర్తిఁ బెండ్లి యాడినరాజుల్. ౪౬.

ఊ. వారల కగ్రగణ్యుఁడు నివారితవైరివరూధినీధవ
శ్రీరమణీవిలాసుఁడు విచిత్రకళాకుశలుండు తిమ్మధా
త్రీరమణుండు సంపద వఱించె మరాటవరాటలాటగాం
ధారయుగంధరాధిపసదఃప్రకటీకృతబాహువీర్యుఁడై. ౪౭.

చ. అతనికులాంగనాతిలక మైనపవిత్రచరిత్ర దేవకీ
సతి కృతపుణ్యులం గనియె శాంతివతంసుల సజ్జనావన
వ్రతపరిపాలనాగుణపరాయణచిత్తుల దుర్మదోద్ధతా
హితవనదావపావకుల నీశ్వరతిమ్మధరాతలేంద్రులన్. ౪౮.

క. అం దగ్రజుండు కవిజన/మందారము పతిహితైకమతి మానవతీ
కందర్పుఁడు తేజోమ/ధ్యందినమార్తాండుఁ డీశ్వరాధిపుఁ డుర్విన్. ౪౯.

సీ. ఉదయాద్రి భేదించె హుత్తరి నిర్జించె గండికోటపురంబుఁ గదలఁ ద్రవ్వి
పెనుగొండ సాధించె బెంగుళూరు హరించెఁ గోవెల నెల్లూరు గుంటుపఱిచె
కుందాణి విసళించె గొడుగుచింత జయించె బాగూరు పంచముపాడుచేసె
సరుగొండ వెకలించె నామూరు మర్దించె సీరంగపట్నంబు బారిసమరి
రాయచౌహత్తమల్లధరావరాహ/మోహనమురారిబర్బరబాహుసాళ్వ
నారసింహప్రతాపసన్నహనుఁ డగుచు/విశ్వహితకారి తిమ్మయయీశ్వరుండు.

మ. నగ్రసింగటీతిపాలుపంపునుడు గొనాఁ జేసి దండెత్తి యీ
శ్వరభూభర్త బెడందకోటయవనాశ్వ్రాతముఁ భీమసం
గరరంగంబునఁ గొల్లవట్టుకొని వీఁకం గందుకూరీపురాం
తరసీమంబునఁ గ్రూఁగఁగా నణఁకె దుర్దాంతారిసంతానముఁ. ౫౧.

సీ. కనుఁ గొన్నచొవలు తక్కినమాట లాలింప బుద్ధిపుట్టనిపుట్టుభోగి విడిచి
వాలిచ్చి నడవడి వర్ణింపఁదగినలావరెదిగ్గజమువంటిమాని విడిచి
తనలోఁతుపాఁతుసైచెము గానరాఁ గూర్చి గలసినమెలపుమోముకానిఁబరిఁగి
నిలుకడ గలకూటములఁ బాయఁజాలక మరిగినకొండంతదొర దొలంగి
వలచి వచ్చిన నిల్లాలిబలె భరించి। పసలఁ జిక్కించి విలసన్మహాస్థనిజభు
జాపరీరంభసుఖములచవులు చూపె। విశ్వధాత్రికిఁ దిమ్మయయిశ్వరుండు. 30.

క. సరి వచ్చు నీతిభూతివి।తరణంబులఁ దిమ్మధరణిధవనందనుఁ డీ
శ్వరుఁడు యుగంధరశితికం। ధరకంధరములకు సని జనంబు నుతింపఁగ. 33.

క. ఆబాంధవనిధి గారాఁ। బొబుక్కాంబల వరించెఁ బరమవివేక
ప్రాబల్యంబున భూల। క్ష్మీబాలలఁ బెండ్లి యైనశ్రీహరిపోలెఁ. 3౪.

క. అదితికి నింద్రోపేంద్రులు। విదితప్రాభవులు సంభవించినపగిదిఁ
సదమలపతివ్రతాసం।పద వెలసినతత్సనోజపత్రాక్షులలోఁ. 3౫.

క. బుక్కాంబకు జన్మించిరి। చక్కనిరూపములఁ బంచసాయకు లనఁ బెం
పెక్కినభుజాబలంబున। దిక్కరు లన నారసింహతిమ్మసమాహుల్. 3౬.

గీ. ఇట్లు తుళువాన్వయాగ్రణి యీశ్వరుండు। పూర్వజన్మతపఃఫలంబునఁ గులంబు
ధన్యత వహింపఁ గన్నపుత్రకులలోనఁ। బ్రభుత నైకొని నరసింహపార్థివుండు. 3౭.

క. భువనంబులు మెచ్చఁగ శై।శవయౌవనసంధి సఫలసంతానములుఁ
సవరించె వాని కెవ్వరు। సవతు సుధాంధసులు దక్క సర్వంసహాపైఁ. 3౮.

ఉ. చర్చించి చూచిన సర్వజ్ఞతాపటుప్రౌఢిమ మరువంబుపరిమళింబు
పరికించి చూచిన నిరుపమత్యాగలక్ష్మీవిలాసము దేవతావరంబు
భావించి చూచిన బహుమానసమ్యగ్దయాభిశోభోక్తి శిలాకుమారంబు
తర్కించి చూచిన ధర్మసంపాదనక్రీడాపవేకంబు తోడునీడ
దుర్మదారాతిహరణచాతుర్యధైర్య। వీర్యగాంభీర్యగుణములు వెన్నతోడఁ
బుట్టినవి సాటిచెప్పఁబ యెట్టునృపుల। నీశ్వరప్రభునరసనృపృథ్వీశ్వరునకు. 3౯.

స్రగ్ధర. ఉగ్గాటించుఁ సమిత్సంయుతరిపున్నపతివ్యూహకల్పాంతకాలో
ద్యద్దుర్లాంఛప్రభాళీధళధళనిభముల్ తాంతకాంతారభూ
ద్యద్ధోరాగ్నిచ్ఛటాశ్రీభగధగసరముల్ దర్పసంపత్ప్రతాపా
స్పద్ధోటీఘోటధాటీశ్వరనరసనకేశప్రతాపాతపంబుల్. ౪౦.

సీ. వివిధచిహ్నంబులు వేర్వేర పూనంగ విష్ణుశంకరుల భావింప వచ్చె
సూచికాముఖమునఁ జూడంగ హరినీలహీరోపలంబుల నెఱుఁగ వచ్చె

జిహ్వాగ్రమున్ బరీక్షింపంగ లవణాబ్ధికలశార్ణవంబులు దెలియ మచ్చిక
నలపున భేదింబు గలుగంగ మృగనాభిహిమవాలుకల నిర్ణయింప వచ్చుగా
గాని లేకున్న నేకప్రకారమై సమస్తమును సంతతభ్రాంతి వారహించు
ననఁగ నీశ్వరనారసింహక్షమాధిపతియశశ్చంద్రికాకదంబములు నిగిడె. శం.

చ. పుడమి హిరణ్యకూన్యవశఁ బొందఁగఁ జేయక విక్రమంబుఁ జూ
పెడుసమయోన మార్గగము షేట్టక పట్టక దేవతార్థ మే
య్యెడ దయమాలి పుణ్యజనహింసకుఁ బోవక సంచరించినం
గడిమి నృసింహమూర్తి సరిగాఁ దగు నీశ్వరనారసింహుతోఁ. శ్ర.

పథ్యంతేములు.

క. ఏతాదృశవిశదగుణా। న్వీతునకు నిరంతరాయవితరణజితజీ
మూతునకు వార్ధిషేషిత। భూతలరక్షావతీర్ణపురుహూతునకుఁ. శ3.

క. దంభసరఃకరటికి దో। స్తంభనిశాతాసిసటికి సకలధరిత్రీ
సంభారభరణధిక్కృత। కుంభీనసనభిభూర్ణకుహనాకిటికిఁ. శ్ర.

క. పాయసనాభాగునకు ది। నారంభణభాస్కరప్రభాభోగునకుఁ
ఘోరాజివిజయభేరీ। ధీరధ్వనిదళితనిఖిలదిగ్భాగునకుఁ. శ్ర.

క. వాణీకరవీణాని। క్వాణరతికి వినయమతికి వరలక్ష్మీక
ళ్యాణనరసింహవిజయపు। రాణకథారమణతానురాగస్థితికిఁ. శ్ర.

క. పరిచితబోధునకు నిరం। తరకాంతభృణాసనాభునకు సౌశ్వశ్రీ
నరసింగవిభుచమూపే। శ్వరనృపతికుమారనరసజననాభునకుఁ. శ2.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా మారచియింపం బూనినవరాహపురాణంబునకుఁ
గథాప్రారంభం బెట్టిదనిన. శ్ర.

శా. సకలపుణ్యారణ్యసస్యవాటములు దట్టము లైనపులకాంకురములు గాఁగ
సరసీనదీనవసలిలపూరము శరీరమునఁ గ్రమ్మినకమ్మఁజెమట గాఁగ
జాతసంభ్రమజంతుసంతానకోలాహలములు గద్గదభాషణములు గాఁగ
కకుబంతకరిదంతకాండకాంతిప్రసారంబు వివర్ణభావంబు గాఁగ
జలధికాంచీవరాగోహసాత్వికోదయములఁ బొదలంగ నిజదంష్ట్రికాగ్రభాఁ
గాఁగిలించె నిశాచరగంధకరటిపాకళింబు మహోకుహనైకళింబు. శ్ర.

క. ఈచందంబున జలనిధి। వీచులఁ దనుఁ ముంచుఁగ నీక వెడలించిన ధా
త్రీచపలేక్షణ వినయ। శ్రీచతురతఁ బలికె హరికిఁ బ్రభుతోడఁ. శం.

గీ. ఏమహాత్ముండవో నిర్ణయింప రాదు। నీవ ప్రతికల్పమున నన్ను నిర్మ్మహింతు
సకలలోకైకనాథ నీజన్మవిధము। నాదిసృష్టియుఁ దెలియంగ నానతిమ్ము. 63.

సీ. పాతీనమూర్తివై పగవాని వ్రచ్చి వేదములు దెచ్చితి రసాతలము చొచ్చి
కచ్ఛపమూర్తివై కలశాబ్ధి వసియించి గిరి వహించితి దురంధరత మించి
పిటివేషివై నన్నుఁ గృపఁ జూచి కాచితి కఠినదంష్ట్రావిటంకమున మోచి
నరమృగాకృతివై జనశ్లాఘ్య ప్రహ్లాద నేలితి పలలాశఁ ద్రోలి
వామనుఁడవై బలీంద్రుగర్వంబు చెఱచి। భార్గవుఁడవై సమస్తభూపతుల నులిచి
రాఘవుఁడవై దశాస్యవక్త్రములు డుల్చి। నిలిచినాఁడవు నీమాయఁ దెలియవశమె.

వ. దేవా యీవారిధి మునింగి కలంగి మిగుల నాపన్న వైనన న్నుద్ధరించితి దురవ
గాహంబు వైనభవదీయగుణసమూహంబులు చతుర్ముఖప్రముఖనిఖిలబృందారకు
లకు వితర్కింప నలవిగా దనిన నే నెంతటిదాన మానరానిక్రత్యంబులు దుష్టనిగ్రహ
శిష్టపరిగ్రహంబులు నీకు నిటమీఁద నీవు సృష్టి గల్పించువిధంబును మదీయసృష్టి
కారణప్రమాణంబులు నాద్యవసానంబులును యుగచతుష్టయసంఖ్యానామధేయం
బులును యుగవిశేషంబులం బుట్టునవస్థాభేదంబులును మదవదరాతినరాధిపతుల
నిర్జించి దోషంబుల విసర్జించి రాజసూయహయమేధాదిమహాధ్వరవిధానంబుల
సుకృతంబు లార్జించి ఖచరచకోరలోచనాకుచలికుచపరిరంభసంభావనావిరాజు
వైనరాజులచంద్రంబును నిన్నుఁ బ్రసన్ననిం జేయుతెఱంగు నెఱింగింపు మని
విన్నవించిన. 73.

క. ఆవాక్యంబులు విని కపటావనిదారంబు దంష్ట్రికాంకూరవిభా
భావళ్యంబులు దిక్కులఁ బై వెన్నెల వెదలు చల్లఁ బకపక నగినఁ. 74.

ఉ. కానఁగ వచ్చె నవ్విభునిగర్భకటాహములోన దేవతా
దానవయక్షకింపురుషతారకశీతకరార్కవహ్నిరు
ద్రానిలసిద్ధసాధ్యవిపినాద్రిసముద్రసరస్తరంగిణీ
మానిభుజంగవిశ్వవసుమానవముఖ్యజగత్త్రిపంచముల్. 75.

క. అవి చూచి మానసంబునఁ। గవిసినభయవిస్మయముల గాత్రంబునఁ గం
పవికారము దలకొనఁగా। నవనివరారోహ నిలువ నంతటిలోనన్. 76.

సీ. శ్రీవత్సకౌస్తుభశ్రీవైజయంతులు గనుపట్టువిపులవక్షంబుతోడ
శార్ఙ్గకౌమోదకీశంఖచక్రంబులు గలభుజార్గళచతుష్కంబుతోడ
శ్రుతిపాఠపరతంత్రమతికి బ్రహ్మకు నివాసం బైననాభిపద్మంబుతోడ
బాలార్కబింబప్రభాడంబరంబు విడంబించుపీతాంబరంబుతోడ

తరధిలోపల ఫణమణికిరణపటలీకాతరంగిత శేషశయ్యాతలమున
బవ్వడించినమూర్తి యేర్పడఁగఁ దాల్చె। సూకరాకృతి వీడ్కొని లోకభర్త. ౫౭.

క. ఆలక్ష్మీపతిఁ గని శై।వాలస్థలినడుమ నున్నవనరుహకర్ణిక
బోలఁగఁ దలపై నంజలి। గీలుకొలిపి సవినయమతి క్షితి నుతి సేసెఁ. ౫౮.

ఉ. నీరజక్షేత్ర వందనము నీకు రమారమణీపతీ సమ
స్కారము నీకు భక్తజనకల్పక దండము నీకు రక్షణో
దార జోహారు నీకు మహిమాంబుసిధీ నతి నీకు నీకు జే
జే రజనీచరాన్వయవిజిత్వరసత్వరబాహువిక్రమా. ౫౯.

మ. మును నీచూపినసూకరాకృతివిధంబున్ గర్భగోళస్థలో
కనికాయంబునుఁ జూచి యే నతిభయాక్రాంతాత్మనైతిఁ జనా
ర్దన కాంతఁ శరణాగతఁ నిరపరాధన్నన్న మన్నించి తె
ల్పు నిరాఘాటకృపాసుధారసమయాంభోరాశిపూరంబునఁ. ౬౦.

వ. అని వినయపూర్వకంబుగా బహుప్రకారంబులం బ్రశంసించి మదీయపదంబులు
కేశవుండును జంఘలు నారాయణుండును నితంబంబు మాధవుండును గుహ్యంబు
గోవిందుండును నాభి విష్ణుండును జఠరంబు మధుసూదనుండును వక్షంబు త్రివిక్ర
ముండును హృదయంబు వామనుండును గంతఁబు శ్రీధరుండును వదనంబు హృషీ
కేశుండును క్షేత్రంబులు పద్మనాభుండును మస్తకంబు దామోదరుండును రక్షింతురు
గా కని వాసుదేవ మూసనామంబుల నంగన్యాసంబు చేసి వసుమతీసతిపునఃప్రణా
మంబు గావించి నీలీచినఁ బ్రసన్నుండై వెండియు నప్పుండరీకాక్షుండు దాక్షిణ్య
లక్ష్మికి నాకరం బైనసూకరాకారంబు వహించి రత్నాకరకాంచిం గాంచి యి
ట్లనియె. ౬౧.

గీ. అవనికామిని నీవు నన్నడిగినట్టి। ప్రశ్న మత్యుత్తమంబు దుర్లభము నిఖిల
వేదశాస్త్రార్థసారంబు వినుము సావధానమతివై వచింతు విస్తరము గాఁగ. ౬౨.

క. క్రమమున సర్గప్రతిసర్గములును మన్వంతరప్రకారంబులు వం
శములును వంశానుచరి।త్రములును లక్షణము లివి పురాణంబునకున్. ౬౩.

వ. అం దనాదిసర్గం బెట్టిదనిన మొదల నాకాశంబునుం బోలె నాతతంబై నిలుతు. నట్టి
నావలన నణురూపంబున నొక్కబుద్ధి జనియించె నది సత్వరజస్తమోగుణంబులఁ
ద్రివిధంబై వైకార్వేర తత్వరూపంబులు వహించె నందు సృష్టికిం బ్రధానం బైనమహ
త్తత్త్వంబు గల్పించితి నాతత్త్వంబున క్షేత్రజ్ఞుండు గలిగె నతనిబుద్ధిని మానసంబు
పుట్టె మానసంబున శ్రవణాదిహేతువు లగునర్థంబులు సంభవించె నర్థంబులవలన

నింద్రియంబు లవతరించె నివి సకలంబును బిండాకారం బయ్యె నప్పిండంబు మాయు మాయ నాచేతం బ్రతిష్ఠితాత్మయై శూన్యంబై తోఁచె శూన్యంబున శబ్దంబును శబ్దంబున గగనంబును గగనంబున సమీరంబును సమీరంబునఁ దేజంబును తేజంబున సలిలంబును సలిలంబున భూతధాత్రియు నిర్మించితి. ఒక.

గీ. నేలఁత భూమ్యాదు లైనయిన్నియును గూడఁ గానొకసబుద్బుదంబైనకలలమయ్యె
నక్కలలమండమై పొల్చె నది ప్రవృద్ధిఁ బొంద జనియించె నీచందమున జగంబు.

గీ. ఆది మద్రూప మగుజలం బాత్మ నైన యే రచించితి సలిలంబు నార మనఁగ
సంజ్ఞ వహియించె నందులో సంతతంబు నుండుకతమున నారాయణుండ నైతి.

క. సారెకుఁ గల్పంబుల నన్నారంబులఁ బవ్వడింప నాబొడ్డున నీ
రేరుహము పుట్టి నజుఁ డవతారంబునఁ బొందె నందుఁ దత్కమలభవుక. ఒ.

క. కనుఁగొని కల్పింపుము జగ మనుచు నదృశ్యుండ నైన నటు చేయుఁగ నే
య్యనువును బొడగానమి నాతనికిం గోపంబు పుట్టెఁ దత్కోపంబుక. ఒఁ.

ఉ. బాలకుఁడై విడించితొడనై వసియించి దృగంబుపూరముల్
జాలుకొనంగ నేడ్చుటయు సాంత్వనభాషల నేడ్పు మాన్ప న
బ్బాలుఁడు పేరు పెట్టు మని పల్కిన రుద్రసమాఖ్య యిచ్చి భూ
పాలలనామనోహరుఁడు సర్వము నీవు సృజింపు మా వుడుక. ఒ.

క. తా లోకవినిర్మితికిం జాలక రుద్రుండు కాండసలిలమునఁ దప
శ్శీలుండై నిలిచిన నా వేళ సరోజాసనుఁడు వివేకము కలిమిక. ఒం.

క. తనదక్షిణవామాంగ్రులఁ బెనుప్రేళ్ళను దక్షు నతనిప్రియసతిఁ నిర్మిం
చిన వారికి స్వాయంభువ మనువు కలిగె మనువుచే సమస్తము పుట్టెక. ఒం.

గీ. అనుచు నద్దేవుఁ డానతిచ్చినవిధంబు తెలియఁగా విని భూతధాత్రీవధూటి
సకలలోకైకనాథ విస్తరము గాఁగఁ బ్రభుమకల్పంబు నాఁటఁ జెప్పంగ వలయు.

మ. అని ధాత్రీసతి పల్క నిట్లను వరాహస్వామి నారాయణుం
డను నీబ్రహ్మ సమస్తభూతములఁ గల్పాదిక వినిర్మించె నం
గన తన్నిర్మితి నీకు నేర్పడఁగ వక్కాణింతు నాలింపు పో
యినకల్పావధిరేయి నిద్రితుఁడనై యే మేలుకో నత్తటిక. ఒ౩.

క. నిరవధికుఁడు పడ్గుణసం భరితుఁడు నారాయణుండుఁ బరపూర్వజుఁడుక
బరమాత్ముఁడు నిఖిలచరా చరజనకుఁడు నైనబ్రహ్మ సత్వాధికుఁ డైక. ఒర.

గీ. కల్పనాబుద్ధి శూన్యలోకంబు లెల్లఁ గని జగత్సృష్టిసంహారకర్త నిందిరాసతీభర్తఁ గూర్చి నారాయణాత్మకంబు హృద్యంబు పద్య మొక్కటి పఠించె.

శ్లోకము. ఆపో నార ఇతి ప్రోక్తా ఆపో వై నరసూనవః
అయనం తస్య తాః ప్రోక్తా స్తేన నారాయణః స్మృతః. 21.

వ. అని పఠించి. 22.

క. ప్రమదంబున గతకల్పాంతమునాఁడును బోలె సృష్టి దాఁ దలఁపఁగ న
క్కమలజునివలన నొకసర్గము పుట్టె నబుద్ధిపూర్వకము దామసమై. 23.

వ. అట్లు పుట్టినసృష్టి పంచవర్షయగు నవిద్య యిదియ ప్రపంచప్రకారంబును నజ్ఞాన మయంబును నగుముఖసర్గం బనం బరంగె మఱియు ను త్తమసర్గం బొకటి చింతింపఁ దిర్యక్స్రోతోమయం బగుసర్గంబు జనియించె నది యుత్పథగ్రాహు లైనపశ్వాదు లగుట నసాధకం బని వెండియు నొక్కసర్గంబు విచారింప నూర్ధ్వస్రోతోమయం బగుసర్గం బవతరించె నది నూర్ధ్వచారులు సాత్వికస్వభావులు నైనదేవత లగుట నసాధకం బని యవాక్స్రోతోమయం బగుసర్గంబు నిర్మించె నందు సాధకులు నత్యంతప్రకాశులు రజోధికులుఁ దమోతిరిక్తులు దుఃఖసంసక్తులుఁ బునఃపునఃప్రవ ర్తకులు నైనమనుష్యు లుద్భవించిరి ప్రథముఁ బగుమహత్సర్గంబును ద్వితీయం బగు తన్మాత్రసర్గంబును దృతీయం బగువైకారికంబును నగునింద్రియసర్గంబును బుద్ధి పూర్వకంబు లగుప్రాకృతసర్గంబులు స్థావరాత్మకం బగుముఖ్యసర్గంబును పశ్వుప్ర ధానం బగుతిర్యక్స్రోతోసర్గంబును దేవభూయిష్ఠం బగునూర్ధ్వస్రోతోసర్గంబును మనుష్యప్రచారం బగునవాక్స్రోతోసర్గంబును సత్వతమోమయం బగుననుగ్రాహ సర్గంబును వైకృతసర్గంబులు ప్రాకృతసర్గంబులు మూఁడును వైకృతసర్గంబు లైదును ప్రాకృతంబును వైకృతంబును నగుకుమారసర్గంబునుంగూడఁ దొమ్మిది సర్గంబు లివి జగంబులకు మూలహేతువు లింక. నేమేమి వినవలయు నడుగు మనిన. 24.

గీ. జగతి యిట్లను నవ్యక్తజన్మఁ డైన జలజభవుచే జనించినసర్గనవక
మెవ్విధంబున వర్ధిల్లె నెఱుఁగఁ జెప్పు త్రిభువనావనసన్నాహ శ్రీవరాహ. 25.

క. అనవుడు విని ధాత్రికి ని ట్లని చెప్పె వరాహదేవుఁ డాది స్వనజా
సనుఁడు సృజియించె రుద్రుని వెనుక సనకాదిమౌనివితతి సృజించెఁ. 26.

వ. ఆతరువాత మరీచ్యత్రుల నంగిరఃపులహులం ప్రతుపులస్త్యులం ప్రచేతోభృగువుల నారదవశిష్ఠుల సృజియించి వీరిలోన నారదుండు తక్కఁ దక్కిన తొమ్మండ్రం బ్రవృత్తిధర్మంబునకు నియోగించి సనకాదుల నివృత్తిధర్మంబునకు నియోగించె.

గీ. విధిపదాంగుష్ఠమున సంభవించె నెవ్వఁ డట్టిదక్షునికూర్మికన్యలకుఁ బుట్టె
సురనిశాచరగరుడకింపురుషకిన్న రాదికం బైనసకలచరాచరంబు. 27.

సీ. వెనుకకు నాగ్రహించినవేళ నర్తితభ్రూలతాభయదాత్తఫాలభూమి
నవతరించినరుద్రు నర్ధనారీనరాకారుని వీక్షించి కమలభవుఁడు
నీవిగ్రహము రెండుగా విభజింపు మటంచు నంతర్ధాన మైన నతఁడు
నారీవిభాగంబు నరవిభాగంబును నేర్పున వేర్వేర నేర్పఱించి
వానిలోపల సరభాగ మానుపూర్వ్యఁ బదునొకండువిధంబులఁ బంచివైచె
నదెకద పదునొకొండవ దనఁగఁ బరఁగు రుద్రసర్గంబు ధాత్రీసరోజనేత్ర. ౮౪.

క. ఈపగిది సృష్టి గణ్యం
బై పొదలిన యుగచతుష్టయస్థితి వినుమా
రూపింతుఁ గృతత్రేతా ద్వాపరకలినామకములు దాలుచు యుగముల్. ౮౫.

క. ఆయుగములు జనవినుత న్యాయపరాయణులు మనుజనాథులు సుర్వై
తేయులు చేసినధర్మ ప్రాయచరిత్రములు తత్పరత వినుమనుచున్. ౮౬.

సీ. ఆనతి యిచ్చె మాయావరాహస్వామి ప్రథమకల్పంబునఁ బ్రభవ మైన
మనువు స్వాయంభువుం డనువాఁడు గనియె నందనులఁ బ్రియవ్రతోత్తానపాద
నామధేయుల వారిలో మదారాతిసంహరణవ్రతుండు ప్రియవ్రతుండు
హయమేధరాజసూయంబులు మొద లైనక్రతువులు సాంగంబు గాఁగఁ జేసి
వసుమతీచక్ర మేకోష్ణవారణముగ నేలి భరతాదిసుతులకు నేడుదీవు
లును ఫలభాగించి యిచ్చి తాఁ జనియెఁ బిదప బదరికారణ్యమునకుఁదపంబుసలుపఁ

క. ఈవిధమునఁ జని భస్మజటావల్కలధారియై దృఢవ్రతనియతిన్
భావములోఁ బరతత్వము భావింపుచు మోహపాశబంధచ్యుతుఁ డై. ౮౭.

శా. అచ్ఛోటం దప మాచరింపఁగఁ దదీక్షాయత్తచిత్తంబునన్
విచ్చేసెన్ సురమౌని నారదుఁడు పాణి స్వీణతంత్రు ల్నభ
స్వచ్చారంబున మూర్ఛనాస్వరవిశేషంబుల్ వెవ ల్చల్లఁగా
నిచ్చన్ మెచ్చుచు దేహవంద్రికలు రాకేందుచ్ఛవి న్మీఱఁగాన్. ౮౮.

ఉ. అప్పుడు డా నెదురొక్కని కృతాంజలియై నృపుఁ డర్ఘ్యపాద్యముల్
దప్పక యిచ్చి మౌని కుశలం బడుగన్ వినిపించి యిట్లనుం
జెప్పుము నిర్వికార సరసీరుహగర్భకుమార యేమియుం
గప్పక నాకు నీకృతయుగంబున నీక్షనుఁగొన్న చిత్రముల్. ౮౯.

మ. అనిసన్ సంయమి చెప్పఁగాఁ బొడఁగె వాక్యప్రౌఢి నిన్నంబగల్
చనియెన్ గంటి నిరస్తభక్తజనతాసంతాపమున్ విశ్వమో
హనకృత్కిన్నరకామినీమధురగానాలాపమున్ శార్ఙ్గసా
ధనకారుణ్యగుణానురూపమును శ్వేతద్వీపమున్ భూవరా. ౯౦.

వ. అందు నందూయమితగంధసింధురంబుచందంబున మండాందోళితపుష్కరం బై పుష్కరస్థలంబు తెఱంగున సంసక్తరాజహంసం బై రాజహంసమండలవిధంబున నుద్దండపుండరీకంబై పుండరీకాదిగజవ్రజంబులాగున ధృతాఖిలచక్రంబై చక్రవర్తి సభాభవనంబునకెవడి సదాధిష్ఠితకవియై కవిమందిరాంగణంబుభంగి సమాసన్న పుణ్యాజనంబై పుణ్యజనేశ్వరభాండాగారంబుపోలిక బరిస్థాపితశంఖంబై శంఖస్వనంబు తేవ నత్యధికంబై పరస్పరఘట్టనంబులం దరంగంబులునాఁగఁ దరంగంబుల మరాళంబు లుయ్యెలలూఁగ మకరందనిష్యందంబుల నరవిందంబులు విజృంభీఁగ నరవిందంబుల నిందిందిరంబులు మూఁగ మంథరగంధవాహవిహారంబుల శీకరంబులు రేఁగ శీకరంబు లంటఁ దీరావనిరుహంబులు దొప్పదోఁగ జలపక్షిపక్షవిక్షేపంబులఁ బద్మినీపత్రంబులు దెఱపిగాఁగఁ బద్మినీపత్రంబులక్రిందఁ గందర్పకేలికిం జక్రవాకమిథునంబులు డాఁగ మనోహరంబై సిరి దొలంకుకొలంకుకెల్లంకున. ౯౨.

సీ. తనకొప్పు శైవాలమును బోల్పఁ దనునిడువాలుఁగన్నులు గండుమీలఁ బోల్పఁ
దనమోము నీరజంబును బోల్పఁ దనముద్దువా తెఱ బంధుజీవకముఁ బోల్పఁ
దనకంధరము శంఖమును బోల్పఁ దనబాహులతికలు నవమృణాలములఁ బోల్పఁ
దనచన్నుఁగవ చక్రదంపతులను బోల్పఁ దనకటీరము సైకతమును బోల్ప
విని మనంబున నమ్మక వీనివాని। వాసి దెలియంగ వలె నని వచ్చె ననఁగ
నెంతయును సౌకుమార్యంబు వింతగొలుప।నొంటి విహరించునొకమచ్చికంటిఁగంటి.

క. కని యెవ్వఁ తెవు జగన్మో।హిని నీనామంబు చెప్పు మిచ్చోటికి ప
చ్చినకార్య మేమి యనవుడు। విని తప్పక చూచి తరుణి వికవిక నవ్వెన్. ౯౯.

ఉ. ఆనలినాక్షి నవ్వుటయు నంతట నామహిమంబు దూలెనో
కాని వసుంధరాధిప వకావకలై చెడిపోయె బ్రహ్మవి
జ్ఞానము వేదశాస్త్రపఠనప్రతిభావిభవంబు గానవి
ద్యానిపుణత్వముం దపము ధర్మవిధిజ్ఞతయు నివ్వేకముక్. ౯౬.

గీ. ఇవ్విధంబున నావిద్య లెల్ల మోటు।పడినఁ జె ట్టిక్కి చేతులు విడిచినట్లు
శోకచింతానిమగ్నుండనై కురంగ।నయన కృపఁ జూచి రక్షించు నన్నటంచు.

సీ. శరణంబు వేఁడ నాచంద్రాస్యతనువునఁ బొడమె గ్రక్కున దివ్యపురుషుఁ డొకఁడు
తద్దేహమున నవతార మయ్యె నొకండు వానిశరీరంబులోన నొకఁడు
రక్తారవిందపత్రవిశాలనేత్రుండు శతకోటిమార్తాండసముఁడు పుట్టె
నివ్విధంబున జనియించినమువ్వురు మాయ మై పోవ నబ్జాయతాక్షి
వాలుఁగన్నుల దళుకులు జాలువాఱ। జిగురువా తెఱ ముసిముసి నగవుదేఱ
గుబ్బచన్నుల బయ్యెదకొంగుజాఱ। దాను నిలిచిన డాయంగ నేను బోయి.౯౭.

సీ. పడఁతి నావేదసంపద యేల పస దప్పె నింతి నాశాస్త్రంబు లేల తూలె.
నలినాక్షి నాపురాణము లేల నశియించె నెలనాగ నాగాన మేల చెడియె
వనిత నామంత్రవాసన యేల నుడివోయె లోలాక్షి నాయోగ మేల పోతి సె
నాతి నాతత్త్వవిజ్ఞాన మేల తొలంగె బాల నావైదుష్య మేల సమసెఁ
దెలియ వినిపింపు మనిన నావేవి సరస కిసలయాస్వాదమత్తకోకిలకలాప
కలకపాలాకారగర్వంబు గెలువఁ జాలు కలికిపలుకులఁ దేనియ లొలుకఁ బలికె.

వ. ఓయి నారద బ్రహ్మవిద్యావిశారద నన్ను సకలశ్రుతికన్యకాజనజననపాత్రి నైన సావిత్రింగా నెఱుంగుము మదీయప్రభావంబుఁ జూపవలసి నీవిద్య లపహరించితి నింతియకాని యేనిమిత్తంబును లేదు నాదుశరీరంబునం బ్రాదుర్భవించినశృంగార కళాభురంధరుం డైనపురుషుండు ఋగ్వేదం బని పేర్కొనం దగిననారాయణుం డతండు సముచ్చారణమాత్రంబున నింధనంబుల గంధవహసఖుండునుంబోలె దురి తంబుల దహించు నన్నారాయణునవలన జనియించినమనోహరాకారుం డైనపురు షుండు యజుర్వేదం బని పేర్కొనం దగినబ్రహ్మ యతండు తూలంబుల వాతూ లంబునుంబోలె దుష్కృతంబులం దూలించు నాబ్రహ్మవలన సంభవించినదివ్య తేజోమయుం డైనపురుషుండు సామవేదం బని పేర్కొనం దగినరుద్రుం డతండు తిమిరంబుల మిహిరుండునుంబోలెఁ గలుషంబుల విరియించు వీరమువ్వురు నద్భుత్ర యంబును వేదత్రయంబును సవనత్రయంబును వర్ణత్రయంబును వారు నీకుఁ దేట పడం బలికితి ననివేదాదివిద్యలు నాకుం బ్రసన్నుఁ నిచ్చి మటియును. ౯౯.

క. ఈసరసితోన స్నానము చేసిన గతజన్మములవిశేషములు నిరా
యాసముగఁ గానవచ్చు మహాసంయమితిలక స్నాన మాడుము డీనఁ. ౧౦౦.

క. అని తా నంతర్ధానం బుఁ బొందె సుధాంశుబింబముఖి కాసారం
బున స్నాన మాడి యేసుం జనుదెంచితి నిన్నుఁ జూడ జనపాలమణీ. ౧౦౧.

చ. అనవుడు నాప్రియవ్రతనరాధిపుఁ డిట్లనియెఁ మహాతపో
ధనునకు నీకుఁ దత్సరసిఁ దానము సేయఁగ నాత్మఁ గానవ
చ్చినయో లిజన్మజాలములచేష్టితము ల్వినిపింపు నాకు నో
మునికులసార్వభౌమ మనముం జెవులుం బరితృప్తిఁ బొందఁగఁ. ౧౦౨.

క. నావుడు వారదుఁ డిట్లను సావిత్రీభాషణానుశాసనమున నే
నావేదసరసిఁ గ్రుంకిన భూవల్లభ వేయిజన్మములు దోఁచె మదిఁ. ౧౦౩.

సీ. వినువానిలో నొక్కజననప్రకారంబు మును చన్నకృతయుగంబున నవంతి
నా నొప్పపుటభేదనంబున సారస్వతాఖ్యుండ నైనబ్రాహ్మణుండ నేను

సకలవేదంబులు శాస్త్రంబులును బురాణంబులఁ బిన్నప్రాయంబునందుఁ
గరతలామలకంబుగా నభ్యసించి విఖ్యాతుల సుతులఁ బెక్కండ్రఁ బడసి
నాఁడునాఁటికి నిడుపులు పైఁడి గాఁగ విత్త మార్జించి సంసారవృత్తివలన
రోసి జీవనభరణప్రయాస మెల్ల నాత్మజులమోఁదఁ బెట్టి మోక్షాభిరతిని. ౧౦౯.

వ. తపంబు సలుప నూహించి కర్మకాండంబునం బుండరీకాక్షు నారాధించి యధో
చితక్రియావిశేషంబునం బితృగణంబులఁ దృప్తిఁ బొందించి వివిధాధ్వరవిధానం
బులఁ బురందరప్రముఖనిఖిలదైత్యాకాతులం బ్రీతులం గావించి పవిత్రాన్నదానం
బులం దక్కినజనంబుల వశీకరించి యిప్పుడు నీకుం జెప్పినసారస్వతం బనుసరో
వరంబునకుం జని. ౧౧౫.

ఈ. తత్సరసీసమీపవసుధాస్థలి నే వసియించి యిందిరా
వత్సుని భక్తవత్సలుని వారిజనాభునిగూర్చి ధైర్యభూ
భృత్సమబ్రహ్మపారము జపించెదుచోఁ బదివేలవేలసం
వత్సరముల్ పలాశఫలవాతజలాభ్యవహారలీలలన్. ౧౧౬.

స్రగ్ధర. సాక్షాత్కారంబు నొందెన్ సకలసురగణస్వామి విష్ణుండు లక్ష్మీ
వక్షోజస్వర్ణకుంభద్వయమృగమదసంవాసితాంగంబుతోడం
బక్షప్రక్షేపవాతభ్రమితనిఖిలదిక్పక్షివాహంబుతోడన్
రక్షఃకంజేక్షణావిభ్రమలయరయనిర్వక్రచక్రంబుతోడన్. ౧౧౭.

గీ. ఇట్లు ప్రత్యక్షమైనలక్ష్మీశ్వరునకు, హరికి దండప్రణామంబు లాచరించి
మస్తకంబున ముకుళితహస్తయుగళి, చేర్చి యిట్లని సంస్తుతించితి మహీశ. ౧౧౮.

క. పారావారశయాన దయారసపరిపూర్ణలోచనాంచల శ్రీమ
న్నారాయణ భువనావన, పారాయణ పరమపురుష పరపారగతా. ౧౧౯.

క. అత్యంతవీర్య నిర్గుణ, సత్యవిశుద్ధప్రభావ శాశ్వత నిఖిలా
దిత్యవిరోధిశిరోధి, క్షిత్యారంభోపలంభ చక్రాసికరా. ౧౨౦.

గీ. సూర్యశీతాంశునయన త్రిశుక్రసంస్థ, ధరణిధారణపటు త్రితత్వలక్ష్య
వాగ్వధూనాథజనక త్రివహ్నిభేద, విదళితాఖిలకలుష త్రివేదగమ్య. ౧౨౧.

క. నిరవధిసంసారార్ణవ, తరణీభూతాంఘ్రియుగ కృతత్రేతాద్వా
పరకలియుగములఁ దాల్తువు, నిరతము సితరక్తపీతనీలాకృతులన్. ౧౨౨.

గీ. సరవిఁ బుట్టించితివి ముఖాబ్జమున భూసురాన్వయంబును బాహుల నవనిపాల
వంశముఁ దొడల వైశ్యాన్వయమును బదముల శూద్రకులంబును గమలనేత్ర.

వ. కావున నీమహోనుభావంబులు వారిజాసనాదులకు బొడ్డానసగోచరంబులు. గావు మావంటిపామరికి గోచరించుట యెట్లు భవన్నామస్మరణైకశరణ్యుండ నైనన్ను ధన్యుంగా ననుగ్రహింపు మని విన్నవించిన బ్రసన్నుండై సకలప్రపంచసంచరిష్ణుండు విష్ణుండు ఘనాఘనస్తనితగంభీరస్వరంబున వరంబు వేఁడు మనిన. ౧౧౪.

క. పూజ్యం బైనభవత్సాయుజ్యము కృపసేయు నాకు సుభటరథినీ
రజ్యత్వరమారణమం।త్రజ్యాటంకారశార్ఙ్గధనురగ్రకరా. ౧౧౫.

గీ. అనిన విని దేవుఁ డిట్లన నవధరించె। నలినభవునిదినావసానంబుదాఁక
నిలుము తరువాత నాతనివలన మహిమ। నెగడ జన్మింపఁగలవు జన్మించి పిదప.

క. నారము పానీయమునకుఁ। బే రానారంబు నీవు పితృగణములకుం
వారక యిచ్చుకతంబున। నారదనామంబు నీకు నలువ ఘటించుఁ. ౧౧౭.

సీ. ఆజన్మమున భూసురాన్వయతిలక సాయుజ్య మిచ్చెద నంచు సురగశాయి
చనినఁ దపఃక్రియాసంసక్తిఁ గొంతకాలంబు వర్తించి దేహంబు విడిచి
కలిసితి బ్రహ్మనిగ్రహమున నంత నానలువ దినావసానమున లేచి
మానసపుత్త్రులలో నన్నుఁ బుట్టించె నాదినప్రారంభ మూది సకల
భూతసృష్టికి నిది నాపురాతనోద్భవప్రకారంబు నాకు దేవత్వసిద్ధి
గలిగె హరిఁ గొల్వ నీవును గొలువుమీ నృపాల శ్రీహరి దురితచండాలహరిని.

చ. అని పరమేష్ఠిసూనుఁడు ప్రియవ్రతరాజవరేణ్యుతోడఁ జె
ప్పినకథ కోలభర్త వినిపించిన భూరమణీలలామ యి
ట్లనియెఁ బురాతనుండు పరమాత్ముఁడు సర్వగుఁ డబ్జనాభుఁ డే
యనువున భావనీయుఁ డగు నత్తెఱఁ గెల్ల నెఱుంగఁ జెప్పుమా. ౧౧౯.

వ. అనవుడు నవ్వరాహదేవుండు ధరావరారోహ నాలోకించి. ౧౨౦.

గీ. మీనకమతకోలమానవమృగకుబ్జ। జామదగ్న్యరామకామపాల
కృష్ణకల్కి। అనుచు నెన్ననీపదిరాజ। సావతారములు రమాధిపతికి. ౧౨౧.

క. పాపాబ్ధిఁ గడచువారికిఁ। దేపలు వైకుంఠరమణదివ్యాకృతివీ
క్షాపేక్ష నడచువారికిఁ। దాపలు ధరణీ దశావతారము లెసుమీ. ౧౨౨.

క. తమదృష్టికిఁ బరమము నాద్యము భవ్యము నవ్యయంబు నైనతదాకా
రము గాన రాఁతి నెప్పుడు। నమరులు సేవింతు రర్చనాదుల మూర్తుల్. ౧౨౩.

వ. మఱియు రజస్తమోగుణప్రధానంబులు సమస్తలోకస్థితిపాలనాధీనంబులు వసుమతీ
వారిపవిత్ర వాయువలాహకవర్ష్మవాసరాధిపవనజవైరిక్షేత్రజ్ఞాభిధానంబులు నైనే

మార్తుల నప్తహోనుభావుండు విశ్వప్రపంచంబు నిండి విహరించు నిది నీవు నన్నడి
గినప్రశ్నంబునకు నుత్తరంబు. ౧౨౮.

క. నావుడు విని ముదితాత్మక। యై వసుమతి వేనుక నాప్రియవ్రతుఁడు సుధాం
భోవాచంయమవచనము। దా విని యెవ్విధిఁ జరించె దంభకిరీంద్రా. ౧౨౯.

ఉ. ఆనతి యిమ్ముటన్న వసుధా వసుభామనిభప్రభాధికుం
డైనప్రియవ్రతుండు మునినంతట వీడ్కొని పోయి దేవపూ
జానియమావసక్తయతిసంతతిసంతతవాద్యమానఘుం
టానిబిడీకృతత్మనికటం బగువేదసరస్తటంబునన్. ౧౩౦.

క. నిష్ణాతతత్పరుఁ డై చతుర్హనకుండీమధ్యవేదిం బదాం
గుష్ఠాగ్రంబున నిల్చి నిశ్చలత నయ్కం జూచుచున్ దైవత
శ్రేష్ఠున్ విష్ణుని బ్రహ్మపారనుతి మెచ్చించె న్సముద్యత్తపో
నిష్ణాతప్రవరుం డితం డనఁగఁ బొండెన్ ముక్తిలీలావతిన్. ౧౩౧.

గీ. ఇది ప్రియవ్రతవృత్తాంత మింక నొక్క। పూర్వరాజన్యకథ విను పుణ్యగుణవి
ధేయుఁ డశ్వశిరోనామధేయుఁ డైన। రాజు గలఁడు వదాన్యత్వరాజరాజు. ౧౩౨.

మ. ధవళాంభోరుహనేత్ర వాఁడు హయమేధంబున్ ఘటింపం దలం
చి విసంఖ్యధ్వజినీపరంపర నుదీచీప్రాచ్యవాచీప్రతీ
చ్యవధిక్షోణికి యజ్ఞముక్తహరిఁ గాయం బంపి కావించె జా
హ్నవికిన్ శాత్రవకంఠరక్తనదికిన్ సాపత్న్యసంవాదమున్. ౧౩౩.

శా. ఈరీతిం గకుబంతముల్ గెలిచి తా నేకాగ్రబుద్ధిన్ వచఃశ్రీ
రేఖాచతురాస్యు లైనమును లార్త్విజ్యంబు గావింప నా
నారాజన్యులు భృత్యులై మెలఁగ భండారంబులం గల్గుబం
గారంబున్ వెదచల్లె విప్రులకు వేడ్కన్ వాజిమేధంబునన్. ౧౩౪.

వ. ఇబ్భంగి సాంగంబుగాఁ దురంగమేధాధ్వరంబు చేసి నిజభుజప్రతాపతపనచ్ఛవిచ్ఛ
టాసిందూరితదిక్కరిశిరుం డశ్వశిరుండు శుద్ధాంతకాంతాసహస్రంబులతోడ నవ
భృతస్నానం బాచరించి కృతార్థుండై చెండవమహేంద్రుండునుం బోలె భూసు
రాశీర్వాదంబులు సోవిదల్లసాహోనినాదంబులు వందిజనపఠ్యమానబిరుదగాధార
వంబులు ధవళచామరధరపురంగేక్షణాకరకంకణక్వణనంబులు మాగధమధురగా
నంబులు భేరీమృదంగపటుందుభిధ్వానంబులుఁ గ్రందుకొన సభామండపంబునకు
వచ్చి నవరత్నసింహాసనంబున సాసీనుం డయ్యె నయ్యవసరంబున.

క. యోగిప్రవరులు కపిలుఁడు। జైగీషవ్యుండు సభకుఁ జనుదెంచుటయున్
జాగిలి నరనాయకుఁ డ।భ్యాగతపూజనము సేసి పలికెం బ్రీతిన్. ౧౩౫.

గీ. యోగివరులార సందేహ మొకటి మిమ్ము। నడుగ వచ్చెద ననఁగ మీయంత నేగు
దెంచినా రాడఁ బోయినతీర్థ మెదురు। గాఁగ వచ్చినకరణి భాగ్యంబుకతన. ౧౩౬.

క. మాయావివర్జితుఁడు నా।రాయణుఁడు పురాణపురుషుఁ డనవద్యుఁడు దా
నేయేవిధములఁ గొలువ వి।ధేయుం డగు నానతిండు తెలియఁగ ననుచున్. ౧౩౭.

క. నానాభువనంబుల మే।మే నారాయణుల మనుచు మెలఁగుదు మీపా
టేని వివేకదశం గన। వో నారాయణుఁ డనంగ నొక్కఁడు కలఁడే. ౧౩౮.

క. మఱచియు నిట్లూడవు పుడ।మిఁ జేఁడ ప్రత్యక్షు మైతి మిప్పుడ మన్ని
ద్దఱి నారాయణులంగా। నెఱుఁగుము విచికిత్సఁ బొంద నేటికి నీకున్. ౧౩౯.

వ. అనిన వార లాడినతుత్తారంబులు కర్ణకఠోరంబు లగుటయు సశ్వశిరుం డవనత
శిరుండై కొండొకవడి విచారించి సవినయంబుగా నిట్లనియె. ౧౪౦.

క. మీ రెఱిఁగినంత యెఱుఁగుదు। నే రాజీవాక్షుమహిమ బుషులార వినం
గా రాదిది వో శ్రీమ। న్నారాయణు నుడుగ వచ్చునా యెవ్వరికిన్. ౧౪౧.

మ. హరితోఁ గౌస్తుభవక్షుతో గరుడవాహారూఢుతో శంఖశా
ర్ఙ్గరథాంగాదివిభాసమానకరుతో రాజీవపత్రాక్షుతో
దొరయంగా నర్థుఁ డెట్టివాఁడును సమర్థుండే మహేంద్రాదిని
గ్గరు లాడేవునిపాదసేవకులు గారా మీరె చర్చింపుఁడీ. ౧౪౨.

క. అనవుడు విని సెలఫులు వా। ర నగుచుఁ దమతపముపోతరంబున నైనం
గనుఁగొనుమీ నారాయణు। నని పలికి సభాజనంబు లాశ్చర్యపడన్. ౧౪౩.

శా. ఈషత్స్మేత్రములోపలం గపిలయోగీంద్రుండు నీలాంబుదో
ల్లేషంబు న్నిరసింపఁ జాలుతనుకాంతిశ్రీలు దిగ్భాములన్
భూషింపంగ నిజాలకుం బరమవిష్ణుం డైన వేవేగ జై
గీషవ్యుండు వహించె నవ్విభునిఁ బట్టీ స్వామియై మూపునన్. ౧౪౪.

క. అప్పుడు భయవిస్మయములు। ముప్పిరిగొన నశ్వశిరుఁడు ముందట వైవై
నుప్పరము లెగయ గరుడుని। కొప్పరమున నున్నకపటగోవిందునకున్. ౧౪౫.

గీ. మ్రొక్కి- యిది గాదు విష్ణునిమూర్తి నాభి। నుండవలెఁ బుండరీకంబు పుండరీక
భవనమున నుండవలె బ్రహ్మ బ్రహ్మతొడల। నుండవలె రుద్రుఁ డట్లు గాకున్న మిథ్య.

మ. వెడవాయల్ విడువుండు మీ రనవుడున్ విద్యాప్రభావంబునం
బొడమూపెం గపిలుండు పంకరుహనాభుండై మరందంబు చి

తొడుసత్తామర నుంచి బ్రహ్మ నలజైగీషవ్యుఁడు న్వానిపెం
దొడ నిల్చెం బసిబిడ్డచందమున రుద్రుం డర్కకోటిప్రభన్. ౧౪౪.

గీ. అది కనుంగొని యిదియు మాయాబలంబు! విశ్వరూపధరుండు శ్రీవిష్ణుఁ డనుచు
ధారుణీభర్త పలికిన నోరిమాట! నోరనే యుండఁ దత్సభాగారమునను. ౧౪౫.

సీ. కనుపట్టె నొకచోట గండభేరుండంబు లోకవంకశరభంబు లుద్భవించె
నావిర్భవించె సింహము లొక్కదిక్కున నొకచాయ బెబ్బులు లుప్పతిల్లెఁ
దలచూపె నొకచక్క దంతావళంబులు జనియించె నొకమూల సైంధవములు
పొడకట్టె నొకవక్క భూమిదారంబులు మహిషంబు లొకగొంది మంద గూడె
నొక్కపట్టునఁ బుట్టె మయూరకీర! కోకిలమరాళకుక్కుట ఘూకకాక
మేకమత్కుణమక్షికామనుపశలభ! దందశూకాదిజంతుకదంబకంబు. ౧౪౬.

క. అంతట నశ్వశిరోభూ!కాంతుఁడు సంయములమహిమగా మనమున సి!
ద్ధాంతీకరించి నిటలా!క్రాంతపరిన్యస్తహస్తపంకేరుహుఁడై. ౧౪౭.

ఉ. ఓపరమాత్మలార కరుణోదధులార నితాంతయోగవి
ద్యాపరతంత్రులార తెలియన్వశమే భవదీయమైనయీ
మైపుణి చాలుఁ జాలు ననినన్ నిజమూర్తులు దాల్చి తాపసుల్
జాపరమేశ్వరా యనిన జంతువు లన్నియుఁ బోయె మాయమై. ౧౪౮.

వ. ఇట్లు మహాశ్చర్యం బైనయోగవిద్యాచాతుర్యంబునం బెక్కుపోకలం బోయి నిల్చిన
మహామునులం గాంచి కలగాంచి మేలుకాంచినచందంబున డెందంబు చలింప
నిలింపవల్లభనిభుం డమ్మహావిభుండు దండప్రణామంబు లాచరించి మీరు నాకుం
జూపినబహురూపంబుల మొఱంగు తెఱంగు మఱుంగు పెట్టక యెఱింగింపుం డనిన
జగజ్జనసంసేవ్యు లైనకపిలజైగీషవ్యులు మంద స్మితంబు వదనారవిందంబులం గంద
ళింప నరనాయక నీవు నారాయణుం డవ్యాధంబునం గొలుచ విధేయుం డగునని
మమ్ము నడిగితివి నారాయణుండు సమస్తంబునుం దన్నకా భావించి కొలిచినం
గాని విధేయుండు గాఁడు సమస్తంబు నతం డగుట నీకుం దెలుపవలసి నా
యణగుణవిలాసములు చూపితిమి యిది మాయగా విచారింపవలవదు నారాయ
ణుండు సమస్తపరిపూర్ణుం డని భావంబున దృఢీకరించి నానావిధోపచారంబుల
వైదికాచారంబుల ననుదినస్నానదానజపహోమాదిపుణ్యకర్మసమర్పణంబుల బ్రా
హ్మణసంతర్పణంబుల నారాధింపుము విధేయుం డయ్యెడు మాచెప్పినపరమజ్ఞాన
సద్భావంబు వడలకు వెండియు వడుగవలసినసంజేహంబు లడుగుము. ౧౪౯.

క. అనవుడుఁ గపిలుం గనుఁగొని జనపాలకుఁ డడిగె మోక్షసంపద్ధర్మం
బునఁ గలదో విజ్ఞానంబునఁ గలదో యొఱుఁగఁ జెప్ప మునికులతిలకా. ౧౫౦.

వ. అని కపిలమునీశ్వరు నశ్వశిరుం డడిగె ననివరాహదేవుండు చెప్పిన మహీమత్త
కాశిని మొదటివృత్తాంతం బానతిమ్మని విన్నవించిన. ౧౫౧.

మ. మణిమంజీరవిలంబమాన బలవన్నత్తాహితవ్యూహభీ
షణసంగ్రామధరాధనంజయవిభాసంపన్న నీరేరుహే
క్షణపూజాపరతంత్ర సాళ్వనరసింగక్షమాభ్యక్షద
క్షిణదోర్దండ నిరంతరాయకరుణాశ్లేషప్రియంభావుకా. ౧౫౨.

క. భూసురసహకారవనీ వాసంతవిలాస విబుధవత్సల సకలా
కాసందర్శితగుణహల్లీసక మదవైరిమండలీఫణిగరుడా. ౧౫౩.

ఉత్సాహ. మండువా బెడందకోట మాహురాది మేదినీ
మండలేశ్వరస్తుతాసమానమానుషోదయా
భండనాజితప్రచండపటహనిస్వనార్భటీ
హిండితాష్టదిక్కుడుంగ యీశ్వరాత్మసంభవా. ౧౫౪.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినంది
నంది సింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభి
ధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ
ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహా
ప్రబంధంబునఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

వరాహపురాణము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీవేంకటాద్రిపతిసం సేవాహేవాకనిపుణ శేషాహిఫణా
ళీవినమనకరకరిసే నావిభ్రమ యీశ్వరేంద్రనరసింహన్నృపా. ౧.

వ. అవధరింపు మవ్వరాహదేవుండు ధాత్రి కిట్లనియె. ౨.

గీ. అట్లు దన్ను మహీకాంతుఁ డడుగఁ దపసి పలికె నరపాల మున్ను గీష్పతి నడిగిరి
బ్రహ్మసుతుఁ డైనవైభ్యుండు రాజవర్య! డైనవసువును నీవ నన్నడిగినట్ల. ౩.

సీ. అది విను చాక్షుషం బైనమన్వంతరంబున బ్రహ్మవంశవర్ధనుఁడు వసువు
నృపరత్న మొకనాఁడు నీరజాసనుఁ గొల్వ నేగుచోఁ దెరువున నెదురుపడ్డ
సకలవిద్యాధరస్వామి చైత్రరథుండు విబుధవర్గంబు సేవింప నలువ
గొలువ యున్నాఁడు గొబ్బునఁ బొమ్మని చెప్ప హుటాహుటిఁ జేర నరిగి
నిలిచె మూఢను మూఢను దొలఁగఁ ద్రోవ రానిసంబడి గని పద్మరాగరత్న
ఖచితహాటకమయకుంభరుచిపరంప రానిరాఘాట మగుహారంబుకడిమి. ౪.

క. ఆసమయంబున వైభ్యమహాసంయమి యేగుదేర నర్ఘ్యాదివిధుల్
చేసి వసునృపతి యెటు విచ్చేసెదవు మునీంద్ర నాకుఁ జెప్పు మటన్నన్. ౫.

క. అనిమిషగురుండు చతురా! ననుఁ సేవింపంగ వచ్చినాఁ డని విని యేఁ
బనివడి చనుదెంచితి నా!తని నొకసందేహ మడుగఁ దుఁచి నృపాలా. ౬.

క. అని వైభ్యుఁడు వసునరపా!లునకుం జెప్పంగ నంతలో నంబురహా
సనుఁ డనిపినఁ దమతమకే!తనములుఁ గరితురగరథపదాతులు మెఱయన్. ౭.

సీ. నడిచె నింద్రుండు కిన్నరకాహళులు మ్రోయ గమనించెళిఖి డిండిమములు మ్రోయఁ
జనియె దండధరుండు జయదుందుభులు మ్రోయ వెళ్ళె దైత్యుఁడుగిడిగిబ్లు మ్రోయఁ
బోయె నంబుధిరాజు బూరగొమ్ములు మ్రోయ జరగె వాయువ్యమురజములు మ్రోయ
నరిగె యక్షుండు కిన్నెరవీణియలు మ్రోయఁ గదలె రుద్రుండు శంఖములు మ్రోయ

నిట్లు దివికి ముద్గాంధసు లెల్ల నేగఁ। గొంతతడవుకు బ్రహ్మ వీడ్కొలుప శిష్య సముదయముఁదానుగశ్యాంతరములుగడచి। వచ్చెసురదేశికుఁడుబహిర్ద్వారమునకు.

క. ఆవేళ వైభ్యవసువసు।ధావరు లాంగిరసుచే యథాసముచితపూ
జావిధులు వడసి నందితు।లై వెంటం జనిరి దివికి నఘుగిరిపవికిన్. ౯.

మ. చనిన న్వారును దాను జీవుఁడు నిజాస్థానీనివాసాంతరం
బున లీలాపరికల్పితేందవశిలాభూమిక్ సుఖాసీనుఁడై
మునికంఠీరవ భూమిభృత్తిలక మమ్ముంగూర్చి మీ రేగుదెం
చినకార్యంబులు చెప్పుఁడా తెలిపి నిశ్చింతాత్ములం జేసెదన్.. ౧౦.

వ. అనవుడు. ౧౦.

క. అమరేంద్రమంత్రితో వైభ్యమహాముని పలికె ముదితుఁడై మోక్షము క
ర్మముసం గలదో సుజ్ఞా।నమునం గలదో వచింపు నావుడు గురుఁడున్. ౧౧.

క. నలినీపత్రము సలి।లంబులఁ బొరయనిరీతి నుత్తముఁడు సత్కర్మం
బులు గానీ దుష్కర్మం।బులు గానీ హరికి నిచ్చి పొరయఁడు వానిన్. ౧౩.

గీ. ఏతదర్థంబు గాఁగ మునీంద్ర లొల్లి। విష్టరక నామకీకటవిభునితోడ
సత్రిగోత్రసముద్భవుఁ డైనసంయ। మనుఁడు చేసినతర్కంబు వినుము నీవు. ౧౪.

మ. ఘనుఁ డాసంయమునుండు తీర్థములు ద్రొక్కం బోవుచో ధర్మకా
ననమధ్యంబున పీచికాపపనసన్నాహంబు జేహంబు ముం
ప నిజస్వాంతము పల్లవింపఁ గనియెన్ భాగీరథిన్ నర్మదా
పనిరాసార్థపదద్వయీవినతికృత్పాథోజభూసారథిన్. ౧౫.

మ. కని తత్తీరవనాంతరంబునఁ గురంగశ్రేణి వెంటన్ గృతాం
తునిరీతిన్ బఱతెంచువిష్టరకు ధానుష్కుం గుణారోపితా
స్త్రుని రక్తాక్షుని జూజురుండలకిరాతున్ ముందరం జూచి చే
త నివారించుచుఁ బల్కెఁ బెద్దరొద నత్యంతానుకంపాత్ముఁడై. ౧౬.

క. ఓయి నిషాదకులేశ్వర యేయకు మేయకుము జీవహింసకు నేలా
రోయవు చెల్లుంబో నీ కేయపకారంబు చేసె నీలే శ్మనిన్. ౧౭.

శా. అవ్యాక్యంబు నిరాకఱించి దిశ లల్లాడం గఠోరంబుగా
నవ్వెన్ నవ్వి నిషాదభర్త మృగసంతానంబుఁ జంపంగ నే
నెవ్వాఁడం బరమాత్మగాక పిసవెట్టే విప్ర యీచీఁకటుల్
ద్రవ్వింపం బనిలేదు నమ్ము మముబోట్లన్ వీరివారిం బలెన్. ౧౮.

గీ. శిశువు మంట్ర నెద్దుఁ జేయుచుఁ జెలుచుచు। నాడునట్లు పోతె నఖిలభూత
సృష్టిఁ దాన చేయుఁ జెలుచు నప్పరమాత్మ। యిది నిజంబు సంశయింప వలదు.
గీ. విశ్వ మాత్మప్రణీత మై వికృతిఁ బొందు। నందులోన నహంభావ మనుచితంబు
గా నెతింగి వివేకులు మానిరనిన। విని మహాశ్చర్యమున సంయమనుఁడు పలికె.
క. లుబ్ధక దూర్వాచర్వణ। లబ్ధి నిజస్వాంతసమ్మిళత్పరమానం
దాబ్ధినిమజ్జన్మగవధ। లుబ్ధుండవు నీకు నీపలుకులుం దగు నే. ౨౧.
సీ. అనిన లుబ్ధకుఁడు వీపున నున్న లోహపువల దెచ్చి ముందర వైచి దీని
లో వహ్ని దరికొల్పు నావుడు ధరణీనిలింపోత్తముండు మండింప లేక
దేశస్థ మయ్యె హుతాశి గన్నులవెంట వేర్వేర కీలలు వేయుఁ జూప
జాలంబు కాదంబగోళంబువలె నొప్పె నప్పుడు బోయ సంయమనుఁ జూచి
యో సంయమి వీనిలో నొక్కకీలఁ। గైకొనుము నీవు గ్రక్కునఁ గడమకీల
లార్పవలె నన్న నాతఁడు నట్ల చేయ। నీరు మిన్నంటు జ్వాలల నాఁ జల్లె. ౨౨.
గీ. ఇవ్విధంబున వలలోనియింగలంబు। చల్లగా నార్చి కీకటస్వామి పలికె
బుషికులోత్తమ యిఁక నాకు నిమ్ము నీవు। కైకొనినకీలఁ గఱకుట్లు గాల్పవలయు.
వ. అనిన విని మునిశ్రేష్ఠుం డాయసానాయంబు డాయం బోయి తదీయరాశంబున
నిజగృహీతజ్వాలంబ యేల మొదలికి దహనలేశంబునుం గానక హీనకళాస్యంబు
తోడ నపహాస్యంబునకు నాస్పదంబై రిచ్చవడి వెచ్చ నూర్చినం గనుంగొని విష్టర
శ్రవుండు మహాగ్ని హుతాశనుండు మూలనాశనంబునం బొందిన బహుముఖశిఖా
నికాయంబు మాయం బైనచందంబునఁ బరమాత్ముండు ప్రకృతిస్థితుం డైన భూతం
బులు సంఖ్యాభూతంబు లగు నతండు వికృతుం డైన వెండియుఁ బ్రభూతంబు
లగు నిది సకలప్రపంచస్థితి శరీరగ్రహణధర్మంబున నెవ్వనికి నెట్టి విహితం బక్క-
ర్మంబు చేసి పరమాత్మునికి సమర్పించెనేని వాఁడు ఫలంబులం బొరయం డని
చెప్పె నప్పుడు. ౨౩.
క. పరతత్త్వవిదుం డగువి।ష్టరశ్రవునిమస్తకము పై దిశాభాగములం
బరిమళము సోడు ముట్టఁగ। సురభూరుహపుష్పవృష్టి జోరునఁ గురిసెన్. ౨౪.
మానిని. మాతరుణీపతి మన్ననఁ బంప విమానము లంబరమార్గసమా
యాతము లయ్యెఁ దదంతరసీమల నన్నట యోగబలాతిశయ
ద్యోతకమూర్తులతో విహరించుచుఁ దోఁచెఁ గృపారసపూర్ణరుఁ డ
ద్వైతవివేకనిధానము చెంచు శతక్రతుముఖ్యులు దన్నుఁ గనఁగ. ౨౫.

చ. తదవసరంబునం బరమతత్త్వము విష్ణు ననేకమూర్తిగా
హృదయములో నెలుంగుకొనుమీ కను మీ వనినట్లు యోగసం
పదమహిమక్ విమానములపై శబరాగ్రణి పెక్కురూపులై
చదలఁ జింప వానిఁ గని సమ్మదనీరధి నోలలాడుచుక్. ౨౭.

క. విష్టరక సిన్నఁ బోలఁ ద్రివిష్టపమున లేరు తత్త్వవిదు లని లబ్ధా
భీష్టత సంయమనమహో! ముష్టింపచపతి నివాసమునకుం జనియెక్. ౨౮.

సీ. కావున నేతత్ప్రకారసుజ్ఞానంబు గలిగి స్వజాతీయకర్మతత్ప
రుం డైనవాఁడు ముక్తుం డని గీప్పతి బోధింపఁ దెలిసి వైభ్యుండు వసువు
నాత్మగేహములకు నరిగిరి నీవు నద్వైతమార్గంబున వాసుదేవు
సేవింపు మశ్వశిరోవసుధాధీశ కలుగు మోక్షం బని కపిలమౌని
చెప్ప నాతఁడు గడు సంతసిల్లి భూవ!ధూలలామకుఁ దనపుత్రు స్థూలశిరుని
భర్తఁగాఁ జేసి చనియెఁ దపస్విజనశ!రణ్యమునకును నైమిశారణ్యమునకు. ౨౯.

క. చని తత్కాననమధ్యం!బున భూపాలుండు యజ్ఞమూర్తిస్తుతి య
జ్ఞనరుక్ గురు నారాధిం!చె ని వరాహంబు చెప్పెఁ జెప్పిన మఱియున్. ౩౦.

గీ. పృథివి యి ట్లను యజ్ఞమూర్తిస్తుతిప్ర!కార మానతి యిమ్ము భూదారవర్య
వినఁగవలె నన్న దేవుండు ఘనఘనాఘ!నార్భటీవిస్ఫుటోక్తి నిట్లని వచించె. ౩౧.

సీ. బ్రహ్మేంద్రమహేంద్రపావకపవమానవిధువిభాకరముఖ్యవిబుధయాజ్య
శశినూర్యనేత్ర భాస్వరదంష్ట్ర వత్సరాంశాయనకుక్షి దర్భాంగరోమ
యిధ్మసక్థి జగత్త్రయీదిశాభ్యంతరవ్యాప్తశరీర విశ్వప్రసూతి
సకలదేవాసురజయనిమిత్తానుయుగాంగీకృతైకనరావతార
యజ్ఞమూర్తి ఋభృత్సన్నిభాంగ యీశ!యిజ్య పరమాణుతుల్య యోగీంద్రపూజ్య
హరి జనార్దన మూర్ధసహస్ర పరమ! వేదవేదాంగవేదాంతవేద్య నిత్య. ౩౨.

క. ఈసకలము చతురాస్యుఁడ!వై సృజియింపుదువు చక్రివై కాతువు లీ
లాసంపన్నత రుద్రుఁడ!వై సమయింపుదువు నీవ యజ్ఞనరేంద్రా. ౩౩.

వ. సంసారచక్రచంక్రమణక్రమణసంక్షీయకాంక్షు లైనమహానుభావులకు సేవ్యుండవు నీవ దేవా సీమానసంబున మానసంబును నీ నేత్రంబుల నేత్రంబులు నీశరీరంబున శరీరంబును సమర్పించినవాఁడ నన్యథా శరణంబు లేనివాఁడ నన్నుం గృతార్థునిం జేయు మని యజ్ఞమూర్తిస్తోత్రంబునఁ బ్రార్థించినఁ బ్రసన్నుండై యజ్ఞనరుండు సహస్రకరసహస్రదుస్సహమహామహోనివహంబై తనపురోభాగంబున వెలుంగ నందు శ్వశిరోనశేశ్వరుండు లయంబునం బొందె నని చెప్పిన వరాహస్వామికి భూమి యి ట్లనియె. ౩౪.

క. వైభ్యుఁడు వసుభూపతియు సుధాభ్యవహారగురుతోడ నద్వైతజ్ఞా
నాభ్యాసము చేసి తదీయాభ్యున్నతి నేమి యైరి హరికిఁబ్రవర్ధ్యు. 3౫.

చ. అనవుడు దేవుఁ డిట్లనియె నట్లు బృహస్పతిచేత బోధముఁ
బొని వసుభూవిభుండు దనవీటికి నేగి జగజ్జనానురం
జనకరుఁడై వసుంధర భుజాభుజగంబునఁ దాల్చి శాత్రవా
వనిపులఁ గూల్చి విష్ణుని వివర్జితభేదమునం భజించుచున్. 3౬.

ఉ. చేసె ననేకయాగములు జీవనసౌఖ్యము నెమ్మనంబునన్
రోసె వివస్వదాహ్వాయతనూజునిపై నిజరాజ్యభారమున్
వేసె వివేకనిష్ఠురలవిత్రముచే నఘపాశబంధముల్
గోసెఁ బురీనివాసమునకుం బెడఁబాసె బుధుల్ నుతింపఁగన్. 3౭.

వ. ఇట్లు సంగపరిత్యాగంబు గావించి తపోవనంబునకుం జని కాశ్మీరవల్లభుండు పుండ
రీకాక్షస్తోత్రంబు జపించుచు నియతాత్ముండై. 3౮.

క. పుష్కరతీర్థతటంబున దుష్కరతప మాచరించి తుది ముందట నా
విష్కారంబునఁ బొందిన పుష్కరపత్రాక్షుదేహమున లయ మయ్యెన్. 3౯.

గీ. నావుడు మహావరాహంబునకు ధరిత్రీదేవ నీభక్తరాలికిఁ దెలియఁ జెప్పు
పరమనుతిఁ బుండరీకాక్షస్తోత్రమును వసుక్షమాపాలనాథునిమోక్షగతియు. ౪౦.

వ. అనిన నద్దేవుండు సవిస్తరభాషావిశేషంబున. ౪౧.

గీ. అఖిలవేదాంతవేద్య మహం భజామి సంభవక్షయరహిత మహం భజామి
సాసిచక్రాబ్జశార్ఙ్గ మహం భజామి కుంభసాగరశయన మహం భజామి. ౪౨.

పృథ్వి. నమామి మధుసూదనం నవపయోదనీలత్విషం
నమామి పరమేశ్వరం నఖరభిన్నరాత్రించరం
నమామి పురుషోత్తమం నలినగేహినీనాయకం
నమామి కరుణాస్పదం నగధురీణతాదక్షిణం. ౪౩.

వ. అని వసుమహేశ్వరుండు సంస్తుతించె నిది పుండరీకాక్షస్తోత్రంబు వెండియు
నతండు పుండరీకాక్షు నుద్దేశించి మహాత్మా చరాచరప్రపంచంబున నెద్దియు భవ
ద్వ్యతిరిక్తంబు లేదు సర్వంబును భవన్మయంబకా నెఱింగినవాఁడ నని పలుకునవ
సరంబున వానిశరీరంబువలన. ౪౪.

సీ. గిరికొన్నపల్లజుంజురువెండ్రుకలవాఁడు మిసమిస మనుమిట్లనొసలివాఁడు
కోరచూపులయెట్టిచేయగ్గుడ్డులవాఁడు బైసిమాలినభ్రూనిపుణతవాఁడు

కొడవంటివంకలగొగ్గిపండులవాఁడు దుమ్ము పట్టినబొక్కిఁబోమ్మువాఁడు
గాటంబుగా నిర్లుగవియుదేహమువాఁడు కడు నక్కలించినకడుపువాఁడు
వైపు దప్పినచేతులవాఁడు మొద్దు।వ్రేళ్ళవంకరకొంకరకాళ్ళవాఁడు
కుఱుచవాఁడు వికారపుగూనివీఁపు।వాఁడు కాలినకొఱడుభావమున వెడలె. ౪౫

గీ. వెడలి సాంజలియై వసూర్వీకళత్ర। నన్నఁ బనిగొమ్ము నాపుడు నిన్నఁ బనిగొ
వంగ నేటికి నాకు నీనామ మేమి। యేకతానకు వచ్చితిరా కిరాత. ౪౬

గీ అనినఁ గా శ్రీరపతికి ని ట్లనియె వాఁడు। తొంటిభవముననుండి నీవెంటవెంట
నంటువాయని నీబ్రహ్మహత్యఁగాని। యేఁ గిరాతుండఁగాఁ జూమొ నృపవరేణ్య.

సీ. అది యెట్టిదనిన నీ వవధరింపుము గతకలియుగంబునఁ బౌండ్రకులమునందు
జనియించి యామ్యదిశావధూచరణమణీనూపురము జనస్థానపురము
పరధరిత్రీనాథు లరిగాపులై భజింపఁగ నేలి దోశ్ప్రతాపమున వ్రాలి.
కరులు వాజులు శతాంగములు పదాతులు వెంటరా నొకనాఁడు వేఁటవెడలి
కాననము చొచ్చి శార్దూలఋక్షసూకరప్రముఖజంతుసంతతి వ్రచ్చి నచ్చి
నారసంబున మృగవేషధారి యైన। యతికులస్వామిఁ గూలనేసితివి నీవు. ౪౭

గీ. ఏయుటయుఁ గొంతదూరంబు పోయి మృగము। ప్రస్రవణశైలకందరాభ్యంతరమునఁ
బరమతాపసవేషియై పడియెఁ బడిన। నది నిజాలకు సారంగ మనుచు డాసి. ౪౮

క. కృతకహరిణాతనక్షుర। ప్రతిభటశాతాంబకప్రపాతాంగవిని
ర్గతరక్తసిక్తమునికుల।పతి వీక్షించితివి గుండె బగ్గునఁ బగులన్. ౪౯

మ. మునిచూడామణి నట్లు చూచి భయసంపూర్ణాంతరంగుండవై
కనుగెందమ్ముల జాఱి మేన వఱిదల్ గట్టంగ బాష్పాంబువుల్
వనికావాటికి వేఁట రారె హరిణవ్రాతంబులం జంపరే
కనిరే పాతకి నైననేను బలె దుష్కర్మంబు ధాత్రీపతుల్. ౫౦

సీ. అక్కటా పరమసంయమిఁ జంపి క్రమ్మఱఁ బురికి నే నేమని పోవువాఁడ
నాసరిమేదినీనాథులలోన నే నేచందమునఁ దలయెత్తువాఁడ
నేతరంబున లేనియియ్యపకీర్తిపంకంబు నే నేమిటఁ గడుగువాఁడ
దరిదాపు లేనిదుస్తరపాతకాంబునిధానంబు నే నెట్లు దాటువాఁడ
నను మఁ బెక్కువిధంబుల నడలి బడలి। వేదనానలశిఖలచే వెచ్చి నొచ్చి
కారణము లేక తగిలినకల్మషంబు। బయలుపడనీక మనసునఁ బదిలపఱిచి. ౫౧

క. మాటికి నీక సంసారం।బేటికి ననుబుద్ధి పుట్టుఁ బృథ్వీశ్వర న
న్నేటికి నెదు రీఁదినగతి।వీటికి వచ్చితివి మఱలి విన్నఁదనముతోఁక. ౫౨

గా. ఆవేళ నిశిఁ జూచి బాంధవచమూపామాత్యవర్గంబు చిం
తావైకల్యముతోడ భూపతికి మానం బేల వాటిల్లె నే
లా వాడెన్వదనంబు నేత్రముల నేలా తొట్టె బాష్పంబు లే
లా వైవర్ణ్యము దోఁచె దేహమున నేలా పుట్టె నిట్టూర్పులో. ౫౫.

క. అని సంశయింప బాంధవజనముల సేనాధిపతుల సచివులఁ జేసి
న్నని పాండవ శుద్ధాంతం బునకుం జని బ్రహ్మహత్య మొగమున ప్రేలఁ. ౫౬.

సీ. ఊబుసుపోకకు నైన నొల్లవు చెవిఁజేర్ప వైణికవల్లకీవాదనములు
క్రోఁగంట నైన వీక్షింపవు శుద్ధాంతకామినీమణులశృంగారకళలు
పెనుబండువున నైనఁ బెట్ట నూహ్యానవు కట్టాణిముత్యంబులహారలతలు
కల నైన ననుమేన నలఁదవు పన్నీటఁ గలపినకా శ్మీరకర్దమములు
మఱచి యైన విహారరమ్యస్థలంబు! చేర నరుగవు సుకృతలక్ష్మీవియోగ
వేదనాచ్ఛాయమానమనోదురంత! చింతఁ జీకాకు పడి మహీకాంత నీవు. ౫౭.

ఉ. ఇవ్విధంబున శరీరసౌఖ్యంబువలన వైముఖ్యంబును సకలసామ్రాజ్యోపకరణంబుల
వలన నిరాకరణంబును మృగయావినోదంబులవలన ఖేదంబును వహించి సహించి
నిలువరాని బ్రహ్మహత్యాపాతకంబు నివర్తింప విచారించి శ్రీహరిప్రీతిగా సుప్రతం
బులు సలుప నుద్యోగించునవసరంబున. ౫౮.

ఉ. పిట్టలవాతు లెండ నలిబృందముపాటు లవారి నిండ ని
ట్టట్టు చనంగ రాక ఘణు లాఁకట నుండఁ గభస్తిమచ్చిలా
పట్టికలక్ హుతాశనుఁడు బగ్గన మండ ధరిత్రిమీఁదఁ జూ
పట్టి రసాలసాలములు పండ నిదాఘము వచ్చె నుగ్రమై. ౫౯.

క. ఆసమయంబున శైలగ! హాసీమల మండు వనహుతాశనము నృపా
లా సతతము నీహృదయము! లో సంతాపాగ్ని వోలె లోలాప్తులచేక్. ౬౦.

చ. సమత సమస్తచిత్తముల సంతతముక్ విహరించుఁ గాన దై
వము మదనుండె తథ్య మని వంచన యించుక లేక యెండచేఁ
గమలపుటీకటాహములఁ గ్రాఁగెడు తేనియనూనెఁ దప్తమా
షము దొడికెక్ మదభ్రమరజాలము గేలిసరోవరంబులక్. ౬౧.

క. పెనుగాలి చఱచి కొట్టిన! వినువీధికి నెగసి ధూళి విలసిల్లె మహీ
వనజేక్షణ తీవ్రతాప!మునకు వెఱచి పెట్టుకొన్నముసుఁగును బోలెక్. ౬౨.

తే. నీరనిధిరాజు కరుణించి నిష్ఠురాత!పంబుచే నొచ్చె నని భూతలంబు శీత
లంబు సేయంగఁ బంపినలహరు లనఁగ! నెండమావులు గనుపట్టె నెల్లకడల. ౬౩.

క. ఎండకు నోర్వఁగఁ జాలక, కొండలు మొఱవెట్టి ననఁగఁ గోలువ్వలులు గుహా
మండలములనుండి మహాతుండంబులు దెఱచి భ్రాంకృతులు గావించెఁ. 13.

సీ. జిలిబిలిమంచు కించిన్మాత్రమును లేక పంచబంగాళమై పాఱిపోవ
చల్లదనం బెల్లఁ బల్లవాధ్వరలనిబ్బరపుబ్బపాలిండ్లపంచ నొదుగ
నుదకంబు తెకతెక నుడుక నీఁదికి రాక మడుగులమీనంబు లడుగుచేర
దశదిశాంతరములఁ దఱచుగా విస్ఫులింగములు గ్రక్కుచు వడగాలి సుడియ
నధ్వనీనులగుండియ లవియ వాఁడి చూపె మల్లీలతావల్లకీపరాగ
ధూసరంబులు దప్తముక్తాసరములు మాసరంబులు నైదాఘువాసరములు. 14.

వ. అట్టివాసరంబులు గలజ్యేష్ఠమాసంబున శుక్లపక్షంబున నేకాదశీదినంబున హరిప్రీతి
గా నీవు నిర్జలోపవాసంబు చేసి నిజరాజధాని యైనజనస్థానపురంబున విష్ణుదేవా
లయంబున మహోత్సవంబు గావించి శ్రీమహాభాగవతాదిపురాణశ్రవణంబున నా
రాత్రి జాగరణంబు సల్పి మఱునాఁడు పూర్వపర్వతశిఖరభూమిసామిసముదిత
మిహిరకిరణకిసలయవ్రాతంబునకు బాలచూతం బైనప్రభాతంబునం గృతస్నానుండ
వై సాలంకారగవిసహస్రంబు మహీసురపర్వులకు దానం బిచ్చి పారణకుం బోవ సమ
కట్టి మణికట్టిమస్థలంబున నడుగు వెట్టుసమయంబున నెట్టఁబడి నుదరశూలంబు
పుట్టి జగజెట్టి వైద్యులచేత భేద్యంబుగాక మిగుల నుద్రేకించినఁ బ్రాణంబు కంఠ
కోణంబులఁ బెట్టుకొని కూర్మిరాణి యైననారాయణిం గటాక్షించి హీనస్వరంబున.

క. ఓనారాయణి నిన్నుఁ బ్రాణముగాఁ జూచునాకు వట్టి దలఁచి పా
పానకు నొడిగట్టుకొనెం గా నేఁడు విధాత యేది గతి యిఁక నీకున్. 15.

మ. అని ప్రాణానిలముల్ తోఁగుతటి భార్యానామధేయచ్ఛలం
బున నారాయణపర్ణముల్ తడవి తత్పుణ్యప్రభావోదయం
బున వైకుంఠపురప్రవేశమునకుం బోవంగ రోషించి ని
న్ను నిరోధింపఁగ బ్రహ్మహత్య నగు నేను న్వెంట నే తెంచితిన్. 16.

వ. అప్పుడు నిప్పులు రాలుకటాక్షంబున నన్ను వీక్షించి విష్ణుభక్తుని వెంబడించి యిది
యెక్కడిపిశాచంబు వచ్చె నని సంభ్రమంబున. 17.

క. పదములఁ బడి మొఱవెట్టఁగ, నదయతఁ బెడఁకేలు గట్టి హరివీరభటుల్
చదియఁగ మోదిరి పెదపెద, గుదియలు గొని యెముక లెల్ల గుల్లలు గాఁగన్. 18.

గీ. మోదుటయు సూక్ష్మరూపినై మేదినీశ, తావకము లైనరోమరంధ్రముల నుంటిఁ
గాని వైకుంఠవిభునికింకరులచేత, నంత నొచ్చియు విడువ లే నైతి నిన్ను. 19.

ఈ. ఆగతి మత్స్యవిష్టసకలాంగరుహంబులతోడ ముక్తిలక్ష్మీగృహ మైనవిష్ణుపురికిం జని భోగపరంపరైకదీ
ప్తిగుణయుక్తి నందు వొకకల్పము నీవు వసింప నేనుఁ దే
జోగరిమంబున న్వీడువఁ జూ నిను సోఁకినవాఁటనుండియుఁ. ౭౧.

సీ. అంతట దివసాంత మగుటయు బ్రహ్మ నిద్రాసమన్వితుఁడై రాత్రి గడపి
మఱునాఁడు సృష్టినిర్మాణంబు సేయుచో మేదినీశ్వర నిన్ను నాదిసృష్టిఁ
గృతయుగంబున వినిర్మించే గాశ్మీరాధిపతి సుమనోనరపాలువలన
నిర్మింప నేనును నీతనూరుహములతోన ప్రట్టితి శశిలోనికందు
పగిది నావిధంబునను శ్రీపతిపదాబ్జ! పూజ వెలిగాఁగ నీజన్మమున ననేక
యజ్ఞదానాదిపుణ్యకృత్యములు నియమ! పరతఁ జేసితి చేసినఁ బాయ నైతి. ౭౭.

మత్తకోకిల. అటుయప్రతిబంధరూపమ నైననన్ను వసుంధరా
ధ్యక్షు యిప్పుడు విష్ణుభక్తుఁడ వై పతించినపుండకీ
కాక్షుపారము తావకాంగరుహంబులం బెడఁబాపుటఁ
మోక్షసంపద చేరెడుఁ మనముఁ సుకర్మముఁ గోరెడుఁ. ౭౩.

వ. అని చెప్పిన వసునృపాలవర్యుం డాశ్చర్యంబునం బొంది ముందటం గిరాతరూపం
బున నున్న పురాతనబ్రహ్మహత్యాపాతకంబు నవలోకించి నాకు నీకతంబునఁ బూ
ర్వజన్మసంస్మరణంబు గలిగె నీవును మత్ప్రసాదంబున ధర్మవ్యాధుండవు గమ్మని
వరం బిచ్చి ప్రత్యక్షుం బైనపరతత్వంబునుం దానును దివ్యవిమానం బెక్కి చనియె
నప్పుండరీకాక్షుపారస్తవంబు పఠించిన నాకర్ణించినం బుష్కరతీర్థయాత్రాఫలంబు
సిద్ధించు నని చెప్పిన విశ్వంభరావధూటి దేవా వసునరేశ్వరుండు ముక్తుం డగుట
యెఱింగి వైభ్యుం డేమి చేసె నానతి మ్మనిన వరాహదేవుం డి ట్లనియె. ౭౪.

క. ధరణీకాశ్మీరాధీశ్వరుఁడు వసువు ముక్తికాంత వరియించుట భూ
సురకోటి చెప్పె వైభ్యుఁడు! హరిపూజాపరుఁడు తీర్థయాత్రోన్ముఖుఁడై. ౭౫.

సీ. చేదోయి నొసలఁ జెర్చి నసంతశాయికి రంగధామునకు సాష్టాంగ మెఱఁగి
ప్రణమిల్లఁ గాంచివరదరాజునకు నమస్కృతి చేసి వేంకటాద్రీశునకును
మొక్కి నహోబలేంద్రునకు సింహాచలనాయకునకు వందనము ఘటించె
నతి సల్పె శ్రీకూర్మపతికి దండంబు సమర్పించే బురుషోత్తమాధిపునకు
పరవి నీవైష్ణవస్థానపరిసరములఁ గలనదీసరసీవాపికాతటాక
ముల మునుంగుచుఁ దత్తీరపుణ్యగహన కుసుమసౌరభ్యసంపద కొల్లగొనుచు.

క. భాగీరథికిం బోయి ప్రయాగమునకు నేగి పిదప నావైభ్యమహా
యోగి చనియెఁ బితరులబుణ! మీగికొనఁగ దురితహరిణమృగయకు గయకుఁ.

సీ. చని ఘల్గునీనదీసలిలపూరమునఁ గృతస్నానుఁడై గదాధరునిఁ గొల్చి
పితృపర్వతము చేరి పేరెలుంగునఁ గులగోత్రనామములు వాక్రుచ్చి సత్తు
సత్తుగాఁ జల్లె హస్తములు మోఁదికి నెత్తి పితృగణంబులను జే ర్పేఁదిలిచి
క్షేత్రోపవాసంబు చేసి తద్దివసంబు గడపి సూర్యోదయకాలమునకు
నిత్యనైమిత్తికము లైననియమవిధులుదీర్చి పిండప్రదానవిధిని సదర్భ
మాషగోధూమయవచూర్ణమధుతిలాది। సముచితద్రవ్యములు చాల సంతరించి.

క. తా వచ్చె వెంటఁ గొల్చి గ।యావాసులు రా యతాత్ముఁడై పితరులకుం
గైవల్యపదము చేరఁగ। నావట మన నొప్పునట్లయవటంబునకున్. ౭౯.

శా. ఈచందంబున వచ్చి తద్వటమహీజేంద్రంబుక్రింద న్వి శి
ష్టాచారోచితకృత్యముల్ జరపి కంజాప్తుండు మధ్యాహ్నలీ
లాచాతుర్యము చూపఁ జూపఁదగుకాలానం బిత్పవ్రాతముక్
తేచాపంగ మహామునీశ్వరుఁడు చేసెన్ బిండదానక్రియల్. ౮౦.

క. హరహరవిధిగుహవైశ్వా।నరత్రయాదిత్యశశిగణపతిక్రౌంచా
మరవరకుంభజకశ్యప। చరణంబులమోఁదఁ బిండపుండము నిలిసెన్. ౮౧.

వ. మఱియు జిహ్వాలోలరామగయాదివిశేషంబులం బైతృకక్రియాకలాపంబులు నిర్వ
ర్తించి కృతకృత్యుండై కొండొకకాలంబు ఘోరతపం బాచరింప నొక్కనాఁడు
త్రసరేణుపరిమాణంబును మధ్యందినమార్తాండమండలప్రభావిభాసమానంబును నైన
విమానం బెక్కి పరమాణుసమానదేహుండు. దివ్యపురుషుండు ముందఱఁ బ్రత్య
క్షుండై. ౮౨.

గీ. బ్రహ్మవిజ్ఞానసూనసౌరభ్య వైభ్య। యిట్టి ఘోరతపోనిష్ఠ నేమికార
ణంబునకు నున్నవాఁడవు నాకుఁ జెప్పు। మనుచు నాశ్చర్యకరముగా నంతలోన.

మ. అతిసూక్ష్మాకృతి మాని కైకొనె మహీయత్వంబు సప్తాబ్ధివే
ష్టితవిశ్వంభర నిండె నంబరము దాఁటెన్ సర్వదిక్కుంభికుం
భతటప్రాంతము లాక్రమించె నిఖిలబ్రహ్మాండము త్రోచె నా
హతనూదీప్తులు క్రొమ్మెఱుంగుల హసింపం దద్విమానంబుతోన్. ౮౫.

క. అతనికి వినయాన్వితమతి। యతిపతి నతి చేసి పలికె నప్పటినీసూ
క్ష్మత యిప్పటినీసంపూ।ర్ణత చూడఁగ విస్మయంబు నామదిఁ బొడమెన్. ౮౪.

గీ. ఏమహాపురుషుండవో యెఱుఁగరాదు। మామకస్వాంతవిచికిత్స మాన్పి మన్నిన
వనరహోసనవంశవర్ధన కృతార్థ। వత్స నినుఁ జూచువేడుకవచ్చినాఁడ. ౮౫.

క. జనలోకనివాసుఁడ య।ద్రునిగాదిలితమ్ముఁడన్ సరోరుహసంజా
తునిమానసపుత్రుఁడ నే। సనత్కుమారుండ ననిన సంయమి పల్కెన్. ౮౬.

చ. యతిజనసేవ్యమానమహిమాంబునిధాన సనత్కుమార సం
తతనియమప్రచార కృప ననుఁ గృతార్థుఁడ వంచు నాన తి
చ్చితి రెటుగాఁ గృతార్థుఁడ రచించితిగో జపముల్ తపంబులుం
గ్రతువులు గాక మీరు బలెఁ గాంచితిగో పరతత్త్వబోధముఁ. తా:

సీ. నావుడు బ్రహ్మమానససమారుండు సనత్కుమారుండు సన్తార్దనిరత
వినుము గయాక్షేత్రమున నెవ్వరికి నొక్కనాఁడు పిండప్రదానంబు సేయ
నబ్బదు నిచ్చలు నట్టియాగయ నీకు నబ్బెఁ బిండప్రదానాగ్నిహోత్ర
జపతపంబులఁ బితృసంతృప్తి గావింప సాహ్లాద్దదాపాణి శారిఁ గొలువ
విమలవీచీఘటాఘుమఘుమనినాద బధిరితాఖిలదిక్చక్రఫల్గునీన
దీపవిత్రోదకంబులఁ దీర్థమాడ నింతకంటెఁ గృతార్థత్వ మెట్టి చెపుము. తా.

ఉ. అద్భుత మింక నొక్కయితిహాసము చెప్పెదఁ దీనిన్న దోఃప్రతా
పోద్భటుఁడైన విశాలపురినుండి విశాలనతేశ్వరుండు పు
త్రోద్భవకాతుకానుభవ మొక్కటి లేమికి వేఁగి వాక్యసం
పద్భుజగేంద్రసన్నిభుల బ్రాహ్మణులం బిలిపించి వారితోఁ. తా.

ఉ. ఓసరసీరుహాసనకులోద్భవులార సుతాభిలాష నేఁ
జేసితి యాగము ల్వీపినసీమల ఘోరతపంబు చేసితిఁ
జేసితిఁ గన్యకానకసింధురధేనురథాశ్వదానముల్
చేసిన నామనోరథము చెందదు కారణ మేమి చెప్పుఁడా. తా.

మ. అనినఁ సంపద లెన్ని గల్గిన నరేశా యింద్రసంకాశ నం
దనుఁ డొక్కండును లేమి నీనగరు చిన్నంబోయె వేయేల మే
చని భక్తిం బితృకోటి నెల్ల గయలోనం దృప్తి పొందింపు నం
దనుఁ డంభోనిధివేష్టితాఖిలధరాధారేయుఁడై పుట్టిడుఁ. తా.

క. అని చెప్పి సజ్జనానం।దను నందనుఁ గను మటంచుఁ దనమకుటతటం
బున నక్షత లిడి దీవిం।చి నివాసములకు విప్రసింహులు చనినఁ. తా.

క. తృణమాత్రము నిలువక వా।రణరథహయభటులు వెంట రా భేరి ధ్వణం
ధ్వణ మనఁగ నమోఘబ్రా।హ్మణశిష యనుచును విశాలుఁ డరిగెఁ గయకుఁ. తా.

చ. అరిగి కనత్తరంగశిశిరానిలవల్గనఫల్గునీతటాం
తరమున సైన్యము ల్విడియుఁ దా గయలోఁ బితృతర్పణైకత
త్పరమతి పిండదానము యథావిధిఁ జేయుచునుండి చూచె ము
ష్కర సితరక్తకృష్ణతనువుల్ గలవారల నంబరంబునఁ. తా.

గీ. ఇట్లు చూచి విశాలనకేశ్వరుండు। మీకు నామంబు లెవ్వి యేమిటికి మీరు
వచ్చితిరి నాకుఁ జెప్పంగ వలయు ననినఁ। జెప్పె నిట్లని వారిలోఁ సితతనుండు.

క. నను సితుఁ డందురు ధాత్రీ।జనులు శరత్కాలచంద్రసన్నిభవర్ణం
బున సత్కర్మంబున వ।ర్తనమున నే నిన్నుఁ గన్నతండ్రిం దండ్రీ. ౯౭.

శాపాహా పెట్టంగ మహీసుపర్వులమెడల్ గోసెం బరస్త్రీరతిం
బ్రాపించెక సుకృతంబుత్రోవకుఁ బెడంబాసెం ధనాదానసం
తాపాపరుష్యముతోడ సాధుజనులక బాధించె రక్తాంగకుం
డీపాపాత్ముఁడు నీపితామహుఁడు సుమ్మీ వంశవిస్తారకా. ౯౮.

గీ. వెఱపు లేక నఱకి నఱకి దోర్దండ కృ।పాణిమోఁద శత్రుశోణితంబు
చాయ నిలిపి తాఁ దదీయకాళిమ దాల్చె। ననఁగఁ గృష్ణవర్ణుఁ డయ్యెఁ బుత్ర.

వ. అధీశ్వరనామధేయుం డితండు భవత్పితామహుం డని క్రమంబునఁ దమ
మువ్వరసంబంధరూపవర్తనంబులు దెలియం బలికి సితుండు వెండియుం దనపితృ
పితామహుల నుద్దేశించి వీర లిద్దఱు దారు చేసినదుష్కర్మంబునఁ బెద్దకాలంబు
వీచీనామఘోరనరకంబునం గూలిరి నాచేసినసుకర్మఫలంబున నేను దుర్లభం బైన
శక్రాసనంబున నుండితి మహాత్మా సకలమంత్రసంవేది వైననీవు గయాక్షేత్రంబున
నిప్పుడు పిండప్రదానసముచితోదకతర్పణసమయంబునం బితృపితామహప్రపితా
మహులు తృప్తు లగుదురు గాక యని పలికినపలుకుమహత్వంబున నరకవిముక్తు
లైనవీరును శక్రాసనస్థుండ నైనయేనునుం బితృలోకంబునకుఁ బోవ నుద్యోగించి
నిన్నుం జూడ నిక్కడుం గూడితిమి యిది మదీయవృత్తాంతంబు. ౧౦౦.

చ. కలసిరి ముక్తికల్మషవికారవివర్ణులు ఘోరనారక
స్థులు నగువీర లైతమును సువ్రత నీవు మదన్వయంబునం
గలిగితి గాన సత్సుతులఁ గాంచినవారలభాగ్యముల్ గయా
స్థలకృతపిండదానఫలసంపదయుక్త వినుతింప శక్యమే. ౧౦౧.

గీ. అని ప్రశంసించి వారుఁ దానును సితుండు।వోయెధన్యాత్ములారవిచ్చేయుఁడనుచుఁ
బలుకునందనుతియ్యనిపలుకు చెవులు। సోక నతిలోక మగుపిత్రులోకమునకు.

క. కావునఁ బితరులగూర్చి యు।త్తావిధి జపహోమపిండదానతపంబు
ల్గావించితి గయ ననిశము। నీవు కృతార్థుఁడవు గావె నిర్మలచరితా. ౧౦౩.

క. సారంబు నీతపస్సం।భారము నిజ మని సనత్కుమారుఁ డదృశ్యా
కారుం డగుటయు వైభ్యుఁడు। చేరి గదాధరుని వినుతి చేయం దొడఁగెక. ౧౦౪.

సీ. ఘోరపాత్రనీరసారణ్యపటలంబు గాల్పంగ నేవేల్పు గారుచిచ్చు
యామినీచరపిశాచాచలవ్రాతంబు బొడిసేయ నేవేల్పు పిడుగుతునుక
భవజరామరణకాంతారసకదంబంబు దూలింప నేవేల్పు రోలుగాలి
భయరోగదుఃఖవిపద్విహంగశ్రేణి దవుల నేవేల్పు సాహువముకూన
తనపదాంభోరుహములు తత్పరతఁ గొలువఁ గడఁగువారికి నేవేల్పు కల్పవృక్ష
మట్టివేల్పు గదాధరు న్నాశ్రయింతు ననిన సాక్షాత్కరించి నారాయణుండు.

మ. జనలోకస్తుత నిన్ను మెచ్చితి నభీష్టం బిచ్చెద న్వేఁడు నా
వినిసంతోషముతోడ వైభ్యుఁడు శిరోవిన్యస్తహస్తాబ్జుఁ డై
సనకాదుల్వసియించులోకము కృపాసంపన్నత న్నాకు ని
మ్మని ప్రార్థించిన నిచ్చి మాధవుఁ డదృశ్యం బైన నావైభ్యుఁడుక్ర. ౧౦౬.

గీ. శౌరివరమున నొకనిమేషంబులోన। తత్త్వవిజ్ఞానఘంటాపథంబు వెంట
నరిగెఁ గైవల్యకోకిలోద్యానమునకు। సనకముఖ్యమహామునిస్థానమునకు. ౧౦౭.

క. అని చెప్పిన విని ధాత్రీవనిత వసుక్షోణిపాలువలనం బ్రభవిం
చి నిషాదాకారము దాల్చినపురుషుం డేమి చేసె లీలాదక్షిన్. ౧౦౮.

సీ. అనవుడు దేవుఁ డిట్లని చెప్పె నాచెంచు మిథిలాపురీబహిర్వేదినీస్థ
లంబున నుండి కుటుంబసంరక్షణార్థంబు గానకుఁ బోయి ప్రతిదినంబు
నొకమృగంబు వధించి హుతవహాతిథులకు సగము సమర్పించి సగము విక్ర
యించి సంసారప్రపంచంబు నడుపుచుఁ బర్వపర్వంబునఁ బైత్పకంబు
తనకులాచారధర్మంబు దప్ప నీక। సలుప నీభంగిఁ బెక్కువర్షములు చనియె
నంత వానికి నర్జునకాఖ్యుఁ డైన। సుతుఁడుజనియించెనియతుండుసుగుణయుతుఁడు.

గీ. వ్యాధభర్తకు మఱికొన్నివర్షములకుఁ। బుట్టె నర్జునకీనామపుత్రి మెఱుఁగు
దీఁగకైవడి రతిరాజుతియ్యనింటి। చేఁగపోలిక వెన్నెలసోగపగిది. ౧౧౦.

క. ఈచందంబున జననం। బై చాంద్రమసకళభంగి ననుదినవృద్ధి
శ్రీచాతురి గలచెంచుల। రాచూలికి యౌవనంబు రాఁ గడఁగుటయున్ర. ౧౧౧.

సీ. నాభికావాలమండలమున మొలచినతామ్రపింఛవల్లీమతల్లి యనఁగఁ
దనుమనోభవపుష్పధనురంతరంబునఁ గట్టినబంగారుకట్టు లనఁగ
సౌందర్యకేళికాసారంబులోపల మొనసిననెత్తమ్మిమొగడ లనఁగ
నిటలస్థనంధయనీహారకరునిపైఁ గవిసినగాఢాంధకార మనఁగ
నాఁడునాఁటికి నారు గానంగఁబడియె। వలులు దోఁచెఁ గుచంబులు వచ్చెఁ గురులు
వ్రాలె నంతట నాభిల్లవంశవల్ల భ్రాత్రసంభవ సంపూర్ణయౌవనమున.

గీ. హరిణకరిహరిచమరంబు లక్షికుంభ। మధ్యవాలాకృతులు దెచ్చి మనుపురోంఅకు
భిల్లపతియింట గిరువులు పెట్టె ననఁగ। దృక్కుచవలగ్న చికురచారిమల నొప్ప.

గీ. పట్టెఁడేసికుచంబులపై ధరించి। కందుకక్రీడ గావించు ఘుర్మవారి
గరఁగిడిగజాజి నవ్వైశికద్రవంబు। గిరులఁ బ్రవహించుఛాతుసిర్ధ్యు లనఁగ.౧౧౮.

గీ. చిన్నగుబ్బలపోరాటఁ జక్కఁ బెట్టఁ। బోయి మధ్యస్థభావంబు పొందలేని
కతన లజ్జించె ననఁగ మొగాలు నల్లఁ। బాయగుపవిందపూసలపేరు వైచు. ౧౧౯.

క. క్రిక్కిఱిసినబింకపుఁజను। జక్కవకవ మొక్క లనఁగ సకియలు దనకుఁ
మక్కువ నీ నొక్కొక్కమరి। పెక్కులు మెడఁ దాల్చు మంచిపించెపుదండల్. ౧౧౯.

గీ. గ్రహణభయమున రవిసుధాకరులు హీను। లై చికురబంధరాహుగ్రహంబుకడకు
శరణు వేఁడంగ వచ్చినచాడ్పు దోఁప। బెట్టుసింహారమునఁజుక్క బొట్టునొసల. ౧౧౯.

వ. ఇవ్విధంబున నారూశయూవనవిజృంభంబున దృక్కరంభం బైననిజతనూజ నర్జున
కిం జూచి దూకేక్షతవిరోధుండు భర్త్వాన్యుండు దీనికిం దగినవరుం డెవ్వండు
గలుగునో యని చింతించుచు మతంగమునికుమారుండు ప్రసన్నం డనువాఁడు
సకలవిద్యాప్రసన్నం డని విని వానికి వివాహంబు సేయునీహ నక్షీణపుణ్యాలక్షణ
గేహ నవ్వారారోహఁ గొంచు దుష్కృతంబులకుం గొంచుచెంచులు వెంట రా నిరా
యాసంబునం జని లవంగనారంగపూగపున్నాగవకుళకురువకప్రియాళురసాలప్ర
ముఖసాలవికాసమానమానవాసనాసనాథగంధపవమాననిర స్తసమస్త పాంథశ్రమం
బగునాశ్రమంబు దటిసి ముందట సరోవరతీరంబున బహుశిష్యగణంబులతోడ
నాహ్నికక్రియాకలాపంబులు దీర్చి వేదాంతశాస్త్రవ్యాఖ్యానగోష్ఠి నున్నమత్తం
గునిఁ గనుంగొని యి ట్లనియెం. ౧౧౮.

మ. అనఘస్వాంత మతంగసంయమివరేణ్యా నాతసూజాత స
ర్జునకీకన్యకఁ దెచ్చినాఁడ రమణీచూడామణిఁ మీప్రస
న్ననకుం జేయుచమా వివాహ మిఁక నెందుం జూచిసం గల్గ రా
యన దక్క న్మునిరాజనందనులు కన్యాదానయోగ్యుల్ వరుల్. ౧౧౯.

చ. అనవుడు నట్లకాక తగు నాటవికాన్వయసార్వభౌమ నీ
తనయ మదీయపుత్రునకు ధర్మకళత్రముగా నటించు నా
తనిఁ దనపర్ణశాలకు మతంగమహాముని పుంగవుండు తో
డ్కొనిచని చూచెఁ బెండ్లికొడుకున్నితభూషణు వంశభూషణున్. ౧౨౦.

మ. తత్సమయంబున. ౧౨౧.

క. సతి చూచెను యతిసుతునిఁ। యతిసుతుఁడు న్సతిఁ జూచె సంగజుఁడు సతీ
యతిసుతుల నేసెఁ గాకన్, బతాంతరజాలములు హరోహరి గాఁగన్. ౧౨౨.

సీ. ఇట్లు పరస్పరవీక్షా మరాగార్ద్రమునఁ దేలెడుపధూవరులఁ జూచి
తగు వీరలకు నంచుఁ దమలోన నుభయపక్షముల బాంధవు లెల్ల సంతసిల్ల
భిల్లనాథుఁడు తనజీడ్డ నర్జునకీవిలాసిని నొకశుభలగ్నమునను
నవరూపసంపన్ననకుఁ బ్రసన్ననకు వివాహంబు చేసి తద్వైభవంబు
సంపతిల్లినపిమ్మట దంపతులకుఁ గట్టనిచ్చి మతంగుండు గౌరవమునఁ
దన్ను ననుపంగ నయ్యగుచోఁ దనయుతోడ బుద్ధి చెప్పంగ నేకాంతమునకుఁ బిలిచి.

సీ. అత్తమామలు చెప్పినట్లు చేయుదుగాని యెదిరి మారుత్తర మీకు మన్ము
వలయువేళలఁ బెద్దవాయ పంపక యెంతపనికిఁ బోనిడ్డకుఁ జనకు మమ్ము
సకలబంధులకుఁ బూసలల్లోనిదారంబువలె సరాగంబున మెలఁగు మమ్ము
తోడికోడండ్రు వంతులకుఁ బట్టినచోట నుదరక తాలిమి నుండు మమ్ము
మానపంబున ధర్మ మేమఱక మమ్ము నుతికి నెక్కొనసీసరిసతులలోన
ఘాసిగాను మన్ము కులశీలవర్తనములు గొంచెపఱుపక మము విచారించు మమ్ము. ౧౩౪.

క. కసరకువీ ణోపించిన, విసువకువీ సేవ చేయువేళల నీగుల్
గొసరకువీ నీపాలికి, బిసరుహముఖి యేముగడయుఁ బెనిమిటి సుమ్మా. ౧౩౫.

వ. అని బోధించి బాష్పాంబుధారాసిక్తకుచకుంభ యైనకూఁతుం గనుంగొని గద్గదభా
షణంబుల బుజ్జగింప నెట్టకేలకుం బోయి ర మ్మని పలికిన. ౧౩౬.

క. దిగులుపడుబిడ్డ నచ్చో, డిగవిడిచి చనం గలంగుఁ డెందముతోఁ నే
పగిదిఁ జనువాఁడ వైవము, పగవాకికి నైన నాఁడుబడుచుల నీకే. ౧౩౭.

మ. అని చింతించుచు బంధువర్గసహితుండై చొచ్చె సౌధాగ్రకే
తనరుంపాపవమానకంపితవియద్గంగాస్రవంతీచిరం
తనపానీయ మనంగ నొప్పుమిథిలాస్థానీయముఁ సంతసిం
పఁ నెతెంగించె వివాహవైభవము ధర్మవ్యాప్తుఁ డిల్లాలికిఁ. ౧౩౮.

గీ. అంత నక్కడఁ దండ్రివాక్యములు దలఁచి, మగనిపట్టున సత్తమామలయెడాట
మున సవాసన్నయై చేయుఁ బనులు చెంచు, రాకొమారి శితాసిధారావ్రతమున. ౧౩౯.

పీ. కమలషండములు మేల్కొనకమున్నె మేల్కొని శుచిభూతయై దినదినంబు
నుటజసీవాసాంగణోర్వీపై గోమయజలములఁ గలయంపి గలయఁజల్లు
సభ్యంతరస్థలు లలికి ముగ్గులు పెట్టు నగ్నిహోత్రములకు ననువుపఱిచు
దేవపూజాపవిత్రకల నర్చనకు గంధాక్షతప్రసవమాల్యములు నిలుపు
ప్రొద్దుపాటున బహుభక్ష్యభోజ్యలేహ్య చోష్యపానీయములు పాకశుద్ధి గాఁగ
వాయితముచేయు గృహభర్త లతిథియుక్తులైభుజింపంగభుజియించునత్త మొదల.

క. బిందియలఁ జెచ్చి జలములఁ బృందావనమునకుఁ బోయుఁ బెంచిత్రహరిణీ
బృందమునకు. ధేనువులకుఁ। దుండంబులు నిండ మేపు దూర్వాంకురముల్. ౧౩౧.

క. ఈనియతిఁ గొంతకాలము। పో నొకదివసమునఁ గొంచెపుందప్పనకుం
గా నత్త ముగ్ధ నర్జున। కీనారిం జూచి పండ్లుగీటుచుఁ బలికెఁ. ౧౩౨.

ఉ. ఓసి దురాత్మురాల మృగయూథముల న్మొఱవెట్టఁగా మెడల్
గోసి వధించుపాతకునికూఁతుర బుద్ధులు చెప్పిచెప్పి నే
వేసరితిఁ గ మహాముని వివేకవిహీనుఁడు గాక యెట్లుగాఁ
జేసె నినుం బ్రసన్ననకు శిష్టవిధిజ్ఞత లేనిరక్కసఁ. ౧౩౩.

క. పని లేదు నానివాసం।బున నుండఁగ నీకఁ బోకాలి పొమ్మని నునుఁజె
క్కున నెత్తు రుట్టిపడ వీ।డనిరోషావేశమున జటాబంధనఁ గొట్టెఁ. ౧౩౪.

గీ. ఇట్లు గొట్టినకొట్టున నెట్టివారి। పుష్పకోమలిధవళికపోలతలముఁ
గరుణ పుట్టించె రాహువు గఱచి విడువఁ। దొరుఁగునెత్తురుతోడిచందురునిపగిది. ౧౩౫.

చ. మఱియు బహుప్రకారముల మ్రగ్గము లెత్తుచు నత్త దిట్టని
వ్వెఱఁగున నాశ్రమస్థలము వెల్వడి సత్వరయానలీలఁ గ్రి
క్కిఱిసినచన్నుదోయి చలియింపఁగ వచ్చె దృగంబుపూరముల్
వఱదలు గట్ట నేడ్చుచు విలాసవతీమణి పుట్టినింటికిఁ. ౧౩౬.

వ. అప్పుడు భయసంభ్రమాశ్చర్యంబులు మానసంబున ముప్పిరిగొన ధర్మవ్యాధుండు
భార్యాసహితుండై బహిర్గేహదేహళిపర్యంతంబు చని వచ్చి తనపదంబులమీఁదం
బడి యేడ్చుకూఁతు నెత్తి గ్రుచ్చి కౌగిటం జేర్చి కరంబునం గన్నీరు దుడుచుచుఁ
నూరార్చి లోనికిం దోడ్కొని పోయి నాతల్లి వల్లభావాసంబు విడిచి పురపురం
బొక్కుచు నొక్కతెవు నేమికారణంబున నరుగుదెంచితి విట్లు దురవస్థం బొందు
టకు నుల్లంబు దల్లడిల్లెడుం జెప్ప మనిన నర్జునకి తండ్రి నాలోకించి. ౧౩౭.

క. పిలిచెనఁట నన్ను నే విన। బిలుచుట నీపాదమాన పిలిచిన నేలా
పలుక వనుచు నిప్పులు గనుఁగొలుకుల రాలంగ నత్త కోపముతోడఁ. ౧౩౮.

ఉ. ఓసి దురాత్మురాల మృగయూథములఁ మొఱవెట్టఁగా మెడల్
గోసి వధించుపాతకునికూఁతుర బుద్ధులు చెప్పి చెప్పి నే
వేసరితిఁ గ మహాముని వివేకవిహీనుఁడు గాక యెట్లుగాఁ
జేసె నినుం బ్రసన్ననకు శిష్టవిధిజ్ఞత లేనిరక్కసఁ. ౧౩౯.

క. అని కర్ణకఠోరము లాడి నలుగురుం జూడఁ గట్టిడితనంబునఁ గొ
ట్టి నివాసంబున నుండక। చను మన వచ్చితి నటన్న సర్జోధుండై. ౧౪౦.

శా. ఎట్టిట్టూ మునిభార్య నన్ను వినదే యీమాట ని న్నాడఁగా
నట్టే కాక యెటింగి వత్తము తదీయాహింసకత్వస్థితుల్
పట్టీరమ్మని వెంటఁబెట్టుకొని భిల్లస్వామి పట్టంబుగా
నిట్టూర్పు ల్నిగుడంగ వచ్చి కనియెఁ వియ్యంపువాచంయమునఁ. ౧౪౧.

పృథ్వి. మతంగుఁడును జాతసంభ్రమముతోడ నర్ఘ్యాదిస
త్కృతు ల్సరవిఁ జేసి నాయెడకుఁ గీకటగ్రామణీ
వతంస చనుదేరఁగా వలసె నేలే నీకుఁ సన్మా
హితంబు వినిపింపు నా బుషి మొగంబు వీక్షించుచున్. ౧౪౨.

క. మనమున మటియేయీహిత, ముసు లేదు భవన్నివాసమున నిర్జీవా
శనము భుజియింప వచ్చితి, నని ధర్మవ్యాఘుఁ డాడ యతి సమ్మతుఁడైన. ౧౪౩.

గీ. కడురయంబున మాధ్యాహ్నకక్రియాక, లాపములు దీర్చి భుక్తికాలావిధర్తి
భీమమున నుండి వ్రీహిగోధూమయవల, నాయితం బయ్యె నాహార మనిపిలిచిన.

సీ. ఆవ్రీహిగోధూమయవ లెటువంటివి చూడంగ వలె నాకుఁ జూపుఁ డనిన
చేటలఁ ద్రవ్వి తెచ్చినఁ జూచి భిల్లవంశాగ్రణి హరిహరి యనుచు లేచి
పోవంగ వెనువెంటఁ బోయి యోయి మహాత్ముఁడా భుజింపకపోవుటకు నిమిత్త
మేమి నావుడు నమ్మహామునితో నసంఖ్యము లైనజీవుల ననుదినంబు
గనికరము లేక ప్రాణాలు గొని భుజించు, ఘాతుకునియింటఁ గుడువంగఁ గాదుగానఁ
దొలఁగిపోవుచు నున్నాఁడఁ గలిగె నేని, ప్రియమున భుజింతుఁ జెట్టు నిర్జీవభుక్తి.

సీ. పనజీవి నొక్కటి నను వాసరము చంపి దాన నే నతిథులఁ దనిపి కొంత
జేషింపఁ బరిజనశ్రేణికి సంతృప్తి గావింతు నడుపుదు జీవనంబు
కటకటా యేఁట నొక్కటి సహస్రంబులై ఫలియించుజీవులఁ బ్రతిదినంబు
సంఖ్య మాలినవానిఁ జంపి పొట్టలు నిండ నాలుబిడ్డలు నీవు నారగింతు
పాతకుఁడ కాన నెంగిలిచేతఁ గాకి, నేయఁ జాలవు తలఁప మదీయవర్త
నంబునకును భవద్వర్తనంబునకు, హస్తిమశకాంతరము సంశయంబు లేదు. ౧౪౬.

వ. అది యట్లుండె నింక నొక్కవేదరహస్యంబు వినుము తొల్లి చతుర్ముఖుండు బ్రహ్మ
భేతపైత్రమానుషబ్రహ్మంబు లనుపంచమహాయజ్ఞంబుల బ్రాహ్మణహితార్థంబు నిర్మించె
నాయజ్ఞంబులనితరవర్ణంబులవారు దారు చేయక బ్రాహ్మణులవలనం జేయింపవలయు
నిట్టిపంచమహాయజ్ఞంబులకొఱకు నోషధిపశులతలు సంపాదితంబు లయ్యెం గాని
కేవలంబు భక్షింపఁ గాదు దీని నెఱింగి వ్రీహిగోధూమపక్ష్మగాదిస్థావరజంగ
మాన్నంబులు యజ్ఞనిమిత్తంబు గావింతు మనిమిత్తంబు గావించినఁ బవిత్రంబులు గావు

బహుప్రకారంబుల వివేకించి చూచితి. నేడువంటి పెనుబండుగుల నీయింట దేవ పూజావిధానంబు గగనప్రసూనంబు వైశ్వదేవబలిహరణంబు లన్న సున్న దీనజన పరిత్రాణపరాయణత్వంబు శరణాపాణంబు వైశ్వకాదిప్రముఖనిష్టాచారంబు లెల్ల నిట్లు గావున భవదీయాన్నం బభోజ్యం బని దూరంబలికి వెండియు నధికక్రోధుం డైన ధర్మవ్యాధుండు మతంగునిం గటాక్షించి. ౧౮౭.

క. ఇలువడి గలనాకూఁతుఁ, గొలఁది యెఱిఁగి జీవఘాతికూఁతుఁ యనుచుం
బలుకఁగ నోయి మునీ నీ, కులకాముని యేవిధిష్టకూఁతుఁ చెప్పుమా. ౧౮౮.

గీ. హింసకుండ వైనయిట్టినాకూఁతుఁ, హింసకుఁడవు గానియిట్టినీకుఁ
గోడలయ్యఁ జేసికొనుము ప్రాయశ్చిత్త, మనుచు నుల్లసంబు లాడి నవ్వి. ౧౮౯.

మ. కకుబంతాంతరభాత్రివై నిది మొద ల్గా సాధ్యకాలంబు న
త్తకుఁ గోడండ్రకు నొంట కుండెడును ముగ్ధ న్నాతనూజాత నూ
రక భక్షింపక యేలుకొండు మునివర్యా నేఁడు మాయింటఁ బై
తృక మంచు న్నిషిలాపురంబునకుఁ బోయెన్ వ్యాధశ్రేష్ఠుండై. ౧౯౦.

ఉ. పోయి పితృక్రియల్ నడపి పుత్రుని జీవనచక్రభారధౌ
రేయునిఁ జేసి నీకటవరేణ్యుండు దా నరిగెఁ విరక్తుఁ డై.
పాయక ముక్తికాంతకుచపాళికపజ్జలఁ బత్రభంగముల్
వ్రాయఁగ లోహపండవనవాటికి నన్మునిరత్న మేటికిఁ. ౧౯౧.

వ. ఇవ్విధంబున లోహపండమహాగహనం బవగాహించి బహుసహస్రసహాయసంయుతు
తపంబు సలిపి విష్ణునామం బనుపుణ్యస్తవంబున వెన్నునిం బ్రసన్ననిఁజేసి తదీయ
దివ్యదేహంబున లయం బయ్యె నని చెప్పిన మహాత్మా ధర్మవ్యాధుండు పఠించినవిష్ణు
నామస్తవంబు వినువలయు నానతి మ్మని న మహీమహీళకు వరాహదేవుం డి ట్లనియె.

సీ. విష్ణుదేవునకు శ్రీవిభులవిభునకు విశ్వప్రభునకు పట్వధ్రప్రభునకు
దామోదరునకు భూధరునకు దైత్యసంహారకారికి సృకంఠీరవునకు
చక్రహస్తునకుఁ ద్రివిక్రమునకు మన్నుకైటభారికి భక్తకామగవికి
శుభవక్త్రినకుఁ బురుష్టుతునకుఁ బురుషోత్తమునకు నిశ్రేయసాఖ్యునకు హరికి
గగనపవనాత్తరవిసుధాకరధరాగ్ని సలిలమూర్తికి గురునకు జలధివాసు
నకు జనార్దనునకు నరునకు సనాతనునకు నచ్యుతునకు వరాహునకుఁ బ్రణతి.

ము. అని ఫాలస్థలకీలితాంజలిపుటుండై విష్ణునామస్తవం
బునఁ దన్మనం గొనియాడఁగా నిజకరంబుల్ శంఖచక్రాదిసా

చక్రస్థుండును నగుననన్నారాయణుండు ప్రాజాపత్యతేజంబున్ గడమలోకం బులు నిర్మించె నయ్యకారం బన్యస్వరంబుల హల్లుల సృజియించె నవ్వర్ణంబులు సాధ నంబులు గాన మూర్తసృష్టిమొదల వేదాంగంబులు శాస్త్రాంగంబులుం గలిగించె వెండియు నారాయణుండు. ౧౫౯.

గీ. సంస్మరింపంగ సవ్యాపసవ్యలోచ|నాంచలంబులఁ బుట్టె నీహారవహ్ని
సన్నిభము లైనదివ్యతేజములు రెండు| వానిఁ గొని చేసి రాజదివాకరులను.

గీ. నాసికారంధ్రములఁ బవనంబు వదన|సరసిజంబునఁ బావకధరణిదేవ
తల భుజంబులఁ దొడలఁ బాదముల క్షత్ర| వైశ్యశూద్రుల నిర్మించె వరుసతోడ.

క. వనజముఖీ తదనంతర|మున యక్షోరక్షనివహముల సంజననం
బునఁ బొందించెఁ బయోజా|సనాండభాండాంతరాళజలపూరమునన్. ౧౬౩.

వ. మఱి చతుర్విధభూతంబులచేత భూర్లోకంబును వియచ్చరులచేత భువర్లోకంబును వైమానికులచేత సువర్లోకంబును స్వాంగభూతులుం గలోపవాసు లైనసనకాదుల చేత జనలోకంబును వైరాజులచేతఁ దపోలోకంబును బునర్వారకు లైనగీర్వాణుల చేత సత్యలోకంబును నిండించె నిండించి మహానుభావుం డతండు జాగ్రదవస్థం బొంది వినోదింప భూర్భువస్సువర్లోకంబులు జాగ్రదవస్థంబొందె నంతటం గల్పాంత నిశాసమయంబున సుప్తుం డైన సతనిదేహంబున లయం బై త్రైలోక్యంబును సుప్తిం బొందె మఱునాఁడు మేల్కొని నిద్రాజ్ఞానమోహితుం డైనతనకు వేదమాతయు వేదంబులు దేవతలుం బొడగానరామి జగత్స్వామి చింతించి నిజశరీరం బగు నీరంబున నడంగుట యెఱింగి క్రమ్మఱ నిర్మించుకొఱకు జలావగాహంబు గావింప నూహించి. ౧౬౪.

ఉ. వాలుగుమీనురూపమున వాలి గుబాలునినాద మష్టది
క్పాలిక లాక్రమింప నుదకంబులపై నుఱుకంగ బిందువు
ల్లూలె నభస్థలంబునకు లోపల నున్నధరావధూటి యి
ల్లాలు విభుండు వచ్చినశుభార్థము లాజలు చల్లెనో యనన్. ౧౬౫.

క. ఈలీల మొదలిచేలుపు|వాలుగు రభసమున నటికి వసుమతిఁ గరుణా
లోలమతి నుద్ధరించి పు|యోలీనత మాన్పఁ గని మహోలోకస్థుల్. ౧౬౬.

ఉ. అస్థి లలాటసంఘటితహస్తసరోరుహులై జలాంతవి
శ్వస్థితికారిదేహ రవిచంద్రమరుద్గగనాత్మరూప వ
క్షస్థలవీధికాఖచితకాస్తుభరత్నవినూత్నరోచియా
ర్షిసగితాప్తదిక్తట తిమింగిలగాత్రధరా ధరంధరా. ౧౬౭.

శా. స్వామీ నన్ను ననుగ్రహింపుము జగజ్జాలంబు లెల్లన్ భవ
త్సామర్థ్యంబునఁ బుట్టు నుండు నడఁగున్ సంత్రాసదం బైననీ
యీమోనాకృతి మాను మాదిమతనూ పేతుండవై శాంతిల
క్ష్మీమాఘుర్యము చూపు మంచు వినుతుల్ సేయంగ మోదంబుతోన్. ౧౬౭.

ఉ. ఆపరమస్తుతుల్ వినుచు నంబునిమగ్నము లైనవేదశా
స్త్రోపనిషత్పిపంచముల నున్నతశక్తి ననుగ్రహించి ల
క్ష్మీపతి లోకభీకరతిమింగిలరూపము మాని తాల్చె నా
నాపురుషార్థదాయక మనంగ వెలింగెడుపూర్వరూపమున్. ౧౬౮.

గీ. కావున మహోత్కఁ డతఁడు సాకారుఁ డగుచు, నిలుచు నెందాఁకనందాఁకనిలుచునీస
మస్తజగములు కూటస్థుఁ డైన నడఁగు, వికృతిగతుఁ డైన మగుడ నావిర్భవించు.

సీ. మేదిని నీరితి నాదిదేవుండు కల్పించి కల్పనము చాలింప జగము
వృద్ధిఁ బొందుచునుండ నింద్రాదివిబుధులు హరిఁగూర్చి బహుకాల మధ్వరములు
మొదలుగాఁ గలధర్మములు సప్తసాగరవేలాపరీతపృథ్వీతలమునఁ
గావించుచో ననేకసహస్రవక్త్రనేత్రోదరబాహుఁ డైన రొదసీక
టూహమధ్యంబు నిండినదేహయష్టి, మెఱయ సాక్షాత్కరించి లక్ష్మీమనోహ
రుండు దేవతలార కోరుండు మీకు, నే వరంబులు వలసిన నిత్తు ననిన. ౧౭౦.

గీ. దేవ నినుఁగాని మమ్ము ధాత్రీతలంబు, వారు పూజింప నొల్లరు వారిచేతఁ
బూజఁగొన మాకు వర మిమ్ము తేజ మిదియ, నాఁగ నిచ్చితి నంచు నంతర్ధి నొందె.

గీ. అంత సంతోషమున మహేంద్రాదివిబుధ, వర్గములు పోయె నాత్మనివాసములకు
శార్ఙ్గపాణియు సత్త్వరజస్తమోగుణముల ద్రివిధంబు లైనభావముల దాల్చి. ౧౭౨.

వ. సాత్త్వికం బైనభావంబున నిజావయభూతపురుహూతప్రముఖలేఖుల నారాధించె
రాజసం బైనభావంబున మకారస్వరూపియు నాత్మీయరజోమూర్తియు నగుశూల
పాణి భక్తిం బూజించెఁ దామసం బైనభావంబున రాక్షసులం బ్రవేశించె నిత్తెఱం
గున జగత్కర్త మూఁడువిధంబులం బొందిన నది మొదలుగా లోకంబును మూఁడు
విధంబులం బొందె వెండియుఁ ద్రిమూర్త్యాత్మకం బైనదేవుండు కృతయుగంబున
నారాయణుండును త్రేతాయుగంబున రుద్రాకారుండును ద్వాపరయుగంబున
యజ్ఞమూర్తియుఁ గలియుగంబున బహురూపధరుండును నయ్యె నట్టివిష్ణునిమహా
త్మ్యంబును విష్ణుభక్తులచరిత్రంబును విచిత్రంబుగా వచియింతు నాకర్ణింపుము.

క. కృతయుగమున వేలాపరివృతనిఖిలక్ష్మోణివలయభృతిలీలాధి
కృతసుప్రతీకుఁ డగుసుప్రతీకుఁ డనురాజు గలఁడు రాకేందుముఖీ. ౧౭౮.

క. బుభువిభునిభుఁ డాభూవల్లభుఁడు నిజాంగనలు తనువలగ్నలు విద్య
త్ప్రిభయుం గాంతిమతియు ననుఁ, శుభలక్షణవతులు సతులు సుతులం గనమిక్.

క. పట్టె ననేకవ్రతములు, పెట్టె మహీదేవులకు నభీష్టాన్నంబుల్
కట్టె నుపవాసములచే, మెట్టుం బుణ్యస్థలములు మెలఁతలుఁ దానుక్. ౧౭౬.

క. ఈభంగి నడువఁ దనకుఁ దనూభవసంప్రాప్తి లేమి నొచ్చి తపశ్చ
ర్యాభిరతిక్ సచివులపై, భూభారము నిలిపి కదలిపోవుచు నెదురక్. ౧౭౭.

ఉ. నాటినభక్తిపాటవమునం గనియెం బిత్పకూటముక్ గుహా
కోటరకుంజపుంజగతకుంజరయూటము శాబరీకృతా
ఖేటము నిష్ఠురాఘుశరఖేటము దివ్యమణిప్రభానిరా
ఘాటము నిర్ఝరీలహరికంకణకోరకితార్క్ష్యకోటముక్. ౧౭౮.

క. కని తద్గిరిగహనాంతర, మున దూర్వాసుని సమస్తమునిలోకవతం
సునిఁ గూర్చి సుప్రతీకా, వనిపాలుఁడు దపము సల్ప వాత్సల్యమునక్. ౧౭౯.

సీ. అనుభావశక్తి బ్రహ్మాదుల నొకపూరిపుడకకుఁ గైకోనిపోతరీఁడు
ఘనకోపవాణిజ్యమునఁ దనోవిత్తజాలముఁ గుడుఁచెల్టిదులాబగాఁడు
తనరథంబుసకు మాధవసత్యభామల గుట్టాలఁ జేసినకోడిగీఁడు
యతిసతీకులరత్న మనసూయకడుపున మునుమునఁ బుట్టినముద్దులాఁడు
సకలకళ్యాణకరుఁడు సాక్షాదనంగ, హరుఁడు నిర్మలతత్త్వవిద్యావిచార
ణావిలాసుఁడు దూర్వాసుఁ డావసుంధరాధిపతికి వరంబు లీ నరుగుదెంచె. ౧౮౦.

వ. తదనంతరంబున.

ఉ. లేఖలు గొండువంకల బభీబళిశబ్దపరంపరల్ మహా
మాఖరి నుచ్చరింప మదమత్తనిశాటవిపాటనైకవి
ద్యాఖరదంతకుంతభయదాభ్రమువల్లభు నెక్కి దేవతా
శేఖరుఁ డింద్రుఁడున్ వనవిశేషము చూచుచు వచ్చి ముందటక్. ౧౮౧.

క. అనవద్యుని దుర్వాసో, మునిఁ గని యేనుంగు డిగక మ్రొక్కక పార్శ్వం
బున నిలిచె నగుచు నూరక, తనుఁ జెఱుపఁగ నెత్తుకొన్నదర్పముకతనన్.

క. ఆమఘవంతునిరాజ్య, శ్రీమదగర్వంబు చూచి ఘృతధారలఁ బై
పై మండునగ్ని వోలె మ, హామునిహార్యక్షుఁ డాగ్రహావ్యగ్రుండై. ౧౮౨.

క. నిటలంబునఁ గుటిలభ్రూ, కుటి నటియింపంగ మొగ మిగుర్వఁగ మేనం
[illegible]

సీ. అనుకంప లేక బ్రాహ్మణుని నమ్మించి గొంతుక గోసిపోయినదోసకారి
గౌతమఋషికులాంగన నహల్యాదేవిఁ జీఁకటితప్పు చేసినదురాత్మ
పరసతిఁజిక్కని హరకోపహుతవహార్చులలోనఁ బ్రోచినక్రూరకర్మ
సగరక్షమాపాలసప్తశంతువిముక్తహరి బ్రుచ్చిలించినపరమధూర్త
యోరి గోత్రవిభూతి నన్నొకతపస్వి మాత్రుఁగాఁ జూచి యిపుడు నమస్కరింప
వైతి గావున దేవరాజ్యాధిపత్యమునకుఁ బెడఁబాసి భువిఁ గూలు మని శపించి.

శా. అంతఁ శాంతి వహించి సస్మితముఖుండై సుప్రతీకక్షమా
కాంతుం జూచి పులోమజిద్విజయయదీక్షాదక్షుఁ డక్షుద్రుఁ డ
త్యంతక్రూరుఁడు దుర్జయాఖ్యుఁడు నరేంద్రా నీకు విద్యుత్ప్రభా
కాంతాగర్భమునందు నందనుఁడు లోకఖ్యాతిగాఁ బుట్టెడున్. ౧౫౭.

వ. అని వర్ధం బిచ్చి దీవించిన మునికి మ్రొక్కి సుప్రతీకుండు చనియె నని వరాహ
దేవుండు చెప్పిన ధరావరారోహ తరువాతివృత్తాంతం బానతి మ్మని విన్నవించిన.

మ. తటినీనాథగభీర పార్శ్వకసుధాధామప్రభాధామ వా
క్పటిమాంభోరుహగర్భ విభ్రమవతీపాంచాల ధాటీరజ
వటలాంఛీకృతరోదసీకుహర శుంభత్కీర్తిసంపన్న ది
క్తటవేదండఘటావిభక్తచతురాఘూటావనీమండలా. ౧౫౮.

క. ప్రాజ్యభుజభుజగసన్నిహితజ్యశరానలహుతాహితక్షితిపతిర
క్తాజ్య నరసింగనృపసా మ్రాజ్యరమాభరణ సుకవిరాజోద్ధరణా. ౧౫౯.

తోటకవృత్తము. కుకురప్రమదాకుచకుంభకుచా శకనీలకచాకరచాలితహా
టకచామరకేళినటచ్చికుర ప్రకటాచలచుంబితఫాలతలా. ౧౬౦.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినం
ది సింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభి
ధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ
ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహా
ప్రబంధంబున ద్వితీయాశ్వాసము.

శ్రీ

వ రా హ పు రా ణ ము.

తృతీయాశ్వాసము.

క. శ్రీవాసలోచనాబ్జ దివాపిజయ స్తంభదండచయదంతురిత
శ్వావలయ తుహినకలపా।రావారమృగాంక యీశ్వరప్రభునరసా. ౧.

వ. అవధరింపు మవ్వరాహదేవుండు విశ్వంభర కిట్లనియె నిట్లు సుప్రతీకనరనాథుండు లబ్ధమనోరథుండై నిజరాజధాని యగువారణాసికిం జని సకలకళావిలాసనివాసంబు లైనరాణివాసంబులతోడ రాజ్యభోగంబు లనుభవింప దూర్వాసోమునివరప్రసాదంబునం గొన్నివాసరంబులకు విద్యుత్ప్రభాదేవికి నెల మసలిన. ౨.

గీ. రోమరాజి తమాలవల్లీమతల్లి। పగిది నలువెక్కి మెఱసె నాపడఁతినడుమ
నింద్రసామ్రాజ్యహానికి హేతు వైన।ధూమకేతువు నభమునఁ దోఁచె ననఁగ. 3.

గీ. భావిపురుహూతకుంభికుంభములనీఁద। నల్లఁబాఱు నిజాత్తజుభల్లహతుల
నని యెటింగించువిధమున నామరాళ। గమన పాలిండ్లకొనలు నీలిమ వహించె.

గీ. తనతనూజునిచిరుదగాథలు వినంగ। మొనపువెఱపున సురరాజు మొగము తెల్లఁ
బాఱు నిఁక నని తెలిపెడుభంగి నాస।తీలలామంబువదనంబు తెల్లఁబాఱె. ౫.

గీ. ఆత్తసూనుండు తరువాత నాజి గెలుచు। నమరవిభునకు నన్నింట నరుచిపుట్టు
నని నిరూపించుకరణి భోజ్యములనీఁద। నాచకోరాయతాక్షికి నరుచి పుట్టె. ౬.

గీ. స్వతనుజన్ముండు దేవేంద్రసంపదలు హ।రించి మధ్యమలోకంబు వృద్ధిఁ బొందఁ
జేయఁ గలఁడని సూచించెనో యనంగ। నాసుధాకరముఖికి మధ్యంబు బలసె. ౭.

గీ: అధికదౌహృదసంపద వాసరోజ।గంధినడిమికిఁ బేదటికంబు మానెఁ
దలఁప నట్టిద యెట్టివారలకు నైన। లేమి గాపుర ముండునే భూమిలోన. ౮.

గీ. సంచరణవేళ మణిమయసౌధజాల।కములఁ గనవచ్చురవిమయూఖములు చూచి
యష్టివిభ్రాన్తిఁ బట్టు గర్భ్భలసత్వ। మేమి యనవచ్చు నింక నానృపతిసతికి. ౯.

వ. ఇవ్విధంబున దినదినప్రవృద్ధమానదౌహృదాభ్యుదయంబు వహింప నారాజవాంస్తుండు నిజస్త్రీవ్రతసంబునకుం బుంసవనసీమంతంబులు సముచితప్రకారంబున నిర్వ

ర్తించి గర్భరక్షాపిధానంబున నడిసన్నమన్నన ముదుసళ్ళం గనుసన్నల మెలంగ
వాసన్నలం జేసి దత్తావధానంబుల సేవింప నేర్పు గలపరిచారికలం బనుపుచుఁ
గోర్కులం దనుపుచు వయస్యులు రహస్యంబునం జెప్ప నప్పటప్పటికి నంతర్వత్ని
యైనపత్ని మధురాలాపంబులు వీనులం జొనుపుచుఁ గుతూహలంబు వెనుపుచు
వర్తించి నవమాసావసానంబున. ౬౦.

భుజంగప్రయాతము. చకోరంబు లాసన్నచంద్రోదయం బ్రా
క్కుకుప్తన్వి నీక్షించి కౌతూహలావ
ష్టకు న్వచ్చురీతి న్విశాలేక్షణంబుల్
ప్రకాశింప విద్యుత్ప్రభాదేవిఁ జూచున్. ౬౧.

సీ. అంత నత్యుత్తమం బైనవాసరమున వాసరేంద్రాదినవగ్రహములు
మంచిత్రావుల నుండ మధ్యాహ్నవేళ శాత్రవజైత్రతేజోధురంధరుండు
దుర్జయాఖ్యుండు సుతుండు భీకరుఁడు విద్యుత్ప్రభాదేవికి నుద్భవింప
హృదయంబులోపల నెఱిఁగి యేతెంచి దూర్వాసుండు జాతకర్మములు నడపి
మేదినీధరవిద్వేషి నిందిరోపఁ, మెట్టికో కాని పనివడి యిష్టి వేల్చి
నిమిషమున నక్కుమారరత్నముఁ బదాబ్దవత్సరంబులప్రాయంబువానిఁ జేసి.

గీ. మఱియు సంయమికులశిఖామణి మహీమ, హేంద్రుగారాపుఁబట్టికి నేయ ప్రేయ
నడువఁ బొడువ నెఱిఁగించె నస్త్రవిద్య, చదువఁ జెప్పంగ నెఱిఁగించె శాస్త్రవిద్య.

క. ఆవెనుక సుప్రతీక, క్ష్మావల్లభుపిన్న భార్య కాంతిమతీసా
ధ్వీవర్య గనియెఁ బెద్దల, దీవన సుద్యమ్ము నాకృతిప్రద్యమ్మున్. ౬౪.

శా. వాఁడుం గంజభవాంజనాతనయులం వారించుధీశక్తి నై
దేఁడుల్ వెళ్ళకమున్న నైకొనియె సాహిత్యంబు సంగీతమున్
వీఁ డత్యుత్తముఁ డంచు భూజనులు వర్ణింపంగఁ బేజంబు క్రొ
వ్వాఁడిన్ వాసికి నెక్కఁ జవ్వనమునన్ వర్ధిల్లె నానాఁటికిన్. ౬౫.

వ. ఇట్లు వివిధవిద్యావిజృంభణంబున నవయౌవనారంభణంబున నయనానందసం
ధాయిసౌందర్యంబున దుస్సహబాహుశౌర్యంబున మాఱులేక విసూర్ఛితు లైన
దుర్జయసుద్యమ్నకుమారుల విలోకించి తనవార్ధకంబు వివేకించి కించిత్కాలంబును
విలంబనంబు సేయక నాయకామాత్యభృత్యపురోహితబాంధవజనంబుల రప్పించి
వారలసమక్షంబున మోక్షలక్ష్మీనివాసంబును శ్రీమద్విశ్వేశ్వరమహాదేవునిరాణి
వాసంబును గృహనిమజ్జనజగజ్జనవియోగవేదనాదూయమానదురితరోదనశంకాకర
నికటగంగాతరంగాక్రోశంబును సమావృతపంచక్రోశంబును మధ్యాహ్నసమయ

భిక్షాప్రదానవినోదనపరిగృహీతపురంధ్రీరూపవిహారమాణవిశాలాక్షీచరణకంజమణి
పుంజకిరణమంజరీపింజరితమంజుమంజీరశింజితముఖరవిశిఖాముఖంబును మణికర్ణికా
సరఃపద్మకర్ణికావిలీనశిలీముఖంబును డుంఠివేదండతుండతుండజనితశీకరప్రకరనిరం
తరతారకితనభోవకాశంబును ఘంటాపథప్రతినిధిచరత్కాలభైరవారక్షకపురః
కరదీపికాసహస్రప్రకాశంబును శిఖిగుంభితశాతకుంభకుంభాగ్రమేడితగగనకల్లోలి
నీకనకజలజాతగోపురంబును నైనవారణాసీపురంబున దుర్జయుఁ బట్టంబుగట్టి బుద్ధి
మంతుల సకాశంబునం బెట్టి సుద్యమ్మున్ యువరాజ్యంబున నిలిపి నృపనీతివాక్యం
బులు దెలిపి సర్వసంగపరిత్యాగంబు గావించి తపం బవశ్యకర్తవ్యంగా భావించి విర
క్త్యంగనాలింగితప్రతీకుండు సుప్రతీకుండు సకలకాలకిసలయకుసుమఫలభరితనగం
బునకుఁ బిత్రకూటనగంబునకుం జనియె నంత నిక్కడ. ౧౬.

గీ. దుర్జయుండు ధరిత్రీవధూటిఁ బిలువ, రాచవారివిపద్ధతి చూచి బెగడి
చేర వచ్చిన సౌఖ్యలక్ష్మీపరంప, రాస్పదం బైనతనబాహు లాచరించి. ౧౭.

చ. ఎనిమిదిదిక్కులఁ గుణము లెన్నిక కెక్కఁ భుజాపరాక్రమా
గ్రనపరతంత్రచిత్తమున రాజ్యము సేయుచు నొక్కనాఁడు క
న్మనిహేమవారిపూరమున మజ్జన మాడి దుకూలపుష్పచం
దనమణిభూషణావళులు దాల్చి నిజావరజానుయాతుఁడై. ౧౮.

క. ధళధళ మనువెన్నెలలం, గలకల నగుచామరములు కరకమలములం
గలకలకంఠీజనములు, గొలగొల రా వచ్చి కొలువుకూటములోనఁ. ౧౯.

స్రగ్ధర. ఆసుద్యుమ్నాగ్రజన్ముం డధిగతమణిసింహాసనుండై సభాసీ
మాసేవాసన్న నానామనుజపతిహితామాత్యులం జూచి మిథ్యా
హాసాంకూరోద్గమం బాస్యమున మెఱయ నేత్రాంతముల్ గొరబాఱఁ
మీసంబుల్ దీడి పల్కెన్ మృగపరివృఢగంభీరనాదంబుతోడన్. ౨౦.

సీ. భారతవర్షధాత్రీరమణులు మన్న నొల్లరో కొలువ రాకుంట యెట్లు
హరివర్షకువలయాధ్యక్షులు బ్రదుకంగ నొల్లరో కొలువ రాకుంట యెట్లు
భద్రాశ్వవర్షభూభర్తలు ప్రాణంబు లొల్లరో కొలువ రాకుంట యెట్లు
రమ్యవర్షసుంధరావల్లభులు తల లొల్లరో కొలువ రాకుంట యెట్లు
బవరమున వారు నావాలుపాలుగాక, శరణు చొరఁ గేతుమాలకింపురుషకుర్వా
వృతహిరణ్మయాఖ్యవర్షావనీశు, లొల్లరో తారు కొలువ రాకుంట యెట్లు.

క. తనతోడిదిక్పతులుఁ దా, నును గతహంకారుఁ డై ననుం గనఁ డింకన్
వినఁడు సుమీ నే సింహా, సన మెక్కినవార్త పాకశాసనుఁ డహహా. ౨౨.

గీ. అనినయువరాజుసుద్యమ్నుఁడన్నపార్శ్వభాగముననుండిచిఱుతకోపంపుఁగెంపు
తనకనుంగవ మొనప ముందరికి వచ్చి, కేలుదోయి శిరంబునఁ గీలుకొలిపి. 23.

చ. అలఘుబలాఢ్యుఁడయ్యును దయాళువు గావున శాంతచిత్తుఁడై
నిలిచినతండ్రికాలమున నెమ్మది గాదములోనిదోసకా
యలువలె నున్నరాజులు బలారిభయంకర నిన్ను నట్ల కా
దలఁచిరి దాడి జెట్టి భుజదర్పము చూపుము వేయు నేటికిన్. 24.

క. అనవుఁడు గూరిమితమ్ముని, గని మెచ్చి పురంబు వెడలి కరితురగగస్యం
దనభటులతోడు చూచి న, యనభయదస్ఫూర్తిఁ జైత్రయాత్రోన్ముఖుఁడై. 25.

సీ. ఘనఘనాఘనసన్నహానకుహనాఘోణిఘోణాపుటీగుటగుటలతోడఁ
బ్రళయకాలకరాళబహుశిఖాముఖసముద్భటహవ్యవహచిటచిటలతోడఁ
గులధరాధరకూటకోటిపాటనపతద్భీషణాశనిపెటపెటలతోడ
సరభసావిర్భవన్నరహరిస్తంభగర్భస్ఫుటీకృతపటపటలతోడ
నవఘళించి విడంబించి హుంకరించి, రాయడించి ధ్వణంధ్వణారవము రత్న
సానుగుహలఁ బ్రతిధ్వను లీన విజయ, పటహపటలంబు చఱపించిపటురయమున.

క. గమనింపఁ దలఁచుచోఁ బొం, దుము విజయం బనుచు నపుడు చూర్వాసుఁడు ల
గ్నము వెట్టఁగ ధవళచ్ఛత్రము వెట్టఁగ దర్జయుండు రథ మెక్కఁ దగిన్. 26.

సీ. వెడలె భూధరములవిధమునఁ గోటానకోటులు మదభద్రకుంజరములు
నడచె వీచికలచందమునఁ బుంఖానుపుంఖవ్యూలు జవనకంఖాణహయలు
కదలెఁ బుప్పకములకరణి లక్షోపలక్షులు రత్నకాంచనస్యందనములు
చనిరి సింహంబులజాడఁ దండోపతండంబుల వీరభటప్రవరులు
పోయె ముందట నీనినఫులులవంటి, రాచబిడ్డలు తనవెంట రా నరాతి
గార్భణభ్రూణహం బైనకాహళీమహోవిరావంబు నిగుడ రాజానుజుండు. 27.

క. ఆసమయంబున శేషఫణాసాహస్రంబు ముడిగె నడికె సమస్తా
శాసామజంబు లిట్లు జ, యాసన్నచమూపరంపరాన్వితుండై. 28.

గీ. నగతనూజాత పెండ్లినాఁటనుండి, నేఁటిదాఁక నగస్త్యుండు నిలువఁడేని
నిమ్నహాసేనబలువున నెగయకున్నె, దక్షిణం బన నరిగె నుత్తరమునకును. 30.

చ. అరుగునపారసైనికపదాహతిఁ దూలినరేణువు ల్దిగం
బరత లలాటనేత్రునకు మాన్చె సనంగ నిజాండకర్పరాం
తరమునఁ దోడిభూతములు నాల్గు నడంగిన భూమి తత్ప్రమే
యెరనె సనంగ లోకములు నిండెఁ ద్రివిక్రమమూర్తికైవడిన్. 31.

గీ. ఆధరాధూళిపాళిచే నబ్జజాండ। భాండము వహించె భూతికరండలీల
జొక్కలు ధరించె మేదిని దుక్కిలోన। విత్తినవిశాఖవిత్తులవిలసనంబు. 30.

వ. ఇవ్విధంబున సకలజగదంధకరణం బైనరజోగణంబు సముద్దండకేతనశిఖరవినిర్భి
న్నజలధరగర్భగోళగళద్వారిధారాభిషేచనంబున నడంగ మృదంగనిస్వానదుందు
భిధ్వానంబులు మిన్నుముట్ట దాడిపెట్టి కాబేరదిశామహాశానదేశంబుల జనితాక్రో
శంబులంజేసి భారతభద్రాశ్వకేతుమాలకింపురుషకుర్వీలావృతరమ్యహిరణ్మయవర్షావ
లంబజంబూద్వీపధరిత్రీకాంతులం బాదాక్రాంతులం జేసిపుష్కరక్రాంచశాకశా
ల్మలప్లక్షకుశద్వీపంబులభూనాథుల దైన్యసనాథులం జేసి తురాషాడ్జిగీషాసముల్లేపం
బున దుర్జయుండు నిర్జరగిరికూటం బొక్కమికిలిగర్వంబున గంధర్వులం దూలిచి
గురుడులం గూలిచి కిన్నరులం గొట్టి కింపురుషులంబాడుదలవట్టి సారణుల వెం
టాడించి సాధ్యుల నోడించి విద్యాధరులం భంగపఱిచి విబుధులవెన్ను చఱచి
దీర్ఘనిర్ఘాతఘోషప్రతిభటాట్టహాసంబున దిక్కులు గ్రక్కదలఁ గదలి కదళీకాంతా
రంబు చొచ్చినమదాంధగంధసింధురంబునుం బోలె మీటు మిగులునమ్మేటిమ
గనిం గాంచి కాంచనగర్భసంభవుండు నిర్భరాహ్లాదంబునఁ గుంచెసారించి యింత
కాలంబునకు నీబుభుక్షు దీటి మదీయవీక్షణంబులకు జగడంపుఁగూడుకుడువం గలిగె
నని లేటికొదమచందంబునఁ జంగుచంగునం దాఁటుచు నందనోద్యానంబునఁ గల్ప
వృక్షంబులనీడం గ్రీడించుబిడౌజుపాలికి హుటాహుటిం జని యిట్లనియె. 33.

చ. మఱి పని లేదె వేసరవు మాటికి నిక్కడ నుండ నోయి చే
టెఱుఁగనికూన దుర్జయనరేంద్రశిఖామణి వీఁడె వచ్చె నే
వెఱపును లేక వేలుపుల వెంపర లాడుచు నాలకింపు మా
మొఱలు తదీయధాటి నిను ముట్టుఁ జుమీ నిమిషంబు నిల్చినన్. 34.

క. నావుడు నింద్రుఁడు బెగడకు। నీవు సువర్ణాద్రి యెక్కి నిర్భయమున నా
పైఁ వచ్చు నంట నరాధము। డీవింతలు విసుగ వలసె నేటికి మాటల్. 35.

చ. ప్రమథగణంబుఁ దాను హిమభానుకళాధరుఁ డెత్తి వచ్చినం
దెమలక నిల్తు నారదమునీ చలియింపుదు నే మనుష్యమా
త్రమునకు వీఁడు మున్ను బవరంబున నాకరవజ్రధారచే
సమసినపాకవృత్రబలజంభపులోములకంటె నెక్కుడే. 36.

గీ. అనిన విని నారదుఁడు నీమహానుభావ। మే నెఱింగుదు రిపుఁ డల్పుఁ డైన నధికుఁ
డైన నుండంగ వలయు మహాప్రయత్నమున నయజ్ఞానపరులకు ననిమిషేంద్ర. 36.

ఉ. కావున సప్రయత్నుఁడవు గమ్ము వినోదము చాలు రమ్ము మే
పావకుఁ డాదిగా దిగధిపాలకులం బిలువంగఁ బంపు సై
న్యావళి నేర్పరింపు మన నమ్మునివాక్యము లాదరించి లీ
లావనవాటి వెళ్ళే నవలక్ష ధవళాక్షులు వెంటఁ గొల్వఁగన్. 3క.

క. ఈరీతి వెడలి వ్రజి హ్రజారంబున నిలిచి సరభసంబున నిఖిలా
శారమణులఁ బిలిపించిన వారును వచ్చిరి చమూనివహములతోడన్. 3౯.

ఉ. వచ్చిన నానుపూర్వి మఘవంతుఁడు దుర్జయరాజురాక వా
క్రుచ్చి నరాధముక్ సమరకుంభినికిక్ బలియిత్త మంచుఁ గా
ర్చిచ్చును బోలె మండి వలచే భిదురంబు ధరించి సాహిణుల్
డెచ్చినకత్తళాని జవధిక్కృతగంధవహంబు నెక్కినన్. ౪౦.

క. ఎక్కిరి నిజవాహములం దక్కినదిక్పతులు వారుఁ దానును భేరీ
ఢక్కానకనిస్వానహ్ర డుక్కులు ఘోషింపఁగాఁ గడుక్ వడిఁ గదలెక్. ౪౧.

సీ. లయసమారంభవలాహక స్తనితబాంధవములై కరిబృంహితములు నిగుడఁ
గరిబృంహితంబుల ఖండించి నిర్ని రోధంబులై హయహేషితములు నిగుడ
హయహేషితంబుల నదలించి ఘూర్ణిత్పార్ణవములై రథనిస్వనములు నిగుడ
రథనిస్వనంబులఁ బ్రబహసించి పరవీరభయదంబులై భటార్భటులు నిగుడ
శాతకరవాలఝళఝళచ్ఛవిసహస్రాకరకరంబుల వారింప గములు గూడు
కొని పదాహతివిధ్వస్తకనకభూధ్రాగ్రవన్యము లమరసైన్యములు నడచె. ౪౨.

క. ఆకలకలంబు విని ధరణీకాంతుఁడు కూర్శితమ్మునిం గని సేనా
నీకములం బురికొల్పి భుజాకుశలతఁ జూపుమా దిశానాథులకున్. ౪3.

గీ. అన్న నన్నకు మ్రొక్కి మహాప్రసాద మవనిపాలక ననుఁ జూడ నవధరింపు
మనుచు రథ మెక్కి నిజధనుర్జ్యారవంబు మిన్ను ముట్టంగ సురసేనమోఁద నుఱికి.

స్రగ్ధర. సుద్యుమ్నుం డాశ్రయాశార్చులు వెడలెడునట్లుల్ వెలుంగన్ మహేంద్రా
దిద్యోచారావలేపస్థితిఁ గనుఁగొని సంధించి మధ్యాహ్నవేళా
ఖద్యోతద్యోతవైభాకరమణిమయముల్ గాలసర్పోపముంబుల్
సద్యశ్శాణోపలాఘర్షణఖరశిఖరాస్త్రప్రతానంబు లేసెన్. ౪౪.

క. ఆచారసములు రత్నవిభానివహముతోజవప్రభవశాత్కార
ధ్వానముతో నొకటి పదాఘాతి నిగుడఁగఁ జొచ్చుటయు సురానీకినిలోన్. ౪౬.

సీ. ఆయుధంబులు వేసి హుంకారములు రోసి ప్రొక్కువారుసుఁ బుట్ట లెక్కువారు
సాహసంబులు మాని సంత్రాసములు పూని పఱచువారును ప్రేళ్ళ గఱచువారు

ప్రాభవంబులు మాలి బాహుశక్తులు చూలి పాఱువారును విధి దూఱువారు
మానుషంబులు ప్రాఁగి మత్సరంబులు వేఁగి వెచ్చువారును మూఁక విచ్చువారు
నై మహీధరమథితదుగ్ధాబ్ధిఘుమఘుమార్భటీసహచారిహాహామహాని
నాదములు చేయ విని పావకాదిదిక్పాలతులకు జంభాసురారాతి సెలవుపెట్టె. ౪౭.

చ. నిలిచి కనుంగొనంగ ధరణీధవసోదరుపై దిశాధినా
థులు చతురంగసైన్యములతోడ మృగేంద్రునిపై మదావళం
బులు చనుదెంచుకైవడి గములై గములై చనుదెంచి నెత్తుటం
దెలిచిరి తీవ్రసాయకహతిన్ రథవాజిభటద్విపంబులన్. ౪౮.

ఉ. అవ్వడిఁ జూచి దుర్జయనృపాగ్రణికూరిమితమ్ముఁ డద్దిరా
క్రొవ్విరి వేల్పుఁబిడ్డ లని ఘోరశరంబులపాలు చేసినం
గుప్పలుగా రణాగ్రమునఁ గూలె గజంబులు ప్రొగ్గె వాహముల్
ద్రెవ్వె సితాతపత్రములు ద్రెళ్లెఁ రథంబులు వ్రాలెఁ గేతువుల్. ౪౯.

గీ. ఇవ్విధంబున సైన్యంబు లెల్లఁ జెల్లఁ విఱిగి దిక్పతు లపకీర్తి వెంటవెంటఁ
దగిలి వచ్చినచందానఁ దలలు వీడఁ! బాఱి బలారిగుండియ భగ్గు మనఁగ. ౫౦.

క. పాఱఁగ సుద్యుమ్నుఁడు మది! నాఁటినికోపంబుతోడ నదలిచి వీఁపుల్
దూఱఁగ వేసెఁ ఫణిపతి!కోలలఁ గ్రొవ్వాడి సరకుగొననిశరంబుల్. ౫౧.

వ. ఆసమయంబునఁ బునఃపునరాహ్వానంబునం గరభ్రమితపరిధానంబున వీరరసాధ్య
ఘుండు సహస్రాఘుండు సుద్యుమ్నవిద్యున్నిభకార్ముకనిర్ముక్తశరవిదారణభయస్ఫు
లాయమానులం బావకాదిదిగధీశానుల నిలిపి సమరంబునకు నూలుకొలిపి వెలివారు
వంబు డిగ్గి పవనజిత్వరత్వరాసైపథ్యరథ్యంబును మాతలిసారథ్యంబును వశీకృత
నిశితనీచరవిజయమనోరథంబును నైనరథం బెక్కి పెక్కుదెఱంగుల వాద్యంబులు
మొరయ రయంబున విబుధవరూధినీసనాథుండై కవిసి విశిఖంబులవాన గురిసిన
విరిసిన సైన్యంబులం జూచి యేచినకోపంబునఁ జాపంబున గొనయంబు సంధించి
కవదొనలు బంధించి తురగరథట్టరింఖాఘుర్ఘట్టఘుట్టితపరశిరఃకపాలుండు దుర్జయనృపా
లుండు తబలడమామికాపణవడిండిమడిమడిమధ్వానంబు జలనిధ్వానంబు గప్పం
దలంప నలవి గానివాహినీనివహంబులు మున్నాడి నడవ మెఱుంగు మెఱిచినచం
దంబున నిజస్యందనంబు మెఱయ నటిముటిం దటీయ నుటికి వెఱచఱవం గసవు
గఱవ నఱవం బఱవ సంక్రందనబలంబులఁ జిందఱవందఱ సేయ నమ్మేటివిలుకాని
బాణంబు లనుచిచ్చరపిడుగులు వడిం బడిన గండమండలగళద్ధానధారానిర్ఝరంబుల
తోడవదనసందీప్తసింధూద్ధాతురాగంబులతోడ సముత్తుంగకుంభకూటంబులతోడ

గంధగజనగ్గబులు ప్రక్కలు గాఁగ నక్కమారకంఠీరవునారాచంబు లనుకుతా
మరప్రసూనగుచ్ఛంబులతోడ హిరణ్మయఘంటికాఫలంబులతోడ నంఘ్రిమూలం
రంబులు కఠోరంబులై తాఁకినఁ గర్ణపల్లవంబులతోడ గాత్రవిడంబమానధవళచా
బులతోడ హయానోకహంబులు విటతాటనంబులు గాఁగ నవ్వీరవరునిశిలీముఖం
బు లనుజంఘానిలంబు విసరినం గూబరస్తంభంబులతోడ సితాతపత్రశిరోగృహా
బులతోడ రథికసారథిస్థాలభంజికతోడ నవరత్నప్రభావిచిత్రవర్ణంబులతోడ నుత్తా
లకేతనపటపల్లవపారావతంబులతోడ శీతాంగసౌధంబులు భగ్నంబులు గాఁగ నవ్వా
రణాసివల్లభుభల్లంబు అనుసంవర్తమార్తాండబింబంబులు వేఁడిచూపినం గరవాల
మానంబులతోడ వర్తులఖేటకమఠంబులతోడ భుజాభుజగంబులతోడ దుకూలడిండీర
ఖండంబులతోడ బిరుదమేచకచమరవాలశ్వేవాలంబులతోడ సింహనాదకల్లోల
క్రోలాహలంబులతోడ భటసముద్రంబులు ఋష్యృక్షభూతంబులు గాఁగ విలోకించి
రౌద్రంబున మిగుల నుద్రేకించి సునాశీరుండు సుధాంధసులు సూరెలం గొలువ
సుప్రతీకసూనుం దాఁకి సునిశితాస్త్రంబుల ప్రక్కించిన నతండు నడుము ద్రొ
క్కినమహానాగంబులాగునఁ గ్రోధనిశ్వాసభూతాక్రంబులు నిగుడ విషదిగ్ధమా
ర్గణదంష్ట్రాంకురంబుల నొప్పింప మూర్ఛిల్లుటయు నుల్లంబులు దల్లడిల్ల వైమానికసైని
కులు వెల్లగిల్లినం గనుంగొని దిశానాయకులు రోదసీకటాహంబు మిగుల నార్చి
యెదిర్చిన. ౫౮.

గీ. నృపతి వేయేసిబాణంబు లేసె నేయ। గాయముల నాదిగీశులు గానఁబడిరి
తోడివారలు గాన నింద్రుండువలెనె। తారు వేయేసికన్నులు దాల్చి రనఁగ. ౫౯.

క. ఆవేళ మూర్ఛ దేటి శ।చీవనితావిభుఁడు రాజసింహముపైపై
రావణకరి నెక్కి ధరి।త్రీవలయము సంచలింప దీకొలుపుటయున్. ౬౦.

క. బలువిడి నది ఘీంకారం।బులు సేయుచు వచ్చి కవియ భూపతి తాటూ
కులచప్పళ్ళకు దయ్యం।బులు వెఱచునె వత్తుగాక పోలియఁగ ననుచున్. ౬౧.

గీ. కరటిపై నేసె నొకవాఁడిశరముఁ గ్రౌంచ। నగముపై నేయునాఁటిసేనానివోలె..
దాన నొచ్చియు నిలువ హస్తమున నమ్మ।హాగజేంద్రంబుకుంభంబు లప్పళించి. ౬౨.

పృ. సింగిణివిల్లు శచీనాథుఁ డెత్తినఁ దునిమె భల్లంబున దుర్జయుండు
జిష్ణుండు శక్తి వైచినఁ గ్నపాణమున సుద్యుమ్నాగ్రజన్ముండు దుముకు చేసె
కుంతంబు సురరాజు గొన్నఁ జక్రమున విభాళించె విద్యుత్ప్రభాసుతుండు
నముచిమర్దనుఁడు శూలము ప్రయోగించినఁ జదిపె ముద్గరమున సౌప్రతీకి
పవికి నింద్రుండు చేసాచునవసరమునఁ। గాశికాభర్త హస్తలాఘవము మెఱయ
వతనిఫాలానఁ గ్రుచ్చె భాగ్యాక్షరములు।తుడుపు మనిపంచెనన వాఁడితోమరంబు

ఉ. ఈపగిదిఁ మహేంద్రుఁడు మహీతలనాథునితోఁ మరంబుచే
నేపరి నిల్వ లేక పడియెఁ మదనాగముమీఁదనుండి తాఁ
దాపసరాజమౌళిఁ గని దండము వెట్టనినాఁటిపాపముఁ
బాపఁగ నద్రి యెక్కి భృగుపాతము చేసినభంగి దోఁపఁగఁ. ౫౫.

సీ. దర్పంబు మాని యథాయథ్ఘలైరి నిలింపులు సిద్ధులు కింపురుషులు
లాఘవ చాలించి చెల్లాచెదరైరి సారణులు గుహ్యకులు తురంగముఖులు
గర్వంబు విడిచి కకావికలైరి మరుత్తులు విద్యాధరులు దనుజులు
బంటుతనము డించి పంచము పాడైరి గరుడులు యక్షులు గగనచరులు
గౌరవము దక్కి పంచబంగాళమైరి సాధ్యగంధర్వతుషితభాస్వరపిశాచ
విశ్వవసుకిన్నరాదికవివిధదేవ యోనులత్యంతభయకంపమానులగుచు. ౫౬.

క. అప్పుడు గోత్రవిఘాతి కకుప్పతియుతుఁడై ధరిత్రిఁ గూలి వసించెఁ
ముప్పిరిగొనియెడివగ సడి చప్పుడు గాకుండఁ బ్రాగ్దిశాకోణమునన్. ౬౦.

క. ధరణీ కాంచనధరణీధరము విడిచి యింద్రుఁ డున్నఁ దత్ప్రాగ్దేశా
న్తరమున మీఁదటివిస్మయకర మైనచరిత్ర మొకటి కాఁ గలదు సుమీ. ౬౧.

చ. అట రణరంగనర్తితహయానటి దుర్జయభూమిపాలధూ
ర్జటి యెఱమన్న పూసినహిరణ్యపుబూదియ దెచ్చి వన్నె దా
ల్చుటకు నిజప్రతాపశిఖిలోపల వైచినరీతిఁ గ్రొత్తనె
త్తుట నిబిడంబుగాఁ గలయఁ దోఁగిన మేరువు డిగ్గి శాంతుఁడై. ౬౨.

క. అరిగె దరీముఖరితకిన్నరీవిపంచీవినోదనమునకు శిఖరా
తరపరివృతచందనతరు మరుదోదనమునకు గంధమాదనమునకుఁ. ౬౩.

వ. అరిగి తద్గంధమాదనకటకంబునం దనకటకంబు విడియించి వినోదార్థంబుగా
నహరహంబును హితసహితుండై మిహిరకరనివహదురవగాహంబు లైనసహకార
మహీరుహంబులవాడలనీడలఁ గ్రీడల సలుపుచు సామిసంఫుల్లమల్లీవల్లీమతల్లికాకు
డుంగంబులప్రోవుతావులం దావులు గ్రోలుచు సముత్తుంగశృంగశృంగాటకనట న్న
యూరంబులకోపులతీపులం జూపులు నిలుపుచు విశంకటశిలాపట్టఘట్టనజర్జరనిర్ఝరీ
కణధురంధరమంధరగంధవాహంబులపొలయికల నలయికలు దీర్చుచుం గొన్ని
వాసరంబులు నిలువ నొక్కనాఁడు తాపసవేషధారు లైనపెద్ద లిద్దఱు వచ్చి
నచ్చినభృత్యామాత్యులు దొరలు దండనాథులుం గొలువ నలువచెలువు గెలువం
జాలుకవిశేఖరులవాక్యస్తబకంబులవలె విలువలేనిరత్నంబులు దాపించినకాంచన
సింహాసనాసీనుండై పటమంటపంబులో నున్నమరున్నాయకదుర్జయు దుర్జయుం
గని యిట్లనిరి. ౬౪.

సీ. తనదుగ్ధమునకు నక్తంచివంబును సితభానుభాస్వంతులు ప్రహరి దిరుగ
రక్షోభయంకరై రావణమదగంధనాగంబు దనసాహిణమున నుండఁ
దనశాసనమును హుతాశనాఖిలదిశానాథులు మకుటకోణములఁ దాల్పఁ
గులధరాధరపక్షములు విభాళించినదంభోళి తనకటితాప గాఁగ
వాలి మల్లోకముల నేలువాసవుండు, నీతురంగమధాటికి నిలువ లేక
పాతి తిన్నాళ్ళితిప్పలు పట్టినాఁడు, శూరుఁడవు నీవ దుర్జయక్ష్మోణిపాల. ౬౫.

మ. అనినఁ మానవలోకభర్త భవదాఖ్యల్ చెప్పుఁడా యేమి గో
రి ననుం గానఁగ నేగుదెంచితిరి సంప్రీతాత్ములం జేసి పు
త్తు నటన్నఁ విని వార లిట్లనిరి విద్యుత్తుఁ సువిద్యుత్తు నా
వనుభూతాఖ్యుల మైనవైత్యులము బాహాగర్వదుర్వారకా. ౬౬.

శా. ఆకర్ణింపుము మత్సమాగమనకార్యం బట్టదిక్పాలకీ
లోకంబుఁ విదళించి వచ్చితివి గళ్ళుం బాళ్ళు చిక్కంగ నా
లోకంబుల్ మనుపోలె నుండ మది నాలోకించి మా కీ వృథా
పోకార్యం బనిలేదు నావుడు దృగంభోజంబుల న్నవ్వుచుఁ. ౬౭.

క. సచివుల నాలోకించిన, నుచితం బీకార్య మనుడు నుర్వీపతి రా
త్రిచరులకు నిచ్చె నాకల్పచామరాందోళికాతపత్రకళాచుల్. ౬౮.

వ. ఇవ్విధంబున మన్నించి విద్యుత్సువిద్యుత్తుల నిరీక్షించి యేను దిక్పాలకలోకంబులు నిర్వక్రపరాక్రమంబున నాక్రమించువేళ మదీయకులగురుండు దుర్వాసోముని వరుండు సకలజగత్సేవ్యమానుం డైనయీశానుదివ్యాంశంబున జన్మించినకారణంబున నట్టియీశానుం డున్నలోకంబునకు మనంబున నుపద్రవంబు సేయం దలంచుట మహాద్రోహం బని మానితి మీరు మఱచి తప్పియును నప్పరమాత్మునిలోకంబుదిక్కు పోవక సంక్రందనసప్తజిహ్వాసమవర్తిసంతమసవతీచరసలిలాధిపతి సమీరసంపత్పతిలోకంబు లేలుకొండని పట్టుదోరణిచీట్లు వెట్టించి వీడ్కొలిపిన నాపూర్వగీర్వాణసార్వభౌములు సేనాసమన్వితులై చని తమకు నమరావతీపురంబు రాజధానిగా వసించి దుర్వారగర్వంబున విహరింపుచు నర్చిష్మతీపురంబు పాలింప విషజిహ్వుం డనునక్తంచరుం బంపి సంయమనీపురంబు శాసింప నుద్దండుండమదనుజాగ్రణిం బంపి కృష్ణాంగనాపురంబు నిర్వహింప ఖడ్గహస్తుం డనుదానవపతిం బంపి విమలావతీపురంబు సవదరింపఁ గబంధుం డనుదైతేయనాయకుం బంపి గంధవతీపురంబు రక్షింప వేగవంతుం డనురాక్షసాధ్యక్షుం బంపి నవనిధానధామంబుగావున నలకాపురం బురువు గావింప మిగుల నాప్తుం డైనదీప్తాలకుం డను

నసురవల్లభుం బంపి నిజస్వామివాక్యంబు దలంచి యీశానుండు శాశ్వతైశ్వర్యం
బున నేలుయశోవతీపురంబునకు దూరంబున నమస్కారంబు చేసి దివిజరాజ్య
భోగంబు లనుభవించుచు సుఖంబున నుండిరి తరువాత వారివలన మహాద్భుత
చరిత్రంబు సంభవింపం గలదు విశ్వంభరా యిటు దుర్జయుండు జయపటహా
న్ని నాదంబు మదవదహితహృదయవ్యధావిధానంబు సంధింప గంధమాదనంబు
డిగ్గి మందరకూటంబున విడిసె నంత వసంతసమయసమారంభణంబులు విజృం
భించిన. ౬౯.

మ. అవతంసీకృతశాతమన్యవజయుండై దుర్జయక్ష్మావధూ
ధవుఁ డర్పించినధూర్తకీర్తిసుషమాభావళ్యము ల్మిట్టుకొ
న్న విహారంబులు చూపఁగా వెఱచి లీనా లైనచందంబునఁ
లవలేశంబును లేక పోయె మహి యెల్లఁ మంచుసంచారముల్. ౭౦.

గీ. గహనలక్ష్ములు తమపూర్వకనకభూషణములు దిగఁ ద్రావి మధుమాసరమణుఁ డిచ్చు.
మణులసొమ్ములు దాల్చినమాడ్కిఁ బొడమెఁ బంచుటాకులు డుల్లినఁ బల్లవములు.

క. తలిరాకుమోవులు గదల నలికలరవకైతవమున నాలాపము నే
యులతారమణులపలువరు సలు వలె మొనసెం జిగుళ్ళసందున మొగ్గల్. ౭౨.

క. సుమవికసనమున లతికా రమణులు మెఱసిరి గళన్నరందం బనుతై
లమునఁ బరాగం బనుకుం కుమఁ దోఁగి సమర్తపెండ్లికూఁతులమాడ్కిఁ. ౭౩.

క. తనపగతుకంఠమును బో లె నటించు రతీశ్వరుం డలిగి కత్తులబో
నునఁ జెట్టిన మూర్ల్గెడివిధ మునఁ బికము ప్రవాశమధ్యమున నెలుఁగించెఁ. ౭౪.

పీ. విరహించితాగ్ని యివ్విధిఁ గెరల్వుదు నన్నపగిదిఁ బద్మపరాగ మెగయఁ గొట్టి
కామునిపడవాలు గానఁ బౌజులు సేయుగతి మధుపంబులఁ గదలఁ దోలి
తీవెలేమలచేత నీవిధిఁ గలయంపి చల్లించుక్రియఁ దేనె సడల సుడిసి
తనపగ సాధింపఁ గని మెచ్చి బుజ్జగించినరీతి శిఖులఱించెములు నిమిరి
తెరువు నడిచినదాహంబు దీఱ గిరిఝరాంబువులు గ్రోలుకరణి రతాంతతాంత
వనితలకుచాగ్రముల ఘర్మవారిపూర మడఁగ విహరింపఁ దొడఁగె మందానిలంబు.

వ. ఇత్తెఱంగున సకలజగజ్జనానురంజనకరపరిమళపరంపరాసంపన్నమాసం బైనవసంత
మాసంబున రాజకీరమాలికలు పచ్చతోరణంబులుగా నిరంతరపరాగపటలంబులు
మేలుకట్టులుగా మల్లికాముఖవల్లీమతల్లికలు రాల్చినవిరులు ముత్యాలముగ్గులుగా
సరసకిసలయకుసుమఫలభరితంబు లైనగుజ్జుమామిళ్ళు బూజగుండలుగా మరకత
మణిమయూఖములడాలు విడంబింపంజాలుమరువంపుమళ్ళు జాజాలపాలికలుగా

విహరమాణమధులిహంబులు హోమధూమంబుగా ధగద్ధగితకళికలం గలసం పెంగలు
నివాళిపళ్ళెరంబులుగా మత్తకోకిలకాకలీకలకుహూకారకలకలంబులు పాటలుగా
భవిష్యద్వైవాహమంటపంబుచందంబున మందరకుధరశిఖరస్థానంబున నున్నకిన్న
రోద్యానంబునకు హేతిప్రహేతిపుత్రికలు సుకేశియు మిత్రకేశియు సహస్రకన్యా
కాపరివృతలై చనుదెంచి తద్వనాంతరంబున. 21.

గీ. లతలలోపల జంగమలతలు వోలె నా మృదులీలావతులు వినోదంబు సలుపఁ
బ్రాణసఖి యైనకదళిక పలికె నిరవకాశలావణ్యరాశి సుకేశి దాసి. 22.

చ. ముకుళము లందెడిం దిలకముఁ బకుళంబును గోరు పొన్న చం
పకమును వావిలిం గొరవి మామిడి వంజులముఁ బ్రియాళువుఁ
సకి కను మాసవం బుమియు నవ్వు వచింపు ముఖాబ్జ మెత్తు క్ర
మ్ముకొనఁగ నూర్చు చన్నులఁగవ మోపు కరం బిడు తన్ను పాడుమా. 23.

క. అని నున్ననితిన్ననిచల్లనిమాటలఁ గదలికావిలాసిని పలుకన్
విని దశదోహదకేళీవినోదముల సంచరించువేడుకతోడన్. 24.

సీ. పద్మిని నిశ్వసింపఁగఁ బూచె వావిలి కమలాక్షి గనఁ దిలకంబు పూచె
నవపల్లవాంఘ్రి దన్నఁగఁ బూచెఁ గంకేళి కలకంఠి పాడఁ బ్రేంకణము పూచె
సంపెంగ పూచె రాజనిభాస్య మొగ మెత్త మంజులకర ముట్ట మావి పూచె
మధురభాషిణి వచింపఁగఁ బూచె సురపొన్న కుందరదన నవ్వ గోరు పూచె
ప్రమదగంధోత్తమాసవంబుమియఁ బూచెఁ బొగడ కరికుంభనిభకుచ బిగియఁగౌఁగి
లింపఁ బూచెఁ గురువకంబు లేమ లెల్ల నపుడు పుష్పావచయము చేయంగఁ దివిరి.

క. చేరువ నున్నవి చూడు వధూరత్నమ కమ్మదేనె, దొరఁగఁగ సుమనో
నారాచునితుహినపయో, ధారాగృహములగతిఁ లతాకుంజంబుల్. 26.

క. వనితా మదనరథాంగం, బునేమిచందంబు దాల్చెఁ బుష్పస్తబకం
బునఁ జుట్టు దిరిగి రా వ్రాలినమత్తమధువ్రతావళిం గనుఁగొనుమా. 27.

క. మదిరాక్షీ వీక్షింపు మ, రుదాచలితవల్లివల్లరుల మెలఁగెడుష
ట్పదమాలిక నటిచన్నులఁ, గదలెడునీలాలసరులకైవడి నుండెన్. 28.

క. సకియా చివురున సుమనో, మకరందము వడిసిఁ జూడుమా విరహుల ద
ర్పకుఁడు నటుక శాతక్పాణికఁ జొటఁజొటఁ గాఁచుక్రొత్త నెత్తురుభంగిన్. 29.

క. స్మరపునరుద్భతికిఁ బం, దిరిగొండము చొచ్చి మొక్కఁ దీర్చినకరణిం
తరుణీ యాయెలమావి, గురుజొంపముఁ జొచ్చి వెడలెఁ గోయిల గంటే. 30.

క. ప్రకుపితహరనిటలతటా। బకహుతవహదగ్ధచిత్తభవభస్ముపో
లిక నుండెం గను సతి చం।పకధూళీనిహతిపతితమధుకరవితతిన్. ౮౬.

క. కుటిలాలక చూడుము వి।స్ఫుటమంజరి డాసె భృంగములచాలు నిశా
విటబింబముఁ బట్ట హుటా।హుటి వచ్చువిభుంతుదునకు నుపమానంబై. ౮౭.

క. కొలఁది యెఱుంగక తిని కో।కిలకామిని వెడలఁ ద్రాసెఁ గిసలయఖండం
బులు విరహిజనులపై ని।ష్ఠులు ప్రక్కొందు ననఁగఁ జూడు పుష్పసుగంధీ. ౮౮.

క. లలనా విచ్చినపూఁబా।ళిల నాలేఁబోఁక మోక లక్ష్మీసుతుసే
నలలోపలిజల్లెడక।త్తులకొంతమువిలసనమునఁ దోఁచెం గనుమా. ౮౯.

క. కలయఁగ ప్రాలినచిలుకలు। గలపూచినచంపకంబుఁ గనుము చెలీ ప
చ్చలుఁ గెంపులు దాపించిన। వలరాయనిపసిఁడిమేడవడువున నొప్పెన్. ౯౦.

మ. సుమనశ్చాపునిరాణివాసమునకుఁ సొమ్ముల్ విని ర్మించుయ
త్నమునఁ విచ్చినమెట్టిదమ్మికమటూనం గేసరాంగారమ
ధ్యమునఁ వైచినకర్ణికానకముం దన్వీ రజఃకీలపుం
జము నర్తింపఁ గరంగెడుం గనుము గూజద్భృంగనాడింధ్వమున్. ౯౧.

రగడ. మందగమన చొరకు చొరకు మావీ మావిమోక లెల్ల
నిందువదన మనసు విటీగె నీడ నీడ నిలువ నొల్ల
లేమ జాదిపువ్వు మొగ్గ లేదులే దురాశ గాని
చామ వృక్షవాటిఁ దిరుగఁ జాలఁ జాల సొలపు పూని
రామ మమ్ము లూటిసేయ రాకు రాకుమారి ననుచు
హేమవర్ణ విరులు నాకు నీవు నీవు దాఁచికొనుచు
కొమ్మ యిది నిజంబు పలుకఁ గొంచెఁ గొంచె పఱచి ప్రేమ
తమ్మికంటి చంపకంబు దా సదా సగంధసీమ
అతివ నారదములు గోయ నందు నందు వేగ పొమ్ము
సతి తదీయభూషణము పిసాళి సాళిఁ జెప్పఁ జుమ్ము
సూనగంధి వెదకు తావిఁ జొక్కఁ జొక్క మైనదిక్కు
మానవతి గయాళిపొత్తు మాను మానుషంబె దక్కు
పడఁతి వెనకకొమ్మ చించెఁ బట్టు పట్టునన్న చేల
మడఁతి పొగడ పొన్నతో సమానమా నగంగ నేల
యింతి వేగ తెలియ నేర వింత వింతయే మొఱంగు

కాంత ననలు వలపు గలవి గావు గావునం దొఱంగు
గోతి చిలుక పెంటి మగనిఁ గూడు గూడు చేరఁ జనకు
నాతి పుష్పములకుఁ గా వనాన నాన వెట్టుకొనకు
తనువలగ్న మీఁదఁ దేఁటిదాఁటు దాఁటుఁ జెట్టు వంప
వనిత యొట్లు వచ్చు వన్నె వాసి వాసినం జరింప
భామ తోడివారిఁ బిలువఁ బంచి పంచిపెట్టు తేనె
వామ కుముదదామకంబు వాడ వాడవైతి వౌనె
కన్నెచంటి ముంట గీరఁ గన్నఁ గన్నతల్లి దిట్టు
నన్ను సకియ నిట్టు లేటి కంటి కంటి కెట్టి పుట్టు
కోమలాంగి పాటలములు గూర్చు గూర్చుబోఁటి జోక
కామినీలలామ బంతి గట్టు గట్టు వాపు గాఁగ
తెలువ యెచటనుండి పాఱు తెంచి తెంచితే సరాలు
మెఱుఁగుబోడి చెక్కు చెమట మీటు మీటు మిగులఁ జాలు
చెలువ కేతకములు తావి చేరు చేరువలకుఁ బోము
లలన జోటి మనమతుల్ గలంచ లంచ మందె నమ్ము
పొలఁతి ప్రేంకణంబు చూడఁ బుచ్చఁ బుచ్చడిక మసలు
నెలఁత చైత్రమాసమున జనించు నించు విలుతుపసలు. ౯౨.

ఉ. అంచు మదాంధగంధగజయానలు పువ్వులు గోసి మూఁకలై
కాంచనశైలశృంగములఁ గల్పకవల్లుల దర్పణంబులం
గొంచెపుమంచు పట్టుగతి గుబ్బల మేనులఁ జెక్కులం గదం
బించుచు ఘర్మబిందువులు పిచ్చిల బంతులవాటు లాడఁగన్. ౯౩.

గీ. రాచకూఁతులసకియలు రత్నవతియుఁ, గదళికయు వచ్చి వారించి కమలగర్భ
గేహినీహస్తమణివల్లకీనినాద, బాంధవము లైనమంజులభాషణముల. ౯౪.

సీ. చెలులార పువ్వులు చిదిమినఁ బుష్పబాణాసనునకుఁ గీడు చేసినారు
తరుణులార చివుళ్ళు దడవినఁ గలకంఠదంపతులకు నల్కి దలఁచినారు
రాజహంస్యలార మరందంబు ముట్టినఁ జంచరీకంబులఁ జంపినారు
రమణులార ఫలాలు రాల్చినఁ గీరపోతములప్రాణములకుఁ దప్పినారు
కోకకుచలార కొలనికి రాక యిచట, నొకతె నిలిచిన రాకుమారికలయాన
ద్రోచినా రని పలుక వధూటికాల, లామలు ధనాధిపారామసీమ వెడలి. ౯౫.

లయగ్రాహి.

నీలమణితూలికల డాలునకు మూఁకొనఁజాలెడు మెఱుంగుల నరాళచికురంబుల్ ఫాలమున వ్రాల నిడువాలుమగమీలగమి డీలుపడఁ దోలెడుపిసాళికన్ గ్రేవల్ సోల శరదంబుదమృణాళహిమవాలుకల నేలెడురుచి న్వ్వలిపెచేలలు కుచాలం దూలఁ జని మన్మథునికేలికరవాలమునఁ దోలినసుకేశిఁ గని మేలములతోడఁ.

క. చేరిరి కాసారము మఁద।కారిమధుపగాన్గలహరికాసారము నీ
రేరుహవనీవినిస్రవ।ణారవమధుబిందుమాలికాసారంబుఁ. ౯౭.

వ. ఇట్లు చేరి వారివిహారోపయోగ్యంబులుగా సరోవరలక్ష్మి దమకు నాయితంబు చేసి పెట్టినకుంకుమగంధంపుముద్దలచందంబున నున్నతీరస్థలపతితజంబీరచూతమాతులుంగఫలంబులం గనుంగొని మజ్జనావసానంబునఁ గర్ణికాసీన యైనసరోలక్ష్మి తడియాఱ విప్పినకేశపాశంబులలాగునఁ జెలంగుసారసోపరిపరిభ్రమద్భృంగంబులఁ గనుంగొని సకలాంగంబుల సరోలక్ష్మి ధరించినవ్రజమణిమయభూషణంబులతళుకువిధంబున నెగరుతగరుమీలం గనుంగొని ప్రతికమలసౌధవీధివిహారఖేదంబునం బ్రాదుర్భవించినఁ గొనగోళ్ళం దిగిచి సరోలక్ష్మి మీటుకుచకపోలఫాలస్వేదకణంబులచాడ్పునం దూలురంగత్తరంగజలబిందుసందోహంబులం గనుంగొని సలిలాధిదేవతలం గూడి సరోలక్ష్మి వేడుక నాడెడుకందుకంబులకైవడిఁ గ్రీడించుపునఃపునరుత్పతనపరాయణంబు లైనలకుముకులం గనుంగొనుచు సహోదరవాత్సల్యంబున సరోలక్ష్మికిం బరిచర్య గావింప సంపూర్ణచంద్రుండు పంపినకిరణమాలికలకైవడిం గ్రాలురాజమరాళంబులం గనుంగొనుచు వినోదవాదనాంతరంబున సరోలక్ష్మి నిలిపినదంతప్రవాళసమంచితవిపంచిపోలికం దిలకించుచంచుదష్టకమృణాళకాండచక్రవాకదంపతులం గనుంగొని నీరాటకు వచ్చుమదవతీవతంసంబుల నర్చింప సరోలక్ష్మి గంధాక్షతలు సంధించి కుదురువఱచినపచ్చలహరివాణంబులరూపంబున దీపించుమధూళిమిళితకుసుమధూళీపుంజకింజల్కరంజితపద్మినీపత్రంబులం గనుంగొని తత్కాసారంబుసౌభాగ్యంబునకు మెచ్చి పాదకటకంబులు పుచ్చి ధమ్మిల్లబంధంబులు బిగియ ముడిచి విచిత్రాంబరంబులు విడిచి జిలుఁగుపావడలు గట్టి పరస్పరకరంబులు వట్టి సోపానంబులు డిగ్గి మిథ్యాలసత్వంబునఁ జేతులమోఁద మ్రొగ్గి చెఱకువిలుకానిబరిగోలలతెఱంగున మెఱసి నిర్మలాంబుపూరంబులు దటిసి కంజకల్హారకైరవబిసకిసలయగ్రహణసమయంబునం గలహింప నొండొరులవలనం బుట్టుహుంకారంబుల బెదరి కులాయంబులు విడిచి గగనంబున కెగయుహంసక్రేంకారంబులు రేఁగి వికస్వరతామరసాగ్రంబులఁ గించిదుడ్డీనంబు లైనచంచరీకంబుల

ఝంకారంబులు మణికంకఝణఝణత్కారంబులు సందడింప నందంద చిల్లలం
జిలుకలం జల్లులాడుసమయంబున. ౯౮.

గీ. ఒకతెపలువురు సతులపై నమియ వారు। తత్తరుణిమోద హస్తయంత్రములఁ జిమ్ము
వారిధారలు మెఱసె నీహారకరుఁడు। జలజములు చొర వెడలెడుశరము లనఁగ. ౯౯.

చ. తనసరినీలవేణులు సుభామధురోక్తుల మాక మాక యి
మ్మని పలుకంగ నీ ననుచు నందఱు చూడ మనోజరాజకాం
చనమణిదండచామరముచందము దాల్పఁ గరాంబుజంబునన్
బనివడి యెత్తిపట్టె నొకబాలవిలోలమృణాళజాలమున్. ౧౦౦.

గీ. మచ్చరంబున నిద్దఱుమానవతులు। పెడమరలి చల్లులాడంగ నడుమఁ గూడి
జడలు గనుపట్టెఁ గాంచస్తంభకీలి। తాంగభవనీలడోలికాయంత్ర మనఁగ. ౧౦౧.

చ. సకి నత్తిముగ్ధఁ దోడుకొని చన్నులబంటిజలంబు గ్గ్లుచా
యకుఁ జనియాఁత నేరిపెద నంచుఁ దదీయవలగ్నసీమ నా
త్తక్షరము దూర్చె నొక్కమదమత్తగజేంద్రసమానయాన ద
ర్పకుఁడు లతాంతచాపమునఁ బల్లవబాణముఁ గూర్చుకైవడిన్. ౧౦౨.

గీ. ఒక్కసతి వెలకిలి యిరాఁదనొప్పెఁ గురులు। వీఁగుఁజన్నులు వలరాచవేఁటకాఁడు
కోకములఁ బట్ట నొడ్డువాగురులు వాని। డాకొనఁగఁ బెట్టుదీముపిట్టలు ననంగ.

చ. తమకమునఁ గోతమున్మోనప దంతపుబుట్టిటకొమ్ములోనికుం
కుమసలీలంబు నాఁగ నొకకోకిలభాషిణి పాందురారవిం
దము దనచేతఁ బట్టుకొని తన్నకరందము చల్లె బోఁటివ
క్త్రిమున మృగాంకబింబమునఁ గాఱుసుధారసధారఁ బోలఁగన్. ౧౦౩.

గీ. ఋవ్విధంబున హేతిప్రహేతిపుత్రికలు సఖులుఁ దారు జలక్రీడ సలిషి విగళ
దంబువేణులు వదనచంద్రామృతంబు। లానికక్కెడురాహువు లనఁగ వెడలి.

క. దరి యొక్క వారినీడలు। సరసిం గనుపట్టెఁ గూడి సలిలక్రీడల్
జరపి తమపురికి నరుగం। దిరిగినపాథోధిపతిసతీతతి భంగిన్. ౧౦౪.

శా. ఆకాలంబునఁ జిత్రశాటి నృపకన్యల్ మెచ్చి కప్పించిరో
యీకాసారజలంబుమోద ననఁగా హెచ్చెన్ సఖీలోకవీ
క్షాకౌతూహలకారుతై కుచతటీకాశ్మీరముల్ గంతసీ
మాకస్తూరియు ఫాలచందనము సీమంతాగ్రసిందూరముల్. ౧౦౫.

వ. మఱియు ననుకూలప్రమదానేకపదర్పణంబు గాక వివేకింప ననుకూలప్రమదానేక
పదర్పణం బైనపద్మాకరంబు చూచి హృదయానందంబున మిన్నుమోచి మోపులు

గ్గడగిన వలరాజువాలుచందంబున వాలువాలుంగంటిమొత్తంబు చతుర్విధశృంగార కళాయత్తంబై తనచిత్తంబు రా మెలంగ సుకేశిమత్తకాశిని మిత్రకేశీసమేతంబుగా నేతెంచి మలయపవనధూంపాసంపాతసకంపకుసుమసంపన్న చంపకపాదపంబునీడ యని దాపునీలాలవేది శుకతురంగసాది నిలిపి తదీయసతి రతిం గీలుకొలిపి షోడ శోపచారంబులు సలిపి మీవంటిదాంపత్యంబు మాకుం గలుగ వరంబు గృప సేయుం డని మనోరథంబు దెలిపి మ్రొక్కి సంస్తుతించునవసరంబున. ౧౦౪.

సీ. వలపులు గులుకుచెంగలువక్రొవ్వారులకేకులు గాన రా నేసకొప్పు ముడిచి
మంచిపన్నీట మేదించినసారంగనాభిపంకంబున నాభి దీర్చి
కుడివంక గోణముకొంగు రింగులు వార నిండుచెంద్రికచేల దిండు గట్టి
కొమరువెన్నెల వెల్లిగొలుపుకట్టాణిముత్తికములఁ గంఠమాలికలు వైచి
పసిఁడిసింగిణి ధరియించి రసికజనసమేతుఁడై దర్జయత్నాతలేశ్వరుండు
వచ్చె నెదుటికి నారాజవదన గొలుచు నించువిలుకాఁడు సాష్టాత్కరించె ననఁగ.

క. ఈరీతి నైలబిలకాంతారము చూడంగ వచ్చి తనముందట నా
కారంబు వహించినశృంగారరసముపగిది నుండఁగాఁ గుతుకమునన్. ౧౦౦.

ఉ. చూచె నృపాలునెమ్మొగము చూపు సరోజగతాళిసన్నిభం
బై చరియింపఁ జూచి హృదయంగమరూపవిభేదనార్థమై
చూచె నిజార్చితాంగజునిఁ జూపు మహీవిభు నేయ నిచ్చునా
రాచముకైవడి న్నెఱయ రాజకుమారిక ఘుర్ఘురారి యై. ౧౦౧.

క. జనపతియు నాసుకేశీవనితావదనంబు జూప్పి వాల్పక వీక్షిం
చెను రాకాచంద్రోదయమునఁ గలువలపగిది నయనములు వికసింపన్. ౧౦౨.

క. వీక్షించి పలికె విద్యాధరకుఁడు సేరఁ బరఁగుప్రాణసఖునితో
ద్రాక్షాఫలమధురాధర లక్షణములు చూడ రా కళాతత్త్వనిధీ. ౧౦౩.

చ. తనశర మైనచంపకముతావులఁ గూడినగాడ్పు రేణుమే
దిని దళధాశుధళ్యరుచి తేనియనీరు పుటాంతరాంబరం
బును సవరించి యీచిగురుబోఁడి ననంగవిధాత చేసెఁ బో
తనులత గందుఁ దక్కినవిధాత కరంబున నంటి చేసినన్. ౧౦౪.

సీ. లపనంబు శశిమండలంబునఁ జేసి తచ్చిహ్నంబు కుంతలశ్రేణిఁ బెట్టి
మోవి పంకజరాగమునఁ జేసి తత్కఠినత్వంబు తుంగస్తనములఁ బెట్టి
జేహంబు విద్యుల్లతికఁ జేసి తచ్చలనంబు విలోచనాంతములఁ బెట్టి
కరరుహాంకురములు గలువతీకులఁ జేసి తన్మార్దవంబు హస్తములఁబెట్టి

గళము కంబునఁ జేసి తత్కాంతి మంద హాసమునఁ బెట్టి తనుమధ్య మంబువాహ
మార్గమునఁ జేసి తత్కాళిమంబు రోమ రాజిఁ బెట్టి సృజియించె నీరామ నజుఁడు.

క. స్తరమాంత్రికుండు నిలుపం గరానిరోమాళిపన్నగము నిలుపుట దు
స్తర మని తలఁపక వ్రాసిన బరులు సుమీ యీసరోజపత్రాక్షివళుల్. ౧౧౬.

గీ. మేచకభుజంగనిభవేణిమీఁదఁ గడచి వ్రేల నిబ్బాలపిఱుఁదు విరాలి-గొలిపె
నన్ను యమునానదీవేణినడుమఁబాఱఁ గానఁబడియెడిపులినయు స్థంబుకరణి.

గీ. అంటుకొనక విలోకింప నాత్తఁ జల్లఁ జేయునీకాంతతోడలతోఁ జెప్పఁ దగునె
తరము గా నంటుకొనుపాణిఁ దక్క నాత్తఁ జల్లఁ జేయనికదళికాస్తంభములను.

క. వికచాబ్జదళాగ్రంబుల మకరందము కరుడు గట్టి మతి జాఱనిపో
లిక నున్నవిరా సఖ యాలికుచస్థనిమృదుపదాంగుళీనఖపంక్తుల్. ౧౧౯.

క. అని పిదప నాసుకేశికి ననుసంభవ యైనమోహనాకార వధూ
జనచింతామణి నాళీకనిభేక్షణ మిత్రకేశిఁ గనుఁగొని పలికెన్. ౧౨౦.

క. ఈరాజకీరవాణికి నీరాకాచంద్రవదన యే మానో వి
ద్యారక్షక వయసున సుకుమారత రూపమునఁ గాంతి మార్పుఁగ వచ్చెన్.౧౨౧.

గీ. నద్వితీయంబుగా దీని నలువ చేయఁ దలఁచి చేయుచుఁ దలఁచినతలఁపుకొలఁది
వచ్చెనందాఁకఁ జేసినవారు మేన కాదిసతు లన్ను సౌందర్య మడుగ నేల.౧౨౨.

క. మధురమధురసాస్వాద గ్రథితారుణ్యంబు లైనకనుఁగోనలతో
డ ధవునిమీఁద నొరగి నవ సుధాంశుమణిసౌధవీధి సుఖపరవశయై. ౧౨౩.

గీ. ఇందుబింబాస్య వీణ వాయించెనేని మృగవిలోచన కిన్నర మీఁటెనేని
పల్లవాధర మెల్లన పాడెనేని మూఁడుజగములు రాగాబ్ధి మునుఁగ కున్నె.౧౨౪.

సీ. అని మహీపతి మన్మథాధీనుఁడై కుమారికలరూపములు వర్ణించువేళ
నైరావతీసమాహ్వయదూతి యేతెంచి కన్యకలార యిక్కాననమున
పోక ప్రొద్దునఁ జరింపుట వీతి యే పురంబునకుఁ బోదము రండు కినిసి మిమ్ము
బిలువంగ నన్నఁ బంపిరి కన్నతల్లులు నావుడు నమ్మాట నారసంబు
కరణి హృదయంబు నాటినఁ గళవళించి పాపకర్మపుదైవ మీపాటిమేలుఁ
జూడఁ జాలక నిస్తంద్రసుఖవిహార మునకు విఘ్నంబు గావించె ననుచు వగచి.

గీ. సర్వలోకైకసౌందర్యధూర్వహునకు మముఁ బరాస్తులఁ జేయ మగువ నీకుఁ
బాడి గా దని పలికినపగిది నంది యలు గులుకరింపఁ గొంతద వ్వరిగి నిలిచి.

క్ష. ఆరాజుం గనువేడ్క చిత్తముల నూటాడఁ విధం బేవిధం
బో రామా ననవింటివేలుపునకుం బుష్పాంజలుల్ సేయ మం

చైరావత్యలికుంతల న్మోఱగి జోడై చంపకత్మోజముం
జేరం గ్రమ్మఱి నేగుదెంచిరి సుకేశీమిత్రకేశీసతుల్. ౧౨౭.

క. అది యెటేగి బాలికల నిల్పుద మని పఱతెంచి నెచ్చెలులు రత్నవతీ
కదళికలు విన్నవించిరి మృదులోక్తుల మరులుగొన్న మెలఁతలతోడన్. ౧౨౮.

మ. నగరే చూచినవారు మీరు మదనోన్మాదంబునం బొందినఁ
మగవారి న్మోగ మెత్తి చూడఁ గులకన్యాధర్మముల్ దప్పవే
తగవే వైకొనఁ గాక కూర్మి బలవంతం బైన నారాజు ధై
ర్యగుణోదాత్తునిఁ దెత్తు మబ్జముఖులారా యేల చింతింపఁగన్. ౧౨౯.

క. అన మరలి చనిరి నమ్రా।ననలై నన వైదు నేర్పునను శరములఁ జే
సినవిలుకాఁడు గుతీంచిన। తనువుల హేతిప్రహేతితనయలు సనయల్. ౧౩౦.

సీ. ఇట దుర్జయాత్మాతలేంద్రుండు కన్యకావీక్షణసంప్రాప్తవిరహవేద
నాయత్తుఁడై వేఁగఁ బ్రాణసఖుండు విద్యారక్షకుఁడు చూచి ధరణినాథ
యేను లతాంగులవృత్తాంత మెఱుఁగుదు వినుఁ మందరాచలంబునకు నికట
మున నున్నపాటలం బనుపురంబున వేలుపులకు నాతంకించి వలస వచ్చి
నిలిచి యెప్పుడు నీదురాకలకు నెదురుచూచు హేతిప్రహేతులసుతలు మీఁది
పని ఘటించెద విచ్చేయు మనిన సంతసిల్లి యక్షేశ్వరారామసీమ వెడలి. ౧౩౧.

వ. నిజభుజప్రతాపంబునకు వెఱచి భానుమంతుం డనుసామంతుండు వినతాపత్య
పురస్సరంబుగాఁ బొడసూపి పగలు నాలుగుజాములుఁ బాదంబులు సేవించి సం
ధ్యాసమయంబునం గరకమలంబులు మోడ్చి పశ్చిమభూధరం బనునివాస్థం బు
నకుం బోవుచు రాత్రి గొలువం బెట్టినకిరణంబులకరణిఁ గరదీపికాసహస్రంబులు
వెలుంగ మకరాకరగర్భంబున నెవ్వనిబాధలకుం గాక చిరకాలంబు డాఁగె నట్టి
గోత్రభేదిం బట్టి మనికిపట్టు విడిచి పాఱం గొట్టుట విని భయంబు దక్కి
తన్ను భజింప వచ్చినమైనాకంబుచందంబున మెఱయునుభయపార్శ్వలంబమాన
చమరీవాలం బైనభద్రశుండాలంబు నాయితంబు చేసి తెచ్చిన నెక్కి క్రిక్కిఱి
సినహేతిప్రహేతికన్యకాకుచకుంభంబు లిప్పగిది నప్పళింప నెప్పుడు దొరకునో
యనువిధంబునఁ దద్గజేంద్రకుంభంబు లప్పటప్పటికి నప్పళించుచు వాహినీవాహినీ
శ్వరప్రాచీనవేలంబునకు వేలంబునం జని యామకుంజరస్థైర్యవేయఘంటాఘణా
త్కారబధిరితాఖిలదిశాంతం బైనపటనిశాంతంబుబహిరంగణంబున నేనుఁగు డిగ్గి
పరివారంబు నిలిపి విద్యారక్షకుముంజేయి కరతలంబున నవలంబించి శయ్యాగృ
హంబు సొచ్చి నని వరాహదేవుండు చెప్పిన విపులాచపలాతీ మొదటివృత్తాం
తం బానతి మ్మని విన్నవించిన. ౧౩౨.

మ. తులువక్షాపకులావతంసక సుధాంధోవాహినీభోగిరా
డ్కులశాబ్ధిప్రభకీర్తివైభవ భుజాకాక్షేయధారావని
ర్దళితారాతివరూధినీధవ కృపారారబ్యమానేక్షణాం
చల ధైర్యాచల సత్యభాషణహరిశ్చంద్రా నరేంద్రాగ్రణీ. ౧౩౩.

క. దృష్టవాచాపన్నగపరి వృఢ జయసంభరణ రణధరిత్రీనిస్సా
ణఢిమఢిమనినాద ఝులిపి సుధాలగతిచతురహయరజోరుద్ధరవీ. ౧౩౪.

స్రగ్విణి. స్వర్ధవప్రస్ఫురద్వైభవా కన్యకా
గీర్ధరిత్రీముఖాగ్రీయదానక్రియా
దూర్ధరాగర్వసంధుక్షమాణాసహా
న్యూర్ధరత్నప్రభాముగ్ధపాదద్వయా. ౧౩౫.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినందినంది సింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభిధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహా ప్రబంధంబునం దృతీయాశ్వాసము.

వరాహపురాణము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీమహిమహిళావిహరణ! ధామద్భగంభోజబాహుదర్వీకర ర
ణోమథనకథారసధా! రామగురిమలోల యీశ్వరప్రభునరసా. ౧.

వ. అవధరింపు మవ్వరాహదేవుండు ధరణి కి ట్లనియె నట్లు శయ్యాగృహంబు సొచ్చి దుర్జయకుమారవతంసంబు హంసతూలికాతల్పంబున మేను గదియించి కిన్నరవరా రామంబునఁ దనచూచినవరారోహలహావభావంబులు భావభిత్తిం జిత్రించిన విధంబున నుండ నొండొండ కోర్కులు నిండ ననుంగునెచ్చెలిం గనుంగొని. ౨.

సీ. మదనధనుర్లేఖమార్గణధారాళవర్షంబు వారింప వసము గాదు
చింతానిలజ్వలత్సంతాపజిహ్వాలదహనంబు చల్లార్పఁ దరము గాదు
వ్రీడాగుణాసమన్వితధైర్యజంఘాలదంతావళము నిల్పఁ దరము గాదు
హృదయాలవాలబాలేచ్ఛాజటాలవల్లుల వెనుకకు దివ్వ నలవి గాదు
విరహలహరీఘటాసముద్వేలరాగ! జలనిధానంబు దరియింపఁ గొలఁది గాదు
ధీతరణ్యస్తమయజమోహాతిభీషణాంధకారంబు విరియింప హవణు గాదు. ౩.

చ. వెడవెడఁ బయ్యెదల్ సడలి వ్రేఁకపుగుబ్బచనుంగవల్ బయ
ల్పడ వెడవింటివేల్పునకు లక్కకరక్తిమ తొంగలింపఁగా
నడుగులు గొంత యెత్తి కుసుమాంజలి యిచ్చినరీతి నాకు నె
న్నడు దలఁపాలు పోయుదురొ నర్మసఖా తదరాళకుంతలల్. ౪.

క. మరునకుఁ బ్రదక్షిణంబులు! దిరిగెడుసమయమునఁ బ్రహరి దిరిగెడుయామ
ద్వారదములఁ బోలునామం! ధరయానల మలవ వచ్చునా చెలికాఁడా. ౫.

ఉ. క్రొన్నవింటివేలుపునకుఁ గ్రమ్మఁ జాగిలి మ్రొక్కి లేచి కిం
చిన్నత లైనవేళ విలసిల్లిరి నీరజపత్రనేత్ర లా
క్రొన్ననవింటివేల్పు రతిఁ గూడి తటస్థుని నన్ను నేయఁ గై
క్రొన్నశరాసనంబు లనఁ గూర్మసఖా నయనాభిరామలై. ౬.

సీ. నామీఁదఁ దెదరక నాఁటినతమకూ ర్తి తేటతెల్లంబుగాఁ దెలిపి చనసొ
తారు హరింప నాధైర్యసంపదలోన శేషంబు గలిగినఁ జేఁదుకొనసొ
దర్పకుఁ బక్షపాతంబు నేయక తమ్ము నేఁచినట్లనె నన్ను నేపుమనసొ
తమమానధనము సర్వము గోలుపోయి నాచేష్టలవెంట నొచ్చెంబు గనసొ
మరలి వచ్చిరి గాక తామరసముఖులు! సఖుఁడ లేదేనిఁ దల్లులశాసనంబు
దాల్చి పిలువంగ వచ్చినతరుణివెంట! దూర మరిగియు రా నేమికారణంబు. 2.

శా. మేలం బాడుచు వచ్చు నెచ్చెలియపై మిథ్యాలసత్వంబు నూ
ల్కొ లోలోపల వేడుకల్ నిగుడ సిగ్గుల్ దేరునొయ్యారపుం
గ్రొమ్మొగ్గంగన్నలఁ గ్రొమ్మెఱుంగులు దొలంకన్ మందయానంబుతో
నాలీలానిలయంబు చేరుదురొకో నాళీకపత్రేక్షణల్. ర.

ఉ. చూపులు చూపులం గలయఁ జూచి మనోగతలజ్జ నేర్పునం
బాపుచుఁ గప్పురం బిడునెపంబునఁ బాణితలంబు వట్టి స
ల్లాపసుధారసంబు చెవులం జిలికించి రతిప్రసంగవా
చాపరతంత్రవృత్తి మృదుశయ్యకుఁ దార్తునొకో లతాంగులన్. ౯.

సీ. చిలుకురాగరసంబుచిత్తడిచే ముమ్మరమ్ముగాఁ బులకాంకురములు మొలవఁ
గ్రమ్మెడునూరుపుఁగప్పదెమ్మెరలచే నల్లనల్లన తనువల్లి వడఁక
చెదరినకమ్మనిచెమటపూఁదేనెచేఁ గుంతలరోలంబకులము చొక్క
నిగిడెడుముసిముసినగవువెన్నెలలచే గాటంపుసిగ్గుచీఁకటులు దొలఁగ
బిగువుఁగౌఁగిటఁ గదియించి చిగురుటాకు! మోవిచవిచూచి కుచకుంభముల మనోభ
వాంకములు వ్రాసి రతిరహస్యములు దెలిపి! కమలగంధుల నెన్నఁడు గారవింతు. ౧౦.

చ. ఒకసతి మత్సమర్పితసముజ్జ్వలహారముపైఁ బరాకుగా
నొకచపలాక్షి మోవిచవి నొల్లన చొక్కనసుం దదీయనా
యకమునఁ గాంచి వంచనవిహార మెఱింగి సరోష యైన బా
లికచరణంబులత్తుక చెలీ ధరియింతునొకో శిరంబునన్. ౧౧.

వ. అని యిట్లు హేతిప్రహేతికన్యకావిలాసనప్రసక్తమనోరథుండై సుమనోరథకథోర.
నారాచధారాచలితాంతఃకరణుండు దుర్జయకుమారుండు బహుప్రకారంబులం
బలుకువిరహవికారాలాపంబులు విని సారస్యరహస్యవిద్యారక్షకుం డైనవిద్యారక్ష
కుండు సమయసముచితవాక్యంబుల నుపలాలింప నెట్టకేలకు సజ్జనవల్లభుండు మజ్జన
భోజనాదికృత్యంబులు దీర్చి వెండియుఁ దదంగనాకథాపరాధీనదీనమానసంబునం
బ్రొద్దు గడపునవసరంబున.

ఉ. యామవతీవిలాసినికి నైదువత్రాడు సమస్తనిర్జర
స్తోమముకూడు లక్ష్మిసయిదోడు నభోమణిజోడు పాంథకాం
తామృగహింసకు న్వేడలుదర్పకలుబ్ధకుదివ్యగూడు నె
త్తామరసూడు రాగరసధామ్ముడు సోముడు దోచె చూర్వనక్. ౧౩.

సీ. అంత నక్కడ గిన్న రాధిపోద్యానంబు వెలువడి దూతిక వెంట నరిగి
పాటలగంధులు పాటలపుటభేదనంబుల్లోపల దమనగరు సొచ్చి
సుప్రతీకన్నపాలసూనుపై దగిలినహృదయంబు తలిదండ్రు లెఱుగ కుండ
సఖులు బంధులు జెప్ప నొకభంగి జలకంబు లాడి నిరాసక్తి నారగించి
ప్రాణసఖు లైనకదళికారత్నవతులు। గొలువ నిస్తంద్రచంద్రికాగళితసలిల
శీతలైందవమణిసౌధశిఖరసీమ। రచితవిహరణవేదికాగ్రమున నిలిచి. ౧౪.

క. తారుగనుగొన్న రాచకు।మారునిసౌందర్యరేఖ మరులు గొలుపగా
మారశరపీడితాత్మక। లై రాయిడి బడుచు నాలతాంగులు మదిలోక్. ౧౫.

క. ఏటికి నలకావల్లభు। తోటకుం బోయితిమి మన్మథుని నోమెడుచో
నేటికి వచ్చె మనోరథ। పాటచ్చరుం డైనధరణిపతి మాకడమక్. ౧౬.

క. రేరాజుకాంతి గ్రోలుచ। కోరికలక్ మేఘపటలి గుతిలపఱుచిన
ట్లారాజుం జూడంగా మము। నైరావతి వచ్చి కటకటా నొగిలించెక్. ౧౭.

సీ. ఏచిన తలపోత దాఁచెద మంటిమా నిట్టూర్పుగాడ్పులు రట్టు సేయు
కడలేనిప్రేమంబు గప్పెద మంటిమా పులకాంకురంబులు పులుగు చెప్పు
బెడిదంపువెగడుపా టుడఁచెద మంటిమా వైవర్ణ్యభావంబు వ్రయ్యఁ బుచ్చు
మొనపుచాంచల్యంబు మొఱఁగెద మంటిమా ప్రాణేశగుణనుతి బయలుపఱుచుఁ
గాన మకరందగరళదిగ్ధప్రసూన। శరపరంపర విరహుల సంహరించు
మంచు బోధించుశుకభాష లాలకించు। క్రించువెడవింటిజోదు జయించరాదు.

క. అని చింతించి వయస్యల। గనుఁగొని యి ట్లనిరి తాపగౌరవమునఁ దా
ల్మి నిలుప లేక మనోజర। జనికరపికమందపవనజనితాగ్రహలై. ౧౯.

ఉ. గ్రక్కున ఫాలనేత్రుఁడు పురత్రయరాత్రిచరేశ్వరాంగముల్
పెక్కు దహింప నొక్కటియు లేక వినాశముఁ బొందె నద్భుతం
బిక్కుసుమాస్త్రి నొక్కని దహించినఁ గ్రమ్మఱఁ బుట్టి తోఁచెఁ దాఁ
బెక్కువిధంబులక్ విరహిభీకరుఁడై సఖులార కంటిరే. ౨౦.

సీ. మానక గుప్పించుమదనకోదండంబు నిష్ఠురతను దన్ను నేలఁగలయ
నెప్పుడు జంకించుపాల్జాతశిఁజిని గారవంబునఁ దన్ను గాలిఁబోవ

నూరక విరఁబడుమారనారాచంబు దుండగంబునఁ దన్ను ధూళిఁ గలయ
పనిలేనిపని మిట్టిపడుమనోజపతాక ప్రల్లదంబునఁ దన్ను వెల్లిఁ బోవ
వీనికొలఁదియొ విరహిణీమానజలనిధానకుంభోద్భవుఁడు సోదరీనివాస
నాశనకరుండు కుముదినీనాథుఁ డభ్రవీథి మండుచు నున్నాఁడు విసపువిత్తు. ౨౧.

క. సంత్రాసదవ్యధాపర తంత్రుల విరహులవధింపఁ దలఁచుమనోభూ
మాంత్రికునిచేతిమారణ యంత్రపటము గాక వీఁడు హరిణాంకుండే. ౨౨.

సీ. వీనిచంద్రికలు ద్రావినచకోరికలకు మ్రింగుట భారమే యింగలంబు
వీనిజన్మస్థాన మైనవార్ధికి లోనుపఱచుట భారమే బాడబాగ్ని
వీని నోఁదలఁ దాల్చువిషమలోచనునకు నాగుట భారమే హాలహాలము
వీనిత్రోక్కుఁడు గారవించుప్రాగ్గిరికి సహింపఁజాలుట భారమే దవాగ్ని
మానవత్తులార చూడుఁ డామత్తచంచత్కీకమార్వీనినాదగర్జితకరాళ
భావసంభవనీరంధ్రబాణవృష్టి గడలుకొనఁ గానఁబడుచలిపిడుగు వీఁడు. ౨౩.

చ. గురుసతిఁ గూడుమర్మునకుఁ గొంకనిమోదు వియోగినీసము
త్కారములకీడు చూచుటకు దర్పకురేఁ పెడుకుట్టుచేఁడు తె
మ్మెరలకుఁ దోడు చిత్రగతి మిన్నులఁ బాఱెడుమాయలాఁడు పై
న్నీరు లనుపోడు కాలుకొని యేర్చు వెలుంగులవీడు వీఁడువో. ౨౪.

క. కాయజునివాఁడికత్తులు మేయ నతిక్రూరవృత్తి మించినకుతికం
బాయక కూఁతలు వెట్టెడు కోయిల నొకపెట్టలడుగు కొట్టఁగ వలదా. ౨౫.

క. మనుజాశిఁ బుణ్యజను వత్సనాభి నమృతంబు జముని ధర్మునిగాఁ బే
ర్కొనువిధమ దుష్టమందప వనుని జగత్ప్రాణుఁ డనుచు వాక్రుచ్చుటయుఁ.

గీ. వేగ విరహులపై దాడివెడలు మనుచు వాహనముఁ జంద్రునకుఁ బంపి వచ్చె వెనుక
గాడ్పు గాకున్న నెట్లుగాఁ గలిగెఁ దనకు మందగమనంబు సారంగ మిందునకును.

మ. ఫణికన్యాముఖఫేల చందనగిరిప్రత్యగ్రసంభూతభీ
షణదావానలకీల పాంథరమణీసంఘాతచేతోవిదా
రణపంచాశుగశస్త్రి శైత్యవిషధారాభస్త్రి సంతాపకా
రణ మీమందసమీరణంబు సఖులారా మమ్ము మన్నించునే. ౨౭.

మ. అని సంపూర్ణవిధుండు వెన్నెలలు గాయ న్నస్తమం డేయ హే
చ్చినతాపంబున వెచ్చి పల్కనసుకేశి న్నిత్రకేశిం గనుం
గొని బోటుల్ శిశిరోపచారములు పెక్కు ల్సేయ నూహించి మె
త్తనిపూఁబాన్పున వాఁకఁ జేరిచి నితాంతవ్యాకులస్వాంతలై. ౨౮.

సీ. నీవాలుగంటుల నీవాలు నొంచ నీ కీవాలుకృపతోడ నేలు మదీన
నీచందములు మాని నీచందములు చెంద నీ చందమామ కన్నియలమోద
పికమా కృశాంగు లోపిక మాలి పొరల గోపికమార్గముల నీకుఁ బ్రబేలఁ దగునె
మలయానిలంబ కోమలయానలీల రామలయాతనలఁ బెట్ట వలదు నీకు
• చిలుక నీముక్కు పూఁదూపుచిలుకనంగ,చిలుకకుముచంద్రముఖులపైఁబలుకువిసము
భ్రమర నీమృదునాదవిభ్రమరయమున, భ్రమరసము పుట్టఁ జేయకు బాలికలకు.

వ. అని సపరివారంబుగా శంబరవిరోధిఁ బ్రార్థించి యత్నంబున రత్నవతీకదళికలు గదిసి కుముదహితమండలంబు కబళించుసమయంబున రాహువుమోఁదం జెదరిపడిన
• సుధాబిందుసందోహాంబుచందంబునఁ దిలకింపఁ గొప్పలం గప్పురంపుశిరంబులు చెరివి గగనగంగాకనకకమలముకుళంబులం బొదివిన పెన్నురువుమురువునం బరిష్వంపఁ నిబ్బరపుగుబ్బచన్నులం జందనపంకం బలంది మకరకేతనశాతహేతులు జమురు చమురు లెఱింగునం గనుపట్ట హస్తపల్లవంబుల మకరందంబు పూసి యిసుక తిప్పలం గప్పినపుప్పొడిచొప్పునఁ బ్రకాశింప జఘనంబునఁ జెంగావిజిలుగువలి పంబులు గట్టి మార్దవంబునం దొరయలేక శరణుచొచ్చినకరణి దీపింపఁ జరణతలం బులఁ గిసలయంబులు హత్తి సౌందర్యసరోవరంబునం బొలయుజక్కవకవతేవ
దళుకొత్తనుశీరతాలవృంతంబుల విసరి మతీయు బహుప్రకారంబుల నుపచారంబులు
సలుప నిలువరానితాపం బాటోపంబు చూపిన. 30.

చ. అలమినవారివాహ మనిలాహతి విప్పఁగ నాడకాడకు
స్వేలువడి వచ్చునంబుజవనీరమణప్రభలో యనంగఁ బై
నలఁదినచందనంబు నలువై పగులంగఁ దదంతరంబులం
దళతళ మంచు మించు వనితాతిలకంబులదేహదీధితుల్. 31.

క. పన్నీరు చంద్రకాంతపు, గిన్నెలఁ గొని పోయఁగా నిగిరి పొగ లెగయుం
గన్నెలతనువుల సుమలత,ల న్నెగయుమదాలినీకులంబులభంగిన్. 33.

క. అలజడి పడుచెలులం గని, పలవించుచుఁ గౌఁగిలించుపగిది ముఖములం
జిలచిల రసములు చిప్పిల, నలినాక్షులబాహువుల మృణాళము లుడుకున్. 3౪.

మ. ఘనతాపంబు హరింప నోప మనుచుం గానీ క్రియాద్వేష మే
చినఁ గానీ హృదయేశుఁ జన్నులపయిం జిత్రింపఁ గానీ తమిన్
వనజాక్షు ల్నిరసింపఁ గాఁ జనుట హైన్యం బంచు మున్మున్న వె
ల్గినరీతిం బడుఁ బ్రేలి మౌక్తికమణుల్ మెట్టించి దూరంబునన్. 3౫.

క. ఈరీతి శిశిరవిధుల ని, వారింపఁగరాని విరహవహ్నిశిఖలచే
వారాటంబునఁ బొరలం,గా రమణులఁ జూచి కదళికారత్నవతుల్. 3౬.

సీ. వ్యజనానిలంబుచే వదలునే తాపంబు రమణునిశ్వాసానిలమునఁ గాక
పల్లవంబులచేతఁ బాయునే తాపంబు వల్లభుకరపల్లవములఁ గాక
హిమవారిచే శమియించునె తాపంబు వరుశరీరస్వేదవారిఁ గాక
పూఁదేనియలచేతఁ బోవునే తాపంబు ప్రియుననుఁబలుకుఁదేనియలఁ గాక
యీచణోరాత్ములకు వీరి నింక నేయుఁపాయమున విభుఁగూర్తము పోయి వేగ
తెలియఁ జెప్పంగ వలయు హేతిప్రహేతి. దైత్యకులనాథులకు నని తలఁచువేళ.

క. విరహిణు లగుపద్మిలకుఁ. బరితాప మొనర్చుకుముదబాంధవుమోఁదక్
గర మలిగి వచ్చుకైవడి. నరుణప్రభతోడ నీరజాప్తుఁడు తోఁచెఁ. 3౮.

వ. అంత నిజస్వాంతంబునకుఁ గొంత ధైర్యంబు నూలుకొలిపి యే నన్నివిధంబుల వీరి మనోరథంబు సఫలంబు గావించెద నీవు బెగడక సముచితప్రకారంబులఁ బ్రొద్దు గడుపు మని రత్నవతి నతిప్రయత్నంబునం గన్యకారత్నంబులకడ నియమించి కదలి కదళి కసమీపంబునం దపంబు సలుపు హేతిప్రహేతులకడకుం జని వారలకుం జాగిలి మ్రొక్కి కృతాంజలియై. 3౯.

సీ. చెలులు గొల్వఁగ సుకేశియు మిత్రకేశియు ధననాథుతోఁట కేగినవిధంబు
పుష్పితచంపకభూమీరుహచ్ఛాయ ననవింటివేల్పు నోమిసవిధంబు
వనవిహారేచ్ఛ వచ్చినవాని నొక్కచక్కనిరాకుమారుఁ జూచినవిధంబు
మరలి గేహంబు సొచ్చి విరహసంతాపవేదనలచే మిగుల నొచ్చినవిధంబు
విన్నవించిన విని దైత్యవిభులు గొంతతడవు చింతించి కలన సుత్రాము విఱుగఁ
బోలి మందరగిరి నున్నదుర్జయతు. మారమణుఁ గాఁగ నారాకుమారు నెఱిఁగి. ౪౦.

క. ఆదివిజయంబు గైకొనె. నాదివిజబలంబు భగ్న మై పోవ సతం
డీదొరకు మత్తనూజల. నీ దొరకుట భాగ్య మనుచుఁ గృతనిశ్చయులై. ౪౧.

చ. కదళిక యిచ్చటం దడవుగా నిలువం బనిలేదు పొమ్ము వే
కదలి కలాపకుంతలలకంతుశరవ్యధ మాన మెల్ల గ్ర
క్కదలి కలంగకుండఁ దమకాంతునిఁ దెచ్చెద మన్న మాఱులే
కదలికఁ బెట్టుదుఁ భుకపికాదుల నింక నటంచు వేడుకన్. ౪౨.

క. హేతిప్రహేతులకు నా. నాతి నమస్కృతులు చేసి నగరమునకుఁ దా
నేతెంచి తెలియఁ జెప్పె ల. తాతన్వాలతోడఁ గూర్మితండ్రులపలుకుల్. ౪౩.

క. చెప్పిన నప్పలుకులు విని. తెప్పిఱి సమ్మోదవారిధిం జంద్రముఖుల్
తెప్పలఁ దేలిరి నెచ్చెలు. లప్పుడు పల్లవితహృదయలై తమలోనన్. ౪౪.

గీ. ఇన్నివిధముల నీరాచకన్నియలకుఁ. గీడు చేసినమన్మథుకేతు వప్ర
యోజనం బయ్యె నెక్కడు తేజి వ్యర్థ. మయ్యెఁ జాపంబు నిష్ఫల మయ్యె ననుచు.

గా. అంగంబుల్ హేమవారిచేఁ గడిగి రమ్యం బైనకూటంబులో
బంగారంపుఁజెఱుంగుదుప్పటములం బాటీరజంబాలచ
ర్చం గల్పప్రసవంబులక్ మణివిభూషారాజి నందంబుగా
శృంగారించిరి సంభ్రమంబున సుకేశిక్ మిత్రకేశిన్ సఖుల్. ౪౬.

వ. అంత నక్కడ హేతిప్రహేతులు తపోవనంబు వెడలి నిజతనూజామనోరథప్రా
పణపరాయణులై చనువార ముందట మీర లిద్దఱు నుద్దేశించి పోవుభూవల్లభుం
డు వచ్చి యిచ్చట నున్నవాఁ డని యెటేఁగించినభంగి నెలుంగించుకోకిలకులం
బులచేత నభిరామం బైనకుబేరారామంబు దటిసి తదభ్యంతరంబునం బూచినసం
పంగినీడ నిన్నం దనకనుంగొన్నకన్నియలు నేఁడు క్రమ్మఱ వత్తు రనుచిత్తంబున
విద్యారక్షకప్రముఖసఖసమేతంబుగా నేతెంచి నిలిచినదుర్జయనృపాలహార్యక్షుని
నిరీక్షించి. ౪౭.

సీ. ఆత్మజ్మంభణసమయం బయ్యె ననిమూర్తిమంతుఁడై యున్నవసంతుఁ డొకొక్క
దివ్యౌషదార్థ మేతెంచినానాకవైమ్యలకవలోపల నొక్కఁ డొకొక్క
తమవనంబున వినోదంబులఁ దగిలి క్రుమ్మరరాజరాజకుమారుఁ డొకొక్క
మాముద్దుఁగూఁతులు నోమినచోన సాక్షాత్కరించినపుష్పచాపుఁ డొకొక్క
కాక మందరకుధరోపకంఠవాహినీనివేశంబు వెలువడి నిన్నఁ బలెనె
హితపరీవారములతోడ నిచటఁ గేలి సలుపుదుర్జయనరపాలచంద్రుఁ డొకొక్క.

క. అని తమచిత్తంబుల భావన సేయుచు నికటమునకు వచ్చినవారిక్
మునివేషధారులం గనుఁగొని దుర్జయధరణిపాలకుఁడు ప్రొక్కుటయుక్. ౪౮.

గీ. అతని దీవించి చంపకక్షితిరుహంబు నీడ నాసీనులై ధరణీతలేంద్ర
యేమహాత్మునితనయుండ వెద్ది నీకు నామమిచటికిఁ బని యేమి గలిగె. ౪౯.

చ. అనవుడు నవ్వి యేను వసుధాధిపశేఖరుఁ డైనసుప్రతీ
కునితనయుండ దుర్జయుఁడ ఘోరపరాక్రమసంపదన్నదిం
చిననృపసార్వభౌముల శచీపతిముఖ్యదిగీశవర్గముక్
మునుకొని గెల్చి పోవుచు వినోదము సల్పుఁగ నిందు వచ్చితిక్. ౫౦.

పీ. ఇది నాతెఱంగు మీ రెవ్వరు మునులార వినిపింపుఁ డనిన నిట్లనిరి దుర్జ
యక్షితినాథ స్వాయంభువమనువుసూనులము హేతిప్రహేతులము మేము
లోకభీకరులమై నాకంబునకు దాడివెడలి యింద్రాదుల విఱుగఁదోల
నాసుపర్వులు కలశాబ్ధికిఁ బోయి లక్ష్మీనాథునికి నమస్కృతులు చేసి
దేవ హేతిప్రహేతిద్వైతేయవరుల చేత నొచ్చినమమ్ము రక్షింపు కరుణ
నాజి మును కాలనేమిసహస్రభుజుల సంహరించినగతి వారి సంహరించి. ౫౧.

క. అని విన్నవించుసురలం। గనుఁగొని మధుకైతభారి కలన దనుజులం-
దునుమఁగ నిదె వచ్చెదఁ బొం। డనుడు నమస్కృతులు చేసి హరిహయముఖ్యుల్.

క. సంతోషంబున మేరు।ప్రాంతంబున కరిగి హరిఁ గృపావంతు రమా
కాంతు నిజస్వాంతంబులఁ। జింతింపఁగ నంత మద్విజిత్వరబుద్ధిన్. ౫౮.

మ. హరి వచ్చె న్వివుధావనద్విగుణరంహస్ఫీతచేతోనుయా
పరయూవాప్తికి నాల్గు చెక్కులు భరింపంబోలు నాఁ గాంచనాం
బరకోణంబులు రెండువంకల నటింప స్రించునాగారి నె
క్కి రణత్కాంబురథాంగనందకగదాఖేలద్భుజస్తంభుఁ డై. ౫౯.

గీ. ఇట్లు చనుదెంచి మాసైన్య మెల్లఁ గూల్చెఁ। బెక్కురూపంబులైవిష్ణుఁడొక్కరుండ
వట్టిభ్రూఁకుల నొకదవజ్వాల దగిలి। వివిధముఖముల నీఱుగావించునట్లు. ౬౦.

క. అప్పుడు దైవికమునఁ జే। తప్పితి మిరువురము దేవతలు తలఁపులలోఁ
మప్పొంగుసమ్మదాంబుధిఁ। దెప్పలఁ దేలంగ హరి యదృశ్యుం డయ్యెన్. ౬౨.

చ. అదిమొద లబ్జనాభుని మహామహిమాఢ్యుని వేదవేద్యునిన్
బదిలముగా భజించిన నపాయము లేదని నిశ్చయించి త
త్పదసరసీరుహద్వితయభక్తినిలాసము నెమ్మనంబులం
బొదలఁగ నున్నవారము తపోనియమంబున నిన్నగంబునన్. ౬౩.

క. కిన్నరపతికేళీవని।కిన్నరవర నిన్న వచ్చి కీర్తింపుచు జో
కన్నియతి మరునిఁ గొలిచిన। కన్నియ లిరువురను మాకు గాదిలితనయల్. ౬౬.

సీ. ఆకన్నియలకు నాయకుఁడవుగా నీవు తగుదువు మాకు నత్యంతమిత్రుఁ
డగుసుప్రతీకమహారాజుసుతుఁడవు గాన శక్రాదిదిక్పాలవరులఁ
గలన గెల్చినపరాక్రమవంతుఁడవు గాన జనులకు భోగమోక్షంబు లొసఁగ
నోపినవారణాసీపురంబునకు భర్తవు గాన రోహిణీధవజయంత
కంతునలకూబరాదులకంటె మిగులఁ। జక్కనికుమారుఁడవు గాన జలనిధాన
వలయితాఖిలవసుమతీవర్ణితాభి। రామకీర్తివి గాన దుర్జయనరేంద్ర. ౬౦.

వ. ఇప్పుడు మదీయపుత్రమిత్రకళత్రాదులిచ్చటికి ననతిదూరంబునఁ బాటలం బన్ను
పురంబున నున్నవారచ్చటికి వచ్చి పరిణయంబు గావలయు నన్న నన్నరనాయకుం
డు నిరాయాసంబునం దనమనోరథంబు సఫలం బగుటకుఁ బరమసంతోషభరిత
హృదయుం డై వారలవచనంబులు సబహుమానంబుగా నంగీకరించి ముందటఁ
బురంబునకుం జనుఁడు మీపిఱుందన యేనుం గదలి వత్తు నని వీడ్కొలిపి గంధ
పరంపరాసంపన్నంబు లైనపున్నాగంబులతోడ సదాగతివలమానంబు లైనపత్రం

బులతోడ ధూసరితాంబరంబు లైనపరాగంబులతోడ వశీకృతరాజహంసు లయిన సరసులతోడ నిరంతరచంచలాచంచలంబు లైనకదళికానికాయంబులతోడ సుమనో రథవిజయకరంబు లైనశిలీముఖంబులతోడ మందమందసంచారంబు లైనచామరం బులతోడ సకలస్థలసముద్దండంబు లైనపుండరీకంబులతోడ వివాహమహోత్సవం బు వీక్షింప యక్షేశ్వరోద్యానంబు వెనువెంట నేతెంచువిధంబున వివిధసైన్యం బులు గొలువ భద్రేభంబు నెక్కి పెక్కు తెఱంగుల మంగళాలంకారంబుల నొప్పు నప్పాటలనగరంబునకుం బోయి శుభముహూర్తంబున. ౬౧.

క. హేతికుమారి సుకేశిం బ్ర హేతిసుత స్మితకేశి నిర్వర సకలో
ర్వీతలపతి కళ్యాణం బై తత్కన్యకలం గొంచు నాహ్లాదమునన్. ౬౨.

క. బలభేదివిశాలా యని జలజభవాండంబు పగుల జయకాహళముల్
నలుఁగడల మొరయ సేనా కలకలములు బెరయ నరిగెఁ గాశీపురికిన్. ౬౩.

గీ. అరిగి సోదరు సుద్యుమ్ను నఖిలరాజ్యభారకునిఁ జేసి విద్యుత్ప్రభాతనూభ
వుండు నిశ్చింతుఁడై పుష్పకాండకేళిఁ, దగిలి హేతిప్రహేతినందనలతోడ. ౬౪.

సీ. ఒకవేళ విహరించు నుత్పలాంబుజరేణుసంఛన్నకాసారసైకతముల
నొకవేళ విహరించు నుత్ఫుల్లమంజరీమంజులమాధవీమంటపముల
నొకవేళ విహరించు నుత్తుంగశశికాంతహర్మ్యశిరోగృహాభ్యంతరముల
నొకవేళ విహరించు నుజ్జ్వలమాణిక్యఖచితకేళీశైలకందరముల
జలకణంబులుఁ జెమటలుఁ జెలిమి చేయ, నళిరవంబులుఁ బలుకులు ననగి పెనఁగ
వెన్నెలలుఁ జిన్ననగవులు వియ్యమంద, జల్లగాడ్పులు నూర్పులు సరసమాడ.

క. ఈసరణి ధరణిపతియు వి లాసవతీమణులు బహుకళానిపుణతలన్
వేసట లేక లతాంతశ రాసనసుఖవార్ధి నోల లాడుచు నుండన్. ౬౬.

క. కలహించుటయే రాతియుఁ, గలయుటయే పగలు నయ్యెఁ గాని తలంపన్
గలసైన లేవు మఱి వా రల హృదయాంభోజములకు రాత్రిం బగలున్. ౬౭.

గీ. అంత రాజహంసయాన సుకేశికిఁ, బుట్టె సుతుఁడు సుప్రభుం డనంగఁ
గీరవాణి మిత్రకేశికిఁ బుట్టెఁ, దనూభవుఁడు సుదర్శనుం డనంగ. ౬౮.

శా. ఆపుత్రు ల్దనమానసంబునకు నాహ్లాదంబు గావింప ధా
త్రీపాలాగ్రణి దుర్జయుండు సకలద్వీపంబులున్ శిష్టర
క్షాపాండిత్యముతోడ నేలుచు దిశ ల్గంపింప నాఖేటక
వ్యాపారస్పృహ నొక్కనాఁడు చతురంగానీకినీయుక్తుఁ డై. ౬౯.

వ. వేడల నుద్యోగించునవసరంబున మందురాగారంబుననుండి ఘనాఘన స్తనితగంభీర
హేషాఘోషంబునఁ గరాళింప నుపలాలనవాక్యంబుల మస్తకింపుచు నుభయపా

ర్ణ్వంబుల వాగ్గెలు పట్టి సాహిణులు వెంట రా నిరాయాసభక్ష్యమాణవిపక్షప్రతా
పంబురూపంబున ముఖలీనహోమఖలీనంబు మేఱయ నెఱయ నాతోడ రయంబు
నం దొరయ సమర్థంబు గాదని పవమానంబు నవమానంబు చేయుచు నుమియునుమ్మి
భంగి ఫేనభంగంబు దొరుగ నిరుగడల వైచినధవళచామరంబులం దనకు నీడు గారు
మీరు తోలంగుం డని సాభినయంబుగా నిరసించులీల వాలంబు సళింప నిలింపతా
రంగమంబు నిజకులోత్తమంబు గావునఁ దత్తురంగంబు నంబుధిమథనసమయంబునఁ
గుంటుపఱచినకంటకుం డని బలం గిట్టిమట్టి రసాతలంబు భేదించువిధంబున మహీ
భాగంబు త్రవ్వునగ్రిమచరణంబు బిత్తరింప భరింపరానిఖురాఘాతంబుల మదీయ
ఫణంబులు నొప్పింపకు మని పదంబునం బెనంగి భుజంగపుంగవుండు దీనవచనం
బులఁ బ్రార్థించుతెఱంగున నంగదంబు ప్రాయఁ బాయక వినోదించువీరలక్ష్మికి
మందిరం బగునరవిందంబుచందంబునఁ దలాటంబు లలాటోపరిప్రదేశంబునఁ బ్ర
కాశింప జనంబులు కనుంగొని తీవ్రధారావిహారంబున లోహసంఘటనంబున మనో
హరచ్ఛాయావిశేషంబున మేఖలాభిరమ్యంబున సౌమ్యం బగుంగాక యేమి పరుల
చేతఁ బట్టుపడుటయు నిరంతరంబు నొరపై మెఱయ కుండుటయు గొలిమిడిచెం
తలం దిరుగుటయు విక్రమంబుఁ జూపెడునెడ వడంకుటయుఁ గలఖడ్గంబు ఘో
రాజులకు నిట్టిహయరత్నంబుకరణి విజయకారణంబు కాదని బహుముఖంబులం
బ్రశంసింప సమ్ముఖంబునకు వచ్చి నిలిచినఁ గుందశరదిందుపురందరమదావళధవళ
వర్ణంబును నూత్నకర్ణంబును నిర్వక్రపరాక్రమకేసరికిశోరధూర్తంబును శుభావర్తం
బును విజితవైనతేయసత్త్వమహత్త్వంబును దేవత్వంబును వీరుపాతిమానకాయం
బును సముజ్జ్వలచ్ఛాయంబును సౌగంధికసగంధగంధంబును దృఢసంధిబంధంబును
మత్తమయూరసమానయానంబును సంభృతాభిమానంబును దుందుభిగంభీరస్వరం
బును నిష్ఠురఖురంబును వనాయుజోత్పన్నంబును సర్వలక్షణసంపన్నంబును నైన
జవనాశ్వంబు నెక్కి దిక్కులు పిక్కటిల్లుచుండ సురవిమతహృద్దమితపురభిద్దమరు
సహచరభయదదక్షక్రాకహుడకాపటహధ్వానంబులు చెలంగ సుభటపదఘట్ట
నంబుల శేషఫణంబులు నలంగ వారణాసీనగరంబు నిర్గమించి మహోగహానంబునకు
నడచె నప్పుడు. ౭౦.

క. వెలువడియె వీటినలుదిక్కులఁ గుక్కలు ప్రోగు లుపులు కొమ్ముబద్ధం
గులు పంచిపోటు లమ్ములు వలలు తేరలు దీమసులు సివంగులబోనుల్. ౭౧.

సీ. కదలిరి కొందఱు ఘనతరస్కంధభారంబులఁ దగుతమాలంబు లనఁగ
నడచిరి కొందఱు నర్తితభయదహేతులతో హలాహలానలము లనఁగ

జరగిరి కొందలు సంభృతకరినశృంగములతో నంజనాగంబు లనఁగ
వెడలిరి కొందలు వికరాళశరపరంపరలతో విలయాంబుధరము లనఁగ
చల్లడంబులు నొడదోళ్ళఁ జలిదికూళ్ళ, చిక్కములు మడ్డబిళ్ళలచెప్పుజోళ్ళ
సలసువిండ్లును మొదలుగాఁ గలవి దాల్చి, నల్లచాయలమేనులఁబిల్లవరులు. 20.

చ. చలమరి సూడుబంటు గరసాన మిటారి కటారికాఁడు బె
బ్బలి సురగాలి చోర బలుబూతము క్కాలరి కారుచిచ్చు కు
క్కలగరికట్టు వాపెటులుగం డను పేరులపుక్క లందలం
బుల నరుదెంచె సింగములపోలిక భూతలభర్త వెంబడిఁ. 23.

క. ఈపగిది నృపతి మృగయా, వ్యాపారంబునకు వలయువారిం గొని సే
నాపరివృతుఁ డై విపినస, మీపమునకుఁ బోవ మ్రొక్కి మృగయవరేణ్యుల్. 24.

సీ. ఎలయించి వేల్పుఁ దోఁ డెక్కి నేనుఁగు నైన నోవంబులోపలఁ ద్రోవఁ గలము
పొంచి వెన్నం డెక్కి పులుఁగురాయని నైన నిడుపుజిగురుగడఁ బొడువఁ గలము
ఎలవెట్టి జము డెక్కి నెనుబోతు నైనను విడిచివాటునఁ బడ వ్రేయఁ గలము
తెమలించి గాలి యెక్కి మెకంబు నైనను బలుగాలువల దీర్చి పట్టఁ గలము
కాళి యెక్కి గరాళిసింగంబు నైన, మరపుకోఁ గల మొకయింతమందు వెట్టి
మాట లిఁక వేయు నేటికి మమ్ముఁ జూడు, మనుచుఁ బంతంబులాడికారడవిఁ జొచ్చి. 25.

క. అటవీస్థలమున భైరవు, కటి నుండెడురుండమాలికలచందముగా
నటదవిరళ నానావిధ, పటఖండం బైనపోఁగు వాటీరి కలయఁ. 26.

క. వరుణుఁడు దుర్జయధరణీ, వరనాజ్ఞకు వెఱచి మృగనివారణమునకుఁ
బురికొలిపి శరథు లెత్తిన, తెరలనఁ దెర లెత్తి రఖిలదిగ్భాగములఁ. 27.

క. వ్రీలనివల లొడ్డిరి హే, రాళముగా లోకపాలరమణులు మృగయా
లీలఁ గనుఁగొనఁగఁ జేసిన, జాలకజాలములు గలదిశాభిత్తు లనఁ. 28.

క. ధారుణినోదము లహిపా, గారంబులు మ్రోవఁ ద్రవ్వి కప్పిరి బహుమా
యారచనాపరతంత్ర, క్రూరజనులకపటహృదయగోళము లనఁగఁ. 29.

వ. మఱియు వలయుతావుల వేఁటకుఁ దగినపరికరంబులు నిలిపి ఘోరభేరీభాంకారం
బులు నిస్సాణధణధణంకారంబులు ఝల్లరీఝుంకారంబులు కాహళక్రేంకారంబులు
ఝనుర్ఝాటంకారంబులు కంఠహుంకారంబులు నొండొండ మెండుకొని బ్రహ్మాండ
భాండంబులు వగుల్వ నవల్వసంరంభంబునఁ జోఁపుపెట్టిన పెట్టులికి తలఁకి తెఱకి.
పట్లు విడిచి కదుపులు కదుపులై పఱచి పుణ్యప్రసాదంబున నరకకూపంబున్

గూలుపాపపంకమలినాత్ములచందంబున నోదంబులం గూలుకోలంబులుం బరమ
జ్ఞానవైకల్యంబున మోహబంధంబునఁ దగులుపురుషులతెఱంగున వలలం దగులుశా
ర్దూలంబులు మదనాతురత్వంబునఁ బరస్త్రీలకటాక్షంబులఁ జిక్కువడుజారుల
విధంబున నురులం జిక్కువడుకృష్ణసారంబులు మాత్సర్యంబున జెట్టిదంపుజగజెట్టి
పటుభుజార్గళంబున ద్రవేసినం ద్రెళ్ళుమల్లులకైవడిఁ జేటకొమ్ముకొట్టినఁ జుట్టుకొని
ద్రెళ్ళెడుప్పులను నిష్ఠురత్వంబున మర్మోద్ఘాటనంబు లైనమాటలు హృదయంబు
నాటి నొచ్చువారిలాగున మారమ్ములుగాడి నొచ్చుమన్ను బోతులునునైవన్యసత్వం
బులు పెక్కుదిక్కులం బెక్కుసాధనంబులకు లోనైన నవ్వేఁటకాండ్రు మేరా
గోలల నూఁది యిట్టట్టు గదలనీక ప్రాణంబులతోడన పట్టికట్టియు వలలకుం జో
రక కెలంకుల కుటికినం గఱకుటమ్ముల నెఱుకలు దూల నేసియు రేఁగి ప్రోఁగువెలికిఁ
గుప్పించి దాటునెడఁ దప్పకుండ భిండివాలంబులఁ బదంబులు ఖండించియు మరలి
గద్దరితనంబున గద్దించిన నుద్దవడిం గదిసి పందిపోట్లం బొడిచియు దిగులు గుడిచి
నలువంకలకు జడియ నడిదంబుల డగ్గటి నటికియు నెప్పట్టునం బట్టువడక పదు
వెత్తినఁ దత్తరంబున వెంటాడించి విడిచివాట్ల ద్రవేసియు ముట్టిపాటునం గలను
వెట్టినఁ బట్టెడలు విడిచి గట్టువాసారమేయంబుల నుసికొలిపియుఁ బొదులువిచ్చి
పొదలు సొచ్చి లాసినం గాసిలి చుట్టుముట్టి చొరకొట్టి సబళంబులం గ్రుమ్మియు
బహుభేదంబు లైనమృగయావినోదంబులు చూపినఁ బ్రమోదించి మేదినీనాయకుం
డు మృగవధకుతూహలాయత్తచిత్తంబున వేఁటలాడుసమయంబున. ౮౦.

గీ.-ధరణిపాలునికరవాలధారఁ ద్రెవ్వి నెత్తురులఁ దోఁగి మత్తకంఠీరవంబు
పడియె నతనిభుజప్రతాపంబుచేత నావృతం బైనరిపురాజియశము వోలె. ౮౧.

క. లాఘవమున విభుఁ డేయున మోఘాస్త్రము వడఁకె మణిసముజ్జ్వలపుంఖం
బై ఘోరభల్లుకము వై మేఘములోఁ జంచలించు మెఱుఁగును బోలెన్. ౮౨.

గీ. జనవిభుఁడు నాట సవ్యాపసవ్యగతులఁ దిరుగుచో గర్ణతూపులు బరులు రెంటఁ
గట్టి కనుపట్టె నొక్కలు గలమహామహీధ్రంబువిధంబునఁ నేకలంబు. ౮౩.

క. భూలోకభర్త గడగొని ఫాలస్థలి ద్రవేయఁ జేసె భ్రాంకరణం బా
భీలముగా దర్పితశార్దూలము కోణాగ్రనిహతదుందుభి వోలెన్. ౮౪.

గీ. ఇట్లు తనబాహువిక్రమ మెల్లవారు చూడ విద్యుత్ప్రభాతనూజుఁడు బహుప్ర
కారముల వేఁట లాడుచు వీరు లైనమానధనులకు రాజకుమారులకును. ౮౫.

చ. సెలవులు వెట్టఁ గ్రోల్పులికిఁ జేయిడి ముప్పిడి గుప్పశౌర్యవం
తులఁ గని కర్ణముల్ బిగియ నొక్కి వరాహము నెక్కినీర్ష్యవం

గీ. కానను బులికఁ బుట్టినకూన పూరి। మేయు నో టను సామెత మిధ్య గాఁగఁ
బులులు సైతము పొల మాని పూరి మేయు। నున్నదుష్టమృగంబుల నెన్న నేల.

సీ. దళము లాహారపాత్రలబులు రచియింపఁ బదను దప్పెడు ననిముదుర వెఱచు
తావి పోయెడు ననిదేవతాపూజావసరముదాఁక వియలు విరియ వెఱచు
నతిథిభిక్షకు నల్ప మౌ ననిపిండె లాగఁగఁ బండ కొకటియు రాల వెఱచు
తపము సల్పెడువారు తపనదీధితులఁ గందెద రని నీడలు దిరుగ వెఱచు
నాఁటవైచిన ప్రేలుచు నహరహంబు। నుపరిభాగాంతరఁబుల నున్న నార
చీర లేపాటి బెడఁకినఁ జిరుగ ననుచు। వీటపము కదల వెఱచు నుర్వీరుహాముల.

మ. ఫలముల్ గోరక హోమముల్ సలుపుచుం బ్రత్యక్షవైశ్వానరుల్
వలె గాన్పింతురు తాపసుల్ నిరుపమస్వాహాస్వధాకారర
క్షలు నానానియమాధ్వరాజ్యమహిమోత్తుంగుల్ జగత్ప్రాణిమి
త్రులు తేజోభరితుల్ సదాశివతనుల్ తుష్టామరాధీశ్వరుల్. ౯౯.

వ. ఇట్లు సకలజనవర్ణనీయానుభావభవనం బైనపుణ్యవనంబు చొచ్చి యచ్చ నచ్చెరు
వంది వందిబృందస్తుతపురందరాదినిర్జరదుర్జయుండు దుర్జయుండు పురోభాగంబున
దివాకరకరదురవగాహశీతలచ్ఛాయామహీరుహంబుక్రింద హృదయాలవాలంబున
మొలచి కలయంబర్వినకారుణ్యలతావితానంబుల తెఱంగున గెంజడలు రంజిల్ల నిబిడం
బుగా నావరించినసాత్వికగుణంబురీతి శరీరంబున భసితంబు గనుపట్ట నిరంతరఘుత
శ్చరణచాతుర్యంబున మెప్పించి పుచ్చుకొన్నమంత్రసిద్ధవధూకంతహారంబు శేవ నక్ష
మాలిక హస్తాంబుజంబున మెఱయఁ దపోధనాధిక్యంబునం గోటికిం బడగ యెత్తినా
విధంబున బద్ధకౌపీనం బగుదండంబు సకాశంబునం బ్రకాశింపఁ బరబ్రహ్మమయుం
డైనతన్ను సేవింప సకలపుణ్యతీర్థంబులు సంగ్రహించి సూక్ష్మరూపంబు వహించి
వచ్చినకమలభవాండంబుచందంబునం గమండలువు దండనుండ శిష్యగణంబునకుఁ
బరతత్త్వబోధంబు చేయువాని మహాముని ప్రముఖు గౌరముఖుం గనీ సాష్టాంగ
దండప్రణామంబు లాచరించి నిలిచిన నమ్మునీశ్వరుండు యథోచితప్రకారంబున
నర్ఘ్యపాద్యంబు లిచ్చి కుశలం బడిగి భూపాల మాపాల నేఁడు నీవు సైన్యసమే
తుండవై వసియించి మజ్జనభోజనంబులవలన మృగయాపరిశ్రమంబు దీర్చుకొని
చను మని పలికినం గోపించి సుప్రతీకనందనుండు డెందంబున. ౧౦౦.

క. తా నెటువలెఁ బెట్టెడునో। వానావిధభోజనములు నాకు నసంఖ్యం
బైనమహాసేనకు నిక్కాననమున మాని గన్నుగానఁడు సుమ్మీ. ౧౦౧.

మీ సైన్యములు డస్సె నపరాహ్ణ సమయమయ్యె। నిండునొకపూట్టనోలిచిన నేమిదప్పెఁ
జూత మీతాపసునివట్టియేతు లంచు। నృపతి వించారగింపంగ నియ్యకొనిన.

చ. బలము లపారముల్ ధరణిభర్తయుఁ బర్యటనంబువంక నాఁ
కలిఁగొనినాఁడు వేగిరమె కావలె భోజన మెట్లు గూడు నీ
కళవళ మింక నేల హరి కామితసంపద లిచ్చుభక్తవ
త్సలుఁడు గలండు నాకు నని సంయమిరాజు తదర్చనార్థమై. ౧౦౩.

ఉ. గంగకు మందగంధవహకల్పితనర్తనతారతారతా
రాంగకు గర్భపూర్ణమకరందహిరణ్మయసారసారసా
రంగకు బాలపైకతనిరంతరఖేలనచక్రచక్రచ
క్రాంగకుఁ బోయి శ్రీహరి దయానిధిఁ గీర్తన చేసె నచ్చటన్. ౧౦౪.

క. అని చెప్పిన విని యేవిధ।మునఁ గీర్తన చేసె గౌరముఖమౌని జనా
ర్దను నానతి యిమ్మన ని।ట్లని పలికె వరాహదేవుఁ డవనీసతికిన్. ౧౦౫.

మ. జలరూపాయ చరాచరాత్మకజగత్సంస్థాయ లక్ష్మీమహా
లలనేశాయ కరాళకాళియఫణాలాస్యాయ దేవోత్తమా
య లయోత్పత్తివివర్జితాయ సుజనాయత్తాంతరంగాయ కే
వలకారుణ్యకటాక్షవీక్షణపరీవాహాయ తుభ్యం నమః. ౧౦౬.

వ. వెండియు నోంకారంబు నీవ భూర్భువస్వరాదిలోకంబులు నీవ విశ్వప్రపంచంబు
నీవ నీవలన బుగ్యజుస్సామాథర్వణంబులు స్మృతులు శాస్త్రంబులు వృక్షంబులో
షధిపశుపక్షిమృగకీటకప్రముఖంబులు జన్మించె నిట్టినీమహత్త్వంబు దెలియ నశ
క్యంబు దేవా యిప్పుడు మదీయాశ్రమంబునకు దుర్జయుం డనున్నపాలుం డపార
చతురంగంబులతోడ నభ్యాగతుండై చనుదెంచె నారాజునకు నాతిథ్యంబు సేయు
సామర్థ్యంబు లేదు తృణగుల్మప్రముఖంబు లైనవానిలోన నెట్టిది మట్టి నది చతు
ర్విధాన్నంబులుగా మానసమున నే నెన్ని గావలె నని తలఁచిన నదియు నయ్యెడు
నట్లుగా ననుగ్రహింపు మని సంస్తుతిపూర్వకంబుగాఁ దనమనోరథం బెఱింగించిన.

క. శతకోటిదహనవిధురవి। శతకోటిప్రభల గెలువఁ జాలినపరమ
ద్యుతి పరిఢవింప లక్ష్మీ।పతి కరుణారసపయోధి ప్రత్యక్షుండై. ౧౦౮.

మ. అనవద్యవ్రతశీల నీకు నిది యిష్టావాప్తి గావించుఁ బ్రా
ణనమాత్రంబున నింద మంచు నొకరత్నం బిచ్చి నిరేజలో
చనుఁ డంతర్హితుఁ డయ్యె గౌరముఖుఁడుఁ సంతోషనిర్మగ్నుఁడై
చనుదెంచెం దనపర్ణశాలకు హవిస్సారభ్యధారాళకుఁ. ౧౦౯.

సీ. ఇట్లు చనుదెంచి మణికి నసేకవిధము। లైనపూజలు గావించి ప్రార్థనంబు
మున్ను గా హస్తములు మోడ్చి మునికులావ।తంసమంతర్గతంబున దలఁచుటయును.

సీ. గోమేధికంబులకుట్టిమంబులతోఁ గిరీటిపచ్చలవితర్దికలతోడ
పద్మరాగములకంబములతోఁ బుష్యరాగముల సోపానమార్గములతోడ
నీడాడునీలాలగోడలతో మా కికంబులసోరణగండతోడ
వజ్రాంకురంబులవలభులతోఁ బ్రవాళంబులకప్పపలకలతోడ
సితకరోపలసాలభంజికలతో వి।డూరమణికేతువులతోడ నీరజా ప్త
బింబచుంబిసువర్ణకుంభంబు లైన।నిలువు మేడలు గలిగి సంఖ్యలకు మిగిలి. ౧౧౧.

మ. హరివాణంబులు గిన్నియల్ పడిగముల్ హస్తావళుల్ పీఠముల్
గరిటెల్ గిండ్లును దట్ట లొడ్డికలు గంగాళాలు పింగాండ్లు ఘు
ర్ఘరికల్ బిందెలు కొప్పెరల్ మొదలుగా గాంగేయమాణిక్యభా
స్వరముల్ కోటులు ప్రక్కునం బొడమెఁ దత్సౌధాంతరాళంబునన్. ౧౧౨.

క. నేలలసుత్తడువులతోఁ। గీలితశృంఖలము లైనకీలకములతో
నాలానంబులతో గజ।శాలలు ప్రభవించె నతివిశాలలు పైక్కుల్. ౧౧౩.

గీ. కట్టుగొయ్యలతో నడుగాళ్ళతోడ। రక్షణార్థమయూరమరాళమేష
బలిముఖప్రముఖములతోఁ బంచవర్ణ।రజ్జువులతోడ బహుమందురలు జనించె. ౧౧౪.

మ. కలహంసంబులతో రథాంగములతోఁ గల్హారనీరేరుహా
త్పలధారాళిమరందపానమున మత్తాగొన్నరోలంబప
ఙ్క్తులసౌభాగ్యముతో ననేకములు ప్రాదుర్భవముం బొందెఁ జం
చలకల్లోలఘటాకణప్లుతమరుత్సంచారకాసారముల్. ౧౧౫.

మ. నలువంక స్థలయూనిలాంచలముచే నర్తించుపూధూళితోఁ
గొలఁదుల్ మీఱి ఫలావళుల్ మెసఁగుచుఁ గ్రొమ్మావులం బల్కుచి
ల్కలతోఁ గోకిలకామినీకలకుహూకల్లోలకోలాహలం
బులతోఁ బుట్టె ననంతముల్ సుఖకరంబుల్ కేలికాంతారముల్. ౧౧౬.

క. ఇవి మొదలుగా నృపోచిత। వివిధైశ్వర్యములతోడ విలసిల్ల శచీ
భవనగరముకరణి ముని।ప్రవరునిపుణ్యాశ్రమంబు పట్టణ మయ్యెన్. ౧౧౭.

క. ఆకృతకపురిం గనక।ప్రాకారము దిరిగి వచ్చె ఫణిరాజఫణా
నీకమణిరుచులు మిన్నలు। ప్రాఁక నగాధంబు లైనపరిఖలతోడన్. ౧౧౮.

గీ. అపుడు గౌరముఖుండు నరాధినాథుఁ। బిలిచి నీసైన్యములు నీవు వలసినెడలో
విడియుఁ డీమందిరంబుల వేగ మీకుఁ। బరిజనంబుల రప్పింతుఁ బనులు సేయ.

వ. అనిన విని కుతూహలంబున మిహిరమండలనిరోధిగృహస్థాపితవళక్షుకరోపలచ్ఛవిత్ర
ళితనక్షత్రపథశ్యామికంబును విశాలైకవింశతిభూమికంబును వాతాయనవిరతాయ
మూననానావిధధూపవాసనాసనాథంబును సైనసౌధంబు ప్రవేశించి దుర్జయుండు
నిజానుజుం డైనసుద్యుమ్ను విలోకించి యథోచితస్థానంబుల సైన్యంబుల విడియింప
నియమింప నయ్యువరాజుశాసనంబున యుగ్యంబులపగ్గంబు లూడ్చి కేతనాత
పత్రంబులు తొలంగించి ధనురాదివివిధసాధనసహితంబులు గా నరదంబులు పది
లంబులు సేయుసారథులమిథఃకథనంబులు రంచెలు డించి కదళికాకుథకంతరజ్జు
ఘంటిక ప్రచ్ఛి తోత్రాంకుశహస్తులై సాహిణంబులకుఁ దెచ్చి గంధసింధురంబుల
నాలానంబుల బంధించుమావుతులయితరేతరాలాపంబులు పొట్టపట్టెడలు విడిచి
పల్లంబుల వలయు నెలవులం గట్టి మెత్తలార్చి కళ్ళెంబులతోన తురంగంబుల మందు
రాగారంబులకుఁ దివియువాహకులపరస్పరభాషణంబులు రమ్యభవనంబులు
సొచ్చి మండలాగ్రభిండివాలముసలముద్గరపరశుపట్టిసప్రముఖనిఖిలాయుధంబులు
ఖేటకంబులు హాటకభిత్తిభాగంబులం జేర్చుపదాతిజనంబులయన్యోన్యవచనంబులు
గలయం బెరసి జంఝూపవనఘూర్ణమానార్ణవంబుకలకలంబులం గలకలం బ్రహా
సించె నాసమయంబున. ౧౨౦.

క. గౌరముఖుఁడు మందస్మిత। గౌరముఖుం డగుచు మానికము గామితముల్
చేరు వఱుప నన్నృపతికిఁ। జేరువ నిడి వాసుదేవుఁ జింతించుటయున్. ౧౨౧.

సీ. భృంగారకములు సంపెంగనూనియలు గంధామలకములు దివ్యాంబరములు
తాళవృంతములు నద్దము లడపంబులు తొడవులు జిలుఁగుపావడలు విరులు
పన్నీరు కస్తూరి పచ్చకప్పురము గంధము చాదు జవ్వాది తట్టుపునుఁగు
రవలపావలు చామరంబులు రత్నకంబళ్ళు నీరాజనభాజనములు
మొదలుగాఁ గలవస్తుసముత్కరములుఁ। కరముల ధరించి వెడలిరి సరసిజాక్షు
లాధవళరత్నగర్భంబునందుఁ బూర్ణచంద్రబింబంబువలన నచ్చరలు పోలె. ౧౨౨.

గీ. రసము లన్నియు శృంగారరసమ కాఁగఁ। జేసి మాణిక్యమునను రాజీవనయన
లివ్విధంబునఁ బుట్టి మహేంద్రు। సమ్ముఖంబున నిలిచి తచ్ఛాసనమున.

సీ. ఒకవిలాసిని నకనక నైనకొను గంపింపంగ నంటె సంపెంగనూనె
యొకలేమ చెమట పయోధరంబులకెలంకులఁ దోఁపఁ గుంకుమ నలుఁగుపెట్టె

నొకబోల కడయంబు లొయ్యనొయ్యన పలుకంగ గంధామలకంబు పెట్టె
నొకతన్వి దోర్మూలయుగళంబురుచులు మిన్నులు వ్రాఁకఁ బన్నీట జలకమార్చె
నొకచకోరాక్షి నిజకరద్యుతులు మీఁదఁ గప్పి చంద్రికపన్నియ గాఁగ దుప్ప
టమునఁదడియొత్తెనొకహంసగమనసురటి విసరుచునఖాగ్రమునసాఁబవిప్పె నెలుఁతలు.

క. ఒకరమణి యిడియె వస్త్రము, లొకభామిని భూషణంబు లొసఁగెను గంధం
బొకయింతి యిచ్చె నంతట, ముకురం బొకచంద్రవదన ముందటఁ బెట్టెన్. ౧౨౪.

గీ. అవనిపాల నీకు నన్యతేజంబులు, బడిసివేఁత లనినపగిదిఁ బడిసి
పాఁఁ జల్లి రబ్జపత్రేక్షణలు పళ్ళెరములలోనిపద్మరాగమణులు. ౧౨౫.

క. వనితాజనంబు లివ్విధ, మునఁ దనకు బహూపచారములు సలువంగా
మనుజేంద్రశేఖరుఁడు నై, కొనుచుఁ మణిపీఠమీఁదఁ గూర్చున్నతటిన్. ౧౨౬.

సీ. సరసిజద్వయముపై మొరయుతుమ్మెదపిండువలెఁ గాళ్ళగజ్జెలు గులకరింప
కంతునిబాణంబుగరిచందమునఁ బింజె లిడుచుఁ గట్టినచీర గుడుసుపడఁగ
హిమము గప్పినరథాంగములచందమునఁ గంచెలలోని మెఱుఁగుఁజన్నులచలింప
చదలఁబ్రాఁకినయెఱసంజభావమునఁ గ్రొమ్ముడినీఁదఁ జెంగావిముసుఁగు నినుప
నంగముల శీత మర్థంబు హస్తముల దృగంచలంబుల నాకూత మంఘ్రిపల్ల
వములఁదాళంబు దెలియ మార్గమున దెలిసి, ముద్దియలు కొందఱాడిరి మోహనముగ.

క. హరిణీనయనలు గొందఱు, మొరయించిరి కొలమానమునఁబట్ట వీణా
మురజపణవఘర్ఘరికా, ఝల్లరికార్ఘర్ఘ్యులు ద్రుతవిలంబితగతులన్. ౧౨౭.

క. నాళీకముఖులు గొందఱు, సాళగసంకీర్ణశుద్ధసరణి మెఱయఁ గా
నాళతులు సేసి పాడిరి, తాళగతులు మంద్రమధ్యతారశ్రుతులన్. ౧౨౮.

వ. తత్సమయంబున. ౧౨౯.

చ. అతివినయంబునన్ సరసిజాక్షులు గొందఱు పళ్ళెరంబు పె
ట్టితి మని పిల్వఁగా బడిబడిం జనుదెంచినవారివెంట న
ద్భుతకరనృత్తగీతరసపూరపరిప్లుతమానసంబుతో
హితపరివారముల్ గొలువ నేగి మహీపతి భుక్తిశాలలోన్. ౧౩౦.

సీ. కట్టినచీనాంశుకంబులపింజెలు మొరయుమట్టెలమీఁద విరియఁబడఁగ
నాణిముత్తియములహారగుచ్ఛంబులు చన్నుగుబ్బలమీఁదఁ జొకళింప
తులకించువజ్రకుండలములు మెఱుఁగుఁజెక్కులమీఁద నిండుకెన్నెలలు గాయ
హరివాణములమీఁదఁ గరకంకణములదీప్తులు పదార్థంబులతోన తొరుగ
నిందువదనలు వడ్డింప ఋషిమణిప్రభూతపరిపక్వబహుభక్ష్యభోజ్యలేహ
చోష్యపానీయములచఱిఁ జొక్కిచొక్కి, సారెసారెకుఁ బొగడుచు నారగించి.

క. క్షితిపతికి నిట్లు చేసిన గతి సతిసౌఖ్యాన్వితములుగాఁ బరిజనసం
తతికి విని ర్మించె యతి సుకృతి మజ్జనభోజనాదికృత్యము లెల్లన్. ౧౩౪.

క. వెండియు నమ్మణిలోపల నుండి జనించినయథావిధోచితసేవా
పాండిత్యంబులు గలిగిన కొండికప్రాయంబునరులు కోటులసంఖ్యల్. ౧౩౫.

సీ. కలిపి తెచ్చినజీవనలు జమ్ము పిప్పలవళములు భద్రశుండాలములకు
కవణంబు పసిడాలు గఱకి భోజనము సైనగలు గుడములు గంధర్వములకు
నింబప్రవాళభారంబులు కోమలకంటకాంకురములు గరభములకు
చక్కఁగా నఱకినజాదుచొప్పలు నులువలపిష్టములు బలివర్ధములకు
పచ్చినంజుళ్ళు గమ్మనిపాలు గూడు సారమేయంబులకుఁ గడుపారఁ బెట్టి
యెవ్వరికి నేమి వలెనవి యెల్ల నిడుచు నిఖిలజీవులఁ దృప్తిఁ బొందించిరంత.

చ. మునికులచక్రవర్తికిఁ బ్రమోదముగా మణి చేయుచిత్రముల్
గనుఁగొని దానికిఁ సమముగామి యెటెంగినభంగి సిగ్గునం
దనమణిఁ బాఱవైచె నిది దప్పదు నాఁ బడియెఁ సరోజినీ
వనవిభవావలంబము దివాకరబింబము పశ్చిమాంబుధిఁ. ౧౩౭.

క. అకరువులమచ్చులగుది కర్ణికాసువర్ణంబు ముదుపనికషము గలత
మ్మికవిలసంచి దివసవైశ్యకులాగ్రణి వాయి గట్టి సంధ్యావేళఁ. ౧౩౮.

చ. ఎడపనికూర్తికోడ రమియించి వృథా కలహించి పాసి పో
యెడుతటిఁ గామినీకరగృహీతపటాంచలుఁ డైనభర్తకై
వడి మునుమాపుదాఁక మనువారి యథేష్టము గాఁగ నాని వె
ల్వడుచుఁ బెనంగెఁ దేటి ముకుళితకమలప్రసితాగ్రపక్ష్మమై. ౧౩౯.

సీ. దివసరాజునకుఁ బ్రతీచి యిచ్చునివాళిదీపాంకురంబులదీప్తి వోలెఁ
గమలాప్తహరులరింఖాముఖంబులఁ దూలుచరమాద్రిధాతురజంబు వోలె
నంబరలక్ష్మి నూరార్చి రమ్మనుచు భాస్కరుఁడు పంపినమయూఖములు వోలె
నర్కునిఁ దాఁకి పోరాడినమండేహదనుజులదేహరక్తంబు వోలెఁ
గలయఁ బర్వినసాంధ్యరాగములు పారిభద్రభద్రంబులై కానఁబడియె బంధు
జీవజీవంబులై వేడ్క సేయ హృదయహారిబింబానుబింబంబులై రహించె. ౧౪౦.

సీ. అభ్రతాపించవన్యాఘనీ రోదసికాపాలికమషీవిలేపనంబు
దివసాబ్జముకుళనోద్ధితభృంగతతి వామశీఫప్రాప్తసూర్యాపకీర్తి
చక్రధాంపత్యవిషము రజన్యభిసారికాతమమేచకకంచుకంబు
కాలసర్పాలకకబళంబు రమాకుమారనాసీరధాటీరబంబు

నిఖిలదిక్చక్రవాముఖనిర్గతప్రమత్తకరిఘటానటనభ్రమత్ప్రిక్కోప
నీలకంఠకలాపంబు నిండఁ బర్వఁగ శిఖిప్రియతమ మైనగాఢతమము. ౧౪౧.

చ. కడు నధికప్రతాపనిధి కాలవశంబున నస్తమింపఁ న
ల్లడ దల లెత్తుహేమలప్రకారమునఁ రవి గ్రుంకఁ దారకల్
పొడిచె నిశావిలాసిని విభుం గవియం గయిసేయుచో నెఱుల్
గడిగి విదల్ప వారికణిక ల్గగనస్థలి నిండెనో యనఁ. ౧౪౨.

క. దీపించె గగనమున రజనీపికవాణీశిరోజనికురుంబము వైఁ
బోపటిచందమునఁ ఛాయాపదము సమస్తచక్షురభిరామంబై. ౧౪౩.

వీ. దేవతాసింధువిహరద్ధైరావణంబు లొండమునఁ జల్లువాలుకాధూళిపగిది
నుదయధవళిమ దోఁచిన నొదిగెఁ దమము లోధము జనింప మోహము పోవునట్లు.

సీ. ఉపసుధర్మాస్థాని నున్న వేలుపుఁగ త్తొకానికిఁ బట్టుత్తలాట మనఁగ
యామిని శేయనించు నాకాశనీలతల్పముమీఁదఁ జెంగావిబటు వనంగ
సాము చేయుచు ధివస్పతికుమారుఁడు భుజార్గళి నెత్తు కెంపుసంగడి యనంగ
కైసేసికొనుచుఁ బ్రాక్తరుణి సొమ్ములకునై పట్టినబచ్చెనబరణి యనఁగఁ
బాలితోత్పలినీకదంబంబు చకిత, చక్రవాకకుటుంబంబు సమధికాంధ
కారపర్వతశంబంబు కాంతివిజిత, పక్వబింబంబు చంద్రబింబంబు వొడిచె. ౧౪౫.

క. మదిరారసమదురాగము, వదలఁ బ్రసన్నత వహించువనరుహనయనా
పవనమువలె విధుమండల, ముదయారుణ్యంబు తోలఁగ నొప్పె విశదమై. ౧౪౬.

గీ. తోఁచె హరిణాంకబింబంబు నాచతోడి, దొరువుగతి నంబరము మడికరణి నుండె
నైపమొక్కలవలెఁ జుక్కలమరెఁ జిలుప, చిలుపనీరువిధాన వెన్నెలలు మొనసె.

క. మినుకళ్ళము తారలు చిక్కినగింజలు పూర్ణతుహినకిరణుఁడు తూర్పె
త్తినకొలుచురాశిగా లాంఛనము మహీర్చిత్రుద్రచందము దాల్చెన్. ౧౪౮.

చ. అమృతరసంబుచేత సమయం బనుసంయమి పూర్ణచంద్రబిం
బ మనువిని ర్మలస్ఫటికపాత్రముతోనఁ గళింకబాణళిం
గము నభిషేకముల్ సలుపఁగాఁ బ్రవహించె ననంగ నిండఁ బ
ర్వ మహీనభోన్తరాళమున వెన్నెల వెన్నెల నెల్లఁ గప్పుచున్. ౧౪౯.

క. సరసీమధ్యస్థలముల, విరిసిననీలోత్పలములు ఫిలసిల్లె నిశా
కరకరములు దటుమ్మఁ దమఃపరంపర్లు వెఱచి నీళ్ళఁ బడ్డియొ నన్నంగన్. ౧౫౦.

చ. కమిచి పరస్పరంబు ధవకాంతలు పాండురనాగవల్లిప
త్రముల ముఖంబుల నొనువిధంబున వెన్నెల లప్పళించి ము

క్కు మొసలనించుచుఁ మదచకోరయుగంబులు మించె రాత్రికి
న్య మగనిఁ జూచువేడ్క నయనంబులు పెక్కులు దాల్చెనో యనఁ. ౧౫౧.
గీ. పగలు వాసినసకలదంపతులు విషమసాయకునికిఁ దలంకుచు రేయి గూఢఁ
బగలు వాసినఁ జక్రదంపతులు వాసెనట్లు వచ్చునె యెందు రాజాజ్ఞ మీఱి.
ఈ. ఖండిత లైనతామరసగంధులనిర్భరమానదుగ్ధముల్
చండపరాక్రమంబున హళాహళి సేయఁ దలంచి వారిపా
లిండులమీఁద జల్లికవి నేయుఁ ద్రిలోకభయంకరుం డనం
గుండు రథాంగచిత్త మనుకొల్లి శిలీముఖపఙ్క్తిఁ గాఁచుచున్. ౧౫౩.
పీ. అభ్యుదయంబున నఖిలలోకములు సంభావింప నేర్చినమంచితనము
కవిసిననిండుచీఁకటి పికాపికలుగాఁ బాఱంగఁ దోలినబంటుతనము
నానాకళానైపుణమునఁ గుముద్వతీసతి వలపించినచక్కఁదనము
కాంతచకోరసంఘములకుఁ జతుకావసంతంబు చల్లినజాణతనము
నాత్తఁ దలపోసి తనపట్టి నమృతకరుని గన్నులారంగ వీక్షింప ఘనతరంగ
బాహువులు చాచి కౌఁగిలింపంగ వచ్చెనన్నఁగ మిన్నంటఁ బొంగె రత్నాకరంబు.
వ. అప్పుడు నెఱయ విప్పినకప్పురంపుఁబలప్పలచొప్పున నలినభవాండభాండంబు నిండి
మెండుకొన్నమిన్నేటిపెన్నురువుమురువున దిగవకాశంబులం బ్రకాశించుచు నగ
జాతమగనిమొగంబున నిగుడునగవుబిగువున దట్టపువీచీఘట్టంబులం జుట్టుగట్టు గిట్టి
తొట్టుపాలపెన్నీటియిట్టలంబున భూనభశ్చక్రంబు లాక్రమించి దోయిళ్ళ ముంచి
క్రోలవచ్చునిచ్చలంపువెన్నెల గాయ గాయనంబులు కర్ణరసాయనంబులుగా నాయ
కులముందట్టం జలిపిరహి నిలిపి శృంగారచేష్టల నభీష్టంబులు దెలిపి వారలఁ గూటంబు
లకు నూలుకొలిపి కూటంబులకుం డాయు నాయకుల ధగధగాయమానంబు లైన
హరివాణంబుల మిలమిల మనుధవళకలమాస్నంబులు గిన్నియలనించి వెన్నపడీదం
బులు జొన్నలు ఖండశర్కరలు దధిఖండంబులు గోక్షీరంబులు నిక్షురసంబులుఁ జలి
వెలుంగునకు నర్పించి సరససల్లాపంబుల వల్లభులం గూడి వెన్నెలపులుగంబు లాడు
క్రీడావతులును బింబంబులకుఁ బ్రతిబింబంబు లైన పెదవులతుదల సీత్కారంబులు
చెలంగ భుజశిఖరంబు లాస్ఫాలింప హస్తంబులమణికంకణంబులు గులకరింప నం
దంద ముందటికిం జిమ్మునడుగుదమ్ముల మంజీరంబులు మ్రోయ నిటలంబులఁ గుటి
లాలకంబులు నటియింప యమునాతరంగిణివేణికలం ద్రెళ్ళి సేయువేణులు పిఱుం
దుల నాందోళింప ముక్తాఫలగుచ్ఛంబులు మొలకచన్నులఁ జొక్కళింప యువజనం
బులకుం గన్నులపండువులుగా గుంపులుగుంపులై పింపిళ్ళ గూయుబాలికలును

సహోదరి యైన్నమహోదధికన్యకచందంబునం గెందమ్మి సధివసించెనో యన శోణ
మణిభాజనంబుల నున్న వారుణి గ్రోలియు రెంటివలనం గలమాధుర్యతారతమ్యం
బులు విచారించుపగిది నుపదంశంబులుగా ద్రాక్షాఫలంబులు గఱచి గంధోత్తమ
చవి చూచియు నభ్యంతరప్రతిఫలితవిలోచనంబులై సంపుల్లకాల్లకసహితంబులైన
కొలంకుల తెఱంగున మెఱయుపాత్రంబులలోనిపైరేయం బాస్వాదించియు
పెన్నెలలం గరంగుకురంగాంకపాషాణచషకంబుల వెలితి గానిమధురాసవం బాని
యు మదంబు పెక్కువం జొక్కి మక్కువం బ్రియులమోద వాలువాలుగంట్లునై
నిఖిలంబునకు సుఖంబు నెలవుకొలుపురాతి ధాత్రీవిభుండు హితజనంబుల నిలిపి
శయ్యానివాసంబు చొచ్చునవసరంబున. ౧౫౫.

సీ. శాతమణ్యవశిలాస్తంభకోణంబుల రత్నప్రదీపాంకురములు నిలిపి
పటికంపుతొజాలవల్లికలోనఁ గప్పురపువీడ్యంబులు పొందుపఱచి
పచ్చలపింగాణిఁ బన్నీరు గలికినచందనపంకంబు సవదరించి
పదియాఱువన్నియబంగారుభృంగారకంబున హంసోదకంబు నించి
కారుక్రొమ్మెఱుఁగులవంటికాంత లాయితంబు చేసిరి వవలతాంతములమెత్త
గలయ విప్పిరి వలిపెచెంగావిచేల హంసతూలికాడోలావిహారశయ్య. ౧౫౬.

క. పవడించె నందుపై మా।నవపతి మణికటకఝణఝణత్కారంబుల్
చెవికి నొకపాటి వినఁబడఁ। బ్రవాళహస్తలు నిజాంఘ్రిపద్మము లొత్తన్. ౧౫౭.

వ. అప్పుడు. ౧౫౮.

ఉ. కరిమయూరమరాళికలకు నొయ్యార మొనాఁమిచ్చి నడపుసన్నంపునడపు
కమలకోరకచక్రకనకకుంభములసౌష్ఠవము దోరణకట్టుచన్నుకట్టు
విషమాస్త్రశరమోనవిద్యుల్లతలసోయగములకు ములుచూపుకలికిచూపు
మధుకరశైవాలమఘువనీలంబుల నిగ్గుఁ బైకొని కప్పుసెఱులకప్పు
వొప్పు మొఱఁగ నరుదెంచె నొకవధూటి। నిరుపమానవిలాసమాణిక్యపేటి
ముఖరచరణతులాకోటి ముఖసుగంధ। సంపదభివృద్ధికరఘనసారవీటి. ౧౫౯.

క. అరుదెంచినఁ బనిసెపములఁ। బరిచారిక లెల్లఁ దొలఁగఁ బార్థివుఁడు మనో
హరపర్యంకమునకు నా।తరుణిఁ గరము పట్టి తిరిచి తమకము మొనపన్. ౧౬౦.

చ. దరహసితాస్యుఁడై తనులతక వెడవాల్చి సగించి వేడుకల్
గెరలఁగఁ జేసి పల్కు పలికించి కపోలతలంబు లంటి క
ప్పుర మిడి కౌఁగిలించి కుచముల్ నఖరంబుల నొక్కు పాటలా
ధరసుధఁ గ్రోలి నీవిక పదల్చి మనోభవకేళి సల్పుచున్. ౧౬౧.

పీఁదము త్తియంబుల పేరు చిత్తజన్ముని తూఁగుటుయ్యాలపగిది నుట్టూఁతలూఁగ
ర్ణరతి నైపుణము చూచి నుతియించువిధమున మణిమయకాంచికింకిణులు మ్రోయ
ఁ గేశవల్లకీనాదగతులకు నటియించుకరణి బింకపుఁజన్నుగవ నటింప
త్ర చెమటొత్తోల్కరివానచే నంకురించుకందళములభంగి లేనగవు మొనసఁ
మానికంబునఁ బుట్టినమదచకోర నేత్ర ప్రుంభావమునఁ దనరేపుచూపు
సౌఖ్యజలరాశి డేలుచుఁ జతురసీతి బంధముల వీడుదోడాడఁ బొర్లిపుండు
కః సైనికులు నిట్లు మణిభవ మానవతులఁ గూడిమూడి మదనక్రీడల్
నానావిధములఁ జూపుచు నానందముతోడ నుండు నాసమయమునఁ 3.
కః జక్కవలకు రవి యిఁకఁ బ్రొద్దిక్కుధరం బెక్కు ననుచుఁ దెలియుఁ డిపాచక
నిక్కము చేసినతెఱఁగునఁ గొక్కోకోకరుతుల గోడి కూయఁ దొడంగెన్.
దీ. వార్ధకము దాల్వఁగా యామవతికి దృష్టి పాటవము దప్పె ననఁగ మత్పలకదంబ
ములసొబగుదప్పిపలితంబు మొనపెననఁగ మధువదిగ్భాగమునఁ బొండిమంబు మొనపె.
సీ. పొంఫమానసములుఁ బ్రాలేయకరకాంతశిలలు నుపద్రవంబులఁ దొలంగ
విశ్వంభరాయహావిటపాగ్రములు రథాంగద్వంద్వములు వియోగంబు విడిచె
విహరమాణచకోరవిహగసంఘము సమస్తపదార్థములు విభక్తంబు లయ్యె
పాకశాసనదిశాభాగంబు గాయకకంతంబు లలితరాగమునఁ బొదలె
మదనకేలీవిరామరామాజనంబు భానుమత్కిరణములు నంబరపరిగ
హంబు గావించె గృహదీపికాంకురములు కౌశికంబులు దర్భశాగతి ఘహించె.
చ. వసువు చక్రోరయూచకులవాంఛలు దీఱఁగ నిచ్చి చెల్లినఁ
విసువుచు దాఁగె నస్తపృథివీధరసీమ ననంగఁ దాల్మి పెం
పు సడలి రాత్రి పుష్పిణిఁ గుముద్వతిఁ గూడి విశుద్ధిమజ్జనం
బు సలుపఁ బశ్చిమాంబుధికిఁ బోయె ననంగ విధుండు గ్రుంకినఁ. 12.
క. హరిహయదిగ్గిరిపై ము/మ్మరముగ నిగిరిచినగుజుమామిడిమోకం
బురుడింప లోచనోత్సవ కరకరములతోడఁ బ్రొద్దు కరకరఁ బొడిచెన్. 13.
క. ఇలఁ గలకోలఁకులవిరిద/మ్ములమ్మోదఁ బ్రభాతకాలమున గంధవహం
బులు వీవఁ దూలుపుప్పొడి/వలె బొలాతపము లన్నివంకలఁ బర్వెన్. 14.
క. కోలఁకుల జలరక్తాక్షత/ముల నర్ఘ్యాంజల్లులు రవికి మ్రొనుఁ లీ నలినీ
లలనయు నిచ్చినగతి జల/జల మధుకేసరము లంబుజంబులఁ దొరిగెన్. 15.
క. తల లెత్తి సూర్యకాంత/స్థలములపై గంధవాహసహచర్యకీలం
భులు జలజవనీహితునకు నిలావిలాసిని నివాళి యిచ్చెన నంగన్. 16.

వ. అంతకుమున్న ధుర్జయమహీకాంతుండు సమయోచితరాగంబుల నిజవిజయాంకి
తంబు లయినగీతంబులు మంగళగాయకులు పాడ వదనసౌభాగ్యంబు ప్రుచ్చిలింప
వచ్చినయిందుబింబం బనంగ బింబాధర ధరియించినమేఱుంగుబట్టంబు గనుం
గొనుచు మేల్కాంచె నని వరాహదేవుండు చెప్పిన విని యిలాపిలాసిని తదువాతి
వృత్తాంతం బానతిమ్మని విన్నవించిన. ౧౭౨.

శా. ప్రుంగ్రామణ్యకతంస వైష్ణవకథాప్రూతాత్త సంత్రాసక్ర
త్సంగ్రామాంగణపాండవార్జున భుజస్తంభాసికుంభీనసా
లంగ్రస్తాఖిలమత్తశాత్రవనృపాలప్రాణవాతూల సా
యంగ్రావస్థరవిచ్ఛవిస్తనవిలేపాజ్జేక్షణాలింగితా. ౧౭౩.

క. తుళ్వకులజలధికల్పక, సాళ్వశ్రీనారసింహజనపాలస్వ
ర్ణాళ్వభకంఠీరవ మణి, గాళ్వతులాకోటిరుచివికస్వరచరణా. ౧౭౪.

భుజంగప్రయాతము. సఖీభూతదోర్దాప్తసంవర్తవేళా
శిఖావత్సమిద్ధప్రసిద్ధప్రతాపా
మఖోద్ధారణస్ఫూర్తిమారారికోటీ
రథేలద్ధ్వగంగాతరంగాభకీర్తీ. ౧౭౫.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినం
దనందిసింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభి
ధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ
ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహా
ప్రబంధంబునం జతుర్థాశ్వాసము.

శ్రీ

వరాహపురాణము.

పంచమాశ్వాసము

క. శ్రీక్షోణిభారతీహరి
ణాక్షీసద్భక్తానురంజనానుభవకళా
దక్షీణనాయక కీర్తి
ప్రక్షాళితవిశ్వ యీశ్వరప్రభునరసా. 1.

వ. అవధరింపు మవ్వరాహదేవుండు భ్రాత్రి కిట్లనియె నట్లు మేల్కాంచి దుర్జయ
స్నపాలుండు కాలోచితకృత్యంబులు దీర్చి సమంచితవైష్ణవరత్నంబుసమీపం
బున సుధాధామమండలంబుదండ భ్గాగ్రవుండునుం బోలె నున్న గౌరముఖమహా
మునిం గని నమస్కరించి నిలిచినసమయంబున. 2.

మ. మెలఁతల్ భూషణపేటికల్ పరిజనుల్ మేడల్ తురంగేభశా
లలు వప్రంబులు మందిరోపవనముల్ కాసారముల్ కేళిశ
య్యలు పీఠంబులు పాత్రముల్ మొదలుగా సారత్నగర్భంబులో
పల డిండెక్ సకలప్రపంచము పరబ్రహ్మంబునందుం బలెక్. 3.

క. ఆకుహనాతంత్రము ధా
త్రీకాంతుఁడు విస్మయము మదిం బొడమఁగ నా
లోకించి మౌని వనుప న
నీకిని గొలువంగఁ జని మణిగ్రహణేచ్ఛక్. 4.

గీ. ఆశ్రమబహిఃప్రదేశంబునందు నిలిచి బ్రాహ్మణధనంబు గొనుట ధర్మంబు గాదు
మనుజపతులకుఁ దగియెడిమానికంబు గాన విడుచుట నీతిమార్గంబు గాదు. 5.

మ. అని చింతించి విలోచనాహ్వయు నమాత్యశ్రేష్ఠుఁ జూచి ప
ల్కె నపూర్వం బగురత్న మేపగిదిఁ గల్గెఁ మౌనికిఁ సర్వకా
లనిరాహారత నుండువారలకు నేలా దండుతాఁజెంబు నే
యునరస్వామికిఁ గాక తద్గ్రహణకృత్యోపాయముల్ సెప్పుమా. 6.

గీ. అనవుడు నతండు కటకట మనుజభర్త బ్రాహ్మణద్రవ్య మపహరింపంగఁ జూడఁ
దగవు గాదని చెప్పఁ జిత్తంబు నొచ్చు ననువుగా విన్నవించెద నని తలంచి. 7.

గీ. అదరి కావించెద మన్న నిల్వదు మాయ పెనుమాయ నిన్న గల్పించెఁ గాన
పెనఁగి చేసెద మన్న భేదంబు గొల్వదు పరులబుద్ధులకు లోఁబడదు గాన
కనలి మాచెద మన్నఁ గాఁగాదు దండంబు ధరణీసురాన్వయోత్తముఁడు గాన
తవిలి యిచ్చెద మన్న బానంబు నిష్ఫలం బౌమానికం బమూల్యంబు గాన

నాత్తనూహీరపఁగా నుపాయములలోన నెప్పటికి సామ ముచితంబు నృపవర్ణ్యా
మానిచిత్తంబు రంజిల్ల మంచిమాట లాడి మణిఁ దెత్తు ననుఁ బంప నవధరింపు. ఆ.
క. అని తదనుజ్ఞాసనంబునఁ జని మునిఁ గని ప్రేక్ష్య మంత్రి సవినయముగ ని
ట్లనియె నొకపదార్థము వేఁడ నృపాలుఁడు నన్ను మీకడకుఁ బుత్తెంచెఁ. ౯.
గీ. బుషికులైకవతంస నిస్పృహుండ వైన నిన్వీచారించుకొని మేదినీజనావ
నానుభావధురంధరుం డైనదుర్జయుని విచారించి దయతోడ నొసఁగ వలయు.
క. అనవుడు మునినాయకుఁ డిట్లనియె నృపతి నిన్నుఁ బంపునఁటఁ వినుము విరో
చన పరులకు నది యీవఁచ్చిన నిచ్చెద దాఁచ నేల చెప్పు మటన్నఁ. ౧౧.
వ. వశీకృతనయకళాపాండిత్యుం డైనదుర్జయనృపామాత్యుండు హస్తంబులు మొగిచి
మహాత్మా నిన్న మృగయాపరిభ్రమంబున నలసి వచ్చిననన్ను నేకాక్షోహిణిబలంబు
నిలిపి యేపదార్థంబును సంపాదింపరాని యిట్టినట్టడవిలోనం జిట్టమిడిచినమాత్రం
బున విచిత్రంబుగా నానావిధపదార్థంబు లేరత్నంబువలన సంపాదించి రాజోప
చారంబుల నతిథిసత్కారంబు సలిపితిరి తద్దివ్యరత్నంబు కృపసేయవలయు నని
మీరాజు దేవరకు విన్నవింపు మని నన్నుం బుత్తెంచె నన్న సన్నింపునవ్వు నివ్వ
టిల్ల గౌరముఖుండు విరోచనుం గనుంగొని చతుర్ముఖునిముఖంబున జన్మించిన
గావున బ్రాహ్మణులకు వేఁడుటయు భుజంబులం బుట్టిన గావున రాజులకు నిచ్చు
టయు ధర్మంబు మది నిది విచారింపక బ్రాహ్మణుల రాజులు వేఁడుట విపరీతంబు
యథార్థంబు చెప్పెద నదియునుం గాక వైషవం బైనరత్నంబు మాకు వెచ్చపెట్ట
శక్యంబు గాదు నీదువాక్యంబులు విన రాదు కాదు కూడ దని వాదునకుం జొరక
వచ్చి తడవాయె విచ్చేయు మని సోల్లుంతంబు లాడిన. ౧౩.
గీ. మంత్రియిట్లను మీకు నేమములుహోమ ములుజపంబులుఁదపములుఁబొనుఁగుపడక
నడచు నెవ్వానివలన నన్నరవరుండు వేఁడ మణి యీక కడపుట వెట్టితనము.
క. అనవుడు రోషారుణలో చనుఁడై గౌరముఖమౌనిసత్తముఁడు విరో
చనుఁ జూచి బొమలు నటియింప నిజక్షమ చెదర నదరిపడి యిటనియెఁ. ౧౪.
ఉ. దుష్టచరిత్రు లైనన్నృపతుల్ ధర యేలుటకంటెఁ గల్లు నే
కష్టము శిష్టలోకము సుఖస్థితి నుండదు గాన నిట్టిష
ష్టాష్టక మెట్టు పుట్టె నకటా వికటాలపితంబు లేటికిఁ
భ్రష్ట పౌకాలి పౌ ష్టనుచుఁ బల్కిన నుల్కినమానసంబునఁ. ౧౫.
గీ. మరలి యేతెంచి మంత్రి దా మంచిమాట లాడినవిధంబు మునికులాధ్యక్షుఁ డాగ్ర
హించి పల్కినచందంబు నేర్పడంగ విశ్వభూతలభర్తకు విన్నవించి. ౧౬.

క. ఆచింతామణి ముని తనఁబేఁచ మడఁచుదాఁక నింకఁ బెనులోభముతో
దాఁచుకొనుఁ గాక నాచే నీచే నిఁక మోసపోవునే నరపాలా. 82.

చ. అనవుడు రోషరూక్షనయనాంతములన్ వెడగెంపు దోఁప నా
ననకమలంబునం బ్రహసనస్వనముల్ నిగుడంగ దుర్జయా
వనితలనాయకుండు మదవైరివనీదవనీలు నీలునిం
గని, మునిచేతిమానికము గైకొని రమ్మని పంపెఁ బంపినఁ. 83.

శా. ఆనీలుండు వరూధినీపరివృతుండై పోయి తేజోనిధిఁ
మానిం గానికి నైనఁ గైకొనక భీమభ్రూకుటీనాట్యరే
ఖానైపుణ్యము ఫాలభూమి మెఱయంగా యజ్ఞశాలాన్తర
స్థానస్థాపితరత్నరాజము హరించం బేరు డిగ్గె న్వడిఁ. 84.

వ. ఇవ్విధంబున రథావతరణంబు చేసి డాసినసమయంబున రత్నంబువలన నిర్యత్నం
బున సపత్నభయంకరంబులై ఘనఘనాఘనశంకాధ్యంకరణఘీంకరణంబులం గల
సాధోరణంబు లైనవారణంబులతోడ సాదికోలాహలవిశేషితహేషితంబులం గల
రౌద్రసముద్రతరంగంబు లైనతురంగంబులతోడ దశదిశాసంధివిఘటనప్రధితరట
నంబులం గలసవిధకృతరథికమనోరథంబు లైనరథంబులతోడ దుర్వారగర్వప్రబో
ధనసాధనంబులం గలసముద్భటార్భటు లైనవీరభటులతోడ జలధరాధ్వగధ్వజ
పటంబులు నటింపఁ జామీకరదండచామరంబులు దూల విచిత్రాతపత్రంబులు
మెఱయ జైత్రవాదిత్రంబులు మొరయ సుప్రభసురస్త్రి శుభశుభదర్శనసుకాంతి
సుందరసుద్యుమ్నసుశీలసుందసుముఖసుకాంతసోమసుమనశ్శంభుదీప్తతేజో వాసుధే
యులు పదేవురుదొరలు వెడలి కడలి వెల్లివిరిసినతెఱంగునఁ జతురంగబలంబులు
నడవ సంవర్తసమయసమవర్తులచొప్పున నిప్పులు గ్రక్కుద్భకోణంబుల దుర్జయ
నృపాలుపడవాలు నీలుం గనుంగొనుచు వానిసేనలమీఁదంగవిసిరి తదవసరంబున.

క. అలిగి హరులు హరులు గజంబులు గజములు రథములు రథములు భటులు భటుల్
బలువిడిఁ దాఁకిన సైన్యంబుల రెంట న్వెడలె నాఱుపులు పెడబొబ్బల్. 86.

క. విపులాసంభూతపరాగపరంపర లెగసి సైనికక్షతజముచే
నపహృతము లయ్యె బాలాతపములచే నడఁగునంధతమసము వోలెఁ. 87.

సీ. కుప్పలుగా నేనుఁగులు గ్రక్కై ధంతశుండాదండపుంభకర్ణములు దునిసి
వాములుగా వాహవంబులు వ్రాలెఁ గంధరవాలమధ్యపాదములు ద్రెవ్వి
ప్రోవులుగా రథంబులు ద్రెళ్ళె రథికసారథిపతాకాకూబరములు నలిగి
గుట్టలుగా బంట్లు గూలిరి బాహుమస్తకపార్శ్వభాగవక్షములు మురిసి

యిట్లు దనసర్వసైన్యంబు ఋషిమణిప్రభూతచతురంగబలముచేఁ బొలిసిపోవ
మింట నమరులు గొనియాడ నొంటిఁ జిక్కి నీలుఁడు పరాక్రమక్రీడ నెఱపిపడిన.

మ. నరనాథాగ్రణి సిళ్ళు చూపినమహానాగంబునుం బోలె రో
షరసావేశమునఁ మణిప్రభవరాట్సైన్యంబుపై నెత్తి పో
యి రణక్రీడలు సల్పుచుఁ మెఱయుటఁ హేతిప్రహేతిక్షపా
చరవీరుల్ విని పంపి రాత్మబలముఁ జామాతకుం దోడుగఁ. ౭౪.

వ. ఇవ్విధంబునఁ బంపువడి వడి గలవారువంబులం బూన్చినకాంచనస్యందనంబు
లెక్కి లెక్కింప నొక్కొక్కనివెంట నొక్కొక్కయక్షోహిణీరక్కసులఁ గలిగి
సంఘనవిఘనప్రఘనవిద్యుత్ప్రభాశనిప్రభవిప్రజిత్తిప్రవీరప్రతర్థనాగ్ని దంష్ట్రివాయు
శత్రుభయంకరోగ్రత్వాక్షుభీమకర్ణసుఘోషాగ్ని తేజు లనుపదేవురు హుటాహుటిం
జనుదెంచి భండనంబునఁ బ్రచండపరాక్రమక్రీడ వాలుదుర్జయన్నపాలుం గని
ప్రొక్కి దేవా నీవాహవంబునకు వచ్చుట విని మీమామ లైనహేతిప్రహేతులు
ప్రత్తించినం బనివింటిమి మమ్ముం జూడు మని సంరంభంబునఁ రత్నసంభవులమీఁదం
గవిసి పవిశితంబు లైనశిలీముఖంబుల నేసియు మండలాగ్రంబుల ప్రేసియు భిండి
వాలంబుల నొంచియు శూలంబులఁ జించియు సురియలం బొడిచియు ముసలంబుల
నడిచియు భుజావష్టంభంబున విజృంభించిన మరలుమాతంగంబులును దెరలుతురం
గంబులును సురుగురథంబులును దిరుగుపదాతులునై తమసైన్యంబు దైన్యంబు
వహించినం జూచి కించిదరుణలోచనాంచలంబులతోడ నారత్నసంజాతులు
దైతేయనాయకుల మార్కొని సుప్రభుం డైమశిలీముఖంబుల సంఘునుని సుర శ్మి
నాలుగువాలమ్ముల విఘునుని శుభుండు రెండుకాండంబులం బ్రభునుని శుభదర్శ
నుండు పండ్రెండుమార్గణంబుల విద్యుత్ప్రభుని సుకాంతి మూఁడుతూపుల నశని
ప్రభుని సుందరుండు తొమ్మిదిసాయకంబుల విప్రజిత్తిని సుద్యుమ్నుండు పదికంక
పత్రంబులఁ బ్రవీరుని సుశీలుం డాఱుశరంబులఁ బ్రతర్ధనుని సుందుండు పంచొమ్మిది
ప్రదరంబుల నగ్నిదష్ట్రిని సుముఖుండు ముప్పదికోలల వాయుశత్రుని సుకాంతుం
డు పదియాఱుములుకుల భయంకరుని సోముఁ డొక్కభల్లంబున నుగ్రత్వాక్షుని
సుమనుం డిరువదియేనాళుగలంబుల భీమకర్ణుని శంభుండు పదునాలుగంబకంబుల
సుఘోషుని దీప్తతేజుండు పదునెనిమిదిబాణంబుల నగ్ని తేజునిం బిలుంకుమార్చి
వేసి దిక్కులు వగుల నార్చిన. ౭౫.

లయగ్రాహి. నిర్జరవరప్రముఖదుర్జయుఁడనంబరఁగుదుర్జయుఁడుతన్నణిజనుర్జనధనుర్జ్యా
వర్జితనికాతశరనిర్జితనికాటులఁ గృపాగ్రజమనం గనుఁగొ దర్జనలు బాహా

ఖర్జురులు సంగరరమార్జనసముద్యమనధూర్జవములజ మెఱయ నిర్జడిమకీల
స్ఫూర్జితలలాటశిఖిభర్జితపుర్జితయధూర్జటి యనం గనలీ గర్జిలుచు వీరకజ. 29

పీ. ముందట బలభేదిముఖ్యదిక్పతివిభాళా యని బహుకాహళములు మెరయ
గంధదంతావళశ్రేణివేయఘంటాఘణాత్కారముల నజాండంబు లవియ
కంఖాణతురగరింఖాపుంఖితక్షుమాధూళి నభ్రపథంబు దూటుకట్ట
పరభయంకరవీరభటభుజభ్రమితాయుధవ్రాతములు ఘళిఘళ యనంగ
కఠినతర సేమి-చక్ర సంఘట్టనముల। నురగ పరివృఢఘణపరంపరలు చదియఁ
గదియ నడిచి నిశాతాశుగములగములఁ। దెఱపిగని శత్రుసైన్యంబు నఱుపఁజేశ.

క. కనుపట్టె రాహువదనం।బునఁ జిక్కినసూర్యబింబమో యనఁగా న
ల్లనిగరి గలశితసాయక।మునఁ దగిలి విరోధికనకముకుటము మింటజ. 30.

గీ. మెడలు, దునిమిన మోఁదికి వెడలురుధిర।ధారల మధ్యాంధపరిపంథివీరభటక
బంధములు నిల్చెఁ బెక్కులు పగలుబిరుదు।బంట్లుపట్టించుకొనుదివ్వెపాఁజులనఁగ.

క. కులిశహతిరుధిరజనిత। స్ఫులింగనివహంబుచందమున నెగసెఁ గృపా
ణలతాడళితాహితగజ।ములకుంభంబుల సరక్తముక్తాఫలముల్. 30.

చ. అరిమకుటీవిటంకముల నాయసదండపటుప్రహారచా
తురిఁ గురువిందరత్నములు దూలి ధరం బడు వీరపుంగవుల్
పారిఁబోరి వ్రక్కలించుకొనిపోవ నభోమణిమండలంబునం
దొరిఁగెడు దీప్తిఖండములతోఁ దులదూఁగుచు నన్నివంకలజ. 31.

క. అమరత్వమునకుఁ బోవుచు।ఁ దమభవబంధంబు లూడఁదన్నుకొనుగతిజ
సమరోర్వి నిమిషమాత్రం।బు మదారాతులకబంధములు దన్నుకొనుజ. 32.

చ. వరవరణాభిలాషమున వారిజపత్రవిలోచనల్ పురం
దరపురినుండి శీఘ్రగమనంబున రాఁ గుచకుంభవారిచేఁ
గరఁగినకుంకుమద్రవము గాఁ బెడుకైవడిఁ గాఁగఁ జొచ్చె నం
బరవలమానలూనరిపుమస్తపరిస్రవదస్రబిందువుల్. 33.

గీ. కటనధాత్రీతలమున హుంకారగర్భ।మై పడినశత్రుమస్తకం బొడుతనక
బంధము చూచి మెచ్చి బళిబళీ యటంచుఁ।గొనియాడువిలసనం బభినయించె.

గీ. గంధదంతావళముఁ బోసి కఠినదంత। కాండమునఁ బొడ్చి యొత్తినఁ గానఁబడియె
సమదశాత్రవమణిమయస్యందనంబు। కపటకిటికొమ్ము మొన రత్నగర్భవోలె. 34.

గీ. ఒక్కభటుఁ డొక్కవిద్వేషి నుటికి పొడువఁ। బోటుగంట్లలో వెళ్ళి పొడుచువాని
వైఁ బడియె రక్తములుపోటుపడినవాని।క్రోధరసపూరములుముంచుకొనియెననఁ

క. దురమున గనుఁగొనియెడుని,ర్జరవరులకు వేయుచామరంబులువలె నం
బరమున నాడె శిలీముఖ,పరిఖండితవిమతకేతుపటపల్లవముల్. 32.

వ. ఇత్తెఱంగున నప్రతిహతప్రతాపదీప్యమానుండై సుప్రతీకసూనుండు రణవిహరణంబు సలుప నిలుపరానికోపంబునం జూపంబులు సారించి వారించి పంచాననపరాక్రములు సుప్రభప్రముఖు లైనమణిప్రభూతులు పదేవురు మహారథులు సారథుల నెచ్చరించి మచ్చరించి వచ్చువియచ్చరారాతి మార్కొని వేర్కొనం గల సుద్యమ్మవిరోచనాదులఁ బెక్కండ్ర నుక్కడంచి బహువిధవ్యధాదాయకంబు లైనసాయకంబుల ముంచిన నాగ్రహించి మహీవల్లభుండు తదీయవిగ్రహంబులు భల్లంబులం జిల్లులువోప నేసినం బుల్లసిల్లుసమయంబున సమిత్కుశార్థంబు చనిన గౌరముఖుండు నిజాశ్రమంబులోనిమహాహవకోలాహలంబు నాలోకించి రభసంబునం బిఱుతెంచి రణభైరవయోగదండంబులచాడ్పున మస్తిష్కపంకమధ్యంబున నిలువంబడినసచక్రదోర్దండంబుల దాశరథి శరధిం గట్టినకట్టువిధంబున రుధిరపూరంబునం జాలుగా గిరికొనంగూలినగంధగజకబంధంబుల వల్మీకరంధ్రంబుల వెడలు భుజంగంబులభంగి నిపతితాశ్వకుక్షిగోళంబులబహుళతంబుల వెడలుశ్రేవ్రల సకానన్నప్రదేశంబులఁ గలయ రాలినఫలంబులతోడ జంఝూపవనభగ్నాగ్రతాళద్రుమకాండకాండంబులపగిది రథికసారథిచక్రరక్షకమస్తకంబులు చుట్టునుం బడియున్న సముత్తుంగశతాంగకూబరంబుల భూతంబులు మాంసఖండంబు లొండొరులకు వడ్డింప నాయితంబు చేసినచట్టువంబులవడువునఁ దొడికినపిడివదలక మొదలికిం దెగినబాహుదండంబులం గనుపట్టుఖేటకంబుల వినోదంబునకు బేతాలబాలికలు ద్రిప్పుతిప్పటంపుబల్లలచందంబునఁ దల్లకెడపై రక్తాపగావర్తంబుల బిరబిరం దిరుగువిచిత్రాతపత్రంబుల జయరమావివాహోచితరక్తాక్షిపాత్రంబులకరణిం గ్రాలుసామిఖండితసముక్తాఫలమదావళకుంభపాలికల నభస్థలంబునం బిశాచకిశోరంబులు విడిచినగాలిపడగలకైవడి నాడాడ నాడునట్టుల భీమాభిరామం బైన సంగ్రామంబును రత్నసంభవదుస్సహపరాక్రమంబున విజృంభించుదుర్జయుం గనుంగొని భయవిస్మయంబులు సందడింప మణినిమిత్తంబునఁ బ్రాదుర్భవించినయాపదభీ నివారించి రక్షింపు మని వనజాక్షుం దలంప నమ్మునిహార్యక్షునకుఁ జక్షుఃప్రియకరంబై. 33-

మ. ఎదుటఁ సత్కృపతోడ దుర్జయధరాధీశానసేనావనం
బు దహింపం గలచక్రదావశిఖి సుద్బోధింప నేతెంచెఁ ద

ప్పదు నాఁగా వినతాతనూభవచలత్పక్షానిలంబుల్ సమ
స్తదిశాకోణము లాక్రమింపఁ గటిభాస్వత్పీతవాసంబుతోఁ. 3౯.

గీ. ఇట్లు తోఁచి మురారాతి యేమిపనికి, నై తలంచితి వినిపింపు మనిన మౌని
డేవ కారుణ్యమున మమ్ముఁ గావు సబలు, దుర్జయన్నపాలు దేవతాద్రోహిఁ దునిమి.

మహాస్రగ్ధర. అనుచుఁ సాష్టాంగముల్ సంయమి సలుప నుదగ్రాగ్రహవ్యగ్రతఁ వై
చినచక్రం బావిరోధిక్షితిపతి నడఁగించేం బలంబుఁ దహించెఁ
మొనలఁ వేయింటి చుక్కల్ మురిసి ధరణిపై ప్రుగ్గుచందంబుగాఁ గాం
చనగర్భాండప్రపూర్ణజ్వలదనలశిఖాసంఘజంఘాలికంబై. ౪౧.

సీ. అంతటఁ జక్రంబు శాంతమై నిజభుజాగ్రమునఁ జేరిన శౌరి గారముఖుని
తోడ నిట్లనియె నిందు విరోధిసైన్యంబు నిమిషమాత్రంబున సమసెఁ గాన
నీమహారణ్యంబు నైమిషం బనఁబడు నిచ్చోట నే వసియింతు యజ్ఞ
పురుషుఁడనై రత్నమున జనించినయీపడేవుఁ తరువాతఁ గృతయుగమున
జలధివలయితవిశ్వవిశ్వంభరాత, లేంద్రులై పుట్టఁ గల రని యెఱుఁగఁ జెప్పి
చనియె శిష్యగణంబుఁ దానును దపస్వి, కులమణియు నుండె నాశ్రమస్థలమునందు.

క. ధరణీ యీకరణి నిశా, చరహరచక్రమున సుతుఁడు సమసిన విని శో
కరసార్ణవమున మునుఁగుచు, నిరవద్యుఁడు సుప్రతీకనృపతి వికలుఁడై. ౪౩.

గీ. ఎట్టకేలకు ధైర్యంబు హృదయమునకు, నూలుకొలుపుచు నారాయణుండు రాముఁ
డనఁగ నున్నాఁడు చిత్రకూటాద్రినిఁద, రామసంజ్ఞను వినుతింతు నామహాత్ము.

వ. అనికృతనిశ్చయుండై శ్రీరామ కారుణ్యరసాబ్ధిసోమ నిశాతశిలీముఖవిఖండితనిశాచ
రయూథ నరనాథ ప్రపన్నార్తిహరణప్రవీణ సురూపధురీణ విజయలక్ష్మీకళానిస్తంద్ర
పురాణకవీంద్ర దేవా నీవ సూక్ష్మాకారంబున సకలతేజంబులకు మహత్తరతేజంబులు
గావింతువు భూతత్త్వంబున నైమగుణంబులు జలతత్త్వంబున నాలుగుగుణంబులు
రజస్తత్త్వంబున మూఁడుగుణంబులు వాయుతత్త్వంబున రెండుగుణంబులు నభ
స్తత్త్వంబున నొక్కగుణంబును నై నిలుతువు దుఃఖజరాబడబాగ్నిభయంకరం
బును బహిరభ్యంతరేంద్రియగ్రాహచురవగాహంబును నైనసంసారసాగరంబున
మునుఁగుజంతుసంతానంబులు భవదీయనామంబులు దలంచినఁ దరితెఱంగున దరి
చేర్తువు సచరాచరప్రపంచంబు నీయంద రమించుటం జేసి రామాభిధానంబున
విహరింతువు లోకోపకారార్థంబు మీనకూర్మాద్యవతారంబుల వర్తింతువు సంవర్త
సమయంబున భగద్భగితహరిదంతరాళకరాళకీలానలంబవై విజృంభింతువు దేవాది

దేవుండవు గావున నిన్ను శరణంబు వేఁడెద నని మస్తకన్యస్తహస్తుండై సంస్తుతిం
చిన సాక్షాత్కరించి పాంచజన్యధరుండు సుప్రతీకవసుధాధ్యక్షుని నిరీక్షించి.

సీ. వర మిత్తు వేఁడుము నరపాలశేఖర నావుడు నతఁడు నానందనులకు
నాకు నీదేహంబునన కూడ వలె నన్న నట్లగా నొసఁగె శ్రీహరి వసుంధ
రాంగనా స్వాయంభువాహ్వయమన్వంతరంబున మొదలియుగంబునందు
నేక దేశములోనివృత్తాంత మిది భూరజోంబుధిజలపరమాణుగణము
నైన గణియింపఁగా వచ్చుఁగాని వినుము, తత్కృతయుగంబులోపలిదైత్యమథన
కృతచరిత్రంబు లన్నియు నెన్నరాదు, వనజభవునకు శతకోటిపత్సరముల. ౪౬.

గీ. అనిన విని కపటకిటితో హరివిచిత్ర కృత్యములు గౌరముఖుఁడు వీక్షించి పిదప
నేమి గావించె రత్నజు లేమి యైరి, యెవ్వ రమ్మాని తన్నణి యేడ దనిన. ౪౭.

క. వినువిష్ణుమహిమఁ గని మునిచనియెఁ దదారాధనంబు సలుపఁ బ్రభాసం
భనుసోమతీర్థరాజం/బునకుఁ దపఃఫలదకల్పభూజంబునకున్. ౪౮.

క. చని దైత్యాంతకనామం/బున నచ్చట నున్నవిష్ణుఁ బూజించుచుఁ గ
న్గొనియె నొకనాఁడు ముందట, మనసిజదమనోపమేయు మార్కండేయున్. ౪౯.

సీ. ఇట్లు దూరంబున నీక్షించి యెదురేగి సాష్టాంగ మెఱఁగి నిజాశ్రమంబు
నకుఁ దెచ్చి దర్భాసనంబున నునిచి నానావిధాతిథిపూజనములు నడపి
ముకుళితహస్తుఁడై ముందట నిలిచి మహావ్రత యేమికార్యంబు దలఁచి
యిటకు విచ్చేసితి రెఱిఁగింపుఁ డనిన నమ్మునివతంసుఁడు గౌరముఖునితోడ
ననియె మీవంటివారిదర్శనమె మాకుఁ, గార్య మింతియ సాందేహికప్రయోజ
నంబు గలిగిన నడుగుము సమ్మతంబు, గాఁగ వచియింతు ననవుడు గౌరముఖుఁడు.

క. పితరులు గల రందురు వే/దతత్త్వవిదు లైనబుధులు తత్పితరులు వ
ర్తతికి సాధారణులో, గతకల్మష మటీయు వేఱె కలరో చెపుమా. ౫౦.

సీ. అనుడు మార్కండేయుఁ డగ్గౌరముఖునితో వినుము విష్ణుఁడు తండ్రి విశ్వమునకు
నాతనివలన బ్రహ్మ జనించె నాబ్రహ్మ ఋషుల నేవ్వార సృజియించి వారిఁ
గని నన్నుఁ బూజింపుఁ డనిన నాసంయము లాత్మలోపలఁ బరమాత్ముఁ గొలువఁ
గలుషించి వైకారికస్వరూపుఁడు పద్మజన్ముండు మద్వ్యభిచారకారు
లార కాన దురాచారులార కాన, కితవకృత్యంబు లిట్టు చేసితిరి మీరు
బ్రహ్మవిజ్ఞానగర్వంబు పదటిపాలు, గావలయు నంచు ఘోరంబుగా శపించె. ౫౧.

గీ. వార లప్పుడు తనయులవంశకరులఁ, గని విమానస్థులై నాకమునకుఁ బోయి
తత్సుతులు శ్రాద్ధములు సమంత్రకము గాఁగఁ, దమకుఁ జేయంగనుండిరితాపసేంద్ర.

వ. ఇత్తెఱంగున నుత్తము లైనసూనులం బడసి వైమూనికత్వంబున సాకంబుసకుం జని సుఖంబున నున్న మఱి మరీచ్యాదు లేడ్వురలో నమూర్తులు మువ్వురు సమూర్తులు నల్వురు వీరు దేవతలకుం బితరులై తద్దేవతలుం బూజింప యుగశతపర్యంతంబు సనాతనలోకంబుల వసియించి వెనుక బ్రహ్మవాదులై జన్మించి తమపూర్వసాంఖ్యస్మృతంబునఁ గొంతకాలంబు వర్తించి పునరావృత్తిరహితయోగసిద్ధిం గాంచి యోగబలంబున సకలయోగులకు యోగాభివృద్ధి గావింపుదురుగావున వారికి శ్రాద్ధంబులు చేయవలయు నిది పితృప్రథమసర్గంబు మఱియు ననేకప్రకారంబులఁ బితరులు సప్తలోకంబుల నిలిచి భూలోకవాసులు భువర్లోకవాసుల భువర్లోకవాసులు మరీచ్యాదు లైనసువర్లోకవాసుల సువర్లోకవాసులు కల్పోపవాసిసంజ్ఞు లైనమహాలోకవాసుల మహాలోకవాసులు సనకాదు లైనజనలోకవాసుల జనలోకవాసులు వైరాజు లైనతపోలోకవాసులఁ దపోలోకవాసులు సత్యలోకవాసులఁ బూజింపుదురు వసుసాధ్యరుద్రాదిత్యాశ్విమరుద్వసులు నేతత్కన్యకాసముద్భవులును వశిష్ఠబ్రహ్మపితరు లైనయగ్ని ష్వాత్తాదులు బ్రహ్మక్షత్రవైశ్యులకు సమత్వంబునం బూజింపఁ బడ్డు శూద్రజాతికిం బితరులు వేరలేనినిమిత్తంబున శూద్రులు బ్రహ్మక్షత్రియవైశ్యానుమతంబున సర్వపితరులం బూజింపుదురు భట్టారకా యెట్టిమహాత్ములకుం బిత్ర్యసర్గంబు సమస్తంబును సవిస్తరంబుగా వచియింప నశక్యంబగుటం జేసి సంక్షేపరూపంబునం జెప్పితి వ్యతీపాతాయనవిషువచంద్రసూర్యగ్రహణసంక్రమణదర్శాదిపుణ్యకాలంబుల నక్షత్రగ్రహపీడాసమయంబుల దుస్స్వప్నావలోకనంబుల నూతనధాన్యాగమనంబుల విశిష్టద్రవ్యపాత్రలాభంబుల గంగాదిమహాతీర్థంబుల శక్త్యనుసారంబున శ్రాద్ధకర్మంబు సలుపుట ధర్మంబు శ్రాద్ధకర్మంబు సలుపవిత్తంబు దొరకడేని తిలతర్పణంబు లిచ్చిన శ్రాద్ధఫలంబు సిద్ధించు నత్తిలతర్పణంబులు దుర్లభంబు లైన ఛేసువునకు నేకాహ్నికగ్రాసంబు గొనివెట్టినం జాలు నిఖిలాభావంబున వనంబునకుం బోయి సూర్యాదిలోకపాలసాక్షిగా నూర్ధ్వబాహుండై తననిగ్రహత్వంబు పితరులకుం బెద్దయెలుంగున విన్నవించుట సముచితంబు నాకు నీపైత్పకరహస్యంబు చతురాస్యతనూజుం డైనసనకానుజుండు తెలిపె నింక శ్రాద్ధయోగ్యాయోగ్యుల వినుము. ౫౮.

తే. జ్యేష్ఠసామఁడు యోగి శిష్యుండు సోదరిసూనుండు త్రిమధువు సోమయాజి మాతామహుఁడు త్రిసామగుఁడు త్రిణాచికేతుఁడు త్రిసువర్ణుండు దుహితసుతుఁడు జామాత యతి మేనమామ మాతాపిత్రభక్తుండు వియ్యంబు భార్యతండ్రి బుత్విజుం డతిథి పైత్పకకర్మయోగ్యులు శ్వావచంతుఁడు నష్టసంసకుఁడు పతనులు

దేహరముపాఁడు దొంగ నిందితుఁడు రోగి, సోమవిక్రయి కొండీఁడు గ్రామయాచకుండు పరపూర్వపెనిమిటి కూలిచదువు, చెప్పువాఁడును శ్రాద్ధవర్జితులు సుమ్ము.

క. మునివల్లభ యీచందం।బునఁ బైత్కకవిధులు సలిపి పురుషోత్తమచిం
తన మది మఱవక మెలఁగెడు। ననవద్యుఁడు గాంచు నైహికాముష్మికముల్.

క. అని మార్కండేయుఁడు చె।ప్పిన విని పఁడ్రెండుసమలు పిత్పపూజన చే
సినకతన గౌరవక్ష్మేఁడు, తనగతజన్మములు నూఱు దఁచె ధరిత్రిన్. 82.

సీ. తలఁచినజన్మశతంబున నొక్కజన్మము నీకు వినిపింతు నలువ తొల్లి
పరమతత్త్వజ్ఞానవిరహితులై పోయి సుతులు బోధింపంగ సుగతి పొందఁ
డని శపించినమరీచ్యాదిమానసపుత్రు లేడ్వురలోపల భృగుఁడు గౌర
ముఖుఁడు తద్భృగువంశమున జనించినవాఁడు గాఁగ మార్కండేయమౌనిపుంగ
వుండు డెలిపినఁ డెలిసి పఁడ్రెండువత్సరములు పితరులఁ గర్మకాండములఁ బూజ
చేసి గౌరముఖుండు ప్రభాసతీర్థ, వాసు డైత్యారి నిట్లని ప్రస్తుతించె. 84.

సీ. జలజగర్భనిచదువులచెఱవీడొక్కలు మంథానకుధరధురంధరుండు
విపధిమునింగినవిశ్వంభరకుఁ దేప సుమనోవిపక్షవక్షోవిదారి
కుంభినీనభములు గొలిచినకొలగోల పార్థివరుధిరతర్పణపరుండు
లంకాధిపతితలలకు గండకత్తెర రేవతీహృదయరాజీవహేళి
త్రిపురవనితలయీలువు తెక్కలీఁడు, ఖురఘుర్ఘట్టవిఘట్టితక్షోణితలుఁడు
చింతితఫలప్రదాత రక్షించుఁ గాత, న న్ననుచు భక్తి రెట్టింప సన్నుతింప. 85.

క. అత్యంతకరుణతో నా।దిత్యసహస్రోపమానదివ్యప్రభతోఁ
బ్రత్యక్షంబై నిలిచిన, దైత్యాంతకుమేన మునివతంసుఁడు గలసెన్. 80.

మ. అనినఁ భూచపలాక్షి యి ట్లనియె జన్యాగ్రంబునం దన్ను గె
ల్చినదుష్టాత్ముఁడు దర్జయుండు చనఁ బ్రాచీదిఙ్ముఖోసీమ ని
ల్చినసుత్రాముఁడు నాక మేలుదనుజుల్ విద్యుత్సవిద్యుత్తులున్
సనకాధిస్తుత యేమి చేసిరి పరిస్పష్టంబుగాఁ జెప్పవే. 81.

సీ. అనిన మాయావరాహము చెప్పఁదొడఁగె సునాసీరఁ డమరసైన్యములు గొలువ.
వారణాశికిఁ దూర్పువంక భారతవర్షమున నుండె నవ్వార్త విని ముదంబు
తోడ విద్యుత్సవిద్యుత్తులు జలరాశిగర్భస్థు లైనరాక్షసులఁ గూడు
కొని హిమాద్రిసమీపమున విడిసిరి వారిపై దండువెడలంగఁ బాకశాస
నుండు దలఁచిన నాంగీరసుండు వచ్చి, శక్ర విద్యుత్సవిద్యున్ని శాటవరుల
యోగవిద్యాసమర్థుల నోర్వలేవు, వేయిగోమేధమఖములు సేయవేని. 83.

క. అని వాచస్పతి బోధిం చిన ధేనుసహస్రముల శచీపతి రావిం
చి నియోగించె సరమాశుని నాగోష్ఠమధుమధుపవులం గాయక. ౬౩.

శా. ఈరీతిన్ వెసువెంట దేవశుని రా నిచ్ఛాగతిం బోయి నీ
హారక్షోణిధరంబుచేరువల మేయన్ గోగణంబున్ సుప
ర్వారాతుల్ గని చెప్ప భార్గవుఁడు కార్యం బాత్త సూహించి ని
ర్ధారించెన్ బలమర్దనాధ్వరపశుగ్రాహ్మి బపక్యంబుగాన్. ౬౪.

శా. నిర్ధారించి పులోమజిత్పశువులన్ వేపట్టుఁ డన్నన్ సుర
స్పర్ధల్ వ్యర్థులభంగి పొంగెడుమహోవైన్యంబుతో వచ్చి చం
ద్రార్ధోత్తంసునిమామగహ్వారములన్ హుంభారవారంభముల్
వర్ధిల్లం బసిఁ బట్టినన్ సమరదుర్వారార్భటుల్ చూపుచున్. ౬౫.

క. వారించిన రాత్రించర, వీరులు మృదువచనరచన వేలుపుఁగుక్కన్
సోరార్చి పాలు వోసిన, వారికి నది పసుల నిచ్చి వచ్చెఁ గడంకన్. ౬౬.

సీ. అరుదెంచి ప్రణమిల్లి నాపుకక్కఁ వెసువెంట గోరక్షణార్థము గూఢమార్గ
మునఁ బంపఁ జనినవేల్పులు నేగుదెంచి మ్రొక్కిరి యింద్రుఁడప్పుడు సరమఁజూచి
కటుకట పసుల నెక్కడఁ బాఱఁబోలి వచ్చితి చెప్పు మనఘుడు శీతసగము
పొంత మేయుచుఁ దప్పిపోయిన శ్రీరాష్ట్రవీభూమి నిందాఁక వెదకి వెదకి
కాన లే నైతి నేనని కల్లలాడ, గూఢచారులు దేవ యీపుక్క వేసి
కడుపు శోధింపు సకలంబు గానవచ్చు, ననిన గోపతి మిగులంగ నాగ్రహించి.

క. డూళలు వెట్టుం గా డా, కాలన్వడిఁ దన్నుటయు భుగాలున నోరం
బాలు వెడల నాసరమయు, జాలి గుడిచి మించుగొండచక్కికిఁ బోవన్. ౬౮.

వ. పురందరసుండును బృందారకవాహినీపరివృతుండై సరమవెంటం జని తుషారగిరి
ప్రాంతకాంతారంబు సొచ్చి మఘనిఘూత్రహేతుపు లైనయాతుధానులం దునిమి
ధేనువులం గొనివచ్చి గోమేధసవనసహస్రంబు సలిపి తత్ప్రభావంబున దుర్వార
బలగర్వంబు పూని మగుడ హిమవంతంబునకు దాడివెట్టి దానవులం జుట్టుముట్టి
భీమసంగ్రామరంగంబునం గనుపుగొట్టి హతశేషకోపావరులు విషధిమథ్యంబునం
బడిన విజయలక్ష్మీపరిరంభజృంభణంబున బభారి నాకపురంబునకుం బోయి హవ్య
వాహనాదిదిక్పతుల వారివారిపురంబుల నిలిపి నిష్కంటకంబుగా రాజ్యంబు చేసె
నీసరమాఖ్యానంబు మానవులు విన్న గోమేధయజ్ఞఫలంబు ప్రాపింతురు వైరుల
చేత బాధ్యింబు గొలంపఁడు భూపాలభుండు విన్న నిర్జరనాయకుండంబోలె వెండియుఁ

నిజమండలంబున సుఖంబున నుండునని చెప్పిన విని రత్నగర్భసంభవు లైనపదేవుర
దొరలు రాజులై పుట్టి యేమినామంబులు దాల్చిరి యెవ్వీధంబున విహరించిరి
త్రేతాయుగంబున జనార్దనుచేత నేభంగి వధము వడసిరి తెలియ నానతి మ్మనిన
వరాహదేవుం డిట్లనియె. ౬౯.

మ. నలినాక్షు వినురత్నసంభవులలోనన్ సుప్రభు డగ్నికిన్
వెలవోలెన్ ప్రథితక్షితీశ్వరుకి జన్మించెం బ్రజాపాలుడై
ర లలాటాక్షకిరీటనాకపటిసీరంగ త్రసంగాభతుం
దిలకీర్తిప్రభ తోడుగాఁ గృతయుగాది న్మోవసంపాదించెన్. ౭౦.

శా. నానాదేశనరేశ్వరుల్ వినతమూనగ్రంథులై ప్రొక్కఁగా
దానక్షోత్రగుణంబుల న్వెలసి మూర్ఖుల్ బుద్ధిహీనుల్ దయా
జాసేయాశ్వభటుల్ భజింప మృగయాసక్తుం డవశ్యజాపాలుడా
క్షితీశాధుం డొకనాఁడు కాననమునం గ్రీడించుచున్ మందరన్. ౭౧.

క. పావనము సుకృతలక్ష్మీ జీవనము జనార్దనాభిషేకార్హస్థో
జీవనము నొక్కరమ్యత్రిపోవనము న్వెలయఁగుపడుచుఁ బొడగాంచి మదిన్. ౭౨.

ఉ. ఇందు మహోత్తపుం డనుబుధేశ్వరుఁ డొక్కఁడు తత్త్వసచ్చిదా
నందముతోడ నుండుటఁ వినంబడుఁ గావున నప్పుహాత్మునం జూ
డం దగునంచు డాసి ముకుటంబు పదాబ్జయుగంబు మోవఁగా
వందన మాచరించి నిలువ న్మునినాథుఁడు సంభ్రమంబునన్. ౭౩.

శా. ఆశీర్వాదము చేసి యేమి కుశలంబా నీకు నిర్దోషముల్
గా శాసింపుదువా దిగంతములు సౌఖ్యంబుల్ భవత్పాలనా
వైశారద్యమునం గదా సడుచు నిష్వక్రంబులై మాకు ధా
త్రీశా నీసరి చెప్ప రాజసుతు లేకీ ధైర్యసంపన్నత. ౭౪.

చ. అని కొనియాడుచున్ సముచితాతిథికృత్యము లాచరించి వ
చ్చినపని యేమి నా నృపతి చేతులు మోడ్చి భవార్ణవంబునన్
మునిఁగెడుమానవుల్ నెడలి ముక్తికిఁ బోయెడిత్రోవ యెట్టి చె
ప్పవధరింపు నావుడుఁ దపస్వి మహేశ్వరుతోడ నిట్లనున్. ౭౫.

వి. అర్చనదానహోమాదులు ఫలకంబు లింద్రియనిగ్రహం బినుపచీల
యఖిలభూతదయాపరాయణత్వము లిపికాఁడు వైరాగ్యంబు గాలిచీర
ధైర్యంబు శుద్ధసత్త్వగుణంబు త్రోకులు మంచివారలతోడి మైత్రి సరపు
శీలంబు వడిపించుమాలిమి సంచలింపనిమానసం బది భరువు గాఁగ

జేసిన మురారిచరణరాజీవభక్తి గౌరవం బనుపేరోడ గలిగినేని
ఘోరభవసాగరము దాటి చేరవచ్చు మోక్ష మనుదీవి మానవాధ్యక్షతిలక.

క. కావున శ్రీహరిపదరా జీవద్వంద్వంబు సేవ చేసిన జనులే
కైవల్యరాజ్యలక్ష్ములతో విహరింపుదురు తప్పదు సుమీ యనినన్. 22.

గీ. అనఘు యేరీతి నారాయణాంఘ్రి పంకజములు గొలుతురు నావుడు సంయమీశ్వ
ర్యుండు భూపాల వినుపురంధ్రులుపురుషులు శ్రీహరిపదాంబుజములుభజించువిధము.

సీ. అబ్జభవాండమధ్యంబునఁ గలిగినబ్రహ్మాదిసురకదంబములు విష్ణు
వలనఁ బుట్టినవేదములు చాటి చెప్పు నన్నారాయణునిశాసనమునఁ గనక
గర్భదేహమున నావిర్భవించినపావకాశ్వి హైమవతీగజాననాహి
కార్తికేయాహిమకరమాత్మదుర్గాదిశాధీశహరిదండహస్తయద్ర
సోమపితరులు తమలోన మేమ మేమ దొడ్డవార మటంచు వాదునకుఁ జొచ్చి
గొదలు చేయంగఁ దా నొక్కరుండు పాయఁగిలివిచారించిదహనుండుపలికెనగుచు.

వ. మూఢులార వృథాకలహంబు మాని సకలాధికుండ నేన నన్ను సేవింపుఁడు మద్వి
రహితంబై బ్రహ్మదేహంబు నిలుచుట యెట్లు చూడుం డని వెడలిపోవ నప్పితామహు
దేహంబు కనుగంధక పూర్వప్రకారంబున నుండె నప్పుడు ప్రాణాపానస్వరూపం
బు లైననాసత్యులు వాక్స్వరూపం బైనగౌరియు నభస్స్వరూపం బైనవినాయ
కుండును ధాతుస్వరూపంబు లైనభుజంగంబులు నహంకారస్వరూపం బైనకార్తికే
యుండును జక్షుస్వరూపం బైనసూర్యుండును గామక్రోధాదిస్వరూప లైనమాత్స
కలు నైశ్వర్యస్వరూపం బైనదుర్గయు శ్రవణేంద్రియస్వరూపంబు లైనదిక్కులు
వాయుస్వరూపుం డైనకుబేరుండును మనస్స్వరూపుం డైనవిష్ణుండును ధర్మస్వ
రూపుం డైనయముండును గోపస్వరూపుం డైనరుద్రుండును దన్మాత్రస్వరూపు లైన
పితరులు క్రమక్రమంబున వైశ్వానరునట్లు పలికి వెడలి పోవ నప్పితామహు
దేహంబు షోడశాత్మకుండు నానందమయుం డైనసోముచేత నాప్యాయితంబై కను
గంధక పూర్వప్రకారంబున నుండిన విలోకించి పీతిహోత్రముఖక్షేత్రాధిదేవతలు
వైలక్ష్యంబునం బొంది సోమాభిధానుం డైనపరమేశ్వరు నుద్దేశించి దేవా పావక
ప్రాణాపానవాగంబరధాత్వహంకారనయనకామక్రోధలోభమోహామదమాత్సర్య
భూమికైశ్వర్యశ్రవణపవనమనోబుద్ధిరోషతన్మాత్రలు నీవ యట్లుగుట యెఱుంగక
యభిమానంబున మేము లేక నిర్వహింపఁ దని భవదీయదివ్యశరీరంబు విడిచి వెడలం
గుల మైతిమి మమ్ము నిర్మించిననీవ విగతప్రాణులం జేయక మన్నింపు మని నన్ను

తించిన నమ్మహాత్ముండు మిమ్ము వినోదార్థంబు కల్పించితి నింతియ కృతకృత్యుండ
నైతినాకు మీవలన నయ్యెడుకార్యం బేమి మీరు విచారింపవలవదు మూర్తామూర్త
రూపంబులు మీకు రెండేసి యిచ్చితి మూర్తరూపంబుల నవతరించి హవ్యవాహ
వాశ్వగౌరిగణపతిప్రభృతినామంబులం దాల్చి వర్తించి కడపట నావిగ్రహంబు
ప్రవేశింపుం డని వరం బిచ్చిన సంతసిల్లిరి నారాయణుమహత్త్వం బిట్టిది వారిల
జననంబును వారలభోజ్యంబులు వారలతిథులు వారల నర్చించువిధంబును రహ
స్యంబుగా వక్కాణింతు వినుము. ౯౦.

సీ. పరమాత్ముఁ డణువు నభస్స్వరూపంబు సర్వజ్ఞుండు నైననారాయణుఁడు
మొదలఁ దా నేకత్వమున వినోదము సల్పువో భోగకాంక్ష సంక్షోభితాత్ముఁ
డై నిల్వ భగవదాహ్వాయమహాసలిలంబు వెడలె వానీరంబు వికృతిఁ బొంద
నాలోలకీలాకరాళానలము సంభవించె నాదహనంబు వికృతిఁ బొంద
వాయువు జనించె నాగంధవహము వికృతిఁబొంద గగనంబు పుట్టె నీచందమున జ
లాగ్నిపవనాంతరిక్షంబు లవతరించె। కలయఁబడ నంత ననలంబు గాలి మూడి.

గీ. నీరు శోషింపఁ జేయఁగా నింగి విటిగె। నప్పు డప్పావకసమీరణాంబరములు
నాలుగును గూడి కఠినపిండతఁ వహించె। నట్టిపిండంబు పృథ్వీసమాఖ్యఁ దాల్చె.

గీ. వినుము నరపాల తత్పృథివికి జలాది। యోగకాఠిన్యమున గంధ మొకగుణంబు
కల్గి వాల్గింటిగుణములు కలయు గుణము। లైన సమకూఁటి నదియ బ్రహ్మాండమయ్యె.

సీ. ఆకాండభాండమధ్యంబునఁ బరతత్వమూర్తి విష్ణుఁడు చతుర్ముఖచతుర్భు
జంబులతోడఁ బ్రాజాపత్యరూపంబు ధరియించి సృష్టివిధానమునకు
వగఁ గాన లేక తీవ్రంబుగా రోషింప నారోషమున సహస్రార్చి యైన
భయదానలము పుట్టి బ్రహ్మాండము దహింప నజుఁడు వీక్షించి బ్రహ్మాండ మెల్లఁ
గాల్ప హవ్యంబు కవ్యంబు దాల్పు మనుచు। నాన తిచ్చినకతమున హవ్యవాహుఁ
డై మహత్తక నాబుభుక్షాతురత్వ। మడఁగుచందంబు చెప్పంగ నవధరింపు. ౯౯.

వ. అని విన్నవించినఁ బ్రసన్నుండై జగన్నాటకసూత్రధారుండు హవ్యవాహనా నీవు
యాజకదత్తదక్షిణల సంతృప్తుండవై దేవతలకుఁ దద్భాగంబు లిచ్చుచు దక్షిణాగ్ని
నామంబును సకలస్థలంబుల నాహవనీయంబులు వహించి తదంశంబులు సుపర్వ
లకు సమర్పించుచు నాహవనీయాభిధానంబును వివిధప్రాణిశరీరంబులు గృహంబు
లనం బరంగు నాగృహంబులకుం బతివై గార్హపత్యాహ్వయంబును నిన్ను నుపా
సించువిశ్వనరుల సద్గతిం బొందించుచు వైశ్వానరసంజ్ఞయు బలధనంబులకు ద్రవి
ణం బనుశబ్దంబు చెల్లుటఁ నాద్రవిణం బొసంగుచు ద్రవిణదాఖ్యయుం గలిగి విహ

రించు మని నియోగించె నృపాలా యింక విష్ణునివిభూతికథాప్రసంగవశంబు నం
దెడిమాహాత్మ్యం బెటింగించెద నాకర్ణింపుము. ౪౫

క. ఆవహ్ని సవినయంబున! దేవా యీ నాకు నొక్కతిథి తృప్తిచేఁ
గావించెద సంతృప్తి సదా విశ్వంబునకు నగిన ధాత సుముఖుఁ డై ౪౬.

సీ. నానాసుపర్వగంధర్వయక్షులకు వైశ్వానర ప్రతిపదావాప్తి నీవు
చేయుదు గాన నిచ్చితి ప్రతిపన్నామతిథి నీకు నాపుణ్యతిథిఁ బవిత్ర
హవ్యంబుచే నిన్ను యజియింప సంతృప్తిఁ బొందుఁ జరాచరభూతకోటి
యిట్టిపాద్యమి నెవ్వఁడేని భవత్ప్రీతిగా నిరభ్యవహారుఁ డైన ధేను
దుగ్ధమాత్రాశనుం డైన చోరకు నాక్షతార్థినకు ముప్పదాఱుమహాయుగములు
నాకసుఖమును వెనుక నర్థవపరీత! సకలభూచక్రపాలనైహికసుఖంబు. ౪౭.

క. అని పలుక బ్రహ్మశాసన!మున మెలఁగె హుతాశనుండు పురుషులకు వధూ
జనులకుఁ బ్రాతఃకాలంబున నీకథ వినిన సుకృతములు సిద్ధించుట. ౪౮.

సీ. భూప ప్రాణాపానములు దస్రులై జనించుట యింక వినుము న్నజుండు గనియె
సుతులఁ దొమ్మండ్రఁ దత్సుతులలోన మరీచి గనియెఁ గశ్యపుని నాకశ్యపప్ర
భాపతి గనియె భాస్కరులఁ బన్నిద్దఱి వాసుమానంబులు వత్సరంబు
వైధాత్యంతకుఁడు తదాదిత్యులు పన్నిద్దఱకుఁ బెద్దవాఁడు మార్తాండుఁ డతఁడు
త్వాష్టకన్యక సంజ్ఞ నుద్వాహమయ్యె! నవ్వీలాసిని యమయమునాహ్వాయములు
గలుగ కొడుకును గూఁతును గనియెఁ గని నిఁజేశ్వరునిమేనివెట్ట సహింప లేక. ౪౯.

శా. స్వచ్ఛాయక సుముఖిక సహస్రకరుఁ గొల్వం బెట్టి హేలావిహా
రేచ్ఛక గోడిగ యై యవాపిఁ జనియెక హేషల్ ఘనధ్వానముల్
దుచ్ఛం బాడ శకీరదీప్తినితతుల్ తోల్వానకాలంబుఁ జం
చచ్ఛంపాలతే నవ్వ నుత్తరకురుక్ష్మామండలీసీమకుక. ౫౦.

మ. నలినాప్తుండును రూపచేష్టల సవర్ణక సంజ్ఞఁ గాఁ నాతోఁ బో
పల భావించి సదానుకక్తి విహరింపం గొన్ని సంవత్సరం
బులకుక వానికి మందుఁడుం దపతియుం బుట్టంగ నాపిన్నపా
పలమోదం బలె సంజ్ఞ బిడ్డలయెడం బత్కుంబు గావింపమిక. ౫౧.

క. ఛాయం గనుఁగొని నాయం!బా యిటువలె నీకుఁ బత్నిపాతప్రుఁడేతల్
చేయక శిశువులపై ననఁ!గా యముఁ డేడ్చుచు సహస్రకరుతోఁ బలికెక. ౫౨.

శా. తండ్రీ సారెకు రువ్వు నాగ్రహమ్ముమోదం గన్నచే గాతిగా
గుండ్రాలం గొని దాయ గాక యటి నాకుం దల్లియే యెన్నఁడుక

బింద్రం జూచినజాడ నన్ను యముగట్ట బీకింప దంతంతకిం
బింద్రం బయ్యెం గసిండితోంత వలదా మీకు న్వీచారింపగన్. ౯౩.

వ. అని తనవైఁ గొండియము చెప్ప రోషసహర్షవిహర్షభూర్ణమాన
లోచనయై జముఁ జూచి పరేతభర్తవు గన్నబంచు ఘోరంబుగా శ
పింప బిడ్డనిఁ జేరఁ బిలిచి పశ్చాత్తుండు వచ్చి మీఁదట సమవర్తివై ది
గీశ్వరత్వంబు వహించెద వంచు నాశ్వాసించి తత్కాంత సంజ్ఞ గామి
మానసంబున భావించి మండిపడుచు, నోరిదుష్టాత్త జననిమహోగ్రకలుష
కృత్యమునిమిత్తమునఁ గ్రూరదృష్టితోడ, సంచరింపుము నీ వని శని శపించి.౯౪.

క. వంచించి ప్రాణవల్లభ, గొంచక తానుత్తరకుమారుఁబిఱిఁ బంచా
రించినగోడిగయ్యై వ, ర్తించువిధము యోగదృష్టిఁ దెలిసి కడవఁడ్డే. ౯౫.

క. పుంఖానుపుంఖరింఖా, సంఘాతవసుంధరారజమ్ములు చదలం
బేంఖోలింపఁగ సంభా, కంఖాణిం జేర నరిగి కామాతురతన్. ౯౬.

వ. పునఃపునఃప్రోథచలనంబునఁ దశనకిరణధాశథళ్యంబులు దశదిశావకాశంబులఁ బ్ర
కాశింప నిశ్వాసంబులు నిగుడ మెడసాచి కూణితదృక్కోణంబులతోడ వదనంబు
గదియించి నస చేసిన బిసరుహాప్తునింగా నెటింగి నిజాంతరంగంబునఁ గౌతుకంబు
దళుకొత్త నత్తతి నత్తసు వైనతత్తడిమత్తకాశినిం జిత్తజక్రీడావినోదంబునం గూడ
సూర్యవీర్యంబు రెండుప్రకారంబుల సంజ్ఞాగర్భంబునఁ బ్రవేశింప సద్యస్సమయం
బున నర్భకు లీడ్డ బాహిర్భవించి తండ్రికి సాష్టాంగంబు లెఱింగి తదీయనిర్దేశంబున
నొక్కపుణ్యప్రదేశంబునకుం జని నారాయణాత్తకుం డైనబ్రహ్మ నుద్దేశించి బ్రహ్మణే
బ్రాహ్మణప్రియాయ స్థాణవే మహాస్థాణవే స్థితిస్థాపకాయ పురుషాయ మహాపురుషా
య పురుషోత్తమాయ భూతాయ మహాభూతాయ భూతాధిపతయే సౌమ్యాయ మ
హాసౌమ్యాయ సౌమ్యాధిపతయే వైశ్యాయ మహావైశ్యాయ వైశ్యాధిపతయే రుద్రా
య మహారుద్రాయ రుద్రాధిపతయే విశ్వాయ మహావిశ్వాయ విశ్వాధిపతయే పక్షి
ణే మహాపక్షిణే పక్షిపతయే ప్రజాపతయే పరమేశ్వరాయ నారాయణాయ
నిష్క్రియాయ నిష్పంచాయ నిర్గుణాయ నిరపేక్షాయ నిరాశ్రయాయ నిరామ
యాయ నిరాలంబాయ నిరాచారాయ నిరాధారాయ నిరాలోకాయ విష్ణవే
నమో నమో యని బ్రహ్మోపాకస్తోత్రంబు ప్రాతఃకాలంబున జపింప దయాసంపన్నుఁ
డెన్నుండు ప్రసన్నుండై వానికి యజ్ఞభాగయోగ్యత్వంబును దేవసమానత్వంబును
సమస్తవస్తువేద్యత్వంబును హృద్యయాపత్వంబును గలుగ నిడియనాఁడు వరం

బిచ్చె నదిమొదలు గా నాశ్వి నేయులకు విదియ ప్రియదివసం బయ్యె నట్టివిదియం
బిష్టాహారులై సంవత్సరం బొకటి గడపినవారు సౌందర్యాదిగుణంబుల నాశ్వి నేయ
సన్నిభులై జనింతురు నరు లీచరిత్రంబు విన్న దోషనిర్ముక్తులు సుపుత్రయుక్తులు నై
సుఖియింతురు ధరిత్రీకళత్ర యింక వాక్కు గౌరియై జన్మించినవిధంబు వినుము.

సీ. మున్న సృష్టివిధానమునకు నుపాయంబు గానక కోపించి కమలభవుఁడు
తనకోపమున జనించినరుద్రునకు గౌరిహరికూర్మికుమారిఁ బెండ్లి సేసె
రుద్రుండు గౌరీసరోరుహపత్రాక్షిఁ గూడి వినోదింపఁ గొంతకాల
మునకు నాబ్రహ్మ రుద్రునిఁ జూచి ప్రజలఁ గల్పింపుము నీ వని పెక్కుమాటు
లాన తిచ్చిన నాకు మహాతపంబు। సలుపక ప్రజావినిర్మాణశక్తి చాల
దనుచుఁ గాండజలంబుల మునుఁగ గౌరితనువు నిజదేహమునదాఁచెధాతమతీయము.

క. మానసములోన నేడ్వురు। సూనుల నిర్మించె నాబుషులు వసుపశురు
ద్రానిమిషముఖ్యబహుసం।తానంబులఁ గనిరి దక్షుతనయలవలనన్. ౯౯.

ఉ. ఆయెడ నొక్కనాఁడు చతురాస్యుఁడు రుద్రవధూటి గౌరి మ
త్కాయములోన దాఁచుకొనఁగాఁ బనిలేదని దక్షుఁ జూచి వ
చ్చాయణి యై వసించెఁ దదగారమునం గడుగారవంబునన్. ౧౦౦.

క. భూనాథ యిట్లు గౌరి స।చానయనోత్సవము సేయఁ దనకూఁతులసం
తానము తామరతంపర।యై నెమ్మది నుండ దక్షుఁ డాహ్లాదమునన్. ౧౦౧.

క. పులకించి చూచి నాతన।యలయీబలఁగంబు చల్లనై వర్ధిలఁగా
వలె సధ్వరంబు చేసెద। నలినాసనునకు సమర్పణముగా ననుచున్. ౧౦౨.

వ. కృతనిశ్చయుండై మఱీచి బ్రహ్మగా నత్రి బ్రాహ్మణాచ్ఛంసిగా నంగిరసుం డాగ్నీ
ధ్రుండుగాఁ బులస్త్యుండు హోతగాఁ బులహుం డుద్గాతగాఁ గ్రతువు ప్రస్తోతగాఁ
బ్రచేతుండు ప్రతిహర్తగా వసిష్ఠుండు బ్రహ్మణ్యుండుగా సనకాదులు సభాసదులు
గా హిరణ్యగర్భం డధ్వైవతంబుగా నిజదౌహిత్ర లైనరుద్రాదిత్యాంగిరసప్రము
ఖులుం బితృవసుగంధర్వగీర్వాణాదులుం బూజ్యులుగా నాజ్యధారాపరంపరాభి
షేకజాజ్వల్యమానపవమానసఖశిఖాముఖచిట-చిటధ్వానంబులు మహేంద్రప్రముఖ
బర్హిర్ముఖాహ్వానంబులు భుజగరాజనిభవచోవిలాసభాజనసజ్జనపరస్పరాలాపంబులు
యాజకస్వాహాస్వధాకారకలకలాటోపంబులు బధిరితదిక్కులాపంబులై కొనసాగ
యాగంబు సాగు చుండ హవిర్భాగంబులు యథాక్రమంబున సమర్పించు

వేళ హేళిసహస్రసదుస్సహమహస్సనాథుండును సర్వజగన్నాథుండును సర్వవేదమయుండును సర్వజ్ఞానాశ్రయుండును సరోరుహభవాండమాలికాహారమనోహరగౌరీకుచస్పర్శియు ప్రత్యక్షదర్శియు భక్తమరుద్గ్రిండును నైనరుద్రుండు పదివేలవత్సరంబులు విశ్వనిర్మిమోష మహాతపంబు చేసి కాండసలిలంబు వెడలి. ౧౦౩.

క. జనసస్యనివహమృగనగ। వనవనధిసమేత మైనవసుమతిఁ గనియుఁ
మునిపక్ష్యమానదక్షు స। వనదేవాహ్వానమంత్రవైఖరి వినియుఁ. ౧౦౪.

క. నను మిగిలి జగతిఁ గల్పించినవాఁ డెవ్వఁడు నితాంతచిత్తాహమికఁ
నను మిగిలి యజ్ఞఫలము। గొనియెడువాఁ డెవ్వఁ డనుచుఁ గోపించుటయుఁ.

ఉ. అశ్రాత్యంతకఘోరమూర్తులు మహాహాలాహలజ్వాలధూ
మ్రశ్మశ్రుల్ భుజదండహిండితకుఠారప్రాసఖడ్గార్గళా
రశ్మివ్రాతముతోడ వెల్వడిరి రుద్రక్రూరగాత్రంబునఁ
గూశ్మాండాగ్నివతఃపిశాచగణరక్షోభూతవేతాళముల్. ౧౦౬.

క. ఈవిధమునఁ దనదేహము।లో వెలువడి వేలు లక్షలుం గోటులు భూ
తావళులు బహుముఖంబుల। సేవింపఁగ దక్షమఖవిజిత్వరబుద్ధిఁ. ౧౦౭.

సీ. ధర్మ మక్షుంబు నక్తందివములు చక్రములు సవనంబులు మూడు బరము
స్మృతులు పగ్గంబులు మీమాంస కేతువు పురుషార్థములు నాల్గు పూనుగాఁడి
పవమానములు నేమిరవము వేదములు తేజీలు త్రివృత్తులు చెర్లకోల
పరమవిజ్ఞానసంపద కూబరంబు హిరణ్యగర్భుండు సారథియు నైన
సకలవిద్యావినిర్మితస్యందనంబు। నందుఁ బ్రణవంబు గుణము గాయత్రి కార్ముకంబు సప్తస్వరంబులు నంబకములు। గాఁగ రుద్రుండు రథికుఁడై కదలెనంత.

క. నిశ్చేష్టితులై మునులు న।భశ్చరులు మ్రోదలుగా సభాజనములు చే
తశ్చాంచల్యమునం గడు। నాశ్చర్యము వడఁగ దక్షయాగములోనఁ. ౧౦౮.

గీ. రథికవర్యునిమూర్త్యంతరంబు గానఁ। దా నతనిఁ గూడె ననఁగఁ గృశానుఁ డాహ
సారథిముఖంబు సంభవస్థలము గానఁ। దా మతనిఁ గూడె ననఁగ మంత్రము లడంగె.

చ. అవి గని ఋత్విజుల్ విముఖులై సురలార బలోద్ధతుండు దా
నవుఁ డొకఁ డేగుదెంచె సవనంబున భాగము లాహరింప న
న్న విని చలాచలిఁ విబుధనాథులు దక్షునితోడఁ జెప్పినఁ
బవరము చేసి తద్దనుజుఁ బట్టుఁడు నావుడు వాయు సుగ్రతఁ. ౧౧౧.

చ. వెడవెడ నార్చుచుఁ దిశలు బీఁటలు వాటి నదల్చి రుద్రుపై
నడచిన నమ్మహారథుఁడు నవ్వుచు భూతపిశాచకోటిఁ జూ
చుచుఁ జని వేయఁ జొచ్చెఁ దపసుల్ ధరణిం బడి బాతళింపఁగా
ముడుసులు గుండ్లు దుండ్లు శవముల్ పుటియల్ పటియల్ ముఖస్థలిఁ. ౧౧౨.

క. ఈచందంబున భూతపిశాచంబులు వైవ దేవసైన్యంబులు సా
రాచములు ముంప భూతపిశాచములుం దఱుమ దేవసైన్యము విఱిగెఁ. ౧౧౩.

క. విఱిగినఁ గని మఖశాలకు నుఱికి వసుంధర వడంక నొండొరుఁ గడవం
బఱచుమఁ బండులు పటుపటఁ గొఱుకుచు నారుద్రసైనికులు ధైర్యమునఁ. ౧౧౪.

సీ. స్రుళ్యంబులు నఱకి యూపంబులు గూల్చి సోమము గ్రోలి కృష్ణాజినములు చించి
మునులభార్యల దోఁచుకొని పురోడాశంబు మెక్కి వేదులు గొఱి చక్కలాడి
హోమకుండములు నిర్ధూమధామంబులు గావించి పశువుల గావు వట్టి
స్రుక్కులు విఱిచి బుత్విక్కుల బాధించి సదమదంబుగ సభాసదులఁ దోలి
సవనవాటంబు నగ్గుచూచంబు చేసి యింద్రు లోపలఁ గాన మేసంది గొంది
నడఁగెనో చూడుఁ డాసోమయాజిగాని యనుచుఁ బరువులు పెట్టుచో నమరవరులు.

క. ఆహవసన్నాహప్రతిభూహుంకారములు నిగుడఁ గోష్ఠేయకరా
భాహతుల భూతబలసందోహంబులమోదఁ గవిసి నొప్పించుటయుఁ. ౧౧౫.

వ. రుద్రుండు రౌద్రసమున్నద్రుండై మరుద్రాజి నాజిం బడలువఱచి మెఱుంగు మెఱి
చినచందంబున నిజస్యందనంబు మెఱయ నెఱయం బరాక్రమించి మించినం గని
భగుండు దిగిభంబులు వెగడుపడువ నార్చి యెదిర్చి వేర్చిన వానికన్ను కార్చిచ్చు
వంటిశరంబునం బోకార్చి తల్పహోదరుండు భుజదండపుండలీకృతకోదండపరి
షుండు పూషుండు ధట్టించి కిట్టిన మిట్టకోలలఁ దొడిగి వానిపండ్లు డుల్లనేసి బోసిం
జేసి హెచ్చుటయు నొచ్చి వియచ్చరులు విచ్చి భయపలాయమాను లైన మగుడ
వారి నాలంబునకు నూలుకొలిపి కట్టినపచ్చపట్టుదట్టిచెఱంగులు రిఁగులువాఱ భుజా
ర్గళచతుష్టయంబున శంఖచక్రగదాశార్ఙ్గంబులు పట్టి వినతపట్టి నెక్కి మారొక్కని
జనార్దనుండు నారాయణాస్త్రంబు ప్రయోగించినఁ గపర్ది పాశుపతాస్త్రంబు
వఱపె నిట్లు హరిహరముక్తంబు లైనదివ్యశరంబులు పరస్పరజిగీషామర్షంబున వర్ష
సహస్రంబులు సమరంబు సలుపుచు నప్రతిహతప్రభావంబున. ౧౧౬.

సీ. ధరియించె నొకటి సుదర్శనచక్రంబు కొనియె ముష్టోములకుంత మొకటి
కాంచనచేలంబు గట్టె నొక్కటి గవ్వె నొకటి చాఱులవన్నె మొకముతోలు
కాస్తుభరత్న మొక్కటి పూనె గాలిమేఁతలకడియంబును దాల్చె నొకటి
లేలిహానారి దువాళించె నొక్కటి తొడుకుబాబా నెక్కి తోలె నొకటి
మకుట మొక్కటి సవరించె నొకటిజడలు ముడిచెనొక్కటి మెఱసెనంబురుహనేత్ర
ముల నొకటి జేసికన్నుల నిలిచె శంఖ మొకటిపూరించె డమరుగంబొకటిద్రిప్పె.

క. అప్పుడు సమీపంబున నున్నపంకరుహసంభవుండు నారాయణపా
శుపతాస్త్రంబులు వీక్షించి పెట్టయెలుంగునఁ బ్రశంస చేయుచుఁ బలికెన్.

కా. ఓహో యాగతిఁ బోరఁగా సకలలోకోపద్రవం బయ్యెఁ జొ
ఱి హంకారము మాని పూనుఁ డిఁక శాంతిఁ మీరు మీలోన నే
లా హింసాపరతంత్రబుద్ధి హరియుద్రాస్త్రీవతంసంబులా
రా హేరాళము వెళ్ళెఁ గాల మని చేర స్వచ్ఛి ప్రార్థించినఁ. ౧౬౦.

సీ. ఆయుద్రనారాయణాస్త్రద్వయంబు శాంతి వహించుబయు భారతీవరుండు
శంకరాంబురుహలోచనుల నిరీక్షించి హరిహరులార చరాచరప్ర
పంచరక్షణము గావించుఁడు మీ రంచు వచియించి సర్వగీర్వాణులార
క్రతువుల మొదలిభాగము రుద్రయోగ్యం బటంచు వేదములు ఘోషించుఁ గాన
దొలుత యజ్ఞాంశమిచ్చిరుద్రునిపరాక్రమంబుగొనియాడిసత్కృపామహిమగాంచి
బ్రతుకుఁ డనవుడు వారలు పరమభక్తి యుక్తి దండప్రణామంబు లొసఁగి నిలిచి..

రగడ. రుద్ర జగద్రక్షా దాక్షిణ్య కారుణ్యసుధారసపూర్ణపృగంచల
భద్రగుణైకాశ్రయ మధ్యందినభానుసహస్రసమానతనుప్రభ
ఖట్వాంగకురంగకపాలత్రిశిఖప్రముఖవిభాసిభుజామండల
పట్వాపకలాపగూఢపాత్పరివృఢహారధురంధరకంధర
కంఠేకాల మదావళదనుజాభిర్వగర్వ లేఖానిర్వాపక
కుంఠీభూతత్రిపుర ధాతృవైకుంఠాదిసుపర్వస్తుతవిక్రమ
ఫాలాంబకపావక చుంబితరతిపతి భస్మస్థాసకవక్షస్థ్సల
బాలసుధాకరకోరకితజటాపటల భగాక్షిపాపనకరణర
పోషితభక్త చపేటనిపాతితపూషదంద దంతురితరణాంగణ
యోపాయితవామశరీర మహాయోగిహృదయపుష్కరపుష్పంధయ
ప్రధ్వస్తాధ్వర బహువిద్యామయరథబద్ధచతుర్వేదతురంగమ
సాధ్వసదాయికఠోరదంష్ట్రికచకచకశోభ్రామేడి తాట్టహాస
వెంగలిదక్షునిఁ గూడినకతమున విజ్ఞానము చెడి పశువుల మైతిమి
గంగాధర వేయేటికి నీభారము మనుపంగా నొచ్చినవారము
జగదుత్పత్తిస్థితిలయములు నీకాసనమున వర్తిలు సంతతమును.
నిగమోక్తప్రథమాంశము గొని మన్నించి యజ్ఞ మీడేరఁగఁ జేయుము. ౧౬౫.

మానిని. అంచు మహేంద్రముఖామరపుంగవు లంగములం బులకాంకురముల్
ముంచుకొనం గరముల్ నిటలంబుల మోపుచు భక్తిసమున్నతిఁ బ్రా
ర్థించిన వారలదీనత మాన్పఁగ దేవుఁడు చల్లనిచూపుల వీ
క్షించి సుధాపరిషిక్తమృదూక్తినిశేషము దోఁప వచించెఁ గృపన్.. ౧౬౬.

సీ. వాసవప్రముఖదేవతలార ప్రథమాంశమునఁ దృప్తి పొందె నామనము దక్షు
మఖము ధన్యత వహింప ననుగ్రహించితి భగులోచనముఁ బూషుపండ్లు మున్ను
వలె నుండఁ జేసితిఁ గలనిలో మత్ప్రితాపంబు గనుంగొని పశువులై చ
రించినమిమ్ముఁ బాలించి విజ్ఞాన మిచ్చితిఁ గాన నేఁ బశుపతి సమాహ్వా
యమున విహరింతు నీదినం బాది గాఁగ। శాంతులై భూతిరుద్రాక్షజటలతోడఁ
బాశుపతదీక్ష ననుఁ గొల్చుభక్తవరులు। మోక్షలక్ష్మీవధూరత్నమునకు వరులు.

క. అని గీర్వాణులతో మఱ్ఱన నానతి యిచ్చురుద్రునకు వాక్పతి ద
క్షునిసుత గౌరి జగన్మోహిని గుణవతిఁ బెండ్లి చేసి యిట్లని పలికెన్. ౧౩౫.

వ. దేవా యీవామక్షేత్ర జగజ్జనయిత్రి మత్తకీరవాణి రాణి గా నిజప్రభావసకల
గిరిపరిహాసం బైనకైలాసంబు నివాసంబుగా వాసవప్రభృత్యాదిత్యులు భృత్య
లుగా నస్మదాదులకుఁ బూజ్యుండవై లోకైకసామ్రాజ్యవైభవంబు లనుభవింపు
మని తదనుమతంబున దక్షప్రముఖులు గొలువఁ బ్రాజాపత్యపురంబునకుం జనియె
నిట నిటలాక్షుండు దాక్షాయణిం దోడ్కొని మహాప్రమథగణంబు భజింప రజ
తాచలంబునకు విజయం చేసె నని వరాహదేవుండు చెప్పినఁ గుంభినీరంభోరువు
మీఁదటివృత్తాంతం బానతి మ్మని విన్నవించిన. ౧౩౬.

శా. ఏణీదృక్చకరాంక సాల్వనరసింగేంద్రానుకంపాసరి
ద్వేణీవర్ధితకీర్తికల్పక చతుర్వేలాసమావేల్లిత
క్షోణీభారభరాణదక్షిణభుజా కుంభీనసాధ్యక్షుగీ
ర్వాణీసంతతగీయమానరణదుర్వారప్రతాపోదయా. ౧౩౭.

క. నిర్ధ్వస్తసకలకలుష ముహుర్ధ్వనితవరూధినీమహోగ్రపటహభి
న్నోర్ధ్వాండ చక్రవాళబహిర్ధ్వాంతపరంపరాసుహృత్కీర్తివిభా. ౧౩౮.

పంచచామరము. కుఠారశూరవారకంఠకుంఠనైకమర్మక
ర్తరీధరీ శౌరిభక్తిరక్తియుక్తిఫల్గుణా
శరీరిభూవరాసువాతజాతవేదిగూఢపా
త్యకారికా కఠోరదోరఖర్వగర్వధూర్వహా. ౧౩౯.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినందినం
దిసింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభి
ధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ
ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహా
ప్రబంధంబునఁ బంచమాశ్వాసము.

శ్రీ

వరాహపురాణము.

షష్ఠాశ్వాసము.

క. శ్రీహితనిశాంతపదకట। కాహితహరినీలపుత్రికాకారతృణ
గ్రాహితరశాయమానమ। దాహితభూకాంత యీశ్వరాధిపునరసా. ౧.

వ. అవధరింపు మవ్వారాహదేవుండు భూతధాత్రి కిట్లనియె నట్లు ఖండేందుశేఖరుండు వెండికొండకు విజయం చేసి కొంతకాలంబు వినోదింప నొక్కనాఁడు గౌరి తన మనంబున. ౨.

సీ. తండ్రి దక్షుండు చిత్తంబున ననుఁ గలకాలంబు రిపుభార్యగాఁ దలంచి
గారవింపక మానునో రమణుండు రుద్రుండును శాత్రవదుహిత గాఁగ
భావించి విశ్వసింపక మానునో నాకుఁ గడవంగరాని దుందుడుకు పుట్టె
నీరీతిఁ బుట్టినయింటికిఁ జొచ్చినయింటికి నెప్పుడు నెరపరంబు
సేయుకాయంబుతో నుంట సిగ్గు గాదె। వేయునేటికి దేహంబు వేఱ తాల్చి
తపమునఁ బ్రసన్నుఁ గావించి తరుణహిమక। రార్ధమౌళికి నిల్లాల నగుదు ననుచు.

చ. హేమధరణీధరంబునకు నేగి తపం బొనరించి పైట్టకా
లమునకు యోగవహ్నిశిఖలం దనువల్లిక వేల్చి తన్నగేం
ద్రమునకు మేనకాసతికి నందనయై సరిలేనిరూపచా
రిమ కొనసాగఁ దా నుమయుఁ గృష్ణయు నాఁగ ధరించె నామముల్. ౪.

గీ. ఆకుమారి పరంజ్యోతి నైననాకు। మ్రోల నేటికిఁ బెట్టికి ముగ్ధ లనుచు
నగువిధంబునఁ బొదుగుళ్ళనడుమ నగుచు। నుండు మందిరదీపికాజ్యోతిఁ జూచి.

క. అక్కుధరపుత్రి నాకుఁ। ముక్కంటికి వేఱు లే దనుచుఁ దెలుపుటకుఁ
మిక్కిలికను దాల్చినగతిఁ। జక్కనిరాకేక నెన్నొసల ధరియించెఁ. ౬.

గీ. అష్టమహాశక్తి రత్నపుబొమ్మరిఁడ్లఁ। బేర్చుఁ బన్నాదుదొంతుల బిసరుహాస
నాండభాండంబు లీరీతి నుండ దొంతి। పేర్చు నని లోకములకుఁ జూపెడువడువున.

గీ. ఆయిగురుటాకుబోఁడి నామాయ నిట్లు। పడుచు లేచుచు నుందురు పద్మసంభ
వాదు లని తెల్పు తెఱఁగున హస్తచాతు। రీధురీణతఁ గందుకక్రీడ సలుపు ౭.

చ. అతివిశదప్రభావిలసనాస్పద మైనపదాంగుళీనఖ
ప్రతతి వెలుంగు నాహిమధరాధరపుత్రికిఁ బద్మనేత్రకున్
గతజననంబునం దమకు గాదిలిసోదరి గాన భక్తితో
సతతముఁ గొల్వ దక్షతనుజాతలు తారలు వచ్చెనో యనన్.

క. అంబుజభవాదివిబుధగణంబులదొడ్డతన మెల్ల నాకు వెనుక త
ధ్యం బని చూపె ననంగా। బింబాధర దొడ్డతనము పిఱుఁదునఁ దాల్చెన్. ౧౦.

క. ఆకన్యారత్నంబు నిరాకాముం డైనశివుని హృత్తినతనమా
యాకళనందము దోపఁగ। నాకాశమువంటినడుము నారు వహించెన్. ౧౧.

క. కాఠిన్యము దోరంతర। పీఠం బూర్ణంబు లైనపృథుకుచముల నా
పాఠీననయన దాల్చెం। దాతేవం దండ్రిగుణము దాల్చినభంగిన్. ౧౨.

గీ. ఆసతి ధరించె శక్తిత్రయప్రభావ। భావములతోడ విహరించుపరమశక్తి
నే ననుచుఁ దెల్పునగతి మోవి నీక్షణముల। నెఱుల నరుణిమ ధవళిమ నీలిమయును.

క. ఈరీతి గోత్రకుధరా। గారంబున శైశవంబు గడపి క్రమమునం
దారుణ్యము నైకొని జగ। దారాధ్య మృగేంద్రమధ్య హైమవతి మదిన్. ౧౪.

క. కనకధరాధరచాప్రఁడు। తనపతి గావలె ననుఁచుఁ దలపోసి మహా
వసమునకుఁ జనియె జననీ। జనకులయనుమతిఁ దపంబు సలిపెడుకొఱకున్. ౧౫.

సీ. చని పూగపున్నాగసాలరసాలాదిసాలరమ్యప్రదేశముల నిలిచి
కందక పాటలగంధి గావునఁ దీవ్రతాపురామోషనిదాఘవేళ
కొంకక క్రొమ్మెఱుఁగుంబోఁడి గావున జాతనిర్జాతజీమూతవేళ
వందక శీతాంశువదన గావున దీర్ఘయామినీఘోరనీహారవేళఁ
దపము గావింప వెడలె పత్నీరసహస్రములు మహాదేవుఁ డంత నాభూమిధరకు
మారి గౌరి ననుగ్రహింపంగఁ దలఁచి। తొంటితనలాంఛనంబులు తొలఁగఁజెట్టి.

సీ. అనవరతస్నానమునఁజేసి కలయ నంతట వండువట్టినతల వడంక
సారెకు-నుష్ణించి నీరగ్రమ్మెడు నేత్రములమీఁద నగసినబొమలు వ్రాలఁ
గడుపెద్దమొముకలు గానంగ వచ్చిలోమ్మున దొడ్డజన్నిదంబులు చలింప
త్రోళ్ళు వ్రేలాడెడుతుంటిపై బ్రహ్మకమ్ములచింపిదోవతి ముటీకి వలవ
ముసలి బ్రాహ్మణుఁడై వేదములు చదువుచు। నలసి నిలుచుచుఁ దానడుగదుగునకును
దడఁబడిపడుచుఁ బార్వతి దాయ వచ్చి। యీరెలుంగున దీవించి యిట్టు లనియె.

క. శ్రీశైలంబున సేతుబంధమునఁ గాంచిం గుంభకోణంబునఁ
గాశిఁ మందరఁ గాళహస్తి నీక లెక్క ల్వోట్రుఁగా నేల నా

నాశైవస్థలులక్ వసించితిమి కాంతా నిన్నుఁ బోలంగ రా
కాశీతాంశునిభాస్యలం గనము లోకఖ్యాతశీలంబునక్. ౧౮.

క. నాపత్ని నిర్నిమిత్తము, గోపించి తొలంగి పోవఁ గ్రుస్సి మనస్సం
తాపంబుతోడ వెదకుచుఁ, బ్రిపాటున నిన్నుఁ గంటి భాగ్యముకతనక్. ౧౯.

సీ. ఆఁకలి గొన్నాఁడ నశనంబు వెట్టిఁపు మది నన్ను బ్రాహ్మణమాత్రుఁగా వి
చారింపకుము విను శ్రౌతకర్మమును దక్షత వహించినప్రతిస్పర్ధి విఱుగ
దట్టించి నాల్గువేదములు విభాళించి బ్రహ్మ రథం బెక్కి బహువిధాధ్వ
రాగ్రపూజనము పరిగ్రహించినజగజ్జెట్టి యోగ్యుఁడ నిన్ని చెప్ప నేల
నాకు నొకనికిఁ బెట్టు ముల్లోకములకుఁ, దృప్తి గలుగు నటన్న గిరీంద్రకన్య
భూనిలింప ఫలంబులు గాని యిచట, నశనము గడింప రాదు నీయడుగులాన.

క. కానఫలాహారముఁ గొనఁగా నీచిత్తమున వేడ్క గలదేని గృత
స్నానుఁడవై రమ్మన నాహా నావాంఛితము సఫల మయ్యె నటంచున్. ౨౧.

శా. పట్టెక్ గట్టదరిక్ మహోమకర మబ్రహ్మణ్యమై దా నసుం
బట్టన్ బూయక యుండ రమ్ము విడిపించక్ గట్టుకో కీర్తికిక్
బట్టంబుక్ సుకృతాత్మరాల భువనప్రఖ్యాతిగా నంచుఁ గూ
వెట్టక్ వించు నమఃశివాయ యని భూభృత్కన్య వై యూకొలిక్. ౨౨.

క. పితృభావన హిమవంతునిఁ, బతిభావన శివునిఁ దక్కఁ బరు నంటనినే
నితనిభుజాదండము పట్టి తిగువఁగా నెట్టు లోర్తు డెందము గలఁగెక్. ౨౩.

గీ. అయిన నితనికరస్పర్శనాపయశము, మాన్పుకొనవచ్చుఁగాని బ్రాహ్మణుఁడుమొసలి
బారిఁ బడి చావఁ గావనిపాతకంబు, మాన్పుకొనరాదు జన్మజన్మముల ననుచు. ౨౪.

క. వలిచనుగుబ్బల ననువఱ్ఱలచేలము జాఱ నడుము గడగడ వడఁకక్
గలకంఠస్రుతి గెలిచిన, యెలుఁగున బ్రాహ్మణున కభయ మిచ్చుచుఁ బలుచెక్.

గీ. పలుచి పార్వతి పరమకృపారసంబు, భయరసంబు మనంబులోపలఁ దొలంక
గంగదరి ద్రొక్కి నిలిచి తత్కపటవిప్రు, పాణి కరపల్లవంబునఁ బట్టి తిగువ. ౨౫.

మ. కులకాంతాకరసంగమంబు మటియుం గొంచాఁక నాకాంక్షఁ నే
యులలాటాక్షుని సమ్మతిక్ మొసలి నిమ్మోదప్రవాహంబులో
పలికిక్ రాఁ దిగుచుక్ మరుత్తటిని సాపత్న్యంబునం బార్వతీ
లలనం గైకొన నీక వల్లభునిఁ గేలం బట్టుచందంబునక్. ౨౬.

క. ఈపగిది మొసలి పలికిన, లోపలికిక్ దిగువఁ దా వెలుపలికిఁ దిగువక్
బాపనిఁ గొంతపడవు మే, నాపుత్రిక తిగిచి తిగిచి నాఁటినవగలక్. ౨౭.

చ. బరవస మైనయాతనివిపద్దశ యేగతి మాన్పుదుం గటా
హరహర యంచుఁ బల్కుటయు నవ్వచనధ్వనికంటె మున్న శం
కరుఁడు నిజాకృతి న్నిలిచె గంధగజేంద్రముతోలు మోళి పె
న్నురువులజాలు పాపమొలనూలు సితాంగముడాలు మీఱఁగన్. 29.

సీ. ఆవేళ గిరిజ దా నాదిజన్మంబునఁ గొలఁగి యొంతెంచుట దలఁచి వాన
నానాబ్జము వంప నభవుండు నవ్వుటాలకుఁ బల్కఁ గోకిలాలాప నన్నఁ
జెట్టపట్టక వృథ సేయకు మన్నఁ బన్నగహార ఘోరకాననములోనఁ
దపము గావించుట ధవునిఁగా నినుఁ గోరి కావున నది వృథ గాదు వినుము
విన్నవించెద నొకమాట నన్నఁ గన్నతండ్రి నీహారనగరాజు ధారవోసి
యీ నిఖిలలోకవిదితంబుగా ననూన వైభవంబున వచ్చి వివాహ మగుము. 30.

వ. అని సవినయంబుగా ననునయాలాపంబులు పలికి చిట్టకాలకుఁ జెట్ట వట్టి విడువని
గట్టువిలుకాని నెట్టకేలకు నొడంబఱచి తదనుమతిం బార్వతి పుట్టినింటికిం జనియె
ముక్కంటియు నిజనికాంతం బైనరజత సానుమంతంబునకు విజయం చేసె నట్లు
పుట్టినింటికిం జని తనకావించిన ఘోరతపఃప్రభావంబునకు మెచ్చి కృపాసము
ద్రుండు రుద్రుండు ప్రత్యక్షుంబై పలికినచందంబు సమందాక్షుంబుగా మందమం
ధాక్షరంబుల నుమాకాంత హిమవంతునికి విన్నవించి జనక కనకధన్యుండు వేను
కటిజన్మంబున మత్ప్రాణవల్లభుండు గావున నది యొతింగించితి మీఁదటికర్త
వ్యంబు మీక తెలియు నన్న నన్నందనిం జూచి నిజాంతర్గతంబున నేఁడు నాజీవ
నంబు పావనం బయ్యెఁ బొమ్మంచు మంచుగుబ్బలిరాచవాఁడు పరమానందబాష్ప
మకరందతుందిలనయనారవిందుండై. 31.

క. ఎల్లజగంబులు నేలిన హల్లకహితజూటుఁ డల్లుఁ డయ్యెడు నఁట నా
యిల్లు వెలసె లోకంబులఁ దల్లీ రుద్రాణి యెట్టిధన్యుఁడ నొక్కో. 32.

గీ. పరమపావని విశ్వప్రపంచజనని వైననినువంటికూఁతును గాన లేరు
గాన నానాసుపర్వులలో నపత్యవంతు లెవ్వారు నాయాడువారు గారు. 33.

మ. అని గౌరీరమణీశిరోమణికి నాహ్లాదంబుగాఁ బల్కి వే
చని లోకైకపితామహుఁ నలువ నాస్థానంబులో నుండఁగాఁ
గని దేవా శశిఖండమౌళికి నుమం గల్యాణి నాకూర్మినం
దన నీ నాత్తఁ దలంచి దేవరకు విజ్ఞాపింప నేతెంచితిఁ. 34.

క. నావుడు సంతసమున వాణీవిభుఁ డిది మంచితలఁపు నీహారగిరీం
ద్రా వివిధామరసహితుఁడ వై వచ్చెదఁ బెండ్లి చూడ నాయతపడుమా. 35.

క. అని వీడుకొలుప నబ్జా
సనుశాసనమున నగాగ్రసరుఁ డింటికి వ
చ్చి నిజపురము శృంగారిం
చి నిరాఘాటప్రమోదచిత్తముతోడన్. 3౬.

సీ. స్వస్తి సమస్తభవ్యగుణసంపన్నుఁ డైనతుహారపర్వతనాయకుండు
స్వస్తి సమస్తదివ్యగుణసంపన్ను లైననిషధవింధ్యమందరసుమేరు
దర్దురగంధమాదనమాల్యవత్పారియాత్రలోకాలోకచిత్రకూట
మలయప్రముఖబాంధవులకు సంప్రీతిఁ బుత్తెంచినశుభలేఖ దేవదేవుఁ
డైనశివునకు మనగౌరి నాదిశక్తి నిచ్చుచున్నాఁడ మీరలు వచ్చునది వి
వాహమున కంచు లేఖలు వ్రాసి పంప వారు నాకారములు దాల్చి వచ్చి రపుడు.

క. వేగవతీయమునాగం
గాగోదావరులు మొదలుగాఁ గలనదులున్
సాగరములు భూరుహలతి
కాగుల్మము లవయవములు గైకొని వచ్చెన్. 3౭.

వ. ఇట్లు వచ్చినచుట్టంబుల యథోచితప్రకారంబుల గారవించి మంచుగుబ్బలి రాచ
వారు తనకు సహాయులై విహరింప బ్రహ్మాండంబు చవికెగా నక్షత్రపథంబు
ముత్యాలమేలుకట్టుగా మేదిని వేదిగా దిగంతశుండాలంబులు పూజెకుండలుగా నవ
ద్వ్యయద్వీపంబులు జాజాలపాళికలుగా జలనిధానంబులు కలశంబులుగా దివా
కరులు దివియలుగా సుధాంశుండు గడియారంబుగా మేఘుంబులు వాద్యంబులుగా
వివాహంబు సేయ నాయత్తపడి పెండ్లికొడుకుం బిలువం బంచిన మందరం బమంద
రయంబునఁ గైలాసంబునకుం జని కింకుర్వాణసర్వసుపర్వ శర్వం గని సాష్టాంగ
దండప్రణామంబు గావించి దేవా వైవాహికముహూర్తం బాసన్నం బయ్యె విచ్చే
యు మని విన్నవించిన నన్నీలకంధరుండు నిజవివాహవృత్తాంతంబు నీరజాసను
వలన మున్న విని సమ్మతించినవాఁడు గావున గమనోన్ముఖుం డై.

సీ. రింగులు వాఱ గైరికపుగింటెంపుఁబచ్చడము గటిప్రదేశమునఁ గట్టి
పాటలరుచుల సౌభాగ్యంబు చూపురత్నవిభూషణములు గర్ణములఁ దాల్చి
ధవళితరచ్ఛాయ నవకంబు లైనపచ్చసరాలు విపులవక్షమున వైచి
కపిలజటావల్లికలలోన పెక్కుదోయములక్రొవ్వి రులమాల్యములు ముడిచి
ఫాలఫలకాగ్రమున శరత్కాలచంద్రకాంతి మించుననంగరక్షాతిలకము
తీర్చి పావనభస్మంబు తేజి నెక్కి వనరుహభవాదిగీర్వాణవరులు గొలువ. ౪౦.

గీ. రాజరాజసఖుఁడు రాజసంబున శైలరాజరాజధాని రాజమండ
లాధరోధిరత్నహర్మ్యస్థలబహువిధానిగుప్తనవనిధానిఁ జొచ్చి. ౪౧.

క. నిక్వాణంబులఁ జరణప్ర
దాక్వంగదభూష లడర ధరవల్లభసౌ
ధక్వంగణభాగంబున
శాక్వరపతి డిగ్గి సురలు సాహో యనఁగన్. ౪౨.

గీ. అవసర మేతెంగి యతు నాయకుఁడు మెలపు తోడఁదొడిగింపరత్నపాదుకలు మెట్టి
వజ్రికైదండఁ బట్టి వివాహవేది కడకు విచ్చేయుచో నంతకంటె మున్న. ౪౩.

సీ. కట్టినచీనాంశుకంబు శంబరవైరిగద్దియగవిసెనఁ గడవనాడ
నెరవినగొజ్జంగివిరులు గాళిందిలోపలిఫేనలవములఁ బరిహసింప
తీర్చినకస్తూరితిలకమ్ము విరిదమ్మి వ్రాలినమత్తాలి గేలి సేయ
వైనమణిహారవల్లులు మేరుశృంగంబుల మీఁదిచుక్కల జయింప
పార్వతీకన్యఁ గైసేసి భారతీర మాశచీముఖ్యదేవతామానవతులు
తోడుకుకొని తేర శివునకుఁ దుహినధరణి ధరవచేణ్యుండు విధ్యుక్తి ధారవోసె.

ఈ. హాటకగర్భఁ డట్టిసమయంబున మంత్రము చెప్పఁ బార్వతీ
పాటలగంధికంధరముపై నిజబాహుల రోమహర్షముల్
మాటికిమాటికి న్దొలవ మంగళసూత్రము గట్టె నాజగ
న్నాటకసూత్రధారుఁడు ఘనధ్వని మ్రోయఁగ దివ్యదుందుభుల్. ౪౪.

సీ. ఉమరోమరాజితో నొరసి కీడ్పడినచందమున భూషాహులు తలలు వంప
దుర్గ నేత్రంబులతో మాఱుకొని తిరస్కృత మైనగతిఁ జేతఁ జింక బెదర
చండికిఁ గోసలితో జగడించి విటిగినచాడ్పున శశిరేఖ జడలు దూర
కృష్ణ పెన్నెఱులతో నెదిరి వీఁగినవిధంబున గళచ్ఛవి భూతిపూఁత నడఁగ
భాగనేపంబున మాటికి మొగము ద్రిప్పి వామదేవుండు వామపార్శ్వమున నున్న
నగ్రమవదనసరోజ నన్నగతనూజ నానఁ జూచుచు హోమకృత్యంబు నడపె.

క. ఆడిరి రంభాదులు గొ, యూడిరి సారణులు చేరి హాహాహూహూల్
పాడిరి మేలంబులకుఁ, గూడిరి గీర్వాణకుథరకులములచెలువల్. ౪౭.

వ. ఇత్తెఱంగునఁ గుఱంగాంకశేఖరుండు సాంగంబుగా సర్వమంగళకళ్యాణం భవ
ధరించి యీదంపతులు చరాచరప్రపంచంబు రక్షింతురు గాక యనుచు దీవించిన
విరించి బహూకరించి సనకసనందనసనత్కుమారాదిమహామునుల సంభావించి
దేవతల మన్నించి హిమవన్నగచక్రవర్తి సన్మానించి వారల వీడ్కొలిపి పార్వతీ
సహితుండై కైలాసంబునకు విజయం చేసె వసుంధరాధీశ్వర యివ్విధంబునఁ
బితామహదక్షతుహినక్షోణిధరంబులవలన గౌరికిం గలిగిన జనత్రయంబు సురా
సురలు నెఱుఁగరు నీకు వినిపించితిని హైమవతివివాహంబు తదియనాఁడు గావున
నవ్యాసరంబునఁ గథాశ్రవణపూర్వకంబుగా నుపవాసంబు సలిపిన నుప్పిడి చేసిన
నారీనరులకు మనోరథంబులు సిద్ధించు నింక నాకాశంబు వినాయకుండై జన్మించిన
చందంబు వినుము. ౪౮.

సీ. మున్ను గీర్వాణులు మునులు సుధర్మాసభాసీనులై సచరాచరముగ
శిష్టజనంబులు చేయుకృత్యములు నిర్విఘ్నంబులై చాగురీతి దష్ట
మతులు గావించుకర్మములు నిర్విఘ్నంబులై నడుచుట మాన్పఁగా నుపాయ
మెద్దియో యంచు నూహించి మహోగ్రకల్మషకరిహరికిఁ గైలాసగిరికి
నరిగి పరమేశ్వరునకు సాష్టాంగదండములు సమర్పించి శంకర పురనిశాచ
రావరోధవధూకంతహారహరణ కరణచణబాణ ధూర్తులకార్యమునకు
నంతరాయంబు పుట్టింప నవధరింపు. ౪౯.

క. అంచు నుతియించుటయు శివుఁ డించుకవడి యెప్ప వాల్ప నెఱుఁగక యెదుటఁ
జంచలత లేనితొలకరి చంచలవలె నున్నశైలసంభవఁ జూచెఁ. ౫౦.

క. చూచి విసర్జితపరవీక్షాచింతకుఁడై తదీయసౌందర్యసరో
వీచికలలోన మునుఁగుచు లేచుచు నిజహృదయ మనుగలింపఁగ మతియుఁ.

పీ. పలుమాఱు సోమరిచలిగాలిసోఁకునఁ గదలెడునీలాలకములు చూచి
తొలుకారుక్రొమ్మెఱుంగులవంటిరుచులు ముందట వెదచల్లునేత్రములు చూచి
చిన్నారిపొన్నారిచెమటచిత్తడితోడివికచకపోలపాళికలు చూచి
పచ్చికస్తూరికాపంకంబు దాల్చి క్రిక్కిఱిసినగుబ్బపాలిండ్లు చూచి
కొనుచూడఁగ నాత్మ నాకసము దోఁప వాయుతేజోంబుభూమితత్వములు నాల్గు
మూర్తులు వహించి మిఁటికి మూర్తిలేమి యేమి కారణ మనుచు నూహించి నవ్వె.

గీ. శంభుఁ డీచందమున జ్ఞానశక్తియైన నగతనూభవఁ జూచుట నభము సంస్మ
రించుట నగుట మూర్తీభవించుమంచు నలువమునుపల్కుటయుఁ గారణములుగాఁగ.

క. క్షితిజలతేజోమారుత పతి తద్గగనము జనించెఁ బరమేశ్వరసం
స్తితముఖమున సకలగుణాన్వితమూర్తి వహించి చక్కనికుమారుండై. ౫౫.

క. ఈరీతి నుదయమైనకు మారునకు సహస్రకోటిమన్మథసద్మా
కారునకు వలచి సభలో గౌరీసేవానుయాతసుచరపురంధ్రుల్. ౫౬.

క. నిలిచిరి నివ్వెఱపడి వెల వెలనై క్రొమ్మొలకచెమట పెడలఁ దదీయో
జ్జ్వలకాంతిచంద్రికలలో పల హిమకరకాంతరత్నపాంచాలికలై. ౫౭.

క. అతని సదాశివమూర్తి ప్రతిమానవిలాసు వేడ్కఁ బడి పరమపతి
వ్రతలకు నగ్రేసర పార్వతిసైతము కంటి యెప్ప వాల్పక చూచెఁ. ౫౮.

ఉ. ఆసమయంబునఁ మనసిజారి లలాటతటీనటీభవ
ద్భూభృసముద్భుఁడై తనసుతుం గడకన్నులు జేవురింపఁగా

గాసిలి చూచి పీడు సురకాంతల నాసభలోన వెట్టులం
జేసెఁ దనూవిలాసములచే నని భీషణభాషణార్భటిఁ. ౪౮.

ఉ. ఓరి గజాననంబును మహోదరముఁ భుజగోపవీతముఁ
వారక తాల్చు మంచు గతవత్సలతఁ శపియింపఁ దద్విభా
కారముతోడ నిల్చె మును కామవికారసమేతలై తనుం
గూరిమిఁ జూచునిర్జరచకోరవిలోచన లెల్ల రోయఁగఁ. ౪౯.

క. ఈకరణి శప్తుఁడై వికృతాకారము దాల్చి నిలువ నాత్మోద్భవు నా
లోకించియు శాంతుఁడు గా, లేక హరుఁడు చెమట దొరుగ లేచి నటింపఁ. ౬౦.

ఉ. ఆసకలాత్మ పెంజెమట నంజనవర్ణులు చక్రశూలచా
పాసిముఖాస్త్రిహస్తులు గజాస్యులు పుట్టిరి భూమిభాగసం
త్రాసముగా నభం బొకవినాయకుఁ డైనవిధంబు చూచి తా
నీసున వారితత్వము నవేకవినాయకు లైనలాగునఁ. ౬౧.

వ. అప్పుడు కకుప్పటలంబులు పటపటం బగుల మిగుల నుప్పతిల్లుఘీంకారగర్జలచప్పళ్ళ
తోడ సముద్దండశుండాదండవమధుశీకరంబులు భీకరవర్షంబులై కురియ గండమం
డలగళద్దానధారాప్రవాహంబులు నిర్ఝరసముద్రంబులై వెల్లివిరియ ధగద్ధగాయ
మానవివిధాయుధంబులు లయసమయవిశదద్వాదశాదిత్యులై బీరెండలు గాయ
జగత్పూర్ణకర్ణతాళవాతూలంబులు సప్తసమీరంబులై విటతాటనంబులు సేయ
నసల్పకల్పాంతశంక నావహించి విహరించునిఖిలజనప్రయోజనవిటపికుఠారంబుల
హిమకరకరాళమూర్ధసార్ధత్రికోటిరోమకూపఘుర్ఘణప్రభూతహేరంబుల విలో
కించి కంపించినప్రాచీనబర్హిష్ముఖబర్హిర్ముఖులభయంబు నివారించి పరమేశ్వరు
నుద్దేశించి దేవా నీ వాకసంబున వినాయకవ్యాజంబున మూర్తీభవించితి వింక
నిమ్మహానుభావునకు నుత్తమనామధేయంబులు విభుత్వంబును బ్రసాదింపవలయు
నని వినయంబునఁ బ్రార్థించినఁ గాత్యాయనీకాంతుండు శాంతుండై. ౬౨.

క. సకలగజాస్యులు నీసేవకులై విహరింపఁ బ్రాభవము గనుము వినా
యకదంతావళముఖవిఘ్నకరగణేశాదినామకములఁ గుమారా. ౬౩.

చ. అని నిజవక్త్రిసంజనితుఁ డైనవినాయకు నాదరించి పా
వనతటినీజలంబులు సువర్ణఘటంబుల నించి దేవతల్
గొని చనుదెంచినం గొలువుకూటములోఁ రవికోటిదీప్తి మిం
చిన మణిపీఠమీఁద నభిషేకము చేసి మృడాక్తి నిట్లనుఁ. ౬౪.

గీ. యజ్ఞదేవాదిసత్కర్మకార్యములఁ నిన్ను। మొదలఁ బూజించునర్లాత్మలకు ఫలము
గలుగఁజేయుము నినుఁగొల్వఁదలఁపులేని। ఖలులకృత్యంబులకువిఘ్నములుఘటింపు.

క. అని శంకరుఁ డానతి యి।చ్చినసమయంబునఁ బులోమజిచ్ఛిఖియమరా
ణ్మనుజాసనవరుణానిల। ధనపతిముఖనిఖిలదేవతలు సాంజలులై. ౬౬.

క. కఠినోరగబద్ధమహా। జఠర వినాయక పినాకిసంభవ జగతీ
శతకార్యవిఘ్నకారక। కుఠారపృణిపాశటంకగుంఫితహస్తా. ౬౭.

తోదకము. ఆనతసర్వసురావన విఘ్నా।శాన మనోరథసౌధసుటాసో
పాన గజానన భక్తహృదేకా। లాన సదాళిమిళద్వరదానా. ౬౮.

గీ. అనుచు నుతియించువేల్పుల నాదరించె। ద్విరదవదనుండు తజ్జన్మదినము చవితి
గాన నాఁడు జనంబులు కథ విని తిల।భక్తము భుజింపఁ గామితఫలము గలుగు.

సీ. పార్థివ వినుమింకఁ బంచతన్మాత్రలు పాములై పుట్టుట భారతీక
శత్రునిమానసపుత్రుఁ డైనమరీచిసుతుఁడు కశ్యపుఁడు దక్షునికుమారి
కద్రూసమాహ్వాయకామినిగర్భంబునందుఁ గరోటకానంతమత్స్య
పద్మతక్షకమహాపద్మవాసుకిసరీసృపకుళికాపరాజితసుషేణ
శంఖముఖ్యసహస్రభుజంగమములఁ। గనియెఁ దత్సంతతిని గ్రమంబున జనించె
దుర్వికారాకరంబులు సర్వలోక।భీకరంబులు పెక్కు దర్వీకరములు. ౭౦.

మ. అవి లోకంబుల నిండి జంతువుల నుగ్రాపాంగసంభూతహా
వ్యవహజ్వాలల నీఱు సేయు ముఖనిశ్వాసోష్ణఁ గూల్చు న్విషం
బు వెలిం గాఁజెడుకోఱలం గఱచి చంపుం బాగడల్ విప్పి క్రిం
గు వధించున్ నృపహస్తనిర్ఘృణఫణాకోటీచపేటంబులన్. ౭౧.

క. ఇప్పగిది నాఁడునాఁటికి। నప్పాములు సంహరింప హతశేషజనుల్
నొప్పివడి పోయి నలువకుఁ। జెప్పిన నతఁ డాగ్రహంబు చిప్పిలుమదితోన్. ౭౨.

గీ. వాసుకిప్రముఖాఖిలవ్యాళవరులఁ। బట్టి తెప్పించి విశ్వప్రపంచ మెల్లఁ
జెల్ల భక్షించితిరి గానఁ జెడుఁడు మీఁద। జననికోపంబుకతమున ననిశపించి.

క. స్వామీ విషకలుషాత్ములఁ। గా మము సృజియించి నీవ కడపట నతిమా
త్రామర్షోపేతుఁడవై। భీమముగా నీగతిని శపింపం దగునే. ౭౪.

సీ. అని విన్నవించిన నహుల వీక్షించి విరించి నే మిమ్ముఁ బుట్టించినాఁడ
ననుచు భక్షించువారా జగజ్జంతుసందోహంబు నిటువంటిదుండగముల
మాని కాలప్రాప్తు లైనవారల నిర్మిత్తంబు మిక్కిలి మీకు నెగ్గు
చేయువారలఁ గఱచి వధింపుఁ డన్యులత్రోవఁ బోవకుఁడు గారుడము వచ్చు

మంత్రవిదులకు నౌషధమణిసమేతులకు భయంపడి తిరుగుఁడు సకలమురవి
హంగపతులకు దాయాదులై నిలువుఁడు గాలి నియతాశనంబుగాఁ గ్రోలి మనుఁడు.
క. అకరుణతో మీరు బుభుక్షుకులై భూలోక మతలకుతలముగాఁ జే
యక పోయి వసింపుఁడు తప్పక యిచ్చితి నతలవితలపాతాళంబుల్. ౬౬.
చ. అని పరమేష్ఠి పంప నతలాదిపదంబులకుఁ భుజంగముల్
పని వినె వానిసంభవము పంచమి గావున భక్తి నద్దినం
బున లవణామ్లముల్ వెరసి ముట్టక పాముల నాలపాల మ
జ్జన మొనరించుపుణ్యులకు సర్వభయంబులు లేవు భూవరా. ౭౭.
వ. సర్వతత్వంబులకుఁ బరమం బైనపురుషునివలన సత్వాదిగుణాత్మకంబై పరఁగునవ్య
క్తంబు సంభవించె నప్పరమపురుషావ్యక్తంబులవలన నడుము మహత్తత్వం బవతరించె
మహత్తత్వంబునకు నహంకారసంజ్ఞయుఁ బరమపురుషునకు శివనారాయణాభిధాసం
బులు నవ్యక్తంబున కుమారమానామంబులు ప్రవర్తిల్లు నేతద్విధపరమపురుషావ్యక్త
సంయోగంబున నహంకారంబు గుహుండై జన్మించినచందం బింక వినుము బ్రహ్మ
మానసపుత్రులు లైనమరీచిప్రముఖులసంతానక్రమంబున సుపర్వగంధర్వయక్షపక్షి
దనుజమనుజప్రభృతిసృష్టి వర్ధిల్ల దుర్ధర్ష బలధూర్తరులు విప్రజిత్తివిచిత్తిభీమాక్రాం
చావ్యాయంబులు వహించినరాత్రించరులపరాక్రమంబునకు నిలువ లేక చీకాకు
పడినవాకాకసులం జూచి వాచస్పతి యిట్లనియె. ౭౮.
ఉత్సాహ. ఇంతవట్టు దేవసేన లెల్ల నేల నీశచీ
కాంతుఁ డొకఁడ బల్లిదుండు గాఁడు గాన నింక న
త్యంతశూరతాసనాథు దండనాథు నీరు ధీ
మంతు లైతి లేని చింత మాని బ్రహ్మ వేడుఁడా. ౭౯.
ఉ. నావుడు వారు మంత్రివచనంబులఁ గార్యము నిశ్చయించి భా
వావరుపాలికిం జని నిశాటవరేణ్యులబాధ చెప్పి దే
వా వలె మాకు నొక్కదళవాయి ధరాధరవైరికిఁ మహా
దేవచమూకదంబకపతిత్వము దాల్చుట బెట్టు గావునఁ. ౮౦.
క. అనవుడు విని వాక్పతి యిప్పని నాచేఁ దీర్పఁ గాదు ఫాలాక్షీహుతా
శనకణదగ్ధపురత్రయ, దనుజునిచేఁ గాని దేవతావిభులారా. ౮౧.
మహాస్రగ్ధర. అని వారల్ వెంట రాఁగా నరిగి సకుతుకుండై పురోభాగభూమిఁ
గనియెఁ నక్షత్రమార్గగ్రహిశశిఖరశృంగాటకస్థాంధకస్వ
ర్ధునిరాఘాటప్రకాశద్విగుణసితమదీప్యమానాత్తరోచి
ర్ధనికల్పీభూతసర్వద్రుమజలధిచతుర్భద్రి నారాజతాద్రిఁ. ౮౨.

గీ. కని విబుధులోర యిగ్గిరి గగనధరణి। మండలంబులు నీలాలమట్లు గోఁగ
నున్నది గదా సదాశివయోగివరుఁడు। చేత నూఁదినపటికంపులాత మనఁగ. 13.

క. ఈకుధరేంద్రము లోకా।లోకపుబల్గోడదట్టిలో నికటాద్రుల్
మేకులుగా మెఱయుచు నది।గో కానఁగఁబడియెఁ దెల్లగొల్లెనభంగిన్. 14.

గీ. చూడుఁ డీకొండ బ్రహ్మాండశక్తిమధ్య।మున జనించినకట్టాణిముత్తియంబు
చందము వహించెఁ గార్తి।చంద్రచంద్రి।కామనోహరచాకచక్యంబుతోడ. 15.

చ. సురవరులార యిన్నగము చుట్టున నున్నవి చూడుఁ డాధరా
ధరములు భానుసైంధవపథశ్రమనోదనకారికందరా
స్తరతరువాటముల్ మును ముదంబున నెత్తెడువేళఁ బ్రక్కకం
ధరుఁడు భుజార్గళంబులఁ గదల్వఁగ రాలినరాలకైవడిన్. 16.

సీ. కనుపట్టె నీశైలమున దక్షకన్యకాధవుఁడు సామాన్యపుఁదపసి వోలె
నాకపిన్నరాచక్రి నుండు నీగిరి నలకాపట్టణమ్ము పక్కణము వోలెఁ
దిరుగు నీవసుమతీధరమునీఁద గణాధిపతి మదావళకలభంబు వోలె
నాదిశాక్వరము విహారంబు సలుపు నీకొండచెంపల గోవుకోడె వోలె
నిన్నగంబునఁ బ్రవహించు సన్నపాటి। నిర్ఝరము వోలె మందాకినీస్రవంతి
గాన నీమెట్టు మోక్షంబు కట్టుమట్టు। కనుఁడు గీర్వాణవరులార కన్నులార. 17.

క. అని వర్ణించుచు నబ్జా।సనుఁడు సుధాంధసులుఁ దాను సపులకకళికా
తనులై తత్కుధరాగ్ర।భునకు నరిగి హరువటారము గనుఁగొనుచున్. 18.

సీ. పెనుచాపపేరు వేసినగట్టువా కుంభిదైత్యావరోధవైధవ్యదాయి
కడవన్నె బంగారుగట్టువిల్తుఁడు భక్తరక్షణక్రీడాపరాయణుండు
చిగురుగైదువజోడుపగదాయ పార్వతీవనితాచకోరపార్వణవిధుండు
చేదు భోజనము చేసినమొక్కలీఁడు దక్షాధ్వరధ్వంసదీక్షాధికారి
కలిమి గలవానికూరిమిచెలిమికాఁడు। నీరనిధివేష్టితోర్వీమహారథుండు
బుడుత వెన్నెలపూమొగ్గ ముడుచువేల్పు। చిరకృపాపృష్టి మనల రక్షించుఁ గాక. 19.

వ. అని నిశ్చలమనస్కులై నమస్కరించుచుఁ జతుర్ముఖప్రముఖబర్హ్మర్షులు సంతసం
బున సంతతవిహరమాణబహుసహస్రవేదండతుండగండమండలగశబ్దానధారాసుర
భితబహిర్ద్వారవితర్దికానిషణ్ణసపరివారకుంభోదరనికుంభంబును శిఖరసముత్తంభితశాత
కుంభకుంభంబును సకలపాతకశ్వసనగ్రసనవ్యసనదండకుండలిరసనాయమానకేతనం
బును మోక్షలక్ష్మీనికేతనంబును సమంజసకంజరాగసాలభంజికాపుంజపింజరితనిజారం
భుసైనహజారంబు డాయం బోయి తమరాక విని పిలువ నియోగించిన పచ్చి నంది

కేళ్వయుండు దోడుకొని పోవ లోపలిచావడిం గొలువున్న సర్వమంగళానుషంగ వామోత్సంగ భుజంగాభరణుం గని సాష్టాంగంబు లెఱంగి మస్తకన్యస్తహస్తులై.

దండకము. జయజయ జగదీశ యీశాన కాశాహిపాకాశగంగాభరాకాశశాంకప్ర కాశప్రతీకాశ నిర్నాశ దృక్కర్ణమార్వీకసౌవర్ణభూభృద్ధనుర్యుక్తబాణారిబా ణాగ్రజాగ్రచ్ఛిఖావన్ముఖై కాహుతీభావధుర్యత్రిపుర్యాదితేయప్రతీపోద్భటాటోప చిద్రూప కద్రూతనూజాంగుళీముద్రికాకోణనిద్రాణనారాయణచ్ఛాయవాయూద కంతోపకంఠస్థలస్థాయుకక్ష్వేళ కారుణ్యధారాళ మారాళపక్షుద్వయీమందమందా నిలస్పందిమందాకినీకంజకింజల్కసిందూరితేందుప్రభాభాసితాశాంతరాభోగ రక్షా సముద్యోగ దక్షాధ్వరధ్వంసనప్రక్రియా ధర్తధూర్దండచక్రీకృతాహార్నిశాశేష విద్యామయా స్యందనారోహవేళాభుజస్తంభసంభావితోంకారశింజిన్యధీతత్రయీ మాత్మకోదండ సప్తస్వరీకాండ దండాయుధధ్వంసకా గజరజనిచరాంతఃపురీనీల ధమ్మిల్లబంధాంధకారాంశుమాలీయథారక్తనేత్రాంత కైలాసవిశ్రాంత నిశ్రేయ సద్వాఃకవాటీభవద్భూషపాదీభయషడ్జీ ధనిర్గంధనాకుంచనోద్యాణజాలంధరప్రఖ్య బంధత్రయీభస్త్రికాధ్మాతజాజ్వల్యమానానలజ్వాలసంశోధితబ్రహ్మనాడీవినిక్షిప్త చంద్రార్కసంజ్ఞానిలస్వాంతయోగీశ్వరాయత్త వేదోక్త్యనిర్ధారితాయత్త దేవా భవన్మూర్తివిస్ఫూర్తి కీర్తింప గా నేర్తు మే కర్తవుఁ భర్తవుఁ హర్తవుఁ నీవ నీకేల నిల్చెం ద్రిమూలాకృతిఁ లోకముల్ మూఁడు నీనేత్రముల్ చిత్రభానుత్రయం బుల్ సముద్రంబు లేడుఁ సరిద్రత్నసానుప్రధానాద్రులుఁ నీజటావల్లికల్ తల్లి దండ్రుల్ మృగీనేత్ర ధాత్రీధరగ్రామణీపుత్రియున్ నీవు నీసృష్టికిఁ శిష్టరక్షావి ధానంబుల్ దుష్టశిక్షావిధానంబులుఁ నీకు నైసర్గికంబుల్ గదా భర్గ దుర్గామనో నాయకా పరమపురుషరూపంబు నీవుఁ మహాశక్తిరూపంబు గౌరీవరారోహయుఁ బోధరూపంబు నీవుఁ సుధారూప మార్యాసరోజాక్షియుఁ భూమిలో నైదు నీరం బులో నాల్గు తేజంబులో మూఁడు వాతంబులో రెండు నభ్రంబులో నొండు నానా గుణంబుల్ ప్రవర్తిల్లుఁ దత్తద్గుణంబుల్ వివేకించిన న్నీవ సర్వేశ్వరా పాల నా జ్యంబు రాలం బృహద్భానువు న్నవ్వుల న్నా నెయుం బువ్వులం దావియుం బోలె విశ్వంబున న్నీవు చైతన్యమై నిల్తు గంగాధరా సోధజాలంబులన్ రేణుజాలంబు చందంబుగా రోమరంధ్రంబులఁ బెక్కుబ్రహ్మాండముల్ దాల్తు వైరాజరూపంబు నఁ మదనమదనదీగ్రీష్మ నీమూళివీఁదఁ సుభాబిందువుల్ చిందునానందకం దంబు నీక్షించి సాక్షాత్పరిజ్ఞానముంగా విచారింప లేమిం జుమీ కొంద అప్రాజ్ఞతం జందురుం డందు రామంచులఁ దెల్పు నేమందులుఁ లేవు భూత్యష్టకానర్గళాసక్త సంభూతికిఁ మున్ను తత్వంబు లేనేనులం బాసి భాసిల్లు చె ప్పడ్వితీయుండవై

శూన్యభావంబుతోడఁ వినోదించు ని న్నాదినారాయణుం డంచు నజ్ఞానుం డంచు ఫాలాక్షుఁ డంచుఁ భజించుఁ బ్రపంచంబు కొంచెంబు మాబుద్ధి నీశుద్ధ బుద్ధస్వరూపంబు వర్ణింప శక్యంబె వాక్యంబులఁ శంకరా శంక రాత్రించరశ్రేణిచే మాకుఁ బాటిల్లఁ బాటిల్లఁగాఁ జేయ శక్రుండు శక్తుండు గామిఁ సదా గ్లాని చిత్తం బులం బూని రక్షోనిశాతక్షురప్రక్షతాంగక్షురద్రక్తపూరంబున న్నాని సేనానీ నానానిలింపావనార్థంబు ని ర్మించు మంచుఁ భవత్పాదముల్ చేరి ప్రార్థింపుచు న్నార మన్నం బ్రసన్ననానాంభోజుఁడై. ౯౧.

గీ. పార్వతీవల్లభుండు వాక్పతిముఖు లైన పంచదశదేవతలలోన భావి నవత రింపఁ గలవాని నరసి ని ర్మింతు నొకని దానవజయావధాని సేనాని మీకు. ౯౨.

మ. అని గీర్వాణుల నిర్వహింప సుముఖుండై శక్తి నాత్మాంగవా
సిని సంక్షోభము నొందఁ జేసిన జనించెం గోటిమధ్యందినా
ర్క నిభాభామహిమం గుమారుఁడు సగర్వక్రవ్యభుక్కామినీ
జనవైధవ్యదబాహుదండసహజజ్ఞానాభిధాశక్తితోఁ. ౯౩.

క. భూవరతిలక ప్రజాపా లావిను మన్వంతరముల నాశాంభవదే
హావిర్భూతనిలింపచమూవిభునకుఁ బెక్కుజన్మములు గలవు సుమా. ౯౪.

సీ. ఇట్లు సేనానాథు నిచ్చిన శివునిఁ బూజించి వాక్పతి సునాశీరముఖ్య
దైవతసహితుఁడై తమతమ తేజోంశములు కుమారవతంసమునకు నొసఁగ
నాశక్తిధరుఁడు నత్యధిక తేజోవిశేషమ్మున దీపించి జనక యింక
వాహంబు నొకటి సేవకులఁ గొందఱు నాకుఁ బాలింపవలె నన్న భవుఁడు వాహ
నంబు పవనంబుకంటె మనంబుకంటె, మిక్కుటం బైనవడి గలకుక్కుటంబు
భటుల శాఖవిశాఖులఁ జటులబలస, మృద్ధటుం డైనపట్టికి ముదలవెట్టి. ౯౫.

క. అనిమిషరథినీపాలన, మునకుఁ బట్టంబు గట్టి భూతగ్రహా
సనకర్తఁ జేసి యీతని, వినుతింపుఁడు మీర లన్న విని యింద్రాదుల్. ౯౬.

ఉ. షణ్ముఖ కుక్కుటధ్వజ కృశానుసముద్భవ మాతృజా తురా
షాణ్ముఖదేవతాసకలసైన్యభురంధర కార్తికేయ వి
ద్వీణ్మథనప్రచండభుజవిక్రమసార కుమార తారకా
రాణ్ముకుటప్రసూత మము రాక్షసబాధలఁ బాపి కావుమీ. ౯౭.

క. అని కొనియాడిన సేనా, ని నిలింపుల నాదరించి నిఖిలజగత్పా
ర్ణనిరంకుశతేజంబున, దనుజల ననిలో హతాహతంబుగఁ దోలెన్. ౯౮.

వ. అని మహాతపోమునీశ్వరుండు చెప్పినఁ బ్రజాపాలుండు మహాత్మా శివజ్ఞానశక్తివలనఁ
బ్రాదుర్భవించినకుమారస్వామి నేమి కారణంబున మాతృజక్ష్మానుసముద్భవకార్తి
కేయనామధేయంబుల నాదితేయులు సంస్తుతించిరి తత్కారణంబు తెలియ నాన
తిమ్మనిన మహీశా యిది సేనానికి నాదిమన్వంతరంబునఁ గలిగినజన్మంబు తరువాత
నాతనికి రెండవజన్మంబున మాతృక్ష్మానుకృత్తికాకృత్తివసనకుభృత్తనయలు
సముత్పత్తినిమిత్తంబు లయ్యెదరు దేవభిలనాగతజ్ఞులు గానఁ గార్తికేయాదినామ
ధేయంబుల సన్నుతించిరి యీభంగి నహంకారంబు గుహుం డై పుట్టినపరతత్వ
విద్యారహస్యంబు నీకు వినిపించితి నీవృగ్విభగుణగరిష్ఠుం డైనషణ్ముఖుండు షష్టి
నాఁడు దేవసేనాధిపత్యంబు వహించినకతన నవ్యాసరంబునం గథాశ్రవణపూర్వ
కంబుగా షలాహారు లైనవారికి ధనధాన్యపుత్త్రిపౌత్రాభివృద్ధులు సిద్ధించు నింక
శరీరజ్యోతి భాస్కరుం డైనవిధంబు వినుము. ౯౯.

గీ. జ్ఞానశక్తికిఁ బరమాష్మునకు విభేద మించుకయు లేదు సుమ్ము భావించ నాస
నాతనుం డాత్మఁ డొకనాఁడు జ్ఞానశక్తిఁ జూచేఁ జూచిన నొకమహాజ్యోతి పుట్టె.

క. నానాదిగంతరంబుల లలో నిండుచుఁ దనకుఁ దాన లోలీభూతం
బై నిలువ నమ్మహాతే జోనివహము చొచ్చి రఖిలసురవరముఖ్యుల్. ౧౦౧.

సీ. సుర లివ్విధంబునఁ జొచ్చినకతమున సూర్యాఖ్య మైనతేజోగుణంబు
రవిసంజ్ఞ గలశరీరము వేఱె తాల్చె నారవి నిజకాంతిపరంపరావి
భాసితలోకుఁ డై భాస్కరుం డయ్యెఁ బ్రకర్షత్వమునఁ బ్రభాకరుఁ డనంగఁ
బరఁగె సమస్తప్రపంచమునకు నాద్యుఁ డగుట నాదిత్యవిఖ్యాతి గనియె
దివసమునకు దివాహ్వా వర్తిల్లుఁ దద్ది।వాకరణశాలి గాన దివాకరప్ర
శస్తి ధరియించె నతనిభాస్వత్ప్రదీప్తదీప్తిఁ బుట్టి ద్వాదశాదిత్యులధిప. ౧౦౨.

క. వారలకు నగ్రగణ్యుం।డై రవి సంవర్తసమయహవ్యవహశిఖా
దారుణకరముల భువనము। లీఁడును జేఁచిపోఁత నెటేఁగి సభయులై. ౧౦౩.

సీ. సుర లివ్విధంబునఁ జొచ్చినకతమున సూర్యాఖ్య మైనతేజోగుణంబు
రవిసంజ్ఞ గలశరీరము వేఱె తాల్చె నారవి నిజకాంతిపరంపరావి
భాసితలోకుఁ డై భాస్కరుం డయ్యెఁ బ్రకర్షత్వమునఁ బ్రభాకరుఁ డనంగఁ
బరఁగె సమస్తప్రపంచమునకు నాద్యుఁ డగుట నాదిత్యవిఖ్యాతి గనియె
దివసమునకు దివాహ్వా వర్తిల్లుఁ దద్ది।వాకరణశాలి గాన దివాకరప్ర
శస్తి ధరియించె నతనిభాస్వత్ప్రదీప్తదీప్తిఁ బుట్టి ద్వాదశాదిత్యులధిప. ౧౦౪.

క. వారలకు నగ్రగణ్యుం।డై రవి సంవర్తసమయహవ్యవహశిఖా
దారుణకరముల భువనము। లీఁడును జేఁచిపోఁత నెటేఁగి సభయులై. ౧౦౫.

క. తద్గర్భంబున నున్నమ।యద్గణములు వెడలి నీవు రుచిదహనజ్వా
లోద్గిరణంబుల సకలజ।గద్గోళము సంతపింపఁగాఁ జేయకుమా. ౧౦౬.

వ. దేవ మహానుభావ పురాణచరాచరప్రాణమునివరేణ్యగణ్యగుణగౌరవ గాఢాంధ
కారగంధగజకంఠీరవ కాలచక్రధర జన్మజరాభరభయవినాశకర పద్మినీహృద్య వేదా
న్తవేద్య హరిహరబ్రహ్మస్వరూప సకలలోకైకదీప యాజుషాగమప్రవృత్తికారక సం
సారతారక కాండభాండమండలవిశ్రమావాసకుక్షి కర్మసాక్షి నితాంతసంతాపంబు
చూపక శాంతిం బొంది విభ్రాంతుల మైనమమ్ము రక్షింపు మని బహుప్రకారంబులఁ

బ్రార్థించిన వీని సహస్రకరుండు సూక్ష్మాకారంబు వహించి భువనపూజ్యుండై నిలిచె నట్టిభాస్కరుజన్మదివసంబు గాన సప్తమినాఁడు కథాకర్ణనంబు మున్నుగా శాకాహారు లైనవారికి నాయురారోగ్యంబులు గలుగు నింక శరీరాధిదేవత లైన కామక్రోధాదులు మాతృక లగుట వినుము. ౧౦౫.

గీ. ఆదిమన్వంతరంబున నవతరించి। వారె బ్రహ్మవరప్రభావమునఁ గువల
యంబు గంపింప సాంపరాయస్థలిని నిగ్రస్తనానాసురుం డంధకాసురుండు. ౧౦౬.

సీ. ఇట్లు దానవారాజు హెచ్చిన నొచ్చి వియచ్చరవ్రాతంబు వచ్చి తనకు
విన్నవింప నజుండు మున్ను వానికి శరీరంబున వెడలినరక్తకణము
లెన్ని మేదిని రాలె నన్నియు నంధకాసురులుగా నిచ్చితి వరము నేను
గావున మనచేతఁ జావఁడు పురవధూచికురబంధద్రోహిచేతఁ గాని
కదలిపోదము రండని కలుషకదళి। కాసమదభద్రకరికిఁ గైలాసగిరికిఁ
దత్తఱంబున నేగి నెత్తమున నిలిచి। చఱులఁ బ్రతిశబ్దములు పుట్ట మొఱలు వెట్ట.

క. ఆఘోషము బాహాముహు। రాఘూతమదాంధకాంధకాసురచాప
జ్యాఘోషము వినియె జయ। శ్లాఘాదుర్ధరుఁడు హరుఁడు సమసమయమునన్.

మ. విని గీర్వాణులభీతి మానిపి మనోవీథిన్ విచారించి పీఁ
డు నిరాతంకత నెట్టు వచ్చె నగరాట్పుత్రీజిఘృక్షాప్రయో
జనుఁడై కన్నులఁ గానఁ డంచుఁ గొనవిూసల్ దీండి తాఁచ్చెక భుజం
బున రక్షోవనితాజనాక్షిజనితాంభోజాలమున్ ఖూలముల్ ౧౦౯.

క. రణసన్నాహంబున ఫణిఘృణిమండలి మెఱయ వాసుకిం గియించెన్
మణికాంచిగా రణత్కం।కణములుగాఁ దొడిగెఁ దక్షకధ్వంజాలముల్. ౧౧౦.

క. ఈవిధమునఁ గట్టాయిత। మై వెలువడి నముచిభిన్నఖామ్నపరసే
నావీరభద్రగణదం। తావళవదనులు భజింప నడచినశూలిన్. ౧౧౧.

చ. కనుఁగొని నీలదానవుఁడు గంధగజాకృతి ఘీంకరించి వ
చ్చిన మృగరాజరూపమునఁ జించె నభంబులఁ గుంభముల్ ఘనా
ఘనఘనగర్భముక్తకరకల్ వలె మౌక్తికరాజి రాలఁగా
సనిపెను వీరభద్రుఁడు భయంకరకంతనినాదరౌద్రుఁడై. ౧౧౨.

క. ఆసమయంబున సంస్తుతి। చేసిరి దేవతలు మెచ్చి శివుఁడు తదానీ
తాసురమత్తగజాజిన। వాసము ధరియించి కృత్తివాసుం డయ్యెన్. ౧౧౩.

సీ. ఇట్లు రుద్రుండు భద్రేభచర్మంబు ధరించి శూలంబు సారించి కవిసె
నంధకాసురపై సహస్రాక్షశిఖియమరాక్షసాధిపసమీరణకుబేర

ముఖ్య గీర్వాణచమూసమూహములతో సేనాని యెలగోలు చేసి రాత్రి
చరసైన్యములఁ బారి సమరె నాడైత్యులు సురల మార్కొని యేపు చూపుచోట
సరభసంబునఁ గలహభోజనుఁడు నారఁదుండు చని విన్నవింప విష్ణుండు వచ్చెఁ
బక్షిపతి నెక్కి వైఁడిదుప్పటిచెఱంగు దూలఁగా బిట్టు వాగెలఁ దోలుకొనుచు.

ఉ. ఆహరిఁ జూచి వేలుపు లహంకరణంబుల దైత్యసేనతో
నోహరిసాహరిం బెనఁగ హుష్మని వైరుల నుగ్గునూచముల్
గా హరియింతు నే నని చలంబున నంధకుఁ డాగ్రహించి పై
రా హరిణాంకశేఖరుఁ డురస్థ్సలి శూలమునం బగిల్చినన్. ౧౧౫.

గీ. రక్తకణరాజి విశ్వంభరాతలమునఁ దొరిగె జొటజొట నందుఁ బుట్టిరి నిలింప
వాహిని చలింప జిహ్వాలవక్త్రివివరు లంధకాసురవరులు సంఖ్యలకు మీఱి.౧౧౬.

సీ. వారలఁ గరచక్రధారల వ్రచ్చి వందఱు లాడె హరి పుర్త్రయవిభేది
మూలాంధకాసుర శూలాగ్రమున గ్రుచ్చి యెత్తె నెత్తిన నెత్తు రేఱులై ర
ణాంగణంబునఁ బాఱె నందు నంధకులనేకసహస్రములు పుట్టఁ గాంచి మిగుల
నాగ్రహించిన దర్వకారాతిముఖమున నెఱమంట వెడల యోగీశ్వరీస
మాఖ్య గలశక్తియై నిల్చె మఱియు నొక్కశక్తి నిర్మించె నాత్మలాంఛనకళాను
షక్తిఁ గేవలసాహసవ్యక్తి రాకు సేంద్రభీషణశక్తి మహేశ్వరుండు. ౧౧౭.

వ. విష్ణుబ్రహ్మకుమారేంద్రదండధరవరాహస్వాములు తమతమయాపచిహ్నంబులు
దాల్చినశక్తులం గన్నెంతవహ్నికల్పంబులం గల్పించిరి యిప్పగిది నుప్పతిల్లినయో
గీశ్వరీప్రముఖశక్తిష్టకంబు భుజావష్టంభసంరంభంబున విజృంభించి రుధిరసంభూ
తాంధకసహస్రంబుల సంహరించి వదనగహ్వారంబులు దెఱచి కండలు కటుకు
కటుకునఁ గఱచియు రక్తంబులు గుటుకుగుటుకునం గ్రోలియుఁ గీకసంబులు
పెటుకుపెటుకున వీచియుఁ బ్రేవులు పుటుకుపుటుకునం ద్రెంచియు విహరించి
రణక్రీడ చాలించె నీలకంఠుండు నంధకాసురుం బరిమార్చి పేర్చి విజయంబునఁ
గైలాసంబునకుం జనియె నారాయణుండు వైకుంఠంబున కేగె భారతీవల్లభుండును
సత్యలోకంబున కరిగె హరిహయాదిహరిదీశానులు నాత్మనివాసంబులకుం బోయి
సుఖం బుండిరి మహీమండలేశ్వర కామంబు యోగీశ్వరి క్రోధంబు మహేశ్వరి
లోభంబు వైష్ణవి మదంబు బ్రాహ్మి మోహంబు కౌమారి మాత్సర్యం బైంద్రి పైశా
చ్యంబు దాండధరి యీర్ష్య వారాహి యీమాతృకలజన్మం బట్టమిదివసంబుగావున
నాఁడు కథ విని చిల్వావారు తైనవారికి భోగమోక్షంబులు సిద్ధించు నింక మాయ
చర్చయై జన్మించినవిధంబు వినుము. ౧౧౮.

క. విద్వన్నిధి లవణోద। న్వద్వేల్లితభూమివలయనాయకుఁడై సిం
ధుద్వీపాహ్వయుఁడు సగ।ర్వద్వేషులు దలంకఁ బుట్టె వరుణాంశమునన్. ౧౧౯.

శా. ఆరాజన్యకులైకభూషణము పూర్వాసూయతో జంభవై
రాద్యారాతిన్ విదళింపఁ జాలుపుమపత్యంబుం గనం గోరి పు
ణ్యారణ్యంబుల మూలపర్ణజలవాతాహారసంశీలతన్
ఘోరం బైనతపంబు చేసె భువనక్షోభంబు సంధిల్లఁగన్. ౧౨౦.

సీ. అనిన బ్రజాపాలమనుజేశ్వరుఁడు మునినాయక యేకారణమునఁ బూర్వ
వైరంబు గలిగె గీర్వాణాధిపతికి సింధుద్వీపధాత్రీవధూవరునకు
నావుడుఁ ద్వష్టృనందనుని వృత్రాఖ్యుని సకలాయుధంబులఁ జావు లేని
వాని వారాన్నిధిఫేనంబుచే సమయించె సుత్రాముఁ డావృత్రరాత్రి
చరవరుండు వుట్టె జగతి సింధుద్వీపుఁ। డనఁగ నది నిమిత్తమున మహేంద్రు
సంగరాంగణమున సంహరింపఁగఁ జాలు। తనయుఁ బడయఁ గోరి తపము చేసె.

క. జనవల్లభ మీఁదటికథ। విను మట్లు తపంబు సలుప వైత్రవతీవా
హిని సూనశరాసనగే।హినివలె సౌందర్యరేఖ నేతెంచుటయున్. ౧౨౩.

క. కనుఁగొని సింధుద్వీపా।వనినాథుఁడు తనతపంబు వటుతం గలయన్
మనసిజభీషణసమ్మో।హనబాణపరంపరాభిహతమానసుఁడై. ౧౨౩.

క. మకరికలు గానఁబడ హం।సకములు మెఱయంగ వేణి జాఱి గళన్తో
క్తికకంకణములు మెరయ ని।టకు మెల్లన వచ్చునది కటా దక్కునొకో. ౧౨౪.

మ. అనుచో డగ్గటి వార్ధివల్లభునిభార్యన్ వైత్రవత్యాఖ్య నే
నినుఁ గామించితి నాదరింపు కలకంఠీకంఠి కామించినం
జనవుల్ చెల్లఁగ నీక్ర తోచుటలు దోసం బండ్రు సుమ్మీ బుధుల్
జననాథోత్తమ యింక నేటికి వృథా శంకింప నామాటకున్. ౧౨౫.

గీ. అనుచు లావణ్యజలధి కామిని సరోజ।నేత్ర తనకూర్మి గాన రా నిలిచి సరస
తానుకూలవాక్యములలహరి గొలిపె వ।సుంధరాభర్తచిత్తంబు సుడివడంగ.

క. జనవిభుఁడును సూనశరా।సనకేళి మనోరథంబు సఫలముగాఁ జే
య నదియు సద్యోగర్భం।బున మాణిక్యంబువంటిపుత్రునిఁ గనియెన్. ౧౨౭.

క. రాత్రించరవరుఁ డాతఁడు। వైత్రవతీసుతుఁడు గాన వైత్రుం డనఁగా
ధాత్రీతల మేలెఁ గకు।బ్జైత్రతఁ బ్రాగ్జ్యోతిషాఖ్యపట్టణపతి యై. ౧౨౮.

గీ. రాజసంబున హస్త్యశ్వరథపదాతి। పాదఘట్టన మేరువుమీఁదఁ బసిఁడి
బూడిదలు రేఁగ నొకనాఁడు దాడి వెట్టి। యుట్టిపడి నాకనగరంబు చుట్టుముట్టి.

సీ. వాసవుఁ గొట్టిన వహ్నిఁ గూడె శచీశ్వరాగ్నుల మోఁదిన యమునికడకు
వచ్చిరి హాకశిఖివైవస్వతుల జయించిన దైత్యుఁ గలిసిరి జిష్ణుకీలి
శమనకృపాటులఁ జఱిచిన వరుణుఁ జేరిరి యింద్రబర్హిఃపరేతపాస్ర
పప్రచేతసుల విభాళించిన సమీరు డాసిరి దేవరాడ్గహనదండి
యాతుపాశిమరుత్తుల గాతిగొనిన ధనదుఁ బొందిరి కుధరభేద్యనలకూల
రాక్షసాంభోధివరజగత్ప్రాణయక్ష పాలకుల వెంటఁబట్టిన శూలిఁగనికి. ౧౩౦.

ఉ. దిక్పతిభు లెల్ల నిట్టిపగిదిఁ భయకంపితగాత్రులై మన
శ్చుక్పతికారచింతెమ యశోవతి యుంట యెటింగి రాహవి
ర్భుక్పతిమానరోషమునఁ బొంగుచు వేత్రనిశాచరుండు వా
స్తుక్పతికార్భటిఁ బటుహముల్ మొరయఁ జనుదేర నత్తటిఁ. ౧౩౧.

క. ఆశాధినాథులును వా
ణీశానునిలోకమునకు నేగి నిజమనఃక్లేశంబు గానఁబడ నా
క్రోశించిరి సలిలనిధులు ఘూర్ణిల్లంగన్. ౧౩౨.

సీ. ఆదికృతులమొఱ లాలించి విష్ణుపాదమునఁ బుట్టినసలిలములలోన
క్షేత్రజ్ఞ మాయ గాయత్రి జపించుచు నుండియుఁ గమలాసనుండు సదయుఁ
డై నిరీక్షించి మాయావిని స్తుతులు గారా సురాసుర లంచు నాత్మఁ దలఁప
నావిర్భవించె శార్ఙ్గాసిగదాశంఖచక్రపాశాంబకచాపహస్త
నిర్మలాంబర మత్తకంఠీరవాధిరూఢ శక్తి జనించి మరుచ్చమూప
రంపరలు చూడఁ బెక్కు-వర్షములు పోరి వేత్రనక్తంచరునిమెడ విడిచివైవ. ౧౩౩.

ఉ. ఆర్చి బలారిముఖ్యులు నిజాటపతిప్రళయానలంబు చ
ల్లార్చినసింహవాహనకు నాదిమశక్తికి లోకదుర్జయల్
దీర్చినవేదమాతృకకు దేవికి హస్తసరోరుహాంజలుల్
చేర్చిరి ఫాలభాగమునఁ జేయఁ దొడంగె శివుండు సంస్తుతుల్. ౧౩౪.

సీ. గాయత్రి యూఁడుపక్షిముఖాలిని బ్రహ్మసుది సుద్భవించినమంత్రశక్తి
దనుజఘ్ని మూఁడుతత్త్వంబుల మొలచినగౌరి వేదంబులఁ గన్నతల్లి
వాణి చంద్రార్కపావక నేత్ర మూఁ డక్షరముల నిల్చినశంకరప్రభూత
శబరి సుధారసస్రావిణి మూఁడులోకంబులు నిండినకమలనిలయ
దేవి స్వాహాస్వధాత్మిక దివ్యభూషణాంబరప్రసవాలేపనాభిరామ
భక్తవరద మహామాయ పరమమునిప రేణ్యసంసేవ్య నిన్ను వర్ణింప వశమె.

మ. అని యాశానుఁడు సంస్తుతించుతటి దైత్యాకాతిపాదోద్భవాం
బునిమగ్నుండు విరించి వెల్వడి బహిర్భూమిం బ్రకాశించుచే

వి నిరీక్షించుచు భావికార్యము మనోవీథిఁ వితర్కించి యి
ట్లనియెఁ బూర్వదిగీశ్వరప్రముఖసర్వామర్త్యవర్గంబుతోఁ. ౧౩౬.

సీ. సురలార జగదధీశ్వరి గాన నీదేవి ననుసరించి హిమాగమునకుఁ బొండు
భవ భవత్కృతమహాస్తవపాతకులకు నీశక్తియు నీవు నైశ్వర్య మిండు
దుర్గ మీఁదట గర్వదుర్వారుఁడై పుట్టుమహిషాసురునిఁ జంపి మనుపు మిమ్ము
ననిబ్రహ్మ చనిన గాయత్రి నిర్జరపరంపర గొల్వ నీహారధరణిధరము
చేరి మందారసంతానపారిజాత।కల్పహరిచందనావృతాగ్రస్థలంబు
తానకముగా వసించి తద్దైవతముల। నందితులఁ జేసి తాల్చె నందాసమాఖ్య.

వ. ఇట్లు మహామాయచేతఁ జేతఃప్రమోదంబు నొంది పురందరాదిబృందారకులు మంది
రంబులకుం బోయిరి నరేంద్రా నందజన్మదివసంబు నవమిగావున నాఁడు కథ విని
పిష్టాహారు లైనవారికి నభీష్టార్థంబులు సిద్ధించు నని ప్రజాపాలునకు మహాతపోమునీ
శ్వరుండు చెప్పె నని వరాహదేవుండు వినిపించిన వసుంధరాపురంధ్రి తరువాతి
వృత్తాంతం బానతిమ్మని విన్నవించిన. ౧౩౭.

మ. కృతనారాయణపాదపూజన జనత్రేమక్రియాభోగ భో
గతిరస్కారితపాకశాసన సనత్రక్షుపానాయక
ప్రతిబింబశ్రుతిమాత్రికస్తబకరారాజత్ప్రసన్నాస్య నా
స్యతినైపుణ్యవిరోధిరాజపరిరక్షాదక్షుబాహార్గళా. ౧౩౮.

క. బుధవినుత సాళ్వనరసిం।గధరాధవదండనాథ కాంతాపంచా
యుధ సుమనస్తుసుమనో। మధురసమధురిమధురీణమంజులఫణితీ. ౧౪౦.

పృథ్వీ. దయాభరణ లోభిరాట్తనయవారతన్వీపటా
నయాచరణ గీయమానబిరుదప్రతాపోద్భటా
జయానకమృదంగజర్ఝరహుడుక్కికాఝుల్లరీ
భయానకరవార్భటీపటుపటుద్రశాతటా. ౧౪౧.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినంది
నంది సింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభి
ధాన ఘుంటసాగయప్రధానతనయ సింగయకవిపుంగవ
ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహా
ప్రబంధంబున షష్ఠాశ్వాసము.

శ్రీ

వరాహపురాణము.

సప్తమాశ్వాసము.

క. శ్రీనరకంఠీరవభయ! దాననగహ్వారమహోట్టహాసకఠోర
ధ్వానదళితాష్టదిగ్విజ! యానక యీశ్వరవసుంధరాధిపునరసా. ౧.

వ. అవధరింపు మవ్వరాహదేవుండు సర్వంసహకు నిట్లనియె నట్లు మహాతపోమునీశ్వ
రుండు నందోత్పత్తి చెప్పి ప్రజాపాలుం గనుంగొని నరేంద్రా యింక దిక్కుల
జన్మంబు విను మని వివరింపం దొడంగె నాదిసర్గంబున నైసర్గికమహామహుండు
పితామహుండు తనవినిర్మింపం గలప్రజల కవకాశం బెట్లు దొరకునో యని చిం
తించుచున్నయవసరంబున. ౨.

క. అక్కమలజుకర్ణంబుల! జక్కనికన్యకలు పదురు జనియించిరి లే!
జెక్కులడాలు తళుక్కుత! ళుక్కు మన!గ వాలుఁజూపులు పిసాళింపన్. ౩.

సీ. ఆకన్యకలలోన నాథ్వరు ముఖ్యులై పర!గ! బ్రాగ్దక్షిణపశ్చిమోత్త
రోర్ధ్వాధరాఖ్యల నున్ననల్వారు భారతీనాథునకు బ్రొక్కి దేవ మాకు
నిలువ రావులు వల్లభులు వలె నని విన్నవించిన శతకోటివిస్తృతంబు
బ్రహ్మాండ మిందులోపల నిచ్చ వచ్చినచెలువుల నిలువుండు నెల!తలార
మీకుఁ బ్రాణేశ్వరుల విని ర్మింతు ననిన! నట్ల వసియించుటయు సరోజాసనుండు
నధికబాహుప్రతాప దృప్తాసురేంద్ర! హరణశీలుర లోకపాలుర సృజించి. ౪.

సీ. పవిపాణి నొకతెకుఁ బ్రాణవల్లభుఁ జేసి పావకు నొకతెకు భర్త! జేసి
దిననాథసుతు నొకతెకుఁ బెనిమిటిఁ జేసి మనుజాశి నొకతెకు మగనిఁ జేసి
మకరాకరస్వామి నొకతెకుఁ బతిఁ జేసి వాయువు నొకతెకు వరునిఁ జేసి
యక్షేంద్రు నొకతెకు నధినాయకునిఁ జేసి యీశాను నొకతెకు నీశుఁ జేసి
తాను శేషోరగంబు నూర్ధ్వకు నధరకుఁ! గర్త లైరి వసుంధరాకాంత నాఁడు
మొదలుగాఁ గల్గె వైంద్రిప్రముఖము లైన! నామధేయంబు లష్టదిక్పాలురకును,

క. దశమీదివసంబున నీ!దిశలు వొడమెఁ గాన! దత్తిథిం గథ విని ద
ధ్యశనము మానవులు భుజిం!ప శాశ్వత! బ్రహ్మలోకపదవులు దొరకున్. ౬.

ఈ. ఇంక శరీరవాయువు భవేశ్వరుఁ డైనవిధంబు చెప్పెదం
బంకరుహప్రసూతికిఁ బ్రపంచవినిర్మితివేళ వెళ్ళ నా
తంకవిధాయతీవ్రసికతల్ వెదచల్లుచు సూర్పుగాడ్పు కూ
లంకషసప్తసాగరజలంబులు తువ్వర గాఁగ రువ్వఁగన్. ౭.

క. ఆపవనుం గనుఁగొని భూపాపతి వారించి నీవు శాంతిపరుఁడవై
రూపంబు దాల్పు మనఁ దా। రాపరివృఢుఁ బోలుమూర్తి ప్రకటనఁ దాల్చెన్.

వ. ఈరీతి శాంతి వహించినపురుషుండు నలువపంపున దేవతలబలంబు
విత్తంబు రక్షించి విత్తేశ్వరాహ్వయంబున నిల్చె నాతండు జనన మైన
ఘ్రస మేకాదశిగాన నాఁడు నరుండు కథ విని వహ్నిపక్వంబు-గాని
భక్ష్య మాహారింపఁ బ్రాపించు సకలసంపత్సౌఖ్యములు ప్రజాపాల యింక
నాదిమక్షేత్రమున మనం బైనవిష్ణుదేవుఁడు ప్రయోజనార్థంబు దేహ మెత్తి
సంచరించుట సరసభాషావిజృంభణమున వినిపింతు సావధానముగ వినుము. ౯.

వ. నారాయణాత్మకుం డైనచతుర్ముఖుండు మున్న తనవినిర్మించినసృష్టి గనుంగొని
యీసృష్టి పాలింప నాక తక్క నన్యులకు వశంబు గాదు గావున నమూర్తత్వంబు
మాని పాలనాసమర్థం బైనమూర్తి వహింతు నని చింతించుకాలంబున మఁబు పరి
గ్రహీతాపఘనంబై పురోభాగంబున నున్న నన్నిరవధికతేజఃప్రసారం బైనవరీ
రంబులోన నానాభువనంబులు ప్రవేశించిన విరించియు నించుకవడి విచారించి
తా మొదల వాగాదులకు నిచ్చినవరంబు దలంచి నీవు సర్వజ్ఞుండవు సర్వలోకనమ
స్కృతుండవు సర్వలోకకర్తవునై వర్తింపుము భవజ్జఠరంబున ముజ్జగంబులు ప్రవే
శించుటంజేసి పరమతపోధనవిధేయంబు విష్ణునామధేయంబు గలిగె నని పలికి
ప్రకృతిస్థితుం డయ్యె సప్పుడు. ౧౦.

గీ. అప్రమేయుండు విష్ణుండు నాదికాల బుద్ధి సర్వంబు మాససంబునఁ దలంచి
యోగనిద్రానుభవకేళి నోలలాడె। నింద్రియార్థాస్తరణభుజగేంద్రశయ్య. ౧౧.

శ్రీ. ఆతనినాభీరంధ్రాంతరంబున నొక్కపద్మంబు పుట్టె నాపద్మమునకు
విరివి సప్తసముద్రవేష్టితసర్వసర్వంసహా కర్ణిక రత్నసాను
వారత్నసానువుపై రవికోటిప్రభాభాసురం బైనబ్రహ్మగృహము
గనుపట్టె నేతత్ప్రకారప్రభావంబు గలవిష్ణు దుర్వారకలుషజిష్ణుఁ
గాంచి తద్దేవదివ్యవిగ్రహగతుండు। పరమపురుషుండు నేఁడు నాపనులు సిద్ధిఁ
బొందె నని సమ్మదంబునఁ బొదలి పొదలి। పలికె నిట్టని గంభీరభాషణముల. ౧౨.

వ. ఇంద్రనీలతామాలకువలయాంజనాభ కంజనాభ నీవు నిరంతరంబును జానవిభేదనార్థంబు ఖడ్గంబును ధర్మభేదనార్థంబు గదాదండంబును ధరియించి కాలచక్రంబు చక్రంబుగా నవిద్యాజయంబు శంఖంబుగా భూపద్మంబు పద్మంబుగా యజ్ఞాంగంబు ముసలంబుగా భూతమాలిక కంఠమాలికగా సుధాకరమార్తాండమండలంబులు శ్రీవత్సకౌస్తుభంబులుగా సమీరణుండు గరుత్మంతుఁడుగా సవరించి నానాభువనగామిని లక్ష్మీభామిని వరియించి ప్రతియుగంబున వివిధరూపంబుల నవతరించి శిష్టరక్షణం బంగీకరించి దుష్టరాక్షసుల సంహరించి విహరింపు మనియె నవ్విష్ణునిజన్మదివసంబు గావున ద్వాదశినాఁడు కథ విని హయ్యంగవీనాహారు లైనవారికి శాశ్వతస్వర్గ భోగంబులు గలుగు నింక ధర్మంబు జన్మించినవిధంబు వినుము. ౧౩.

క. మును సరసీరుహగర్భుఁడు తనమదిలో మద్విని ర్మితప్రజ ధర్మం
బున మెలపఁజాలుపురుషుం డనవద్యుం డొకఁడు వలయు ననిచింతింపక. ౧౪.

శా. ఆకంజాసనుదక్షిణాంగమున నీహారేందుకుందప్రభా
నీకాశుం డవదాతపట్టవసనాన్వీతుం డతిస్థూలము
క్తాకర్ణాభరణుండు పుట్టె నొకఁ డత్యంతక్షమావంతుఁడై
నాకానోకహపుష్పగంధిమకుటన్యస్తాంజలుల్ మీఱఁగన. ౧౫.

శా. వానిం జూచి పితామహుండు నగుచున్ వత్సా జగజ్జంతుసం
తానంబుల్ భవదీయశాసనమునన్ వర్తింప సత్కీర్తితో
నీనేర్పుల్ గొనియాడ నుండు మని మన్నింపం జతుష్పాదుఁడై
తా నిల్చెన్ సుజనానురంజనముగా ధర్మాభిధానంబునన్. ౧౬.

సీ. ఈరీతి సకలలోకైకనాయకుఁ డైనధర్ముండు నాల్గుపాదములు నిలిపి
కృతయుగంబున సంచరించుఁ ద్రేతాయుగంబున మూఁడుపాదముల్ మోపి నడచు
మెలఁగు రెండంఘ్రుల మెట్టి ద్వాపరయుగంబునఁ గలియుగమున వెనుకఁ ద్రొక్కి
తొక్కి ప్రవర్తించు నొక్కకొలూఁది ప్రజాపాలమానవేశ్వరవతంస
వినుము సచరాచరాంతరంబున వసుంధరామరక్షత్రవైశ్యశూద్రాన్వయముల
నామహాత్ముండు భాగంబు లాఱు మూఁడు, రెండు నొకటియునై విహరించుచుండు.

క. ఈకరణి ధర్మపురుషుఁడు, లోకత్రయపూర్ణుఁడై నిలుచువేళ నహ
ల్యాకాముకగురుతోడ ని, శాకరుఁడు తదేకనిష్ఠఁ జదువుచు నుండన్. ౧౮.

క. ఆగ్నుపవుచిగురుఁబోఁడి స, దా గరగరనై మనోజుతరవారిగతిన్
సోగమెఱుంగు తెఱంగున, దా గేహములోన మెలఁగుఁ దారుణ్యమునన్. ౧౯.

క. ఈగజగామినిఁ గామిని నేగతి నే సందు గొందు నిఁక నని విభుఁడూఁ
వేగుచు గురుఁ డిలు వెళ్ళిన నిచో గానము చేయు నవ్వుఁ జూచిన మొక్కున్.

సీ. నైపుణి లిపిలేఖనం బొనర్పక ఫలకమునఁ దద్రూపలేఖన మొనర్చు
కరపుస్తకావలోకనము సల్పక తదాకారరేఖావలోకనము సల్పు
వ్యాఖ్యానశబ్దంబు లాలకింపక తత్పదాంగదశబ్దంబు లాలకించు
తనలోన శాస్త్రచింతనలు చేయక తన్నితంబసంస్పర్శచింతనలుఁ చేయు
నివ్విధంబున దివసంబు లెన్ని యైనఁ గడపి వేసరి గీప్పతికన్ను మొఱఁగి
తెగువ నొకనాఁడు పైకొంగు తిగిచి తార సమ్మతిలుటయు నోలాడె సౌఖ్యజలధి.

క. ముల్లోకంబుల జనములు రోళ్ళక రోకఁడ్డుఁ బాడ రోయక మటియుఁ
వెల్లవిరి గాఁగఁ దిరిగి నగళ్ళకు నయగారి మెలఁతుకం గొనిపోయెఁ. ౨౨.

గీ. పోయి పెద్దలు చెప్పినబుద్ధి వినక కిల్బిషం బని మానక కెలనివారుఁ
నగుట యెఱుఁగక రాజు తా నగుటఁజేసి దారవలె నవ్విభుండు సదా రమింప.

గీ. ధర్ముఁడు వడంకి కడుపాపకర్ముఁ డైన నెడుగు హిమధామునకు బుద్ధి చెప్పనేని
తప్పుఁ గార్యంబు బ్రహ్మచిత్తంబు మిగుల నొచ్చు నాకు నదకృత వచ్చు ననుచు.

క. అరుదెంచి పలికె నిట్లని గురువులసతి నెట్టు వేసికొంటివి నీకుఁ
వరుసా కటకట దోషాకర యీపాతకము నేయఁగాఁ గాదు సుమీ. ౨౫.

సీ. అఖిలవేదాతీతుఁ డైనశ్రీమన్మహాదేవుండు నిను శిరసావహింప
ముప్పుత్రిప్పులు లేక ముప్పదిమూఁడుకోటులు సుధాంధసులు నీవలన బ్రతుక
తండ్రి దుగ్ధపయోనిధానంబు నినుఁ దనకన్నులారఁగఁ జూచి మిన్నుముట్ట
పరమధర్మంబు దప్పక చతుర్దశభువనంబులు నీశాసనమున మెలఁగ
రాజవై వేఁడు కడపట నోజ మాలి తెచ్చుకొంటివి పాయనితిట్టు రట్టు
నకట యిఁక నైన నాచెప్పినట్లు చేసి దేవతాచార్యునకుఁ దారఁ దిరుగ నిమ్ము.

క. ఈనీదుర్వ్యసనము విని నానాభువనముల జనులు సయహీనత రా
జానుమతోధర్మ యనం గా నడుతురు గానఁ దగవు గాదని పలికెఁ. ౨౭.

క. ఆపలుకులు విని కామాంధోపినఫశ్యతి యనఁ శశాంకుండు దురా
లాపము లాడక పొమ్మని కోపాటోపమున వెడలఁగొట్టించుటయుఁ. ౨౮.

క. ఏగె మణిహంబు మాని మహాగహనంబునకు ధర్ముఁ డవమానముతో
వేగమ ధర్మస్యత్వరితాగతి యనువచన మివ్విధం బయ్యె ననఁ. ౨౯.

క. ఈవిధమున దుష్కర్మము త్రోవ నడవఁ గడఁగి నలుగురుం జూడఁగఁ దా
రావిటుఁ డటు చేసినపరిభావంబున ధర్ముఁ డడవిపాలైనతలీఁ. ౩౦.

సీ. ప్రభువు లాశితపక్షపాతంబు విడిచిరి పుణ్యావర్తనములు పొనుగువడియె
బ్రాహ్మణులు వేదశాస్త్రంబులు మఱచిరి సకలవర్ణములు బెజ్జంబు గలసె
బలవంతు లధముల బాధింపఁ దొడఁగిరి యిల్లాండ్రయీలువు లెత్తిపోయె
సత్యంబు పలుకుట జనులు చాలించిరి చెడియె నుత్తములదాక్షిణ్యగుణము
పాడి దప్పిరి నృపతులు బలసెఁ గొండె। మడఁగెఁ దాలిమి మాత్సర్య మతిశయిల్లెఁ
జెల్లె దయ పాతకంబులు వెల్లివాయెఁ। గ్రమ్మె దుర్వ్యసనంబులు దిమ్ము రేఁగె. 30.

మ. జగతీనాయక యిట్లు ధర్మము వినాశం బైన దేవాసురుల్
తగవుల్ దప్పి పరస్పరాంగనల నుద్దండంబునం బుచ్చుకో
జగడం బత్యధికంబు గాఁ దొడఁగుటక్ శాంతంబు గావింప రా
క గుముల్ గూడి రణంబు చేసిరి పడంకక్ మూఁడులోకంబులుక్. 31.

క. అప్పుడు నారదసంయమి। చెప్పిన విని కళవళంబు చిత్తాబ్జములో
నుప్పతిల నంచతేజీ। నెప్పళమున నెక్కి నలువ నిలువక వచ్చెక్. 33.

గీ. వచ్చి కలహంబు వారించి వారివలన। నిజతనూజుండు ధర్ముండు రజనికరుని
చేఁ దిరస్కృతుఁడై వనసీమమునకు। నరుగుట యెఱింగి తత్సురాసురులు గొలువ.

వ. చరాచరశరణ్యుండు హిరణ్యగర్భుండు మహారణ్యంబు చొచ్చి వృషభరూపంబున విహరించుధర్మపురుషుం జూపి యీపరమపావనుం గొనియాడుం డనిన దేవ దానవులు మకుటతటఘటితాంజలులై హారనీహారతారాధవధవళాంగ చతుశ్శృంగ సముత్తుంగద్విమస్త సప్తహస్త సఫలీకృతవేదవాద చతుష్పాద సకలస్మృతిపురా ణేతిహాసప్రసిద్ధప్రతిబంధబంధమోక్షలక్ష్మీకరారవిందలీలాదర్శక సర్వమార్గప్రదర్శక పాపతిమిరాపనోదనప్రదీప సమస్తదైవతస్వరూప వాన లేని సస్యంబులకైవడి నీవు లేనికారణంబున లోకంబులు చీకాకుపడియె మృగాంకుండు చేసినతప్పు సహించి మమ్ము నిర్వహింపు మని సన్నుతించినఁ బ్రసన్నుండై ధర్మదృష్టి విలోకించిన వాయు విగతసమ్మోహు లైరి పితామహుండును వత్సా నీవు సంచరించుటంజేసి యిక్కాన నంబు ధర్మకాననం బనం బరంగు బ్రాహ్మణవదనంబులు సదనంబులుగా నిలిచి నీవు పూర్వప్రకారంబున భువనంబులు శాసింపు మని సన్మానించి యిదిమొదలు ధర్మంబు గడవక నడవుం డని సురాసురుల వీడ్కొలిపి నిజనివాసంబునకు విజయం చేసె నిట్టిధర్మనిజస్మదినంబు గావునఁ ద్రయోదశినాఁడు కథ విని పాయసాహారంబు భుజి యించిన జనంబులకు నసేకధర్మంబులు సిద్ధించు విశేషించి యీధర్మోత్పత్తి శ్రాద్ధ కాలంబునఁ బఠించినఁ బితరులకుఁ బునరావృత్తిరహితశాశ్వతబ్రహ్మలోకంబు గలుగు మహీవల్లభ యింక మహాతత్త్వంబు రుద్రుండై పుట్టినవిధంబు వినుము.

సీ. మను ధాత కల్పాంతమున నిద్ర డెలిసి లోకవినిర్మితికి వగ గాన కేక
సంక్షుబ్ధుఁ డైన రజస్తమోగుణము లధికంబుఁ జూపె నాలెంట రక్త
నీలవర్ణుఁడు త్రినేత్రుండు తేజఃప్రభావధూర్వహుఁ డొక్కబాలకుండు
జనియించి మ్రోల రోదనము చేసిన రుద్రుఁ డనుచేయ పెట్టి పుత్రా చరాచ
రంబు సృజియింపు మన గాఢాంబుప్రూర మధ్యమంబున మునిఁగి నిర్మాణశక్తి
తనకు సిద్ధించుకొఱకునై తపము చేయఁ। బూనె నారాయణునిమనంబున గుతించి.

క. ఈరీతి రుద్రుఁ డరిగిన। నారసగర్భుండు మానసంబునఁ గనియెఁ
సారాచారులఁ బుత్త్రిల। వారివలన జగము సంభవం బైనతోడ. 32.

సీ. కమలాసనప్రీతిగా దేవతలు సప్తతంతువు గావింపఁ దపము మాని
వారిపూరంబు వెల్వడి వచ్చి రుద్రుండు యజ్ఞకోలాహలం బాలకించి
నను మీఱి యీభువనంబు లెవ్వండురా సృజియించి మఖము చేయించువాఁడు
కొట్టివైచెద నని కోపించి నిజతనూద్భవ మైనభూతభేతాళయోగి
శాకినీడాకినీపిశాచములు పెక్కు। వేలు లక్షలు కోటులు విడ్డు గదలు
ముసలములు ముద్గరంబులు మొదలుగా న। నేకశస్త్రాస్త్రములు ధరియించి కొలువ.

క. క్రతుశాలఁ జొచ్చె నత్యు।ద్ధతి నోంతత్సద్గుణాన్వితంబుఁ జతుర్వం
శతిహస్తమాత్రమును నై।శితశరములు గుర్వియుధనువు చేతం గొనుచున్. 3౯.

వ. ఇట్లు సవనవాటంబు పాటపరిం జొచ్చి నిరాఘాటపరాక్రమంబున శక్రముఖ్యాఖిల
నిలింపపరంపర వెంపరలాడి భగునికన్నులు గెలికి పూషాయ్కనిపండు డాల్లమొత్తి
యజ్ఞపురుషునిబీజంబులు దునిమిన నతండు మృగరూపంబునఁ గారడవికిం బఱచె
నంత భారతీకాంతుండు రౌద్రసమున్నద్ధు రుద్రుం జేరి సాంత్వనవచనంబుల శాంత
స్వాంతుం గావించి కవుంగిలించి దేవతల విలోకించి మీర లిమ్మహానుభావు సంస్తు
తించి కృతార్థులు గం డని పలుకుటయు వారు సింధురాంధకజలంధరసప్తతంతు
కంథుకృతాంతసంహరణాదిభూతభవిష్యద్వర్తమాననానావిధజయాంకమాలికలను
వర్ణించిన మెచ్చి వేఁడినవరంబు లిచ్చె నట్టిరుద్రునిజన్మదినంబు గానఁ జతుర్ద శి
నాఁడు పశుపతిం బూజించి కథ విని గోభూమాన్నంబు భుజియించినమానవులకు
భోగమోక్షంబులు గలుగు వసుంధరాధ్యక్షు యింకఁ బంచతన్మాత్రలు పితరులై
పుట్టినతెఱంగు వినుము. రం.

గీ. మను చరాచరనిర్మాత్ర పనజభవుఁడు। హానసంబునఁ బంచతన్మాత్రలు వెలి
చేసి నిశ్చలయోగవిద్యాసమేతుఁ। డైన పరంజ్యోతి భావించునవసరమున. రఁ.

మ. నయనాశ్చర్యముగా నిజాంగమునఁ దన్మాత్రల్ పిబామ స్తరా
మ యటంచుం బురుషాకృతుల్ మెఱయ జన్మం బైన నాభారతీ

ప్రియుఁడౌన్ వారల ధూమవర్ణములవారిం దిర్యగూర్ధ్వాస్యులన్
వియదధ్వాభిముఖప్రయాణపరులన్ వీక్షించి లేనవ్వుతోన్. ౪౨.

గీ. ఓతపసులార మీలోన నూర్ధ్వవదను లైనవారలు నాందిముఖాఖ్య మెలఁగుఁ
డగుఁడు పితృదేవతలు తిర్యగాస్యు లైనవారలు గృహస్థులకుఁ దరువాయి వినుఁడు.

వ. మీమార్గంబు దక్షిణాయనంబు మీదివసం బమావాస్య తద్దివసంబున నుపవసించి కుశవేధ చేసి కుశతిలోదకతర్పణంబుల మీకు సంతృప్తి గావించుపుణ్యాత్ములకు వరంబు లిండని చతుర్ముఖుండు నియమించె విశ్వంభరాతలేశ్వరా యింక సోమోత్పత్తి వినుము. ౪౩.

పీ. నలువమానసపుత్రునకు నత్రిమునికి నందనుఁ డైనసోముండు దక్షసుతల
నిరువదియేడ్వుర వరియించి వారిలోఁ గుసుమసాయకరత్నగోపురాధి
రోహిణి రోహిణి రూపరేఖావిశేషంబున హెచ్చ నచ్చామమీఁది
వలపులు దల కెక్కి కల నైనఁ దమవంకఁ గడకంటఁ జూడమి కడమసతులు
విరహసంతాపభరమున వేఁగివేఁగి, పుట్టినింటికి నొకనాఁడు పోయి లోచ
నాంబుధారలఁ దండ్రిపాదాంబుజములు, గడిగి పలికిరి కంతగద్గదికతోడ. ౪౪.

చ. అనవరతంబుఁ గోకతిమిరాంబురుహాంబులు పూర్వజన్మవా
సనలఁ దుషారధామకరసంగతిక ల్మికిఁ నొచ్చుఁ గాని మా
ఘనపుచచక్రముల్ కబరికాతమముల్ వదనారవిందముల్
జనక తుషారధామకరసంగతి లేమికి నొచ్చుఁ జూడుమా. ౪౫.

గీ. ఆలి నొల్లనివాఁడు దా నీలకూర, కుప్ప చాల లే దన్నట్లు తప్ప లేని
తప్ప గొట్టించు మమ్ము సంతతము నేమి, చెప్పకొందుము నీతోడ సిగ్గుపడక. ౪౬.

కీ. నీహారసలిలంబు నించి కాంచనకలశముల మజ్జన మార్పఁ జనవు లేదు
పచ్చలకూటంబుపైఁ బళ్ళెరంబు పెట్టినవేళ వడ్డింపఁ జనవు లేదు
కప్రంపుఁబలుకుబాగాల నర్పించి నేర్పున నాకు చుట్టి యీఁ జనవు లేదు
పర్యంకతలమునఁ బవ్వళించినఁ జేరి చరణాంబుజము లొత్తఁ జనవులేదు
మాకు నెన్నండు నత్రికుమార దక్క, నేలుకొన్న గయూళిరోహిణికిఁ దక్క
పాప మెటువంటిదో కాక భాగ్యవంతుఁ, డైనపెనిమిటి గలిగియు లేనిఫలము. ౪౭.

క. అని విన్నపంబు చేసిన, తనయల నూరార్చి వచ్చి దక్షుఁడు తాఁ జె
ప్పినబుద్ధి విననిశశిపైఁ, గినిసి కనుంగొనలు దోరగిల నిర్దయుఁడై. ౪౮.

క. ఖలవృత్తి మత్తనూజల, నొలపకుము చేసి వరుస లొసఁగక శోకా
కులితలఁగాఁ జేసినచం, చలచిత్తుఁడ చెడు మటంచు శపియించుటయున్.

ఉ. బ్రాహ్మిడి కానఁగించిదపరాధము సైపక యిట్లు దిట్టఁగా
నేమి ఫలంబు గల్గె నశియింపుము నీవు నటంచు సోమునిఁడుఁ
మామ నవంధ్యకోపమున మాఱుకు మాఱు శపించి సృష్టిలో
నామవినాశమై వెదకినం బొడగానఁగ రాక పోయినఁ. ౪౧.

సీ. గ్రక్కున సప్తపారావారవలయితక్షోణిమండలి వాన గురియ దయ్యె
వాన లేనికతాన వాడి వత్తులవలె సకలసస్యంబులు సమసి పోయె
సకలసస్యంబులు సంక్షయించిననిమిత్తంబున జీవిసంఘంబు నలిగె
జీవిసంఘంబు నొచ్చినకారణంబున సవనకృత్యంబులు చట్టువడియె
సవనకృత్యంబు లడఁగిన నవసి నవసి, వాసవాదిసుపర్వులు వరుగులై జ
గల్లతామూలకందంబు గమలనాభుఁ, డున్నకడ కేగి యాదర విన్నవింప. ౪౨.

గీ. ఆరమాభర్త నిర్జరులార యిప్పు, డోషధీమూలముల సోముఁ డున్నవాఁడు
గానఁ దడయక మీరు రాక్షసులు దుగ్ధజలనిధానంబు దరువుఁ డోషధులు వైచి.

చ. అని వనమాలి వేల్పులకు నానతి యిచ్చి మృగాంకశేఖరుఁ
వనరుహసంభవుం దలఁప వారును వచ్చిరి వారుఁ దాను వా
హనముల నెక్కి పోవుచుఁ బ్రియంబునఁ జూచిరి ఫుల్లకేతకీ
వనసురభీకృతత్రిపురవైరిమహారధి దుగ్ధవారిధిఁ. ౪౩.

క. కని రాజహంసలు భజిం, పనున్నమత్పుండరీకమండలములు డా
కొనఁ జక్రవర్తులవిధం, బున నానాద్వీపరక్షుఁ బొదలుతదబ్ధిఁ. ౪౪.

క. డగ్గటి జలపానాగత, దిగ్గజకటగళితమదనదీసౌరభస
మ్యగ్గంధవహము తనువుల, మొగ్గచెమట లాఱ విసర ముదితాత్మకులై. ౪౫.

సీ. తేలెడుపవడంపుఁదీఁగెలు వాహినీసతులు దీసిననఖక్షతము లనఁగ
నూర్ధ్వల విహరించునురగులమణిఫణంబులు భుజాంగదముల మొగపు లనఁగ
నాడ కాడకు మీఁద నాడెడుజలధరస్తోమంబు బడబాగ్నిధూమ మనఁగ
దాటుమీనంబులు తత్ఫ్నతాసురవీరు లెగురవైచినశాతహేతు లనఁగ
సంతతంబును బహువిశేషముల మెఱసి, యీసుధాంభోనిధానంబు దృక్కరంభ
మై మనమనంబులకు మోద మావహించె, ననుచునొండొరుతోఁ జెప్పకొనుచునిలిచి.

శా. ఆవైకుంఠహరాబ్జజుల్ వనుప హల్లాల్లల్లధ్వనిఁ మందర
గ్రావంబుఁ సురదైత్యకోటి వెఱుకంగా నొప్పె రంభ్రంబు నై
జావాసంబుననుండి వాసుకిమహావ్యాళంబు నేత్రర్థమై
రా విస్తారపుఁగ్రోవ చేసినగతిఁ బ్రాప్తిగంభీరతఁ. ౪౭.

వ. ఇట్లు మందరాగం బమందరాగంబునం బెకలించి తెచ్చి కవ్వంబుగా నమర్చి వా
సుకిం దర్భత్రాడు చేసి వివిధౌషధివితానంబు సుధాంబునిధానంబున వైచి వైచిత్రి
మెఱయ మఖవత్ప్రముఖనిఖిలాదిత్యులు దైత్యులు వాలంబును శిరంబునుం జుట్టి
పట్టి త్రచ్చి త్రచ్చి దృఢముష్టినిపీడనంబునం గరతలంబులు పొక్కినఁ దొలంగువా
రును జంగసాచినపదంబులు నొప్పిదీఱి నప్పటప్పటికి వీడ్వడ నిడుసమయంబునం
గానక త్రొక్కిన నలుంగువారును సవ్యాపసవ్యభ్రమణారభసంబునం దోడుతోడం
దొరఁగుమందరగండశైలంబులు దాఁకిన లోఁగువారును నేత్రశ్రవోవదనగహ్వర
జిహ్వాలవిషనిశ్వాసవైశ్వానరంబు సెకలు సోఁకిన వేఁగువారును సముల్లోలకల్లోల
హల్లీసకప్రభూతజంఝానిలంబులు చలిచి కొట్టినం గూలువారును నిరంతరమథన
ప్రయాసవశంబున దప్పి పుట్టిన దగదట్టి సోలువారును నైన నుభయపక్షంబులలో
పలఁ గొందఱు ధైర్యంబుకలిమిఁ బ్రౌఢంబులు పిడికిటిం బట్టుకొని వట్టిబిగువున
నిలిచిన విలోకించి కించిద్విహసనంబులు వదనారవిందంబునకు విందులుగా గోవిం
దుండు సంభ్రమంబున. ౫౯.

శా. వాచామాధురి దేవదానవుల నాశ్వాసించుచుఁ వచ్చి భ
ట్టీచామీకరచేలముఁ బిగియఁ గట్టిఁ మీఁదికిం ద్రోచె బా
హా పంచస్థణికంకణంబులు గృహీతాహీంద్రపుచ్ఛాననుం
డై చేచేత మథింపఁగాఁ దొడఁగె దుగ్ధాంభోనిధిఁ భూవరా. ౬౦.

శా. నగఘర్షకందీర్ఘాయనముసౌఖ్యమునఁ గూర్మపట్టుకూర్మము గుఱుపెట్టి ననఁగ
నద్రిమూలోపలాహతుల భగ్నము లైనచిప్పల ముత్యాలు చెదరె ననఁగ
నచలనిర్మథనజాతాతుష్ణమున సుధాంభోనిధానము మేను పొక్కి ననఁగ
శ్లాఘ్యరోత్తుంగశృంగవిఘట్టనమునఁ జుక్కలు రాలి తెట్టువ గట్టె ననఁగ
ఘుమఘుమధ్వానకోలాహలములు చెలఁగ, గగనవీథికి దుగ్ధశీకరము లెగసె
తటిచుగా బుద్బుదంబులు దలలు సూపె, నాల్గుపంకలఁ గలయ ఫేనములు గ్రమ్మె. ౬౧.

క. ఆసలిలాకరమథనము, చే సోముఁడు పుట్టె నిజరుచిస్ఫగితాశుం
డై సర్వౌషధిమథనము, చే సుజ్ఞానంబుకరణి శ్రీపతియెదుటన్. ౬౨.

వ. ఇట్లు చరాచరప్రపంచంబునకుఁ బ్రాణం బైనసోముండు సంభవించిన సంతోషించి
మధుకైటభారాతియు నీరాకరమథనక్రీడ చాలించి వైకుంఠంబునకుం జనియె నది
మొదలుగా ధూర్జటి జటాజూటంబున సోమకళ ధరించు క్షేత్రజ్ఞుండును జలాత్మ
కుండును నైనసోమునివలనఁ బ్రతిపదాదివాసరాధిదైవతంబులు పదార్వురదేవమా వ
ప్రలు సోపనులు వృక్షంబులు నిరాతంకంబున బ్రదుకు నిట్టిసోమునిజన్మదినంబు

గావున నీ బుస్సుమనాఁడు కృతోపవాసుఁడై భక్తియుక్తి నర్ఘ్యంబు లిచ్చి యవా
హ్నంబు భుజియించినవారికి నత్యంతకాంతి తుష్టి పుష్టి ధనధాన్యసమృద్ధులు సిద్ధిం
చు రాజకులోత్తంస తిథిప్రశంస వినిపించితి నింక రతోన్నద్భవులవృత్తాంతంబు
వినుము వారిలోన సుప్రభుండు వర్తమానకృతయుగంబున నీవై జనించి ప్రజాపాల
నామంబు దాల్చెఁ దీప్తతేజుండు వత్సనామంబును సురక్షి శశికర్ణనామంబును సుద
ర్శనుండు పాంచాలనామంబును సుకాంతి యంగనామంబును సుందరుండు వంగ
నామంబును సుందుండు ముచికుందనామంబును సునాముండు సోమదత్తనామం
బును శుభుండు సంవరణనామంబును సుశీలుండు వరదానామంబును సుము
ఖుండు కేకయనామంబును శంభుండు సేనాపతినామంబును సుకాంతుండు దశరథ
నామంబును సోముండు జనకనామంబును వహించిరి కడమపదియేవురు త్రేతా
యుగంబున నవతరించి కర్మభూమికి నాయకులై బహువిధాధ్వరంబులు చేసి నాక
లోకసౌఖ్యం బనుభవింపఁ గలరని చెప్పి బహుమానపూర్వకంబుగా సమ్మహీనాసు
వీడ్కొలిపి యోగమహత్వంబున విభుతత్వంబునం గలసె నిట మహీపాలుండగు
ప్రజాపాలుండును మహితపఃకథితపరమబ్రహ్మవిద్యాశ్రేయకథాశ్రవణంబున విర
క్తుండై తపంబు సలుప నరుగుసమయంబున. ౬౩.

క. ముందట నవలోకించె ము। సుందరసమీపభిసారిగోపప్రమదా
సంచకరకుంజములు గల। బృందావనముఁ మునీంద్రబృందావనముఁ. ౬౪.

క. ఆవనమున ఘోరతపము। గావింపుచు నుండి కొంతకాల మునకుం
గోవిందనామధేయుని। శ్రీవనితావిభుని వినతి చేయఁ దొడంగెఁ. ౬౫.

క. గోవింద వేదవేద్య శ। చీవరసోదర నిరాటసేనాసుభట
గ్రీవాకదుష్ణరుధిర। ప్లావితకరచక్రధార భక్తాధారా. ౬౬.

క. శరనిధిమగ్నధరాభూ। ధ్వర శబ్దార్థమయరూపపరసగంధాభ్యా
విరహిత పరిపూర్ణసుధా। కిరణసహస్రప్రకాశ కితవమ్మగేహా. ౬౭.

సీ. పన్నగతల్ప నీభక్తులతోఁ బొత్తు మని కాని దుఃఖంబు మఱవరాదు
నిఖిలజగన్నాథ నీచరిత్రంబులు విని కాని మోహంబు విడువరాదు
పుండరీకాక్ష నీపుణ్యతీర్థములకుఁ జని కాని కలుషంబు చదుపరాదు
నిగమాంతసంస్తుత్య నీపదద్వంద్వంబు గని కాని జన్మంబు గడవరాదు
కనకగర్భాదులకు నైన ననుఁ గృతార్థుఁ। జేసి రక్షింపు మని ప్రశంసింప మెచ్చి
తనకుఁ బ్రత్యక్ష మైవిష్ణునిశరీర।మున లయం బయ్యె నరపాలపుంగవుండు. ౬౮.

క. నావుడు వారాహమునకు మ।హీవనరుహపత్రనేత్ర యిట్లనియెమహా
త్మా వనితలుఁ బురుషులు ని। ర్నేవిధమునఁ గొలువ మెత్తు వెటేఁగింపు దయక్.

గీ. అని పలుక దంభకోలనాయకుఁడు భూమి।కామినీ భావసాధ్యుండఁ గాని మంత్ర
హోమదానాదివిధుల సాధ్యుండఁ గాను। నిక్క మైనను వినిపింతు నొక్కవిధము.

వ. బ్రహ్మచర్యంబు సత్యంబు నసంగ్రహంబు నస్తేయంబు నహింసయు మొదలుగాఁ
గలయవి మానసవాచకవ్రతంబు లేకభుక్తంబు నక్తంబు నుపవాసంబు మొదలుగాఁ
గలయవి కాయికవ్రతంబులు వీనిలోన మానవులు శరీరక్లేశకరవ్రతంబులు సలిపి
రేనియు విధేయుండ నగుదు నేతదర్థంబునకు నితిహాసంబు చెప్పెద మున్ను సన్ను
తాచారధుర్యుం డరుణిమునివర్యుండు పుణ్యనదీతీరంబునఁ దపంబు చేయ నుద్యో
గించి పోవుచుఁ గ్రమక్రమంబున. ౭౧.

మ. బుధవంద్యుం డతఁ డొక్కపావనవనీభూమి న్వీలోకించె వా
ర్నిధికల్లోలఘటావసక్తజలవేణీనీవిక న్నిర్గళ
న్నఘుమత్తభ్రమరీమిళత్కమలగంధప్రావికక బాహుదం
డధృతారిత్రవిచిత్రసంతరణనానానావికక దేవికక. ౭౨.

సీ. ఈ తెఱంగున దేవికాతరంగిణిఁ గనుంగొని తత్తటంబునఁ బనసవకుళ
నారంగపూగపున్నాగాదినానాగపుష్పపూర్ణారణ్యపుణ్యభూమి
సతతంబు నిట్టుపాసములతో నత్యుగ్రతపము గావించుచుఁ దానమాడ
నొకనాఁడు చనుచోట నోరి బాపఁడ పెట్టుపెట్టు మటంచు నాకట్టుకొన్న
పాపకర్మునిఁ గార్తకబాణపాణిఁ। గ్రూరదృష్టులయెఱజేయుగ్రుడ్లవానిఁ
జెంచుతెరువాటుగాని వీక్షించి తపసి। తల్లడంబున శ్రీహరిఁ దలఁచి నిలిచె. ౭౩.

క. దొంగయు హృదయసరోరుహ।భృంగీకృతశార్ఙ్గధరుని బుషిఁ గనుఁగొని వి
ల్లుం గోలయు ధర వైచి క।లంగుచు నంజలిమిళల్లలాటస్థలుఁడై. ౭౪.

ఉ. ఓసదయాత్మ సంయమికులోత్తమ పిన్నటనాఁటనుండి నేఁ
జేసినపాపపుంజెడుగుచేఁతలు చెప్పెద నుప్పగోకకుక్
భూసురకోటి నట్టడవిఁ బొట్టలు చించితి బిట్టు గొంతుకల్
గోసితి నల్లపూసకొఱకుం బదివేవురపుణ్యభామలక. ౭౫.

గీ. ఇన్ని చేసినఁ గడపట నింటిలోనఁ। ద్రావుడికి లేదు పాపంచె తగిలెఁ గాని
వల్కలములకుఁగాఁ జంప వచ్చి నిన్ను। గనుఁగొని మహాద్భుతంబు ఘాంతుండ నైతి.

ఉ. ధైర్యం బింతటసుండి మానితి ననాచారంబు చాలించితిఁ
భార్యాపుత్రధనేషనత్రయపరిభ్రాంతిం బెడంబాసితిఁ
గార్యాకార్యవిచారతఁ వలనిశంకల్ దక్కి నాకుం దప
శ్చర్యాసిద్ధికి నొక్కమంత్ర ముపదేశం బిచ్చి రక్షింపవే. 22.

క. అనిన మునీంద్రుఁడు వనితా।వనిసురపాతకము సేయువాని నిరీక్షిం
చిన భాషించినఁ గాఁ గా।దని చూడక మాఱుమాట లాడక పోవఁ. 23.

క. తొలఁగక దొంగయు మోక్షపు।దలఁపున వెనువెంటఁ బోయి దైవికసలిలం
బులఁ గ్రుంకఁ గ్రుంకు నమ్మని। నిలిచినచో నిలుచుఁ దోడునీడయె పోలెఁ. 24.

వి. ఈగతి మోక్షార్థియై గురువులకు శిష్యునివిధంబునఁ జెంచు దనకు వినయ
పరతంత్రచిత్తుఁడై పంపక పరిచర్య గావింపఁగాఁ గొంతకాలమునకు
నొకవాసరమున దైవికతీర్థ మూహచో గుటగుట మనుచు నాఁకొన్నక్రోలు
పులి తటంబునఁ బ్రేఁపసొదనుండి మౌనిపుంగవునిపాద సుతికినఁ గంటిఁ గంటి
ననుచు నాబోయ కరశరాసనకఠోర।గుణవిరావప్రతిధ్వని కుధరగుహల
వెడల వెడవెడ వార్చుచుఁ బిడుగుతునుక।వంటినారాచమున నదరంట నేయ.

క. ధారుణిఁ బడియెడుపులి భాం।కారధ్వానంబు చేయఁగా వినుచు నమో
నారాయణాయ యని ముని। పేరెలుఁగున నుగ్గడించె భీతాత్మకుఁడై. 25.

క. ఘోరతరవ్యాఘ్రంబును। నారాయణమంత్రము వినినకతన నైజా
కారంబు విడిచి పురుషశ।రీరంబు ధరించి మునివరేణ్యునితోడఁ. 26.

క. స్వామీ నారాయణమం।త్రామృతములు తావకాననాబ్జభవములై
నామీఁద వెల్లివిరియ ని।రామయత మురారిపురికి నరిగెద నన్నఁ. 27.

ఉ. ఎవ్వఁడ వీవు నావుడు మునీ తొలుజన్మమునఁ బ్రతాపిసై
చివ్వకు వచ్చువైరినృపసింహులదేహము లఁ తటాకముల్
త్రవ్వినదీర్ఘబాహుఁడను రాజను విద్యలు వచ్చు నంచు నే
గ్రొవ్వున విప్రులఁ సరకుగోక తిరస్కరణంబు చేసినఁ. 28.

క. కోపించి వారు దుర్వి।ద్యాపాండిత్యమునఁ బ్రల్లదము లాడుదురే
భూపాధమ శార్దూలమ।వై పుట్టు మటంచు నిర్దయత శపియింపఁ. 29.

క. ఏటువడి ధర్మ మనుబరి। దాటిననామనసులోనిదర్పము పెడలఁ
మీటి కరాంజలి మణిమయ।కోటీరాగ్రమునఁ బెట్టుకొని యిట్లంటిఁ. 30.

చ. తలఁపఁగ వాక్యవైఖరిఁ గథ మ్మున శక్తుఁడు గాఁడు శేషకుఁ
డలిపతి యైన మి మ్మెదిరి నావలనం బదివేలు తప్పులుఁ
గలవు ప్రధానవృత్తి ననుకంప వహించి వసుంధరామరు
త్కులమణులార శాపమునకుం గడ యెన్నఁడు నాకుఁ జెప్పఁడా. ౮౭.

సీ. అని విన్నపంబు చేసిన రాజ కడునాఁకలి గొని షష్టాన్నకాలికుని నొక్క
బ్రాహ్మణశ్రేష్ఠుని భక్షింపఁ జని భిల్లశాతభల్లాహతిఁ జచ్చు వేళ
నవ్విప్రుఁ డతిభయవ్యాకులత్వమున నారాయణస్మరణంబు చేయ విన్న
ఫలమున శార్దూలభావంబు వీడ్కొని పురుషుండవై ముక్తిఁ బొందఁ గలవు
తథ్య మనిరి భవన్నిమిత్తమున నట్లు శాపమోక్షంబు గలిగె సాక్షాత్పురాణ
పురుషమూర్తులు గావున ధరణిదైవతములసద్భాషణము లమోఘములు సుమ్ము.

శా. ఆకర్ణింపు మునీంద్ర యే నొకరహస్యం బూర్ధ్వబాహుండనై
నీకుం జెప్పెద మేదినీసురవరుల్ నిక్కంబు నిక్కంబు ల
క్ష్మీకాంతప్రతిబింబముల్ జపతపస్సిద్ధుల్ సదా శుద్ధుల
స్తోకజ్ఞానకళాఢ్యగంధరు లనింద్యుల్ వంద్యు లెవ్వారికిన్. ౮౮.

వ. బ్రాహ్మణద్వేషి యైన ననువంటిపాపకర్ముండు సైతము నారాయణమంత్రంబు పర
ముఖంబున విన్నమాత్రంబునఁ బవిత్రుం డయ్యె బ్రాహ్మణభక్తియుక్తులై భక్తిపూ
ర్వకంబుగా నారాయణమంత్రంబు జపియించినపుణ్యులమహిమ యే మని చెప్ప.
ని బ్రాహ్మణప్రశంస గావించి నారాయణమంత్రప్రభావంబు వచియించి దీర్ఘబా
హుం డనర్ఘమాణిక్యమయవిమానం బెక్కి స్వర్గంటాపథంబునం జనియె మునియు
వనేచరుం గటాక్షించి మహోత్సాహంబున వత్సా భవత్సాహసంబునకు నామోఁది
విశ్వాసంబునకు మెచ్చితి వరంబు వేఁడు మని మన్నింప నన్నిషాదుండు దండ
ప్రణామంబు చేసి తాపసోత్తంస యింతకాలంబునకు సుముఖుండవై నాతోడ
సంభాషించుటకంటె వరంబులు గలవే నన్నుఁ బనిచి పనిగొను మని విన్నవించిన.

సీ. తీయిటిమాటల్ తాపసోత్తంస పథ్యతోహారత పిడ్కొని తపశ్చరణకాంక్ష
ము న్నొక్కమంతంబు ననున్నుఁ బ్రార్థించిన నాఁటికి నీతోడ మాటలాడ
నైతి వటమ్మ్యాండ వని నేఁడు దైవికపుణ్యాజలస్నానమున మదీయ
సంచరణమున గోవిందనామస్మరణంబున నతిపావనత వహించి
నిలిచితివి గాన నీ కసదుపు నిఖిలకర్మములకుఁ దపమైనఁ జేయుము వలసినేని
వరము లేమైన వేఁడు నా కపుణ్యమానిమణికి బోయ పునఃప్రణామంబు చేసి.౯౧.

క. చతురాననాదిసురసం|తతినతపదపంకజుండు నారాయణుఁ డే
గతిఁ గొలువ సులభుఁ డగు నా|నతి యీవలె నదియ వరము నాకు మునీంద్రా.

గీ. అనిన విని యేవ్రతం బైనఁ దనుగుటించి| పరమవిశ్వాసమునఁ బట్టి భక్తులకుఁ బ్ర
సన్నుఁ డగుఁ గాన భక్షింప శకట మన్నత|మూడ నని పట్టు వ్రతము శ్రీహరిగుటించి.

క. అని తపసి తత్పుళిందుఁడు| ధన మడుగక మోక్ష మడుగఁ దలఁచిన నీలా
గున మోసపుచ్చి యేగిన| వెనుక నియమపరత నాటవికవల్లభుఁడుఁ. ౯౮.

చ. గురువుల నాత్మఁ గీల్కొలిపి ఘోరతపోనియమానుషక్తుఁ డై
తరుపతితచ్ఛదాశనవిధి న్వీహరించుచు నైవికాసరి
త్పరిసరపుణ్యకాననవిభాగమునందు బుభుక్షకుక్షిలో
దరికొన జీర్ణపర్ణములు దా నొకనాఁడు దినంగఁ బోయినఁ. ౯౯.

క. నక్షత్రపథసరస్వతి| భక్షింపకు శకట మనుచు భాషించిన నా
వృక్షంబు విడిచి వే తొక|వృక్షమునకుఁ బోవ నట్ల యొనరించుటలయుఁ. ౯౬.

సీ. ఆశ్లేల్లవల్లభుం డఖిలంబు శకటంబకా విచారించి హృత్కమలకర్ణి
కాసీనదేశికధ్యానామృతంబు ప్రాణాధారముగ నిరాహారవృత్తి
నతిఘోరతపము చేయంగ దుర్వాసోమునీంద్రుండు వచ్చిన నెదురుకొని స
సంభ్రమస్వాంతుఁ డై చాఁగి యే నెటువంటిభాగ్యవంతుండనో పైత్పకంబు
పెట్టి సమకట్టువేళకుఁ బిచ్చుకుంటు|మోఁద భాగీరథియుఁ బోలె మీర లేగు
దెంచితిరి గాన వలయునాతిథ్య మవధరింపు నిస్తంద్రకారుణ్య ఋషివరేణ్య.

గీ. అనిన దూర్వాసుఁ డాత్మలో ననశనవ్రతప్రయాసంబుచేఁ గృశత్వమునఁ బొంది
యును మహాబ్రహ్మవర్చసయుక్తుఁ డైన|యితనితపము పరీక్షింతు నే నటంచు.

క. మును తరుజీర్ణపలాశా|శనుఁడవు నిరశనుఁడ విపుడు శబరాన్వయవ
ర్ధన నీకు శక్యమే వన|మున మా కభీప్సితాన్నముల దొరకింపన్. ౯౯.

క. పేరాఁకలి గొంటిమి కడు|పార భుజించెదము శాలియవగోధూమా
హారములు పెట్టు మనవుడు| నేరీతి ఘటింతు నితనియీప్సిత మనుచున్. ౧౦౦.

క. తలఁచుతఱిఁ గంటాకిని| బలభిత్కరి సాచ్చి పెటికి వైచినరక్తో
త్పల మనఁగాఁ జిక్కములో|పల నొకమణిపాత్ర మభ్రపథమున వచ్చెన్. ౧౦౧.

ఉ. ఆనవరత్నపాత్ర శబరాగ్రణి పాణి ధరించి మ్రొక్కి యి
చ్చో నిలుమయ్య నన్ను దయఁ జూచి బుభుక్షకు నోర్చి తత్త్వవి

ద్యానిరతోత్త సంయమివరా మధురాన్నము లల్లరామయో
షాకగరంబునం బరమసాధ్వులచేఁ గొనివచ్చునంతకుఁ. ౧౧౭.

క. అని వినయముతోడఁ దపోధనపతి నొడఁబఱచి గురుపదస్మరణము గై
కొని రామయోషనికటంబున నున్నవనంబు చొచ్చి పోయెడువేళఁ. ౧౧౩.

సీ. అర్పించె నొకకోమలాంగి సంభ్రమమున వచ్చి పువ్వులవంటివంటకంబు
వైచె ఫలంబులవంటిలడ్డాలు మ్రొక్కుచు నొక్కపృష్ఠులవక్షోజయుగళ
వడ్డించె నొకవరవర్ణిని కడువేడ్క పడి పరాగమువంటిపంచదార
వంచె మరందంబువంటికమ్మనినేయి మన్ననతో నొక్కమధురవచన
మటీయు వనదేవతాస్త్రీలుమహీరుహాములఁబట్టి పెట్టెడువిపిధాన్నములపు నెడము
చూపెఁ గీకటమునిపాత్ర సూక్ష్మ మయ్యుమహిమబహువిద్యలపుఁగవిమనసువోలె.

శా. ఈరీతిఁ గడువేగ వాంఛితఫలం బీడేర ధన్యుండ సం
సారాంభోనిధిపారగుండ నని యిచ్చెఁ మెచ్చుచుఁ వచ్చి వై
జారణ్యస్థలి నన్నపాదమని భిక్షాపాత్రముం జెట్టి దే
వా రావయ్య భుజింప నంచు వినతుండై పల్కఁ దుర్వాసుఁడుఁ. ౧౧౪.

గీ. మనసులోపల నీతనిమహిమ నిజము గా నెటేంగెద ననుచు నోమౌని నదికి
నడవనోపము చేఁ గమండలువు లేదు సలిలములు దెమ్ము మాకు నాచమనమునకు.

సీ. అనవుడు శబరసంయమి కొంతతడవు విచారించి గురుపదాబ్జములు డెంద
మున సంస్మరింపుచుఁ బోయి చేరువ నున్న దేవికానది డాసి దేవి కామి
తార్థదాయిని పాపహారిణి లోకపావని తల్లి నాకు భవజ్జలావ
గాహనంబును దేశికధ్యానమును దక్క నన్యంబు లేదు మహామునీశ్వ
రాగ్రగణ్యుండు దుర్వాసుఁ డరుగుదెంచె నతిథియై నేఁడు రా నోపఁ డలసి తీర్థ
మాడ నావిన్నపము విను మచట విమల వారి దొరకదు విచ్చేయవలయు ననిన.

మ. తుమవై నద్భుత మావహిల్ల శశిరేఖాభంగశృంగారయై
సముదాత్తధ్వనిపూర్యమాణసకలాశాభోగయై చక్రవి
భ్రమరోధ్వోనిపతత్పయఃకణికయై పాఱె న్నిపాదేంద్రవ
త్సము వెంట న్వడి దేవికాసురభి సంజాతోన్ముఖత్వంబునఁ. ౧౧౬.

వ. ఇవ్విధంబున సవిధంబునకు వచ్చినదేవికాతరంగిణిఁ గృతస్నానుం డై దూర్వా
సుండు శబరతాపసుండు వడ్డింప నాఁకంట నాకంతపూరితంబుగా బహువిధాహా
రంబు లారగించి నిజలోచనాంచలంబులం గారుణ్యరసంబు దొలంక నతనివంక
జూచి నీవు గురూపదేశమార్గంబున సత్యం బవలంబించి తపంబు గావించితివి గావున

సత్యతపోనామధ్ధేయంబు వహింపుము వేదశాస్త్రపురాణేతిహాసబ్రహ్మవిద్యావైశారద్యంబు నీకుం గలుగ వరం బిచ్చితి ననిన సాష్టాంగదండప్రణామంబు లాచరించి మునీంద్రా కిరాతుండ నైన నేను వేదాదివిద్యలకు నర్హుండ నగుట యెట్లు డెందంబున నున్న సందేహంబు మాన్పు మని విన్నవించిన. ౧౦౯.

క. అనసూయపట్టి యి ట్లనియె నోయిసుధీనిధాన చెప్పెదఁ బురాతనకిరాత
దేహంబు గాదు నిరాహారతపము సేయఁగ శరీరాంతరం బయ్యె ననిన
బుషికులేశ్వర నాకు రెండువిగ్రహము లేగతిఁ గల్గె నావుడు నతఁడు సత్య
తపునితో జంతుసంతతికి నధర్మరూపంబును ధర్మరూపంబు నుభయ
రూపమును నైనతనువు లాయ్యలు వచింపుఁదురు వరుస మూడఁటించు నందుల నధర్మ
ధర్మభోగానుభూతికిఁ దగినమేను పారలౌకిక మనియెడుపేరు దాల్చు. ౧౧౦.

క. విశదముగా విను తేజఃకృశానుసమ యాతనాశరీరంబును భో
గశరీరంబును గైవల్యశరీరము ననఁగఁ ద్రివిధ మగుఁ దత్తనువుల్ ౧౧౧.

గీ. నీవు గురుసంస్మరణతపోనియమపరతఁ జేసి ధర్మంపుమేను దాల్చితివి సుమ్ము
సర్వకాలంబు జీవహింసకునిధాన మైనతొల్లింటిపాపంపుమేను మాని. ౧౧౨.

సీ. ఆటుగాన వేదశాస్త్రాదిసమస్తవిద్యలకు నర్హత్వంబు గలదు నీకు
సంశయింపకు మానసంబున మానవుం డెందాఁక వర్తించు నెనిమిదింట
నందాఁక నతఁడు గర్మానుబంధంబులఁ బొరలు నష్టకవర్గమునను బాసి
త్రిగతుఁడై సంతతస్థిరతఁ బ్రాపించిన నాల్గేనులు వర్తించి యేకమార్గ
నిరతుఁడై కాంచు బ్రహ్మంబు నిక్క మనిన, సంయమీశ్వర యిట్టిసుజ్ఞానమహిమ
యెఱుఁగ నేరనివారికి నెట్లు గలుగు, బహుసుఖైకాస్పదము పరబ్రహ్మపదము.

వ. అనవుడు దూర్వాసుండు సత్యతపు నికీక్షించి నిర్మలాత్మా యింక నొక్కమర్మం
బాకర్ణింపుము సుజ్ఞానంబునం గాని సత్కర్మంబు జరగదు సత్కర్మంబునం గాని
విజ్ఞానంబు వొడమదు వివేకింప నీరెండు నొండొంటికి సాధనంబులు సత్కర్మం
బులు బ్రహ్మక్షత్రవైశ్యశూద్రవర్ణంబుల యజనపాలనకృష్యాదివృత్తిశుశ్రూషాభేదం
బులఁ జతుర్విధం బయ్యె బ్రహ్మక్షత్రియవైశ్యులు వేదోక్తప్రకారంబున నిజాచా
రంబుల నడపవలయు వీరికి శూద్రుండు సేవ చేయవలయు నిత్తెఱంగునఁ గులధర్మం
బు దప్పక బ్రహ్మోపాసకు లైనజనులు మోక్షంబునం బొందుదురు బ్రహ్మం బ
రూపనామధేయం బప్రమేయం బని దురవగాహంబుగా నూహింపకు బ్రహ్మం బనం,
గ భక్తరక్షాపరాయణుం డైననారాయణుండు తద్దేవుండు యజ్ఞాదికృత్యంబుల

వలన సులభుండగు నని మార్కండేయుండు సత్యతపునకుం జెప్పి నని వరాహదేవుండు
వచియించిన ననంతాకాంత మీఁదటివృత్తాంతం బానతిమ్మని విన్నవించిన. ౧౧౪.

శా కల్పాంతస్థిరకీర్తిపూత జగదేకస్తోత్రపాత్రౌచితీ
కల్పానోకహ సప్తసంతతిబహూకారాదినానాగుణా
కల్పానల్పరమావిలాస నరసింగస్వామినిర్మీతసం
కల్పాభిజ్ఞ పరక్షితిక్షపణదీక్షాదక్షకాక్షేయకా. ౧౧౫.

క. కర్పూరోజ్జ్వలయశ దో, ర్దర్పాపరపరశురామ తారుణ్యకళా
తర్పక పటుప్రతాపా, హర్పతి హృతరిపుసతీదృగంజనతిమిరా. ౧౧౬

మత్తకోకిల. లుబ్ధమన్నెపమారపల్లవ లోలదృష్టకరధ్వజా
లుబ్ధకీకృతవైరిభూవరలోక నిశ్వసితాగ్నిభూ
గర్భతాపకులాద్రిశైత్యకరప్రభావ యశోరుచి
స్తబ్ధదుగ్ధసాంద్రినందనచంద్రచందనచంద్రనా. ౧౧౭.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినంది
నంది సింగయామాత్యపుత్ర మల్లమనీషివల్ల మలయమారుతాభి
ధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ
ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహా
ప్రబంధంబున సప్తమాశ్వాసము.

శ్రీ

వరాహపురాణము.

అష్టమాశ్వాసము.

క. శ్రీదసవనభుగబ్జాం।భోదసమత్యాగ మధురిపుత్రిపురహరా
భేదసపర్యాచర్యా। హ్లాదసమేతాత్మ యీశ్వరాధిపునరసా. ౧.

వ. ఆవధరింపు మవ్వరాహదేవుండు కాశ్యపి కి ట్లనియె నట్లు దూర్వాసుండు చెప్పిన విని సత్యతపోమునీంద్రుండు భట్టారకా నారాయణుండు యజ్ఞాదికృత్యంబులం గాని సులభుండు గాఁ డన నవధరించితివి యజ్ఞాదికృత్యంబులు ధనసామగ్రి లేక నడప రాదు ధనంబు గలిగినేనియు లోభంబున సంసారులు తత్కృత్యంబులకు నూలుకొనరు గావున నల్పప్రయాసంబున సకలవర్ణంబులకు మోక్షంబు గలుగు మార్గం బానతి మ్మనిన సుముఖుండై. ౨.

గీ. ఆత్రిమునిసంభవుండు మహానుభావ। సర్వసర్వంసహాకాంత జలధిలోన
మునిఁగి పాతాళమున నుండి మున్నవారి।జోదరునిగూర్చి తాఁజేసెనొక్కవ్రతము. ౩.

క. తద్వ్రితము రహస్యంబు మ।రుద్వ్రితవిని ర్మితంబు రోగభవభయా
పద్వ్రితతిలవిత్రము త్రిజ।గద్వ్రిడావతిపురుషులు గావింపఁ దగుఁ. ౪.

గీ. సత్యతపోమునీశ్వరచంద్ర యెట్లన్నఁ జెప్పెద విను మార్గశీర్షశుద్ధ
దశమీదినంబునఁ దానంబు చేసి యతాత్ముఁడై విహితకృత్యములు దీర్చి
లవణంబు పులుసు తైలంబు వర్జించి హవిష్యంబు భక్షించి వెనుక పాలు
గలచెట్టుపుడుక చక్కనిదిగా నెనిమిదివ్రేళ్ళమానంబున విటిచి తెచ్చి
దంతములు దోమి వదనహస్తచరణములు। గడుగుకొని వార్చి రవిబింబగతుని విష్ణు
శంఖచక్రగదాంబుజస్వర్ణవసను। మణిమయకిరీటదేదీప్యమానుఁ దలఁచి. ౫.

క. ఏ నేకాదశినాఁడు మ।హానియతి నుపోషితుండనై కేశవ ల
క్ష్మీనాయక నీకుఁ బ్రియము। గా నపరతిథిఁ భుజింతుఁ గావుము నన్నున్. ౬.

మ. అని ప్రార్థించి సపుష్పతోయముల నర్ఘ్యం బిచ్చి ధారి మనం
బునఁ జింతింపుచుఁ బవ్వళించి రవిదీప్తుల్ సోఁకి నెత్తమ్మి మే

ల్కానుకంటె న్మను లేచి భూతగణరక్షాధారణాపాత్రి ధా .
త్రి నమస్తే యని పల్కా పుచ్చుకొని .మృత్పిండంబు హస్తంబునఁ. ౭.
క. జలజభవాండోదరమునఁ గలిగినతీర్థములు తావకము లైనకరం
బులఁ బుట్టినవి దినేశ్వర త్రిలోకనుత నాకు నిమ్ము తీర్థఫలంబుల్. ౮.
గీ. అని మహీభాస్కరులఁ గొనియాడిమృత్స్న మూఁడుమాఱులునైజాంగములనలందు
ఱొని నదీసలిలంబులఁ గ్రుంకి నిత్యకృత్యములు దీర్చి యింటికి నేగుదెంచి. ౯.
వ. శాతకుంభకుంభరంభాస్తంభదర్పణధవళచామరసురభిమాల్యవితానంబుల నలంకృ
తం బైనమంటపంబున నారాత్రి నారాయణు నారాధించి కేశవాయ నమో యని
పాదంబులు దామోదరాయ నమో యని కటీరంబును నృసింహాయ నమో యని
యూరుయుగ్మంబును శ్రీవత్సధారిణే నమో యని యుదరంబును గౌస్తుభధరాయ
నమో యని కంఠంబును శ్రీపతయే నమో యని వక్షంబును త్రైలోక్యవిజయాయ
నమో యని భుజంబులును సర్వాత్మనే నమో యని శిరంబును రథాంగపాణయే
నమో యని చక్రంబును శంఖాయ నమో యని శంఖంబును బ్రహ్మాయ నమో యని
పద్మంబును గంభీరాయ నమో యని గదాదండంబును శార్ఙ్గమూర్తయే నమో యని
యభయహస్తంబును బూజించి తద్దేవతాగ్రభాగంబున సరత్నజలపూరితంబులు
విమలాంబరపరివృతంబులు గంధపుష్పాక్షతసమన్వితంబులు తిలతామ్రపాత్రస్థగితం
బులు నైనకలశంబులు నాలుగు చతుర్వేదంబులు చతుస్సముద్రంబులుగా భావించి
తత్కలశంబులనడుమ హిరణ్మయంబు గాని రజతమయంబు గాని దారుమయంబు
గాని యొక్కప్రతిమ గావించి వస్త్రాన్వితం బైనపీఠంబు పెట్టువలయు నట్టిపీఠంబు
పొరకడేని సలిలపూర్ణకుంభంబుం గుదురుపఱచి తదుపరిస్థలంబున సువర్ణంబునం జేసిన
మత్స్యప్రతిమ ప్రతిష్ఠించి షోడశోపచారంబులు సలిపి త్రైత్యాంతకా రసాతలగతం
బైనవేదంబులం బోలె సంసారనిమగ్నుండ నైనన న్నుద్ధరింపు మని ప్రార్థించి జా
గరణంబు చేసి మఱునాఁడు సూర్యోదయావసరంబున సముచితక్రియాకలాపంబులు
సలిపి పూర్వదక్షిణపశ్చిమోత్తరకలశంబులు బుగ్యజుస్సామాథర్వణవేదులకుఁ గ్ర
మంబున నిచ్చి తోయపాత్రస్థితకాంచనమీనంబుం గుటుంబి యైనభూసురాగ్రణికి
సమర్పించి తదనంతరంబున. ౧౦.

సీ. పాయసాన్నంబుల బ్రాహ్మణోత్తముల సంతృప్తులఁ గావించి భృత్యవర్గ
సహితుఁడై మౌనంబు సడలక పారణ చేసినసువ్రతశీలుపుణ్య
ఫలము వచింతు నాబ్రహ్మకల్పము సత్యలోకంబునందున నేకసౌఖ్య
మున నుండి జన్మించి వెనుక వైరాజులలోన జగన్నుతశ్లోక యింక

నైహికఫలంబు వినిపింతు నతిదరిద్రుఁడు డధికసంపదఁ బొందు గొడ్డాలు సుతులఁ గాంచు నన్నియుఁ నేటికి నెంచఁ బాయు బ్రహ్మహత్యాదిబహువిధపాతకములు.

క. ఈసువ్రతంబు తత్పర యై సలిపినఫలమునం గదా మును లయువే
ళాసాగరమగ్నధరిత్రీసతి హరిచేత నుద్ధరింపఁగఁ బడియెఁ. ౧౩.

చ. అమృతరసోపలబ్ధికి సురాసురవీరులు గూడి పుష్యమా
సమున సముత్పతచ్ఛఫరశైవలకర్కటచక్రనక్రవి
ద్రుమలహరీఘటాగగనరోధిఁ బయోధి మథింప నిందిరా
రమణుఁడు దాల్చె మందరధరాధరభారముఁ గచ్ఛపాకృతిఁ. ౧౪.

గీ. అమ్మహాకచ్ఛపేంద్రప్రియంబుగా విశుద్ధమానసుఁడై పుష్యశుద్ధదశమి
నాఁడు పూర్వప్రకారంబున నరుఁడు దా ను,చితవిధులు దీర్చి యేకాదశీదినమున.

వ. స్నానాదికృత్యంబులు జరపి నానావిధపరిష్కారమనోహరం బైనమంటపాంతరం
బున రాత్రి లక్ష్మీకళత్రు నారాధించి కూర్మాయ నమో యని పాదంబులు నారాయ
ణాయ నమో యని కటీరంబును సంకర్షణాయ నమో యని యుదరంబును విశ్వో
కాయ నమో యని యురస్థ్సలంబును భవాయ నమో యని కంఠంబును సుభావా
నమో యని భుజంబులును విశాఖాయ నమో యని శిరంబును జక్రాయ నమో యని
చక్రంబును శంఖాయ నమో యని శంఖంబును బూజించి తద్దేవతాగ్రభాగంబునం
గలశంబులు పూర్వప్రకారంబున నిలిపి మధ్యకలశోపరిస్థలంబున హైయంగవీనపూర్ణ
తామ్రపాత్రంబున యథాశక్తి భర్తృనిర్మితసమందరకూర్మప్రతిమ ప్రతిష్ఠించి షోడశోప
చారంబులు సలిపి జాగరణంబు గావించి మఱునాఁడు సూర్యోదయావసరంబునం
గలశప్రతిమాదానంబులు చేసి వసుమతీసురపుర్వులకుఁ బాయసాహారంబులు సదక్షి
ణంబుగా నొసంగి భృత్యవర్గంబును దాను భుజియించిన జననశతత్రయార్జితపాత
కంబులం బాసి యిహలోకంబున బహుసౌఖ్యంబు లనుభవించి విష్ణుసామీప్యం
బున నాబ్రహ్మకల్పంబు వసియించి పిదప మర్త్యభువనంబునం బుట్టి పట్టభద్రుండై.

ఉ. భంగములై నగంబులు గుభోలునఁ ద్రెళ్ళఁ గరళ్ళదాఁటుతో
నింగికిఁ బొంగువారిధి మునింగినభూవలయంబు కన్నె గే
దంగితుద న్వసించినమదప్రదసౌరభనిశ్చలీభవ
ద్భృంగముఁ బోలఁ గొమ్ముకొన నెత్తె మురారి వరాహరూపమై. ౧౬.

గీ. ఆకిరీశ్వరప్రియంబుగాఁ బూర్వవిధమున మాఘశుద్ధదశమి నుచిత
కృత్యములు ఘటించి యేకాదశీతిథి నధికభక్తుఁ డైనయన్నరుండు. ౧౭.

వ. స్నానాదిక్రియాకృత్యంబులు జరపి సమంతతస్థాపితముకురకల్పితాపరిమితక్షణదేశం
బైనమంటపప్రదేశంబున నారాత్రి వామదేవు నారాధించి వరాహాయ నమో యని
పాదంబులు వామదేవాయ నమో యని కటీరంబును జ్ఞేత్రజ్ఞాయ నమో యని జఘ
రంబును విశ్వరూపాయ నమో యని యురంబును సర్వజ్ఞాయ నమో యని కంఠం
బును బ్రజానాంపతయే నమో యని శిరంబును బ్రద్యుమ్నాయ నమో యని భుజం
బులు దివ్యాస్త్రాయ నమో యని చక్రంబును నమ్రతోద్ధాయ నమో యని శంఖం
బును బూజించి తద్దేవతాగ్రభాగంబున సరత్నసలిలపూర్ణకుంభంబు నిలిపి తదుపరి
స్థలంబున సౌవర్ణకాంస్యతామ్రవైణవంబులలోన దొరకినపాత్రంబున సకలసస్య
బీజంబులు నిండించిపెట్టి యథాశక్తి హేమంబునం గల్పించి ధవళవస్త్రయుగళంబు
నం బూదివి దంష్ట్రాసముత్తంభితవిశ్వంభరం బైనవరాహప్రతిమం బ్రతిష్ఠించి షోడ
శోపచారంబులు సలిపి జాగరణంబు చేసి మఱునాఁడు సూర్యోదయావసరంబునఁ
గలశప్రతిమాదానంబు గావించి తదనంతరంబున విప్రులకుఁ బాయసాహారంబు
సదక్షిణంబుగా నొసంగి భృత్యవర్గసహితుండై భుజించిన భూలోకంబున శాశ్వ
తైశ్వర్యంబు లనుభవించి పిదప వైకుంఠంబున నుండు నిమ్నహోవ్రతంబున కొక్క
యితిహాసంబు చెప్పెద నాకర్ణింపుము. ౧౮.

సీ. శంసితవ్రతుఁ డైనసంవర్తసంయమీశ్వరునికుమారు లేవురు సమిత్కు
శార్థంబు చని భీకరారణ్యమున నప్పు డడవి జనియించినహరిణశాబ
ములఁ దల్లిఁ బాసి వాపోవుచుఁ గన్నులు దెఱవనివాని నైవెంటిఁ జూచి
కరుణ నొక్కొకపిల్లఁ గరములఁ బట్టుమాత్రమున నామృగకిశోరములు చచ్చు
టయు భయంపడి జనకుని డాసి నిర్మిమిత్తమున సంభవించినమృగశిశువధ
పాతకము చెప్పి యిది మీరు పరిహరింప వలయు నని విన్నవింప సంవర్తమునియు.

క. మాతండ్రి మొదలఁ బాతకి పాతకి నే నతనికంటె బాలకులారా
పాతకు లైతిరి మీరును దాతతరముపాతకంబు తప్పక వచ్చెఁ. ౨౦.

గీ. అనుచు దుఃఖించి డైబికం బైనపనికి నింక నేల విచారింప నేణచర్మ
ధారులై మీర లైదువత్సరము లడవిఁ గ్రమ్మరుఁడు మీఁదఁ బాపనిర్ముక్తి గలుగు.

చ. అనవుడు నేణచర్మధరులై బుషిపుత్రకు లేవురుఁ వనం
బున నొకయేడుగాలము తపోనియతిఁ వసియింప నంత న
వ్యనవసుధాతలంబునకు వచ్చి కిరాతులు చొప్పు మాపఁగాఁ
బనివడి వీరసేనజనభర్తృమృగంబుల వేఁట లాడుచుఁ. ౨౨.

క. ముందట నొక్కమహీజము। క్రింద హరిణచర్మములు ధరించినమునిరా
ణ్ణాదనులం గనుఁగొని మృగ। సందేహంబున నిశాతశరముల నేసెక్ష. ౨౩.

క. ఏసిన హరిహరి యనుచు గ। తాసువ్వులై కూలుటయు మహాశ్చర్యము సం
త్రాసంబును ముప్పిరిగొన। నాసంయమిసుతులకడకు నరిగి విభుండుక్ష. ౨౪.

క. అసదృశపాపఫలంబున। నసి వోవని బ్రహ్మహత్య లైమ దగిలె నె
ట్లు సహించువాఁడ మృగయా।వ్యసనము కొఱగామి గాన వచ్చె నటంచుక్ష.

సీ. పోయి చేరువ నున్న ప్రణాళ్యాశ్రమస్థలంబున నున్న దేవరాతునకు మ్రొక్కి
తనకు నిష్కారణంబున బ్రహ్మహత్యలు దగులుట చెప్పి గద్గదికతోడ
నేడ్చిన నాసంయమీశ్వరుఁ డూరార్చి రాజన్య మున్న వారాశిలోన
మునిఁగినభూమికామిని నుద్ధరించినకరణి మహాపాతకంబువలన
శ్రీవధూజాని ని న్నుద్ధరింపఁ గలఁడు। తలఁక నేల వరాహవ్రతంబు సలుపు
మనిన నాతండు చని వరాహవ్రతంబు। సలిపి శుద్ధాత్ముఁడై జగజ్జనులు వొగడ.

కా. దృప్తారాతివరూధినీరుధిరమత్తీభూతభూతస్తుతి
వ్యాప్తానేకరణస్థలీవిజయబాహాగంధవాహాసిధ్వనై
సప్తాంభోనిధిమేఖలావలయితక్ష్మామండలం బెల్ల సం
తృప్తిం బొంది దిగంతరాళములఁ గీర్తిస్ఫూర్తి వర్తింపఁగక్ష. ౨౭.

సీ. ఆనరేంద్రుండు దేహావసానంబున మణిమయం బైనవిమాన మెక్కి
నాకంబునకుఁ బోవఁ బొకశాసనుఁ డర్ఘ్య మీవలె నని యెదు రేగుదేరఁ
గనుఁగొని విష్ణుకింకరులు నివారించి వీరసేనావనిదార యిత్రఁడు
తపమున నీకంటెఁ దక్కువ గానఁ జూడక రమ్ము నావుడు సకలదిగధి
పాలకులదివ్యతేజఃప్రభావమును నిరాకరించి వివర్జితప్రళయమునకు
సత్యలోకంబునకుఁ జని సౌఖ్యలీల। నిపుడు సైతము నున్నాఁడు ఋషివరేణ్య.

మ. ధర గంపింప మహాసభాభవనరత్నస్తంభసంభూతుఁడై
కరజంబు ల్నలివెట్టి రక్తకణముల్ గారఁగ వీక్షించి రౌ
ద్రరసద్రోణికలో యటంచు విబుధవ్రాతంబు వర్ణింప శ్రీ
హరి రక్షోభుజమధ్యమండలము చెండాడెక్ష నృసింహాకృతిక్ష. ౨౯.

గీ. ఆనృసింహునకుఁ బ్రియంబుగా ఫాల్గుణ। శుద్ధదశమినాఁడు సుప్రతుండు
విహితవిధులు పూర్వవిధమునఁ దీర్చి యే।కాదశీదినమునఁ గ్రమముతోడ. ౩౦.

వ. స్నానాదికృత్యంబులు జరపి రంగవల్లికాప్రముఖశృంగారకళాసాన్నిధ్యం బైన
మంటపమధ్యంబున రాత్రి మఘుకైటభారాతి నారాధించి నారసింహాయ నమో

యని పాదంబులు గోవిందాయ నమో యని యుదరంబును విశ్వోభుజాయ నమో
యని కటీరంబును ననిరుద్ధాయ నమో యని యురంబును శితికంఠాయ నమో యని
కంఠంబును పింగకేశాయ నమో యని శిరంబును దైత్యధ్వంసాయ నమో యని
చక్రంబును జలాత్మనే నమో యని శంఖంబును బూజించి తద్దేవతాగ్రభాగంబున
సరత్నసలిలకుంభంబు నిలిపి తదుపరిస్థలంబునఁ దామ్రదారువైణవంబులలోన
దొరకినపీఠంబుమీఁద ధవళవస్త్రయుగళంబునఁ బొదివి యథాశక్తి హిరణ్యనిర్మిత
నరసింహప్రతిమ ప్రతిష్ఠించి షోడశోపచారంబులు సలిపి జాగరణంబు చేసి మఱు
నాఁడు సూర్యోదయావసరంబునం గలశప్రతిమాదానంబులు గావించి తదనంత
రంబ వసుధాసుధాంధసులకుఁ బాయసాహారంబు సదక్షిణంబుగా నొసంగి భృత్య
పమేతుండై భుజియించిన మర్త్యభువనంబున సౌఖ్యంబు లనుభవించి పిదప విష్ణు
లోకంబున నుండు నిమ్మహావ్రతాచరణంబునకు నొక్కయితిహాసంబు చెప్పెద
నాకర్ణింపుము. 30.

సీ. మునికులోత్తంస కింపురుషవర్షంబునఁ బారశవ్యక్షుమాపాలకుండు
వత్సరాజు విరోధివర్గంబుచేత రాజ్యము గోలుపోయి భార్యయును దానుఁ
జని వసిష్ఠాశ్రమంబునఁ గొంతకాలంబు వసియింపఁగా నొక్కవాసరమున
నవ్యసిష్ఠుండు నరాధీశ యిచటికి రా నీకు నేమికారణము చెప్ప
మనిన జనభర్త ముకుళితహస్తుఁడై విపక్షులకు నాజిఁ దా నోటుపడినతెఱఁగు
విన్నవించి మహోత్త ప్రసన్నబుద్ధి నొక్కగతి నాకుఁ జెప్పనా నూఱడించి. 31.

మ. నరసింహవ్రత మాచరించి మను మన్నక్ష వత్సభూజాని త
త్పరచిత్తంబున నేగి తద్వ్రితము సల్ప నైచ్చి చక్రంబు శ్రీ
హరి యీఁ గైకొని తన్మహాస్త్రమున మత్తారాతిరాజన్యకం
ధరముల్ సంగరసీమలో నటకి శాంతస్వాంతుఁడై క్రమ్మఱన్. 32.

క. సామ్రాజ్యము పాలించె వి
నమ్రాఖిలకువలయాధినాథకిరీటా
తామ్రమణితరుణదినమణి కమ్రవిభావికసితాంఘ్రికమలద్వయుఁడై. 33.

మ. తనరూపంబు క్రమక్రమంబున దశద్బ్రహ్మాండభాండంబు నిం
డినచో భాస్కరుఁ డందెకు మ్రోగపుమాణిక్యంబుగా సప్తవా
రినిధానీపరివేష్టితాఖిలధరిత్రీమానము ల్మీఱఁ బె
ట్టినపాదంబున దైత్యభేది బలి మెట్టెన్ వామనాకారుఁడై. 34.

గీ. మనుజుఁ డట్టివామనునికిఁ బ్రియంబుగాఁ, జైత్రశుద్ధదశమి సకలకర్మ
ములు మునుపటిచందమునఁ దీర్చి యేకాదశీదినమున శుద్ధచిత్తవృత్తి 35.

వ. స్నానాదికృత్యంబులు జరపి వైభవాభిరామం బైనమంటపసీమంబున రాత్రి ము
కుందు నారాధించి వామనాయ నమో యని పాదంబులు విష్ణవే నమో యని కటీ
రంబును వాసుదేవాయ నమో యని జఠరంబును సంపూర్ణకామాయ నమో యని
యురంబును విశ్వసృజే నమో యని కంఠంబును విశ్వరూపిణే నమో యని శిరంబును
విశ్వజితే నమో యని భుజంబులును శంఖాయ నమో యని శంఖంబును చక్రాయ
నమో యని చక్రంబును బూజించి తద్దేవతాగ్రభాగంబున సరత్నసలిలపూర్ణకుం
భంబు నిలిపి తదుపరిస్థలంబునం దామ్రదారువైణవంబులలోన దొరకినపీఠంబు
మీద యజ్ఞోపవీతకమండలుపాసుకాతపత్రబ్రుసీసమేతం బైనయథాశక్తికాంచనవిని
ర్మితవామనప్రతిమం బ్రతిష్ఠించి షోడశోపచారంబులు సలిపి జాగరణంబు చేసి
మఱునాఁడు సూర్యోదయావసరంబునఁ గలశప్రతిమాదానంబులు చేసి తదనంత
రంబ ధరామరపుంగవులకుఁ బాయసాహారంబు సదక్షిణంబుగా నొసంగి భృత్య
సహితుండై భుజియించినఁ బుత్రపౌత్రాభివృద్ధి గాంచి నిఖిలసుఖంబు లనుభవించి
బ్రహ్మకల్పపర్యంతంబు వైకుంఠంబున నుండి పిదప మధ్యమలోకంబునఁ జక్రవ ర్తి
యై పుట్టు నిమ్మహావ్రతాచరణంబునకు నొక్కయితిహాసంబు చెప్పెద నాకర్ణింపుము.

మ. యతివంశోత్తమ పూర్వకాలమున హర్యశ్వాహ్వాయుం డైనభూ
పతి పుత్రార్థము గానలోఁ దపము సల్పఁ జ్నైచ్చి విప్రాకృతిన్
శతపత్రాక్షుఁడు వచ్చి చైత్రసితపక్షద్వాదశిన్ వామన
వ్రతముం జేయుము నీకుఁ గల్గుఁ గుమారప్రాప్తి రాజాగ్రణీ. 3ర.

గీ. అనిన వీటికి నేగి హర్యశ్వుఁ డిమ్మహావ్రతము చేయ నదితికి నసురవైరి
పోలె నుగ్రాశ్వుఁ డనురాజు పుట్టి చక్రవ ర్తియై తా ల్చె వివిధభూవలయభరము.

మ. అనవద్యుండు హరుండు దాఁ గఱప నభ్యాసంబు గావించువే
ళ నిరాయాసత మత్తఖండిఁ దునుకల్ గా దొడ్డుకోకంటఁ గొ
ట్టిన లీలన్ భయదాజిరంగమునఁ గొట్టుం గండ్రగొడ్డంటివా
త నిలింపారివిదారి హైహయభుజస్తంభావళుల్ రాముఁడై. 4ర.

గీ. ఆపరశురామునకు హృదయప్రియంబు, గాఁగ వైశాఖశుక్లపక్షమున దశమి
సముచితాచారములు పూర్వసరణి నరుఁడు, చేసి కడునిష్ఠ నేకాదశీదినమున.

వ. స్నానాదికృత్యంబులు సలిపి సారఘనసారసారంగమదపరిమళధారాళం బైన
మంటపాంతరాళంబున రాత్రి శతపత్రనేత్రు నారాధించి జామదగ్న్యాయ నమో
యని పాదంబులు సర్వధారిణే నమో యని యుదరంబును త్రిక్రాంతకాయ నమో
యని భుజంబులు మణికంఠాయ నమో యని కంఠంబును శంఖాయ నమో యని

శంఖంబును జక్రాయ నమో యని చక్రంబును బహ్మాండధారిణే నమో యని శిరం
బును బూజించి తద్దేవతాగ్రభాగంబున సరత్న సలిలపూర్ణకుంభంబు నిలిపి తదుపరి
స్థలంబునఁ దామ్రవైణవంబులలోన దొరకినపీఠంబుమీఁద వస్త్రయుగళచ్ఛన్నం
బును దక్షిణహస్తవిన్యస్తపరశ్వధంబును నైనయథాశక్తి హోమనిర్హితజామదగ్న్యప్రతి
మం బ్రతిష్ఠించి షోడశోపచారంబులు సలిపి జాగరణంబు చేసి మఱునాఁడు
మాంగల్యదయావసరంబునఁ గలశప్రతిమాదానంబును గావించి తదనంతరంబునఁ
సర్వంసహాసుపర్వులకుఁ బాయసాహారంబు సదక్షిణంబుగా నొసంగి భృత్యులుం
దానును భుజియించినఁ బుత్త్రులం బుణ్యశ్లోకుల ననేకులం బడసి యిహలోక
సౌఖ్యంబు లనుభవించి కడపట నాబ్రహ్మకల్పంబు సత్యలోకంబున నప్సరస్త్రీ
సమూహంబు గొలువ నుండి చక్రవర్తియై జన్మించి ముప్పదొనిమిదివేలుసంవత్సరం
బులు బ్రదికె నిమ్మహావ్రతాచరణంబునకు నొకయితిహాసంబు చెప్పెద నాకర్ణిం
పుము. 83.

సీ. సత్యతపోమునీశ్వర వీరసేనభూపాలవర్యుఁడు పుమపత్యవాంఛ
నతిఘోరతపము చేయఁగ నచ్చటికి యాజ్ఞవల్క్యమహాయోగి వచ్చి రాజ
నీవు తపం జేల గావింపఁ గడఁగితి నావుడుఁ బుత్రసంతానలిప్స
నాచరించెద నన్న హరిహరి భయదాటవిస్థలి నీదురవస్థ పడక
జామదగ్న్యవ్రతము సల్పి చక్రవర్తి వైనఘుసకీర్తినిధిఁ గను మనిన నీవ్ర
తంబు గావించి కాంచె నిర్దళితఖలుని బలవదరివీరపనదవానలుని నలుని. 93.

చ. తనశరలాఘవంబు బలదానవజిత్పృముఖాఖిలామరుల్
గనుఁగొని మెచ్చి యెల్లకడలం గురియించునభస్తరంగిణీ
కనకసరోజవృష్టి యసఁగాఁ దునిమెఁ సకిరీటరావణా
ననములు దూలి భూతలమునం బడ శ్రీహరి రామభద్రుఁడై. 94.

గీ. ఆదశరథాత్మజునకుఁ బ్రియంబు గాఁగ సువ్రతుఁడు నిష్ఠతో జ్యేష్ఠశుద్ధదశమి
నాఁడు పూర్వప్రకారమున సకలసమిచితవిధులు దీర్చి యేకాదశీదినమున. 95.

వ. స్నానాదికృత్యంబులు జరపి సంస్థాపితబహుప్రదీపమాలికాజనితపుష్పకమణీప్రీడం
బైనమంటపక్రోడంబున రాత్రి జనార్దను నారాధించి దామోదరాయ నమో యని
పాదంబులు త్రివిక్రమాయ నమో యని కటీరంబును ధృతవిశ్వాయ నమో యని
యూదరంబును సంవత్సరాయ నమో యని యురంబును సంవర్తకాయ నమో
యని కంఠంబును సర్వాస్త్రధారిణే నమో యని భుజంబులు శంఖాయ నమో యని
శంఖంబును చక్రాయ నమో యని చక్రంబును సహస్రశిరసే నమో యని శిరంబును

బూజించి తద్దేవతాగ్రభాగంబున సరత్నసలిలపూర్ణకుంభంబు నిలిపి తదుపరిస్థలం
బునఁ దామ్రవైణవదారవంబులలోన దొరకినపీతంబుమీఁద వస్త్రద్వయవేష్టితంబు
లైనయథాశక్తికనకనిర్మితరామలక్ష్మణప్రతిమలం బ్రతిష్ఠించి షోడశోపచారంబులు
సలిపి జాగరణంబు చేసి మఱునాఁడు సూర్యోదయావసరంబునఁ గలశప్రతిమా
దానంబు గావించి తదనంతరంబున నుర్వరాసుపర్వులకుఁ బాయసాహారంబు సదక్షి
ణంబుగా నొసంగి భృత్యసంగతుండై భుజియించిన శాశ్వతైశ్వర్యభుర్యుండై పవి
త్రచరిత్రులం బుత్రులం బడసి పిదప నాచతుర్దశమహేంద్రంబు నిసర్గస్వర్గభోగం
బు లనుభవించి మర్త్యంబున జన్మించి సార్వభౌమత్వంబు వహించు నిమ్మహాత్ర
తంబునకు నొక్కయితిహాసంబు చెప్పెద నాకర్ణింపుము. ౪౬.

మ. మును సంతానము గోరి పద్మకరథాణ్మఖ్యుండు నానానిలిం
పనుతుం డైనవసిష్ఠుఁ డీవ్రతము చెప్పఁ భక్తిఁ గావించి స
జ్జనతాధీనుల దుష్టదానవభిదాసంధానులఁ మానులఁ
గనియెఁ సూనుల రామచంద్రుఁడు మొదల్గా నల్వురఁ సంయమీ. ౪౭.

మ. ఇనుఁ డాఖండలదిక్కునం బొడముచో నీరెండ గాయంగ వి
చ్చునవాంభోరుహాముల్ మదాళికరణిఁ జుంబించె నందస్థరం
దనదీతుండిలకుంజపుంజములలోనం గుంకుమోద్వర్తనం
బున దీపించినగోపికాజనముఖంబుల్ శార్ఙ్గి శ్రీకృష్ణుఁడై. ౪౮.

గీ. అట్టికృష్ణునకుఁ బ్రియంబుగా నాషాఢశుద్ధదశమినాఁడు సుజనవరుఁడు
పూర్వభంగి నియమములు దీర్చి యేకాదశీదినమునఁ బావనోదకముల. ౪౯.

వ. స్నానాదికృత్యంబులు జరపి యదభ్రవిభ్రమసందర్భం బైనమంటపగర్భంబున
రాత్రి వైకుంఠనాయకు నారాధించి వాసుదేవాయ నమో యని పాదంబులు సం
కర్షణాయ నమో యని కటీరంబును బ్రద్యుమ్నాయ నమో యని జఠరంబును ని
రుద్ధాయనమో యని యుదరంబును జక్రపాణాయే నమో యని భుజంబులు భూ
పతయే నమో యని కంఠంబును పురుషాయ నమో యని శిరంబును శంఖాయ నమో
యని శంఖంబును జక్రాయ నమో యని చక్రంబును బూజించి తద్దేవతాగ్రభాగం
బున సరత్నసలిలపూర్ణకుంభంబు నిలిపి తదుపరిస్థలంబునం దామ్రవైణవదారవం
బులలోన దొరకినపీతంబుమీఁద వస్త్రయుగచ్ఛన్నంబును యథాశక్తిహాటకని ర్మి
తంబును సంకర్షణప్రద్యుమ్నానిరుద్ధసహితంబును నైనవాసుదేవప్రతిమం బ్రతి

ష్ఠించి షోడశోపచారంబులు సలిపి జాగరణంబు చేసి మఱునాఁడు సూర్యోదయా
వసరంబున సర్వంసహాసురులకుం బాయసాహారంబు సదక్షిణంబుగా నొసంగి భృ
త్యవర్గంబునుం దానును భుజియించిన నపుత్రత్వదారిద్ర్యాదిదుఃఖంబులం బాసి
విద్యాన్వితసంపన్నుండై సౌఖ్యంబు లనుభవించి తదనంతరంబున దేహావసానం
బున నుప్పదియాఱుమన్వంతరంబులు విష్ణులోకంబున వసియించి పిదప మర్త్యం
బున సప్తజన్మంబులు జన్మించు నిమ్మహావ్రతాచరణంబునకు నొక్కయితిహాసంబు
చెప్పెద నాకర్ణింపుము. గం.

క. యదువంశోద్భవుఁడైనవసుదేవజనవల్లభుండు సూనులఁ బడయఁ
మదిఁ గోరి చేసెఁ దనభార్య దేవకియుఁ దానుఁ బెక్కువ్రతములు నియతిఁ.

గీ. ఇచ్ఛాభంబున వ్రతము లనేకములు సలిపిన సంతానలాభంబు లేమి నామ
హీశ్వరుఁడు సతి కిట్లనియెఁ శశికాంత। మణిమయైకాంతశుద్ధాంతమందిరమున.

సీ. లోలాక్షి పొదుగుళ్ళలోఁ నున్నసుతుచిన్ని చిన్ని నవ్వులు నిరీక్షించువారు
రమణి తఱుజాతుఁ డమృతంబ చిలుకఁ బలెఁ బుడ్డుముద్దుపల్కు లాలించువారు
తలిరాఁబోఁడి విందులువిందు లనఁ బాఱు తెంచునఁదనుఁ గౌఁగిలించువారు
చింబొప్పి తనయుండు పెడము పెట్టినవేళ నిష్టార్థములు దెచ్చి యిచ్చువారు
రాజబింబనిభాస్య గారాబుఁబట్టిఁ దిట్టి తిట్టించుకొని ప్రమోదించువారు
శ్రీవధూటీకళత్రుఁగఁ జేసి పూర్వాజన్మమున నేమి తపములు సలిపినారో. గఁ.

మ. అని చింతిఁ పుమను డ నారదుఁడు బ్రహ్మజ్ఞానసంవేది వ
చ్చె నభోవీథి నటజ్జటాకిసలఁ బ్రశ్రేఖ ల్వ్యపంచీపికా
దినినాదంబులు భూతిపుష్పరజముల్ దీపింపఁగా వంశవ
ర్ధనసంతానఫలప్రదానకరసంతానంబుచందంబునఁ.

క. ఆసమయంబున విభుఁడు యథాసముచితపూజనములు తాత్పర్యముతోఁ
జేసిన సంతోషించి మహాసంయమి సన్నితాననాంభోరుహుఁడై.

క. శాంతివిభూషణ లక్ష్మీ కాంతుఁడు నీమీఁదఁ గరుణ గలఁడు సతతముఁ
సంతానము లేమికి మది। చింతింపకు మేలివార్త చెప్పెద వినుమా.

సీ. నిన్న విశ్వంభర నిర్జరేశ్వరసభాగారంబునకు వచ్చి కంసనరక
మురభోజపాంచాలకురుజరాసంధులు మొద లైనభూర్తుల మోవ లేను
రక్షింపుఁ డనుచు నాక్రందింప సంక్రందనాదిదిక్పాలకు లబ్ధిశాయి
కడ కేగి యే తత్ప్రకారంబు విన్నవించిన నారమాభర్త చిత్తగించి

మానవులలోన నొకఁ డెవ్వఁ డైనఁ దాను, సతియు నాషాఢశుక్లపక్షంబునందు
ద్వాదశితిథిని వాసుదేవవ్రతంబు, సలుపు వానికి సుతుఁడనై సంభవించి. 12.

క. భూభారం బడఁచెద ని,మీభువనంబులకు నిర్ణమింపుఁడు పాలో
మీభర్తృముఖ్యసురలా,రా భయములు మాని నిర్భ యాహ్లోపమునన్. 13.

క. అని దేవుఁ డానతిచ్చిన, విని వచ్చితి నావ్రతంబు విశ్వంభర నిం
క నొకఁడు గావింపక ము'న్న నీవ కావింపు కలుగు నందనుఁడు నృపా. 14.

క. అని చెప్పి నారదుఁడు పో,యినపిమ్మటఁ దాను సతియు నీవ్రతము జగ
జ్జనసంస్తుత్యముగాఁ జే,సినపుణ్యఫలోదయమునఁ జేసి మునీంద్రా. 15.

ఉ. దానవవాహినీపతు లతర్కితభీతిఁ గలంగ నాకలో
కానకదుందభిస్వనము లంబరవీథిఁ జెలంగ వేడ్కతో
నానకదుందుభిక్షితిచరాగ్రణిపట్టపుదేవి దేవకీ
మానిని గాంచెఁ గృష్ణుని రమాపచమండలసంచరిష్ణునిన్. 16.

చ. కెరలినతీవ్రహవ్యవహకీలపరంపర వేఁడి సోఁకి పా
దరసములాగునన్ నిజకథారచనల్ చెవిసోఁకి దర్పధూ
ర్జగపురయామినీచరపురంధ్రులయిూలుపు లెత్తి పోవఁగాఁ
గరుణ సుసర్వసంఘములఁ గాచె ముకుందుఁడు బుద్ధదేవుఁ డై. 17.

గీ. అట్టిబుద్ధునకుఁ బ్రియంబుగా శ్రావణశుద్ధదశమినాఁడు సుప్రతుండు
విహితవిధులు పూర్వవిధమునఁ దీర్చి యే కాదశీదినమునఁ బ్రమముతోడ. 18.

వ. స్నానాదికృత్యంబులు జరపి విలంబమూనకానాసుగంధిసూనస్తోకితనందనోద్యానం
బైనమంటపస్థానంబున రాత్రి గరుడధ్వజు నారాధించి బుద్ధాయ నమో యని
పాదంబులు శ్రీధరాయ నమో యని కటీరంబును బద్మోద్భవాయ నమో యని జఠ
రంబును సంవత్సరాయ నమో యని యురంబును సుగ్రీవాయ నమో యని కంఠం
బును విశ్వబాహవే నమో యని భుజంబులు శంఖాయ నమో యని శంఖంబును
చక్రాయ నమో యని చక్రంబును బరమాత్మనే నమో యని శిరంబునుం బూజించి
తద్దేవతాగ్రభాగంబున సరత్న సలిలపూర్ణకుంభంబు నిలిపి తదుపరిస్థలంబునఁ దామ్ర
దారవపైణవంబులలోన దొరకినపీఠంబున వస్త్రయుగళచ్ఛన్నం బైనయథాశక్తి
చామీకరనిర్మితబుద్ధప్రతిమం బతిష్ఠించి షోడశోపచారంబులు సలిపి జాగరణంబు
చేసి మఱునాఁడు సూర్యోదయావసరంబునఁ గలశప్రతిమాదానంబు గావించి తద
నంతరంబ సముద్రమేఖలాలేఖులకుం బాయసాహారంబు సదక్షిణంబుగా నొసంగి

భృత్యులం దాను భుజియించినఁ బుత్రపౌత్రాభివృద్ధి గలిగి సామ్రాజ్యసుఖంబు లనుభవించి శరీరంబు వీడి్కొని పెద్దకాలంబు పరమపదంబున నుండు నిమ్మహా వ్రతాచరణంబునకు ఫలంబు శుద్ధోదనుండు జనార్దను నందనుంగాఁ బడసె మఱియు నొక్కయితిహాసంబు చెప్పెద నాకర్ణింపుము. ౬౪.

క. నృగుఁ డనుధాత్రీపతి మృగయార్థము వాహినీసమేతుండై పో
యి గహనభాగంబునఁ జం।పె గవయశార్దూలసింహభేరుండములన్. ౬౫.

గీ. ఇట్లు చంపి చంపి యేకాకియై శర।భంబువెంటఁ బఱచి పఱచి డస్సి
వారువంబు నొక్కవసుమతీరుహమునఁ। గట్టి నీడ నొరగి కన్ను మొగిచె. ౬౬.

క. ఆవేళం బదునాలుగు। వేవురు గొలువంగ వేఁటవెంబడి నొకభి
ల్లావనిపతి వచ్చుచు ని।ద్రావివశత నున్ననృగునిఁ దప్పక చూచెన్. ౬౭.

ఉ. చూచి కిరాతులార బలుసొమ్ములు తెమ్ములు గాఁగ నబ్బె నీ
రాచకుమారు దోఁచుఁడు తురంగమరత్నముఁ బట్టుఁ డన్న న
స్నీచమనస్కు లొక్కొనొకనిం గడవం బఱి తెంచి హస్తముల్
చాఁచఁ గడంగుచో నృగవసారమణీశ్వరు మేనిలోపలన్. ౬౮.

చ. ఒకధవళాంగి భూమిని సముద్భవమై కరవాలచక్రకా
ర్ముకగదలన్ భుజావలయముల్ గదలన్ మదభిల్లసైన్యముల్
సకలము నేలఁ గూలెఁ మణిసానుమహాగుహ వెళ్ళి సింహశా
బకము నఖాంకురాగ్రముల భద్రగజంబుల ప్రచ్ఛకైవడిన్. ౬౯.

క. ఈరీతి శబరవీరుల। బారిసమరి మగుడఁ గైటభధ్వంసకమా
యారాజీవాక్షి నిజశ।రీరములోఁ జొచ్చువేళ నృగభూపతియున్. ౭౦.

క. మేలుకొని తత్తరణి నా।భీలాహవరంగపతితభిల్లభటులఁ దా
నాలోకించి సవిస్మయుఁ।డై లేచి సమీపజవనహరి నెక్కి వడిన్. ౭౧.

సీ. పోయి తపోవనంబున నున్నవామదేవునకుఁ జాగిలి మహామునివరేణ్య
విను కాననమునఁ జల్లనిచెట్టునీడ నిద్రించి మేల్కొని విలోకించ నాశ
రీరంబు చొచ్చె నారీరత్న మొకతె నిషాదులఁ బెక్కండ్రఁ జంపి తచ్చ
కోరాక్షి యెవ్వతె కూలినభిల్లు లెవ్వరు చెప్పు నావుడు వామదేవుఁ
డనియెఁ దొలిమేన భూద్రుండవై జనించి। ద్విజులపంపునఁ గావించితివి నృపాల
చంద్ర శ్రావణశుక్లపక్షంబునందు। ద్వాదశీతిథి బుద్ధవ్రతంబు నీవు. ౭౨.

గీ. కాన నీమేన నుత్తమక్షత్రసంభ।వంబు రాజ్యరమావైభవంబు నిచ్చి
నవవినయీయు నిషాదుల నజకినదియు। దృఢము తద్ద్వాదశీపుణ్యతిథియ సుమ్ము.

క. అని చెప్పిన సంతోషంబున నాన్నగధరణిపాలపుంగవుఁ డరిగెఁ
దనపురికిఁ శిఖరమణికే తునిరుద్ధాదిత్యరథచతుర్గోపురికిఁ. 2౪.

ఈ. లొట్టినరోషవిస్ఫురణతో ధరణిం గలపక్కణస్థలుల్
బట్టబయిళ్ళుగా మెదడు వట్టినపాండుకపాలఖండముల్
గట్టినవెండినాళములకైవడి నంట ఖురాంచలంబుల
న్నట్టి నిషాదమస్తములు మారమణీరమణుండు కల్కియై. 2౫.

గీ. అట్టికల్కికిఁ బ్రియముగా నధికభక్తి భాద్రపదమాసమున శుక్లపక్షదశమి
సముచితాచారములు పూర్వసరణిఁ దీర్చి శిష్టవర్తనుం డేకాదశీదినమున. 2౬.

వ. స్నానాదికృత్యంబులు జరపి చతుర్ద్వారతోరణవిలోలబాలప్రవాళం బైనమంటప
గోళంబున రాత్రి పీతాంబరు నారాధించి కల్కినే నమో యని పాదంబులు హృషీ
కేశాయ నమో యని కటీరంబును మ్లేచ్ఛధ్వంసాయ నమో యని యూరుయు
గ్మంబును జగన్మూర్తయే నమో యని కంఠంబును ఖడ్గపాణయే నమో యని భుజంబు
లును విశ్వమూర్తయే నమో యని శిరంబునుం బూజించి తద్దేవతాగ్రభాగంబున సర
రత్నసలిలపూర్ణకుంభంబు నిలిపి తదుపరిస్థలంబునఁ దామ్రవైణవదారవంబులలోన
దొరకినపీతంబుమోద వస్త్రయుగళచ్ఛన్నం బైనయథాశక్తిజాతరూపకల్పితకల్కి
ప్రతిమ ప్రతిష్ఠించి షోడశోపచారంబులు సలిపి జాగరణంబు చేసి మఱునాఁడు
సూర్యోదయావసరంబునఁ గలశప్రతిమాదానంబు గావించి తదనంతరంబ మేదినీ
దివిజులకుఁ బాయసాహారంబు సదక్షిణంబుగా నొసంగి భృత్యులుం దానును భుజి
యించిన నరాతుల గెల్చి రాజభోగంబు లనుభవించి దేహావసానంబున విష్ణులో
కంబున నుండు నిమ్మహావ్రతాచరణంబున కొక్కయితిహాసంబు చెప్పెద నాక
ర్ణింపుము. 2౭.

చ. ప్రవిమలతత్త్వవాదనధురంధర మున్న విశాలమేదినీ
ధవుఁడు సమస్తరాజ్యము నితాంతబలోద్ధతులై సగోత్రులా
హవమున గెల్చి పుచ్చుకొన నాకులత న్నిజరాజధాని కా
శి వెడలి గంధమాదనము చేరి తదగ్రసరస్తటంబునన్. 2౮.

గీ. భక్తవత్సలు హరిగూర్చి ముక్తికన్యకాలలామంబుచన్నులకరణిఁ బరిఢ
వించుపరిపక్వఫలముల విట్టివీఁగు బదరికారణ్యవాటిఁ దపంబు సలుప. 2౯.

క. నరనారాయణు లనియెడు పరమమునులు వచ్చి ధరణిపాలకులాగ్రే
సర వరము వేఁడు మన నా నరనాథుఁడు వారిఁ జూచి నవ్వుమొగముతోఁన్.

క. నాదుమనోరథ మూలత్రీదయితునిచేతఁగాని మిముబోఁటులచేఁ
గాదు చనుఁడు దూడలతర మా దంటులు గొనక ననిన మౌనివతంసుల్. ఆగు.

చ. అకటకటా నృపాల పరిహాసము చేయుట భావ్యమే గణిం
పక మధుకైటభాంతకునిపంపున నీహృదయంబులోనికో
రిక సమకూర్తు మన్న విని శ్రీరమణీపతికిం బ్రియంబుగా
సకలమఖక్రియల్ సలుప సంపద యీవలయుం బ్రసన్నతన్. ఆఁ.

క. అనవుడు విశాలనృపుఁ జూచి నరుం డిట్లనియెఁ దపము చేయుఁ భువనా
వనకరుఁ డీనారాయణుఁ డనిశము ననుఁ గూడి బదరికారణ్యమునఁ. ఆ3.

సీ. సర్వజ్ఞకాములు ఋషు మైనయీతనిఁ గులవృద్ధికాములు కూర్మ మైన
యీతనిఁ గిటి యైనయీతని ముక్తికాములు పాపహరణకాములు నృసింహుఁ
డైనయీతనిఁ బొట్టి యైనయితనిఁ బరిజ్ఞానకాములు రాముఁ డైనయీత
ని ధనకాములు చారధి యైనయీతనిఁ బ్రబలారిజయకాములు బలకృష్ణు
లైనయితనిఁ దనయకాము లఖిలజగద్ర పూర్వసౌందర్యకాములు బుద్ధుఁ డైన
యితని మాయాసుతుం డైనయితని నాధిపత్యకాములు గొలుతురు పార్థివేంద్ర.

గీ. కానఁ గల్కివ్రతము సల్పు నా నృపాలకాన్వయోత్తంసుఁడు విశాలుఁ డట్లు చేసి
లీల రాజ్యంబు వడసెఁ దాలిచె విశాలనామము బదరికాటవి నాఁటనుండి. ఆగి.

ఉ. అంబుధిగాడ్పు నాభికుహరాగ్రముతమ్మిఁ గదల్పఁగా శరీ
రంబున నంతటం గలయ రాలినపుప్పొడి కప్పుకొన్నపో
తాంబరమో యనఁ బ్రమోదమున శ్రీరమణీపతి పద్మనాభుఁడై. ఆఁ.

గీ. ఆసరోరుహనాభప్రియంబు గాఁగ నాశ్వయుజశుద్ధదశమి సత్యంతభక్తి
సముచితాచారములు పూర్వసరణిఁ దీర్చి నిష్టవర్తనుఁ డేకాదశీదినమున. ఆ3.

వ. స్నానాదికృత్యంబులు జరపి దివ్యవిమానసమానప్రకాశం బైనమంటపావకాశం
బున రాత్రి విష్ణుదేవుం బూజించి పద్మనాభాయ నమో యని పాదంబులు పద్మ
యోనయే నమో యని కటీరంబును సర్వదేవాయ నమో యని యుదరంబును బుష్క
రాక్షాయ నమో యని యురంబును నవ్యయాయ నమో యని భుజంబులును శం
ఖాయ నమో యని శంఖంబును చక్రాయ నమో యని చక్రంబును ప్రభావాయ
నమో యని శిరంబునుం బూజించి తద్దేవతాగ్రభాగంబున మౌనవ్రతంబునకుం

బోలెఁ గలశంబులు నిలిపి మధ్యమకలశంబుమీఁద సహిరణ్యగర్భనాభిసరసిం
జైనయథాశక్తిజాంబూనదనిర్మితపద్మనాభప్రతిమం బ్రతిష్ఠించి షోడశోపచారం
బులు సలిపి జాగరణంబు చేసి మఱునాఁడు సూర్యోదయంబునఁ గలశప్రతిమోదా
నంబులు గావించి తదనంతరంబున నిలానిలింపులకుఁ బాయసాహారంబు సదక్షిణం
బుగా నొసంగి భృత్యవర్గసహితుండై భుజియించినఁ గోరినకోర్కులు సిద్ధించు
నిష్టహోమ్రతాచరణంబునకు నొక్కఁయితిహాసంబు చెప్పెద నాకర్ణింపుము కృత
యుగంబునఁ దొమ్మిదివర్షంబులలో నొక్కవర్షంబునకుఁ దనపేర భద్రాశ్వవర్ష
నామధేయంబు గల్పించినభద్రాశ్వుండు భద్రాసనంబున భద్రగజగామినీకర
చమరవాలవాతూలకించిన్చంచలచికురాంచలుండై మండలేశ్వరులు గొలువఁ గొలు
వున్న సమయంబున. చ.

సీ. సరిగా జగత్పరిపంచముతోడ నొకపంకఁ దూనిక వచ్చినచొడ్డుపిలె
ప్రేమ చెట్టిపఁ లోపాముద్రమోముదామరతావి గ్రొలుచుఁ దిరుగుతేఁటి
వానకాలంబుచే పండుటట్టిసజలం జెల్లఁ జేర్వఁగఁ జాలుచిల్లగింజ
పరిపూర్ణసంభగగర్భం బనుక్తిగో మొనపినకట్టాణిముత్తియంబు
సింధురామాళుగము రోదసీకటాహ! కుహరపాటనపటుకీటకోటికోటి
వింధ్యనగబలిదైత్యప్రతివిక్రమాంఘ్రి! బుషికులాగ్రేసరుఁ డగస్త్యుఁ డేగుదెంచి.

శా. ఆభాస్వత్కలశాళిమండనముచే నర్ఘ్యాదిపూజల్ జయా
ర్చిర్భావంబున నంది వైరిజలదశ్రేణీమహామాతరి
శ్వా భద్రాశ్వ పథశ్రమాపనయనేచ్ఛ న్నీనివాసాంతర
క్ష్మాభాగంబున నేడునాళ్ళు నిలువంగాఁ గోరి యేతెంచితిక్. గం.

గీ. అని తదీయానుమతి నుండి మునివరుండు! సవతు లేనూఱుగురుపరిచారికలవి
ధంబున భజింపఁగా నున్నధరణివిభుని! యింతిఁ గాంతిమతీదేవి నెదుటఁ గాంచి.

క. ఒకదినమునఁ జేసినపూ!జకు మెచ్చి యితనికి నిట్టిసామ్రాజ్యము కొం
చక యిచ్చినహరి నెఱుఁగమి! నకటకటా మోసపోయె నఖిలజగంబుల్. గఁ.

మ. అరరే శౌరి బళీ ధ్రువుం డహహ భద్రాశ్వుండు వహ్వా తలో
దరి ప్రహ్లాదుఁడు మేలు బాపు మహిభర్తల్ విభ్రు లౌరా వణీ
శ్వరులాహో కసుగాపు సాధు మదవద్వాతాపిదైతేయసం
హరణప్రౌఢిఁ బ్రసిద్ధుఁ డైనమునిమర్ధూ యంచు నుద్బాహుఁడై. గఁ.

క. ఆనందబాష్పములు గనుఁగొనల దిగజాఱ నూలుకొనుపులకలతో
మేను గనుపట్ట హాసంబాననమున మొనపఁ బాత్ర లాడుచు నున్నఁ. ౯౫.

క. ఆకలకలంబు విని ధాత్రీకాంతుఁడు వచ్చి తాను దేవియు వినతుం
డై కుంభజ యాహర్షం బేకారణమున జనించె నెఱిఁగింపు దయఁ. ౯౬.

క. అనవుడు భద్రాశ్వనిఁ బేరొక్కని భూవర నీవు నీపురోహితులు వధూ
జనములు నకటకటా నామనము దెలియ లేక మూఢమతు లైతిరిగా. ౯౭.

సీ. నావుడు దండప్రణామంబు చేసి భద్రాశ్వుఁ డగస్త్యమహామునీంద్ర
దేవరపలుకులు దెలియ మాకు వశంబె కృపతోడ నానతి యి మ్మటన్న
సరనాథ పూర్వజన్మమున నీదేవి యీభామ వైనిశనామపట్టణమున
హరిదత్తుఁ డను పేరఁ బరఁగుకోమటియింటివరవుడు శూద్రాన్వాయమున జ
నించి దానికి విటుఁడవై నీవు నట్టి సంజ్ఞ నావైశ్యనకుఁ బరిచర్య చేసి
తిరుగుదువు సెట్టియు మురారిచరణకమలయుగళనిశ్చలభక్తిసంయుతుఁడు గాన.

వ. ఆశ్వయుజశుద్ధద్వాదశీదివసంబునఁ బద్మనాభవ్రతంబు సలుపుచు విష్ణుదేవాలయం
బునకుం జని మహోత్సవంబు గావించి దాసీదాసు లైనమి మ్మిద్దఱు దీపమాలికలకుం
గావలి పెట్టి మరలి యింటికిం బోవుటయు దీపమాలిక లతిప్రయత్నమ్మునఁ గాచిన
పుణ్యంబునఁ బ్రియవ్రతవసుంధరాధిపతికిం బుట్టి పట్టాభిషిక్తుండ వైతివి నాఁడు
నీకుం బ్రేయసి యైనదాసియు నిక్కాంతిమతియై జనించె భద్రాశ్వనరేశ్వర పర
కీయదీపజ్వాలనఫలంబున నిట్టిసామ్రాజ్యంబు సిద్ధించె నిజద్రవ్యంబు వెచ్చపఱిచి
లక్ష్మీపతికి దీపంబులు సమర్పించినవారిభాగ్యంబు చెప్ప నెట్టివారికిని వశంబు
గాదు గావున శ్రీహరిం బ్రశంసించితి బాల్యంబున నందనవనంబునం దపంబు చేసి
వాసుదేవప్రసాదంబున నసాధారణపదంబు వడసెం గావున ధ్రువు నుపశ్లోకించితి
రాక్షసవంశంబున సంభవించి యొండెఱుంగక పుండరీకాక్షుం గొలిచి నిలిచెం
గావునఁ బ్రహ్లాదు వర్ణించితి భర్తకుఁ దాత్పర్యంబునం బరిచర్య నడపి తత్పరో
క్షంబునఁ గౌస్తుభవక్షు నారాధించి మోక్షంబు గనుం గావున వనిత వినుతించితి
నిన్ను సంస్తుతించు లెఱుంగు మున్న చెప్పితి వెన్నుండు ప్రసన్నుండుగా జన్మం
బులు నిష్క్రింప సామర్థ్యంబు గలదు గావున రాజుల విప్రుల వైశ్యులం గొనియాడితి
బ్రాహ్మణశుశ్రూషలు మొదల వదలక వారిముదల నారాయణభక్తియుక్తుం డైన
మాత్రంబున ముక్తివరారోహ వరియించుఁ గావున శూద్రుం బొగడితి మధుమథన
చరణకమలమధుకరాయమానమానసుండనై మెలంగుదు గావున నన్ను బహూకరిం
చుకొంటి నని వెండియు. ౯౮.

గీ. కృతయుగంబున నొక్కయేటఁ ద్రేత నాఱు నెలల ద్వాపరమున నెలఁ గలుగుపుణ్య
ఫలము గలివేళ శ్రీవిష్ణుభక్తు లైన విమలమతులకు దివసమాత్రమునఁ గలుగు. ౯౯.

క. ఈవిధము నిశ్చయించియు శ్రీవిష్ణుపదాబ్జభక్తి చేకొనమికి నే
భావంబులోన రోసి కదా విశ్వము మోస పోయె నంటి నృపాలా. ౧౦౦.

క. అని చెప్పిన భద్రాశ్వుఁడు వినిపింపుము సులభ మైనవిష్ణువ్రత మ
న్న నగస్త్యమునీంద్రుఁడు మన్నన నానతి యిచ్చెఁ బద్మనాభవ్రతమున్. ౧౦౧.

సీ. సత్యతపోమునీశ్వర యివ్విధంబునఁ దాఁ బద్మనాభవ్రతంబు చెప్పి
జననాథుఁ జూచి పుష్కరతీర్థమున వసించినకుమారస్వామిఁ గని భజించి
క్రమ్మఱి వత్తు నీకడకు నంచు నగస్త్యబుషికులోత్తంసుఁ డదృశ్యుఁ డైన
భార్యాయుతంబుగా భద్రాశ్వమేదినీపతియు నీపద్మనాభవ్రతంబు
చేసి విష్ణునికరుణావిశేషమున ననేకసత్పుత్రపౌత్రాభివృద్ధి గాంచి
మఱియు గర్వాంధపరిపంథిమథనపటుభుజాగ్రపీఠిక భరియించె నబ్ధికాంచి.

శా. అంతం గార్తికశుక్లపక్షమున వింధ్యారాతి యే తెంచె భూ
కాంతుండు న్మునిసార్వభౌమునకు నర్ఘ్యం బిచ్చి మాణిక్యసిం
హాంతస్థాపితభద్రపీఠమున నధ్యాసీనుఁ గావించి శు
ద్ధాంతస్త్రీసహితంబుగా సవినయుం డై మంజువాగ్వైఖరిన్. ౧౦౩.

గీ. ఆశ్వయుజమాసమున భవదాజ్ఞ నేను భక్తిఁ జేసితిఁ బద్మనాభవ్రతంబు
తాపసోత్తమ యిఁక నేవ్రతంబు కార్తికమునఁ జేయుదు ననవుడుఁ గలశభవుఁడుం.

శా. పద్మానాథా నయనీక్ష తేందురవితేజఃపుంజ మంతర్ముఖం
బై నైజోదరగుప్తలోకములు సాంద్రాలోకముల్ చేయ ల
క్ష్మీనారీహృదయేశ్వరుండు శయనించెన్ యోగనిద్రానుసం
ధానానందమునన్ మహోంబునిధిలో నారాయణాకారతన్. ౧౦౫.

గీ. అట్టినారాయణునకుఁ బ్రియంబు గాఁగఁ గార్తికంబున శుక్లపక్షమున దశమి
నాఁడు పూర్వప్రకారంబున నరుఁడు సముచితవిధులు దీర్చి యేకాదశీదినమున.

వ. స్నానాదికృత్యంబులు జరపి సౌభాగ్యలక్ష్మీకర్ణకుండలం బైనమంటపమండలంబున
శౌరి నారాధించి సహస్రశిరసే నమోయని శిరంబును బురుషాయ నమోయని భుజం
బులును విశ్వరూపిణే నమో యని కంఠంబును జ్ఞానాస్త్రాయ నమో యని శంఖ
చక్రంబులను శివత్వాయ నమో యని యురంబును జగద్ధరిసిష్ణవే నమో యని
యురంబును దివ్యమూర్తయే నమో యని కటీరంబును సహస్రపాదాయ నమో

యని పాదంబులును విలోమప్రకారంబునఁ బాదాదిగా నన్నులోమప్రకారంబున నేతన్నామధేయంబులఁ బూజించి నారాయణాయ నమో యని సర్వాంగంబు లఁ బుష్పాంజలి సమర్పించి తద్దేవతాగ్రభాగంబున మానవతంబువలెం గలశంబులు నిలిపి మధ్యమకలశంబునుఁద యోగనిద్రాముద్రితలోచనం బైనయథోశక్తికనక నిర్మితనారాయణప్రతిమం బ్రతిష్ఠించి షోడశోపచారంబులు సలిపి జాగరణంబు చేసి మఱునాఁడు సూర్యోదయావసరంబునం గలశప్రతిమాదానంబులు గావించి ధరణిబృందారకులకుఁ బాయసాహారంబు సదక్షిణంబుగా నొసంగి భృత్యులుం దాను భుజించిన నభీష్టఫలంబులు సిద్ధించు నిమ్మహావ్రతపుణ్యంబునఁ గృతార్థత్వం బునం బొందినవారి వినుము. ౧౦౭.

గీ. కనియెఁ భరతు శకుంతల గనియెఁ గార్తవీర్య హైహయనామపృథ్వీధవుండు
కనియె మాంధాత యువనాశ్వజనవిభుండు,మఱియు రాజులు భాగ్యసంపన్ను లైరి.

సీ. శరధినిమగ్నయై ధరణి గావించి వారిజనాభుచే నుద్ధరింపఁబడిన
కతన నీపంబ్రెండు,వ్రతములు గూడంగ ధరణీవ్రతం బనఁ బరఁగె నీవ్ర
తములకుఁ గనకప్రతిమల దానము చేయ మత్స్యకూర్మాదినామముల మాస
నామంబులు వచించి నానాశ్రుతిపఠనపారంగతుం డైనబ్రాహ్మణునకు
నెంత విత్తంబు దా నిచ్చె నంతియ ఫల,మర్థవేదికి నిచ్చిన నందు రెట్టి
ఫలము పరతత్త్వ మెఱిఁగినపాంచరాత్రకునకు నర్పించిన సహస్రగుణఫలంబు.

సీ. ఆకారసంపద నైకొని కనుపట్టుమోక్షలక్ష్మీకాంతమురువు గురువు
జ్ఞానవాసన వెదచల్లునిర్మలతపఃప్రమదవనీవాటిపరువు గురువు
క్రోధాదిసకలదుర్గుణములఁ బెడఁబాపుపరమశాంతిరసంబుకరువు గురువు
కరము విచిత్రంబుగా శాశ్వతైశ్వర్యగరిమంబు లేఁ తెంచుతెరువు గురువు
దురితమృగశాబకములవాగురువు గురువు! నీపదాంబుజయుగళనిర్మలభక్తి
నతిపరాయణశిష్యకామితఫలప్రదానమున మించునవకల్పతరువు గురువు. ౧౧౦.

వ. కావున నవిద్యోవా సువిద్యోవా గురు రేవ జనార్దన యనువాక్యంబు గలుగుటం జేసి గురువులగుణదోషంబు లెంచినఁ బాతకంబు ప్రాపించు సంసారసాగరో త్తారకుం డైనగురువుం బూజింపక పరిహరించి యితరులఁ జేపట్టుట పేరోడ విడిచి వదరు వట్టుట యిట్లగుట యెఱింగి మొదల గురువుల సంభావించి తదనుమతం బునఁ జేసిన దానాదికృత్యంబులు సఫలంబు లగు నిమ్మహావ్రతంబు వినినఁ జదివిన నిహపరసౌఖ్యంబులు గలుగు ననిదూర్వాసుండు సత్యతపునకుం జెప్పె నని వర్ణ హదేవుండు చెప్పిన వసుమతి తరువాతివృత్తాంతం బానతి మ్మని విన్నవించిన.

ఉ. ఆహ్వనిజాభిధాన వివిధాజివినోద్యసుహృద్యశపయో
లేహ్యసిలేలిహాన సరళీకృతసజ్జనచిత్తభూషణా
ప్రౌఢ్యవధాన దిక్తటకరంభితసంతతదానచాతురీ
రూఢ్యసమాన యావతగురు స్తనమర్దనహస్తపల్లవా. ౧౧౪.

క. సుశ్లోక సకలసుకవీం|ద్రశ్లాఘ్య ప్రతాపగుణఘురాదోరాలా
నాశ్లేధబద్ధజయేభమ| దశ్లక్ష్ణస్థాసకీకృతకురంగమదా. ౧౧౩.

మాలిని. బహులబలరజోజంబాలితాకాశగంగా
విహృతిసమయమజ్జద్వృత్తిభిద్ధంతిధావ
శ్యహరణకరణార్థాత్యంతసంరోధశంకా
వహసహజమహోనిర్వాహకీర్తిప్రవాహా. ౧౧౫.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినందినంది సింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభిధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహాప్రబంధంబునం దష్టమాశ్వాసము.

శ్రీ

వరాహపురాణము.

నవమాశ్వాసము.

క. శ్రీవనితావరభావన! పావనితాంతఃకరణ కృపానిత్యవినా
భావనితాంతబలాశ్య పరావనితాపకర యీశ్వరాధిపునరసా ౧.

వ. అవధరింపు మవ్వరాహదేవుండు వసుధ కిట్లనియె నట్లు సత్యతపోముని దూర్వా
సువలన విచిత్రం బైనధరణీవ్రతచరిత్రంబు విని ధన్యుండ నైతినని తదనుమతంబున
హిమగిరిపరిసరంబునకుం జని పుష్పభద్రాభిధానధునీకనకసౌగంధికగంధబంధుర
మంథరగంధవాహసమాగమంబుల భద్రనామధేయవటవినిద్రచ్ఛాయావిభ్రమంబులఁ
జిత్రాహ్వయశిలాస్థలవిశ్రమంబుల జననజ్ఞా నిదాఘపరిశ్రమంబు నడంచునొక్క
పుణ్యాశ్రమంబునఁ బరబ్రహ్మ విద్యానుసంధానపరుండై నిలిచె నతనిచరితంబు
లత్యద్భుతభరితంబు లవి మీఁదట నెటేఁగించెద. ౨.

క. అనిన విని ధరణి వినయం!బునఁ గల్పసహస్రములకు మునుపట నేఁ జే
సినయీసువ్రతము దల!పునఁ బడియె భవత్ప్రసాదమున జగదీశా. 3.

గీ. నాఁడు దనకుఁ బద్మనాభవ్రతము చెప్పి! తీర్థయాత్ర పోయి తిరిగి వచ్చి
నపు డగస్త్యు నేమి యడిగె భద్రాశ్వుఁ డ!మ్మాని యేమి పలికె నానతిమ్ము. ౪.

మ. అనినం గైతవపోత్రి ధాత్రి కను వింధ్యారాతి యే తెంచినం
దనయిల్లాండ్రునుఁ దాను నేమమున నానాపూజనల్ చేసి నూ
తనరత్నాసనమధ్యసీమమున నధ్యాసీనుఁ గావించి మె
ల్లన భద్రాశ్వనృపాలపుంగవుఁడు ఫాలన్యస్తహస్తాబ్జుఁడై. ౫.

క. స్వామీ యేసత్కర్మము! చే మోక్షప్రాభవంబు సిద్ధించును మూ
ర్తామూర్తప్రతిపత్తుల! నేమిట శోకంబు లుడుగు నెటేఁగింపు మనఘా. ౬.

గీ. ధరణినాథ మోక్షధర్మాఖ్య మైన యీ!ప్రశ్న మడుగఁ జెప్ప బ్రహ్మ కైన
నలవి గాదు చేరువై యుండు దవ్వగు!గాన వచ్చి యుండుఁ గానరాదు. ౭.

మ. అశుభధ్వంసక మిందుకుం దగునుపాఖ్యానంబు నేఁ జెప్పెదఁ
విశదీభూతము గాఁగ రేయిఁ బగ లుర్వీముఖ్యభూతావళుల్
దిశ లద్రుల్ జలధుల్ దినేశవిధులుఁ లేకుండుకాలంబునఁ
బశుపాలుం డనురాజు దాఁ బశువులఁ బ్రఖ్యాతిఁ బాలింపుచుఁ. ౯.

క. వేడుక నొకనాఁ డంబుధి। చూడం జని కుపితహరికిశోరచపేటా
ప్రేడితకరిఘీంకార। ప్రీడితసంవర్తఘనము వేలావనముఁ. ౧౦.

సీ. విస్మయం బంది ప్రవేశించుచోఁ గొన్ని పాముల నెనిమిదిపాదపముల
నొకమహానదిఁ దిర్యగూర్ధ్వప్రచారుల నేగురుపురుషుల నినసహస్ర
దేదీప్యమానంబు ద్రిప్రకారము త్రివర్ణాధారయుక్తంబు నధికతరవి
శాలంబు నైనవక్షుతోడిచపలాక్షి నొక తెను జూచుచు నొంటిఁ దిరుగు
చుండ నివి యిన్నియును భీతి నొక్కఁటై వినాశమునఁబొందెనంతనానరవరుండు
దొంగలకుఁ జిక్కి తింక నేభంగి నాకు। విడుద లౌ నని చింతించువేళ నెదుట.

క. ఎక్కడ వోయెద వింకం। జిక్కితి గా కనుచుఁ గృష్ణసితరక్తతనుం
డొక్కఁ డెదిరె వానివలన। నొక్కఁడు మహదాహ్వయమున నుదయమునొందెఁ.

క. వా రిద్దఱు నారమణిని। రా రమ్మని సన్న చేసి రయమున ముగురుం
జేరి పశుపాలు నొక్కనిఁ। గ్రూరతఁ బైకొనిరి మఱియుఁ గొందఱుపురుషుల్.

చ. వడి నరికట్టుకొన్న జనవల్లభుఁ డంబుదపఙ్క్తిచేతిలోఁ
బడినహిమాంశుమండలముభంగిఁ దిరోహితుఁ డయ్యెఁ జోరు ల
ప్పుడు బెడిదంపుఁగైదువులు పూని పరస్పరలీను లైనచోఁ
బొడమె నృపాలుగేహము నభోమణికోటివిభాసమాన మై. ౧౩.

మ. మఱియుం గోటులసంఖ్యలై ధవళసద్మంబుల్ విచిత్రంబుగా
నెఱి చూపె న్మరుదంబువహ్నివియదన్వీతంబు లాయిండ్లలో
మెఱుఁగుంబోఁడి వసించె నోర్తు బహుకుంభీబింబితార్కాకృతిఁ
నటకెం దద్గృహమస్తకంబులు మహీనాథుండు శీఘ్రంబునఁ. ౧౪.

క. ఆపశుపాలనృపాలుభు। జాపాటవమును సమీకజయము మజ బళీ
బా పని త్రివర్ణపురుషుం। డాపోవక పొగడె సవినయాలాపములఁ. ౧౫.

క. వెఱపింపఁ బోయి వెఱచిన। తెఱఁగున నే మేమ చిక్కితిమి నీచే నిం
దఱమును బరమేశ్వర యి। త్తటి నీదేహమున నుండెదము పుత్రులమై. ౧౬.

వ. అనినఁ బశుపాలనృపాలుండు కృపాళుండై కర్ణామృతంబు లైనవచనంబులఁ దత్త్రి
వర్ణపురుషు నాదరించి వత్సా భవత్సాహాయ్యంబునం గదా నిర్జేపుండ నగుట

తెగుటకుం బొడమునటకు నిలుచుటకు నీవ కర్తవై వర్తింపు మని నియోగించి నిజాత్మ జత్వంబును బ్రసాదించి వారిలో వారిలోనితామరపాకుచందంబున నేమిటం బొరయక తిరుగుచుండె నంతటఁ ద్రివర్ణపురుషుండు మహత్తను పేరిటివానిఁ దన వంటిపట్టి నొకనిం బుట్టించె నతనివలన బోధస్వరూపిణి యైనకన్యక జన్మించె నాలలనవలన విజ్ఞాననిగమం బైనమనంబు జనించె నమ్మనంబువలన నతిసౌమ్య లేవురు పురుషులు సంభవించిరి వారివలన నక్షోభ్యాను లుద్భవించిరి వీర లిద్దఱు మున్న పశుపాలు నాక్రమించినచోరులు తారు నిరాకారు లైన బహుద్వారంబు నేకస్తంభాధారంబును జతుష్పదోదారంబును నదీసహస్రవిహారంబు ననేకజల కూపాలంకారంబు నగుపురంబుం బ్రవేశించి యొకస్వరూపం బగుటయుఁ దత్క్షణంబ పశుపాలుండు మూర్తిమంతుండై పురంబు ప్రవేశించి సూక్తవాక్యంబు లైనవేదం బులు సంస్మరించి తదుక్తవ్రతాదికృత్యంబు లాచరించి కర్మకాండంబు నడపి జడి సినకతంబున. ౧౭.

క. అలయికతో నిద్రకుఁ బడి। తలలు భుజాస్తంభములుఁ బదంబులు వేదం
బులు నాలుగేసి కలమె।చ్చులబంగారంబువంటిసుతునిం గనియెఁ. ౧౮.

క. అది మొద లాపశుపాలుఁడు। మదవత్కరివరశిరస్సమారూఢుండై
యుదధివనతృణాదికములఁ। జెదరక విహరించెఁ బశువశీకరలీలఁ. ౧౯.

ఉ. భద్రాశ్వక్షితిపాల చెప్పితి భవత్పిణ్ణానురూపంబుగా
రుద్రాంభోరుహగర్భముఖ్యులకు వాక్రువ్వంగ రా కద్భుతో
న్నిద్రం బైనమహేతిహాస మిదియే నీయందు నాయందు స
ర్వద్రవ్యంబులయందు నొక్కసరియై వర్తించు నూహించినఁ. ౨౦.

సీ. విను మింక సంభూతవివరంబు పశుపాలువలనఁ బుట్టినచతుర్వక్త్రుఁ డఖిల
వేదశాస్త్రగురుండు వెడలెఁ దత్తనువున స్వరనామధేయుండు సప్తమూర్తి
పురుషార్థములు తత్పోషక్తంబు లందులో మొదటిది నాల్గుకొమ్ములవృషభము
రెండవ దర మూదండది కామ మిమూఁడును లయ మైన మోక్ష మనఁగఁ
బరఁగె నాసప్తతనునిప్రభావ మెఱుఁగఁ। దలఁపు గలవారు వర్తింపవలయు వరుస
బ్రహ్మచారిత్వమున ధర్మపరత భృత్యభరణమున సోహమస్మి యఁ భావమునను.

వ. మఱియు నాచతుర్ముఖుండు నిజాపత్యంబు లైననిత్యానిత్యస్వరూపంబుల సప్తస్వ
రంబులం జూచి పితృపుత్రపుత్రుండు పితామహనామధేయుం డగు నని వేదంబులు
చెప్పి నిప్పుడు మాతండ్రిమాహాత్మ్యగుణంబులలోన నొక్కటియు మత్తనూజుల్ల
వలనం గాన రాదు నాదురంతచింత వాయునుపాయంబు లే దని తమతండ్రిం

దలంప నాక్షణంబ కర్ణసాక్షి లక్షదుర్నిరీక్షుం బైనకాక్షేయకంబు సాక్షాత్కరిం
చినం గైకొని రూక్షకటాక్షేక్షణుం డై సమక్షస్థితస్వరంబుశిరంబు ఖండించిన
నది నారికేళఫలాకారంబునుం బ్రధానబృహద్దశధావృతంబు నై విజృంభించినం గని
కృపాణంబునం దిలప్రమాణంబుగా నఱికిన దశాంశోనం బయ్యు నహంకరించె
నదియునుం దునిమినం బదియవపాలు నిల్చి డాసిన భూతాది నని పలుక నలుక నేఁ
బదిరెండవభాగంబు చిక్కం జక్కడంచె నదియు స్వావకాశఃస్వావకాశ యని
ప్రేమోయ రోయక ప్రేయుటయుం బదియవభాగంబు శేషించి కంపయామి యని
ఘూషింప రోషంబున నదియును విదళించిన సౌమ్యంబు సూక్ష్మంబు నైనతేజంబు
గానంబడియె నదియు మథియింపం బదనంతరంబ. ౨౨.

గీ. భూరుహంబు పొరలు పొరలుగఁ జెక్కినఁ, గానవచ్చుచేవకరణిఁ గానఁ
బడియె నప్పుడు పశుపాలుండు ద్రసరేణు, మూర్తికోడసుతుఁడు మోదమంద. ౨౩.

క. ధరణీనాయక యేత, త్స్వరము శరీరప్రవృత్తి తచ్చిరము నివృ
త్తి రహస్య మీకథ చరా, చరసృష్టికి మొదలు బోధసంపద నొసఁగుఁ. ౨౪.

మహాస్రగ్ధర. అనినం భద్రాశ్వఁ డాసంయమిపతికి మహాత్మా పరిజ్ఞాన మేదే
వునిఁ గొల్వం గల్గు నీజీవుల కనుదుఁ జతుర్వ్యూహుఁ బక్షీంద్రవాహున్
వనజాక్షుం గొల్వ భయార్ణవతరణి పరిజ్ఞానసౌఖ్యంబు లబ్బున్.
జననాథోత్తంస యీప్రశ్నమునకు నితిహాసం బెటింగింతు నీకున్. ౨౫.

సీ. భవదూరపథమునఁ బరమభాగవతులమూఁకలు నడపించు మొత్తగాఁడు
ప్రోడయై నూఱుతంత్రులవీణ వాయించు సరిలేనిజగడెట్టిజంత్రగాఁడు
పూసిగొండితనానఁ బోయి యెవ్వరి కైన గొడవలు గావించుకొండెగాఁడు
గానప్రభావాఢ్య లైనతుంబురుపర్వతులతోడికూరిమిచెలిమికాఁడు
ప్రబలసంసార మనులేమి బడలి తన్ను, వేఁడువారల కెల్లను విష్ణుభక్తి
సారదీనారదుఁడు తనుచ్ఛవిగుచ్ఛధుతశరన్నారదుఁడు నారదుండు మున్ను.

క. మానససరోవరమునకుఁ, దానం బాడంగఁ బోయి దరహాసవికా
సాననయానవిలాసధు, రానతసారసల నప్సరసలం గనియెన్. ౨౭.

శా. ఆరామామణు లందఱున్ మహతికాయల్ మంజుశింజానతం
త్రీరావంబులచే నిజస్తనములన్ దీపింప లీలాగతిన్
జేరన్ వచ్చి మునీంద్ర మాకు నెపుడున్ జేతోభవుం గన్నయో
య్యారిన్ శౌరి వరించు వేడుకలు మల్లాడున్ మనోవీథులన్. ౨౮.

గీ. అబ్బు నే మాకు నీకోరి కనిన బడుచు।లార ప్రాయంపుమదమున మీరు నాకు
ప్రొక్క రైతిరి యీదోస మొక్కజాడ। వెఱచిపా మెడుమురహర స్మరణమునను.
క. ఇప్పుడు మీకుం జెప్పెద। నప్పురుషోత్తముఁడు వరదుఁడై మిము నొకరిం
దప్పక వివాహ మగుటకుఁ। జొప్పడినమహోవ్రతంబు సులభము గాఁగన్. 30.
వ.సకలసుమనోవికాసమయంబును మదనవిదళితమానినీసమయంబు నైనవసంతసమయం
బున విరహిజనవిపక్షుం బైనశుక్లపక్షుంబున ద్వాదశీదివసంబున నుపవసించి మరంద
బిందునిష్యందశీతలం బైనపుష్పమంటపతలంబునఁ బరిస్తృతవిచిత్రవస్త్రీకల్పం బైన
తల్పంబున వెండిం జేసినపుండరీకాక్షు లక్ష్మీయుతంబుగా నిలిపి షోడశోపచారంబు
లు సలిపి మనోభవాయ నమోయని శిరంబును ననంతాయ నమో యని కటీరంబును
గామాయ నమో యని బాహుమూలంబులుం గుసుమస్త్రీయ నమో యని యురు
రంబును మస్మథాయ నమో యని పాదంబులు హరయే నమో యని సర్వావయ
వంబులుం బూజించి పిదప నిక్షువండంబులు నాలు గద్దివునినలుదిక్కులం జెట్టి
ప్రదక్షిణపూర్వకంబుగా ప్రొక్కి హృద్యంబు లైనన్నత్తగీతవాద్యంబుల జాగర
ణంబు చేసి మఱునాఁడు సూర్యోదయావసరంబున నధీతవేదవేదాంగుండును సం
పూర్ణసకలాంగుండును విష్ణుభక్తిభాసురుండును నైనభూసురునకుం దత్ప్రీతిమ
దానం బిచ్చి భోజనదక్షిణాదికంబుల బ్రాహ్మణులం దృప్తులం జేసినం గేశవుండు
మీకు నధినాయకుం డగు నిది యిట్లుండె మీరు నాకు నుద్దండంబున దండంబు
వెట్టనికతంబునఁ గొండొకకాలంబున నేతత్సరోవరతీరంబునం దపంబు సలుపు
నతివిశిష్టు నష్టావక్రమహాముని బరిహసించి తచ్ఛాపంబున గోపాలబాలికలై భూ
లోకంబున మదనగోపాలునికిం గళత్రంబులుగాఁ గల రని హరిభక్తివిశారదుండు
నారదుం డానతిచ్చి చనియె నయ్యచ్చర లట్ల కావించి కృతార్థలయి రిది యనంత
ద్వాదశీవ్రతంబు. 31.

సీ. భద్రాశ్వభూప శుభవ్రతం బే నీకుఁ జెప్పెద విను మార్గశీర్షశుక్ల
పక్షంబునం బ్రతిపత్తిథి మొదలు దశమిదాఁక నేకభుక్తమును జరపి
నాఁటిమధ్యాహ్నంబునం గేశవుని భక్తిఁ బూజించి తా నొక్కప్రొద్దు చేసి
ధరణివ్రతంబు-చందమున సంకల్పోపవాసంబు లొనరించి ద్వాదశిదిన
మునను గేశవనామమునను సువర్ణ।సహితతిలపాత్రదానంబు సలుప వలయుఁ
గృష్ణపక్షంబుదినముల నిట్లు నడపి। దాన మీఁ దగుఁ గృష్ణాభిధానమునను. 32.
మ. అవనీనాయక యిట్టు లాశ్వయుజమాసాంతంబుగా నేకభు
క్తవిధుల్ సల్పుచుఁ జైత్రమాసము మొదల్గా నాల్గుమాసాలు స

స్తువుపాత్రంబును శ్రావణాదికములందుఁ శాకపాత్రంబు వి
ప్రవరశ్రేణికి నిచ్చి కార్తికమునం బ్రాగ్వద్విధానంబునఁ. 33.

వ. శుక్లపక్షంబునం బాడ్యమి మొదలుగా నేకభుక్తంబు సలిపి దశమినాఁడు నేమం
బున మాసనామంబున హరిం బూజించి యేకాదశీదినంబున నుపవసించి సర్వబీజ
సమన్వితంబును బాతాళకులపర్వతాంకితంబునుంగా యథాశక్తిసువర్ణంబునం జేసిన
మహీప్రతిమ సితవస్త్రయుగళంబునం బొదిగి హరిపురోభాగంబున నిలిపి పంచ
రత్నంబుల నర్చించి జాగరణంబు చేసి మఱునాఁడు నూర్యోదయావసరంబున
నేకవింశతిమహీసురులకు నొక్కొక్కధేనువును నొక్కొక్కపచ్చడంబును నొ
క్కొక్కగ్రామంబునుం గుండలాంగుళీయకగ్రైవేయకసహితంబుగా నుత్తముం
డొసంగవలయు మధ్యముండు గ్రామవిరహితంబుగాఁ దక్కినవన్నియు నీవలయు
నంతకంటెనుదరిద్రుండు యథాశక్తి భూవస్త్రభూషణచ్ఛత్రపాదుకాదులు సమర్పిం
పవలయు దామోదరప్రీతో భవ తనిభూప్రతిమాదానం బిచ్చి పద్మసాహారంబుల
బ్రాహ్మణసంతర్పణంబు గావింపవలయు నేతద్వ్రితమాహాత్మ్యంబు వర్ణింప శక్యంబు
గాదు మేదినీశ్వరా యిమ్మహావ్రతంబునకుఁ దగినయితిహాసంబు చెప్పెద. 34.

క. నందనులు లేక మున్ను ఫాలందనుఁ డనురాజు విధివలన నీవ్రత మా
నందంబున విని చేయఁ బురందరవంద్యుండు శౌరి ప్రత్యక్షుండై. 35.

మ. వినతుం డైనన్నృపాలపుంగవుఁ గృపానీ్వతేక్షణాబ్జంబులఁ
గని నీకు స్వర మిత్తు వేఁడు మనఁ బ్రఖ్యాతుం జతుర్వేదవే
ది నసంఖ్యాతవసుఁ జిదాత్మకు సుతుఁ దేహావసానంబునం
దనకుఁ మోక్షము వేఁడఁగా నొసఁగి యంతర్ధానముం బొందినఁ. 36.

క. ఉత్సాహంబున నాభూభృత్సామజుఁ డోలలాడి ప్రియసతివలనఁ
వత్సరములోనఁ గనియెను వత్సప్రియనామధేయు వరసుతు నొకనిఁ. 37.

ఉ. ఆతనయుం గ్రమోపగతయౌవనుఁ బట్టము గట్టి విశ్వధా
త్రీతల మెల్ల నేలు మని దీవన లిచ్చి ఫలందనుండు ల
క్ష్మీతరుణీమనోహరు భజింపఁ దలంచి విరక్తుఁడై పురా
రాతియనుంగుమామశిఖరంబున కేగి తపంబు చేయుచుఁ. 38.

లయగ్రాహి. అక్షురపురుష్టుతయధోక్షజనిరాకృతిరణక్షుభితకేశిముఖరాక్షసపయోజా
తేక్షణ జగత్రితయరక్షకజనార్దన సులక్షణ ఖలప్రకరశిక్షక సమస్తా
ఘక్షయకరస్మరణ కుక్షిగతలోక విజితాక్ష నిజభక్తసురవృక్ష మునిదేతా
ధ్యక్షనుత భాస్కరవశక్షకరబింబశతలక్షసమభాభరిత పక్షివరవాహా. 39.

క. సృష్టార్థము మీనకమఠ ఘృష్ట్యాదిశరీరములు ధరించితి వింతే
దృష్ట్యాలక్ష్యమె కరుణా వృష్ట్యంబుద నీయగూఢ వివరింపంగన్. ౪౦.

తురికాబంధము, క. శ్రీహరి హరిహయనుత మహి
మాహిత హిమధామభానుమండలనయనా
నాహృదయములో నిలువు స
మూహితకృప నెప్పుడుక్ మహోహిపశయనా. ౪౧.

చ. అనుచు నసేకభంగుల మహాప్రమజీాజముక్రింద నుండి సు
స్వనశుకశారికల్ ఫలరసంబులు గ్రోలక ధారణాబలం
బునఁ దనవెంబడిం జదువ ముమ్మర మై పులకాంకురావలుల్
తనువున మీఱ బాష్పసలిలంబులు గాఱ నుతింపుచుండఁగన్. ౪౨.

సీ. బ్రహ్మ మధ్యస్థుఁడై పరికింపఁ గుండలీశ్వరుఁ గ్రిందు పఱచినశాబ్దికుండు
బలిహరణపువేళఁ బ్రాపించువిబుధుల నరయుసంపన్నగృహస్థవరుఁడు
ధరకుఁ దా నొకరుండ దానపాత్ర మనంగ మఖము లీడేరించుమంత్రమయుఁడు
వేదవేదాంగాదివిద్యలలోనన పుట్టి పెరిఁగినట్టిగట్టియోగ్యుఁ
డతులసాత్వికవర్తనుం డాత్తపాద తీర్థములు చల్లుకొనెడిక్రతార్థతికి
జాహ్నవీస్నానపఫలము లీఁ జాలు పరమపావనుం డొకమఱుగుజ్జుబ్రాహ్మణుండు.

ఉ. పచ్చటయుఱ్ఱ ఫలందనుఁడు వారిజనాభుఁడె మాయచారియై
యిచ్చటి కేగుదెంచె నని యిచ్చఁ దలంచి నమస్కరింప వై
యచ్చరకామినీకరనఖాంకురలూనవిలోలపల్లవా
త్యుచ్చతరాగ్రభూరుహము దోఁచె రయంబున జానుదఘ్న మై. ౪౪.

గీ. అది గనుంగొని భూపాలుఁ డద్భుతమున వేయు నేటికి నితఁడె నారాయణుండు
నిక్కువం బని చాఁగిలి మ్రొక్కి దేవ చూపు నీరూపు నా కింక దాఁపకనిన.

సీ. గడితంపునీరాగ్రవిమడుగుదోవతి కటీరస్ఫురత్పీతాంబరంబు గాఁగ
ఱుమట్ట మగుసూఁతకోల ధగద్ధగత్కౌమోదకీగదోత్తమము గాఁగ
జలము నిండినకమండలము ఘనస్వనాడంబరకంబురాజంబు గాఁగ
గుత్తంపువట్టువగొడుగు పరాక్రమక్రమనిదర్శనసుదర్శనము గాఁగ
స్వస్తిఫణితుల దీవింపఁ జాఁపుకరము సకలకామితవరదహస్తంబు గాఁగ
సరసిజాక్షుండు కరుణ సాక్షాత్కరించి రాజ వేఁడుము వలయు వరంబు లనిన.

క. జలధిసుతాధిప నీకృప గలిగిన సజ్జనుల కిజ్జగంబులు దలఁపం
దిలమాత్రము గాన వరంబులు దక్కిన వడుగ నొల్ల మోక్షము దక్కన్. ౪౭.

ఉ. నావుదు నట్ల కాక జననాయక యేఁ జనుదేర నిప్పుడా
ప్రావనిజంబు కుబ్జతరమై కనుపట్టుట నింతనుండి యి
ప్పావనతీర్థరాజము ప్రభావము చూపుచుఁ గుబ్జకాఖ్యముం
ధావధముక్ వహించుఁ బ్రథితంబుగ విశ్వవసుంధరాస్థలిక్. ౨౮

గీ. ఇచట జంతులలోపల నెద్ది యైనఁ బెద్దనిద్రపు ప్రాణమ్ము వెట్టినేని
దాని కబ్బు విమానశతంబు గొలువ బ్రహ్మలోకేంద్రలోక సాయుజ్యపదము.

క. అని పలికి శౌరి శంఖం బున దేహము దగ్గ విడిచి హరిపురియు ఫలం
దనునకు నప్పుడె మోక్షం బొనఁగూడె మహామునీంద్ర లోహిణీ యనఁగన్.

క. ప్రఖ్యాతకుబ్జకాఖ్యా ప్రాఖ్యాన మినోదయమునఁ బఠియింప వినన్
ముఖ్యంబు లైనయిహపర సౌఖ్యంబులు గలుగు నెట్టిజనులకు నైనన్. ౨౯

వ. కావున మహానుభావుం డగునట్టేవు నీవును భజియింపు మనశ్వరభద్రంబులు గలుగు
భద్రాశ్వనరేశ్వరా యింక ధన్యవ్రతంబు వినుము మార్గశీర్షాదిమాసచతుష్టయంబున
సుభయపక్షంబులం బాడ్యమినాఁటిరాత్రి రాత్రించరారాతి నారాధించి వైశ్వా
నరాయ నమో యని పాపంబులు నగ్నయే నమో యని యుదరంబును హవిర్భుజే
నమో యని వక్షంబును ద్రవిణదాయ నమో యని భుజంబులు సంవర్తాయ నమో
యని శిరంబును జ్వలనాయ నమో యని సర్వావయవంబులుం బూజించి తట్టేవు
నగ్రభాగంబున నిర్మించినకుండంబున నేతన్నామంబులన హోమంబు చేసి ఘృత
యుక్తం బైనయవభక్తంబున నక్తంబులు సలుపవలయుఁ జైత్రాదిమాసచతుష్టయం
బున నట్లపూజాహోమాదులు సలిపి సఘృతపాయసంబున నక్తంబు సలుపవలయు
శ్రావణాదిమాసచతుష్టయంబున సక్తున నక్తంబు సలుపవలయు వ్రతసమాప్తిసమ
యంబున యథాశక్తి హాటకంబునం జేసినకృపీటయోనిప్రతిమ వస్త్రద్వయం
బునం బొదిగి రక్తపుష్పానులేపనంబులం బూజించి సలక్షణమనోహరాంగుం
డగువిప్రపుంగవు రక్తవస్త్రయుగపుష్పానులేపనాదుల శృంగారించి ధనోక్తి
యనుమంత్రంబున దానం బిచ్చినధన్యునకు దుష్కర్మంబు లడంగి పుష్కల
ధనధాన్యాదిసమృద్ధులు సిద్ధించు నేతద్వ్రతాచరణంబున మున్ను నారదునకు
శ్రీవ్రతత్వంబు మానె నీకథ వినిన చదివినవారలు ధన్యు లగుదురు మహీకాంత
యింక గాంతివ్రతంబు వినుము. ౩౦

పి. కార్తికశుక్లపక్షద్వితీయారాత్రి బలకేశవుల మంటపమున నిలిపి
బలదేవు పేరిటఁ బాదపద్మంబులు శౌరినామంబున జానువులుఁ బ్ర
లంబఘ్ను నామధేయంబునఁ గటియుఁ గేశినిషూదనాహ్వాయంబున నురంబు
కంఠభాగంబు సంకర్షణాఖ్య మహాభుజస్తంభములు శార్ఙ్గసంజ్ఞ శిరము

కేశవాఖ్యా శరీరప్రదేశ మెల్ల। వాసుదేవాభిధానాన వరుసతోడ
నంగములఁ బూజ చేసి తదగ్రసీమ। రజతనిర్మితవైష్ణవప్రతిమ నిలిపి. ౫౩.

మ. ప్రసవాద్యంబులచే నమోస్త్వమృతరూపా యంచుఁ బూజించి వే
దసమర్థుం డగువిప్రపుంగవునకుం దానంబుగా నిచ్చి గం
ధసమేతంబుగ నర్ఘ్య మిచ్చి యవభృక్తంబుక్ ఘృతవ్యక్తముక్
వసుధానిర్జరు లారగింప ప్రతిపై నక్తంబు చేయం దగున్. ౫౪.

సీ. కడమమాసము లిట్ల కావించి ఫాల్గునాదికమాసముల నెన్నిదింట నర్చ
నార్ఘ్యపాద్యాదికృత్యములు నిర్వర్తించి నక్తంబు పాయసాన్నమున జరపి
యవలహోమము కార్తికాదికంబుల రాజనములహోమము ఫాల్గునప్రభృతుల
సతిలాన్నహోమ మాషాఢముఖ్యంబుల సల్పుచు నొక్కవత్సరము నిండ
వెండిసోముని నిర్మించి వెల్లవస్త్ర। యుగళమునఁ జుట్టి చంద్రఖండోపమాను
లేపనాదుల ధాత్రీనిలింపవిభుని। భూషితునిఁ జేసి నియమితభాషణముల. ౫౫.

వ. కాంతిమానస్మిల్లోకేస్మి న్ననుమంత్రంబున దానం బొసంగుమ్రతుండు కాంతి
మంతుం డగు దక్షశాపంబున రాజయక్ష్మపరిక్షీణగాత్రుం డగునత్రిపుత్రుండు ము
న్నీమహావ్రతంబు సలిపి కదా గదాధరునికరుణావిశేషంబున నమృతకళ వడసి
సోమత్వంబునం బొంది శర్వరీసమయంబుల వెలుంగుచు సర్వౌషధిసార్వభౌమత
వహించె నిట్టిసోమునికళ బిడియునాఁ డాస్వాదించునాశ్వినేయులు ముఖ్యపక్షం
బున విష్ణువిఖ్యాతి వహింపుదురు వార యేల యీలోకంబున విష్ణువిరహితం బైన
దైవతంబు లేదు మేదినీశ్వరా యింక మగవారలకు మగువలకు సకలసౌభాగ్యం
బులు నొసంగుపరమసౌభాగ్యవ్రతంబు వినుము. ౫౬.

క. వెడఁగుఁదనంబున నీళ్ళ। న్నడు మడఁచిన రెండు గానినలువున బలిభి
న్నపడు లెందు వేఱు గారని। విడుపనివేలంబు చాటు వేదాంతంబుల్. ౫౭.

సీ. కలశపారావారకన్యకామణి నాఁగఁ గమ్మదమ్మి వసించుగట్టుపట్టి
వడఁకుగుబ్బలిరాచవారికుమారి నా సింగంబు నెక్కొడుసింధుతనయ
నెక్కలబొల్లని నెక్కవే ల్పున శేషశయ్యపైఁ బవళించుచంద్రధరుఁడు
బుడుతవెన్నెలపూవు ముడుచుదేవుఁ డనంగ వాతాశనాహితవాహుఁ డిట్లు
గా వనెడివారివేదముల్ గారువేద।ములు మతంబు లసమ్మతంబులు పురాణ
ములునుగాథాపురాణముల్ దలఁపఁగృతులు। వికృతులనిగేలిగొందురువిమలమతులు.

సీ. అటు గాన నీరహస్య మెటింగి ఫాల్గునప్రభృతిమాసోభయపక్షములఁ ద
దియనాఁ డుపవసించి నియమంబుతోఁ నుమాహరుల నైనను రమాహరుల నైన

నావహించి పదద్వయంబు గంభీరాఖ్యం గటితటి సుభగాహ్వం గడుపు దేవ
దేవాహ్వయంబునం ద్రిణయనసంజ్ఞ నాననము వాచస్పతినామధేయ
మున శిరము రుద్రనామకమున సమస్తతనువుం బూజించి తత్పురస్థలమునందుం
దేనెయును గోఘృతంబును దిలలు మేళవించి సౌభాగ్యపతయే యటంచు వేల్చి.

క. క్షారము రసమునుం జమురును గోరంతయు నాసపడక గోధూమమయా
హారములఁ జేయవలయుం బారణ ధరణీతలంబె పల్మెము గాఁగన్. ౬౦.

గీ. యావకోదన మాషాన్న మాది యైన నెలలు నాల్గింటఁ గార్తికాదులను మూటఁ
జామయిగిరికఁ బారణఁ జలిపి మాఘ శుక్లపక్షతృతీయ వచ్చుటయు నాఁడు.

శా. క్షీనాథోత్తమ పార్వతీగిరిశులం గానీ రమావిష్ణులం
గానీ యోపినపాటిబంగరువునం గావించి నేమంబునం
దానం బీఁ దగు దేనె నేయి గుడుముం ద్రైలంబు సాముద్రముఁ
ధేనుక్షీరము నున్న పాత్రములతో దేవద్వయప్రీతిగన్. ౬౭.

క. ఈసువ్రతంబు నియతిం జేసిన మగవారి కైనఁ జెలువల కైనన్
శ్రీసౌభాగ్యంబు లనాయాసంబున సంభవించు నంటవు భవముల్. ౬౩.

వ. వాంఛితసఫలతాలతావితానోపఘ్నంబును సకలకలుషోపఘ్నంబు నైనవిఘ్నవ్రతం
బు వినిపించెద ఫాల్గునంబు మొద లైననాల్గుమాసంబులం జవితిచవితిని నియతుం
డై శూరవీరగజాననలంబోదరైకదంష్ట్రాభిధానంబులం జతుర్థ్యంతంబుగా వినా
యకునిం బూజించి తిలాన్నంబున హోమంబు సలిపి నక్తంబు గావించి మఱు
నాఁడు పారణయుం జేయవలయు నైవమాసంబున యథాశక్తి భక్తినిర్మితవినా
యకప్రతిమం బాయసతిలపూరితపంచపాత్రంబులతోడం గూడ దానం బొసంగవల
యు నిమ్మహావ్రతంబు నడిపినపుణ్యులకు నిరంతరంబును నిరంతరాయంబున మనో
రథంబులు సిద్ధించు. ౬౪.

సీ. మున్ను దేవేంద్రుండు ముచ్చలించినయజ్ఞతురగంబు సగరభూవరుఁడు గనియె
నాకసంబునఁ బాఱురాకాసులపురాలు ఫాలలోచనుఁ డవలీల గెలిచె
పతగేంద్రుఁ డమరపాలితసుధాకలశంబు సాధించి తల్లిదాస్యంబు మాన్పె
నేను నభ్రంకషం బైనవారిధి నిమిషంబులో నాపోశనంబు గొంటి
మఱియు నాదిమరాజులు మత్తవేరిరాజి ఘోరాజిపీమఁ బరాజితంబు
చేసి నిష్కంటకంబుగా నాసముద్రభూమి యేలిరి యీనోము నోమి కాదె.

క. క్షితినాయక వినుశాంతివ్రత మిఁకఁ గార్తికము మొదలు వర్షావధిగాఁ
బ్రతిశుక్లపక్షపంచమి నతినియమముతోడ రాత్రి హరి నహిశయనున్. ౬౬.

సీ. భక్తి నారాధించి పదము లనంతాయ యంచు వాసుకినే యటంచుఁ బిమ్మిఁదు
తక్షకాయ యటంచుఁ గుక్షిభాగంబు వక్షస్థ్సలి కర్కోటకాయ యంచు
పద్మాయ యని గ్రీవ బాహుశాఖలు మహాపద్మాయ యని శంఖపాలకాయ
యని మోము గుళికాయ యని మస్తకంబును బూజించి వ్రతకర్త ఫులుసు చొరక
యుండ నక్షంబు చేసి పండ్రెండునెలలు నిండ నోపినపాటిపసిండిచేత
నురగములఁ జేసి విప్రుల కొసఁగ మాను। సర్వభయము లఘుంబులు శాంతిఁ బొందు.

వ. భద్రాశ్వమానవేశ్వరా యింకఁ గుమారవ్రతం బెటింగించెద మాఘమాసంబు మొ
దలుకొని ప్రతిశుక్లపక్షంబునం బంచమినాఁ డేకభుక్తంబు చేసి షష్ఠినాఁడు నిష్టా
పరత్వంబున నారాయణుఁడుం బ్రతిష్ఠించి షడ్వక్త్రికృత్తికాసుత సేనానికార్తికగుహా
కుమారస్కందనామంబులఁ బూజించి హోమంబు గావించి ఫలాహారంబునం దద్దివ
సంబు గడపి సప్తమినాఁడు శుద్ధోదనంబున భూసురసహితంబుగాఁ బారణ
చేయుచు నొక్కసంవత్సరంబు నిండిన యథాశక్తి కార్తస్వరనిర్మితకార్తికేయ
మూర్తిని సర్వేకామాస్సమృద్ధ్యంతా మనుమంత్రంబున సయుగ్మకంబుగా దానం
బొసంగి యిష్టాన్నంబుల విప్రుల సంతృప్తులం జేసినవారికిం గోరికలు ఫలించు.

క. మున్ను నలచక్రవర్తి విపన్నత బుతుపర్ణుఁబఁ బ్రచ్ఛన్నుఁడై
యిన్నోము నోమి సుమ్మా। తన్ను జగము పొగడ మగుడ ధారుణి యేలెఁ. ౬౯.

క. ఆరోగ్యవ్రత మింకఁ జెప్పెద నృపాలా మాఘమాసంబునం
బ్రారంభించి ధృఢవ్రతుల్ నెలనెలఁ బక్షద్వయిఁ షష్ఠి నా
హారాస్వాదన మాచరించి మఱునాఁ డత్యంతశుద్ధాత్ములై
మారామారమణస్వరూపు రవి నామ్నాయత్రయీవందితున్. ౭౦.

గీ. నవ్యవేదిపైని రవిసనాతనప్రభాకరాదిత్యభాస్కరభానుసూర్య
నామములు చెప్పి పూజించి నాఁటి కుసుమసించి మఱునాఁడు పారణ చేయవలయు.

క. ఈవిధమున నొకవర్షము। గావించినవారి కెల్లఁ గలుగు ధనారో
గ్యావాప్తు లిహంబునఁ బున। రావృత్తులు లేనిమోక్షమబ్బుం బిదపఁ. ౭౧.

మ. అనవద్యాత్మక యిందుకుం దగునుపాఖ్యానంబు వర్ణింతు ము
న్ననరణ్యుం డనురాజు రోషశిఖిదగ్ధాత్రివ్రజారణ్యుఁడై
వనజాప్తేందుకులక్షితీశ్వరులు సేవల్ చేయఁగా దీవ్రు లే
డనుఁ బాలింపుచు నశ్వమేధమఖకోటుల్ సల్పె సత్యున్నతిఁ. ౭౨.

ఉ. ప్లక్షానుతుఁ డొక్కనాఁ డతఁడు మానసనామసరోవరంబునం
దానము చేయఁగా నరిగి తారకమధ్యగలేఁడుఁలీల నా

నాసలినప్రజాంతర్భమునన్ వికసించినతెల్లదమ్మిలో
భానుసమానుసుంగుటముపాటిప్రమాణమువాని నొక్కనిక్. ౭౮.

మత్తకోకిల. కాంచి యెంతయుఁ గౌతుకంబునఁ గర్ణికామణిపీఠిపైఁ
గాంచనంబు హసించుకొంచెపుఁగాయముఁ భుజయుగ్మముఁ
మించుమానిసితోడియీసితనీరజంబు ధరించి నే
సంచరించెడఁ గొంచు రస్మని సారథి న్నియమించినఁ. ౭౫.

గీ. వాఁడు నరదంబు డిగ్గి దేవరకుఁ బసిఁడిగుబ్బ వెట్టినదెలిపట్టుగొడుగులీల
మెఱయ నాళంబుతోడనె పెటికెత్తు జలరుహం బంచు నావేల్పుకొలను చొచ్చి. ౭౬.

చ. కలశపయోధికన్యకయె గాదు ప్రమాకృతి దాల్చెఁ గావునఁ
నలువయె కాఁడు వక్త్రిములు నాలుగువంకల లేవు గావునఁ
జలజహితుండొ కాఁడు రథసప్తహయంబులు లేవు గావునం
దలఁపఁగ నిట్టిసూక్ష్మతనుధారణ మీ వెలిదమ్మిజాడయో. ౭౭.

మానిని. అంచు మనంబున నభ్భత మందుచు నాసరసీరుహ మంటినఁ గో
పించి ఘనాఘనభీకరగర్జలపెంపు నడంచెడు వ్రేవళిఁ
గొంచెపుమానిసి కొంచ కదల్చిన గొబ్బున సారథి మూలఁగ వీ
క్షించి నృపాలుఁడు చేష్టలు దక్కి మషీసమదేహరుచి న్నిలువఁ. ౭౮.

గీ. మురిసి మురిసి రాలె మునివ్రేళ్ళ నడుముక్కి చదుకఁబడియెఁజీముజాలుకొనియెఁ
దనువుచోఁద ముసరె దొనదొన నీఁగలు వేగిరంబె పెట్టరోగమునను. ౭౯.

క. కుష్ఠం బీగతిఁ బట్టి గరిష్ఠమనోవ్యథల నాధరిత్రీరమణ
శ్రేష్ఠుఁ డచ్చట నిలిచి పసిష్ఠుఁడు చనుదేర మ్రొక్కి చేతులు మోడ్చెఁ. ౮౦.

సీ. అమ్మునిపుంగవుం డాశ్చర్యపడి మహీపాలక యిట్టిపాపంప్రయోగ
మదరిపా టెట్లు ని న్నావరించె నటన్న నారాజు నైజకృత్యంబు చెప్ప
కటకటా యేల పోకడమాలి బ్రహ్మోద్భవం బను పేరిదివ్యాంబుజమున
కెగ్గు దలంచితి వెట్టకేలకుఁ గాని పొడగానరాదు వేల్పులకు నైన
శారదాభ్రీజుప్రాగవస్థాశరీర మధివసించినయీధవళాంబురుహము
నేను బనివడి దర్శింప నేగుదెంతుఁ గాని నిచ్చలు వెడికియు గానలేను. ౮౧.

ఆ. కైవల్యసామ్రాజ్యధవళాతపత్రం బైనయీబ్రహ్మోద్భవశతపత్రంబు మానససరోవర
మధ్యంబున నాఱు నెలలకు నొకమాఱు గానవచ్చు నని పెద్దలు చెప్పుదురు విన్న
వారలే కాని కన్నవారలు లేమి భాగ్యవశంబునం జక్షుర్గోచరం బయ్యె నేని నాక్ష
ణంబ జలంబునఁ గ్రుంకినవాఁ మోక్షలక్ష్మికి నధ్యక్షు లగుదురు సర్వదేవతాశ్రయం

బైనయిమ్మహాకుశేశయంబు పరమపురుషవరశయం బగుటకు నసంశయంబు భూ
వల్లభా దీని నపహరింపం దలంచినయపరాధంబున నీదృగ్విధవ్యాధిబాధితుండవైతి
వింతియకాని యేతదరవిందసందర్శనంబునం గృతార్థుండ వైతివి రోగంబు వేగంబ
పాయునుపాయంబు వినుమని మునిపుంగవుం డారోగ్యవ్రతం బుపదేశించినం
జేసి రాజవరేణ్యుం డనరణ్యుండు భాస్కరునికారుణ్యంబున నగణ్యలావణ్య
గేహం బగుదేహంబు వడసె నింకఁ బుత్రవ్రతంబు వినుము. ౮౨.

క. నృప శ్రావణకృష్ణాష్టమి నుపవాసం బుండి వారిజోదరుఁ బూజిం
చి పిదపఁ దిలహోమము చేసి పారణ హవిష్యమునన చేయఁగవలయున్. ౮౩.

గీ. మాసములు పదొన్నొకం డీక్రమమున నడిపి నిమ్మద నాషాఢకృష్ణాష్టమీదినమున
వ్రతి యథాశక్తిఁ గాంచనరచిత మైనకృష్ణమూర్తివ్యయము దాన మిచ్చె నేని. ౮౪.

క. ఇద్ధరణిఁ బుత్రపౌత్రసమృద్ధులు భువనప్రసిద్ధ లిహపరసుఖముల్
సిద్ధించు నిందుకుం దగబద్ధస్పృహతోడ వినుముపాఖ్యానంబున్. ౮౫.

శా. సహ్యోపత్యము మారసేనుఁ డనువిశ్వాశ్వావధూభర్త ముఁ
వాహ్యాళీగతి సర్వదిద్ధుఖములఁ సాధించియున్ సంగర
ద్రుహ్యాద్వైర్యులఁ గీటడంచియును బుత్తుల్లేసియాసౌఖ్య ము
గ్రాహ్యం బంచుఁ దపంబు చేయ నరిగెం బ్రాలేయపుంగొండకున్. ౮౬.

క. అరిగి తదగ్రస్థలమునఁ బెరిఁగినగహనంబులోన భీకరమృగముల్
మరిగి చరింప భవాంబుధి తరి గిరిసు నుమాసమేతుఁ దలఁపుచు నుండన్. ౮౭.

సీ. మిన్నులపైఁ బాఱువెల్లి ముత్యపుజల్లి చలువలబచ్చు చెంగలువకచ్చు
పుజీయలచౌకీలు పాలు పైనతడపాలు పన్నగవిసరము బన్నసరము
ఒలుకులబూది క్రొవ్వలపులజవ్వాది వేలిమిమెకము పిసాళిశుకము
చాఱలరెంటెంబు సన్నంపుగింటెంబు భానుపండులచాలు పసిఁడినూలు
జమునిశిరమును మణినూపురమును మెఱయ మురువుగలిగినతోడుకువావురము నెక్కి-
కరుణ నయనాంబుజంబులఁ గడలుకొనఁగ నెదుటఁ గనుపట్టె నర్ధనారీశ్వరుండు.

క. అప్పుడు మది నానందము ముప్పిరిగొన నమకచమకముఖమంత్రంబుల్
చెప్పుచు మ్రొక్కుడు భూవరు నప్పరమేశ్వరుఁడు వరము లడుగు మటన్నన్.

మ. సుతులఁ వేఁడిన నాసుధాకరకళాచూడుండు కృష్ణాష్టమీ
వ్రత మాద్యంతము నాన తిచ్చి చనియెన్ రాజన్యుఁడున్ భక్తిసం
గతిఁ జేసెన్ దనకూర్తిరాణివలనన్ గాంచెన్ జతుర్లోకస
న్నుతవిశ్రాణనచాతురీవివిజధేనున్ వీరసేనున్ సుతున్.

సీ. అవనీశ వినుము శౌర్యవ్రతం బీక నాశ్వయుజశుద్ధసప్తమి నొక్కభ్రోద్దు
చేసి సంకల్పంబు చెప్పి తిలాన్న మష్టమి నారగించి నవమిఁ జరాచ
రస్వరూపిణి మహాప్రభ మహామాయ మహాభాగ దుర్గాంబ నావహించి
వ్రతి పోడశోపచారంబులు సలిపి బ్రాహ్మణభోజనంబు నేమమునఁ బెట్టి
తాను బిష్టాశనముఁ గొని తప్ప కిట్లు యేఁడు గడపి యథాశక్తి హేమవస్త్ర
ములఁ గుమారీజనంబులఁ బూజ చేసి, పడయు విద్యాపరాక్రమప్రాభవములు.

వ. మఱియు నతిసుకరంబులుం జతుర్విధపురుషార్థకరంబులు నైనసువ్రతంబులం
జెప్పెదఁ గార్తికమాసంబు మొదలుకొని సంవత్సరంబుదాఁక బ్రతిశుక్లపక్షదశమి
దిగ్రూపుం బురాణపురుషుఁ బురుషోత్తము నారాధించి రాత్రిసమయంబున సర్వా
హవే ష్వవధ్యత్వం మమ జన్మని జన్మని యనుమంత్రంబున సర్వదిఙ్ముఖంబుల శుద్ధబలి
చల్లి పీతవస్త్రకుసుమంబుల విప్రవర్గంబు నలంకరించి దధ్యన్నంబు మున్నగా
నిష్టాన్నంబుల నక్తంబులు సలిపి సంవత్సరంబు నిండిన నోపినపాటిపసిండి నిర్మించిన
దిక్పతిమల దానం బొసంగిన నమేయసంపత్సమృద్ధియు దిగ్విజయంబునుం గలుగు
నిది సార్వభౌమవ్రతంబు రాజన్నభా మార్గశీర్షమాసంబు మొదలుకొని వర్షపర్యంతంబు
ప్రతిశుక్లపక్షంబున నేకాదశితిథిం గుబేరస్వరూపు శౌరి నారాధించి రాత్రి నక్తంబు
చేసి వ్రతాంతంబునం గుబేరప్రతిమాదానంబు చేసిన సంపత్పరంపరావాప్తి యగు
నిది ధనదవ్రతంబు తన్మాసంబున మొదలుకొని సంవత్సరంబుదాఁక నుభయపక్షం
బుల నేకాదశి నుపవసించి పంచశరగురుం బూజించి ద్వాదశినాఁడు పారణ సలిపి
కడపటి విష్ణుప్రతిమ దానం బొసంగిన సకలపాపనిర్ముక్తుం డగు నిది వైష్ణవవ్రతంబు
ఫాల్గునమాసంబు మొదలుకొని సంవత్సరపర్యంతంబు ప్రతిశుక్లపక్షంబునం ద్రయో
దశినాఁడు ధర్మస్వరూపు మాధవు నారాధించి రాత్రి నక్తంబు సలిపి కడపటి
ధర్మప్రతిమాదానం బొసంగ సకలధర్మంబులు సిద్ధించు నిది ధర్మవ్రతంబు మాఘ
మాసంబు మొదలుకొని సంవత్సరంబుదాఁక బ్రతిశుక్లపక్షంబునఁ జతుర్దశినాఁ
డుపవసించి రుద్రస్వరూపు సముద్రశాయి నారాధించి మఱునాఁడు పారణ చేసి
కడపటి రుద్రప్రతిమ దానం బొసంగిన ననశ్వరం బగునైశ్వర్యంబు సంభవించు
నిది రుద్రవ్రతంబు తన్మాసంబు మొదలుకొని సంవత్సరంబుదాఁక పున్నమపున్నమ
వెన్నెలతోనిరూపుం గైకొన్న వెన్నుని నర్ఘ్యాదులం బూజించి నక్తంబు చేసి
యేఁడు నిండినవెనుకం గనకనిర్మితసోమప్రతిమాదానంబు చేసినం గాంతిమంతు
లగుదు రిది సోమవ్రతంబు నరేశ్వరా ప్రతిమాసంబున నమావాస్యనాఁడు పితృదేవ
తల నారాధించినం బైతృకవ్రతంబు.

క. ఈనోములలో నొక్కటి యే నియతిం జేయువారి కెన లే ధనినక్
మానవనాయక యిఁకఁ బదియేనుం జేసిన ఫలంబు లేమని చెప్పక్. ౯౩.

మ. అని వాతాపిహరుండు చెప్ప విని భద్రాశ్వుండు ముద్రాద్భుతం
బును సంతోషముఁ జేయుపూర్వచరితంబుల్ సృష్టిలో మీరు చూ
చినవైనక్ మటి విన్నవైన జలరాశిప్రాశనా చెప్పు మ
న్నన నన్నక్ మునిరాజశేఖరుఁడు నానావైఖరీమోఖరిక్. ౯౪.

క. అద్భుతము లనిన సకలజగద్భరితుఁడు శౌరికథల కా కిలఁ గలవే
చిద్భాసురుండు బ్రహ్మసముద్భూతుఁడు నారదుండు మున్నొకవేళక్. ౯౫.

శా. శ్వేతద్వీపము చూడఁ బోయి యెదుటక్ శ్రీవత్సవత్సాంధ్యులక్
శాతాస్యంబుజశంఖచక్రకరులక్ దాపించరించోళిజీ
మూతచ్ఛాయశరీరులక్ వికసితాంభోజాక్షులక్ బల్వారక్
జేతోజాతగురూపమాకృతులఁ జూచెక్ జూచి సాశ్చర్యుఁడై. ౯౬.

క. వీరలలో నారాయణు నేరితి నెఱుంగువాఁడ నేనని సలిపెక్
శౌరి గుటీయించి తప మతి ధీరతమై బహుసహస్రదివ్యాబ్దంబుల్. ౯౭.

శా. అంత న్వారిధికన్యకావిభుఁడు ప్రత్యక్షత్వముం బొంది నీ
వెంతేఘోరతపంబు చేసితి మునీ యేకోరికల్ గోరి పొం
దింతుం జెప్పుము తత్సమీహిత మనక్ దేవా భవన్మాయ స
ర్వాంతర్వ్యాపిని నాకుఁ జూపు కృపతో నన్నం బ్రసన్నాస్యుఁడై. ౯౮.

గీ. మునికులాగ్రణి యానీట మునుఁగు మన్న మునిఁగి లేచినమాత్రలో మోహనాంగి
కాశిభూపాలకునికూర్మికన్య చారుమతి యనెడుపేరఁ బుట్టెఁ గ్రమక్రమమున. ౯౯.

క. కొప్పును రోమావళియుం గప్పెక్కును మోవిఁ బొదకమలంబులఁ గెం
పుప్పతిలెఁ బిఱుఁదుఁ గుచములు నప్పడఁతికి మిగులఁ బొదలె యౌవన మైనక్. ౧౦౦.

సీ. వదరుమాటలు గాక వచ్చునే సరిచేయఁ గిన్నరకాయ లీచన్నఁగవకు
పూదెమాటలు గాక పొసఁగునే సరిచేయ బంగార మీనిర్మలాంగమునకు
పూఁతమాటలు గాక పోలునే సరిచేయఁ గర్పూర మీతనూగంధమునకు
జల్లిమాటలు గాక చెల్లునే సరిచేయ సవరంబు లీకేశజాలమునకు
ననుచుఁ దనవిలాసంబును జనులు వొగడఁ జక్కఁదనమెల్లనొకరాశికెక్కఁ నఁగ
రతీమనోహరభాగ్యదేవతయ వోలె బాలికామణి కన్నులపండు వయ్యె. ౧౦౧.

క. ఆసతిఁ గాశిన్నృపాలకుఁ డాసీనరపతికి సిబికి నర్పించుటయుక్
వాసంతసమయకుసుమిత వాసంతీమంటపముల వారు రమింపక్. ౧౦౨.

గీ. వరుస నగ్నజిత్తి వ్రజిత్తి విచిత్తి చారువక్త్రిచిత్రసంజ్ఞ లయిన
కొడుకు లేవు రధికగుణులు బలాఢ్యులు శస్త్రశాస్త్రవిదులు జనన మైరి. ౧౦౩.

వ. వారు వైరిదుర్వారులై పెరుగుచు హరునకుం బంచముఖంబులరీతి మరునకుం బంచ
శిలీముఖంబులభాతిం బురందరునకుం బంచతరువులకరణి శరీరంబులకుం బంచప్రా
ణంబులసరణిం బెక్కుచందంబులం దనకు నానందంబు చేయ నమేయవైభవం
బెక్కు నొక్కనాఁడు దిక్కులు గ్రక్కదల జయపటహంబు చఱపించి సముద్దండ
వైరిమండలిమీఁద దండువెడలి భండనంబు సలుపుటవిని కాశిరాజు గజరాజులు
గొలువ నల్లువకుం దోడు చని సంగరంబున జామాతృదౌహిత్రవర్గంబులతో వీరస్వ
ర్గంబు చేకొనుటయుం జారుమతి శోకభీరుమతియై తలంపున. ౧౦౪.

క. సతికిం బతి దప్పినప్పుడు। సుతు లరయం గర్త లట్టిసుతులుఁ బొలిసినం
బిత కర్త యిపుడు నాకుం। బతిసుతపిత్రహీన కగ్నిపా లగు టొప్పున. ౧౦౫.

క. అని నిశ్చయించి సాద పేర్చి నిజేశున సుతులఁ దండ్రిఁ జేర్చి హుతాశం
బొనగూర్చి తాను దటియన। వనితా రూపంబు మాని నారదుఁ డగుచున. ౧౦౬.

క. కలగంటినొ భ్రమసితినో। జలజేక్షణుమాయయో నిజంబో యని త
జ్జలమధ్యంబున మిక్కిలి। వెలవెల నగుమోనిఁ జూచి వికవిక నగియెన. ౧౦౭.

శా. ఆనారాయణువక్త్రిగహ్వరములో నంభోజగర్భుండు నా
నానాకౌకసులు న్నిశాటవరసేనానాథులున మర్త్యులున
భానుండును హిమధామునుఁడుం దపసులుం బాతాళభూముఖ్యులో
కానీకంబులు నాదిగాఁ గలుగుదృశ్యం బెల్లఁ గాన్పించినన. ౧౦౮.

శా. ఆసర్వేశ్వరవిశ్వరూపమున కత్యాశ్చర్యుఁడై హర్షబా
ష్పాసారంబుల మేనిపైఁ బులకసస్యం బుచ్చి నర్తింపుచున
గాసారప్రభవాసనాత్తజుఁడు రంగత్తుంగగంగాతరం
గాసంకోచమహార్భటీసహచరవ్యాహారతారధ్వనిన. ౧౦౯.

దండకము. శ్రీమజ్జగన్నాథ లక్ష్మీమనోనాథ ఖేలన్ని జామేయమాయాసమాక్రాంతదిక్చ
క్రచక్రాసికామోదకీశార్దదోస్తంభ జంభారిముఖ్యామరస్తుత్య నిత్యం బనిత్యం బని
త్యంబు నిత్యంబు నౌనీమహామాయకృత్యంబునన దేవ నీదివ్యదేహంబులోఁ బెక్కు
బ్రహ్మాండముల్ వాహినీశప్రవాహంబులో బుద్బుదశ్రేణిచందంబునన హెచ్చు
విచ్చుం బ్రపంచంబు నీగర్భగోళంబునం గంటి ముక్కంటివై బ్రహ్మవై నీవ వర్తింతు
గాయత్రి నీమూర్తి పాదంబులన శారదాభర్త కుక్షిన హుతాశిన భుజాగ్రంబులన

రుద్రు నున్నిద్రనేత్రంబులక్ మిత్రునిం బంకజామిత్రునిం జూచుచున్నాఁడఁ
గన్నాఁడొక్కో యెవ్వఁడే నిట్టినీమూర్తి లోకత్రయవ్యాప్త రక్తస్తమిత్రావళీఘ్రస
సాహస్ర జన్మాగతబ్రహ్మవిద్యాపరీపాకజానందమే నీ వనక్ విందు ముం దభిమ
థ్యంబునక్ నీవు మానంబవై కావవైతే చతుర్వేదసంఘుంబు తాఁబేలవై తేలవైతే
మహాశైలముక్ మోచియుక్ లీలఁ గోలమ్మవై చిమ్మవైతే వడిక్ మీఁదికిం గల్పవా
రాశిమజ్జన్మహీమండలంబుక్ నృసింహుండవై చెండవైతే సముద్దండదైతేయునిం
బొట్టివై మెట్టవైతే బలిక్ రేణుకాదేవికిం బట్టివై పుట్టవైతే మహాపట్టభద్రేశులక్
గొట్టివైవక్ రఘుక్ష్మాపవంశంబులోఁ దిట్టవై కట్టవైతే దరుల్ ముట్టఁ బెన్నీటి రామాభి
ధేయుండవై యుండవైతే సదా రేవతీతుంగవక్షోజపీఠంబువై బోడవై చూడవైతే
పురాధ్యక్షురక్షోవధూశీలభంగంబులక్ మూవవై కావవైతే జగం బుద్ధతమ్లేచ్ఛులం
జంపి దేవా భవత్పాదభవం బాభవాంభోజగర్భాదు లంతంబుగా నెన్నలే రన్న
నే నెంతవాఁడం బ్రశంసింప నాభక్తి గైకొమ్ము ముక్తిం గృపాయుక్తివై నిమ్మటం
చుక్ ప్రణామంబు గావించినక్ బద్మనాభుండు నే మెచ్చితి న్నీనినాథా వరం
బిచ్చెదక్ వేఁడు మన్నక్. ౧౧౦.

పృ. ఇందిరాధిప నాకు నింక నొక్కవిచిత్రరూపవిలాసంబు చూపు మనిన
తాపసోత్తమ నన్నఁ దప్పక యించుకవడిఁ జూడు మన మౌనివరుఁడు నట్ల
చూడంగ నద్దేవచూడావతంసంబువిశ్రుతాననమున వెడలె నీరు
తజ్జలంబులు భూతధాత్రి యంతయుఁ గ్రోల నేకోదకం బయ్యె నింతలోనె
దహన ముదయించి క్రోలెఁ దద్బహుళజలము।ననిలముజనించితద్వహ్నిఁ దాఁవిసరె
పవనము నడంచి పెనుబట్టబయలు దోఁచెఁ।దన్నభంబున నొక్కశబ్దంబు వొడమె.

క. పరతత్త్వరాజుముందట। మొరయుసకీబులవిధాన ప్రోయుచు నుండెక్
ధరణి సలిలానలానిల। భరవిరహితశుద్ధశూన్యభావమె నిలువక్. ౧౧౭.

గీ. కటకటా సృష్టి చీఁకట్లు గవిసె నిండి।రాధవుఁడు సైతమును గానరాకపోయె
ననుచు బ్రహ్మాండభాండమధ్యమున బ్రమసి। తిరిగి నారదమునిమొగ తిరిగెనపుడు.

క. వినవచ్చె శబ్దము రవం। బున విసరె మరుత్తు గాడుపున వెలిఁగె హుతా
శన మనలంబునఁ బ్రవహిం।చె నీరు సలిలమున నొక్కచెలువ జనించెక్. ౧౧౮.

వ. కుంభినీధరకుచకుంభయుగళయు రత్నాకరమేఖలయు దూర్వాశ్యామలయు నగ
నత్తామరకంటి తొంటియట్ల దిశామండలంబు నిండె మఱియు మొరయుశబ్దంబు
వలన సితకృష్ణవర్ణ లిద్దఱుముద్దియలు వెడలిరి వెండియు మొండుకొనుశబ్దంబువలన
శరదబ్జరుచిమూర్తియు సప్తమూర్తియు నగుపురుషుండు సంభవించె నప్పటి

విప్పగుశబ్దంబువలన రెండుమేనులు నాఱుమోములుం బండ్రెండుచరణంబులుం గల నరుం డొక్కరుం డవతరించె నతనివలన సంపన్నం బైనదాంపత్యం బహోరాత్రం బనం బరంగె నిప్పగిది నెప్పటియట్ల యెప్ప వెట్టినయంతలోనన కానవచ్చునచ్చ రాచరంబునకు నచ్చెరు వంది వందిచందంబున నరవిందభవనందనుండు గోవిందు నందంద పరమానందంబున వినుతించి పరమపురుష నిమిషంబునన యిజ్జగం బెక్కడ నడంగె నెక్కడం బొడమె నానతి మ్మని విన్నవించినఁ బ్రసన్నుండై వెన్నుం డన్నారదు విలోకించి తత్వంబులు పరమయోగులచిత్తంబుల నడంగుభంగి మధీయ సంధ్యాసమాధిసమయంబున జగంబులు నాయందు డిఁదు నది మర్త్యామర్త్యప్రళ యంబు బ్రహ్మ రాత్రి నిద్రించువేళ నాకు జపసమయం బది యోగిక్లేశసంక్షయం బగుమధ్యమలయం బనం బరఁగు బ్రహ్మకు వత్సరంబులు నూఱు నిండిన మహాప్రళ యం బది ముక్తికాలంబు బ్రహ్మకు నొక్కయేఁడు నా కొక్కనాఁడు మునీంద్రా మున్న నన్న సప్తజన్మంబులనుండి యారాధించినాఁడవు గావున సంధ్యారూపం బున నతిరహస్యం బగునామాయ నీకుం జూపితి నింతియకాని నాకు నొక్కసం ధ్యయు నుపాస్యంబు లేదు సకలదైవతంబులు నాయందుఁ బొడము నడంగు నేన శైవవైష్ణవకాపాలికాదిమతంబులవారిచేతం బూజ గొందు నీవు నావిరూపంబున బహుసహస్రవర్షంబు లనుభవించినసంసారంబునుం జరాచరసృష్టిసంహారంబును నేకక్షణంబుననె చూపితి నమేయమదీయమాయావృతులై బ్రహ్మపుత్రా సుత్రా మాదిదేవత లవిరతద్వంద్వపరాయణత్వంబునం గామక్రోధబాధితు లగుదు రిట్టి నామాయావిహారం బెఱింగినపురుషుండు పరుషతరసంసారం బనుకడలి వెడలి కడ లేనికైవల్యం బనుభవించు ననిన మునివర్యుండు సాశ్చర్యుండై. ౧౧౫.

శా. నారాయణా నిన్ను నాల్గుజాతులవారు నేరీతి భజియింతు రెఱుఁగ నాన
తిమ్మన్నను గృపాసమేతుఁడై దేవుండు ద్విజులకుఁ బురుషసూక్తజపనియతి
భజియింపఁ దగుఁ దజ్జపం బల్భ మైనఁ బాంచరాత్రమతప్రపంచమున భ
జింపంగఁ దగుఁ జెవిఁ జేర్పఁగాఁ గాదు శూద్రజనంబునకుఁ బాంచరాత్రమతము
నూట వేయింట నొకఁడు పుణ్యుండు గలిగె। నేని వానికి సిద్ధించు నీమతంబు
వానిహృదయంబులో నుండు వనధికన్య। చన్నుఁగవ నుండుకంటెను సమ్మదమున.

క. కావున నీమతమునఁ గా।నీ వేదప్రోక్తయజ్ఞనిర్మితిఁ గానీ
సేవించి నన్నుఁ గందురు। దైవతములు గాన లేరు తక్కినజాడన్. ౧౧౬.

గీ. అనుచు వచియించి దుర్లభం బైనపాంచ।రాత్రశాస్త్రంబునకుఁ బ్రవర్తకుఁడు గాఁగ
వారదు ననుగ్రహించి లక్ష్మీరమణుఁ డ।దృశ్యుఁ డయ్యె మునీంద్రుండు దివికి నరిగె.

మ అని కుంభోద్భవుఁ డంబుజోదరునిమాయావిభ్రమాయామముక్
ఘననిధ్వానగభీరవైఖరుల వక్కాణింప నాద్యంతముక్
విని భద్రాశ్వనృపాలుఁ డద్భుతరసోన్నిద్రాంతరంగాంబుజా
తనిరాఘాటకుతూహలప్రకటనోద్దామాంగరోమాంచుఁడై. ౧౧౯.

క. లోపాముద్రానాయక! శ్రీపతి నారదమునీంద్రశేఖరునెదుటం
జూపినరూపము లెట్టివి! యో పోలఁగఁ జెప్పవన్న నూకొని మునియుక్. ౧౨౦.

గీ. ధవళకృష్ణపర్ణతనువులు గలిగిన! సతులు సత్య మన నసత్య మనఁగఁ
దగినవార సప్తతనువులపురుషుండు! సాగరమ్ము సుమ్ము జనవరేణ్య. ౧౨౧.

గీ. రెండునిజదేహములును బండ్రెండుచరణములునుషడ్వక్త్రములుగలపురుషుఁడాతఁ
డయనములు రెండు నెలలు రెండార్తు బుతువు! లాఱుగలిగినవత్సరంబనఁగఁబరఁగు.

వ. ఇది నీ వడిగినప్రశ్నంబునకు నుత్తరంబు దురంతం బైనసంసారపారావారంబు
నారాయణుం గొల్చికాని దాటరాదు కావున నీవు నద్దేవుని సేవింపు మనిన భద్రా
శ్వుండు మునీశ్వరా విశ్వంభరునిమహిమ నీవలన వినినకతంబునఁ గృతార్థుండ
నైతి నింక యుగచతుష్టయధర్మంబులు వర్ణాచారంబులు సంక్షేపంబునం దెలుపు
మనినఁ గుంభసంభవుం డిట్లనియె నాదియుగంబున నాదితేయదైతేయులు వేద
చోదితమఖప్రతిపాదకులై మేదిని యేలుదురు త్రేతాయుగంబున మర్త్యులు నమ
ర్త్యులు నిట్లె వర్తిల్లుదురు కృతత్రేతలు సాత్వికసమేతలు రాజసవ్యాపారం బగు
ద్వాపరంబున ధర్మపుత్రుం డనుమహారాజు తేజోవిజృంభణంబునఁ గుంఫిని యేలం
గలవాఁడు తమోబహుళం బగుకలియుగంబున భూసురులు దోసంబున కోసరిం
పక వేదమార్గపరిత్యాగంబును నగమ్యాగమనానురాగంబును గన్యావిక్రయవ్యవ
హారంబును నసత్యవ్యాపారంబును మొదలైనదురాచారంబుల మెలంగుదు రాకా
రణంబున దరిద్రులై శూద్రాదుల సేవింపుదురు బాహుజులు ధనలాభలోభంబున
బ్రాహ్మణాదిహింసకురోయక పాయక దురితంబులు చేయుదురు కోమట్లు తాకట్లు
దక్కం దిరిగియు ధారణ దరపియు బేరసారంబులయెడఁ దఱుగ మొఱఁగు చేసియు
నదనంబుగా ధనంబు గూడఁబెట్టి యీఁగకుం గాటీక పామునకుం బలిపెట్టక రట్టు
నకుం దిట్టునకు సొడిగట్టుకొని కట్టిడులై పొట్టలు పోసికొందురు శూద్రులు పట్ట
భద్రులై ధనగర్వంబున సర్వవర్ణంబుల ధిక్కరింపుదురు మటీయును. ౧౨౩.

పీ. కామతత్పరవృత్తిఁ గాఁ గానిపని పూని వర్తింతు రెప్పుడు వావి దప్పి
క్రోధించి సూక్ష్మాపరాధంబునకు నైనఁ గావింతు రెప్పుడు జీవహింస
లోభులై బహువిత్తలాభంబు లాసించి హరియింతు రెప్పుడు పరధనంబు

మోహపాశంబున ముడివడ్డకతమునఁ దిరుగుదు రెప్పుడు దెలివిమాలి
మదముచే ధిక్కరింతురు మాన్యజనుల। మచ్చరమె కాని తలఁపరు మంచితనము
దోసముల కెల్లఁ దా మె నివాస మగుచు। హెచ్చుదురు ధాత్రిఁ గలివేళ నెల్లజనులు.

క. ఆలము విప్రులు చేయఁగ। హీలికులై రాజు లడఁగ నంత్యజులు బెహా
రాలాడం గష్టపుఁ గలి। కాలంబున వర్తనములు గత్తరఁ గలయుఁ. ౧౨౫.

చ. పుడమి సమస్తవర్ణములపొల్తులు నీలువు దప్పి లంజెలై
పడిచి గడింతు రర్థములు బ్రాహ్మణభూవరవైశ్యజాతిచే
నుడిగము గొంచు గర్వమున నుందురు శూద్రులు సత్యశౌచముల్
పొడవఁడగుం గలిం బరసిపోవు మహత్త్వము దేవకోటికిఁ. ౧౨౬.

ఉ. ఈగతిఁ జెప్పితిఁ వసుమతీశ చతుర్యుగవర్తనం బగ
న్యాగమనంబునందుఁ బరిహారము చెప్పెద నింక బ్రాహ్మణ
స్త్రీ గమియింప రాజునకుఁ జెల్లదు కోమటి రాకుమారిసం
యోగము చేయరాదు కడు నొప్పదు శూద్రుఁడు వైశ్యఁ బొందఁగఁ. ౧౨౭.

గీ. బ్రాహ్మణుఁడు నాల్గుజాతుల రాజు మూఁడు జాతుల వణిగ్వరుఁడు రెండుజాతులనుజ
తుర్థుఁ డొకజాతిఁ బెండ్లాడి తొయ్యలులరఁ మింపఁ దగు నట్లు గాక రమింపరాదు.

సీ. నాల్గుజాతులకు నీనలువునఁ గాని తక్కినహీనజాతికామినులఁ బెండ్లి
యాడి కూడంగ భావ్యము గాదు విప్రున కజ్ఞానమున నగమ్యాగమనము
ప్రాపించె నేని సప్రణవగాయత్రిఁ బ్రాణాయామశతము చేయంగ వలయు
సంకరాన్వయవధూసంగతి పెక్కేండ్లు నడచె నేనియును దన్మంత్రమునన
వలయు మున్నూఱుమాఱులు వరుస వాయు। ధారణముచేయ నీవాయుధారణమున
బ్రహ్మహత్యాదిపాతకప్రకర మైనఁ। దప్పు నుపపాతకంబులు చెప్పనేల. ౧౨౯.

క. పరతత్త్వ మెఱిఁగి హరిసం। స్మరణం బేమఱక వేదజపతత్పరుఁడై
చరియించు బ్రాహ్మణుం డతి। విరుద్ధములు చేసియునుఁ బవిత్రుఁడె సుమ్మా. ౧౩౦.

క. అని మున్వాదులు విస్తర। మునఁ జెప్పినధర్మమర్మములు గొంచెమునఁ
వినిపించిన భద్రాశ్వుఁడు। మునిపుంగవుఁ జూచి వినయమున నిట్లనియెన్. ౧౩౧.

గీ. దర్పితేల్వలవాతాపిదమన మీరు। పెక్కుగాలాలు గడపిన పెద్ద లగుటఁ
గ్రొత్త లేమైన మీవంకఁ గొన్ని గలుగ। వలయు నవి నాకుఁ జెప్పుఁడు తెలియ ననిన.

క. నీ వనినయట్ల తప్పదు। భూవల్లభ నాశరీరము దలంపఁ జిరం
జీవి బహుకౌతుకంబులు। గావించిన నందులోఁ నొకటి వినిపింతుఁ. ౧౩౩.

ఉ. ము న్నొకనాఁడు నే భువనముల్ చరియించుచుఁ బ్రోఁడికొం
డ్రమో
లి న్నికటస్థలంబున నిలాావృతవర్షము హగ్గ హేతువై
యున్నఁ దదంతరంబునకు నొయ్యన పోయి సరోవరంబుఁ గం
టి న్నలినీమరందతటినీపరిరంభవిడంబితాంబుధిన్. ౧౩౪.

శా. తత్తీరస్థమహాకుటీరమున నత్యంతోపవాసక్రియా
యత్తుం గీకసచర్మశేషతను సంవ్యానీభవద్వల్కలున్
జిత్తేజోమయు నొక్కమూనిఁ గని భాషింపంగ నూహించుచోఁ
జిత్తానందము సందడింప ననుఁ బిల్చెన్ శాంతవాక్యంబులన్. ౧౩౫.

క. పిలిచినఁ జని కూర్చుండక, నిలిచిన ననుఁ మూని గనుఁగొని ఘనధ్వనులన్
బిలిచినహుంకృతిచేత నదలిచిన ధర ప్రక్క లయ్యెఁ దద్రంధ్రమునన్. ౧౩౬.

క. ప్రియములపుట్ట లనంగ వినయమణులకుఁ బెట్టె లనఁగ ననవిల్తుఁడు ది
గ్జయవేళ విరహిజనములు, భయపడఁ బట్టించుకొనెడిపడగ లనంగన్. ౧౩౭.

క. చనుదెంచిరి యేగురు చందనగంధులు భోగయోగ్యతనులు సమీరా
శనకన్యలు కాముని మో, హనాస్త్ర దేవతలలీల నాలేములలోన్. ౧౩౮.

సీ. భాసమానరవిప్రభాసమానం బైన పెట్టరత్నపుగద్దె పెట్టె నొకతె
ధవళమరీచికాంతపుగళంతియ వంచి వాసితోదకములు పోసె నొకతె
కంకణంబులు ప్రోయఁ గరపల్లవంబుల నడుగునెత్తమ్ములు గడిగ నొకతె
బంగారుచెఱఁగులచెంగావిపావడ నొయ్యనొయ్యన తడియొత్తె నొకతెఁ
దోర్లతామూలదీప్తులు ప్రుళ్ళగింప, జిలుగుఁబయ్యెదలోన గుబ్బలు నటింప
బహుళనిజదేహలేపనపరిమళములు, సోడు ముట్టంగ నొక్కతె సురటి విసరెఁ

శా. ఓహో విస్మయ మంచు నే మనసులో నూహింప నమ్మాని భూ
యోహంకారము చేసినన్ సరసిలో నుబ్బెన్ మహావిస్మృత
గ్రాహం బొక్కటి యోజనాయతసువర్ణద్రోణికావాహ్యమై
సాహంకారత మంధరాద్రిధరమాయాకూర్మముం బోలుచున్. ౧౪౦.

క. ఆపసిఁడిదో నెలో నవ, రూపవతులు సతులు పల్వురు సుమేరునగేం
ద్రోపరిసానుస్థలఖే, లాపర లగునచ్చరలపిలాసము గెలువన్. ౧౪౧.

శా. దృగ్నిష్కంపతఁ జూచుచున్నఁ గని తద్దివ్యస్త్రి యేతజ్జలో
ష్మగ్నద్రోణిక యొక్కవేగిరమె తానం బాడి రమ్మన్న నే
లగ్నాశ్చర్యముతోడ నెక్కి మునిఁగెన్ లావూఁది నేఁ ద్రొక్కపున్
భుగ్నంబై చనువింధ్యశైలనుగతిన్ పుచ్ఛాగ్ని నే సంతటన్. ౧౪౨.

క. తెప్పితి కన్నుల తెప్పలు। విప్పిన నొకపురము దోఁచె వీథులతోఁ బే
రప్పరిగలతోఁ గనకపు। జప్పరమాడుగులతోడ సరసులతోడన్. ౧౪౩.

చ. అప్ప డప్పారంబు గప్పారంబుచొప్పనం జల్లనిపలుకులం బొగడం దగి గరుడపచ్చ
విధంబున రతికి నెక్కు చేమంతిపూబంతికైవడిం బెక్కుదళంబుల విలసిల్లి తార
కాచక్రంబుపగిదిఁ బగలు వొడముట లేక వియద్గంగతెఱంగున మంచివారితోడం
గూడి వీణియగతిం బెక్కు సారెలం జూడ వేడుక పుట్టించి మందారంబుచందంబునఁ
జక్కనికొమ్మలకు నిమ్మై తొలుకరికాలంబులీల సకలదిక్కుల మించులు చూపుచు
నడుసముద్రంబువడువునం గడలు గాన రాక రాక నెలచెలువునం దమోనిరాసం
బును సకలకళావిలాసంబునుం గృష్ణసారసమున్లాసంబును నమర నమరపురంబు
కరణి విజృంభమాణరంభారామంబును సుధర్మాభిరామంబును సురభివిహారసీమం
బును ననంగ ననంగచాపంబురూపంబున సదాళిగుణఘోషంబును మధురిమోన్మేషం
బును సుపర్వవిశేషంబునుం దనర నరహరిసరణి హిరణ్యభవనస్తంభోద్భవప్రకాశం
బును వైమల్యప్రదేశంబునుం జిత్రావకాశంబు నగుచు నాకవైకుంఠాదినగరంబుల
నగుచు నంద మొందిమఱియును. ౧౪౪.

చ. పనివడి నిచ్చలుం బరమభాగవతేంద్రులు తాన మాడి పో
వునపుడు శౌరిమోఁదిదరువుల్ సరసంబుగఁ బాడ సీధుపా
నవిభృతచంచరీకభరనమ్రములై తలవంచి యాలకిం
చినగతి మించు నప్పరముసీమకొలంకులలోనితామరల్. ౧౪౫.

గీ. విస్మయంబునఁ బాతాళవివరనిలయ। హాటకేశ్వరుఁ డప్పరికోటపాడవు
చూడ నాతనితలచుట్టు వీడి పడియె। నది సుమీ శేషపన్నగ మనఁగఁ బరఁగె.

గీ. ఖంగు రనఁగ నాదికమఠంబు నడువీఁపు। దాఁకఁ ద్రవ్వి త్రవ్వ రాక మాని
రనుచుఁ బౌరజనము లాడుదు రింక న।ప్పురముపరిఘులోఁతు పొగడ నేల. ౧౪౬.

ఉ. కమ్మనితేనియల్ దఱచు కాలువలై ప్రవహింప మోఁద జుం
ఝుమ్మని మ్రోయుతుమ్మెదలజొంపము మళ్ళకు నీళ్ళు గట్టుచోఁ
బమ్మినవేడ్కఁ బాడువనపాలకబాలకదంబకంబుచం
దమ్మున నొప్పు నప్పురము నాలుగువంకలఁ బువ్వుదోఁటలన్. ౧౪౭.

శా. భావిద్వాపరవేళఁ దాఁ గపటగోపాలావతారంబునం
గావింపం గలధేనుపాలన మసంఖ్యాతాకృతుల్ దాల్చి ర
క్షోవిధ్వంసకుఁ డభ్యసించుకరణిం జూపట్టి తద్రాజధా
నీవన్యస్థలి బాలకుల్ సురభులన్ మేపంగ వీక్షించితిన్. ౧౪౮.

మ. అలినీరుంకృతిమంత్రపూర్వకముగా నాశాంతధాత్రీసుప
ర్వులకుం బల్లవపాణులం దొరఁగుపువ్వుందేనె యన్నీటిధా
రలు వోయు న్నవమంజరీపరిమళద్రవ్యంబు లవ్వీటఁ గ
ల్పలతల్ పౌరవధూవిలాసగరిమప్రాప్తివ్రతాయత్తతన్. ౧౫౦.

క. పురి విచ్చి మయూరము లప్సరిసౌధశిరోగృహాగ్రముల నటియించుఁ
బరిసరశయితవధూటీసురతశ్రమ మడఁగ విసరుసురటు లనంగన్. ౧౫౧.

క. తమమాటలతో సరి యగు నమృతరసము ముంచి యిత్తు రమరఁగ మణికుం
భములఁ బ్రపాపాలిక లనిశముఁ దత్పురరాజవీధిఁ జలిపందిళ్ళన్. ౧౫౨.

వ. ఈవిధంబున నత్యద్భుతమహిమాకరం బగునప్పురంబుం గలయం దిరుగుచు ముం
దట బృందారకగంధర్వసిద్ధవిద్యాధరప్రముఖదివ్యకన్యకానికాయకేళీకోలాహల
సంకులంబు లైనకేలంకులం గలకొలంకులలోన నొక్కసరోవరతీరంబున నే మున్న
చూచిన కుటియును జటియును గనంబడ విస్మయంబున డాయం బోయి సవిన
యంబుగాఁ బ్రణమిల్లి మహానుభావా భానుసోమరుద్రాజమరుద్రాజాదిలోకంబులు
చూచితిం గాని యేలోకంబుల నిట్టిక్రొత్తలు లేవు నీ విలావృతవర్ణంబుననుండి
యిచ్చటి కెట్లు విచ్చేసితి వనిన నమ్మునీశ్వరుండు తేనగవు నెలవి మొలవం జలువ
చూపులం జూచి యీచరాచరంబు జలరూపంబున నావరించి వరుణాభిధేయం
బున మొలంగునారాయణుండ నీవు నన్ను సప్తజన్మంబులనుండియు నారాధించిన
ధన్యుండవు గావున దేవతలకు నగోచరం బైనయీమదీయభవనంబు చూపితి నింక
నేతద్దర్శనఫలంబున నీకు నేకాలంబునం జేటు లేదు పొమ్మని పలుకునవసరంబున
నిద్రాముద్రితలోచనుండనై ధరాభాగంబునం బడి యించుకవడికి మేల్కాంచి
కాంచనగిరిశిఖరంబున సప్తద్వీపకులశైలవసుంధరాసమేతం బగునప్పురంబున మౌని
భుంగవుం జూచితి నాఁటనుండియు నచ్చిత్రకృత్యంబు మచ్చిత్తంబున నచ్చొత్తిన
విధంబున నుండు మహీమండలాఖండలా యేతద్రహస్యంబు నీకుం జెప్పితి నని
కుంభసంభవుండు భద్రాస్వనకుఁ జెప్పె ననివరాహదేవుండు చెప్పిన విని ధరా
మధురాధర తరువాతివృత్తాంతం బానతి మ్మని విన్నవించిన. ౧౫౩.

ఉ. యుష్మడితిప్రయుక్తరిపుయూథశిరోధివిరోధిఖడ్గపా
తోష్మతర క్తపూరమిళనోల్బణవిద్రుమకాంతిభృత్సర
స్వష్మరవర్ష్మళంష్మళరవస్ఫురచంగదభూష రూపసం
పర్ష్మషకేతుసన్నిభ సభాభవనాబ్జనభీరవిప్రభా.

ప్రతిలోమానులోమకందము, నిరోష్ఠ్యము. సారసనయనా ఘనజఘ
నారచితరతారకలిక హరసారరసా
సారరసారహకలికర
తారతచిరనాఘుజనఘునాయనసరసా. ౧౫౫౭

కందద్వయగర్భభాస్కరవిలసితవృత్తము.

పండితకవిజనరక్షణ। శౌండా భాస్కరవిలసిత సరసనవక్షీ
ఖండసురభిరమణీయచ।గండాగ్రశ్రమజలకణఘనతరహారా
చండరణఖురళిసామజ। కుంఠాస్తంభగణదళన సులభవిహారో
ద్దండభుజమలయజద్రుమ। కాండాధారభయదభుజగదసికఠోరా. ౧౫౫౮

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినం
నంది సింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభి
ధాన ఘంటనామధేయప్రధానతనయ సింగనకవిపుంగవ
ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహా
ప్రబంధంబునందు నవమాశ్వాసము.

శ్రీ

వరాహపురాణము.

దశమాశ్వాసము.

క. శ్రీసదన దానమానధు రా సద్భక్తానేకసుకవిరక్షణ కవిర
ఘాసద్భక్త కీర్తియువతీ ప్రాసాదితభువన యీశ్వర ప్రభునరసా. ౧.

వ. అవధరింపు మవ్వరాహదేవుండు వసుంధర కి ట్లనియె నట్లు కుంభసంభవుండు విశ్వంభరుమాయావిజృంభణంబు చెప్పిన విని భద్రాశ్వుండు లోపాముద్రామనోహర పురందరాదిబృందంబునకు నైన దుర్లభుం డగునిందిరావల్లభుం డింత సులభుం డగుటకు మీరు చేసినసుప్రతధర్మమర్మంబు లెటింగింప నవధరింపు మనినఁ జనిన రాజులలోన నీవు గదా గదాధరకథాసుధారసధారాధురీణాయమానమానసుండవు నీవంటిసుజనునకు విష్ణుధర్మంబులు దెలుపుట సుక్షేత్రంబున విత్తులు నిలుపుట గావున మద్విరచితహరిసమారాధనవిధానంబు వచించెద సావధానంబుగవినుము.

స్రగ్ధర. వర్షంబుల్ నూఱు వేదిజ్వలనభుగభుగధ్వానగర్జాజ్యధారా
వర్షంబుల్ మీఱ నే నధ్వరములు హరిసేవాసమాసక్తిఁ జేయఁ
గ్ష్వేళోత్కర్షంబుతోడఁ హరిహయముఖనాకౌకసుల్ తాపసుల్ బ్ర
హ్మర్షుల్ విచ్చేసి కోలాహలములు మఖవాటాంతరాళంబు నిండఁ. ౩.

క. శ్రీహో యనువారును బహు ధాహవిరామోదములకుఁ దల లూఁచుచు దా
రాహా యనియెడువారలు నై హేమమయాసనముల నధివసియింపఁ. ౪.

సీ. చండాంశుమండలసాహస్రదుర్నిరీక్షుం బైననంది టెక్కెంబు మెఱయ
మిన్నుముట్టినప్రాఁతమినుకునకీఱులహుంకృతి దిగ్భిత్తు లురిలి పడఁగ
బాహాముహుర్ముహుర్భిమిత్రిశూలంబు మెఱుఁగు చూపఱు మిఱుమిట్లు గొలుప
దర్పితత్రిపురారి తేయకోలాహలా యని వీరకాహళము మొరయ
భరితధావత్ప్రమథచమూసంచయములరవళికుప్పళంగుతొడుకుసాహ్రమాణిఁజిఱుధ్వ
వాళి నెక్కుచు రుద్రుండు వచ్చి తనకు ప్రొక్కుదివిజులఁగూర్చుండముదలవెట్టి.

నర్కటము. రహిఁ గలరుద్రకన్యకలరాగములఁ వినుచుఁ
సహసితలీల భృంగిరిటనాట్యములం గనుచుఁ
ద్రుహిణకపాలపాలికలు గ్రుచ్చినగద్దియపై
మహిమ సుపర్వకోటినడుమం గొలువై నిలువఁ. ౯.

క. త్రసరేణుసమానవిమా।నసమారూఢుఁ డయి వచ్చి నగధన్వికి మ్రొ
క్కి సనత్కుమారుఁ డజుమూ।నసపుత్త్రుఁడు నిలిచె నపుడు నామదిలోనఁ. ౭.

గ. మాహాత్మ్యంబులు తేజముల్ విభవసంపత్తుల్ విమర్శింపఁగా
నోహో భేదము లేదు నిండుసభలో నొక్కింతమాత్రంబు హే
మాహేమీలు ఘటాఘటీ లతిరథుల్ మాంధాతు లీసాము లే
లా హీనాధికభావముల్ తడవ రా దంచుఁ వితాకుండఁనై. ౮.

క. రుద్రుండు భక్తలోకమ।రుద్రుం డీయర్థమునకుఁ బ్రో గేర్పఱుపఁ
భద్రం బగు నా కనుచుఁ। దద్రాజకశిరోవతంసముతోడఁ. ౯.

మత్తకోకిల. ఉగ్ర శంకర భక్తవత్సల సోమ యీమఖసీమలో
నగ్రపూజ లొనర్తు నెవ్వని కానతి మ్మని పల్క సా
నుగ్రహంబున నాసు మేరుధనుర్ధరుండు సమస్తదే
వాగ్రగణ్యులు వింజ మా కిడినట్లు నిల్వ ననుఁ ననుఁ. ౧౦.

సీ. ఈచరాచర మెల్ల నేదేవదేవునివలన మాటికిఁ బుట్టు నిలుచు నడఁగు
తెలిసి యేదేవు నుద్దేశించి పెద్దలు గావింతురు మహామఖంబు లెపుడు
నేదేవుపాదనఖేందుచంద్రిక సుమస్తబకంబు శ్రుతివధూకబరికలకు
నద్వందువఁ డయ్యు లీలార్థంబు గాఁగ నేదేవుండు దాల్చె మూర్తిత్రయంబు
సత్వరజములతోఁ గూడి సృష్టయై ర।జస్తమంబులఁ గూడి మత్సంజ్ఞుఁడై వి
శుద్ధసత్త్వసమృద్ధి విష్ణుఁ డయి నుతులు। గాంచు నేదేవుఁడతనిఁబూజించుమునుపు.

వ. కుంభసంభవా మఱియు నొక్కరహస్యంబు వినుము సకలయజ్ఞఫలప్రదానపరా
యణు నారాయణుం గృతయుగంబువారు శుద్ధసూక్ష్మస్వరూపుం డని భావింతురు.
త్రేతాయుగంబువారు యజ్ఞమూర్తి యని యజింపుదురు ద్వాపరంబువారు పాంచ
రాత్రమతంబున భజియింపుదురు కలియుగంబువారు మత్కృతశాస్త్రమార్గంబులం
గొలుతురు పరంజ్యోతి యగుజనార్దననకు నాకు నాకుశేశయాసననకు భేదం
బొపొదించుననసత్యవాదులు పాపలతలకుం బాదు లగుదు నరకంబుననకుం బోదురు
వైదికంబు గాని భేదవాదంబు కలియుగంబునం బ్రబలం బగు నత్తెఱం గెఱింగించెద
మున్ను భూలోకవాసులు వేదోక్తయజ్ఞాదికృత్యంబుల వాసుదేవు నుపాసించినఁ

ఫలంబున భువర్లోకంబునకుం జనుదురు తల్లోకంబునం గేశవు భజించి స్వర్లోకంబునకుం జని క్రమక్రమంబున ముక్తు లగుదురు. ౧౪.

గీ. ఇవ్విధంబున నిశ్శంక నేసరేఁగి, యెల్లవారలు మోక్షంబు కొల్లగొనఁగఁ
జూడఁ జాలక యింద్రాదిసురలు గూడి, కదలి వైకుంఠపతిసమ్ముఖమున కరిగి.౧౩.

క. ధరఁ జాగిలి క్రమొక్కిన నాహరి కరుణాపూరితేక్షణాంతంబుల ని
ర్జరవరులం గని యిచ్చటి, కరుదెంచితి రేటి కన బృహస్పతి పలికెన్. ౧౪.

వీ. అనిశంబు వీఁడు వాఁ డనక యెక్కుఁగ వేల్పు లేనుఁగునకు వీఁపు గూనువోయె
వరుసలు వెట్టి దువాళింప సుడివడి వెలిమావు మోపదు వెనుకకాలు
విడువనివేలంబు నుడిగంబులు గొనంగ నిచ్చలు నిద్ర లే దచ్చరలపు
దుండగంబునఁ బూల గుండాడ వికలితవృత్తిఁ గల్పకవాటి వీఁటిబోయె
స్వామి గుటీయించి పెక్కుయజ్ఞములు సలిపి, భూమిప్రజ లెల్లనింద్రులైపోతరమున
గొడ్డిగము లిట్లు చేయంగ నడ్డపెట్ట, రాక బహునాయకం బయ్యె నాకపురము.

వీ. శ్రీవైష్ణవులపాదరేణువు తనువుపై నొకయింత పడినధన్యుండు వీఁడు
పరమభాగవతులు పురుషసూక్తము చెప్ప నొకమాటు వినినపుణ్యుండు వీఁడు
తులసీవనీవాసనలు పయిగాలి రా నొకనాఁడు చనినసభ్యుండు వీఁడు
హరి తిరుమాళిగ గరుడధ్వజాంచలం బొకకొంత గన్నపుణ్యుండు వీఁడు
వీరిఁ దడవుఁబ డెట్టని క్రూరవృత్తి, యమునిదూతల నీబట్టు సమయమోఁది
భూజనుల నెల్లఁ గైవల్యమునకు ననుప, నిర్జనం బయ్యె సంయమనీపురంబు. ౧౫.

క. దేవా క్రమక్రమంబునఁ, బావనులై సృష్టిఁ గలుగుప్రజ లీకరణిం
గైపల్యంబున కేగెదు, హావళిచే మాకు నడవ వధికారంబుల్. ౧౬.

క. ఏలా వేయును విన్నవింపఁగఁ ద్రిలోకేశా మహేంద్రాదిది
క్పాలైశ్వర్యము వెచ్చ వెట్టుకొను మింకన్ సృష్టి నష్టం బగున్
వాలాయంబుగ నంచు గీష్పతి సుపర్వశ్రేణివిజ్ఞాపనల్
పోలం జెప్పిన నాలకించి ధవళాంభోరాశిపర్యంకుఁడున్. ౧౭.

వీ. నను సంస్మరింప వచ్చినఁ జూచి నాతోడఁ దివిజులమనవులు దెలియఁ జెప్పి
త్రిపురసంహార యుగత్రితయంబునన కాని నాలవయుగమున నాదుభక్తి
తఱుచు లేకుండంగఁ దగినమోహంబు పుట్టించెద నీవుఁ గల్పించు తఱను
కూలశాస్త్రంబులు గొన్ని స్వల్పప్రయాసంబున నధికఫలంబు గలుగు
నంచు భ్రమయించునట్లుగా ననిన నేను, బాహుపతనయసిద్ధాంతబౌద్ధజైన
ముఖ్యమతములు చెప్పితి మునివతంస, నాఁడు మొదలుగ భూమిజనంబు లెల్ల

క. ఈశ్వరకథితము లనియు ననీశ్వరవేదానువర్తనము లనియు వృథా
విశ్వాసవిమోహితులై, శశ్వత్కర్మములు మిగుల జరపరు సుమ్మీ. 170.

వ. ఏ గల్పించిన మతంబులలోపలం బౌరుషతంబు వేదసమ్మతంబు గావున సకలలోక సమ్మతంబు వేదం బన మత్స్వరూపంబు తద్భేదబాహ్యులు న న్నెఱుంగ లేరు నాకు విష్ణునకు బ్రహ్మకు భేదంబు లేదు మేము మువ్వురమును గుణత్రయంబును వేదత్రయంబును వహ్నిత్రయంబును లోకత్రయంబును శక్తిత్రయంబును సంధ్యాత్రయంబును వర్ణత్రయంబును మొదలుగాఁ బ్రిథ్భాబంధం బగుసచరాచరంబురూపున వర్తింపుదుము గౌణముఖ్యసత్కుంబుల మమ్ము నొక్కటిగా నెఱింగి సోహంభావంబున భజించుసుజనుండు విష్ణుభక్తుండు ముక్తుండు నగుం బరఁగు నని యేతద్రహస్యం బొనరిచ్చిన యద్రుతకుఁ బ్రాచీనబహిర్ముఖబహిర్ముఖులును సనత్కుమారాది యోగీంద్రులును మఱియునుం దక్కినసభాసదులును నేనునుం బ్రణమిల్లి మధుమథనమథితమధురజలధిసముల్లోలహల్లీసకనిభార్భటి నిర్భరఘణితిసందర్భంబునం బ్రశంసించునవసరంబున. 171

వనమయూరము. ఓంకృతిమహావనమయూర మగునాయే
ణాంకధరుమేనఁ జతురాననుండు నుద్య
త్పంకజహితాయుతసబాంధవరుచుల్ స
ల్వంక వెదచల్లుకమలావిభుఁడుఁ దోఁపఁ. 172.

శా. ఆమాహాత్మ్యముఁ జూచి యూజకబుషుల్ సాశ్చర్యులై బుగ్యజు
స్సామంబుల్ పఠియింపుచుఁ జయజయోచ్చైర్నాదముల్ రోదసీ
సీమం బంతయు నిండఁగాఁ బొగడి యోశ్రీమన్మహాదేవ నీ
వీమూర్త్రితయంబు చాల్చినవిధం బేలా గెటింగింపుమా. 173.

గీ. అనిన వారలఁ జూచి యీయాజ్ఞవేళ, మీరు నా కిచ్చినహవిస్సు మేము మువ్వు
రమును బంచి పరిగ్రహింతుమునీంద్రులారామాయైక్యమిది మొదల్గానెఱుఁగుఁడు.

గీ. అనిన వారు కృతార్థుల మైతి మనుచు, మ్రొక్కి దేవర చేసినమోహశాస్త్ర
ములనిమిత్తంబునుఁ బ్రవర్తకులను లెస్స, తెలియ నానతి యిమ్మనఁ బలికె శివుఁడు.

సీ. మున్ను భారతవర్షమున దండకావనవాటి గౌతమబుషివర్యుఁ డబ్జ
సంభవుఁ గూర్చి నిష్టాపరత్వంబున బహుకాల మగ్రతపంబు సలిపి
ప్రత్యక్షు మైనతద్బ్రహ్మచే వితతినసస్యంబు లన్నియు జాములోన
పరిపాకమును బొంద వరముఁ గైకొని వచ్చి శతశృంగగిరిఁ బర్ణశాలఁ గట్టు
కొని సమర్పించుఁ గోటులకొలఁది మీఱి వచ్చునతిథుల కెల్ల నవ్వారి గాఁగ
నుద్రవాన్నంబు వరలబ్ధసస్యవృద్ధి, కలిమి నంతట నొకకొంతకాలమునకు. 174

క. రోషముతో నిజమహిమో, న్మేషము చూపంగ వలసి మీనంబున్కుక్
బూపాత్మజుండు వచ్చిన, దోషంబునఁజేసి కఱవు దోడనె రాఁగన్. ౨౬.

లయవిభాతి. విసరెఁ బెనుగాడుపులు మసలె జలదాగమము
పసిమి చెడె సస్యములు కసవు దిన లేమిం
బసరములు వట్టె నదు లిసుకలునుఁ జిప్పలును
మిసమిస మనఁ విగతరసగరిమ నింకెఁ
వసుమతి పడఁ దివిసెఁ గుసుమఫలపత్రముల
పస దటీగె భూరుహము లుసు రుడిగెఁ బ్రాణి
ప్రసరములు నొండొకటి మెసఁగఁ దొడఁగెఁ గఱవు
గసిమసఁగె విశ్వమున వెస లయవిభాతిఁ. ౨౭.

సీ. మిగుల భీకరవృత్తి మిన్నుముట్టినధూమకేతువె బిరుదు లెక్కొంబు గాఁగ
నోరంత ప్రొద్దును హోరని విసరుచుఁ గెరలుకరువలి నకీబు గాఁగ
చెట్టుచేమలు గారుచిచ్చునఁ గమరిన నున్న నిగిరలె యేనుఁగులు గాఁగ
నిప్పులు గ్రక్కుచు నెప్పుడుఁ గాయునిబ్బరపు టెండలె ప్రతాపంబు గాఁగ
అనశనప్రాప్తిమృతమనుష్యప్రతాన, మాంసభక్షణదృప్తగోమాయుకాక
ఘూకబహుజంతువులు బంట్లగుంపు గాఁగ, రాజసంబున దుర్భిక్షరాజు మెఱసె.

క. భూకాంత నీరువట్టుకుఁ, గాక వదన మిలుకరింపఁ గాన్పించినపం
డ్లోకాకన వెలిపుచ్చలు, లోకములోఁ గాచె నిట్లు లోఁబడె జనముల్. ౨౯.

ఈ. అప్పుడు దేవదారువిపినాంతరసీమ వసించుసంయముల్
విప్పగుభూమి నన్నము ఫలింపక చెట్టులు నెండిపోయె వా
తప్పినఁ బోవుఁ బ్రాణములు తప్పదు రం డని మున్ను గౌతముం
జెప్పఁగ విన్నవా రగుటఁ జేరి తచ్ఛతశృంగశైలముఁ. ౩౦.

క. ఈగతి వచ్చినమునులకు, నాగౌతముఁ డెదురు నడచి సాష్టాంగముగాఁ
జాగిలి మ్రొక్కుచు నేఁడు గ, దా గణనకు నెక్కి మత్పితృవాసం బనుచున్. ౩౧.

సీ. సంతసించుచు నిజాశ్రమమున విడియించుకొని వారి కెల్లను దినదినము న
హల్యప్రాణేశుఁ డహల్యశాల్యన్నంబు వలసినవారికి వలసినంత
ఘృతసూపఫలదధిక్షీరయుక్తంబుగాఁ దలఁచినప్పుడె పెట్టుఁ దారు నిత్య
మును భుజాభోజనంబులు చేసి చట్టులకరణి నందఱు ముచ్చె మురియ బలిసి
నెమ్మది సుఖింప వెడలెఁ బండ్రెండువత్సరములు కఱవునుం దీఱె వర్షములుగురిసె
జల్లఁబడె నేల సకలసస్యములుఁ బండెఁ, బుడమి ధాన్యంబు పోకకుఁ బుట్టెఁడయ్యె.

క. అప్పుడు తపసులు తమలో। డెప్పరమా తీఱె నేమిటికి నీక నిచటం
గుప్పలు వడి నిలువఁగ రం। డెప్పటిభావులకె పోద మిందఱ మనుచున్. 3౮.

క. గుంపులు గూడుకొని విచా।రింపఁగ శాండిల్యుఁ డది యెటేఁగి గౌతముచే
నంపించుకొనక పోవఁ ద।లంపుట భావ్యంబె పెద్దలారా మీకున్. 3౯.

క. విపరీతపుఁగఱవున నే।యుపద్రవము నొంద కుండ నోమినమునికిం
గపటింతురె సపితాయ। స్తుపోషక యటన్నమాట చూడఁగ వలదా. 3౰.

మ. అన బాభ్రవ్యుఁడు నిట్ల తప్ప దన నాహా కూటిమాత్రంబునన్
మన మే మమ్ముడుపోతి మో యితనికిం బాపంబు గా దంచు దు
ర్జనవృత్తిం జనువారలై మునులు నిస్త్రీణంపుగోవున్ స్పృజిం
చి నియోగించిరి గౌతమాప్తకలమశ్రేత్రంబు భక్షింపఁగన్. 32.

తరళ. అరిగి తత్కపటంపుధేనువు నల్లనల్లన మళ్ళలోఁ
బిరుగుచున్ వడి గాలి గొట్టినఁ ద్రెళ్ళుచున్ మటి లేచుచున్
దరళమై వరి యెల్లఁ జెల్లఁగఁ దత్తృణంబున మేయఁగాఁ
బరమశాంతుఁడు గౌతముండును బాఱి తెంచి మనంబునన్. 3౨.

శా. ధేనుగ్రాసము మాన్ప దోస మని సందేహించినన్ సస్య మెం
తే నష్టం బగు నైన నేమి మటియున్ వి త్తంగయామంబులో
నో నన్నన్ మును లెల్ల మిక్కిలియు నేఁ డాఁకొందు రీధేనువుం
దానో మానము దప్ప మేసినది యింతం దోలెదన్ మెల్పునన్. 3౩.

క. అని నిశ్చయించి హస్తం।బున జలములు పూని తల్లి పొమ్మని ప్రోక్షిం
చిన మాయగోవు పడుచుం। గనుగ్రుడ్లు దియగవేసి కాలము చేసెన్. ౪౦.

సీ. అపుడు బ్రాహ్మణు లెల్ల నన్యాయ మన్యాయ మనుచుఁ బేరెలుఁగున నార్చువారు
గోహత్య సిద్ధించె నో హో యితనియింటఁ గుడువఁ గా రాదని గొణుగువారు
నీమహాపాతకి నేల చూచితిరి సూర్యవిలోకనము చేయుఁ డనెడివారు
పిడికెఁడుపూరికై బెడిదంపుసాహసం బెట్టు చేసితి వని తిట్టువారు
నై దిసంతులు గొట్టుచు నమ్మునీంద్రు। గువ్వకరిగొని కడువెత కుడువఁ బఱచి
బట్ట గట్టితనంబున నట్టె గట్టి। గదల వాకిటఁ బ్రణమిల్లి గౌతముండు. ౪౧.

ఉ. అకటా. ధేనువుచోఁదఁ జే యిడితినో సామర్షవాక్యంబులన్
బెకలం దోలితినో బుభుక్షకుఁ దగన్ మేయంగ నీ నైతినో
ప్రకటం బైనమదీయపూర్వకృతపాపం బెట్టిదో కాక మి
న్నక గోహత్యకుఁ బాత్ర మైతి ననుచున్ బాష్పాంబువుల్ గాఱఁగన్. ౪౨.

క. వైదికమున నొకనేరమి। గావించిన నిట్లు విడువఁగాఁ దగ వౌనే
సేవకుని నన్ను మునులా।రా వలదా యింత కనికరం బైన మదిఁ. ౪౩.

శా. ప్రాయశ్చిత్తము పంపుఁ డిందు కనినఁ బాభ్రవ్యకాండిల్య్యా ల
య్యో యీసాధున కెట్లుగాఁ దగిలె నత్యగ్రంపుగోహత్య కా
నీ యింకం బదివేలు నేమిటికి మానీ దీనిపై జాహ్నవీ
తోయంబుల్ ప్రవహింపఁ జేయు ప్రదుకుఁ దోసంబు దీఱుం దుదిఁ. ౪౪.

సీ. మాకుఁ జూడంగ సొమ్మసిలి పడ్డది గాని తెగటారఁ జుచ్చుట తెలియరాదు
కావున నీపాతకం బసివోవు జాహ్నవిఁ దెచ్చుటకుఁ బ్రయత్నంబు నీవు
చేయు మేమును నింకఁ బోయి వచ్చెదము కోపించకు మం చూఱడించి మునులు
డేవదారుద్రువనీవాటి కరిగిరి గౌతముండును శీతకరకిరీటు
ఘోరతపమున మెప్పించి కొంచు వత్తు। గంగ నా కిది యెంత దుష్కర మటంచు
మగువయును దానుశతశృంగనగముడిగ్గి।కదలిచను దెంచెఁజను దెంచియెదుటఁగనియె.

క. అతుద్రపాతకానిల।భక్షణపన్నగము బహులబలభిన్నగముఁ
విక్షీణోన్నతిభవళిమ। బుక్షగణాసన్నగమును హిమవన్నగముఁ. ౪౫.

క. కని మనమునఁ గోరిక ని।క్క నితాంతానందవార్ధి గరుసెక్కఁగఁ జ
క్కనిసతి నాశిఖరికి ప్రమో।క్క నియోగించుచును ప్రమోక్క కాతూహలియై. ౪౬.

సీ. ధారణీగవికి రత్నమహౌషధంబులు చేఁపు పుట్టించినక్షేపుఁగుట్టి
కటకంటునకుఁ గాళ్ళు గడిగి గౌరీకన్య ధారవోసినమహాదానపరుఁడు
మానికోటికి నెల్ల మన్నింపఁ దగినమే నామానినికిఁ బ్రాణనాయకుండు
తనకూఁతుసవతి మందాకినీనదికి నాధార మై నిలిచినతగవులాఁడు
సురధరిత్రీధరమునకు జోడుకోడె। వనధిసఖ మైనమైనాకమునకుఁ దండ్రి
కాంత కన్నులపండువు గాఁగఁ జూడు।మంచు నమ్మంచుగొండ వర్ణించి మఱియు.

క. ఈమిహికాచలవరుఁడు గు।హాముఖసంచారిమారుతారావములఁ
దా మించు నెపుడు ప్రాణా।యామంబును జేయుచున్న హతయోగివలెఁ.

గీ. ఇందు విహరించువిద్యాధ రేందుముఖుల। చరణలాక్షాంకములతోడిచదుము లమరు
హరునిక్ష్వేడఁ గలసినయోగివరులు ముక్తి। సతులుఁ గ్రీడించుపల్లవశయ్య లనఁగ.

ము. తనదండం దప మాచరించి పురభిత్సారూప్యముం బొందుభ
క్తనికాయంబున కియ్య దాఁచినసుధాధామార్ధజాలంబులా
గున నీశైలవిభుండు దాల్చు నెపుడుం గ్రొమ్మంచుపై నిండఁ బ
టినఁ జూపట్టెడుశాక్వ రేం।ద్రఖురకోటీవక్త్రచిహ్నంబులఁ. ౫౦.

వ. అనుచు ననేకవిధంబుల నిజమనోరథసాఫల్యసదానుకూల్యకు సహాల్యకు నాహిమ
వన్నగంబుమహిమ చెప్పుచు వచ్చి తన్నగప్రదేశంబున నొక్కచోట సౌధాంధ
సధేనుయూథపృథూదన్నైవరనిస్రుతదుగ్ధసమిద్ధసిద్ధరసధారాధునీతీరపారిజాతవ
నాంతరచింతామణిస్థలంబున నేకపాదస్థుండై నిష్ఠాపరత్వంబున నిలిచి హుతాశన
లోచనంబును లేలిహానహారంబును నీహారకరకిరీటంబునుం గలనన్ను హృదయరీ
బున నిలిపి శీతవాతాతపంబులకు జడియక నిలింపులు చలించ నతిఘోరతపంబు
సేయునవసరంబున. ౫౯.

చ. కరినివహంబు రాచుకొనఁగాఁ జలియింపదు బొడ్డుబంటిగాఁ
బెరిఁగినపుట్టలో వెడలుభీకరభోగికులంబు ప్రాఁకఁగా
గురగుర గాదు గడ్డమున గూఁడులు పెట్టినపక్షికోటిపెక్
మొరప మెఱుంగ డెట్లు మునిముఖ్యునియీతను వంచుఁ దాపసుల్. ౬౩.

సీ. బంధత్రయంబునఁ బవనంబు మధ్యమనాళిమార్గమునకు నూలుకొలిపి
గంటు లాఱుఁ బగుల్వఁ గడు హెచ్చువహ్నిచే మీఁదికుండలికన్య మేలుకొలిపి
పరమచిదాకాశభాగేందుమండలస్రవదమృతరసంబు జాలుకొలిపి
నిరవధికానందభరిత మైనతలంపు ఫాలలోచనుమీఁదఁ గీలుకొలిపి
తమ్ము నేలినమనసు లయమ్ము నొందుటయును నతిభక్తియుక్తి నింద్రియగణంబు
సహజకృత్యంబు లుడుగ నిశ్చలసమాధి విడువఁడాహోయితఁడనుచు వెఱఁగుపడిరి.
క. ఈకీర్తి నిఖిలవిస్మయకారణమగునుగ్రతపము గావించె నహా
ల్యారమణుఁడు నూఱేఁడు లపారకరణ నంత నేను బ్రత్యక్షుంబై. ౬౪.

నమశ్శివాయపంచాక్షరిసీసము.

యమనియమాయామశమనివేశనమనోమానివశ్యాయ నమశ్శివాయ
యానాయహూననానాయననవనవామ్నాయమయాయ నమశ్శివాయ
వనయోనియామినీవామేశశశ్యంశుమన్నయశ్చాయ నమశ్శివాయ
వ్యోమానుయాయిమాయామానవాశనమానసాశాయ నమశ్శివాయ
యని వినయమున మునియనయమును విశ్వమనువనమ్మున నెమ్మినై మన్ననన్ను
నెమ్మనమ్మున నమ్మిన నెమ్మి నేను నోమునీశాన యిమ్మన వేమి యనిన. ౬౬.

ఉ. నాకినికాయవందిత పినాకి నిరంతభవజ్జటాటవీ
కేకిని మజ్జనోద్యమనకృజ్జనపాలఫలాశనక్రియా
డాకిని వారిబిందునిబిడత్సదనీకిని నాకు నిమ్ము మం
దాకిని నంచు నమ్మునిని ప్రణతుల్ ఘటియించి నిల్చినన్. ౬౭.

గీ. ఏను నొక్కజటాఖండ మిచ్చి వత్స! యిందు నిందుకళామృతం బిందుకొన్న
తద్వియన్నది యున్నది తడయ కిపుడ! పొమ్ము నీ వన్న నమ్మునిపుంగవుండు. గీర.

మ. ననుఁ భావించుచు నప్పటప్పటికి నానందాశ్రువుల్ గాఁగాఁ
దనలోఁ జొక్కుచు నేగి దంభగవిమోఁదక్ దజ్జటాఖండ మొ
య్యనఁ బిండక్ విమలాంబువు ల్వెడలె సంధ్యారాగసంలిప్తనూ
తనకీతాంశుకళావినిర్గతసుధాధారానుకారాకృతిక్. గీర.

క. ఆనీరు సోఁకి మాయా! ధేనువు తా నిద్ర వోయి తెలిసినపగిదిక్
మేను విదిలించుకొంచును! మౌనులు వెఱఁగంది చూడ మగువ యగుతఱిక్.

క. ఉదకముచేత నె కపటపు! మొదవు మడిసె మొదల నుదకములచేన తుదిక్
బ్రదికె నుదకంబు ధరలో! నది గాన విషామృతాహ్వాయంబులు దాల్చెక్. ఉగ.

వ. అని జగజ్జనంబులు పలుక నజ్జటాఖండనిర్గతవారిపూరంబులు క్రమక్రమంబున మహా
వాహిని యై నిజావగాహంబు సలుపుదేహిసందోహంబులపాపపంకంబు లిట్లు
కడుగుదు నన్నట్లు శతశృంగనగసంగతశిలాపంకంబులు గరంచుచు స్వసమీపవా
సులమోహపాశంబు లిట్ల పెఱికి పేటాడుదు ననుపగిది నిరుదరులపాదలం బొద
లినవల్లికలం బెల్లగించుచుఁ దనవారి గ్రోలినవారిజతరగోళంబులం గలసకలరో
గంబు లిట్ల సుడిపఱుతు ననుచందంబునం గందరాంతరంబులు చొచ్చి సింహశరభ
శార్దూలాదిమృగంబుల సుడివఱచుచుఁ దన్ను దర్శించుధర్మపరులకర్మంబు లిట్ల
నిర్మూలంబు గావింతు ననుభావంబున సమున్నతద్రుమంబులు వేళ్ళతోన కూలం
ద్రోచుచు మీరు గదా నిజరమణపారావారబంధనకారణంబు లనువైరంబు దలంచి
భేదించువిధంబున ధరణీధరంబులు దెగం బాఱుచుఁ దన్ను విస్మయంబునం గొని
యాడువైమానికులకోలాహలంబు లాలకించువడువున నిట్టులు పొడుచుచు నేనదు
లుం దనకు సరి రావని నవ్వునురవున నురువులు చూపుచు నానావర్తంబుల వడిం
బడి పరిభ్రమించునుత్తుంగకుడుంగంబులు శరనిధిం దిరుగుమందరంబునందంబు
వహింప నొక్కొక్కపట్టునం దొట్టినజెట్టువలు విలయసలిలమధ్యంబునం డేలు
సముద్దండఘట్టితమధుకైటభనిశాటమస్తకమస్తిష్కపరంపర ననుకరింప నతిరయం
బున నసేకదేశంబులు గడచి జడవిభ్రమాలాపయుం గలితకంకణహంసకారావయు
మనోహరపులకాంకురయు వికీర్ణవేణియు విలులితమకరికయు సమున్నతోత్కలి
కయు నై సరిద్రమణసంగమోత్సవంబు నైకొనియె నప్పుడు. ఉఅ.

మ. అరరే బాపురె చాగురే బళిరె మే లాహా మరుూ యంచు నం
బరమార్గంబునఁ జేరువ న్నిలిచి సప్తర్షుల్ విమానాంతరాం

తరడోలాయితఘంటికాఘణఘణధ్వానార్భటీబంధబం
ధురవాగ్గుంభవిడంబితాంబరధునీదుర్వారగర్వోర్వులై. 13.

మ. కలకాలంబును నన్నదాన మొసఁగం గాంక్షించి యామంబులో
పలనే సస్యము వి త్తి పండనితపఃప్రాధాన్య మేధాన్య మి
ట్టలవోకం జదలేటినీరు మృతమాయాధేనువై జేనివా
రల జేజీవన మంచుఁ దన్ను ఘణితిప్రౌఢిం బ్రశంసింపఁగన్. 14.

సీ. విని గౌతముండును వీరు మాయాధేను వనినకారణ మేటి దనుచు యోగ
దృష్టి విచారించి దేవదారువనాంతరాగతమునులధైర్య ంబు నిశ్చ
యించి చాకుండ రక్షించిన మఱువ కుండంగ బొమ్మలఁ బెట్టుభంగిఁ దమ్ము
గఱవుకాలంబునఁ గాచిన న న్నెట్లుగా నిట్టిగోహత్యగానిఁ జేసి
రనుచుఁ గటమర లదరంగ నోడు గఱచి! బొమలు ముడివడ లోచనాంతములు జేగు
రింపఁ గోపంబు చెమట వర్షింప హస్తామున వియద్గంగసలిలంబు ఫుడిసిలించి.

మ. కలకాలంబుఁ గృతఘ్నులై కపటులై కైవల్యమూరాష్ట్రులై
మలినీభూతమనస్కులై సుకృతకర్మభ్రష్టులై కష్టులై
తల లింగంబులు మేన బూడిదలు గంతల్ బొంతలుం దాల్చి కా
స్త్రీల వేదజ్ఞుల సర్వదైవతములఁ దూషించుపాషండులై. 11.

క. పోవుదురు గాక దారువ! నీవాచంయము లటంచు నిష్ఠురతరవా
చావైఖరిని శపింపం! గా వైమానికులు మునులు గౌతముతోడన్. 12.

క. భట్టారకత న్మునులకు! నట్టే కావలెఁ గృతఘ్నులై యీకరణిన్
వట్టిపెనురట్టు నీకున్! గట్టినకట్టిఁడుల కైనఁ గారుణ్యమునన్. 13.

వ. అస్మదీయప్రార్థనం బంగీకరించి భీషణభవదమోఘరోషభాషణఫలంబు కలియుగం
బున ననుభవించునట్లుగా వారల ననుగ్రహింపుము నీవు డెచ్చినది గావున నిమ్మహా
నది గౌతమీనామంబును వరదానంబున వచ్చి గోవుమీఁదఁ బ్రవహించుటం జేసి
గోదావరీనామంబును బూని రంగత్తరంగకోలాహలమిషంబున నీకీర్తి ఘోషించుచు
భువనపావనియై వర్తించుచు నుండు మహానుభావా మేము పోయి వచ్చెద మని
గౌతముని వీడ్కొని కైలాసంబునకు వచ్చి నాకు నుమాసమేతునకు మ్రొక్కి
దేవా మావలనంబువార లైనదేవదారువనతాపసులు గౌతమునిశాపంబుకతంబునం
గలియుగంబునఁ బాషండులు కాఁ గలరు వారలకు నాధారంబుగా నొక్కశా
స్త్రంబు గల్పింప నవధరింపు మన లక్షగ్రంథపరిమితంబును వేదసమ్మతంబు నగు
విశ్వాససంహిత గల్పించితి నేతదాధారంబునం గొందఱు దాంభికులు ధనలోభం

బున లోకవంచకుఁడై తారు వేయువేర మతంబులు గల్పింపుదు రవి వివేదబహిష్కృతం
బులు మద్విరచితవిశ్వాససంహితానుసరణప్రసక్తులు భక్తియుక్తులు నగువారుముక్తి
యుక్తు లగుదురు గాని యితరమతావలంబనంబున మేమె రుద్రస్వరూపుల మను
నొనుబైలాలికులకు ముక్తి లేదు తద్బైలాలికప్రకారంబు వినుండు. ౬౯.

*సీ. తొల్లి బృందారకద్రోహిసంహరణార్థమే మహాభైరవాకృతి వహించి
పెట్టు గా రణములో నట్టహాసము చేయ దొరఁగె నుచ్ఛిష్టబిందువులు నాము
ఖమునఁ దద్బిందుసంఘమున సురాసవప్రియులు రుద్రులు పుట్టిరి శతకోటి
సంఖ్యాకు లేతదర్చకులు బైలాళికసంజ్ఞతో గౌతమశాపదగ్ధ
ములులు కలికాలమునఁ బుట్టి మోహపాశబద్ధు లయ్యోద రందుఁ బాభ్రవ్యకాండి
లాదు లల్పాగసులు గాన వేదమార్గ పాశుపతదీక్షచే ముక్తి వడయఁగలరు. ౭౦.

క. అని చెప్పిన సప్తర్షులు చనిరి నిజావాసములకు సంతోషమునఁ
వినిపించితిఁ గుంభజముఖ ములులకు ఘనమోహశాస్త్రములగతి దెలియఁ. ౭౧.

మ. ధరణీనాయక యిట్లు మౌనిపరిషద్వంద్యుండు రుద్రుండు సా
దరవాక్యంబుల నాన తిచ్చుటయు నేఁ దద్దివ్యదివ్యాంఘ్రివా
రిరుహద్వంద్వవినమ్రమస్తకుఁడనై మృత్యుంజయా మీరు ము
గ్గురు నేయేపనివేళఁ గర్త లది నాకుం జెప్ప మన్నఁ గృపఁ. ౭౨.

క. పరతత్వం బగువిష్ణుఁడు హరి యనఁగా హరుఁ డనంగ నజుఁ డనఁగఁ జరా
చర మేలు నవనెడు వేదాంతరహస్యం బెఱుఁగ లేరు నరు లజ్ఞానుల్. ౭౩.

తే. నిత్యుఁ డావిష్ణుఁ డాదిత్యుఁడై పదిప్రకారంబుల దేవకార్యంబు దీర్చి
యోగమహైశ్వర్యయుక్తి నాతఁడు ప్రతిద్వాపరంబున మానవత వహించి
లోకోపకారార్థమై కొల్చి నాచేతవరములు వడయు నవ్వనజనాభుఁ
గృతయుగంబున నేను నుతియింతుఁ జతురాస్యుఁ డెప్పుడు ను భజియించుచుండు
సృష్టి నుతియింతు శిశువనై సృష్టి వేళ నతఁడు మొద లైనసుర లెల్లఁ గృతయుగమున
లింగతనుఁ డైననన్నుఁ గొల్చి పడయుదురు పరమశివయోగసౌఖ్యసంపత్సమృద్ధి.

క. వనజాసనాండకోటుల్ తనురుహరంధ్రంబులం గలసహస్రశిర
స్కునిఁగా నారాయణదేవుని భావింతురు ముముక్షువులు చిత్తమునఁ. ౭౫.

గీ. వేదమార్గరహస్యైకవేత్త లైన భూనిలింపోత్తములు యజింపుదురు బ్రహ్మ
యజ్ఞమున బ్రహ్మ నెప్పుడు నట్టిబ్రహ్మ నాఁగ వేదంబు సుమ్ము వింధ్యప్రమథన. ౭౬.

గీ. వినుము శివుఁ డనఁగా విష్ణుఁ డనఁగ శంకరుం డనఁగ నాదినారాయణుం డనంగఁ
బూవపోత్తముఁ డన విశ్వపూర్ణమహిముఁ బ్రస్తుతింపంగఁబడుఁ బరబ్రహ్మ మెపుడు.

సీ. మఖములఁ జేయుహోమపశుహింసలు రౌద్రకృత్యంబు లందు నే నెపుడు నుండుఁ
గ్రమముతో నెఱుఁగుము కర్మవేదవ్రతంబులు ఋగ్యజుస్సామములు ననంగ
మేము మువ్వురము సుమీ సందియము లేదు యోగంబులో విష్ణుఁ డుండు వేద
ములలో సరోజగర్భుఁడు నిల్చుఁ గర్మంబులో నే వసింతు మాలోన నిట్లు
వేర లేకుంట తెలియక కారులాడు; పక్షపాతులు నరకకూపాన గూలు
దురు విభేదంబు లేనిపెంద్రోవ నడుచు; మంచివారికి మోక్షసంపదలు గలుగు.

తే. కుంభీసంభవ యింక నొక్కకథ నీకుం జెప్పెదఁ మున్న న
స్మత్సంభోజాసనుఁ డీచరాచరము చేయం బంప నేతత్క్రియా
రంభప్రౌఢిమ చూప నోపక పరబ్రహ్మంబు భావించుచుఁ
గంభీరాంబుధిలో మునింగి తప మేకగ్రాహియై సల్పుఁగఁ. ౭౯.

క. ఆలో నేకాదశనరు, లాలోలప్రళయదహనహళిహళిహేలా
భీలోత్తదేహకిరణ, జ్వాలలచేఁ దజ్జలంబు సలసలఁ గాఁగఁ. ౮౦.

క. దొడిదొడి వెడలుడు మీ రెక్కడ పోయెద రెవ్వ రేమికార్యం బని నే
నడిగిన నూరక దురుదుర, నడిచిరి నామాట విని విననిచందమునఁ. ౮౧.

ఉ. అంతట వచ్చె నొక్కఁడు మహోత్కృతి దాల్చినపూరుషుండు క
ర్ణాంతవిశాలనేత్రము లహర్ముఖనిర్మలనీరజాళితోఁ
బంతము లాడ నల్లడలఁ బర్వెడుదేహరుచుల్ తటిల్లతా
క్రాంతఘనాఘనచ్ఛవిపరంపరసొంపు నధఃకరింపఁగఁ. ౮౨.

క. వచ్చినఁ గని నీ వెచటికి, విచ్చేసెద వెవ్వ రిపుడు వెడలినపురుషుల్
నిచ్చలపుఁగరుణ నామది, ముచ్చట దీఱంగఁ జెప్ప ముదమున ననఁగ. ౮౩.

క. కొండికనగవుల వ్రజపుఁ, గుండలములరుచులు పెనలుగొన నాతో మా
ర్తాండులు వారలు తత్పరివారం డగువిష్ణుఁడ న న్నెఱుంగవె రుద్రా. ౮౪.

మహాస్రగ్ధర. స్థూలాస్థూలప్రభావైభ్రుతిమకుటమణిస్తోమమై జీవపృథ్వీ
కీలాలేంద్వగ్నిమిత్రాగ్నిపవనసఖమై కేవలాత్మైక్యపాథా
రావై పైతామహాండప్రసవసముదయస్రగ్గకైదుగ్గవైరా
చాలంబక్షోణిభృన్మోహనరుచి యయి రుద్రా భవన్మూర్తి మించుఁ. ౮౫.

క. నీసత్వ మెఱుంగవు గా, కోసకలములోనఁ జూడ నేవేల్పులు నీ
తో సరి యని బహువిధముల, నాసర్వేశ్వరుఁడు నన్ను నభినుతియింపఁ. ౮౬.

క. ఏను గృతాంజలియై పది, యేనుఁ బదియుఁ దత్వములకు నెక్కుడగుచు వే
యేనులకైదువుచే న, య్యేనుఁగు రక్షించినతని నిట్లంటి మునీ. ౮౭.

గీ. కోటిజిహ్వాలు మోములు కోటి గలుగు। కోటినలువలు దా రొక్కకోటి యగుచుఁ
గోటికల్పాలు పాడగ నీగుణములోనఁ। గోటి కొకపాలు దెగదు వైకుంఠనిలయ.

గీ. శాంతులై నిన్నె నమ్మి నిశ్చలసమాధి। గలుగువారికిఁ దనుదాన కానవచ్చు
నాత్మ నీమూర్తి శుద్ధస్వయంప్రకాశ। తత్వ మగునీకు లేదు పృథగ్వ్యవస్థ. ౮౬.

ఏకాక్షరకందము. నానాననునిననూనున। నేను నినుననున్ను నెన్న నీనీననిను
న్నానానోన్ననో। నేనేనను నన్ను నాన నేనను నన్నక. ౮౦.

మ. దయతోఁ జూచి రమాధినాయకుఁడు రుద్రా యెన్నఁగా భేద మిం
తయు లే దెప్పుడు నీకు నాకు నిది తథ్యం బేమి గాంక్షించి వి
స్తయదం బైనతపంబు చేసెద వనక సర్వేశ నన్నక జగ
త్రయనిర్మాణము చేయ నంపె నజుఁ డేతత్ప్రధి నాకిమ్మనక. ౮౧.

వ. నీవు సర్వజ్ఞుండవు సుపర్వసార్వభౌముండవు నీకు నీభూతనిర్మాణం బెంతటిపని
యేతదర్థంబునకు నింత చింతింప వలవదు బలవదు న్మదరక్షోవిక్షోభితదివిజరక్షణా
ర్థంబు మూర్తిమంతుండనై మర్త్యంబున నెప్పు డెప్పు డవతరించెద నప్పు డప్పుడు
ని న్నారాధించి నీచేత వరంబులు పడసెద నది నిమిత్తంబున నీవు సర్వదేవ
పూజ్యుండ వని వరం బిచ్చినం గైకొని శ్రీవత్సలాంఛన నామీఁద వాత్సల్యంబు
గలిగనేని వత్సరశతంబు నాకు వాహనంబ వగు మనిన నద్దేవదేవుండు సానుకంపం
బునం గంపమానశంపాపరంపరంబును జృంభమాణగంభీరగర్జితంబును భాసమాన
పీతచ్ఛాయంబును లక్ష్యమాణసురాధ్యక్షచాపంబును వర్ధమానజలౌఘంబు నగు
మేఘుంబై నన్ను వహించి తజ్జలంబు వెడలి సముద్రంబున శయనించునలవాటున
నీరు గ్రోల వ్రాలుచు లక్ష్మీకుచంబులపై నొరగునలవాటునం గులగిరిశిఖరంబుల నొర
గుచుఁ దనకు మహిళ యగుమహీలలనకు నెలమి పుట్టించునలవాటునం దొలకరి
చినుకుల నెలమి పుట్టించుచు నీలకంఠుఁడ నగునాకు నెక్కుడు ప్రియంబు సలుపు
నప్పుడు. ౮౨.

మ. ఘనగర్జల్ సకిలింత లాశ్రితబలాకల్ తెల్లజల్లుల్ సకం
ఘనశంపాలతికల్ పసిండిసగతుల్ మాహేంద్రచాపంబు మో
హనరత్నంబులవాగ్రెతాడు వడగం డ్లాస్యస్రవత్ఫేన మై
తనరం దజ్జలదంబు కైరఁ డెగయుక ధారావిహారంబులక. ౮౩.

సీ. ఈరీతి నన్ను నూఁదుండ్లు వహించి మేఘుత్వంబు మాని సాకారుఁడై స
గోరుహనాభుండు రుద్ర ము న్నరుదెంచిన పదునొక్కండ్రుదినకరులమను

ప్రబుద్ధుఁడై విష్ణునామముఁ గలమామకాంశజుఁడు పండ్రెండవచండభానుఁ
డవనిపై నుదయించు నతని నీవు భజింపు మేనును నిను భజియింతు ననుచుఁ
బలికి నారాయణుండు తజ్జలములోన లీనుఁడై యుండె నాతండు లేనిచోటు
లేదు తద్దేవుసరివేల్పు లేదు వేఱు లేదు నాకును నతనికి లేశ మైన. ౯౨.

ఉ. వేదపురాణసార మిది వింధ్యజిదాదిమునీంద్రులార సం
వాదము మాని యజ్ఞమున వారిజనాభుని కగ్రపూజ లిం
డీదివిజాలికిఁ ముసుల కీసనకాదికయోగికోటికిఁ
గా దన రాదు సమ్మతము గావున నాపలు కెల్లవారికిఁ. ౯౫.

క. అని పలికిన రుద్రుని శం॥భుని శాశ్వతు నజుని విశ్వమూర్తి లలాటా
క్షుని శూలపాణిఁ బొగడుచు॥ ముసులు నుతులు చేసి వినయముకలితకరులై. ౯౬.

శా. దేవా దేవరదివ్యవాక్యములచేఁ దీఱె మహాసంశయం
బీవాత్సల్యము మాపయి న్నలిపి సర్వేలాప్రమాణంబుఁ బా
రావారాద్రినదీవనస్థితులు నీబ్రహ్మాండపస్తారముం
బ్రాపీణ్యంబున నానతి మ్మనిన నారాజార్థకోటీయుఁడున్. ౯౭.

వ. నారాయణస్మరణమారీభవత్తములార తాపసోత్తములార బ్రహ్మవిష్ణువాయుపురా
ణంబుల నతివిస్తృతం బగునీభూగోళప్రపంచంబు గొంచెంబున వినిపించెద మున్ను
సకలవేదవేద్యుండు నాద్యంతరహితుండు నప్రమేయుండు నగునారాయణుండు
యోగనిద్రాసుఖం బవధరింప నద్దేవునాభీసరోవరంబున విమలం బగు నొక్క
కమలంబు మొలచె నందు నల్వేతరప్రపంచకల్పనాశిల్పి యగువిరించి సంభవించి
మొదల సనకసనందనసనత్కుమారాదిపరమయోగివరుల నిర్మించి వెనుక స్వాయం
భువుం డనుమనువును మరీచ్యాదిదక్షాంతంబుగా నవబ్రహ్మలను సృజియించె స్వా
యంభువమనువు ప్రియవ్రతోత్తానపాదు లనుతనయుల నిద్దఱిం గనియె తత్ప్రియ
వ్రతుం డగ్నిధ్రు మేధాతిథి జ్యోతిష్మంతు ద్యుతిమంతు వపుష్మంతు హవ్య సవనుం
గని వారిలో నగ్నిధ్రు జంబూద్వీపంబున మేధాతిథి శాకద్వీపంబున జ్యోతిష్మంతుఁ
గుశద్వీపంబున ద్యుతిమంతుఁ గ్రౌంచద్వీపంబున వపుష్మంతు శాల్మలిద్వీపం
బున హవ్య గోమేధద్వీపంబున సవనుఁ బుష్కరద్వీపంబునఁ బట్టంబు గట్టి నా
సవనునకుం గుముదధాతకు లనుకుమారులు మహావీరులిద్దఱు జనియించి నిజనామం
బుల ధాతకీషండకాముదషండంబు లనుదేశంబులు రెండు గోమేధద్వీపంబునఁ
గల్పించుకొనిరి శాల్మలాధిపతి యగువపుష్మంతునకుఁ గుశలవిద్యుతిజీమూతు లను
సుతులు మువ్వురు గలిగి తద్ద్వీపంబునం దమతమనామంబులఁ గొశలంబును

వైద్యుతంబును జైమూతంబు ననుదేశంబులు గల్పించిరి క్రౌంచద్వీపనాయకుండగు
ద్యుతిమంతునకుం గుశలమనోనుగోష్ణవాచివరాంధకారకేతుమునిదుందుభు లనునం
దను లేడుగురు గలిగి తత్తత్ఖండంబునం దమతమనామంబుల దేశంబులు గల్పిం
చిరి కుశద్వీపవల్లభుం డగుజ్యోతిష్మంతున కుద్భిదుండును వేణుమంతుండును
ద్విరథుండును లంబనుండును ధృతియును ప్రభాకారుండును గపిలుండును నన
నేడుగురుకొడుకులు గలిగి తమతమనామంబులం గుశద్వీపంబున వర్షంబులు గల్పిం
చిరి శాకద్వీపనాథుం డగుమేధాతిథికి నాభి నయన శిర శివ క్షేమక ధ్రువు లను
తనూజు లాఱుగురు గలిగి తత్శాకద్వీపంబునఁ దమతమనామంబుల నాఱువర్ష
బులు గల్పించిరి యిట్లు స్వాయంభువమన్వంతరంబునఁ బ్రతికల్పంబున భువనంబు
సుప్రతిష్ఠితం బగు నగ్నిధ్రసంభవుం డగునాభికి నందనుం డగుఋషభువలన భర
తుండు జనియించి జనకానుశాసనంబున హిమగిరిదక్షిణభాగంబున భారతవర్షంబు
సకలలోకోత్కర్షంబుగా నేలె నతనికి. గద్య.

సీ. పుట్టినసుమతికిఁ బట్టియై తేజసువలనఁ ద్రసుం డనువాఁడు గలిగె
తత్సూనుఁ డైనయింద్రద్యుమ్నతనయుండు పరమేష్ఠి ప్రతిహర్తఁ బడసె నాత
నిసుతుండు నివితు కున్నేత జనించె వానికి నభ్యపాత జన్మించెఁ దత్త
నయుఁ డైనప్రస్తోతనందనుండు విభుండు పృథుఁ గాంచె గయుఁ డుదయించె నతని
కతనికి నయుం డతనికి విరతనృపాలుఁ। డతఁడు గనియె మహావీర్యుఁ డతనివలనఁ
బొడమె ధీమంతుఁ డాతనిపుత్రకుఁడు మ।హానుభావుండు తత్సూనుఁ డైనత్వష్ట.

క. కనియె విరాజుని నాతఁడు। గనియె రజోనాము నతఁడు గనియె మహాయో
ధనసవనసమయరిపుపశు। హననపరాయత్తచిత్తుఁ డగునరజిత్తున్. ౧౦౦.

తరళ. అతని కుద్భవ మైరి నూఱువురాత్మజుల్ విబుధావన
వ్రతులు వారలపుత్రపౌత్రపరంపరల్ చతురబ్ధివే
ష్టితవసుంధర యెల్ల నిండిన సృష్టిలోఁ గలజంతుసం
తతులు వర్ధిలె నంతనుండియు నాఁడునాఁటికి నీక్రియన్. ౧౦౧.

క. వలసెఁ బ్రసంగవశంబునఁ। దెలుపంగా నేకసప్తిమహాయుగముల్
నిలిచినస్వాయంభువమను।తిలకమువృత్తాంత మెల్ల ధీనిధులారా. ౧౦౨.

ఉ. నేరెడుదీవి నెల్లెడల నిల్చినతీర్థములున్ వనంబులున్
వారిధులున్నదు ల్గిరులు వర్షములున్ మొద లైనవానివి
స్తారము శీతభానురవిసంచరణంబులు భూతమానముల్
మీరు నితాంతకౌతుకసమీహితబుద్ధి వినుండు చెప్పెదన్. ౧౦౩.

క. యోజనలక్షపరిమితం। బౌజంబూద్వీపచక్ర మందుఁ గడలఁ బై
డౌజసమణినేమికరణి। రాజిల్లును లవణజలధిరాజం బెపుడుఁ. ౧౦౪.

క. ఆదీవికిఁ బ్రాగుత్తర। మేదిని హిమహేమకూటమేరుశిఖరముల్
పాదుకొని పూర్వచరమమ। హోదధులం దతిసి మెఱయు నుర్వీధరముల్. ౧౦౫.

క. ఆగిరులలోన మేరువు। ప్రాగుత్తరదక్షిణాపరదిశలఁ దెలుపుఁ
జేగురు హరిదియు నలుపును। నై గుఱుతుగఁ దెలుపు బ్రాహ్మణాదికజాతుల్.

సీ. వరుసతో హరినీలవైడూర్యశుక్లహిరణ్మయశ్వేతవర్ణాద్వి రేఫ
శాతకుంభప్రభాన్వీతంబు లహియక్షసిద్ధచారణదివ్యసేవితములు
సాహస్రనవకయోజనవిస్తృతాంతరవిష్కంభములు పృథివీధరములుఁ
గ్రేవల నిలువ నిలావృతాహ్వయవర్షమాలవాలాకృతిఁ నావరింప
నడుమఁ జతురస్రవృత్తమై నాటు గలిగి। ధగధగాయితకనకరత్నప్రతాన
కిరణముల నాలుకలు గ్రోయు కీలములుగ। సురనగంబు విధూమాగ్నికరణి మెఱయుఁ.

చ. యతివరులార నీలనిషధాద్రులు తక్కినవర్షభూధర
ప్రతతులలోన మిక్కిలియుఁ బ్రస్తుతి గన్నవి లక్షయోజనా
యతములు వీనిగూర్చి కిరుదైనవి చాపున హేమకూటప
ర్వతమును మంచుగొండయును ద్వాదశవింశతియోజనంబులక్. ౧౦౮.

సీ. వర్షపర్వతమధ్యవర్తినానావిధజనపదస్థలులు వర్షంబు లయ్యె
నవి తొమ్మిది పరస్పరాగమ్యములు సరిద్ఘోరకాననజంతుపూరితములు
వీనిలో నాలుగు విలువంక లోడవంకలు నాల్గు చతురస్రకం బిలావృ
తంబు మేరువునకు దక్షిణోత్తరముల నుండు నెన్నిది చుట్టిరా నుండు నొకటి
యాయిలావృతవర్షంబు హత్తి యెడమ। వంకఁ గుడివంక నీలపర్వతము నిషధ
పర్వతము నుండు నీరెండుపర్వతముల। నడుమఁ గనుపట్టు మాల్యవన్మహీధరంబు.

చ. అలఘుసువర్ణకూట మగునగ్గిరికిఁ ద్విసహస్రయోజనం
బుల పొడవుఁ వెడల్పు మటే ముప్పదినాలుగు వేలయోజనం
బులనిడు పవ్విధంబునిడుపుం బొడవుం గలగంధమాదనా
చలము తదద్రిపశ్చిమదిశఁ నిలుచుఁ వినుఁ డింకఁ జెప్పెదఁ.

సీ. కలిగె నవ్యక్తంబువలన నారాయణాత్మక మైనసలిలంబు తజ్జలమున
నడుమ నెన్నదివేలునాల్గుయోజనములయాన్నత్యమును బదియాఱువేలు
యోజనంబులపాఁతు నొగి నంతవలమును వలమున కినుమడింతలవెడల్పు

గలిగి కర్ణికవలె నున్నకనకగిరికిఁ। గేసరాకృతి భద్రాశ్వకేతుమాల
భారతోత్తరకురువర్ష పర్వతములు। నిలుచుఁ గెళవుల లోకవర్ణితము లగుచు.గగగ.

చ. మునివరులార తత్కుధరమూర్ధమునం బదునాల్గువేలయో
జనములఁ జూడ నొప్పు సమచౌకపునెత్తము నిండి రత్నకాం
చనమయతోరణావరణసౌధవిలాసముచేతఁ జూలవ
ర్ణనమున కెక్కు నొక్కనగరంబు మనోవతి నాఁగఁ దత్పురిక్. ౧౧౨.

సీ. సకలజీవులయందు సమబుద్ధు లగువారు సత్యసంధత్వంబు జరపువారు
వెన్నీక రణములో విగతాసు లగువారు వివిధాధ్వరములు గావించువారు
పితృమాతృవచనంబు లతకరింపనివారు దానపరాయణు లైనవారు
బ్రహ్మవిజ్ఞానతత్పరత గల్గినవారు నిజకులాచారంబు నెఱపువారు
నాదిగాఁ గలపుణ్యులు నమరయక్షు।గరుడగంధర్వకిన్నరఖచరదైత్య
సిద్ధసాధ్యులు తనపాదసేవ చేయ।మహిమఁ గొలువుండు నెపుడు తామరసభవుఁడు.

వ. ఇవ్విధంబున బ్రహ్మచర్యానిర్వికల్పులు ననల్పవిజ్ఞానాకల్పులు స్త్రీశూద్రసం
కల్పులు వై పరమయోగిపుంగవులు పూజానమస్కారాదికంబులం గొలువ నున్న
నలువకు రాజధాని యైనమనోవతీనగరంబు దనకు మణికిరీటంబుగా మెఱయు
మేరునగరాజంబునకు రెడ్డికంబునుం బోలె నొడ్డునం బదివేలయోజనంబులు పొడ
వున ముప్పదివేలయోజనంబులు నై చుట్టి వచ్చి వియచ్చరగవికతోరఖురకషణ
విశేషితపరాగపద్మరాగద్యుతిద్విగుణితోరణమకరందకందళితమందారహరిచందనప్ర
వాళం బగుచక్రవాళంబున సూర్యాదిగ్రహంబులు సంచరించు నన్నగంబుతూరు
పునెత్తంబున మత్తనక్తంచరదురవగాహంబును మణిమయగేహంబును రంభాదినటీ
నాట్యశాలామృదంగదిందిమధ్వనిసంపూర్ణంబును విమానశతసంకీర్ణంబును ధగధగా
యతధ్వజపటప్రసూతబహుసహస్రైరావతియు నగునమరావతిపురం బంద మందు
నందు నడుమ వజ్రవైడూర్యమయవేదికాసీను లైనసర్వదేవయోనులు సేవింప
సుధర్మాస్థానంబున నాఖండలుండు నిండుగొలు వుండు రెండవదిక్కునం దాదృశ
గుణవిరాజితం బైనతేజోవతీపురంబున సర్వదేవనమస్కృతుండై శిఖాశతసమాస్ర
దుర్నిరీక్షుఁడైహుండు హవ్యవాహుండు వెలుంగుచుండు మూఁడవదిక్కున సకలసౌ
భాగ్యకోకిలంబులకు నామని సంయమనిశమనుం డధివసించు నాలవదిక్కున నఖిల
నగరవిజిష్ణుగుణ కృష్ణగుణ కర్బురుం డేలు నేనవదిక్కున సాధ్యసిద్ధపతి వరుణుండు
పరిపాలించు నాఱవదిక్కున విరచితసర్వనగరగర్వకుట్టణంబు గంధవతీపట్టణంబు
నం బ్రభంజనుండు విజృంభించు నేడవదిక్కున నిరవధికనిధిసమూహోదయనక్షత్ర

విభుండు యక్షవిభుం డధ్యక్షించు నెనిమిదవదిక్కున మూర్తాపవర్గంబు స్వర్గం
బీశానుండు శాసించు యిది మేరుకర్ణికామూలప్రకారంబు. ౧౧౪.

క. హరిదశ్వపర్వముల సం బరచుంబిశిఖరము లైనమర్యాదాభూ
ధరరాజము లెనిమిది గల వరయఁ దదాధారమునఁ గదా మహీ నిలుచుట. ౧౧౫.

గీ. మందరము తూరుపున గంధమాదనంబు దక్షిణంబున విపులభూధరము పశ్చి
మమునను సుపార్శ్వగిరి యుత్తరమున నుండు శాతకుంభాద్రి కిట్టివిష్కంభగిరులు.

క. శృంగములు నాల్గు తరువులు భృంగశుకములువలె దైత్యబృందారకు లు
త్తుంగకుసుమఫలవాంఛా సంగతిఁ దముఁ గొలువ మెఱయు సర్వర్తువులన్. ౧౧౭.

మ. తరిగొండక గలశ్రమాణకుసుమోద్యద్గంధముల్ భూనభో
తరసీమంబున వేయియోజనములన్ దాటంగ భద్రాశ్వవ
ర్షరమాకేతనమై కదంబధరణీజం బొప్పు నాచెట్టుచ
క్కి రమించుట హరి సర్వకాలము హయగ్రీవావతారంబునన్. ౧౧౮.

సీ. గంధమాదనమునఁ గల దల్లో నేరేడు దంతులయంత లందలిఫలములు
పక్వంబులై రాలి పగులఁ దద్రసమున జంబూతరంగిణి సంభవించె
నాయేటిసలిలంబు లమృతపూరముకంటెఁ జవి యని క్రోలు నిర్జరగణంబు
లచట జాంబూనదం బనుపైఁడిఁ జేసినతొడవులు ధరియింపుదురు దివిజులు
భారతాహ్వాయవర్షశృంగార మగుచుఁ బ్రబలి సర్వర్తుఫలపుష్పభరిత మైన
దానిమహిమంబు వర్ణింపఁ దరమె పేయ కలిగె నీదీవి కాచెట్టుకతనఁ గాదె.

చ. విపులధరాధరాగ్రమున వేలుపుమ్రోఁకలరచ్చరావి ది
వ్యపరిమళంబుతోఁ గడవలంతలు పండుల విబ్బువీఁగ నా
కిపతి పయోధి ద్రచ్చునెడఁ గేతువుపై మణిమాల చేర్పఁ బే
రు పడియెఁ గేతుమాల మన రూపగువర్షము దానిపేరిటన్. ౧౨౦.

సీ. వినుఁడు సుపార్శ్వపృథ్వీధరంబున మధుస్రావివిశాలపత్రములతోడ
శతయోజనాయతశాఖాశిఖాలంబమానప్రసూనదామములతోడ
నమృతసంపూర్ణవిద్రుమకుంభపరిమాణపరిపక్వఫలపరంపరలతోడ
గంధర్వసురబాలికాడోలికాకేలికారణఘనశిఖాగ్రములతోడఁ
జాలఁ గనుపట్టు నొకవటక్షీరుహంబు నలువ మానససుతులు సనత్కుమారు
లనుజు లేడ్వురు కురుసంజ్ఞ లందు నిలువఁ గలిగె నుత్తరకురుదేశములకుఁ బేరు.

వ. ఇది విష్కంభవర్ణనం బింక మందరగంధమాదనవిపులసుపార్శ్వపర్వతప్రాంతంబు
లం గలవనంబుల వనంబులలోనిసరోవరంబుల సరోవరంబుల దరులం గలగిరుల

నెటింగించెద మందరపరిసరంబున సర్వర్తువర్తమానఫలపుష్పఫల్లవాస్వాదమోదిత శుకచంచరీకపికపత్రరథం బగుచిత్రరథం బనువనంబు మొఱయుఁ దదుద్యానమధ్యంబున మరందరసమదాంధపుష్పంధయబంధుసౌగంధికగంధజనితగంధర్వవినోదం బగునరుణోదం బనుకాసారంబుతీరంబున సితాంతఃకుముదకరవీరమహానీలకుబ్జసిబిందుకుముదవేణుమత్స్యమేఘనిషధవేదపర్వతంబు లనం బదునొకండుకొండలుండు గంధమాదనసవిధంబున రక్షోయక్షసిద్ధవిద్యాధరాదికాహ్లాదనం బగుగంధమాదనం బనువనంబు గనుపట్టుఁ దదారామసీమంబున నిజాధీనాయతదివ్యమానమానసం బగుమానసం బనుకొలనికెలంకునఁ ద్రిశిఖర శిబిర కపింగ పిశంగ రుచక సానుమత్త్రిత్రిభ విశాఖ శ్వేతోదర సుమూల వసుధాధర రత్నధార నైకశృంగ మహామూల గజశైల విశాఖ పంచశైల కైలాస హిమవంతంబు లనం బందొమ్మిది నగంబు లంద మొందు విపులాచలసమీపంబున నిరంతరవిహరమాణచరమకకుభ్భాజం బగువైభ్రాజం బనువనంబు విలసిల్లు తత్కాంతారాంతరంబునం బరిహృతమజ్జనజగజ్జనమనస్తోదం బగుసితోదం బనుసరోవరంబుదరిఁ గపిల పింజర భద్ర సురస మహాబల కుముద మధుమ దంజన మకుట కృష్ణ పాండుర సహస్రశిఖర పారియాత్ర శృంగవజ్రాసుషు లనఁ బదియేనుసానుమంతంబులు గానంబడు సుపార్శ్వపార్శ్వంబున సంతతవసంతకంతుభవనం బగుసవిత్రవనంబు శోభిల్లుఁ దదాక్రీడాక్రోడనంబున డిండీరమండలప్లవరిరంసహంససంసత్పరిహసితసముద్రం బగుమహాభద్రం బనుకమలాకరంబుసకాశంబునం బెక్కుశైలంబులు నిలుచు నీనగంబులయెడనెడలం గలకొలంకులుం గోనలు వనంబులు బయళ్ళును సవిశేషంబుగా నెటింగించెద వినుండు. ౧౨౨.

గీ. కుముదశైలసితాంతాచలముల నడుమ నూఱుయోజనములును మున్నూఱుయోజనములు వెడలుపు నిడుపునై విమల మగుచు శ్రీసరోనామసరసి ప్రసిద్ధి మెఱయు.

శా. ఆకాసరములోన పద్మవనమధ్యంబందు నక్తందివ
వ్యాకోచం బయి కోటిపత్రసహితంబై బాలభానుప్రభం
బై కానంబడు నొక్కతామర సుగంధాలోలగోలంబ మం
దేకాలంబు వసించు లక్ష్మి సురయోగీంద్రుల్ తనుం గొల్వఁగన్. ౧౨౩.

గీ. తచ్ఛ్రీసరస్తీరధరణి నిన్నూఱుయోజనములనిడుపు యోజనశతంబు
వెడలుపు గలుగుమారెడుతోఁట విలసిల్లు శ్రీవనం బనఁగ బ్రసిద్ధ మగుచు
నందలితరులు క్రోశార్ధోన్నతములు శాఖాసహస్రచ్ఛన్నఖస్థలములు
వానిపువ్వులు ఫలావళులు భేరిప్రమాణము లమ్మతోపమానములు తొడిమ

లూడి తోటతోట దలుచుగానుర్వరాలి పడగవబ్రవహించురసనదీప్రకరముల వి
హారముల సల్పు సురసిద్ధయూవతంబుల దాను ననవరతంబు బద్ధావధూటి. ౧౨౫.

గీ. ఇంక మణిశైలమునకు వైకంకమునకు నడుమ బిల్వవనం బంత నిడుపు వెడలు
పునను గనుపట్టు బంకజవనము దాని చెట్టులమ నెల్ల నరగూక వెట్టుపొడవు.

శా. వ్యామగ్రాహ్యము లుజ్జ్వలత్కనకతుల్యచ్ఛాయముల్ సౌరభ
వ్యామోహీకృతచంచరీకము లపూర్వంబుల్ ప్రసూనంబు లా
భూమీజంబుల నెల్లకాలముల నొప్పం దద్వనీవాటికం
బ్రేమం గశ్యపుఁ డుండు దైత్యసుమనోబృందంబు సేవింపఁగన్. ౧౨౬.

పీ. ఉండు మహానీలకుండలగిరులమధ్యమున సుఖానది తత్తటమున
ముప్పదియోజనంబులవెడలుపును నేఁబదియోజనంబులపరపుఁ గలిగి
తాళీవనము మించుఁ దఱచు నున్నతమునై పెరిఁగి యందలినల్లచేటిపండ్లు
కస్తూరికాలిప్తఖచరాంగనాఘన స్తనకుంభసంఖ్యంబు సలుపు నెపుడు
సిద్ధచారణగంధర్వసేవ్య మైన యావనంబునఁ దిరుగు నైరావణంబు
స్వాదుఫలరసగంధంబు స్వప్రభాప్ర భూతదానంబుగంధంబు ప్రోది చేయ.

క. శతయోజనవిపులము దశశతయోజనదీర్ఘ మగుచుఁ జెట్టొకఁ డైరా
వతదేవశైలమధ్యక్షితిఁ గనుఁగొన నొప్పుఁ జిలుపచిలుప జలముతోఁ. ౧౨౯.

చ. భృతబహుపాదపం బయినరేగడినేల మహాపతంగప
ర్వతశిఖరాద్రిమధ్యమున రంజిలుచుండు నుదుంబరద్రుసం
తతి శతయోజనాయతము తత్ఫలముల్ కమఠోపమానముల్
సతతము వానితేనియలు జాలుకొనుఁ బహునిమ్నగాకృతిఁ. ౧౩౦.

క. పండినతద్వనిఁ దేజశ్చండాంశుఁడు కర్దమప్రజాపతి ఘణభృ
త్కుండలపూజాపరుఁడై యుండు మహామహిమ దేవయోనులు గొలువఁ. ౧౩౧.

వ. మఱియును బతంగతామ్రాభ్రశైలంబులనడుమ శతయోజనవిస్తృతంబును ద్దివ్య
గుణాయామంబును సముద్దండపుండరీకమండలమండితంబును నసేకదేవగంధర్వా
ద్యుషితంబు నగుమహాసరోవరంబు గలదు తదంతరాశంబున రత్నమయంబు నసేక
ధాతువిచిత్రంబు నగునుమహామహీధరంబు నూఱుయోజనంబులనిడుపున ముప్పది
యోజనంబులవెడల్పున నుండు నక్కొండమీఁద వివిధమణితోరణప్రాకారగో
పురం బగుపురంబుబున నపరిమితవిద్యాధరసహస్రంబులు గొలువఁ బులోముం డధివ
సించు విశాఖశ్వేతపర్వతంబులనడుమ నున్న సరోవరంబుతూర్పుతీరంబున శాతకుంభ
కుంభప్రమాణపరిపక్వఫలరసానిశషింగపిశంగీకృతశుకశారికాకిశోరకాననం బైనసహ
కారకాననంబున సుగంధిగంధవహమదాంధప్రస్పందయగానంబులతోడ నిజగాం.

ధర్వంబు సలుప గంధర్వులు విహరింతురు సమూలవసుధారద్ధరాధరమధ్యంబున
ముప్పదియోజనంబులు వెడలుపు నేఁబదియోజనంబులనిడుపునుం గలచిల్వవనంబు
మెఱయు నందు నున్నమద్రుమవిద్రుమమద్యుతిఫలద్రుమంబుల జొత్తిల్లినమృత్తిక
పదతలంబులం గ్రొత్తలత్తుక లెఱుంగున హత్తుకొన సంచరించుగుహ్యకమత్తకాశినుల
మొత్తంబులు మగలచిత్తంబులు మదనరసాయత్తంబులు చేయు వసుధారరత్న
ధారవసుధాధరంబులనడుమ ముప్పదియోజనంబుల వెడల్పు నూఱుయోజనంబుల
నిడుపునుం గలిగి సతతవికసితకుసుమసౌరభంబు శతయోజనంబుల సోడుముట్ట
సిద్ధాద్యుషితజలాశయంబులు గనుపట్ట సుండుకించుకవనంబునం బ్రతిమాసంబును
వాసరేశ్వరుం డవతరింప నిలింపకింపురుషాదులు సేవింపుదురు పంచకూటకైలాస
శైలంబులనడుమ సహస్రయోజనాయామంబును శతయోజనవిస్తారంబును హంస
పాండురంబు నైనభూమండలంబు గలదు కపిలశిఖిశిఖరమధ్యంబున నూఱుయోజ
నంబులవెడలుపు నిడుపునుం గల హేమశిలాతలంబున నడుమ వింశతియోజన
విస్తీర్ణంబును శతయోజనాయతంబు నగువహ్నిస్థానంబున సకలలోకక్షయకారి
యగుసంవర్తకజ్వలనుండు నిరంతరంబు నింధనంబు లేకయు వెలుంగుచుండు
వెండియు. ౧౩౨.

క. ఘనమాతులుంగవన మంజనకుముదాద్రులకునడిమిచక్రాక్ష దశయో
జనమితము జంత్వగమ్యము। ననిశము సురగురున కిరవు నై విలసిల్లుఁ. ౧౩౩.

సీ. సురసపింజరనగాంతరమున బహుశతయోజనాయతము నీరేజకుముద
సందోహమకరందనందదిందిందిరశ్రేణియు నగుసరోద్రోణినడుమఁ
గలదు యోజనపంచకప్రమాణం బైనవటవృక్షు మొకటి తద్వటముక్రింద
చంద్రవర్ణుఁడు సహస్రముఖుండు నీలవాసుండు నై వాసుదేవుండు నిలుచు
కుముదసాహస్రశిఖరమధ్యమున నేఁబదియును ముప్పదియోజనా లయిననిడుపు
వెడలుపును నైనయొకదివ్యవృక్షవాట। మమరు నింద్రునికాశ్రయంబగుచునెపుడుం
క. వెలయుఁ బెనుబైలు నిషధా। చలకూటమునందు నడుదెసఁ సురభిశ్రీ
ఫలనిభకాకోలములఁ। నలపుష్కరసోమదత్తనాగాస్పదమై. ౧౩౪.

గీ. నాగశైలకపింజరాంతరములందు। మీఱుఁ జదరపు నేల యిన్నూఱుయోజ
నములనిడుపున శతయోజనములవిరివి। ఫలితఖర్జూరగోస్తనీలలిత మగుచు. ౧౩౫.

మ. అఱచేయిం బలె మేఘపుష్కరమహాహార్యాంతరాళంబునం
దఱవైయోజనముల్ వెడల్పును శతాయామంబునుం గల్గి య
త్తటి వీరుత్తరుశూన్య మైనబయ లందం బొందు నన్నేలకుం
దఱిచై నల్లడలం గొలంకులును గాన ల్గించుఁ జిత్రంబుగఁ. ౧౩౬.

వ. మౌనిపుంగవుల్లారా యింక నానాగిరిప్రదేశంబులం బ్రకాశించుదేవతావకాశం
బులు వర్ణించెద నాకర్ణింపుఁడు సంతతవిహగమూణఖచరకాంతాపరివృతం బగు
సితాంతం బనుపర్వతంబున మహేంద్రవిహారధామం బైనపారిజాతారామాభి
రామం బగునకొండవండసుండుకుంజరం బనుశైలంబువీఁద దానవపురంబు లెని
మిది గానంబడు ప్రజాంకం బనుపర్వతంబునఁ గామరూపు లైననీలకు లనురక్క
సులపురంబులు పెక్కులు గలవు మహానీలం బనుశైలంబున హయముఖనగరంబులు
పదేనుఁ గిన్నరనగరంబులు పదేనునుం గల వప్పురంబులు సౌవర్ణంబులు సబిలప్రవేశం
బులునై విలసిల్లు నందులకు దేవవత్తచంద్రాగులు రాజులు చంద్రోదయం బను
పర్వతంబున నసేకగణభూతకోటీసహస్రపరివారుం డగుమహాదేవుండు పరమయోగి
పుంగవులు సేవింప ననవరతంబును విహరించుచుండు వసుధారం బనువసుధాధరం
బున వసువులపురంబు లెనిమిది గొనియాడం దగు రత్నధారం బనుకుధరంబున
సప్తర్షిపురంబు లేడు చూడ నొప్పు నేకశృంగపర్వతంబునం జతుర్ముఖబ్రహ్మ వసి
యించు గజపర్వతంబున మహాభూతపరివృత యైనయాదిశక్తి యనురక్తి విహరించు
చుండు నాదిత్యవసురుద్రులకుం బొత్తులయిర యైనవసుధారం బనుగిరివరంబున
మహాప్రాకారతోరణంబు లైనదివ్యపురంబు లెనుబది గలవందు సభ్యవర్తనామ
ధేయులు నాయోధనసగర్వులు నైనగంధర్వ లధివసింతురు వారలకు రాజు రాజ
రాజు సునగంబున రాక్షసులకుఁ బంచకూటంబున దానవులకు శతశృంగంబున యక్షు
లకుఁ దామ్రాభంబున దక్షునకుఁ బురంబులు నూటేసి గలవు విశాలంబున గుహ్య
కులును శ్వేతోదయంబున గరుడప్రభుం డగుసునాభుండును హరికూటంబున హరి
యును గుముదంబునఁ గిన్నరులును నంజనంబున మహోరగులు నుండురు కృష్ణంబున
గంధర్వవిద్యాధరులపట్టణంబులు పదేను గలవు సహస్రశిఖరంబున నుగ్రకర్మ లైన
దైత్యులు వసియింపుదురు హేమమాలియందు దివ్యప్రకాసహాస్రం బజస్రంబును
వెలుంగు నివి మొద లైనవిశేసంబు లన్నియును మేరువునీఁదివకా నెఱింగుఁడు
మతీయును. 13వ.

గీ. దేవబుషిచరితయుతమా దేవకూట। మనెడు పొలిమేరగుబ్బలియందు నూటు
యోజనంబులు గరుడునియునికిపట్టు। రత్నరుచి నొప్పు గానిపాగ్నేయంబునందు.

క. బలవంతు లైనయాజ్ఞే।యు లనెడుగంధర్వవీరు లుండెడుపురముల్
గల వేడు నిడుపు వెడలుపు। నలువది ముప్పదియుయోజనము లందులకున్. 14వ.

క. ఉండుం ద్రిదశోద్యోజన।మండలమై సింహికాకుమారులపుర మ
క్కొండవటీ గాలకేయులు। నుండుదురు సుధామ మనెడునొకపురమందున్.

క. అప్పర్వతంబుయామ్యక।కుప్పనఁ బురి కామరూపకోటులయిర్వో
ముప్పది నఱువదిరెండును। నప్పురికిని యోజనంబు లగలముఁ జూపుఁ. ౧౪౨.

గీ. అన్నగంబునడుమ హాటకమయ మైన।శిఖరమందు మఱ్ఱిచెట్టు గలదు
దానిమూలమున సదా నిల్చు శ్రీమహా।దేవుఁ డభినుతప్రభావుఁ డెలమి. ౧౪౩.

రగడ. వినుఁ డిఁక శైలాసంబునఁ గలిగిన వివిధవిశేషంబులు వివరించెద
నొనరఁగ నగ్గిరిచదుమున నొకసభ యోజనశతవిస్తృత మై వెలుఁగును
అందుఁ గుబేరున కధివాసంబై యలరు విమానము పుష్పక మనునది
అందముగ మహాపద్మాదికనిధు లగ్గిరివరమున ననిశము నుండును
పాకశాసనప్రముఖు లనుదిశాపాలకులందఱు నందు వసింతురు
శ్రీకరముగ నగ్గిరి మందాకిని సెలయే నై యనిశముఁ బ్రవహించును
కనకయు నందయు మొదలగునది లగ్గట్టుకుఁ జుట్టునుఁ గల వె న్నేనియు
కనుపట్టును దచ్ఛైలముతూర్పున గంధర్వులనగరంబులు నలువది
యోజనశతవిస్తారము గలయాయాళ్ళ సుబాహుఁడు హరికేశుండును
భ్రాజిష్ణుం డగుచిత్రసేనుఁడును ప్రముఖు లైనదొర లేఁచు నుందురు
పడమట యక్షులపట్టణములు నలువదియును నేఁబదియును యోజనముల
వెడలుపు నిడుపును గలవె న్నేనె నవ్వీళ్ళకు మణికర్ణాదు లేలికలు
దక్షిణమునఁ గిన్నరపురశతకము తళుకొత్తు విచిత్రత నవ్వీళ్ళకు
ప్రక్షీణారులు సుగ్రీవద్రుమభగదత్తాదులు నూర్గురరాజులు
హరునితోడివిరహంబునఁ బార్వతి యప్పర్వతమునఁ దప మొనరించెను
పురహరుఁడు కిరాతాకృతిఁ గైకొనెఁ బూర్వంబున నాభూధరమందును
జంబూద్వీపముఁ గలయఁ గనుంగొని శంకరుఁ డచ్చట గిరిజాయతుఁ డై
యంబుజముఖు లచ్చరలకు నిరవై యలరు నుమావన మగ్గిరి నొక్కటి
యావనవాటికలోఁ బరమేశ్వరుఁ డర్ధనారిరూపముఁ గైకొనియెను
దేవసేనపతి గుహశరవణమును దేజరిల్లుచున్నది యచ్చోటనె
క్రౌంచపుష్కరచిత్రాంతరమునఁ దత్కార్తికేయునిఁ బట్టము గట్టుట
కాంచు సిద్ధమునిగణసంచారము కాలాపగ్రామం బాతూర్పున. ౧౪౪.

క. తుహినగిరినోఁద మెఱయును। మహిమ భృగూద్వాలపులహామార్కండేయ
ద్రుహిణతనూజులు మొదలగు। మహర్షిపుంగవులయాశ్రమసహస్రంబుల్. ౧౪౫.

సీ. మఱియు మేరువుపడమట నున్ననిషధాద్రిమధ్యకూటము హరిమనికిపట్టు
తద్దిరియు త్తరతటమున విలసిల్లు ముప్పదియోజనమ్ములవిరివిని

కాకుస్థేంద్రులనగరంబు లంబాఖ్యమౌ శైలంబుదక్షిణస్థలిఁ బ్రవేశ
పురమును బశ్చిమంబున దేవసిద్ధాదిపురములు మెఱయు నాధరణిధరము
శిరసువై దివ్య మగుసోమశిల వెలుంగు నందుఁ బ్రతిపర్వమున సోముఁ డవతరించు
బ్రహ్మ యాకొండ యుత్తరపార్శ్వమందు నుండునొకచోటసాక్షాత్తినుండువహ్ని.

మ. కనకక్ష్మోధిధరంబును త్తరమునం గాంతి స్వెలుంగుఁ ద్రిశృం
గనగం బగ్గిరితూర్పుశృంగమున వేడ్క- న్నిల్చి నారాయణుం
డనఘుం డబ్జభవుండు మధ్యశిఖరంబం దుండు విశ్వాంతరా
త్మ నవీనేందుకళాధరుండు మెలఁగుం బాశ్చాత్యకూటంబునఁ. ౧౪౭.

క. ఇంగిలికము మణిశిలయుఁ, రంగుగ వైడూర్యరత్నరాజియుఁ దనలో
నం గలత్రిశృంగనగమున, సంగడి శోభిల్లు యక్షసాధ్యపురంబుల్. ౧౪౮.

క. ఈసరవి సిద్ధలోకా, వాసము లగుకేసరాద్రివర్ణంబులచే
భాసిల్లుమెఱుపుగర్ణిక, గా సరసిజలీలఁ బృథ్వి గడు నొప్పారున్. ౧౪౯.

వ. ఈభూగోళప్రకారంబు సకలపురాణసాధారణం బిటమీఁద నదులనామధేయం
బులు జన్మంబులు నెఱింగించెద వినుండు మొదల సోమాఖ్యం బగునాకాశసము
ద్రంబువలన నాకాశగామిని యగునది యుదయించె నది యింద్రగజక్రీడాస్థానంబై
చతురశీతిసహస్రయోజనోన్నతం బైనమేరువునకుఁ బ్రదక్షిణంబు చేయుచు నమ్మే
రునగోన్నతశిలలవలన జాతి నాలుగుపాయలై యఱువదివేలయోజనంబులు నిరా
లంబనంబునఁ బ్రవహించుచు సితాలకానందాచక్షుర్భద్రాభిధానంబులు నాలుగు
ధరియించి యనేకసహస్రముఖప్రవాహంబుల భూధరంబులు ప్రక్కలించుచు
ముప్పదివేలయోజనంబులనిడుపునం గేతుమాలవర్షంబున గంగ యనుపేరం ప్రవ
హించుచుండు నింక గంధమాదనపార్శ్వంబున నేకత్రింశత్సహస్రయోజనప్రమా
ణంబునం బ్రవహించువరగండిక వర్ణించెద వినుండు. ౧౫౦.

ఈ: ఆవరగండికాతటములం దిరువంకలఁ గేతుమాలదే
శావళి యొప్పు నందుఁ గలయంగన లుత్పలమేచకాకృతుల్
పూవిలుకానిఁ బోలుదురు పూరుషు లందఱు కృష్ణవర్ణులం
ప్రావనభూమిలోఁ నిలుచుఁ బాయక బ్రహ్మసుతుండు నెమ్మదిన్. ౧౫౧.

క. ఇది చిత్ర మచటిపనసల, మదిరినపక్వసఫలాళిమధురస సేవన్
ముదిమియుఁ దెవులును నెఱుఁగక, పదివేల్సంవత్సరములు బ్రతుకుదురు ప్రజల్.

సీ: మాల్యవద్గిరిపార్శ్వమహిఁ బూర్వగండికానది ప్రవహించు ముప్పదియునొక్క
వేలయోజనములవిరివి నన్నదితటస్థలముల భద్రాశ్వజనపదములఁ

గాలాబ్ధరచిభద్రసాలవనం బొప్పఁ దద్దేశజను లెల్ల ధవళరుచులు
దశసహస్రాయువులై తనరారుచుండురు భూమిను లండటు పద్మగంధు
లందుఁ గులపర్వతేంద్రంబు లైదు వానిచుట్లుఁ గలిగినకొండలు కోట్లసంఖ్య
లచటిజనపదసీమలయందుఁ గలుగు నదులు చెప్పెద సావధానమున వినుఁడు.

సీ. శీతాంబువాహిని శీత మహాపద్మ చక్ర పద్మావతి చంద్ర మత్త
శతభద్ర హంస హంసావతి వనపుంల పంచవర్ణసువర్ణ బ్రహ్మభాగ
కావేరి సురస శాఖావతి హరిత్తోయ యింద్రనంది హిరణ్య కృష్ణతోయ
యరుణావతి సువ్రప యంగారవాహిని క్షీరోద మణివ్రప శివ సుదంతి
స్కంధవతి సోమవతి ధసుష్టతి వసుమతి। నాశవతి మణితల మహానది పదాద
విమల పుణ్యోద వామోద పిష్ణుపదియు। మొదలుగాఁ గొన్ని పెదపెదనదులుగలవు.

క. ఈనదులన్నియు నాగం।గానది సరి పూర్వాజ్ఞకలుషము లెల్లఁ
మానుపునఁట సంస్మరణ। స్నానతటస్థానదర్శనస్పర్శములఁ. ౧౫౬.

క. మటియుం గోటులసంఖ్యలు। చిటుతనదులు గలవు వానిశీతలజల మ
క్కటిఁ గ్రోలి సహస్రాయువు। కటకంటునిమోఁది భక్తిఁ గాంతురు మనుజుల్.

వ. ఇట్లు కేతుమాలభద్రాశ్వవర్ష విశేషంబులుం గొన్ని చెప్పితి నింక నిషధాచలేంద్రం
బునకుం బడమట విశాఖకంబళ కృష్ణ జయంత హరి శోక వర్ధమానంబు లనుకులా
చలంబు లేడుగలవు వానికిం బ్రత్యంతపర్వతంబు లసంఖ్యంబు లప్పర్వతమధ్యంబు
నం గలజనపదంబు లప్పర్వతనామంబులన చెప్పంబడు నివి యుత్తరగ్రామ సురా
శ్రవణ కంకటక సమూలకూటక్రౌంచకృష్ణాంగమణిపంచకూటసువర్ణతట కుంకుభ శ్వే
తాంగ కృష్ణపాద వంచక సానుమత్కరతాళమహాకూటశూకనదీపల్లవప్రముఖం
బులు తత్పర్వతంబులం బుట్టినమహానదులు ప్లక్షు మహాజల కదంబ మానసిశ్యామ
సుమేఘ బహుల విపర్ణ శంఖ మరాళ దర్భవతి భద్రానది శూకనది పల్లవ హేమ
ప్రాభంజన కదంబ కుడ్యావతి విశాల కుంభక మహామాయ మానుషి యివి యొ
క్కొక్కదేశంబున కొక్కొక్కనది యేర్పడినవి మటియును. ౧౫౭.

ఉ. ఆతతశీల రమ్యక సమాహ్వాయ మైనవనంబు సొంపగున్
శ్వేతమునుత్తరంబునను నీలగిరీంద్రముదక్షిణంబునం
బ్రీతి దలిర్పఁ దద్విపినవృక్షఫలద్రవ మానుమానవుల్
ప్రోతురు దేహాముల్ దివిజరూపములం బదివేలవర్షముల్. ౧౫౮.

సీ. దేవాద్రియుత్తరదిగ్భాగమునను ద్రిశృంగశైలంబు దక్షిణమునందు
రమణీయ మైనహిరణ్యకవర్షంబునడుమ హిరణ్యకీనదితటమున

నలరు జంబీరము లభ్రలిహములు తత్ఫలములు పద్రసబంధురములు
ప్రాణు లారస మాని పండ్రెండు వేలు నేనూ ఱేండ్లు బ్రతుకుచుండుదురు కామ
రూపవంతులు సమరవిరోధియూధ మథననిర్ద్రప్తవిక్రమప్రసిద్ధ
భుజబలాఢ్యులు నగుయక్షపుంగవులు నిరంతర మచట మందురు సంతసమున.

క. క్రొత్తె త్రిశృంగశిఖరము నుత్తరశృంగమునకును నుత్తరపుదిశ
హత్తుకొని కడలిదాఁకను నుత్తరకురుభూము లమరుచుండును మహిమ. ౧౬౦.

ఉ. పాలునుఁ దేనెయుం గురియుఁ బాదపముల్ మఱికొన్నిపృక్షముల్
చేలములుఁ హిరణ్యమణిచిత్రవిభూషలు నీనుచుండు న
న్నేల సువర్ణవాలుకల నిర్మలరత్నములం జెలంగు వి
ద్యాలలితుల్ త్రయోదశసహస్రసమాయువు లందు మానవుల్. ౧౬౧.

వ. ఇట్టియుత్తరకురుదేశంబులయందు స్వర్గచ్యుతు లైనపురుషులు వసియింపుదురు తదు
త్తరకురుప్రాంతంబున నతిరమణీయంబులు సమంబులువై కనుపట్టుచంద్రకాంత
సూర్యకాంతపర్వతంబులనడుమ నసేకవృక్షసమాకుల యైనచంద్రనది ప్రవహించు
నట్టికురువర్షంబునుత్తరపార్శ్వంబున నైనువేలయోజనంబులు సముద్రంబు నతిక్ర
మించి సహస్రయోజనపరిమండలపిస్తారంబున దేవలోకపర్యంతంబు చంద్రద్వీపం
బమరు నందునడుమ నూఱుయోజనంబులవిరివియునుం బొడవునుం గలయొక్క
పర్వతంబునం జంద్రావర్త యనునది వొడమెఁ దద్ద్వీపంబు చంద్రున కధిష్ఠానం
బందలిప్రజ లందఱుం జంద్రదైవత్యులుం బ్రస్తుభకర్ణులు దశసహస్రాయువులు నట్టి
చంద్రద్వీపంబునకుం బశ్చిమంబున నాలుగువేలయోజనంబులు సముద్రంబు నతిక్ర
మించి దశసహస్రయోజనపరిమండలం బైనభద్రాంతరనామధేయద్వీపంబు గలదు
తద్ద్వీపంబున నసేకరత్నశోభితం బైనభద్రాసనంబున వాయుదేవుండు సాకారుండై
కొలువుండు నచ్చటిపురుషు లందఱుం గాంచనవర్ణులుం బంచసహస్రవర్షజీవులు
నింక నవభేదం బగుభారతవర్షంబు వర్ణించెద నింద్రకశేరుతామ్రవర్ణగభస్తినాగ
ద్వీపసమ్యగాంధర్వవారుణభారతంబు లనం బరఁగినయీఖండంబు లొక్కొ
క్కటి వేయేసియోజనంబులు. ౧౬౨.

క. కల వాభారతవర్షస్థలమున నొకయేడు బుక్షసహ్యమహేంద్రం
బులు వింధ్యపారియాత్రంబులు మలయము ఋక్షిమంతమును గులశిఖరుల్. ౧౬౩.

సీ. మందరశైలంబు మైనాకకుధరంబు పాండురాచలము శ్రీపర్వతంబు
గోమంతము చకోరకూటంబు సురసంబు వైద్యుతాహార్యంబు వాతభవము
రైవతకంబు శారదము జయంతంబు కృష్ణమహేంద్రంబు బుశ్యకంబు

కోలాహలము చిత్రకూటము శైకృతస్థలము తుంగప్రస్థధరణిధరము
ననఁగ నివియుఁ బ్రసిద్ధంబు లైనగిరులు। మఱియు నుపపర్వతంబులు దఱచు గలవు
వీనియవకాశములయందె వెలయు నార్య।జనపదమ్లేచ్ఛజనపదసంచయములు.

వ. ఈజనపదంబులం బ్రవహించి కులపర్వతంబులవలనం బుట్టినప్రధాననదులు చె
ప్పెదగంగ సింధు సరస్వతి శతద్రు చంద్రభాగ సరయూ యమున యిరావతి చక్షు
ర్లోహిత్య వితస్థ విపాశ దేవిక బుభు గోమతి భూతపాప బాహుద దృషద్వతి
కౌశికి నిశ్చిర గండకి యివి హిమవంతంబునం బుట్టినవి వేదస్మృతి వేదవతి తృణ
ఘ్ని సింధువర్ణ నంద సదార రోమహి పరచర్మణ్వతి లయ విదశ దేవప్రయు యవంతి
యివి పారియాత్రంబునం బ్రభవించినవి శోణ జ్యోతిరథ సురకర్మృష మందాకిని
దాశార్ణ చిత్రకూట పిప్పల కరతోయ విశాఖిక చిత్రోత్పల విశాల వజ్రవాలుక వా
లుకావాహిని నక్రవతి బుజ్వికిరి త్రిదివ యివి బుక్ష్యపర్వతంబున జనియించినని
మణిజాల శుభ పయోష్ణి శీఘ్రోద వేణువార వైతరణి వీచివారి కుముద్వతి క్రోధ
దుర్గ యంతశ్శిల యివి వింధ్యపాదంబున నవతరించినవి గోదావరి కృష్ణవేణి భీమ
రథి మలప్రహారి తుంగభద్ర కావేరి హేమ లక్ష్మణ కపిల యివి సహ్యంబునం
బ్రాదుర్భవించినవి తామ్రపర్ణి యుత్పలావతి యివి మొదలైనవి మలయపర్వతం
బున సంభవించినవి త్రిసామ బుషికల్య త్రిదివ లాంగలిని వంశవర మహేంద్ర
తనయ బుషిత ద్యుతిమతి మందమంథగామిని నీలపిశాచిని యివి ఋక్షమంతంబునం
గలిగినవి మఱి యున్నవి యన్నియును క్షుద్రనదులుగా నెఱుంగుఁడు. ౧౬౫.

క. ఈజంబూద్వీపమునకు। యోజనములు లక్ష యొప్పు నుదధియు నంతే
యోజక శాకద్వీపం। బీజంబూద్వీపమునకు నినుమడి విరివిక్. ౧౬౬.

వి. ఇట్టిశాకద్వీపము మిరుపంక లవణాబ్ధిం దిరిగి వచ్చినది యీదీవిలోని
ప్రజలు దుర్భిక్షజరారుజ లెఱుఁగరు కులపర్వతము లేదు నిలుచు నచట
రెండేసిపేళ్ళ నాకొండలు విలసిల్లు సుదయసౌవర్ణాఖ్య లొక్కగిరికి
జలధరంబును నింద్రశైలంబు నొక్కటి రైవతకంబు నారదము నొకటి
శ్యామదుందుభు లొక్కటి సోమరజతకంబు లొక్కటి కేసరి యీంబికేయ
మనఁగ నొక్కటి క్షేమమహాద్రుమంబు। లనఁగనొక్కటియిట్లువర్షాహ్వయములు.

క. నారద మనుపర్వతమున। నారదపర్వతులు పుట్టినా రింద్రగిరిక్
నీరు గొని వచ్చి యింద్రుఁడు। సారెకు వర్షించుచుండు జగములయందుక్. ౧౬౮.

గీ. అందును గుమారికా చారి నంద వేణి। ధేనువు గభస్తి యిక్షుమతి యు ననఁగ
నదులు గలవేడు వీనికి నామకములు। కలవు రెండవయవియుఁ గొండలకు వలెనె.

క. ఇనుమడి శాకద్వీపం|బునకుఁ గుశద్వీప మదియుఁ బుంక్షీరసాం
బునిధిపరీతం బందును| గనుపట్టును నామయుగము కలసప్తగిరుల్. ౧౭౦

సీ. కుముదపర్వతము విద్రుమమును నొక్కటి హిమశైలమును పలాకమును నొకటి
ద్యుతిమద్ధిరీంద్రంబు ద్రోణంబు నొకటి చిత్రశిలయుఁ బుష్పవంతంబు నొకటి
కకుదంబును గశేయకంబును నొక్కటి హరియును మహిషంబు నన్నఁగ నొకటి
మందరంబును గకుద్మంతంబు నొక్కటి యందులో మహిషాద్రి యుగ్మియిరవు
ధూతపాపయోని తోయధి శివ పవి|త్రాఖ్య కృష్ణ చంద్ర హ్లాదిని మతి
శ్లోక్తి విద్యుతాఖ్య చండ విభావరి| మహతి ధృతి ద్వినామమహితనదులు. ౧౭౧.

క. ఇందుఁ గలపర్వతంబుల| యందమున ద్వినామయుతము లగువర్షంబుల్
క్రందుకొని యుండు మహిమఁ బు|రందరలోకమునకంటె రమ్యము లగుచుఁ.

క. విద్యుత్తిలకములార శు|శద్వీపద్విగుణమై ప్రశస్తిం గనుఁ క్రౌం
చద్వీప మిక్షురసవా|ర్ధి ద్విగుణసురాంబునిధిపరీతం బగుచుఁ. ౧౭౩.

సీ. క్రౌంచవిద్యుల్లతాఖ్యలది యొక్కటి దేవవృత్సరాపాహ్వాల వెలయు నొకటి
వార్షికవామనాహ్వాయముల దొక్కటి యంధకారచ్ఛాదనాభిధేయ
విదిత మొక్కటి దేవవిందకాంచనశృంగము లనుపేళ్ళ దొకటి పుండరీక
తోయాశనానామధేయాల దొకటి విందంబు గోవిందంబు నాఁగ నొకటి
క్రౌంచమునఁ గలకులభూధరంబు లనఁగ| సన్నుతికి నెక్కి నీయేడుజమిలిపేళ్ళ
వర్షముల నిట్లు నామకద్వయముచేతఁ| బొదలు నీదీవిలో నేడునదులు గలవు.

క. గౌరీకుముద్వతీసం|ధ్యారాత్రిమనోజగలును ఖ్యాతియు మిగులఁ
బేరు కలపుండరీకయు| నా రంజిలుచుండు సప్తనదు లాదీవిఁ.

క. మహి నీనదులకు సుమనో|వహయును నాతామ్రవతియు వలశిరయు సుఖా
వహయును త్రిప్రోదయు గో|బహుళయు మజతాపగయును బర్యాయంబుల్.

క. క్రౌంచద్వీపమునినుమడి| యెంచఁగ శాల్మలము దాని ఘృతవారిధి వే
ష్టించి కనుపట్టు నచ్చటఁ| గొంచెంబులు గాక యేడుకులగిరు లమరుఁ.

వ. పీతశాతకుంభ సర్వగుణ సౌవర్ణ రోహిత సుమనస కుశేశ జంబూనదంబు లనునామ
ధేయంబులు పర్వతంబులకుం గల వందలివర్షంబులకు నదులకు నివియె నామంబులు
క్రౌంచద్వీపద్విగుణంబును దధిసముద్రపరివృతంబు నైనగోమేధం బనునాఱవదీవి
యందుఁ దామ్రరసంబునుం గుముదంబు ననుప్రధానకులపర్వతంబులు రెండు ధా
తకిషండకుముదపుండరంబు లనుదేశంబులు రెండు గోమేధద్వీపంబునకు నినుమ
డియును దుగ్ధవారిధివేష్టితంబును నగుపుష్కరద్వీపంబునకు వర్షంబులు రెండు క్షీర

నీరసముద్రంబులనడుమ శ్వేతద్వీపంబు దీపించుఁ బాలసముద్రంబునకు రెట్టి యైన తియ్యనినీటిసముద్రంబునకు నవ్వల లోకాలోకపర్యంతంబు దానికి నవ్వలం గటా హంబు నదియ పంచాశత్కోటివిస్తీర్ణం బైనభూచక్రంబునకుం గడసీమ భువర్లో కాదిసత్యలోకపర్యంతం బైనయూర్ధ్వలోకంబు లాయసుం గూడి పంచాశత్కోటి పరిమాణంబు లిట్లు బ్రహ్మాండగోళంబు శతకోటివిస్తారం బిట్టి బ్రహ్మాండంబు లసంఖ్యం బులు ప్రతికల్పంబున నేకోదకమగ్నంబు లైనబ్రహ్మాండంబుల నారాయణుండు వరాహరూపంబున రసాతలంబువలన నుద్ధరించి మున్నటియట్లు నిలుపుచుండు మహా మ్మలార యిట్లు భూగోళప్రకారంబు చెప్పితి మీకు భద్రం బౌ నని రుద్రుం డాన తిచ్చి వియచ్చర లచ్చెరుపడ సపరివారంబుగా నదృశ్యుం డయ్యె నని కుంభసంభ వుండు భద్రాశ్వునకుం జెప్పె నని వరాహదేవుండు చెప్పిన విని రసాసారసానన తరువాతివృత్తాంతం బానతి మ్మని విన్నవించిన. ౧౭౯.

మ. ప్రకటీభూతచమూసమూహరభసాక్రాంతప్రతీపక్ష్మ ప
క్ష్మకవాటద్వయవత్పరార్యళికదృక్పాకారసంలీనపా
వకలజ్జావహదోశ్ప్రతాపగరిమవ్యాప్తాఖిలాశాంతరా
శ కరాళాపిశయానశౌరిసుఖతల్పస్వాంతనీరేరుహా. ౧౮౯.

క. ఆరట్టతురంగమధా।టీరేణుపరంపరాచ్ఛుడితిశోషితవీ
రారివధూజనకరిమక।కీరచనాసంగతాంగశృంగారాబ్ధీ. ౧౯౦.

పృథ్వీ. ఖరుష్కకనకచ్ఛవిష్టగనజాతరూపాంబుజ
స్ఫురత్కరకృపాణికాదళితశూరపృథ్వీతలే
శ్వరోష్ణకృతభేదనశ్రమభచభ్రమప్రస్ఖల
త్తరాంశునికటావలంబననిధానదండధ్వజా. ౧౯౧.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినంది నంది సింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభి ధాన ఘంటానాగయప్రధానతనయ సింగయకవిపుంగవ ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహా ప్రబంధంబునందు దశమాశ్వాసము.

వరాహపురాణము.

ఏకాదశాశ్వాసము.

క. శ్రీరామానఘగుణ లక్ష్మీరామారమణభక్త కీర్తిజితహిమా
నీరామాహిపమందా రారామా యీశ్వగతిమాధిపునరసా. ౧.

వ. అవధరింపు మవ్వరాహదేవుం డచల కిట్లనియె నట్లగస్త్యుండు తనకు రుద్రుం డానతిచ్చినకథలు చెప్పి భద్రాశ్వనరేశ్వరు నాశీర్వదించి నిజాశ్రమంబునకుం జనియె నింక నేమి వినవలతు వనినఁ బుడమి వినయావనతయై. ౨.

క. కొందలు శంభుని బ్రహ్మం బందురు మటికొంద లిందిరాధిపుఁ బరమా
త్మందురు కొందలు చతురా స్యుం దత్త్వం బందు రాదినూకరనాథా. ౩.

క. ఎప్పుడు నీసందేహము ముప్పిరిగొను నాదుచిత్తమున నిది దెలియం
జెప్పు మనఁ గపటకిటివరుఁ డప్పుడమికి నాన తిచ్చె నతివిశదముగాఁ. ౪.

శా. శ్రీనారాయణుఁ డాద్యుఁ డిందటికి నీరేజాతగర్భుండు త
త్సూనుం డాతని కుద్భవించె నిటలాక్షుం డమ్మహాదేవుఁ డ
జ్ఞానధ్వంసి తదీయవర్తనము లాశ్చర్యావహంబుల్ ధరి
త్రీ నీకుఁ బినిపింతుఁ గొన్ని విను నిర్మిద్రానురాగంబునఁ. ౫.

క. తొల్లి యొకనాఁడు మురభిద్బల్లుఁడు కైలాసశిఖరిపై గిరిజయుఁ దా
నెల్లజగంబులు గొలువఁగ ముల్లోకముపారుపత్యము విచారింపఁ. ౬.

క. తలఁచుట యెటింగి చతురుఁడు శిలాదసుతుఁ డాయితంబు చేయించె సము
జ్జ్వలరత్నతోరణాదిక ములు వెలుపటిక్రొలుపు మేడఁ బురహరుఁ డంతఁ. ౭.

సీ. భువనమోహన మైనపువుదండచల్లనిగాడ్పులు జడలతోఁ గడలుకొనఁగ
ధాతుమించినమంచితమ్మంట్లరాగంబు శ్రవణభాగంబుల సందడింప
ప్రమదాస్పదం బైనపట్టుకెంటెము కటీరస్థలిఁ గరము విభ్రమము చూప
తనువుపైఁ జిట్లుగంధముసౌరభంబులు సరిలేనిరతివిలాసములు నెఱప

కొండరాయనిముద్దులకూఁతుకరము, నిజకరంబునఁ గీలించి నిగమవేత్త
హస్తహుంకృతి ముందట నంబరస్థలంబు దాఁకంగ నాహజారంబు చొచ్చి.

శా. ఓహో భైరవ నీల రుద్ర నిలు సాహో వీరభద్రేశ కుం
భాహూ రాకు నికుంభ యంచు వడి సమ్మర్దంబు వారించుచుఁ
బాహూత్తంభితవేత్రవల్లి గదలఁ దండప్రభుం డుద్ధత
వ్యాహారంబులచే బరాబరులు చేయఁ రత్నవేదిస్థలిఁ. ౯.

సీ. విజయూకరాంబుజవ్యజనానిలంబులఁ దూలుకుంతలములు దువ్వి దువ్వి
ప్రమథులవికృతవేషములు చూడు మటంచుఁ జెవి చేరి మెల్లనె చెప్పి చెప్పి
పగిడిబింగన్నకొడగములు వీక్షించి హాసంబుతోఁ జెయి వ్రేసి వ్రేసి
తనచేత నుండక వెనకయ్య గినిసిన నెత్తుకొ మ్మని చేతి కిచ్చి యిచ్చి
చిత్త మిగురింప వేడ్కలు బిత్తరింప, నవయవంబులఁ బులకంబు లంకురింప
శైలకన్యయుఁ దానును సరసగతుల, మేల మాడుచు నొకగద్దెమీఁద నుండి. ౧౦.

వ. గండకపుండరీకశుండాలగండభేరుండముఖులును రుక్షచక్షుశ్శ్మశ్రోహార్యక్షతరక్షు
సదృక్షముఖములును శరభకరభసైరిభసన్నిభముఖులును గాకఘూకకోకసూకర
భీకరముఖులును గుక్షిముఖులును వక్షోముఖులును హస్తముఖులును మస్తముఖులును
బశ్చాన్ముఖులునుం దిరశ్చీనముఖులును మొద లైనప్రమథులును జేగురింపుజడలును
నిరులు కవియు మెడలును జలివెలుంగుతునుకలుఁ బ్రాఁమినుకులదొరపునుకలు చేసి
చూపులు ముమ్మొనలచేప్రాపులు మలకలపేరులు వలపులనీటులుం గలసారూప్యధారు
లు నగస్త్య పులస్త్య శాండిల్య మాండవ్య వైభ్య బౌభ్రవ్య ప్రముఖనిఖిలసంయములు
గరుడగంధర్వసిద్ధవిద్యాధరాదిదేవయోనులు సముచితప్రకారంబున సేవింప వారల
నాదరింపుచుఁ బేరోలగం బుండునవసరంబునఁ బురుహూతప్రభృతిదేవతావితాన
సమేతుండై విధాత యేతెంచిన యథావిధానంబున బహూకరించి కరుణారస
విభూషితంబు లగుభాషితంబులం బితామహా యీమహేంద్రాదిబృందారకు లందఱ
ను గందినముఖారవిందంబులం గుందినదెఁడంబుల నున్నవారు తారు దైతేయ
వీరులచేతఁ బరాభూతులు గారు గదా వీర లిచ్చటికి వచ్చిననిమిత్తంబు చెప్ప
మనిన వనజభవుండు వినయంబున. ౧౧.

శా. దేవా రక్కసుఁ డొక్కఁ డుం డతిబలోద్రేకంబునం దాఁడి రా
ధావద్దంతి విహస్తబస్తము పతద్వాహారి మోహన్నరం
బావల్గన్మకరంబు భీతమృగ మార్తారావంబు భగ్నోక్షుయుం
గా వైకల్యముఁ బొందు నింద్రముఖదిక్పాలాలయగ్రామముల్. ౧౨.

క. ఈకరణి సార్వకాలము। రాకాసి మదంబు కవిసి రాకం బోకం
జీకాకు పఱుప వేసరి। నాకొకసు లెల్ల వచ్చి నా కెటీఁగింపక్. ౧౩.

సీ. ఎల్లభక్తులకును గొల్లగా వేఁడినవరము లీఁ గలవ్యయవాదికాఁడు
సచరాచరప్రపంచమ్మును బాలించురాచాటికమ్ముకాణాచికాఁడు
మిక్కిలి కనుమంట మింటఁ బొఱలుపురాలు భస్మంబు చేసినపంతగాఁడు
కోలాహలాభీలహాలాహలజ్వాల మెడబంటి మెసఁగినమేఁతకాఁడు
శంభుఁ డుండంగ మనల కీశంక యేల। రండు పోద మటంచు నాఖండలాది
సురలఁ దోడ్కొని యేను దేవరకుఁ దెలియ। విన్నవించుటకై పనివింటి నిపుడు.

ఉ. నిత్యము।నిర్వికల్ప మతినిర్మల మీభవదీయ మైనదాం
పత్యము కన్నులారఁ గనుభాగ్యము మా కొనఁగూడెఁ గాన సం
స్తుత్యము నేఁటివాసరము సోమకళాధర నీకు గౌరికిం
గృత్యము లోకరక్షణము క్రీడలు రాకుసశికు లెప్పుడుఁ.

సీ. జ్ఞానంబు నీవు మోక్షంబు దాక్షాయణి ఫలము నీవు తపంబు భద్రకాళి
మంత్రంబు నీవు సామర్థ్యంబ చండికప్రాణంబు నీవు జేహంబు దుర్గ
ప్రాపినుకులు నీవు ప్రణవంబు పార్వతి చవియు నీ వమృతంబు సకలజనని
భక్తియు నీవు విరక్తియు శాంభవి యర్థంబ నీవు వాక్యంబు గౌరి
శక్తిలో నీవు నీలోన శక్తి యెపుడుఁ। బాయకుందురు భాస్కరప్రభలు వోలె
నీరహస్యంబు మదిలోన నెఱుఁగలేక। మొత్తులాడుదు రూరక మత్తిగాండ్రు.

క. అని యిట్లు పెక్కుభంగుల। వినుతించి విరించి తన్ను వీక్షించిన నా
కనకాచలకోదండుఁడు। వనజోదరుఁ దలఁప వచ్చె వారలు ముగురుఁ.

శా. ఏకీభావముతోడ నొక్కరొకరిఁ వీక్షింప నామూఫులఁ
రాకాచంద్రనిభాస్య కోకకుచ నానారత్నభూషాంగి ది
వ్యాకారంబున నొక్కకన్య జననం బయ్యెఁ దనుచ్ఛాయ లా
శాకాశావనిమండలిఁ దిమిరసంధ్యాచంద్రికల్ చల్లఁగఁ.

సీ. ఆమూఁడువర్ణాలలేమ కోమలహాసభాసమానకపోలభాగ యగుచు
హరిహరబ్రహ్మాదిసురల విలోకించి కలకంతకలకుహూకారచారు
భాషణంబుల నీప్రపంచంబు సర్వంబు గన్నమహామాయ నన్ను మీర
లెఱుఁగరే మీకోరి కేమైనఁ దీర్చెదఁ జెప్పుఁ డటన్న నాచెలువఁ జూచి
నలువయును వెన్నుఁడును జలివెలుఁగుఁదాల్పు। నోమహాశక్తి వినుము నీనామకంబు
త్రికళయిటమీఁదనీచేయు।ప్రకటవిక్ర।ముల మతియును బెక్కునామములుగలవు.

వ. ఇంక నొక్కకారణంబు గలదు భవదీయదేహావర్ణత్రయంబు విభజించి మూర్తిత్ర
యంబుఁ గల్పింపు మనిన నద్దేవతామతల్లి పించతాపించరించోళినీలచ్ఛాయం బగు
చు నొక్కకాయంబును సంధ్యారాగసౌగంధికబంధూకబంధురుచిప్రవాహం బగు
నొక్కదేహంబును హారకర్పూరతారనీహారగౌరం బగునొక్కశరీరంబును వహించె
నందులో ధవళవర్ణయు వీణాపుస్తకపాణియు బ్రహ్మసృష్ట్యభిధానయుం బ్రపంచ
నిర్మాణకర్మతయు నగుబ్రహ్మశక్తి చరాచరవ్యాపకత్వంబు గోరి తపంబు చేయవలసి
ధాతచేత ననుజ్ఞాతయై శ్వేతపర్వతంబునకుం జనియె రక్తవర్ణయు శంఖచక్రపాణి
యు లోకపాలనియు విష్ణుమాయాభిధానయు నగువిష్ణుశక్తి ముకుందునిచేత ననిపిం
చుకొని మందరకందరంబునకుం దపంబు సలుప నరిగె నీలవర్ణయు శూలపాణియు
దంష్ట్రాకరాళినామధేయయు జగత్సంహారకారిణియు నగురుద్రశక్తి నీలకంఠు
నకుం జెప్పి నీలశైలంబునకుం దపంబు చేయ నరిగె నప్పుడు హరివిరించిప్రముఖ
నిఖిలగీర్వాణులు దుర్వారపూర్వగీర్వాణగర్వసముద్రంబు లింక నింకు నని సంత
సించుచు సుమాముఖేశ్వరుల వీడుకొని తమతమనివాసంబులకుం జని రంతటం
గొంతకాలంబున. ౩౦.

క. గిరీశుఁడు తనసర్గం। బేరీతిఁ బ్రయాసపడ్డ నీడేరక ని
ష్కారణమ హానిఁ బొందఁగ। సారెకుఁ గావించి మిగుల సదమద మగుచున్.

గీ. నీటిప్రాలకరణి నేటికిఁ దోడ్తోన। సృష్టి నష్ట మయ్యెఁ గష్ట మనుచు
జ్ఞానదృష్టిఁ జూచి నైజశక్తి తపంబు। సలుప శ్వేతగిరికిఁ జనుట దెలిసి. ౩౩.

ఉ. ఆగిరి కేగి చూచెఁ బరమామృత మాకృతి దాల్చి నిల్చెనో
నాఁగ వెలుంగుచున్ గరమునం జపమాలిక పూని లీల నే
నీగతిఁ బ్రహ్మజాండము లనేకము లెప్పుడుఁ ద్రిప్ప నేర్తు నన్
బొగునఁ ద్రిప్పుచున్నతనప్రాణపదం బగుసృష్టిదేవతన్. ౩౪.

మ. కాంచి కల్యాణి యేకాంతుఁ గావించెదు నిష్ఠురతప మతినిష్ఠ నీవు
మెచ్చి వరంబు లీ వచ్చితి నడుగుము నా బ్రహ్మసృష్టి యన్నలువతోడ
నొకవంక నడఁగి యే నుండఁగ నోప సర్వగతత్వ మి మ్మన్న ప్రసృష్ట దవ్వ
రం బిచ్చి తనశరీరంబున నాదేవి జలముఁ బాలును బోలెఁ గలపికొనియె
నది మొదలు సృష్టి వర్ధిల్లె ననలుఁ గొనలుఁ। బాటి బ్రహ్మకు మిక్కిలి నూఁటి టయ్యె
శక్తి గలిగినకతన నశక్తు లైన। వారిచేఁతలు గొనసాగి వచ్చు నెట్లు. ౩౫.

క. వనజభవుఁ డపుడు సంతస। మునఁ దనశక్తిం దలంచి పొగడఁ దొడంగెం
గనకగిరిశృంగరంగ। త్తనదీఘనదీర్ఘలహరికాఘుమఘుమికిన్. ౩౬.

రగడ. శ్రీవాగీశ్వరి సృష్టివ్యాపిని। భావితనిగమప్రకరాలాపిని
తారతారకాధవధవళాంశుక। సారసమృదుకరసంభృతసితశుక
శరణాగతజనసర్వసిద్ధికరి। పరమజ్యోతివిభావరి శాంకరి
వనజభవాండవ్రజమణిహారిణి। సనకాదికహృత్సౌధవిహారిణి
సర్వభూతమయి సర్వాక్షరమయి। సర్వతత్త్వమయి సర్వసిద్ధిమయి
జగదంబ సరస్వతి విద్యేశ్వరి। సగుణా నిర్గుణాశ్రయ పరమేశ్వరి
యేకాక్షరయు నసేకాక్షరయును। నాకాశామృతమృతాక్షరయును
జ్ఞాననిధియుఁ బరశక్తియు ననునభి। ధానము లెప్పుడుఁ దాల్చుచుఁ గడునభి
రామరూప యగుబ్రాహ్మివి నీవని। కామజనని రక్తచ్ఛవిపావని
అపర యనెడునారాయణి నీవని। విపులతనుద్యుతివిజితోత్పల యని
శబలునికలాశక్తియు నీ వని। ప్రబలపరాపరకౌద్రివి నీవని
సృష్టియు నీవని స్థితియు నీవని। తుష్టియు నీవని తుదియు నీవని
ప్రణవము నీవని బ్రహ్మము నీవని। యణురేణుతృణాద్యంబులు నీవని
యెటీఁగినవారికి నిహపరసుఖములు। తఱుగవు తొలఁగును దవ్వుల నఘములు
వేల్పులకొఱకై వివిధాకారము। దాల్పఁగ నీ కిది దగినవిహారము
క్రొన్నెలతాలుపుఁ గొలిచినభక్తులు। నిన్నెటిఁగి సంధింతురు ముక్తులు
స్వస్తికారిణి చాఁగులు నీకును। బ్రస్తుతసద్గుణ ప్రణతులు నీకును
మంత్రాకార నమస్కృతి నీకును। తంత్రఫలప్రద దండము నీకును
చిదమృతసారమ జేజే నీకును। మొదలిదైవతమ మ్రొక్కెద నీకును. ౨౬.

క. ధాత్రీ ధాత్రీరిత మగు। నీత్రికళాస్తవము చదివి బుధుమతుల మ్మగీ
నేత్రలఁ గూడినఁ గలుగుఁ బ। విత్రులకుం బుత్రపౌత్రవిభవసమృద్ధుల్. ౨౭.

మ. విను మింకఁ మును మంథశైలమునకుఁ విచ్చేసి తద్రమ్యసీ
మనితూఢామరభూజవాటమునఁ గౌమారవ్రతాసక్తి నుం
డిననారాయణి రాజసప్రకృతితో నిష్ఠం దపం బాచరిం
చె నసేకాబ్దము లంత నయ్యబల రోషించెఁ బ్రయాసంబునఁ. ౨౮.

వ. ఇట్లు రోషమందరక్షుభితం బైనతద్దేవిదివ్యచిత్తం బనుదుగ్ధసాగరంబునకు నచ్చర లై
స్వయంప్రభ విద్యుత్ప్రభ చంద్రప్రభ సూర్యప్రభ చంద్రకాంతి సూర్యకాంతి
చారుకేశి సుకేశి మంజుకేశి యూర్వశి గంభీర విభావరి చారుముఖి చారుకన్య
ధన్య శూలిని శీలమండన దేవగీతి యపరాజిత జయ విజయ జయంతి గిరిసుత స్థూ
తాచి విశాలాక్షి పీనపయోధర మొద లైనశుమారికలు పాశాంకుశంబులు కరంబుల

మెఱయఁ గోట్లకొలఁదు లుద్భవించి తేఁటి మొత్తమ్ములఁ తమ్ము లిగుకురులు కలువల వలపించుకలికిచూపులు పులుకడిగినముత్యంబులతోడిపవడంబులడంబు లడంచు దరహసితలసితౌధరంబులు ధరమ్ములగౌరవమ్ము వమ్ముచేయువలిగుబ్బలు బలుజోదు మరునికోదండంబు దండంబు లిడునడుములును ములుబంతులపరుసునం బరుస నగుకరికరంబులకు నౌన్నత్యప్రసిద్ధి సిద్ధించిన నిజజఘనభాగములు గములు గూడి వచ్చినం గదలి కదలికలకలహాము సరకుఁగొననినమనోహరోరుస్తంభంబులు భం బులు చూపురుచులు చులుకఁ జేయుపాదనఖంబులుం దనర మత్తిల్లి విరహుల మొత్తములం దుత్తుమురుగా మొత్తుచిత్తజునికత్తి వాత్తినసెత్తులతోడం బొత్తెత్తు చేయు మెత్తనిచరణంబులక్రొత్తలత్తుక మందమందగమనంబునందంబు నందంద పొగడువందిబృందంబుచందంబునం గ్రందుకొన మొరయునందియల దట్టంబు గాఁ బొడుపుగట్టుమిట్టలపట్టులం బట్టినబాలాతపధట్టంబుచుట్టుంబు లై చూపట్ట నెరివట్టి గట్టిపిఱుందులం గట్టినకెంబట్టుఫుట్టంబుల శంబరారి యనుదొంబరి విడంబంబునం దూర నంబరంబునం బన్నినవలయంబు లనం బొలుచునవలగ్నం బుల విలగ్నంబు లగునొడ్డియాణంబుల శృంగారతరంగరంగంబు లగుయౌవనవన సముత్తుంగకుడుంగంబుల తెఱంగున రంగుమీఱు మెఱుంగుఁజనుంగవలం గిసలయ భృంగసంగతప్రసవభంగి నంగీకరించునీలమాణిక్యమిళితవక్త్రికహారంబుల నిచ్చ లంపువలపుల మచ్చుచల్లి విచ్చలవిడి నిచ్చలు నిచ్చరాచరంబు మోసపుచ్చుపచ్చ విలుతునిమెచ్చులవల్లెత్తాళ్ళ నచ్చట నచ్చటం గ్రుచ్చినపలువన్నెకుచ్చులయ చ్చున హొచ్చుకరమణికేయూరకంకణాంగుళీయకంబుల వెక్కసపుటక్కజంపుఁ దెలుపునం జుక్కలఁ దీని నెక్కసక్కెమాడి తళుక్కుతళుక్కు మనుచు నొక్కటుఁ చిక్కటిలువజ్రకుండలరుచుల పెక్కువతో మక్కువ సలుపుమిక్కిలి చక్కని చె క్కులకాంతిలహరికలోనిమకరికలవిప్పగలనాచుకప్పలనడిమిపగడంపుఁదీఁగెలచొ ప్పం దప్పనట్టికప్పలఁ దెప్ప లగుకొప్పుల నొప్పుచందిరంపుఁబాపటలప్రభాపటలం బు లినుమడించుదేహంబుల విలసిల్లుచు నలుగడల సేవించి నిలిచినం జూచి రజో గుణప్రధానయు నపరాభిధానయు నగుతన్నారాయణి యీకుమారికాసహస్రంబు లకు నాకునుం దగిననగరంబు గల్పింతు నని సంకల్పించినఁ దత్పరిభావంబున.

పీ. పరిఘావలోకనప్రాప్తాపరాంబుధిభ్రమపతిష్ణుబ్రధ్నరథహయంబు
నిష్టప్తమణిమిళన్నూత్రమండలధ్వాసితవప్రమధ్యస్థలంబు
సౌధవీధీమహోత్సేధవీక్షోద్గ్రివమైరవశిఖరగామరపురంధ్రి
త్రైవిక్రమాంఘ్రినిర్ధళదజాండప్రసూతావరణాంబువిభ్రమధ్వజపటంబు

ప్రమదవనజాతమందారపారిజాత। మధురమధురసగంధాంధమధుపగీత
గుణితవిద్యాధరీపాణిమణివిపంచి। వాదనము నగునొకపుటభేదనంబు. 30.

క. పొడమెం గవ్వపుగుబ్బలి। నడునెత్తముమీఁదఁ గుందనప్రఁగొండఁ జెలం
గెడువేల్పువీటిచెలువము। తడకట్టఁగఁ జాలునొప్పిదంబులతోడన. 31.

క. ఆరాజధాని నీపక్షీరహవృతకల్పవృక్షమధ్యస్థితచిం
తారత్నసౌధవీథిక। నారూఢమ్మగేంద్రపీఠ మైమి మహిమమునన. 32.

సీ. శ్రుతు లాకృతులు దాల్చి నుతులు గావింపంగ నానానిలింపులు నతులు చేయ
మును లాగమరహస్యములఁ బూజనలు సల్ప నప్సరస్త్రీలు నాట్యంబు చూప
కిన్నరాంగనలు సంగీతంబు వినిపింప సనకాదియోగులు జయలు వెట్ట
విద్యాధరలు రుద్రవీణలు పూయింప గరుడోరగము లూడిగముల మెలఁగ
నిజకుమారీకరాంబుజవ్యజనచలిత। వక్రచికురాళి శృంగారవార్ధిసుళ్ళఁ
బోల విష్ణునిశక్తి పేరోలగమున। నుండ నారదమునిపుంగవుండు వచ్చి. 33.

మ. తనదేహచ్ఛవిలోనఁ గన్యకలుఁ దత్కాన్యాతనూదీప్తిఁ దా
ననుఁ గానంబడి వారికిం దనకు నెందున్ భేద మొక్కింత లే
దని సూచించినరీతిఁ గన్నులకు విందై నిల్చినవైష్ణవిం
గని భక్తిం బ్రణమిల్లి తద్రచితసత్కారంబులం బొందుచున్. 34.

శా. ఆలాపంబులుఁ బెక్కునేమముల తాయంబుల్ ప్రయోగంబులున్
దాళంబుల్ మొరయంగ రాగముల నానాతానమానంబులన్
డాలున్ రక్తియు రేఖయున్ సరళియున్ రాణింపఁ దద్వైష్ణవీ
లీలాచిహ్నితగీతముల్ మహతిఁ బల్కించెన్ విచిత్రంబుగన్. 35.

మ. అపు డానందజమందహాసములు గండాభోగముల్ నిండ న
య్యపరాశక్తి మునీంద్ర వచ్చితివి కార్యం బేమి గాంక్షించి నా
విపులానాగనివాసనాకముల సంవీక్షించి వైధాత్రకా
ద్రపురంబుల్ గని దేవి నిన్నిచట సందర్శింప నేతెంచితిన్. 36.

చ. హరునెఱిగంట ప్రమందినలతాంతశరున్ భవదీయ మైనబి
త్తరికడకంటిచూపులు సదా సృజియించు నసేకమూర్తిగా
హరిహరి రూపుఁ బ్రాయము ననన్యవధూసులభంబు లైన నీ
కరణి విరక్తి చిత్తమునఁ గైకొని నిల్చుట చోద్య మెంతయున్. 37.

సీ. అని ప్రశంసించి సాష్టాంగంబుగా ప్రొక్కి తద్దేవి వీడ్కొని ధాత్రసూనుఁ
డభ్రమార్గంబున సరుగుచు మడిలోనఁ గలహంబునకు సందు గలిగె నింత

కాలంబునకు నంచు గంతులు వైచుచు సంభ్రమంబునఁ బోయి జలధినడుమ
భర్తనిర్మిత మైనపట్టణంబున రమ్యహర్మ్యసీమమున సింహాసనాధి
రూఢుఁడై యున్నమహిషాసురునిసమీప,మునకుఁజనితత్కృతాతిథ్యములకు మెచ్చి
రదనములు పిన్నవెన్నెల వెదలుచల్ల, నానిశాచరమండలాధ్యక్షుతోడ. 3ర.

క. దానవనాయక నీపుం, గానుకగా మేలువార్త గలిగినఁ జెప్పం
గా నరుదెంచితి నది విను!మా నిన్న వినోదమునకు మందరగిరికిఁ. 3ఴ.

చ. అరిగి తదగ్రభాగమున నబ్జభవాండముతోడ రాయును
ప్పరిగలఁ జూడ నొప్పునొకపట్టణముఁ గని చొచ్చి తత్పురిఁ
సురమణిమంటపంబున మనోహరమూర్తి నసేకకన్యకా
పరివృతఁ జొక్కపుంగొమరుప్రాయపుఁజక్కనిలేమఁ జూచితిఁ. ర0.

క. ఆచెలువమూపసంపదఁ, జూచిన మిముబోఁటు లెల్లఁ జొక్కుట చిత్రం
బా చిన్నయు లగుతపసులు, చూచినఁ బరవశతఁ బొంది చొక్కుదు రనినఁ. ర1.

గీ. దేవగంధర్వదానవాదికులు భక్తిఁ, గన్నసన్నలఁ దన కూడిగములు చేయ
నెపుడుఁ బేరోలగం బుండు నేమి చెప్ప, నాకురంగాక్షీమహిమంబు లసురనాథ. ర2.

గీ. సిద్ధయువతిమస్తసిందూర మంటుత,త్కన్యకాలలామకాలిగోరిఁ
బోల నోపఁ డుదయపూర్ణేందుఁ డింక నా,బాలనెమ్మొగంబుఁ బోలు టెట్లు. ర3.

క. కుందనపుఁగాహళంబులు, పొం దెఱుఁగక యెన్నిబిరుదములు పలికినఁ ద
మ్మందదుకు లనుచు నాలిక, నిందీవరనయనజంఘు లీరస మాడుఁ. ర4.

గీ. కర్కశంబులు నలుపులు కంపమాన,ములు సదా ధూళిధూసరములు కరాళ
ములు కరికరంబు లాపువ్వుఁబోఁడిమోహ,నోరువులఁ బోలు ననుట వక్త్రోక్తి గాదె. ర5.

గీ. ఆమృగాక్షిఘనకటీమండలంబుతో, సరికిఁ బెనఁగ వచ్చుసైకతముల
గౌరవంబు గుట్టు గానంగ వచ్చుఁ బో, తెలియ నేరుపాటు గలిగెనేని. ర6.

క. అతనుఁడు చుట్టినశైశవ,లతఁ దివిచినచోటితరులలాగున లావ
ణ్యతరంగిత మైనవళి,త్రితయము దీపించుఁ దత్సతీమణినడుమఁ. ర7.

గీ. వదనచంద్రికాప్రవాహంబు దిగజాటి, సందు లేనిఘనకుచములనడుమ
నరుగ రాక తొట్టి నన మించు నాచకో,రాయతాక్షితారహారతతులు. ర8.

క. పలుచనినాతో సరి యే, దళ మగులేమావిచిగురు దా నని నగు నా
లలనాధరము పరిప్రతి, ఫలితలలితదంతరుచినెపంబున నెపుడుఁ. ర9.

క. ఏచినతననిడువాలువి,లోచనములచెలువమునకు లొంగి జలజముల్
కైచెఱ యిచ్చె నవం గే,తీచాలితనలిన మాకలికి ధరియించుఁ. గం.

క. ఇన్నియుఁ జెప్పఁగ నేటికి, మిన్నక జఘనావలంబిమేచకవేణీ
పన్నగఫణమణు లన నా, కన్నియ కురులం గదంబకళికలు చెరువుఁ. గిం.

గీ. లలితలావణ్యతారుణ్యలక్షణముల, నపరలక్ష్మి యటంచు నయ్యబలమీఁద
నలిననాభుండు కనువేసినాఁడు గాన, కోలుముందుగ నీవ చేకొనఁగ వలయు.

శా. ఆకాంతామణి కంకణావళులు మ్రోయ న్నీదువత్కుంబుపై
నాకాంక్షఁ నఖరక్షతాంకములు చేయఁ నూతనాలిప్తలా
క్షాకర్దమాంఘ్రిహతిఁ శిరంబునకు రక్తచ్ఛాయ పుట్టింపఁగాఁ
జేకొమ్మా విషమాస్త్రకేళికలహశ్రేయోభవానందముల్. శి3.

సీ. మెప్పించినాఁడవు మితిమేర లేనితపోమహత్త్వమున నంభోజభవుని
నొప్పించినాఁడవు నుగ్గునూచములుగా బలభేదిముఖ్యదిక్పాలబలము
తెప్పించినాఁడవు త్రిభువనంబుల నపూర్వము లైనవివిధసువస్తు లెల్ల
కప్పించినాఁడవు గాఢతరప్రతాపానలచ్ఛటలఁ జరాచరంబు
నిట్టిభాగ్యంబునకుఁ దలకట్టు గాఁగ, రాకుసేంద్ర శుభస్య శీఘ్రం బనంగఁ
గట్టు డేవేరిపట్టి మాకములవదన, కంచు నెగపోసి నారదుం డరుగుటయును.శిర.

క. బలభేదిభిమరద్వారకుఁ, దలఁకనితనమానసంబు దర్వకబాణం
బుల నీతలాత లైనం, దలకొనుతాపమున మహిషదానవుఁ డాత్మ. శిశి.

సీ. ఆసక్తి నాలేమయౌవనవనములో నెన్నండు విహరింతు నేసరేఁగి
లీల నాకోమలిపాలిఁడ్డకస్తూరికొండలో నెన్నండు భ్రుంగు డొదు
తేవ నాజవరాలిలావణ్యసరసిలో మునుఁగుదు నెన్నండు ముసపు దీఱి
నీహ నామోహినిబాహుపాశంబులఁ దడయక యెన్నండు దగులువడుదు
నంచుఁ జింతించు నుస్సు రటించుఁ బొరలు, మరులుకొని రణభోజనమౌనివచన
రచనమారణమంత్రాక్షరప్రభూత, ఘోరవిరహభూతమహావికారమునను. శిఁ.

వ. ఇవ్విధంబున నంతకంతకు బలవంతబలవంతం బైన సైరింపలేక సైరిభాసురుం డొక్కనాఁడు విభునఁ బ్రభున విభావసు విద్యున్మాలి సుమాలి శంకుకర్ణ కృతపర్వతాభిధానులం దనప్రధానుల రావించి చారి నాలోకించి నాఁడు నారదుం డెటేఁగించిన మందరపర్వతస్థితకన్యకావతంసంబు నామనంబునం బొయనికతంబునఁ బునఃపున రుద్భూతవిరహసంజ్వరభరంబున మిగుల నొగిలితి నింక నిశ్శంకంబున వేలుపుల పొంక మించుకింపక తత్పంకరుహముఖిం బరిగ్రహింప రాదు దీనికి నుచితం బగునుపాయంబుఁ దలంప వలయు ననిన వారిలోనం బతిహితసమేతనీతిచాతురీధురీణుండు ప్రభునుండు సభాసదులం గలయం గనుంగొని పేరెలుంగున మీ రెఱుంగుదురో యెఱుంగరో కాని తదంగన సామాన్యకన్యకామాత్రంబు గాదు జగత్త్రయధాత్రి

యగువిష్ణుశక్తి గాని హానికి మూలంబు సుమీ యీ నెలఁతకు నట్లు దలంచుట విశే
షించియు గురుభృత్యసామంతకాంత లగమ్యలు విష్ణుండు సర్వలోకగురుండు
తత్పత్నీహరణప్రయత్నంబు కోఱ గాదు వాదులు ప్రోదులు చేయుమునిముచ్చ
బోధలు వినం బనిలే దని చెప్ప నప్పుడు విభునుండు మహిషాసురు విలోకించి దేవా
ప్రభునుండు నిజంబ విన్నవించె నైన నమ్మానవతి మొదల సామవాక్యంబులం బ్రా
ర్థించి యిష్టవస్తువు లొసంగి భేదం బొపాదించినం గైవసంబు గాదేని పీడప బలా
త్కారంబునఁ దోతెంత మనిన విని తక్కినమంత్రుల లందఱు నిది వివరం బగు ననిన
విభునుం బ్రశంసించి శస్త్రాస్త్రవిశారదుండును శౌచశౌర్యసమన్వితుండును
మాయాకోవిదుండు నగువిద్యుత్ప్రభుం డనువాని నద్దేపికడకు దౌత్యంబునకుం
బనిచి తారును మేరుశైలంబునకు బాడివెడలం దలంచి పడవాలు వియూపాట్లు
నీక్షించి పోఁజూలాయితంబు చేయు మనిన వాఁడును హుజారంబువాకిట నిలిచి
సంవర్తప్రసన్నాసనఘటాఘోషభీషణంబుగా జైత్రయాత్రానకంబు చటపింప
నప్పురంబునలఁవంకల. ౫౭.

హరిణి. అభినవభరభ్రశ్యచ్ఛోత్తమాంగశతాంగముల్
రభసవిరసత్వైనోద్యదన్వత్తురంగతురంగముల్
క్షుభితకులభూభృత్తుంగత్వాంగశోభమదేభముల్
ప్రభృతకనకోదంచచ్చాపక్షురప్రభటప్రభుల్. ౫౮.

క. వెడల నగరంబు వెలుపటఁ బడవా లేర్పఱచి వెక్కపోఁజులు చేసెఁ
గడ లేక వెల్లివిరిసెఁ గడ లేకతమున నటించు ఖచరులు బెదరఁ. ౫౯.

ఉ. అప్పుడు కామరూపి మహిషాసురుఁ డేనుఁగు నెక్కి సన్నడో
లప్పుడుచేఁ గకుప్పలు చలాచలిఁ బొందఁగ దాడివెట్టి వా
తప్పక నాకపట్టణ ముదగ్రత డగ్గఱఁ జూచి వేలుపుల్
ముప్పదిమూడుకోటు లొకమూఁ కయి వెల్వడి మోహరించుచుఁ. ౬౦.

క. దివిజేంద్రప్రభృతులదం త్యవిమహిషన్మకరహరిణహయవృషములపైఁ
బవిశక్తిదండఖడ్గగుణవీజనగదాతిశూలనర్తనకర్యలై. ౬౧.

స్రగ్ధర. యుద్ధక్రుద్ధాక్షినిర్యద్ధుతవహములతో నుద్ధురాహంక్రియాసం
బద్ధశ్వాససమిద్ధాబ్ధటిపటిమముతో బాహుదర్పంబుతో స
న్నద్ధస్వస్వధ్వజిన్యంతరముల నిలువఁ ద్రైత్యు లుద్రిక్తులై సం
విద్ధారంధర్యవృత్తిఁ బెసఁ గవిసిరి గర్వించి రీవేల్పు లంచుఁ. ౬౨.

క. వ్యూహవ్యయంబు సేయఁగ, సాహసమున నెదుర హోమశైలరజస్సం
మోహంబు నిండి కాండీకృతూహము చేఁ బ్రబుద్ధకాలు వహించెఁ. ౬౩.

జీ. దంభోళిసంరంభకుంభినీధరభేది యవిగర్జిత్రవిజృంభణార్భబర్జి
దావపావకమహాప్రావిణ్యశమనంబు బర్బరవార్వాహకర్బరంబు
దుర్ధరవాహినీవరిష్ణువార్ధిపం బారావఘోరసమీరణంబు
ప్రోద్యదుద్దామవిద్యుద్విభాసిశ్రీద మూర్జితగర్జితానార్జవోగ్ర
మైనదైవతసైన్యఘనాఘనంబు। గురియుశరవర్ష మొక్కింత సరకుగొనక
మోరత్రోప్రుదనంబున మోఁకికించి। తాఁకె నెనుపోతు రాకాసి నాకవిభుని. ౬౮

వ. మటియు నంజనుండు నీలకుటీ మేఘవర్ణుండు వలాహకుండు లలాటాక్షుండు ప్రభీ
ముండు తారాక్షుండు స్వర్భానుండు ననుదనుజు లెనమండ్రు వసువుల నసువుల
తోన పట్టెద మని చుట్టుముట్టిరి స్తబ్ధకర్ణుండు శంకుకర్ణుండు రక్తాక్షుండు భీమా
క్షుండు విద్యున్మాలి విద్యుజ్జిహ్వుండు కృతాంతుండు వజ్రకాయుండు మహాకా
యుం డతికాయుండు దీర్ఘకాయుండు భీమదంష్ట్రుండు ననుమనుజాశనులు పన్నిద్ద
ఱాదిత్యుల మృత్యువశులం జేసెద మని రేసి వేయేసినిశితాభుగంబు లేసిరి కాలుండు
కృతాంతుండు రక్తాక్షుండు క్షోభణుండు మిత్రహుండు యజ్ఞహుండు బ్రహ్మ
హుండు గోఘ్నుండు స్త్రీఘ్నుండు సంవర్తకుం డనిలుం డను వెనుదక్కసులు
పదునొక్కండ్రు రుద్రుల నుక్కడంతు మని యొక్కరి తక్కినదైత్యు లొక్కొక్క
వేల్పు నొక్కరుండు చిక్కించుకొనిరి యిక్కరణి నెక్కటెక్కటిం బోరసుర
సురసైన్యసమూహమ్మున ముమ్మరమ్ముగా సకలకరమ్ముఖమ్ములం గ్రమ్మువెనుదుమ్ములో
నెడనెడం బొడముమిడుంగుఱులు ఘోరాంధకారవిద్యోతమానఖద్యోతకీటంబు
లం బోల ఖడ్గాఖడ్గి నఱుకులాడువారును సందష్టాధరోష్ఠులై ముష్టాముష్టి గ్రుద్దు
లాడి మూర్ఛిల్లిన రక్తప్రవాహంబున గుభుల్లునం గ్రెళ్ళునప్పుడు దాశరథిబధ్య
మానమహాశరధిమధ్యపాతితగిరిపరంపర ననుకరించువారును విలయసమయర్తుం
ఝూర్ఝుంపాసంపాతకంపనసమావేల్లితశాఖంబులై వేళ్ళతోన వెల్లగిల్లుసముత్తాల
సాలంబులపోలిక బాహాబాహిం బెనంగి మ్రొగ్గుచు నేల వ్రాలువారును శరాశరీ
సమరజనితోరువివరనికరపతితశరీరులై సోలి భైరవస్వర్ణకారుండు కల ననుకమ
టంబునికటంబునఁ జెట్టినకమ్మచ్చులయచ్చునం గనుపట్టువారును నైరి తదవస
రంబున సుర లసురవిసరశరనికాయజర్జరితకాయులై విఱిగి పంతంబుల సంతఁ జెట్టి
బిరుదులు వదలి కడిమి విడిచి వాసి పెడఁబాసి మానంబు మాని గుట్టు గట్టిపెట్టి
ప్రాణరక్షణపరాయణత్వంబునం గకపికలై పఱచి మొఱవెట్టుచు బ్రహ్మకడకుం
జని తమదురవస్థ విన్నవించి రటమున్న మహిషాసురుండు పంపినదూత విద్యుత్ప్ర
భుం డనువాఁడు మందరగిరి కరిగి తదీయశిఖరోపరిగతమహానగరమధ్యవిభాసమాన

సభామంటపంబున మనోహరాకారకుమారికాసహస్రపరివృతయై పేరోలగం బున్న
వైష్ణవిం గని ప్రణమిల్లి సవినయంబుగా ని ట్లనియె. ౬౫.

క. జననీ యే విద్యుత్ప్రభుఁ, డనువాఁడను మహిషదానవాధీశ్వరుపం
పున నీసమ్ముఖమునకుం, బనివింటిని నాదువిన్నపము విన వలయున్. ౬౬.

సీ. ఆదిసర్గంబున నబ్జభూసుతుఁడు సంవత్సరం డనుబుషివరుఁడు గనియెఁ
బార్శ్వాఖ్య నాతండు పడసె గంభీరిమసింధుఁ బ్రతాపాబ్జబంధు సత్య
సంధు సింధుద్వీపచక్రవర్తి నతండు మాహిష్మతీపురి మహిమ నేలు
చుండఁ దన్నేకనీమండలాధిపరూపవిభ్రమంబులు విని విప్రజిత్తి
తనయ మాహిష్మతీకన్య మనసిజాత, కరగ్రహీతధనుఃప్రోతసరయపాత
శాతశరజర్జరీభూతచేత యగుచు, నాతురతఁ బొందఁ గూర్మివయస్య లపుడు. ౬౭.

క. పాటలఁ బుష్పితపాటల, వాటుల గందంపుదొంపివాటుల సరసీ
కోటులఁ జల్లనిచోటులఁ, యాటలఁ దను వడక విరహ మాటోపింపన్. ౬౮.

వ్యత్యుత్కరకందము. కాకలికాకలకలకల, కోకిలకులలీల కలులకులుకుల కలుకే
కైకోకు కేలికొలఁకుల, కోకాలీకేలి కులికి కొంకకు కలికీ. ౬౯.

మ. ననవిల్కానిప్రతాప మెల్ల నుడుప న్మాహిష్మతీ నీదునా
థుని రాజన్యకుమారశేఖరుని సింధుద్వీపుఁ దో డ్తెత్తు మం
చు నిరాలస్యతఁ బోవుచో నతఁడు వాస్తోష్పత్యహంకారభం
జనదక్షున్ సుతుఁ గోరి కానలఁ దపస్యావృత్తిమై నుండఁగన్. ౭౦.

క. కని మనసు చివుకు రన వ, చ్చినపని గాదయ్యె నింకఁ జెలితో మన మే
మనువాళ మనుచుఁ గ్రమ్మఱి, చని మాహిష్మతికి నతనిచందం బెల్లన్. ౭౧.

గీ. తెలియఁ జెప్పి వినుము చెలియ తపస్వులఁ, జేరి విరహవార్త చెప్పఁ జనదు
దాన వేమి దప్పె దైవికంబున నీకుఁ, జేయఁ జేయవనె మనోరథంబు. ౭౨.

చ. అని బహుభంగులం దనవయస్యలు చెప్పినఁ బ్రప్పరానిచే
దనఁ బడి విప్రజిత్తివరదానవకన్యక వాఁడి బాణ గా
ననములఁ బ్రిమ్మరం దొడఁగె నాటినకామశరానలంబునన్
దినదినమున్ దనూలతిక నిగ్గునుఁ జెల్వము నింక నింకఁగన్. ౭౩.

క. ఈరీతి సదారణ్యవి, హారిణియై వచ్చి మందరాద్రిద్రోణిన్
గోరకితకుసుమితఫలిత, భూరుహముల నొప్పునొక్కపుణ్యాశ్రమమున్. ౭౪.

మ. అవలోకించి వయస్యలార కడురమ్యం బైనయీతోఁటలో
న వినోదింతము గొన్ని నా ళ్ళిచటఁ బెంట లెవ్వట్టు నీపాపిగాం

ద్రవృధ్ధాసంవడి గాసిఁ బొంద మన క్రేలా పాటిపోవంగఁ జే
య వలెం బేటనవెట్టి యంచు నెనుపెంపై భీకరప్రక్రియ్ఞ. 26.

వి. హోమగుండములపై కుటికి కొంకరకోఱకొమ్ములఁ గోరాడుఁ గొంతతడవు
దేవపూజావితర్దికలపైకి లంఘించి గొరిజల నురుమాడుఁ గొంతతడవు
పసిడాలు గలవరిపచ్చలపైఁ బడి గొదగొని భక్షించుఁ గొంతతడవు
కమలాకరములపైఁ గవిసి నీరు గలంచి క్రోలుచు బుసకొట్టుఁ గొంతతడవు
గోంద్రుగోం ద్రని గర్జించుఁ గొంతతడవు। గోరచూపుల వీక్షించుఁ గొంతతడవు
గునుకుపరువునఁ దిరుగాడుఁ గొంతతడవు। కొయ్యతనమునఁ గోపించుఁ గొంతతడవు.

క. అయ్యెడఁ దాపసకన్యలు। దయ్యము గా కెనుము గాదు తథ్యం బనుచుఁ
బయ్యెదలు జాఱఁ బాఱఁగఁ। జయ్యన మునిపుంగవుండు శంబరుఁ డాత్తఁ. 22.

క. మాయామహిషీతనుధై। తేయాధిపకన్య యగుట దెలిసి పటుక్రో
ధాయత్తత శపియించెను। హాయనశత మిట్లు మహిషివై పొమ్మనుచుఁ. 23.

ఉ. ఈకరణిం దపస్వి శపియింప భయంపడి దైత్యకన్య ల
య్యాకడుఁ గల్ల చేసె నిది యైన సహింపవలెఁ మది న్హహా
హ్యాకృతి చాల్వ వచ్చునె శతాబ్దము లంచుఁ గదుష్ణబాష్పధా
రాకుల నేత్రలై నిజపదాంబుజయుగ్మముమీఁద వ్రాలినఁ. 24.

గీ. వినుఁడు పడుచులార వృధవోదు నామాట। తనయు నొకనిఁ గన్నదాఁక నేత
దాకృతిఁ జరియించు నంతట నిజమూర్తిఁ। జెందు ననుచు నవధి చెప్పటయును.

వి. శంబరాశ్రమవనస్థలము వెల్వడి కొన్నిదినములు మాహిష్మతీకుమారి
నర్మదాతీరకాననముల విహరించుచుండ నచ్చోట నత్యుగ్రతపము
సలుపుసింధుద్వీపజననాథుఁ డొకనాఁడు విద్యున్మతీనామవిబుధవైరి
కన్యక వస్త్రంబు గట్టక జలదంబుఁ బోసినక్రొమ్మించుపగిది మెఱసి
యొదుట జలకేళి గావింపఁ దదఖిలాంగములు నిరీక్షించి గిలిగింత వోవుమనసు
నిలుపలేనికతంబున నిర్గమించెఁ। జరమధాతువు శైలనిర్ఝరము వోలె. 27.

చ. అదియుఁ దపోమయాంగభవ మైనకతంబున దివ్యసౌరభా
స్పదమును జంద్రమండలవిభాసియు నై పవనాతపంబులఁ
జెదరక నిల్చె నంత మహిషీతనుధారిణి యైనవిప్రజి
త్తిదనుజకన్య తన్నికటదేశమునం జరియించుఁ గావునఁ. 28.

క. పసివడి మాటికి మాటికి। వసుధాస్థలి మూరుకొనుచు వదనాంచల మా
కసమున కెత్తుచుఁ జవిగొని। యిసు మంతయుఁ జిక్కకుండ నింతయుఁ గ్రోలెఁ.

గీ. క్రోలి గర్భంబు వహియించి కొడుకుఁ గాంచి। యెనుపమేను దొలఁగఁ మూహిష్మతీపు
మాకి యాకీర్తిఁ బుట్టినమహిషదైత్య। వల్లభుఁడు బ్రహ్మవంశవివర్ధనుండు. ౨౪.

చ. హరిహయముఖ్యదిక్పతుల నందఱి వెంపరలాడి వారలం
బురములు వెళ్ళఁ ద్రోలి కలమూలధనంబులు కొల్లవెట్టి ని
ర్భరభుజవిక్రమస్ఫురణ రాజ్యము చేయుచు నెప్పుడుఁ భవ
చ్చరణసరోజసేవనలు సల్పఁ దలంచుచు నుండుఁ గావునన్. ౨౫.

క. మానిని యద్దానవపతి। ప్రాణేశ్వరి వగుచుఁ గాపురము చేసితివే
నానాభువనంబుల నీ। కానయు సుకరంబు చెల్లునని పలుకుటయున్. ౨౬.

క. పకపక నగె నవైష్ణవి। వికచాననగహ్వరమున వివిధాజాండ
ప్రకరంబులు విచ్చిన భూ। క్తికలో ముక్తాఫలములక్రియఁ గానఁబడన్. ౨౭.

గీ. అట్టిమహిమఁ జూచి యాశ్చర్యభయసంభ్ర।మముల మూర్ఛఁ బొంది మహిషదూత
తెప్పిలి వినఁ బల్కఁ దేవిచిత్త మెటింగి। విజయ యనెడుపేరివేత్రహస్త. ౨౮.

క. ఏమును నీజగదంబయుఁ। గౌమారవ్రతల మిం దొకరిఁ బురుషులకుఁ
గామింప రాదు దానవుఁ। డా మదమున మమ్ముఁ నడుగ నర్హుం డనినన్. ౨౯.

క. ఈమాటకు నెదురుత్తర। మే మైనను నియ్య వలయు నే నని తలఁపం
గా మహిషదూతఁ జూచి జ। యామానిని రోషకంపితాధర యగుచున్. ౩౦.

క. ఓరి దురాత్మక కామా। రారామలతోడ నీవరచుపల్లవుల్
సైకించితి మిఁక నూరక। నో రెత్తితి వేని మిగుల నొత్తువు సుమ్మా. ౩౧.

మ. అని భర్జించినఁ బుల్లసిల్లి విముఖుండై పోయె విద్యుత్ప్రభా
ఖ్యనిశాటాధముఁ డంత నారదుఁడు గయ్యం బింతటం గల్గెఁ బో
గనుఁగో నా కనుచున్ సుమాళమునఁ జంకల్ వేసికొంచున్ వడిన్
వినువీథిం జనుదెంచి మ్రొక్కి నిలిచెన్ విశ్వేశ్వరీసన్నిధిన్. ౩౨.

చ. నిలిచినఁ జూచి వైష్ణవమునీ వదనంబు చెమర్వ నిట్లు రాఁ
గలిగినకార్య మే మనుచు గండతలంబున లేఁతనవ్వుని
గ్గులు మొలవంగఁ బల్క సురకోటులు సంగరమండలంబులో
పల మహిషాఖ్యుచే విటిగి పాటి విరించికిఁ జెప్పు నాతఁడున్. ౩౩.

క. ఓసర్వేశ్వరి దృప్తుఁడై మహిషదైత్యుం డప్పటిక్కాలసే
నాసందోహముఁ దోలి నిన్నుఁ జెనకన్ సన్నద్ధుఁడై వచ్చె మా
కా సామర్థ్యము లేదు వాని గెలువంగా నీవె దిక్కంచు నా
చే సర్వంబును విన్నవించి పనిచెం జేకొమ్ము తత్ప్రార్థనల్. ౩౪.

వ. అని చెప్పి నారదుండు సఫలమనోరథుండై గోళ్ళ నాకుచు నాకసంబున నద్భు
తశ్యంఢై చనియె నిచ్చట మహిషాసురుండు నిజదూతకథితావమానభాషణశ్రవణ
జనితరోషమూషితస్వాంతుండై బలవంతంబున వైష్ణవిం బరిగ్రహింతు నని మందర
కందరాంతరప్రతిధ్వనదమందదుందుభిధ్వణంధ్వణధ్వానంబును సముద్ధురధ్వజినీ
ముఖధావద్ధయఖురస్ఫురద్ధరోద్ధూతధూళీసమూహవలాహకవలాకాయమానబిరుదకే
తనంబును రంగదుత్తుంగమతంగజఘటాభారభంగురభుజంగపుంగవఫణోత్సంగవిలో
కనవ్యాకులభోగిభీరుహాహాకారపూరితరసాతలంబునుం గా నుద్ధవిడి నే తెంచుకోలా
హలం బాలకించి కించిదంకురిత్రభూభంగభీషణపాలభాగ యగునమ్మహాభాగచిత్తం
బెఱింగి రింగులు వాఱఁ గట్టినపట్టుపుట్టంబులు మాని మానితమణిమయార్ధోరుకం
బులు ధరియించి యొడ్డాణంబులు బిగియించి మంచిక్రొమ్మించుమించువలిపకంచె
లలు మాని వజ్రకవచంబులు దొడిగి పులుకడిగినముత్తియంపుంబొపటలతోడిపిల్ల
కోప్పులు మాని జడచోళ్ళంబులు వైచికళాచికాచమరవాలతాలవృంతాదికంబులు
మాని వివిధాయుధంబులు పూని శాలీనకోకిలాలాపంబులు మాని దానవాసహ్య
సింహనాదంబులు సేయుచు శరన్నదులు వర్షానదు లైనకరణి మందానిలంబులు
ఝుంఝూనిలంబు లైనచందంబున మెఱుంగులు పెడుగ లైన తెఱంగున శృంగారమనో
హారిశరీర లైనకుమారికలు దారుణాకారలై నిజాంగరోమకూపంబులం దమవంటి
వారి ననేకకోటికుమారికలం బుట్టించుచు నిలింపరిపుసైన్యపరంపరలమీఁదం గవిసి
పోరిసమరునప్పుడు వియచ్చరు లచ్చెరుపడి యీకుమారికలు కలికికన్నులచెలువం
బునన కాదు జవంబున హరిణంబుల గెలిచిరి గాని యన గొంటరిదైత్యుల నంటిం
చడుముచు నీకన్నియ లన్నవనడుములసన్నదనంబునన కాదు పరాక్రమంబు
లను హరికిశోరంబుల గెలిచిరి గాని యనఁ బ్రఖరనఖరంబుల రక్కసుల వ్రక్కలిం
చుచు నియ్యిందుముఖులు మందగమనంబునందంబునన కాదు సత్వంబునను మత్త
గజంబుల గెలిచిరి గాని యన దానవులం బట్టి చట్టలు చీరుచు నీలేమలు రోమరేఖ
లన కాదు క్రౌర్యంబునను గాలసర్పంబుల గెలిచిరి గాని యన దేవారిజీవానిలం
బులు గ్రోలుచు నెడరు లేక రణవిహారంబు సలిపెదరని ప్రశంసించి మఱియును.

సీ. ఊయ్యాల లూఁగుచో డయ్యులతాంగు లీపగిది వాహనములఁ బఱపు లెట్లు
చిలుకల ముద్దాడ నలయుబింపోష్ఠు లీకీతి శంఖములు పూరించు లెట్లు
సరసయానముల వేసయఘనశ్రోణు లీతెవ దైత్యుల వెన్నడించు లెట్లు
ననునవ్వు నవ్వ నోపనిమృదుస్వన లిటువలె నట్టహాసము ల్సలుపు లెట్లు
నెమ్మొగంబులతావికిఁ గ్రమ్మతేటి। మూఁక లీలాబ్జములఁ జోప లేక బడలు
బాలపల్లవహస్త లీపగిఁ వాఁడి। పట్టెసముల విసుతనేఁ గోట్లు లెట్లు.

చ. అని వినుతింపఁ గన్యక లనన్యసమానభుజాపరాక్రమం
బున మహిషాసురాధిపచమూభటుల న్నఱికంగ నిల్చి న
ర్తనములు సల్పు మొండెములు వ్రాలినపల్లుల నద్భుతంబుగా
గన నిక్కతంబు లైనతలకాయలు క్రమ్మఱి వచ్చెనో యనఁ. ౯౭.

క. అటిమునుఁ గుమారికలు గొందఱు దానవభటులతలలు నరములతోడం
బెటికిరి కరిణులు వెటికెడు। తఱుచుమృణాలములతోడితమ్ములఁ బోలెఁ. ౯౮.

గీ. కన్యకాకతోరకరవాలధారలు। కంఠమూలములకుఁ గత్తరింప
రణధరిత్రిఁ బ్రేల్మి రాకాసితల లావ।రించె దీర్ఘనిద్ర ముంచుకొనఁగ. ౯౯.

చ. తునిమినవైరిమస్తములతో రుధిరార్ద్రిముల్లై విహాయసం
బున కెగయం గుమారికలమొత్తము వైచినశాతచక్రముల్
గనుఁగొన నొప్పెఁ బ్రస్ఫుటకళంకసమంచితమధ్యపూర్ణిమా
దినవిరమోదయత్తుహినదీధితిబింబవిడంబనాకృతిఁ. ౧౦౦.

మ. సమయజ్యోతిషికుండు వీరదనుజస్వర్యోషిదుద్వాహసం
భ్రమలగ్నంబు ఘటింపఁ బెట్టు గడియారం బిట్లనఁ రక్తపూ
రమునం బేలెఁ గుమారికాకరధనుర్జ్యావల్లినిర్ముక్తశా
తముఖార్ధేందుశరక్షతంబు లగుతద్రక్షఃకపాలావళుల్. ౧౦౧.

క. ఈరీతి నెదురు లేక కు।మారిక లుగ్రాహవమున మారిమసఁగుచో
బీరంబు విడిచి పాఱె సు।రారాతిబలంబు లెల్ల హాహా యనుచున్. ౧౦౨.

సీ. అది కనుంగొని మహిషాసురుఁ డేమికారణమున మనపౌఁజు రణములోన
భగ్న మయ్యె నటంచుఁ బలుకఁ గుంజరదేహుఁ డైనయజ్ఞహరాఖ్యదానవుండు
దేవ యిప్పుడు కుమారీవిసరంబుచే వితిగె నీపౌఁ జంచు విన్నవింప
నద్దిరా మదియించి రాడంగ లందఱిఁ జదియఁ గొట్టెద నంచు గద ధరించి
దేవగంధర్వకిన్నరసేవితాంఘ్రి। కమలయ్యె మందరోపత్యకాస్థలమున
నిలిచి నిజకన్యకాకోటిగెలుపు చూచు।చున్న వైష్ణవిమీఁదికి నుఱికె నపుడు. ౧౦౩.

క. ప్రళయనభోభణదుర్ముఖ।విషమస్త్రీఘ్నాదిదైత్యవీరులు సంవ
ర్తళనళనాళనఘోరా। పళను లయోళనధనుఃకృపాణీధరులై. ౧౦౪.

వ. మిక్కిలి మొక్కలంబున దిక్కులు వగుల నార్చుచు నొక్కుమ్మడిం గవిసినం గినిసి తద్దేవి నిర్ణిద్రదారుణరోద్రేకంబునం బునఃపునర్ణర్తితభృకుటీభీషణాభిరామయై శరశరాసనడమరుముద్గరశతఘ్నీశూలకరవాలబిందివాలముసలముసుండిచండపుండరీ కక్షకిపాణాంకుశధ్వజఘుంటికాచక్రగదాకుంతభీకరంబు లయినవింశతికరంబులు ధరిం. చి విరించిప్రముఖనిఖిలదేవతావితానజయజయాలాపంబు లాదరించి సంచారించి

పంచోరించినపంచాననంబు నెక్కి- ముక్కంటిం దలంప నతండుం గ్రక్కున నంది
పెక్కెంబుతోడుత ముందటి నిలిచిన సవినయంబుగా బహూకరించి దేవా
సకలభూతసంహారకారి వైననీపంపున నిలింపారిపరంపరల వెంపరలాడెదం జూడ
నవధరింపు మంచు ధనుర్గుణంబు సారించి వెక్కసంబుగ నాకసంబున నాడు
రాకాసితూఁపుదూనీఁగలకుం దగ వాలుపవాన గురిసె నప్పు డసురవిసరకిరీటం
బులవలన రాలుహీరశకలంబులు వడగండ్లవడువున మెఱసె నీరీతి నమరారాతి
నికాయంబును నమ్మహామాయయు నేయుసాయకంబులు నిండి తోయజభవాం
డంబు సూదులక్రోవిపగిదిం గనుపట్టె శరపంజరంబునడుమ నడంగి పొడగానరాని
భానుబింబంబునకుం బతంగనామంబు సార్థం బయ్యె దేవీమతల్లికాభల్లముఖోల్లూ
నంబు లైనవైతేయకేతనంబులు వారలకీర్తులు వోలె నేలం గూలి మాలిన్యంబు
వహించె నారాయణికరచక్రధారావిదారితైకోరవ్యులై విల్లూఁతగా నిలిచిననిశా
చరవీరులు సురాంగనాపరిష్వంగసుఖంబు గోరి యేకపాదస్థులై తపంబు సేయుపు
చందంబు వహించిరి మహాశక్తిశక్తిభిన్నహృదయులై నిజవాహనంబుల నిలువరింప
లేక తల్లకెడవుగాఁ ద్రెళ్ళియాతుధానపుంగవులు రణరంగంబునం బిల్లమెఱుములు
ద్రేయుతెఱంగులు దాల్చిరి వైష్ణవి విడిచివాటు వైచినకుంతంబుతోడన రక్తసిక్త
వసుంధరం బొరలునక్తంచరులు రణభైరవవ్యాధుండు నిప్పుకలపయిం ద్రిప్పుకఱి
కుట్లకరణిం గైకొనిరి మాధవీముసలఘాతపత్రదదనవదనులై దనుజులు దంపునప్పుడు
చెదరిపడుప్రాలతోడిమ హెూలూఖలంబులం బోలిరి చండికాసముద్దండపాశంబు
నం దగులువడి గింజుకొనుమనుజాశనులు పన్నినవలలం బడి తన్నుకొనుమన్ను
బోతులరీతి నుండిరి లోకమాతచేతిలవణిపెట్లచేతం జెల్లాచెద రగుపసిఁడిచిప్పల
జోళ్ళతోన గులగుల లైనశరీరంబులతోడ సోలుకీలాలపులు సంబెట నడిచిన వెడలు
మిడుంగుఱులతోడియినుపకట్లచుట్టుబు లైరి పంకజగేహిని బాహుపాశాంకుశంబు
నం గ్రుచ్చి యెత్తిన ద్రేలువేలుపుంబగ రర గిట్టి గాలంబులతోడివొంగలభంగి నంగీక
రించిరి యివ్విధంబున నపరాభూతవిక్రమంబున నపరాశక్తి విజృంభించినం గని సం
రంభంబునం గుంభిరూపధరుం డగుయజ్ఞహరుం డనుమహాసురుండు తొండంబునఁ
జుట్టిపట్టి కొండలు రువ్వుచు నసహ్యవదనగహ్వారబృంహితంబుల గహ్వారివిహాయ
సంబులు చలియింప సముత్తాలకర్ణతాలవాతూలంబుల నూర్ధ్వలోకంబు లుబ్బూఁత
లూఁగ భీఁగనిచలంబున నెదురు నడచిన. ౧౦౫.

మ. ఇరుపై పంబ శరంబు లేసెఁ గపటేభేంద్రంబు నాబాణముల్
కరకాండంబునఁ బుచ్చి వైచికొనఁగా గంట్లక సమస్తాస్త్రముల్

దొరుఁగం డెల్లనిమేనితోడ నొరగెఁ ఘూర్ణిల్లుచుఁ లోకభీ
కరజంఘూనిలభజ్యమానసగవాక్ప్రాతసౌధాకృతిఁ. ౧౦౬.

మ. మహిషుం డప్పుడు జన్యభూమిఁ దనకుం బ్రాపైనబల్వీరు యు
జ్జహరుం జంపినఁ జూచి మండిపడి దోస్తంభంబునం ద్రిప్పి దు
స్సహభంగిఁ గద వైవ దేవి నిశితాస్త్రం బేసినఁ దానిచే
మహిఁ గూలెఁ శకలంబులై గద గరుత్మల్లూనసర్పం బనఁ. ౧౦౭.

మ. అవలీలం బరిమార్తు నంచు వరలబ్ధాభీలచక్రంబు దా
నవుఁ డెత్తె న్వడి నేలఁ గూలె నదియుఁ సర్వేశ్వరీహుంక్రియా
రవనైష్ఠుర్యమహానుభావమునఁ బద్రక్షుఃకుల స్త్రీజన
శ్రవణస్థాపితహేమరత్నమయపత్రభ్రంశసంసూచియై. ౧౦౮.

సీ. ఈరీతిఁ బెనఁగుచో నింద్రారి వైష్ణవికఅకుటంపర చూచి వెఱచి పఱచు
పఱచి వెండియు సిగ్గు పాటించి భీకరవైరిభాక్కృతి దాల్చి చేర వచ్చు
వచ్చి పంచాననవాహనాహోతినిర్భగ్నుఁడై పెక్కురూపములు చూపు
పెక్కురూపములు చూపి ముహూర్తమాత్రంబు పోరాడి మాయమైపోవు మఱియు
దవులఁ బొడకట్టుఁ దన్నంటఁ దఱుమునపరఁ, చేతఁ జిక్కియుఁ జిక్కక చెంగిపోవుఁ
గాని మదిలోన గెలుపాస మానఁ డయ్యె, నెవ్వనికి మాన్పఁగా వచ్చు నెనుపమరులు.

ఆ. ఈగతి వేయివత్సరము లెక్కటిఁ బోరి త్రిలోకమాత చే
తోగతరోషఖేదములతో హరి డిగ్గి త్రిశూలపాణియై
వ్రేగుఁజనుంగవ న్నడుము వీఁగ సతాండవకుండలప్రభా
భోగవిభాసికోమలకపోలయుగంబు చెమర్పఁగా వడిఁ. ౧౧౦.

శా. కంటెల గంటి నటించు నార్చి శతశృంగక్ష్మాధరాగ్రంబునఁ
వెంటాడించి కరాళకీలపటలత్ప్వేళోగ్రయార్చిశ్ఛటా
లుంటాకప్రతిఘూభరారుణదృగాలోకంబు సంధిల్లఁ గా
లంటం ద్రొక్కి లులాయదానవునివక్షోగ్రంబు శూలంబునఁ. ౧౧౧.

కంఠగర్భమణిగణనికరము.

డమరుకసరభసక్షమక్షమసమ విశ్రమము లయి మెరయ సమణీవలయములు
గమకపుఁజనుఁగవ గదలఁగ సమరశ్రమఫలము గలుగ సరగునఁ బొడిచెఁ.

చ. పొడిచియుఁ గోప మాటుక నభోగతదివ్యులు పుష్పవర్షముల్
బడి గొలుపఁ భుజాకలితశాతకృపాణకఠోరధారచే

మెడ మనుమంగ జాలె గిరిగోడ దదగ్రము వానిమోహపుం
బడఁతులగుబ్బలం దొరుఁగుబాష్పపరంపరతోడఁ గూడఁగన్. ౧౧౩.

చ. అతనికళేబరంబున మహాపురుషుం డొకరుండు నిర్గమిం
చి తరణిబింబడంబరవిజిత్వరదివ్యశరీరకాంతిసం
తతులు దిగంతరాళములు దారుకొనంగ విమాన మెక్కి దై
వతపురి కేగె దేవికరవాలమునన్ మృతుఁ డయ్యెఁ గావునన్. ౧౧౪.

చ. అపుడు చతుర్ముఖాదికమఖాశను లందఱు నద్భుతప్రమో
దపులకితాంగులై వరుస దండము వెట్టి నుతింపఁ జొచ్చిర
య్యపరపరాక్రమక్రమము లాగమశాస్త్రపురాణమూలభూ
తుపనిషదర్థగర్భితసముజ్జ్వలవైఖరి మిన్ను ముట్టఁగన్. ౧౧౫.

దండకము. శ్రీమన్మహాదేవి విద్యా యవిద్యా మహాభాగ గంభీర జంభారిముఖ్యామ
రద్రోహివాహార్దివైతేయబాహాంతరస్థాసితస్థూలశూలావహేలాచలత్కింకిణీకంకణా
క్రేంక్రియారావవాచాలితాశాంతరాళా కరాళా మరాళాధిరూఢా విరూపాక్షి
యిజ్యా జగజ్జాలపూజ్యా మహోంకారచాపజ్య సర్వేశ్వరీ శుద్ధసత్వా శివా బుద్ధి
శుద్ధిప్రదా వీతశోకా ధ్రువా సువ్రతస్థా కృతస్థైర్యసిద్ధాంత దుర్దాంతపాపావళీ
ధ్వాంతవిధ్వంసనాహస్కరస్వీయదివ్యాభిధేయా మహామాయ బోధస్వరూపా
సుధాస్రావిణీ భీమసందర్శనా వేదశాస్త్రీవిద్యామహోద్యానపద్యామయూరీ
రయోరీకృతోగ్రాహవారంభశుంభద్దశద్వంద్వదోస్తంభనారాయణీ శాంకరీ కింకరీ
భూతభూతేశ్వరా విశ్వమాతా పరిక్షోభితాంతర్జలా కాళరాత్రీ త్రినేత్రీ సురద్వేషి
తాటంకినీగర్భనిర్భేదిఘంటాపణాత్కారవిశ్వప్రపంచాంతసంభూతహేతూకృతో
చ్ఛ్వాసనిశ్వాసలీలాచమత్కార నైజార్భకీభూతనీరేజగర్భాదిపీతామృతస్తన్య చైతన్య
మూర్తీ నినుం గొల్చుధన్యుల్ గదా లోకసన్మాన్య లాకల్పకీర్తుల్ విభూతారు,
లంభోజనాభుండు మన్నించుభక్తుల్ సముక్తుల్ మహాశక్తి యీతావకస్తోత్ర
మెవ్వారికిఁ బాతమౌ వారికిఁ ఘోరకారాలగచ్ఛృంఖలాబంధముల్ వీడు
మోమోడు భూపాలుఁ డాలంలో వైరిసంఘంబు లోడుఁ విషాంభోనలక్రూరచో
రాదిసంత్రాసముల్ లేవు ధైన్యామయాపద్దశల్ రావు నీవైభవంబుల్ ప్రశంసింప
మాబోంట్లఁ శక్యంబె యీలీల మాపాల నెల్లప్పుడున్ గల్గి రక్షింపు మంచుఁ బున
ర్వందనంబుల్ ఘటింపం బ్రసన్నాస్యయై. ౧౧౬.

క. మెచ్చితి మీకోరినవర। మిచ్చెద నడుగుఁడన దివిజు లీస్తోత్రంబుల్
నిచ్చలుఁ బఠించువారికి। నిచ్చఁ గలుగుకామితంబు లిష్టని పలుకన్. ౧౧౭.

క. అంగీకరించి విష్ణువి। గంగాధరముఖ్యసురనికాయంబుల నం
పెం గడువేడుకఁ దా శత।శృంగనగోత్తుంగశృంగసీమన నిలిచెఁ. ౧౧౮.

గీ. వార్ధిరశన రెండవది యైనయీశకి। సంభవంబు వినిన సజ్జనులకు
నబ్బు నిక్క మపునరావృత్తిశాశ్వత। బ్రహ్మలోకసౌఖ్యపదవిభూతి. ౧౧౯

చ. వినుమిఁక నీలశైలపనవీధికిఁ బోయినరాద్రి విశ్వపా
లన మొనరింతు నే ననుతలంపునఁ బంచహుతాశిమధ్యసీ
మ నిలిచి యోగనిశ్చలసమాధిఁ దపం బొనరించె హాల్లకం
బునడుమ నున్న సీధురసమోచిమదాళినిభంగి నత్తలిన్. ౧౨౦.

సీ. అబ్ధిమధ్యమున రక్తాక్షకం బనుపట్టణము రాజధానిగా నమితకోటి
దానవసేనలు తన్నుఁ గొల్వఁగ నున్నవనరహాసనలబ్ధవరుఁడు రవరుఁడు
నా నొక్కదైత్యుండు నముచిపాకపులోమబలుల మించిన భుజాబలముకలిమి
గర్వించి సర్వసుపర్వసామ్రాజ్యంబు నైకొంమ నని దండు గదలఁ దలఁచి
ఘుమఘుమారంభసంరంభఘూర్ణమాన। కలిలసలిలంబుతో వార్ధికడల వెడల
కాద్రవేయులకన్నులు గాతుకలఁగ। భీకరజయానకము చఱపించుటయును.

వ. మహాహవసన్నాహసముత్సాహంబున వాహినీసమూహంబు లంభోధిగర్భంబు నిర్భ
రగతి వెడలునప్పుడు వెండిచిప్పలజోళ్ళతోడిపదాతులు తిమింగిలంబులభంగి
నింగికిం జొకలించిరి యింతకాలంబునకుం దమపగ సాధింప దిక్కు గలిగె నని
రక్కసులఁ గూడి వజ్రపాణిమీఁద వచ్చు నెక్కలతోడికొండలరీతి సచామర
శుండాలంబులు గగనమండలి కెగసె నురుగులతోడితరంగంబులకరణి సఫేనముఖ
తురంగఘట్టంబులు మిన్నుముట్టె దినముఖోదయదినకరస్యందనంబు నాందోళిత
ధ్వజపటధాశిధళ్యమిషంబునం బరిహసించునరదంబు లంబరంబునకు లంఘించె
నిర్విధంబునం గటాక్షితప్రతిపక్షలక్ష్యంబు లైనమహారథలక్షులును శతకోటి
జిత్వరంబు లైనకరిఘటాకోటులును గంభీరహేషావధీరితశంఖంబు లైనహయశం
ఖంబులును వీరలక్ష్మీనివాసపద్మంబు లైనసుభటపద్మంబులుం గలదండనాయకు లనే
కులు గొల్వ నసురవరుం డగ్గురురుండు సముద్రంబు వెడలి నిర్విఘ్నపరాక్రమంబున
దాడివెట్టినం గని దేవతలు గోపించి యెదిరించి కవిసి రప్పు డిరువాగు రణలక్ష్మి
డోల ననుకరించె నింద్రాదినిర్జరు లసురశరఝర్జరితాంగులై వెఱచి పఱచువారు
ముందట నీలగిరిశృంగంబునఁ బంచాగ్నిమధ్యంబున నిలిచి యెలమాఱిచిగురుజొం
పంబులోనికోయిలవిధంబున విద్రుమకుడుంగంబునడిమితమాలవల్లికపగిది సంధ్యా
రాగాంతరాళంబునం గనుపట్టుమేఘురేఖసరణి నరుణకమలవనాభ్యంతరంబు
మున్న నీటోత్పలినితెఱంగున రుద్రదానవవధోచితక్రోధరసపరివృతం బైనతమొ

ణంబుభంగి నప్రయాసంబునం దపంబు సలుపు చున్న కాళరాత్ర్యభిధానయు
సంహారకారిణియు నగురుద్రశక్తిం గని దగదొట్టినయెలుంగులతోడ నోజగన్నాత
ధాతవరంబునం గ్రొవ్వి యయం డనుదానవుండు మమ్ము సమరంబునం బరాజితులం
జేసి వాఁడె వెన్నాడి వచ్చుచున్నాఁడు వానిబారిం బడకుండ రక్షింపు మని మొఱ
వెట్టిన నద్దేవి వెడలయెలుంగున వెఱవకుండు వెఱవకుం డని పలుకుచు నట్టహాసంబు
చేసినం దదాననగహ్వారంబున. ౧౩౮.

క. ఉతమెడుకాదంబినిలోఁ। గఱకుఁబిడుగుగములు వెడలుగతిఁ గైదువు ల
న్నెఱుఁగులతో నుదయించిరి। జొఱజొఱ మిడుగుఱులు రాలుచూపులశక్తుల్. ౧౩౯.

ఉ. వార లసంఖ్యకోటు లనివారితవిక్రమలీల వాలి పా
థోరుహగర్భసర్గము వధూమయ మయ్యె ననంగ నిండి దే
వారిచమూసమూహముల నాజి బడల్పడఁ గొట్టి నెత్తురుల్
వారలు వట్టి రప్పుడు బలక్షయ మైన యయుండు దెంపునఁ. ౧౪౦.

క. హరిహయముఖసురసేనా।పరివృత మగురుద్రశక్తిపరివారము పై
సరభసగౌరవమాయా।కరసమ్మోహనమహోగ్రుగం బేయుటయుఁ. ౧౪౧.

సీ. సవ్యాపసవ్యముల్ శరము లేయుట మాని నెఱఁకులు విఱుగంగ నిలుగువారు
చటులతరాట్టహాసములు చేయుట మాని బెట్టుగా గుఱుకలు పెట్టువారు
శత్రులఁ దలయూఁచి జంకించుటలు మాని కూర్కుపాటులఁ దూఁగి కూలువారు
సింహనాదంబులు చెలఁగి చేయుట మాని ముంచుతండ్రుల నావలించువారు
నై మహేంద్రాదిసురలు దైత్యాధినాథ।మాయ జోకొట్టె నన నిద్రవోయి కలవ
రింతు రిదె వచ్చె యయఁ డని కొంతతడవు। కొంతదడ వాదమఱచి నిద్రింతు రప్రుడు.

మ. కఠినశ్వేళలతోడ రౌద్రి జయశంఖం బొత్తినఁ జన్యభూ
లుతదింద్రాదికదేవతాపరివృఢుల్ మోహవ్యథాతత్తఁ
హతసంప్రాప్తనివేపులై జయజయవ్యాహారముల్ సల్పఁగా
శత నద్దానవుఁ జంపె శాంభవి భుజస్తంభప్రతిశూలంబునఁ. ౧౪౨.

క. ఆవేళ రౌద్రిశూలము। త్రావినదైతేయశోణితము ఘన మైనం
దా వాంతి చేసెనో యన।గా విగళద్రక్తయుతముఖంబుల నొప్పెఁ. ౧౪౩.

గీ. రుధనిచ్ఛర్మంబు ముండంబు సరభసముగ। రెండుగాఁ జేసి రౌద్రి చాముండి యనెడు
నామధేయంబు వహియించె నాఁడు మొదలు। సకలమంత్రాగమౌఘప్రశస్తముగను.

సీ. అప్పుడు దైత్యరణాయాసభిన్నులై శాంభవిఁ బరివారశక్తు లెల్ల
నాకలి దీఱి మా కాహార మిడు మన్న మానసంబున వగ గానలేక

తననాథు మ్రనిఁ బలఁపఁవచ్చినఁ జూచి దేవ యీపరివారదేవతలకు
భుక్తికిఁ ద్రోవ చూపు మటన్న వారిలోఁ గొందఱితోడ నాయిందుధరుఁడు
నూత్నగృహములఁ దోఁటల నూతులం దటాకములఁ జేలఁ జెట్లఁ బంటల వసించి
ప్రజలు వానికిఁ బెట్టెడుబలులవలనఁ। దృప్తిఁ బొందుఁడు మీరని తెలిపి మఱియు.

సీ. పరవధూటులమైలపరిధానములు గట్టుచూలాంద్రఁ గొందఱు సోఁకఁ డనియు
యంత్రమంత్రౌషధాద్యముల రక్షిత గానిబాలెంతఁ గొందఱు పట్టుఁ డనియు
నెప్పుడుఁ గలహించి యేడ్చుచుండెడుశత్రీలఁ గొందఱు ప్రవేశింపుఁ డనియు
నెడరైనచోటున నేమఱుపాటుగా శిశువులఁ గొందఱు చెందుఁ డనియు
కోరి నిలువుండు ప్రకటింటఁ గొంద ఱనియు। నందఱికి నన్నిగతుల నాహారవిధులు
పంచిపెట్టి రణక్షోణిఁ బడినరుననిఁ। గాంచి తనశక్తిమహిమ మతించఁ దొడఁగె.

మాత్రాసమకతాళము. జయజయ చాముండి వికరాళి మహాకాళి శివే సిద్ధ్యే వేద్యే భీ
మాక్షి మహామాయి క్షుత్పిపాసే కాళికరాళి శవయానస్థేప్రేతాసనభేదివిభీషణే భూత
భయంకరి సకలక్షేమంకరి సర్వహితే బాలే నృత్తగీతవాద్యవిలోలే కాలాపహారిణి
క్షాంతే కాంతే సర్వదేవతారాధ్యే భోధ్యే కాళరాత్రి మహితాభ్యుదయే భూతాప
హారిణి జయే పాశాంకుశహస్తే జ్వాలాముఖి ఘనశ్యామే తీక్ష్ణదంష్ట్రికే ఫాలలోచనే
త్రిశిఖముఖదళితరుధిరదనుజతనుజననసమయసముదితఖచరకరగళితసురవిటపికుసుమ
విసరపరిమిళితరుధిరమధురమధురసరసనసమదనటనపరిజనే పటుమహిమజనే.౧౩త్రి.

క. అని వినుతించిన శాంభవి। విని మెచ్చి త్రినేత్ర వరము వేఁడుము నా నే
జనుఁ డీభవదీయస్తుతి। వినుఁ జదువును వాని కిమ్ము వివిధేప్సితముల్ ౧౩౩.

గీ. ఇదియ నే వేఁడువర మని యిందుశేఖరుఁడు తిరోహితుం డయ్యె నారుద్రశక్తి
బ్రహ్మశక్రముఖామరప్రతతి ననిపి। జగము లేలుచునుండె నచ్చటనె తాను. ౧౩౪.

వ. తమోగుణప్రధానయుం బరాపరాభిధానయు సంహారకారణియు నగురుద్రశక్తికి
నవకోటిభేదంబులు గలవు రజోగుణప్రధానయు లోకస్థితికారిణియు నగువిష్ణుశక్తి
కిం బదునెనిమిదికోట్లు భేదంబులు గలవు సత్త్వగుణప్రధానయుఁ బరాభిధానయు
సృష్టికారిణియు నగుబ్రహ్మశక్తికి లెక్కింపరానిభేదంబులు గలవు వీరికి నిందఱికిని
నిన్నిరూపంబులం బతియై యద్రుండు రమింపుమండు వీరి నారాధించుమాంత్రికులు
రుద్రునికి నమ్మినభక్తులు బ్రాహ్మియు వైష్ణవియు కౌమారియు ననం బరఁగినయీత్రి
కల నవసిద్ధాంతగామినియై త్రిశక్తిసామంబులును సర్వవేదాంతగామినియై జ్ఞానక్రియా
శక్తిసామంబులును వహించు లోకోపకారంబుగాఁ బరమపురుషుండు మూఁడుమూ
ర్తులు దాల్చినయట్లు యేకస్వరూప యగునిమ్మహాశక్తియు మూర్త్రితయంబు వహించె
నింతియె కాని భేదంబు లేదు మహారహస్యంబుగ నీదేవీమాహాత్మ్యం బబ్జముఁ గాని

నవమిం గాని చతుర్దశిం గానికృతోపవాసుండై పఠియించి నృపాలుండు సంవత్సరం బులోపల లబ్ధరాజ్యుం డగు నేతదుపాఖ్యానంబు వినినవారికి సకలకామితంబులు ఫలియించు నది వ్రాసినపుస్తకంబు పూజించువారిగృహంబున ధనకనకవస్తువా హనసమృద్ధియుం బుత్రపౌత్రాభివృద్ధియుం గలుగు నగ్నిచోరాదిబాధలు లే వని హరాహదేవుండు చెప్పిన విని ధరిత్రీహరిణనేత్ర తయవాతివృత్తాంతం బానతిమ్మని విన్నవించిన. ౧౩౫.

మ. భవదీయోరుభుజావినిర్ధృతమహాభారవ్యపాయోచితో
ద్భవనిశ్వాసవితర్కదాయకగుహోద్యద్వాత గోత్రాదిమ
స్తవినిక్షిప్తసమస్తదిగ్భుజయస్తంభోరు తుళ్వోన్నవా
యవతంసా పరిషద్విరంసకవిసంఖ్యావత్పిశంభావుకా. ౧౩౬.

క. ధరణినుత దేవకీపుర।వరనిలయశ్రీగిరీశవరసంపన్నే
శ్వరవిభుతనయా సాభువ। నరసింహనృపాలదండనాయకతిలకా. ౧౩౭.

శిఖరిణి. వరాసేవాహేవాకిజనధరణీవాసవగవీ
కరాలోకాలోకాగ్రవిధుమణి రాకాశశియశో
భరా చూపాటోపార్జితబహుయశోపాయనపరం
పరా రంభాపుంభావసుఖరిపుసంభారవినుతా. ౧౩౮.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినం
నంది సింగయామాత్యపుత్ర మల్లమనీపిమల్ల మలయమారుతాభి
ధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ
ప్రణీతం బైనశ్రీకరాహపురాణం బనుమహా
ప్రబంధంబునం దేకాదశాశ్వాసము.

శ్రీ

వ రా హ పు రా ణ ము.

ద్వాదశాశ్వాసము.

ఉ. శ్రీకారసద్భక్తకర్ణ! స్వీకృతకవితాప్రవాహసితఫేనగుణ
చ్ఛాకారమౌక్తికస్వ! చ్ఛాకల్పా యీశ్వరక్షమాధిపునరసా. ౧.

వ. అవధరింపు మవ్వరాహదేవుండు పృథివి కిట్లనియె నట్లు రుద్రమహిమోద్యోతకం బైనశక్తిత్రయచరిత్రంబు చెప్పితి నింక సకలపాతకనివారణకారణప్రభావం బైన రుద్రవ్రతావిర్భావంబు చెప్పెద మున్న మాండవస్పృష్టిసమయంబున నలువ తన వలన జన్మించినపింగళాక్షుండును నీలలోహితుండును నైనరుద్రునిం జూచి మీరు సావేశంబున నిజస్కంధదేశంబున నిలిపి కపాలిరుద్రనగ్న కేదారసువ్రతాదికంబు లైనభవిష్యన్నామంబులు గలుగునానాధర్వణమంత్రంబులచేత నైదవ ముఖంబునఁ బ్రహసించి జగద్రక్షణంబు గావింపు మనిన నీలలోహితుండు తన్ను ననుచితం బైనకపాలివ్రామంబునం బిలిచినకతంబున. ౨.

క. కలుషించి విరించిభుజ! న్ములు ద్రొక్కి తదూర్ధ్వశిరము ఫుడికెఁ గరయుహాం
చలమునఁ దరుశాఖలపై! నిలిచి ఫలము చిదుమురీతి నిర్భ్రణవృత్తిఁ. ౩.

క. నిష్ఠురహారవామకరాం! గుష్ఠనఖవిలూనమస్తకుం డైనసుర
జ్యేష్ఠుని నప్పుడు చూచి గ! రిష్టాద్భుతభయములఁ మరీచిప్రభృతుల్. ౪.

క. తనువున గళీమున మస్తక! మున భీకరభిన్నవర్ణములు గలయందుం
గని యెఱుఁగనివిపరీతపు! దనయునిజన్మంబు తండ్రితలపైఁ వచ్చెఁ. ౫.

మ. అని భాషింపఁగ స్రష్ట శిష్టచతురాస్యం బైనదేహంబుతో
ననిలక్రూరనిపాతభగ్నశిఖరంబై నాల్గుగంబాలతో
డసి కన్పెట్టిడుపైఁడిమేడవలె నుండం దత్పయోజాతగ
ర్భునిమూర్ధంబును సంతతక్షురదసృక్పూరాతిఘోరాకృతిఁ. ౬.

చ. హరునఱచేతిలోఁ మొలచినట్లు దృఢంబుగ నంటి నిల్చె ని
ర్భరగతి నాహరుండు తనపాణి విదల్చి నులిం గదల్చెఁ ద
చ్ఛిరసిజముల్ కుదించి తివిచెఁ జరణంబునఁ జుట్టి పట్టి ని
ష్ఠురగతి మేదినీస్థలిఁ బటుక్కు ఘటుక్కునఁ గొట్టి నప్పుడుఁ. ౭.

గీ. ఊడి పడ కున్నఁ జూచి పయోజభవుని తోడ నోపరమాత్మ యిందులకు నింక
నేమి చేయుదు నీపాప మేకతమునఁ దొలఁగుఁ జెప్పు మటన్న రుద్రునకు నజుఁడు.

మ. క్షితిఁ బండ్రెండుసమల్ చరింపు హిమరోచిర్బింబ కాపాలిక
వ్రత మాచారయుతంబుగా నది జగత్ప్రఖ్యాతమై సాఁగు దు
ష్కృతము న్నీకుఁ దొలంగు నన్న హరుఁ డేగెఁ వే మహేంద్రాద్రికిఁ
భ్రతచింతామణికల్పకాద్యములచే హేమాద్రికిఁ మాద్రికిఁ. ౯.

క. అచ్చోటఁ బరశురాముఁడు, పుచ్చినగతి నజునిశిరము పునుక నడిమికిఁ
బుచ్చె వలచేతినఖమున, వ్రచ్చి యెడమచేత సగము వ్రక్కఁ నిలువఁగాఁ. ౧౦.

క. అనిఁ దనదివ్రక్కఁ తునుకలుఁగా మొత్తి జటాంతరములఁ గట్టి తదంత
స్స్రవ మణితోడ విద్యుద్ధామశిరోజముల జన్నిదంబులు చేసెఁ. ౧౧.

సీ. ఇట్లు కాపాలికాకృతి ధరియించి సప్తద్వీపవసుధరాస్థలములోనఁ
గలుగుతీర్థము లెల్లఁ గలయంగఁ దిరుగ సంకల్పించి మొదల సాగరజలమున
స్నానంబు చేసి గంగానదిఁ గ్రుంకి సరస్వతీయమునాశరావతీక
వేరకన్యాకృష్ణవేణీవితస్తాదినానానదుల మజ్జనంబు సలిపి
రుద్రకాననకేదారభద్రవటము లాదిగాఁ గల సకలపుణ్యస్థలములు
ద్రొక్కి చూచి గయకుఁ బోయి రుద్రపాదములయథావిధిపిత్పిండములుఘటించి.

ఉ. అచ్చటు వాసి వేగమున నాఅవయేటి ధరిత్రిఁ గ్రుమ్మరఁ
బచ్చనివింటివానిరిపుపచ్చడముఁ రశనాకపాలముఁ
గచ్చడముం దొలంగె నది గైకొన కెప్పటియట్ల తీర్థముల్
నిచ్చలుఁ జొచ్చి చొచ్చి పలునీళ్ళ మునుంగఁగ నెన్నిదేండ్లకుఁ. ౧౩.

క. అంటలు గట్టుమ నొకటియు, గెంటక తల బోడి గాఁగఁ గేశము లూడఁ
మింటికి నెగసెడిరవిపై, నొంటక చనుసైంహికేయు నుగ్రతఁ గూడెఁ. ౧౪.

క. అంతటఁ ద్రిలోచనుఁడు హిమవంతంబునఁ దిరుగుచో నవమసమఁ జలి మే
నెంతయును బగిలి మదవద్దంతావళబిందుబాభుతాయుత మయ్యెఁ. ౧౫.

క. వెండియుఁ జతురంతమహీ, మండలమధ్యస్థతీర్థమజ్జనరతిఁ
ద్రుండు చరియించె మఱి పం, డ్రెండవసంవత్సరంబు నిండెమువేఁ. ౧౬.

సీ. డుంఠిబృంహితరవాటోపంబె కాని సంవర్తధారాధరధ్వనులు లేవు
కదళికావనవాటిఁ గదలుగాడ్పులె కాని ప్రళయప్రభంజనారభటి లేదు
గోపురసౌవర్ణకుంభకాంతులె కాని తీవ్రక్షయాదిత్యదీప్తి లేదు
విశ్వేశమజ్జనవిమలవాఃపూరంబె కాని కల్పోదకంబు లేదు
క్రోశపంచకపరిమితక్షోణికలిత! మైనయేపట్టణంబున నట్టికాశి
కరిగి గంగానదీస్నాన మాచరింప! హరునిచేనుండి మహిఁజాఁబె నజానిపునుక.౧౭.

క. కమలజుశిర మ్మొక్కెవడిఁ, దెమలి మహిం బడినవేళఁ ద్రినయనహస్తం
బమరె నపేతమరాళా, క్రమణం బగువికచరక్తకమలముభంగిన్. ౧౮.

క. ఈనిఖిలంబునఁ గలిగిన, ప్రాణులపాతకము సంస్మరణమాత్రమునన్
మానుషమలహరుచరితము, మానిపె నీవారణాసిమహిమం బసదే. ౧౯.

చ. అని సవిధస్థితుల్ పొగడి రప్పుడు బ్రహ్మ సమస్తదేవతల్
దను గొలువంగ వచ్చి హిమధామశిఖామణిఁ జూచి ఫాలలో
చన భవదీయహస్తమున జాఱెఁ గపాలము లోకముల్ నుతిం
ప నిచటఁ దాల్చు నీస్థలి కపాలవిమోచనతీర్థనామమున్.

వ. మఱియు వినుము మొదల నీవు కపాలపాణివై సకౌపీనంబుగా వసుంధరం బరిభ్ర
మించుట మహావ్రతం బనం బరఁగు నావెనుక నగ్నత వహించి తిరుగుట నగ్న
కాపాలికం బనం బరఁగు నందుపిదప బభ్రుత వహించుట బభ్రుకపాలికం బనం
బరఁగు నిప్పుడు గంగానదీస్నానంబున దేహశుద్ధి వహించుట శుద్ధశైవం
బనం బరఁగు బ్రహ్మహత్యకు మునుపు నీలత్వసహితుండ వగుట కైదారవ్రతం బనం
బరఁగు సకలపాపక్షయకరంబు లైనయేతన్మహావ్రతంబులకుఁ దగినశాస్త్రంబులు
మత్పురోగము లయినవేల్పుగములకు భావికాలంబున నుపదేశించి సకలలోకాచరణ
యోగ్యంబులు చేయు మని పలికి బహువిధంబులం బ్రస్తుతించి విరించి నిజలోకం
బునకుం జనియెఁ రుద్రుండును మహేంద్రాదిబృందారకులు జయజయాలాపకోలా
హలంబులతో నుభయపార్శ్వంబుల సేవింప భావింప గోచరంబుగాని మహిమం
బున రజతాచలంబునకు విజయం చేసి చరాచరంబు లేలు చుండె మేదినీ వేదరహ
స్యం బైనయీరుద్రమాహాత్మ్యంబు చెప్పితి నింక నేమి వినవలతు వడుగు మనిన.

మ. అవనీకామిని ఫాలభాగమున హస్తాంభోజముల్ చేర్చి ది
వ్యవరాహాధిపుఁ జూచి దేవ మును దుర్వాసోమునిస్వామిచే
వివిధశ్రీశమహత్త్వముల్ విని హిమోర్వీభృద్వరాభ్యర్థపు
ణ్యవని న్నిల్చిననాఁటిసత్యతపుఁ డే మయ్యెం గృపం జెప్పవే. ౨౨.

సీ. నాఁపుడు నాకుహనావరాహుండు కాశ్యపికి నిట్లనియె నాసత్యతపుఁడు
భృగువంశజుం డైనపృథ్వీసురుండు యౌవనవేళఁ బ్రాప్తదుర్వ్యాసనుఁ డగుచు
జారుఁడై నిజకులాచారం బుడిగి పాపపరత వర్తించుచు నరుణిమాని
కారుణ్యసంపదఁ గలిగినవిజ్ఞాన మెట్టిగి దుర్వాసోమునీంద్రువలన
హరిచరిత్రంబు విని తుషారాద్రియుత్తరమునకును బోయి పుష్పభద్రాతరంగి
నీతటమ్మునఁ జిత్రశిలాతలమున, భద్రనామకవటపాదపంబునీడ. ౨౩.

క. కడునియతిఁ దపము చేయుచు, నడపికి నొకదినమునందు నరిగి సమిత్తుల్
గొడవంటఁ గోయునురవడిఁ, దడఁబడి తనవామహస్తతర్జని దెగినఁ. ౨౪.

గీ. కైకొనక సమిధలు తొంటికరణిఁ గోయు,చుండె ఖండితతర్జనిగుండ నెత్తు
రెముక మొదలుగ లేదయ్యె నించు కైన, భూతియె వెడలె నౌర తపోవిభూతి.

క. నేలఁ బడియున్నతునుకయు, వ్రేలం దనుదానె తొంటిక్రియ నంటె నతం
డాలోన హోమసమిధలు, చాలం గోసికొని పర్ణశాలకు వచ్చెఁ. ౨౬.

చ. ఇర వగునట్టిభద్రవటవృక్షముకొమ్మలనూఁద నున్నకి
న్నరమిథునంబు నెమ్మనమునఁ గడువిస్మయ మందుచుఁ మునీ
శ్వరుమహిమంబు గన్గొని దివంబున కేగి సమస్తదేవతా
పరివృతుఁ డైనయింద్రునిసభాభవనంబున నుండ నత్తఱిఁ. ౨౭.

క. బలభేది క్రొలువువారల, గలయం బరికించి మీరు గనినవినిస్క్రో
త్తలు చెప్పుఁ డనిన వినతాం, జలియై కిన్నరయుగంబు సవినయఫణితిఁ. ౨౮.

గీ. సత్యతపునివ్రేలు సమిధలతోఁ గూడఁ, దెగినవిధము భస్మ మెగయువిధము
ధరణిఁ బడ్డతునుక తనుదానె కీళ్కొన్నవిధముఁ దెలియ విన్నవించుటయును.

ఉ. ఇంద్రుఁడు విస్మయంబున నుపేంద్రునితో నిది చూడ నామదిఁ
సాంద్రకుతూహలంబు కొనసాగుచు నున్నది పోయివత్త మ
న్నం ద్రిజగద్విభుండును ఘనాఘనగర్జితఘుష్ణుకంబుతోఁ
జంద్రకళావినిర్మలవిశంకటదంష్ట్రలతోఁ వరాహమై. ౩౦.

సీ. తనదేహవిస్తారమున ముజ్జగము నైన నాక్రమింపదె యీమహాకలంబు
తనలావుకలిమి గోత్రమహీధరము లైన లీల నెత్తదె యీకరాళఘోణి
తనభయంకరమూర్తిఁ బెనురక్కసుల నైన వెఱపించుకొనదె యీవికటదంష్ట్రి
తనపాదహతి ఫణీంద్రఫణభాగము లైన నలియఁ ద్రొక్కద యీమదాంధపోత్రి
యసద్భళం బగుతనగతి నొసలఁ గన్న, గలుగునంతటిబలుఁ వేఁటకానిసార
మేయముల కైనఁ బట్టీక మీటు మిగిలి,చనదె యీఘోరభూదార మనఁగ నపుడు.

మహాస్రగ్ధర. తటీయద్వేశంతముల్ మస్తలనమలుచుఁబోతర్పిఁబునంధాత్రిగ్రొచ్చుక్
మెఱుఁగారుంగోఱఁ జిమ్ముక మిడుఁగఱు లెగయుక మేదినీభృద్భృపత్తుల్
కుఱుమట్టుం బైనతోఁక గొని విసరు వెసం గూలఁగా సాలపఙ్క్తుల్
పఱచుక దాటించు దౌడల్ పయికొను సెలయుక బల్లఱుం గల్లు వెట్టుక. 31.

క. ఈరీతిఁ గపటధరణీ।దారము చనుదెంచి సత్యతపోనాశ్రమముక
జేరి పొద సొచ్చెఁ దన్మని। కారుణ్యముతోడఁ దన్నుఁ గనుఁగొనుచుండక. 33.

క. ఆవేళక సురవల్లభుండు మృగయుండై వెంబడిక రోయుచుక
దా వింటం దెగగొన్నకోల గరికర్ణవ్యస్తపించంబు సం
భావింపం గుఱుబోడజుంజురు చలింప న్వచ్చి తన్మోనితో
దేవా యిచ్చటి కేటువడ్డకిటి యేతెంచె న్నిరీక్షించితే. 3౪.

క. బడలితి నెంతయు నేనుం। బడుచులు నేఁ డెల్ల వెళ్ళఁ బడుదుము దానం
బొడగంటివేని నీకుం। గడుపుణ్యము చూపు మనినఁ గరుణాపరతక. 3౫.

గీ. పందియును వచ్చె నిచటికిఁ బ్రాణభీతిఁ। బొంది శరఘాతవేదనఁ బొంది తూలి
యెఱుకు నాఁకలిగొన్నవాఁ డేమి సేతు। ననుచు డోలాయమానుఁడై మనసులోన. 3౬.

క. ఒక వెరవు దోఁచుటయు లు।బ్ధక విను కనునేత్రములకుఁ బలుకంగా నా
లుక లేదు మఱి పలుకుజి।హ్వాకుఁ జూడఁగ లేవు కన్ను లన హరిశ్రేష్ఠుల్. 3౭.

తరళ. అతనిసత్యము సర్వజీవదయాపరత్వము మెచ్చి దం
ష్ట్రితయు భీషణభిల్లభావము డించి చక్రము వజ్రముం
బతగవాహము దంతియానము పద్మనిర్మలనేత్రముల్
శతదశేక్షణముల్ వెలుంగ నిజాలరూపులు చూపుచుక. 3౮.

మ. మునికంఠీరవ మెచ్చినారము వరంబుల్ వేఁడు మన్నం జనా
ర్దన సంక్రందన మీర లిచ్చటను బ్రత్యక్షత్వముక బొందిన
చ్చినకంటెఁ స్వర మింక నొండు గలదే చింతింప నట్లైన నే
జను లేతత్కథ సర్వకాలముల సంక్లాఘింతు రవ్వారికిక. 3౯.

క. నెలనాళ్ళలోనఁ జేసిన। కలుషము దొలఁగంగ వరము గరుణింపుఁడీ నా
కిలలో జీవన్ముక్తియుఁ। గలుగఁగఁ జేయుఁ డన నట్లు కాకని వాసుక. ౪౦.

స్రగ్ధర. అంతర్ధిం బొంది రాసత్యతపఃడచట బ్రహ్మశ్వాసంయుక్తికో న
త్యంతశ్రేష్ఠశక్తి దపము సలుపఁజోఁ కద్దుసామి తాసో
హంతోద్దీప్తప్రభావుం డరుణిమునివరుం డబ్ధిలోపరీతా
నంతక దీర్ఘంబు లాడ న్వలసి తిరుగుచు న్వచ్చి శీతాద్రిచెంతక. ౪౧.

సీ. దీనిపండులతేనెసోనలు గూడియో మాధవశయ్యాబ్ధి మధుర మయ్యె
నీరంధ్ర మగుదీనినీడనె పెరిగియో మలయజద్రుమవాటి పలుక బాయ
దళ మైనదీనియూడలు దూటిపో నోపకో యినుడపరాబ్ధి గ్రుంకు నెపుడు
నుఱుతలు మొగడలు గఱవంగ దీనిపా ల్దోరిగియో తెలు పయ్యె హరునిశైల
మనగ నాలుగుదిక్కులు నసలు గొనలు, బాతి విస్మయకరలీల బ్రబలినట్టి
వీపులశాఖలు గలిగినవిహారదబ్జభవరథమరాళవరటము భద్రవటము. ర్త.

వ. కదిసి విశంకటకోటరకటీరంబుల దాగురుచ్చు లాడుకిన్నరకన్యకలమోహ
నంబు లగుతమకంబులు నేర్చుకొనెడుచిలుకలయెలుంగులు ప్రతిధ్వనులజాడ మొ
రయ నాడకాడికు నీడలం గుంపుగూడి పాడుగంధర్వబాలికల బ్రాసులం దూచు
బంగారుప్రతిమలవిధంబున నూడలం బెనచినయుయ్యాలల నొయ్యొయ్యన తూగు
యాక్షయువతుల నిజమధురాధరంబులం దత్ఫలంబులం గల్గునారుణ్యంబులతార
తమ్యంబుల నొండొరుల నడుగుఖచరకుమారికలం జూచి విస్మయపడుచు శేష
సుకీముఖ్యమహానాగంబుల ముళ్ళువేసి చుట్టినం గాని దీనిమొదలివలము కొలవెట్ట
రాదు త్రివిక్రమదేవుండు చక్కనిక్కచూచినం గాని దీనికొనగొమ్మలు గానరావు
మహాతాండవంబు సలుపుకుండళికుండలుండు సోచినసముద్దండబాహామండలం
బు గాని తక్కినవి దీనివిస్తృతశాఖానికాయంబులకు సరిగావు దీనిప్రతిబింబంబు
చూచి సునీ లోకులు చందురునందు మట్టి గల దందురు దీనివిశాలపలాశంబులు
చూచె నే నాదినారాయణుండు నిరంతరంబు బాలకత్వంబు వహించి పవ్వడింప
వేడుక పడు దీనిదండ నధివసియించి శిష్యులకు నుపనిషద్రహస్యంబులు వక్కా
ణించుచు సంయములు దక్షిణామూర్తి ననుకరించుచున్నవారు పాతాళంబునకు
దిగినదీనిమూలంబులు దిగ్గజాలానలీల వహించుచున్నవి హిమవన్నగంబు దీనిక్రిందఁ
నెండకన్ను నీడకన్ను నెఱుంగక నెమ్మది నున్నముక్తికన్యక విహరించుచంద్ర
కాంతపుటరంగుతెఱంగున నున్నది గదా యని బహుభంగులం బ్రశంసించుచు
నెదుటఁ బ్రత్రశిలాతలంబున బ్రహ్మవర్చసం బొలుకులువాఱ నతినియతిం దపంబు
సలుపుచున్న సత్యతపునిఁ గని తాను మున్ను దేవికాతటంబున మాశకటంభక్షియ
యనుమంత్రం బుపదేశించిన శబరుండు తపోమహత్త్వంబునఁ గల్మషంబులఁ దొఱఁగి
జీవన్ముక్తుం డగుట యెఱింగి సంతసించుచు నతనిచేత నభ్యుద్ధానప్రణామార్ఘ్యపా
ద్యగోదానాదిపూజలు వడసి కుశాసనాసీనుండై. ర3.

సీ. తనశిష్యువదనంబు తప్పక వీక్షించి మామీఁదిభక్తిసంపత్తి యెపుడు
వదలక నాస్థితత్వంగురోఁపర మనుతెలివి నీవు దపంబు సలుప యాద్య

శీభావనాయత్రసిద్ధిర్భవతి తాదృశీ యనువాక్యంబు సిద్ధ మయ్యె
నిట్టినీదృష్టభక్తి యెఱుఁగక నాఁటికి నేటిదో యొకపాటిమాట చెప్పి
నార మింతియ కుండమంటపవిధాన, సాంగపద్ధతి దీక్ష చేయంగ లేదు
తత్ప్రికారంబు విను సావధానబుద్ధి, నెవ్వరికి నైన నుపదేశ మియ్యరాదు. ౪౪.

క. ఒకయేఁడు జాతికౌచాదికములు శోధించి భక్తి దృఢ మాట యెటిం
గి కరుణ భూసురన్పవైశ్యకులుల కుపదేశ మిచ్చు టర్హం బగుటఁ. ౪౫.

సీ. శిష్యుండు వత్సరసేవచే సంతుష్టుఁ డైనదేశికునిపాదాబ్జములకు
ప్రొక్కి నా కైహికాముష్మికసౌఖ్యప్రదాయిమంత్రముఁ గృపచేయ వలయు
ననిపల్క దేశికుండును నర్పడము మూచి కార్తికశుక్లపక్షమున ద్వాద
శిదినంబునను బ్రసిద్ధలగ్నంబున హరిమందిరంబులో నలికి ప్రుగ్గు
మొదలుగాఁ గలశ్యాంగారములు రచించి, యష్టదళ మైన నవనాభ మైన పీఠ
కార మైన లిఖించి తదంతరమున, విష్ణుదేవుని శాస్త్రోక్తవిధి యజించి. ౪౬.

చ. కనుఁగవ ధౌతవస్త్రములు గట్టినశిష్యులఁ బుష్పహస్తులం
దననికటంబున న్నిలిపి ద్రవ్యము లంటినకీడు మేలునఁ
గని మఱి మంత్ర మీవలయుఁ గావున నీవును నట్ల చేయు మం
చు నరుణిమౌని సూన్నతవచోనిధి సత్యతపోమునీశ్వరుఁ. ౪౭.

క. పలికిన నాతఁడు విహితాంజలియై గురునాథ యిమ్ము శాస్త్రోక్తవిధం
బుల నుపదేశము నాకన, ఫలకుసుమసమేతమంటపమున నరుణియుఁ. ౪౮.

వ. సత్యతపోమునికి శాస్త్రోక్తప్రకారంబున శ్రీమదష్టాక్షరీమంత్రం బుపదేశించి మహా
నుభావా తొల్లియు నీవు కృతార్థుండవు విశేషించియు నిప్పుడు దీక్షామంటప
మధ్యంబున ధౌతవస్త్రపరిచ్ఛన్నలోచనుండవై శుభద్రవ్యసంస్పర్శనంబు గావిం
చితివి గావున నీ దపస్సిద్ధుండవై బ్రహ్మభూయంబు నిదె పొందెదవు మన కిద్దఱికు
విష్ణుసాయుజ్యంబుఁ బొంద నిదియ మంచిసమయం బని తాను సతండును నిశ్చల
ధ్యాననిమీలితాక్షులై సాక్షాత్కరించిననారాయణుం గలసిరి యేతదుపాఖ్యానంబు
వినిన వినిపించినశుద్ధాత్ములకు గయాశ్రాద్ధఫలంబు సిద్ధించు వసుంధరా యింక
మానవులకు నిహలోకంబున రోగదారిద్ర్యాదిదోషంబులు దొలంగి సంతతారో
గ్యసంపత్తి పుత్రపౌత్రాభివృద్ధి దొరకువిధంబు చెప్పెద వినుము కార్తికశుక్ల
పక్షద్వాదశిం గాని సంక్రమణసోమసూర్యగ్రహణాదిపుణ్యకాలంబులం గాని శ్రీం
గారితమంటపాభ్యంతరంబున నెనిమిదిమూలకులపద్మంబు వ్రాసి యెనిమిదివిదళం
బుల నెనిమిదికలశంబుల నడుమ నొక్కకలశంబును యథావిధానంబున నిలిపి
నడిమికలశంబుమీఁద లక్ష్మీసమేతవామభాగ నారాయణుని నిలిపి షోడశోపచా

రంబులు సలిపి త్రియింద్రయమవరుణవాజేరదిగ్దళంబుల భద్రప్రద్యుమ్నానిరుద్ధవాసు దేవుల నర్చించి యీశానాగ్నినిబుతివాయుదిగ్దళంబుల శంఖచక్రగదాపద్మంబుల యథాక్రమంబున నర్చించి మఱియు నీశానభాగంబున ముసలంబును దక్షిణభాగంబున గరుడునిం బూజించి శరశరాసనకృపాణశ్రీవత్సకౌస్తుభంబులు దేవునిపురోభాగంబునం బూజించి వైష్ణవకలశంబున ముక్తికాముని నైంద్రకలశంబున సంతతశ్రీకాముని నాగ్నేయకలశంబునఁ బ్రతాపకాముని యామ్యకలశంబున మృత్యుంజయకాముని నైఋతికలశంబున దుష్టప్రధ్వంసకాముని వారుణకలశంబున శాంతికాముని వాయుకలశంబునఁ గల్మషనాశకాముని గౌబేరకలశంబున సంపత్తికాముని నైశానకలశంబున సుజ్ఞానకామునిఁ దత్తన్మంత్రంబులతో నభిషేకంబు సలిపిన వారి వారికోరికలు సిద్ధించు నింక నవకలశంబుల నభిషిక్తుం డైనధన్యుం డిహలోకంబున విష్ణుసదృశుండై సకలసామ్రాజ్యసౌఖ్యంబు లనుభవించు నివ్విధంబున మదుక్త ప్రకారంబున శోషణదాహనప్లావనంబులఁ దత్త్వశోధనంబున నొన్నమోఘగవతే విష్ణవేస్వాహా యనుమంత్రంబునం జేసినహోమంబున విష్ణుసూక్తంబు చెప్పుచు శంఖోదకంబునం జేయునభిషేకంబున గురునిచేత దీక్షితుం డైనసమయం బెఱింగి గురువుల హస్త్యశ్వరథగ్రామభూషణాదికంబుల యథాశక్తి సంభావించి దక్షిణాయుక్తంబుగా బ్రాహ్మణులకు భోజనంబు వెట్టి సాత్వికుండై సకలదేవబ్రాహ్మణవేద నిందలం దొలంగి వర్తించుపుణ్యులమాహాత్మ్యంబు చెప్ప నశక్యంబు వైష్ణవదీక్ష గైకొని యెవ్వరేని యేతద్వ్రితాచరణప్రకారంబు విందురు వారికి సంక్రమణగ్రహణవిష్ణువాసరాదిపుణ్యకాలంబుల దేవహ్రదకురుక్షేత్రపుష్కరవారాణాస్యాది పుణ్యతీర్థంబుల వేదపారాయణంబు చేసినఫలంబు సిద్ధించు దేవతలును భారతవర్షంబున జన్మించి వైష్ణవదీక్ష వడసి వారాహంబు విని కార్తికమాసంబునఁ జేయు వారాహయాగంబు చూడ నెన్నఁడు గలుగునో యని కోరుచుందురు విశ్వంభరా యేతత్ప్రకారం బెఱింగి మదుక్తసర్వాభీష్టప్రదలక్ష్మీనారాయణమండలంబు చూచిన మానవుండు రెండవవిష్ణుం డగు నింక నేమి వినవలతు వడుగు మనిన. ౪౯.

శా. స్వామీ మున్ను సరోరుహాసనతనూసంభూతగాయత్రి వే
ద్రామర్త్యారి వధించి నంద యనునాఖ్యం జెంది తద్బ్రహ్మచే
భీమాజిస్థలి భావివేళ మహిషు న్వేధించి సర్వామర
స్తోమత్రాసము మాన్పఁ బంపువడి మంచుంగొండపై నున్నతిన్. ౫౦.

క. నిలిచె నటుంటివి యిప్పుడు, జలజాక్షునిశక్తి మహిషుఁ జంపెను సమర
స్థలి నంటివి యీమగ్నము, తెలుపుము నా కన వరాహదేవుఁడు ధరతోన్. ౫౧.

క. తన్వీ విను సింహుద్వీపాస్వయజుఁడు మహిషదానవాగ్రణి దోర్ద
ర్పాన్వీతుఁడు స్వాయంభువ మన్వంతరవేళ విష్ణుమాయాహతుఁడై. ౪౨.

క. ధర వైవస్వతమన్వంతరమున వెండియును బట్టి నందాశక్తిన్
దురమున వింధ్యక్షోణీధరసీమ నెదిర్చి చచ్చెఁ దచ్ఛాలమునన్. ౪౩.

గీ. జ్ఞానశక్తి యనఁగ సావిత్రి యనఁగ వైష్ణవి యనంగ వివిధనామకముల
నున్నమాయలీల లెన్నంగ రా దర్ణవములయిసుక యెన్న వచ్చుఁ గాని. ౪౪.

సీ. వసుధా నవగ్రహవ్రతములు విను మింక సంయుక్తహస్తనక్షత్ర మైన
భానువారంబునఁ బ్రారంభ మొనరించి క్రమమున భానువారంబు లేడు
నక్తంబు నియతితో నడపి యేడవవారమున యథాశక్తి జాంబూనదమున
రవిఁ జేసి రక్తవస్త్రద్వయంబును జుట్టి నేత మజ్జన మాచ్చి నిష్ఠఁ బూజ
చేసి గొడుగును బావాలుఁ జేలమును విభూషణంబులు మొదలుగా భూసురునకు
నిచ్చి బ్రాహ్మణభోజనం బిడినసువ్రతునకు నారోగ్యసంపదల్ దొరకు నెపుడు.

వ. చిత్తానక్షత్రసహితం బైనసోమవారంబు మొదలుకొని యెనిమిదిసోమవారంబులు
పాయసంబున నక్తంబు సలిపి యెనిమిదవసోమవారంబున నోపినపాటి వెండి నిందు
మండలంబు చేసి ధవళవస్త్రయుగంబునం బొదిగి కాంస్యభాజనంబున నిలిపి పాదు
కాతపత్రదక్షిణాసహితంబుగా విప్రపుంగవునకు నొసంగి బ్రాహ్మణభోజనంబు వెట్టిన
సువ్రతులు కాంతిమంతు లగుదురు స్వాతినక్షత్రసహితం బైనభౌమవారంబు మొ
దలుకొని తొమ్మిదిభౌమవారంబులు నక్తంబులు సలిపి కడపటివారంబున యథాశక్తి
సువర్ణంబున నంగారకప్రతిమం జేసి రక్తవస్త్రద్వయంబునం బొదిగి తామ్రభాజ
నంబున నిలిపి దక్షిణాలంకారపాదుకాచ్ఛత్రసహితంబుగా భూసురున కిచ్చి బ్రా
హ్మణభోజనంబు పెట్టినధన్యులకు సకలశుభంబులు గలుగు నిట్ల నక్షత్రానుక్రమం
బునం దక్కినగ్రహంబుల వారంబు లేకోత్తరవృద్ధిగా నక్తంబులు సలిపి తత్తద్ధ్రీ
హోచిత్రవర్ణలోహవస్త్రాదికంబుల నుద్యాపనంబు చేయుననవద్యులకు నవగ్రహాను
కూల్యంబు నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధులుం గలుగు నీనవగ్రహకల్పంబు వినిన
వారికి నిష్టఫలంబులు గలుగునని చెప్పిన విని ధరిత్రి కపటపోత్రి నాలోకించి.

గీ. దేవ మున్ను నీవు దెలిపినద్వాదశీవ్రతము పూని చేయు వర్షసాధ్య
మది నిరంతరాయమై సాగు టరిది తత్ఫలము సులభవృత్తిఁ గలుగువ్రతము. ౪౬.

ఉ. అనతి యి మ్మటన్న వసుధా వినిపించెద నీకు నే నుపా
ఖ్యానము మున్నిలావృతసమాహ్వాయవర్షవిభుండు శ్వేతుఁ డం
భోనిధిమేఖలావలయముద్రితసర్వవసుంధరాన్నృపా
స్థానసమస్కృతస్వభుజశాసనుఁడై జగ మెల్ల నేలుచున్. ౪౭.

సీ. తనపురోహితు వశిష్ఠునిఁ జూచి మునికులోత్తమ సహస్రాశ్వమేధములు చేయ
వలె విప్రులకు నన్న జలదాన మొసఁగుట యెందులోనిది యింక హేమకాంస్య
రత్నభూషాంబరగ్రామగజాశ్వాదు లొసఁగుదు విరహితాస్నోదకముగ
నని లిఖితాత్తశాసనహేమపట్టికాసహితఫాలము లైనజవనహరుల
వరుస విడిపించె నవియు దుర్వారలీల వారణతురంగరథభటవాహినీప
రంపరలు వెంట రాఁ జొరరానిచోటు లెల్లఁ జొచ్చి చరించె మహీస్థలమున. ౫౯.

చ. హరిదవధిక్షమారమణు లాతురగాళినుదుళ్ళపట్టముల్
తరువులరాయసంబులవిధంబునఁ గన్గొని శ్వేతమానవే
శ్వరునకుఁ దెచ్చి యిచ్చినసువస్తుపరంపర లెక్కఁ గూడు నై
శ్వరులరీతిఁ దత్సవనవీతిఖురాంకము లుండు నుర్వరన్. ౬౦.

సీ. ఆజ్యవేదన కోర్వ కనలుండు జలధిలో బాడబాకృతి దాల్చి నేఁడు నుండు
మందాగ్నిదోషంబు మానుటకై సదా వ్యాయామ మొనరింతు రర్కవిధులు
కరిముఖుం డెప్పుడు కడుపుబ్బు డిగ్గనికతన లంబోదరాభ్యాకుఁ డయ్యె
ననఁగమి పుట్టి యింద్రాదిదేవతలకు నెన్నఁడు వంటకం బింపు గాదు
శ్వేతభూతలభర్త వశిష్ఠమునిపురోధగాఁ జేసినతురంగమేధమఖస
హస్రములఁ గల్గుకమ్మనిహవ్యతతులు మీటు మిగులంగ మెసఁగినవాఁటనుండి. ౬౧.

ఉ. శ్వేతుఁడు నశ్వమేధములు వే యొనరించి సమస్తభూతధా
త్రీతల మెల్ల నేలి తనతేజముఁ గీర్తియు నుష్ణభానుజై
వాత్మకు లట్లు సంతతము వర్తిలఁ జేసినపిమ్మటన్ బలా
రాతియుఁ బోలె నాకనగరస్థితి గైకొని పుణ్యసంపదన్. ౬౨.

క. తుంబురునారదమునిగీ తంబులు రంభోర్వశీముఖ్యతాచీకృతనా
ట్యంబులు సిద్ధతపస్వీక దంబస్తోత్రములు సమ్మదం బొనరింపన్. ౬౩.

గీ. వివిధమహిమ లనుభవించుచు నుండియు మండుజఠరవహ్ని మాన్పరాని
దప్పితోడఁ గూడి వొప్పింపఁ గన్నులు మేను దిమ్మిరిగి మిడికిపడుచు. ౬౪.

ఉ. ఆలలనావతంసముల నమ్మునులం గని జాతరానల
జ్వాళభరంబు నేత్రములఁ జీఁకటి గొల్పఁగ నాట లేల యీ
యాలతు లేటికిం జెవుల నంతకు పల్కులు పోవ నిన్నియుం
జాలును దుఃఖితే మనసి సర్వ మసహ్య మటం టెఱుంగరే. ౬౫.

సీ. అని పల్కి శ్వేతభూపాగ్రగణ్యుఁడు శ్వేతధరణీధరంబున కరిగి తనదు
బొంది మున్నాకొండపొంత ఖండించినచోటిశల్యము లతిత్వరమున

నమలె మ్రుధాతురాణాం నచుచి ర్నయోగ్య మటన్నపలుకు తథ్యంబు గాఁగ
నపుడు వశిష్ఠసంయమి వచ్చి ధర్మాత్త కటకటా స్వాప్తిభక్షణము నీకు
నుచితమే యన్న నేమి చేయుదు మునీంద్ర! యిన్నినీ ళ్ళైన వంటకం బించు కైనఁ
దొల్లి దానంబు చేయనిదుష్కృతమున! నిర్భరక్షుత్పిపాసలు నిలువ వనిన. ౬౬.

వ. ఇత్తతి నేమనఁ గలదు నృపోత్తమ మున్న దాన మొనరింపవు నా
దత్త ముపతిష్ఠ తని విద్వత్తిలకము లాడుకో నెడువాక్యము వినఁ జే. ౬౭.

వ. రత్న హేమాదిదానంబు చేసినవార లవియు కలవా రగుదురు సకలప్రాణిసంతర్పణం
బగునన్న దానంబు చేసినవారలకు నన్ని దానంబులుం జేసినఫలంబులు గలవు తాదృశ
ప్రభాసంపన్నం బగునన్న దానంబు నీవు చేయ నెఱుంగ వైతి వనిన భట్టారకా నాఁ
డు పట్టినధనగర్వం బట్టిది యిట్టిదురవస్థ యెట్టు దొలంగు మున్ను పెట్టని
జలాన్నంబులఫలంబు లిప్పుడు నాకుం గలుగునుపాయంబు చేయ నవధరింపు
మనిన భూవరా నీవలెనే తొల్లి సునీథుం డనుమహారాజు నర్వమేధాధ్వరంబులు
సలుపుచు నన్న దానవిరహితంబుగా విప్రులకు సకలదానంబు లొసంగి శరీరా వ
సానంబున నాకలోకభోగంబు లనుభవింపుచుండియు నాఁకట నన్నంబున కేఁకట
పడి సకలలోకంబులం బరిభ్రమింపుచు నిజకళేబరంబు దహించినమాయాపురిపరి
సరంబున భృగుమహాముని గని విసయుంబునఁ దనవృత్తాంతంబు విన్నవించిన
నమ్మహానుభావుండు సునీథు నవలోకించి వీకు వేతద్దౌస్థిత్యనివారణకారణం బగు
నొక్కమహావ్రతంబు చెప్పెద వినుము కార్తికమాసంబునం గాని మార్గశిరమాసం
బునం గాని శుక్లపక్షదశమి నేకభుక్తిసంకల్పంబు లొనరించి యేకాదశినాఁ డుపవ
సించి నాఁటిరాత్రి శ్వేంగారితమంటపాంతరంబున ధరణీవ్రతంబుచందంబున నా
లుగువంకల నాలుగుకలశంబులు నిలిపి తన్మధ్యంబున బ్రహ్మవిష్ణుమహేశలోకపా
లాదిదేవతలను సర్వౌషధీరసాన్వితభూచక్రంబును వహించినకాంచనవిరచిత బ్ర
హ్మాండభాండంబును నిలిపి తదుపరిస్థలంబున నారాయణు భావించి కార్తికోక్తమం
త్రంబులం గాని మార్గశీర్షోక్తమంత్రంబులం గాని పాదాదికేశాంతంబును గేశాదిపా
దాంతంబునుగాఁ బూజించి జాగరణంబు గావించి ద్వాదశినాఁడు సూర్యోదయా
వసరంబున వేదవేదాంగపారంగతు లైనవిప్రపుంగవులు నలువురకు నాల్గుకలశం
బులు దానంబు చేసి నడిమి బ్రహ్మాండకలశంబు కుటుంబియు శాంతుండును నే
తత్కథావిధిజ్ఞుండు నగునాచార్యునకు సాంగంబుగా సమర్పించినఁ దన్య లనేక
యుగంబులు విష్ణులోకంబున సుఖం బుండి ముక్తికాములు ముక్తులగుదురు భుక్తి
కాములఁ భూమిం జనియించి సకలసామ్రాజ్యసుఖంబు లనుభవించి పిదప ముక్తు
లగుదురు. ౬౮.

క. కావున నేతద్దానము। నీవునుఁ గావింపు మనసు నిగుడుదు వన భూ
పావితతులు గరఁగించిన। సౌవర్ణముచేత నంబుజభవాండంబుక్. ౬౯.

క. చేయించి భృగున కిచ్చెను। మాయాపురిలోన శ్వేతమహీవర నీవుం
జేయు మనఁ జేసి తా ని।శ్రేయససౌఖ్యములు గనియె శ్రీహరికరుణక్. ౭౦.

క. ధరణీహరిణీ నేత్రా। ధరణీవ్రతసదృశ మైనదానం బిది శ్రీ
హరిభక్తులకుం గాని యి।తరులకు సిద్ధింప దెవ్విధంబున నైనక్. ౭౧.

సీ. ధృతసర్వపాపసందోహ మీవారాహ మాదినారాయణుం డానతిచ్చెఁ
గమలసంభవున కాకమలసంభవుఁడును దనపుత్రునకుఁ బులస్త్యునకుఁ జెప్పె
నాపులస్త్యమునీశ్వరాగ్రణివలన భార్గవరాముఁ డెఱిఁగె నారాముఁ డాత్మ
శిష్యుఁ డుగ్రునకు వచించె నయ్యుగ్రుండు మనువున కిచ్చెఁ గ్రమమునఁ బూర్వ
కల్పకథ యిది యిప్పటికల్పవేళ। వింటి సర్వజ్ఞుచే నేను విశదముగ మ
హీసతీ నీకుఁ జెల్పితి నింక మీఁదఁ। గపిలముఖ్యమునీంద్రులు దపము చేసి. ౭౨.

క. నీచేఁ బా రాద్యంతము। నేచుకొనంగలయ వరుస నిఖిలపురాణ
ప్రాచుర్యకరణలీలా। వాచాలుఁడు వ్యాసుఁ డెఱుఁగు వారలవలనక్. ౭౩.

గీ. అతనిప్రియశిష్యుఁ డగురోమహర్షణుండు। సత్రయాగాంతరంబున శౌనకాదు
లకు సమస్తంబుఁ జెప్పఁగలఁడు పరాశరసుతుఁ డష్టాదశపురాణరచనకర్త. ౭౪.

వ. దురితశరనివారణవ్రతనుత్రాణంబును రసవదద్భుతవివిధకథాసుధాధురీణంబును
నారాయణభక్తిశరీరప్రాణంబును బోధరతోన్నత్తేజనత్రాణంబును జనితసకలకల్యా
ణంబును నైనయీవారాహపురాణంబు కార్తికనూసాదిపుణ్యకాలంబులందు నియ
మంబుతోడ భక్తియుక్తంబుగా వినినవారికి వాజపేయాశ్వమేధాదియాగంబులును
గంగాదికపుణ్యతీర్థస్నానంబును హిరణ్యగర్భతులాపురుషాదిమహాదానంబులును
జేసినఫలంబును నాయురారోగ్యైశ్వర్యంబులును విష్ణుసాయుజ్యంబును గలుగు
నీపురాణంబు శబ్దార్థరసభావబంధురంబుగా వినిపించువక్త మాతృపితృవంశ్యుల
నిరువదియొక్కతరంబువారి నుద్ధరించి పరాశరాత్మజునిచందంబున సకలలోకమా
న్యత వహించి యిహంబున దైన్యవిరహితజీవనుండై సకలవిద్యాసంపత్తి నెడరు
లేక మెలంగి పునరావృత్తిరహితశాశ్వతబ్రహ్మలోకసౌఖ్యంబు లనుభవించు నట్టి
వాచకులవలన వినినట్టివారలు వాచకునకు గజతురగగ్రామచిత్రాంబరచ్ఛత్రచామ
రాందోళికాదు లొసంగవలయు నశక్తులు విత్తశాఠ్యంబు చేయక పూజింపవలయు
నిట్లు చేయక లోభంబునం గాని గర్వంబునం గాని వాచకు ననాదరణంబు చేసిన
దురాత్ముకు లేడుజన్మంబులదాఁక మూకలు వెఱ్ఱులు నై పుట్టుదురు వాచకునిఁ బూ

- ంచుధన్యాలగృహంబునందు లక్ష్మీనారాయణుండు సుప్రతిష్ఠుండై యుండు
సని వరాహదేవుండు భరావరారోహ కానతిచ్చె. ౭౫.

మ. నరకంఠీరవ చండబాహుబలశుండానాళికాశీకర
స్ఫురణాష్టద్వీపసార్వభౌమతుహినాంభోభస్త్రికాధారవ
ద్ధరదీశానసదానుభూతభువనవ్యాప్తా ప్రతాపోష్ణసం
భర ధాత్రీసురకారితాధ్వరహవిర్హాద్యద్ధివౌకస్తుతా. ౭౬.

క. రామానుతతనుమారా। తామరసాతతకరాకతతసారమతా
శ్రీమహిమహామహిమ శ్రీ। రామసమసరాగసాగరాసమసమరా. ౭౭.

జాతివృత్తహరిణి. తరుణహరిణీనేత్రాచేతోజ దానధురంధరా
నిరుపమకళావైయాత్యస్థాన నీతియుగంధరా
నిరతవిసరద్దానస్రోతస్వినీతనుజార్పణా
దరణచతురంతోదన్వత్కూకుదోద్బలసింధురా. ౭౮.

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరప్రసాదలబ్ధసారసారస్వతాభినంది
నంది సింగయామాత్యపుత్ర మల్లమనీషిమల్ల మలయమారుతాభి
ధాన ఘంటనాగయప్రధానతనయ సింగయకవిపుంగవ
ప్రణీతం బైనశ్రీవరాహపురాణం బనుమహాప్రబం
ధంబున సర్వంబును ద్వాదశాశ్వాసము.

సంపూర్ణము.

253

354